ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

**ANDHRA PRADESH**
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

★★★★★

**శనివారము, 9 సెప్టెంబర్, 2000**

**వాల్యూం -VII సంబరు -4**

**శకసంవత్సరము - 1922, భాద్రం - 18**

SATURDAY, THE 9th SEPTEMBER, 2000
VOL &VII, NO. & **4**
18 - BHADRA, 1922 - S.E.

**#**


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ బి. వి. శర్మ<br>శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( మూడవ సమావేశము : ఇరవై రెండవ రోజు )**

**శనివారము, 9 సెప్టెంబర్, 2000**

**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

విషయ సూచిక


1. సభాకార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. సోమశిల ప్రాజెక్టు కొరకు భూసేకరణ గురించి

2. అనంతపురం జిల్లాలోను, రాష్ట్రంలోని కొన్ని ఇతర ప్రాంతాలలోను వేరుశనగ పంటకు వచ్చిన వైరస్ తెగులు వల్ల జరిగిన నష్టం గురించి.

6. ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు

రాష్ట్రంలోని వెనకబడిన ప్రాంతాలలో అక్షరాస్యతను మరియు విద్యావకాశాలను మెరుగు పరచుట గురించి

7. 2000 – 2001 సం . నకు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | |
|---|---|
| అభ్యర్థన నెం . XXXI | వ్యవసాయం |
| అభ్యర్థన నెం . XXXIV | అడవులు |
| అభ్యర్థన నెం . XLVIII | పౌరసరఫర |
| అభ్యర్థన నెం . XXXV | సహకారం |
| అభ్యర్థన నెం . XXXII | పశుసంవర్థనం, పాడిపరిశ్రమాభివృద్ధి |
| అభ్యర్థన నెం . XXXIII | మత్స్యగారము |

(ఆమోదించబడినవి)

-----

## సభాకార్యక్రమము

(సభ సమావేశమవగానే కాంగ్రెస్, సి.పి.ఐ.(ఎం) పార్టీల సభ్యులు ఒక్కసారిగా లేచి మాట్లాడటానికి ప్రయత్నించారు)

శ్రీ **కె.ఆర్.సురేష్ రెడ్డి (బాలకొండ)** : స్వాతంత్రం వచ్చి 53 సంవత్సరాలైనా ఈ రాష్ట్రంలో దళితులకు ఎంతో అన్యాయం జరుగుతోంది. దళితులు సాంఘిక బహిష్కరణకు గురవుతున్నారు. ................

శ్రీ **నోముల నరసింహయ్య (నక్రెకల్)** : అధ్యక్షా, మేము కూడా ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము, దానిని కూడా పరిశీలించండి.

**డా. ఎం .తిప్పేస్వామి (పలమనేరు)** : మేడమ్, కడప జిల్లా, చిట్వేల్ మండలం, తిమ్మయ్యగారి పల్లి గ్రామంలో దళితులు సాంఘిక బహిష్కరణకు గురవుతున్నారు. మీ తండ్రిగారైన జస్టిస్ పున్నయ్యగారు 2 సార్లు ఆ గ్రామాన్ని సందర్శించారు. వారు వ్రాసిన లేఖ కూడా చూడండి. వారికి త్రాగడానికి నీరు లేదు, తినడానికి తిండిలేదు. వారికి తీరని అన్యాయం జరుగుతోంది. .............

శ్రీ **నోముల నరసింహయ్య** : నోరు లేని దళితుల సమస్యలపై ఈ హౌజ్‌లో చర్చించేందుకు అవకాశం ఇవ్వాలి.

SRI K.R. SURESH REDDY: They are socially boycotted.

MADAM SPEAKER: Please resume your seats. I have received the adjournment motion given notice of by Dr.Y.S. Rajasekhara Reddy and others regarding non-issue of patta certificates and social boycot of landless Daliths in Thimmayagaripalle, Chitvel Mandal of Cuddapah district. The second Adjournment Motion is given notice of by Sri S. Rajaiah regarding non-issue of patta certificates and social boycot of landless Daliths in Thimmayagaripalle, Chitvel Mandal of Cuddapah district and attrocities on Daliths in various parts of the State. Both adjournment motions have been disallowed. Please come in another form. Then, I will allow.

**(కాంగ్రెస్, సి.పి.ఐ.-ఎం సభ్యులచే తీవ్ర అంతరాయం)**

**డా. పి.శంకర రావు (షాద్‌నగర్):** ఇది చాలా అన్యాయం . దళితులకు అక్కడ నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు.

MADAM SPEAKER: Please come in another form. నేను కాదని అనడం లేదు కదా?

**(అంతరాయం)**

మీరు ఇంకొక ఫార్మ్‌లో రండని చెబుతున్నాను కదా. సంఘటన జరిగి 20 రోజులు అయింది. మీరు ఇన్ని రోజులు ఏమి చేసారు? అప్పుడు మాట్లాడకుండా ఇప్పుడు సభను స్తంభింపజేయడం మంచిది కాదు.

**(తిరిగి అంతరాయం)**

**శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకసిర) :** జస్టిస్ పున్నయ్యగారు రెండు సార్లు స్వయంగా ఆ గ్రామాన్ని విజిట్ చేసారు. ఇది వారు వ్రాసిన లెటర్ ...................

MADAM SPEAKER: Please come in another form. I will allow.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు డా. పి.శంకర రావు, డా. జి.కుతుహలమ్మ, శ్రీ ఎం .మారప్ప ***'వెల్'లోను,*** డా. ఎం .తిప్పేస్వామి, శ్రీ ఎం .శిఖామణి ***పోడియం వద్ద*** కూర్చుని **'దళితులకు ఆహారం కావాలి', 'దళితులకు ఇళ్లు కావాలి', 'దళితులకు మంచినీరు కావాలి', 'దళితులకు రేషన్ కార్డులు కావాలి'** అని నినాదాలు చేయసాగారు.)

**మేడమ్ స్పీకర్ :** మీరు వెళ్లి కూర్చోండి. ఇది పద్ధతి కాదు. మీరు ఇన్ని రోజులుగా ఎందుకు ఊరుకున్నారు? 20 రోజుల నుంచి ఏమి చేస్తున్నారు?

**(తిరిగి అంతరాయం)**

ఉ 8.40

మీరింకో ఫామ్‌లో రండి. మీకు అవకాశం ఇస్తాను. అప్పుడు అన్ని విషయాలు చెప్పవచ్చు. నేను తప్పకుండా 304ని అడ్మిట్ చేస్తాను.

( డా.ఎమ్. తిప్పేస్వామి మరియు శ్రీ ఎమ్. శిఖామణి గార్లు తమ తమ స్థానాలకు వచ్చి కూర్చొన్నారు.)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, నేను ఒక విషయం సబ్మిట్ చేస్తాను. ఈ విషయం ఇంత అర్జెంట్ పబ్లిక్ ఇంపార్టెన్స్ ఎందుకైయ్యిందని అంటున్నారు.

మేడమ్ స్పీకర్ :- నాట్ లైక్ దట్. సమావేశాలు ప్రారంభమై 2౦ రోజులకు పైగా అయ్యింది. ఈ మధ్యలో మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌కానీ, మరో ఫామ్ లో మీరు వచ్చి ఉంటే నేను తప్పకుండా అలా చేసేదాన్ని. You come in another form and I will allow it.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :- అధ్యక్షా, ఇది 20 రోజుల సమస్య కాదు. గత సంవత్సరం సెప్టెంబరు 5వ తేదీన జరిగిన సమస్య ఇది. I am explaining about it. I have to explain why this urgency right now. గత సంవత్సరం సెప్టెంబరు 5వ తేదీన జరిగిన ఎన్నికల్లో దళితులు ఓట్లు వేశారని ఆరవ తేదీ నుండి వీరిని సోషల్ బైకాట్ చేస్తే, మేము వాలెంటరీ ఆర్గనైజేషన్స్‌తో, పాపులర్ షూ మార్ట్ కంపెనీవారితో, కమ్యూనిస్ట్ వారితొ కలిసి వారికి అంతో, ఇంతో సహాయం చేశాము. మీ తండ్రి జస్టిస్ పున్నయ్య గారు ఆ గ్రామాన్ని రెండుమార్లు సందర్శించడం జరిగింది. He went there as a one man commission to look into the issue of the attrocities perpetrated on the SCs and STs. గడచిన సంవత్సరం రోజుల నుండి వారికి నీరు, రేషన్ కుడా అందనివ్వడం లేదు. మీరు చెప్పినట్లు, మేము కాలింగ్ అటెన్షన్ నిబంధన క్రిందో, రూల్ 304 క్రిందో వస్తాము. ఈ రోజు అక్కడి దళితులకు నీరు, ప్రతి నెలా రేషన్ ఇప్పించే కార్యక్రమాలు చేయాలి. You please direct the Government. In the meantime we will come in another form.We will come in another form.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- మేడమ్ స్పీకర్, ఆ ఇన్‌సిడెంట్‌ని ఇప్పుడే మెన్షన్ చేశారు. మీరు ఏదైనా ఫామ్ లో సంఘటన వివరాలు ఇవ్వండి. నేను సమాచారాన్ని తెప్పించుకొంటాను. రేషన్, నీరు ఇవ్వకపోవడం అన్నది ఉండదు. ఖచ్చితంగా అటువంటిది ఉంటే, నేను ఇప్పుడే మాట్లాడతాను. అటువంటి సంఘటనలు జరుగకుండా చేయాలని తప్పకుండా చెపుతాము.

MADAM SPEAKER: (Addressing at Sri T. Devender Goud)You speak to the Collector, Cuddapah.

(Interruptions)

He will talk to the Collector, Cuddapah. మాట్లాడి యాక్షన్ తీసుకొంటారు. To the Collector, Cuddapah the Minister for Home will give directions.

(అంతరాయం)

మీ లీడర్ చెప్పినది కూడా మీరు వినకపోతే ఎట్లా ? కలెక్టర్‌కి హోం మంత్రి గారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారు.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు సభ దృష్టికి ఆ విషయం తీసుకువచ్చారు. వెంటనే హోం మంత్రి గారు, జిల్లా యంత్రాంగంతో మాట్లాడతానని అన్నారు. అటువంటి సమస్య ఉంటే వెంటనే సార్ట్‌ౌట్ చేస్తాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### కొత్త డిగ్రీ కళాశాలలను ప్రారంభించుటప్రశ్న నెం. 131(1127)

ప్రశ్న నెం. 131(1127)

సర్వశ్రీ కె. హరిబాబు, (విశాఖపట్నం), ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్), ఎం.దర్మారావు, (హనుమకొండ): గౌరవనీయలైన ఉన్నత విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(ఎ) 2000-2001 విద్యా సంవత్సరానికి రాష్ట్రములో కొత్త డిగ్రీ కళాశాలలను ప్రారంభిరడానికి ఎన్ని ధరఖాస్తులు అందాయి?

(ఎ) 2000-2001 విద్యా సంవత్సరానికి రాష్ట్రములో కొత్త డిగ్రీ కళాశాలలను ప్రారంభిరడానికి ఎన్ని ధరఖాస్తులు అందాయి?

(బి) అయితే, ప్రాంతం వారీగా ఎన్ని డిగ్రీ కళాశలలకు అమతి నిచ్చారు. ఎన్నింటిని తిరస్కరించారు?

(సి) అట్టి దరఖాస్తులను తిరస్కరించడానికి గల కారణాలేమిటి ?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి ( శ్రీ కరణం రామచంద్రరావు)**

(ఎ) 2000-2001 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలో కొత్త డిగ్రీ కళాశాలలు ప్రారంభించేందుకు 83 ధరఖాస్తులు అందాయి.

(బి) తెలంగాణా ప్రాంతంలో 34 దరఖాస్తులు అందగా, అందులో 15 కళాశాలలకు అనుమతి లభించింది. 19 ధరఖాస్తులను తిరస్కరించడం జరిగింది. ఆంధ్రా ప్రాంతంలో 33 దరఖాస్తులు అందగా, 17 కళాశాలలకు అనుమతి లభించింది. 16 దరఖాస్తులను తిరస్కరించడం జరిగింది. రాయలసీమ ప్రాంతంలో 16 దరఖాస్తులు అందగా, అందు 5 కళాశాలలకు అనుమతి లభించింది. 11 దరఖాస్తులను తిరస్కరించడం జరిగింది. మొత్తం 83 దరఖాస్తులు అందగా అందు 37 కళాలలకు అమతించడం జరిగింది. 40 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

(సి) అట్టి దరఖాస్తులను తిరస్కరించడానకి గల ప్రధాన కారణాలు ఇలా వున్నాయి :-

1. దరఖాస్తుదారు విద్యా సొసైటిని సంఘాల రిజిస్ట్రేషను చట్టం క్రింద రిజిస్ట్రేషను చేయించుకోకపోవడం.
2. నిర్ణీత రిజిస్ట్రేషను రుసుము, ప్రొసెసింగ్ రుసుములను సకాలంలో చెల్లించకపోవడం
3. ఎఫ్.డి.ఆర్. క్రింద అవసరమైన మొత్తాన్ని చెల్లించకపోవడం.

4. కళాశాలలను ప్రారంభించడం కోసం, భవనాలు సొంతవా లేక అద్దెకు తీసుకున్నవా మొదలైన వాటికి సంబంధించి రిజిస్టరైన పత్రాలను సమర్పించకపోవడం.

5. నిర్ణీత కార్పస్ నిధిని చెల్లించకపోవడం.

6. షరతుల ప్రకారం కళాశాల స్థలం సొంతమా లేక కౌలుకు తీసుకున్నదా అనే దానికి మద్దతుగా పత్రాల సాక్ష్యాన్ని సమర్పించకపోవడం.

శ్రీ కె. హరిబాబు :- అధ్యక్షా, మంత్రిగారు అనుమతించిన 37 కళాశాలలు ప్రయివేటు యాజమాన్యము లోనే ప్రారంభిస్తారా ? ప్రభుత్వ పరంగా ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రములో ఎవైనా డిగ్రీ కాలేజీలను ప్రారంభించడానికి ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? పూర్తిగా ప్రయివేటు వారికే వదిలేస్తారా ?

ఈ కాలే జీలు ప్రారంభించడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయని ఆ నిబంధనలకనుగుణంగా లేని, దరఖాస్తులను అంగీకరించడం జరుగదని చెప్పారు. అనేక సొసైటీల వారు చేసుకొన్న ధరఖాస్తుల వివరాలను ప్రాధమికంగా చూసి మీ ధరఖాస్తులను తిరస్కరించడం జరిగిందనీ, మీ ఫైలు పునః పరిశీలించడం జరుగదని వ్రాసి పంపుతున్నారు. ధరఖాస్తులు పెట్టుకొన్న యాజమాన్యాలకు అవకాశం ఇవ్వకుండా, ప్రైమాఫేసీ రిజక్ట్ చేస్తున్నారు. దీనివల్ల అనేక సొసైటీలు ఇబ్బందులకు గురౌతున్నాయి. ఈ పరిస్థితులను నివారించడానికి సొసైటీ వారిని పిలిచి మీ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని కౌన్సిలింగ్ విధానం ప్రవేశపెట్టే ఆలోచనేమైనా ఉందా ? 37 కళాశాలలకు పర్మిషన్ ఇచ్చామని అన్నారు. రాష్ట్రములో ఏ ఏ ప్రాంతాలలో ఎన్ని కళాశాలలు అవసరమున్నాయోనన్న విషయమై ప్రభుత్వమేమైనా సర్వే జరిపి, ఇన్ని కళాశాలల అవసరముంది కాబట్టి 37 కళాశాలలకు పర్మిషన్ ఇచ్చామనే ఆలోచన చేశారా ?
ఉ.8.50

అటువంటి సర్వే ఏమైనా జరుపుతారా? ఎంతవరకూ అవసరాలున్నాయో వాటిని బట్టి కళాశాలలను ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తున్నదా?

శ్రీ కరణం రామచంద్రరావు ః- ప్రభుత్వ పరంగా డిగ్రీ కళాశాలలను ఇవ్వాలనే ఆలోచన ఈసారి లేదు. ఈ వచ్చిన దరఖాస్తులన్నీ కూడా ప్రైవేటు యాజమాన్యాల నుంచే వచ్చాయి. వాటిల్లోంచి, ప్రాధమిక నిబంధనలకు లోబడి లేని అప్లికేషన్సును మాత్రమే రిజెక్టు చేశాము. గౌరవ సభ్యులు అలాంటి వాటికి కూడా అవకాశం ఇవ్వమన్నారు. ప్రాధమిక అంశాల నిమిత్తం కౌన్సిలింగ్ పెడతారా అని అడిగేరు. ప్రాధమిక అంశాలలోనే లోపం ఉన్నపుడు కౌన్సిలింగ్ అన్నది ఉత్పన్నం కాదు. అలాంటప్పుడు వాళ్లకు అవకాశం ఇవ్వాలని చెప్పడం సమంజసం కాదు. వచ్చే సంవత్సరం నుంచి రిజెక్టు చేసే ముందు వాళ్లను పిలిచి, అడిగి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నం చేస్తాము. ప్రైవేటు కళాశాలలను గురించి సర్వే చేశారా అని, ఏ విధంగా వారికి అవకాశం ఇచ్చారని సభ్యులు అడిగేరు. ప్రభుత్వం ఇప్పటికే తమ వద్ద ఉన్న పాసైన వారి లెక్కల ప్రకారం ఇన్‌టేక్ ఎంతమంది ఉన్నారు, ఎంతమంది పాసయ్యారు అన్న విషయాలను చూసి, ఆయా ప్రాంతాలలో ఎన్ని కళాశాలలకు అవకాశం కల్పించాలన్న విషయాలపై చేసిన సర్వే రిపోర్టు ఉంది. దానిని ఆధారంగా తీసుకుని వచ్చిన అప్లికేషన్సును పరిశీలించి, అవసరమైన చోట్ల అవి సక్రమంగా ఉన్నాయనుకున్న చోట్ల ఇవ్వడం జరిగింది. ప్రాంతాల వారీగా కావాలంటే వివరాలు చెబుతాను.

డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్)ః- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మూడు నాలుగు రోజుల క్రితం అనుకుంటాను, ఏ ప్రాంతమైనా, ఏ నియోజకవర్గమైనా సరే, ఎటువంటి అసమానతలు లేకుండా చూస్తానని, బడ్జెటులో గాని, మిగతా విషయాలలో గాని సమానంగా డెవలప్ చేస్తామని అన్నారు. తెలంగాణాలో లిటరసీ రేటు ఎంత ఉందో మీ అందరికీ తెలిసిన విషయమే. మరి

ఆ విధంగా చూసినట్లయితే, ఇప్పుడు శాంక్షను చేసిన ప్రకారం తెలంగాణాకు చాలా తక్కువగా శాంక్షను చేశారు. మంత్రి గారు నిబంధనల ప్రకారం ఫుల్‌ఫిల్ చేయలేదని, అందువల్ల ఇవ్వలేదని అన్నారు. చిన్న చిన్న టెక్నికాలిటీస్‌కు పోకుండా మీరు మరొకసారి డెఫిషియన్సీస్‌ను అన్నింటిని ఫుల్‌ఫిల్ చేయమని కోరతారా? డిగ్రీ కళాశాలలు లేని నియోజకవర్గాలు మా ప్రాంతంలో చాలా ఉన్నాయి. అలాంటి చోట్ల డిగ్రీ కళాశాలలు పెట్టే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

శ్రీ కరణం రామచంద్రరావు ః- ప్రాంతాల వారీగా కళాశాలలను ఇచ్చిన సంఖ్య చెబుతాను. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో 10, కాకతీయ యూనివర్సిటీలో 15, నాగార్జునయూనివర్సిటీలో 7, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో 5, ఆంధ్ర యూనివర్సిటీలో 10, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ లో అసలు దరఖాస్తులు రాలేదు. ఈ విధంగా అక్కడ నుంచి వచ్చిన అప్లికేషన్సును బట్టి అవసరం ఉన్నచోట్ల ఎక్కువగా ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు రిజెక్టు చేసిన వాళ్లకు కూడా అవకాశం కల్పిస్తారా అని అడుగుతున్నారు. కండిషన్సు ఫుల్‌ఫిల్ చేస్తామని, మళ్లీ మేము అప్లికేషన్సు పెడతామని వారు ఉత్సాహం చూపినట్లయితే పునఃపరిశీలన చేసి, అవకాశాలు కల్పించిన సందర్భాలున్నాయి. ఆ విధంగా ఇప్పుడు కూడా ఎవరైనా ఉత్సాహంగా ఉన్నట్లయితే వారికి ఇవ్వడానికి ప్రభుత్వంపరంగా ఎంతమాత్రం ఇబ్బంది లేదు. కండిషన్సు ఫుల్‌ఫిల్ చేస్తేనే అవకాశం కల్పించబడుతుందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులన్నట్లుగా అన్ని నియోజక వర్గాలలో కళాశాలలు లేకపోవడం వాస్తవం . ప్రయివేటు యాజమాన్యాల నుంచి అప్లికేషన్సు వస్తే ఇటువంటి చోట్ల తప్పకుండా ఆలోచించి ప్రయారిటీని ఇచ్చి, కండిషన్సు ఫుల్‌ఫిల్ చేయడం విషయంలో సానుభూతితో పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పరంగా అక్కడ కళాశాలలు పెట్టే ఆలోచన లేదు.

శ్రీ టి.జీవనరెడ్డి(జగిత్యాల)ః- గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో విధిగా ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒక డిగ్రీ కళాశాల వుండాలని , అదేవిధంగా ప్రతి నియోజక వర్గంలోనూ ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, జూనియర్ కళాశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో కేవలం ప్రైవేటు కళాశాలలకే అనుమతి యిస్తున్నామని చెప్పారు. మారు మూల ప్రాంతాలలో ప్రైవేటు కళాశాలలను పెట్టడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. అలాంటి చోట్ల ప్రభుత్వ పరంగా జూనియర్, డిగ్రీ కళాశాలలను నెలకొల్పినట్లయితే తెలంగాణా ప్రాంతానికి న్యాయం జరుగుతుంది. లేని పక్షంలో తెలంగాణా ప్రాంతం పట్ల వివక్ష చూపినట్లు అవుతుంది. ఇప్పుడిప్పుడే తెలంగాణా ప్రాంతంలో పిల్లలలోనూ, తల్లితండ్రులలోనూ కాస్త చైతన్యం వచ్చి చదువుకోవడానికి ముందుకు రావడం జరుగుతోంది. మరి ఈ సందర్భంలో మీరు విధానాన్ని మార్చి ప్రభుత్వ పరంగా కళాశాలలను పెట్టడం సాధ్యంకాదు, కనుక ప్రైవేటు పరంగా కళాశాలలను నెలకొల్పాలనడం విచారకరమైన విషయమని తమకు మనవి చేస్తున్నాను. ఈ విధానం వలన తెలంగాణా ప్రాంతానికి చాలా తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పక తప్పదు. తెలంగాణా వెనుకబడిన ప్రాంతం కనుక దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పరంగా అక్కడ కళాశాలలను నెలకొల్పి ఆ ప్రాంతానికి న్యాయం చేసేందుకు ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః- అధ్యక్షా, అప్లికేషన్స్ తీసుకొనడం, అవి తీసుకున్న తరువాత టెక్నికల్‌గా రిజెక్టు చేయకుండా ముందుగానే చెక్ లిస్ట్ ఏదైనా పెట్టారా? లేకపోతే అలా పెట్టేందుకు మీరు ఆలోచిస్తారా? టెక్నికాలిటీస్‌లో ఏదో సర్వే నెంబరు సరిగాలేదనో, లేకపోతే యార్డ్స్ సరిగా లేవనో , మీరు చెప్పిన విధంగా 1000 గజాలు వుండవలసిన చోట 990 పడిందనో, ఇంకా 10 గజాలు తక్కువ వుందనో కాకుండా ఒకటేసారి చూస్తారా? ఫలానా కాలేజ్ ఫలానా ప్లేస్ అన్న విధంగా కాకుండా కాలేజ్ పెట్టడానికి ముందుకు వచ్చిన వారికి వయబిలిటీని బట్టి, ఫీడింగ్‌ని బట్టి మీరు అప్లికేషన్స్‌ను పరిశీలించి దానిని కన్సిడర్ చేయడానికి ఆలోచిస్తారా? ఎందుకంటే తరువాత అది నడవక పోతే వారు దానిని యింకొక దానికి డైవర్ట్ చేసుకుంటారు.

శ్రీ నోముల నరసింహయ్య:- ఇప్పుడు ప్రైవేటు కళాశాలలకు సంబంధించి కొన్ని నిబంధనలు ఫాలో కానందుకు వాళ్లు కాలేజీలను పొందలేక పోతున్నారన్నారు. రెండవ విషయం ట్రైబల్ ఏరియాలలో , బి.సి. ఏరియాలలో కళాశాలలు లేక ఆ ప్రాంతాలలో వున్న వారు పూర్తిగా ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. కనుక అలా కాకుండా వుండేందుకు గాను ప్రభుత్వ పరంగా నిర్దుష్టమైన చర్యలు ఏమైనా తీసుకుంటారా అని అడుగుతున్నాను. 'అమ్మ పెట్టా పెట్టదు. అడుక్కోనివ్వదు ' అన్నట్లుగా మీరు ప్రభుత్వ పరంగా కాలేజీలను పెట్టరు, ప్రైవేటు వాళ్లు పెడతామంటే నిబంధనలు పెట్టారు. కళాశాలల భవనాలకు ఇప్పటికే రూ. 200 కోట్లు అవసరం వున్నాయి.

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ(పాలకొల్లు) :- అధ్యక్షా, పాలకొల్లు నియోజక వర్గంలో రూరల్ మండలంలో కోపరేటివ్ కాలేజ్ వుంది. వాళ్లు దానిని మేనేజ్ చేయలేక పోతున్నారు. కనుక దానిని తీసుకోవడానికి ఏమైనా అనుమతిస్తారా? ఆ కాలేజ్ వారికి స్థలాలు వున్నాయి. 10 సంవత్సరాల నుంచి దానిని వారు రన్ చేస్తున్నారు. కనుక దానిని మీరు తీసుకునే ఉద్దేశ్యం వుందా?

శ్రీ కరణం రామచంద్రరావు :- గౌరవ సభ్యులు జీవనరెడ్డిగారు ప్రభుత్వ పరంగా కళాశాలలను పెడతారా అని అడిగారు. గత 5 సంవత్సరాలుగా 51 జూనియర్ కాలేజీలను యివ్వడం జరిగింది. గత సంవత్సరం పెట్టిన కాలేజీలకు కల్పించవలసిన ఎమినిటీస్‌ని ఫుల్ ఫిల్ చేయాలి అనుకుంటున్నాము. ప్రభుత్వ పరంగా కళాశాలలను పెట్టే ఆలోచన లేదు. అయితే అసలు కళాశాలలనే పెట్టే ఆలోచన వుందా లేదా అని అనడం సమంజసంగా లేదు.

ఇకపోతే, ఇంద్రసేనా రెడ్డిగారు చెక్ లిస్ట్ పెట్టి స్క్రూటినీ సక్రమంగా చేయాలన్నారు. చిన్న చిన్న టెక్నికాలిటీస్ లోపం వల్ల కాలేజ్‌లను రిజెక్ట్ చేయకూడదన్నారు. కార్పస్ ఫండ్ చెల్లించక పోతేనూ, ఎఫ్.డి.ఆర్ రాకపోతేనూ తప్ప ఇతరత్రా ఏ అప్లికేషన్స్‌నూ రిజెక్ట్ చేయడం జరగలేదు. చిన్న చిన్న విషయాలకు రిజెక్ట్ చేయడం లేదు. స్థలాలకు సంబంధించిన మేజర్ ఇష్యూస్ మీదనే అప్లికేషన్స్‌ను రిజెక్ట్ చేయడం జరుగుతోంది తప్ప చిన్న విషయాలకు కాదు.

ఉ.9.00

సర్వే నెంబర్ తప్పు ఉన్నదనో, లేక 100 గజాలు తక్కువ ఉన్నదనో ఈ చిన్న టెక్నికాలటీస్ మీద రిజక్టు చేయడం లేదు. ఫలానా కారణంవలన మీ అప్లికేషన్ రిజక్టు అయినదని వాళ్లకి పంపిస్తున్నారు. వాళ్లు వారం పదిరోజుల లోపల సరిచేసుకొన్నామని డాక్యుమెంట్సు ఇస్తే వాటిని పునపరిశీలన చేసిన టువంటి సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా అటువంటి సమస్య లేదని నేను సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ట్రైబల్స్, వెనుకబడిన ప్రాంతాలలో కళాశాలలు విస్తృతంగా పెట్టడానికి ఒక ఆలోచన ప్రభుత్వ పరంగా చేయడం జరిగింది. అక్కడ కార్పొస్‌ఫండ్ రెండు లక్షల వరకే తీసుకోవాలని ప్రభుత్వ పరంగా భవనం కట్టుకోడానికి భూమి ఉంటే ఇవ్వాలని , ఇంటర్ చదివే ప్రతి విద్యార్థికి వెయ్యి రూపాయలు యాజమాన్యాలకు ఇన్‌సెంటివ్ 3 సంవత్సరాలు ఇవ్వాలని ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకోడం జరిగింది. అది ప్రాసెస్‌లో ఉన్నది దానిని త్వరలోనే పబ్లిష్ చేయబోతున్నాము. మారుమూల ప్రాంతాలలో కళాశాలలు రావాలని అక్కడ ఉండే వాళ్లకి చదువుకొనే అవకాశం కలిగించాలని సంపూర్ణంగా ప్రభుత్వం యొక్క ఆలోచన సరళి అని చెప్పి ఈ సందర్భంగా చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఫీజిబిలిటీ ఉన్నదా? లేదా? అనేటటువంటిది కాలేజి పెట్టుకొనే వాళ్లు చూసుకొంటారు. ఎన్ని అప్లికేషన్సు వచ్చాయి, ఎన్ని అప్లికేషన్సు కన్సిడర్ చేశారు. ఫీజిబిలిటీ ఉన్నదా లేదా అనేది ప్రభుత్వం చూడనక్కరలేదు.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, అప్లికేషన్సు పెట్టుకొన్న వాళ్ల అందరికి కళాశాలలు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కాని కార్పాస్ ఫండు కట్టకుండా , కోర్సెస్‌కు కావలసిన డబ్బు కట్టకుండా , స్థలం రిజిస్ట్రషన్ డాక్యుమెంట్సు చూపించకుండా ఇలాంటి మౌలిక సమస్యలు పూర్తి చేస్తే తప్పకుండా ఇస్తాము. కోపరేటివ్ కాలేజీల వరకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ కళాశాలలు ప్రయివేటుగా మార్చుకోవాలని అనుకుంటే వాటి అన్నీటికి కూడా అనుమతి ఇవ్వాలని ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. బాగా నడుస్తున్న వాటిని అట్లాగే కంటిన్యూ చేయడానికి ఆలోచన చేస్తున్నాము.

డా. జి .కుతూహలమ్మ(వేపంజేరి):అధ్యక్షా, మహిళా డిగ్రీ కళాశాలలకు సంబంధించి ఎన్ని ప్రతిపాదనలు వచ్చాయి. ఎన్ని తిరస్కరించబడినవి? చిత్తూరు జిల్లాలో మహిళా డిగ్రీ కళాశాలలకు ఎన్ని అప్లికేషన్సు వచ్చాయి? ఎన్ని మంజూరు చేశారు? ఎన్ని తిరస్కరించబడినవి మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎ. వివేకానందరెడ్డి:అధ్యక్షా, అక్ష్యరాస్యత పెంచవలసినటువంటి సమయంలో కాలేజీలు మెర్జర్ చేసేటటువంటి ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర ఉన్నదా అని అడుగుతున్నాను. ఆ కాలేజిలలో విద్యార్థుల సంఖ్య పడిపోవడానికి కారణం, కాలేజిలలో ఉన్నటువంటి టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులు ఎప్పటిలో గా భర్తీ చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తు_న్నాను.

డా .కోడెల శివప్రసాద్‌రావు(నర్సరావుపేట): అధ్యక్షా, అన్ ఎయిడెడ్ కళాశాలల్లో గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో ఉన్నదా? కళాశాలల్లో వృత్తి విద్యకు సంబంధించినటువంటి ప్రత్యేక కోర్సులు పెట్టే ఆలోచన ప్రభుత్వం వద్ద ఏమైనా ఉందా? ఉంటే వాటి వివరాలు చెబుతారా?

శ్రీ డి .నాగేందర్(ఆసిఫ్‌నగర్): అధ్యక్షా, ఇందిరాప్రియదర్శిని కాలేజి నాంపల్లిలో ఉన్నది. దానికి మా ఎం .పి .90 లక్షల రూపాయలు ఇచ్చారు .డెల్లాగాడ్‌ఫే 5 లక్షల రూపాయలు ఇచ్చారు. నేను కొంచెము ఫండ్సు ఇచ్చాను. ఆ కాలేజి ప్రభుత్వ ఆధీనంలో ఉందా లేక ప్రయివేటు వ్యక్తుల ఆధీనంలో ఉందా? ప్రభుత్వ కాలేజిగా ఉన్నప్పుడు స్పెషల్ కరస్పాండెన్సుగా జలీల్‌పాషా అనే వ్యక్తి సొంత ఆస్థిగా వాడుకుంటున్నాడు . He is harassing the Principal like anything. నేను ప్రభుత్వానికి మంచి ఆదాయం వచ్చే సమాచారం ఇస్తున్నాను, వెరిఫై చేయండి ప్రత్యేకంగా దాంట్లో ఎడ్యుకేషన్ సెక్రటరీ కొల్యూడ్ అయినట్లు మాకు సమాచారం వుంది. What action are you going to take against such officers and such fellows, if it is true?

శ్రీ పి .రాములు(అచ్చంపేట): అధ్యక్షా, ఏజన్సీ ఏరియాస్‌లో మారుమూల గ్రామాలలో ప్రయివేటు వాళ్లు కాలేజి స్థాపించే దానికి ముందుకు రావడం లేదు. ఆ గ్రామాలలో ని విద్యార్థులు 60,70 కిలో మీటర్లు వెళ్లవలసిన పరిస్థితి ఉన్నది. ఎస్.సి., ఎస్.టి, బి.సి.లు నివసిస్తున్నటువంటి ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా ఒక జూనియర్ కాలేజి మంజూరు చేస్తారా? అదే విధంగా అచ్చంపేట నియోజకవర్గంలో ఆమ్రాబాదు మండలంలో జూనియర్ కాలేజి కావాలని గత 5 సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎప్పటిలోగా మంజరు చేస్తారని స్పష్టంగా చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, కరీంనగర్, కాకినాడ, వైజాగ్‌లలో మహిళా కళాశాలలు ఇవ్వడం జరిగింది. జిల్లాల వారిగా అప్లికేషన్సు లిస్టు నా దగ్గర ఉన్నది. ఆ సమాచారం సభ్యులకు పంపిస్తున్నాను. వాళ్లు చూసుకోవచ్చు.

కోడెల శివప్రసాదరావుగారు మాట్లాడుతూ గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇచ్చే ఆలోచన ఏమైనా ఉందా అని అడిగారు. ప్రభుత్వ పరిశీలనలో ఉంది, ఇంకా నిర్ణయం తీసుకోలే దు. సెల్ఫ్ ఫైనాన్స్ క్రింద కొత్త కోర్సులు పెట్టుకోవటానికి అవకాశం ఇచ్చాము. కంప్యూటర్ కోర్సులు, మైక్రో బయాలజీవంటి లేటెస్ట్ కోర్సులు సెల్ఫ్ ఫైనాన్స్ క్రింద పెట్టుకోవటానికి అనేకచోట్ల అవకాశం కల్పించాము. గవర్నమెంట్ కళాశాలల్లో కూడా కొన్ని చోట్ల ఈ కోర్సులు ఉన్నాయి. ప్రైవేటు వారికి వీటి విషయంలో విరివిగా అనుమతి ఇస్తున్నాము. ఈ కోర్సులు ఇంట్రడ్యూస్ చేయటం ద్వారా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండే వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పిస్తున్నాము. నాగేందర్‌గారు స్పెసిఫిక్‌గా ఒక కళాశాలగురించి చెప్పారు. అది ప్రభుత్వ కళాశాలని వారే ఒప్పుకున్నారు. ఎవరో వ్యక్తులు అక్కడ ఆధిపత్యం చెలాయిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ యాజమాన్యంలో కళాశాలలో ఇతరులు ఆధిపత్యం చెలాయించటం అక్రమం. దానిమీద సమగ్ర విచారణ జరిపించి అవసరమైన చర్యలు తీసుకుంటాము.

MADAM SPEAKER: That is a girls college, please take care of it.

శ్రీ కరణం రామచంద్రరావు: రాములుగారు అచ్చంపేటలో ట్రైబల్ కళాశాల పెట్టాలనే ఆలోచన తెచ్చారు. ట్రైబల్ ఏరియాస్‌లో కళాశాలలు రావాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 520 మండలాల్లో కళాశాలలు లేవు, అటువంటి అన్నిచోట్ల కళాశాలలు రావాలని, క్రొత్తగా ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలని, కార్పస్ ఫండ్ రూ.2 లక్షల వరకు పెట్టాలని, ప్రతి స్టూడెంట్‌కు రూ.1000 సంవత్సరానికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వాలని, మూడు సంవత్సరాలపాటు దీనిని కొనసాగించాలని ప్రభుత్వానికి ఆలోచన ఉంది. నూతన విధానం కూడా ఒకటి నిర్ణయించాము. దాంట్లో ఇది కూడా వస్తే పరిశీలిస్తాము. లేకుండా ప్రభుత్వపరంగా దానిని నెలకొల్పటానికి తప్పకుండా ప్రయత్నంచేస్తాము.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: మా ప్రశ్నకు సమాధానం చెప్పలేదు.

శ్రీ ఎస్. రాజయ్య: ఒక్క అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ నోముల నరసింహయ్య: ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న అధక్షా.

(అంతరాయం)

శ్రీ కరణం రామచంద్రరావు: గౌరవసభ్యులు, లెక్చరర్స్ భర్తీ విషయంలో ప్రతిపాదనలు తెచ్చారు. ప్రభుత్వం కాంట్రాక్ట్ బేసిస్‌మీద అందరినీ అపాయింట్ చేయాలనే నిర్ణయం తీసుకుంది. అది పరిశీలనలో ఉంది. త్వరలో కాంట్రాక్ట్ పద్ధతి మీద మొత్తం ఖాళీలను నింపటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. వివేకానందరెడ్డి: మేము క్రొత్త కళాశాలలగురించి అడుగుతున్నాము. కొన్ని ఎయిడెడ్ కళాశాలలు మెర్జ్‌చేస్తారా అని అడిగాము. అది ఎంతవరకు వాస్తవం? మీరు మాకు అవకాశం ఇచ్చినప్పుడు మేము అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పకపోతే ఎట్లా?

శ్రీ కరణం రామచంద్రరావు: కాలేజెస్ మెర్జ్ చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఉన్న ఖాళీలు నోటిఫై చేయలేదు. కాంట్రాక్ట్ పద్ధతిలో అవన్నీ త్వరలోనే టేకప్ చే యటానికి ప్రయత్నంచేస్తాము. స్పెసిఫిక్‌గా ఒక కళాశాల మూతపడుతుందని చెప్పారు. దానిగురించి పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎస్. రాజయ్య: మేడమ్, అవకాశం ఇవ్వండి.

శ్రీ డి. నాగేందర్: హైదరాబాద్ కలెక్టర్ బన్వర్‌లాల్‌గారు రూ.10 లక్షలు కంప్యూటర్ కోర్సుల కొరకు శాంక్షన్ చేశారు. తరువాత వారు అవన్నీ తీయించారు. స్టూడెంట్స్‌ను పంపించేసి ప్రిన్సిపాల్‌ను హెరాస్ చేస్తున్నాడు. ఎడ్యుకేషన్ సెక్రటరీతో సహా అందరూ ఇన్‌వాల్వ్ అయ్యారు. దీనిగురించి నేను చాలా స్పెసిఫిక్‌గా చెబుతున్నాను.

మేడమ్ స్పీకర్: వెరిఫై చేయించండి.

శ్రీ కరణం రామచంద్రరావు: నాగేందర్‌గారు చెప్పిన విషయాలపై ప్రత్యేకంగా విచారణ జరిపించి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎస్. రాజయ్య: మేడమ్, అవకాశం ఇవ్వండి.

శ్రీ నోముల నరసింహయ్య: కనీసం మాట్లాడటానికి కూడా అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్: ప్లీజ్, కూర్చోండి. మీరు ఇదే పద్ధతిలో ఉంటే మిగిలిన క్వశ్చన్స్ అన్నీ deemed to have answered అని చెబుతాను.

## కుటీర పరిశ్రమల అభివృద్ధి

ప్రశ్న నెం.132(1277)

సర్వశ్రీ: జి. బుచ్చయ్యచౌదరి,(రాజమండ్రి), డి. శివరాం, (కందుకూరు), పల్లె రఘునాథరెడ్డి,(నల్లమడ), కె. కోటేశ్వరరావు, (మధిర), జి. నగేష్,(బోథ్), ఎన్. స్వామిదాస్,(తిరువూరు), డి. ఉమామహేశ్వరరావు,(నందిగామ): గౌరవనీయులైన చిన్నతరహా పరిశ్రమలశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) మలేషియా, జపాను, కొరియా, చైనాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కుటీర పరిశ్రమలను అభివృద్ధిచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉందా?

(బి) అయితే, ఆ ప్రతిపాదన ప్రస్తుతం ఏ దశలో ఉంది?

చిన్నతరహా పరిశ్రమలు మరియు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలిశాఖా మంత్రి (శ్రీ టి. సీతారాం):

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, రాష్ట్రంలోని లక్షలాదిమంది నిరుద్యోగులకు సంబంధించిన సమస్య ఇది. దీంట్లో కొంత క్లారిటి కావలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో కేవలం 2,90,000 కుటీర పరిశ్రమలు మాత్రమే ఉన్నాయి. ప్రపంచంలో అన్నింటికంటే సహజమైన వనరులు, మానవ వనరులు. వాటిని ఉపయోగించుకుని వస్తూత్పత్తి చేసి పని కల్పించే ధ్యేయంతో కుటీర, చిన్న పరిశ్రమలు స్థాపించవలసిన అవసరం ఉంది. చైనా, కొరియా, తైవాన్‌లలో..........

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అడగండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: కొంచెం క్లారిటీ ఇక్కడ కావాలి. ఆయా దేశాల్లో ప్రయారిటీ ఇచ్చినందువల్ల అక్కడ లక్షలాదిమందికి ఉపాధి దొరుకుతుంది. ఇక్కడ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌కు, కంప్యూటర్స్ నేర్చుకున్నవారికి మాత్రమే జాబ్స్ సరిగా దొరుకుతున్నాయి, వారికి ప్రపంచవ్యాప్తంగా మంచి మార్కెట్ కూడా ఉంది. అయితే నిరుద్యోగులుగా ఉన్న మరికొందరి కోసం చిన్న పరిశ్రమల అవసరం ఉంది. నేడు అనేక పరిశ్రమలు నష్టపోతున్నాయి, కొన్ని మూతపడుతున్నాయి. వాటికి మార్కెట్ సక్రమంగా లేకపోవటంవల్ల, ఆర్థికపరమైన సహకారం లేకపోవటంవల్ల, కొందరు సబ్సిడీలు భోంచేస్తున్నందువల్ల అవి మూతపడటంవల్ల అనేకమందికి ఉపాధి కోల్పోతున్నారు. కాబట్టి ఈ విషయంలో ఒక పాలసీ తీసుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: బుచ్చయ్యచౌదరిగారు సీనియర్ మెంబర్. వారు కూడా ఉపన్యాసం ఇస్తే మాకు టైమ్ దొరకదు. మా టైమ్ అంతా అయిపోతుంది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: ఇదే ప్రశ్న నేను ఎప్పుడైనా ప్రశ్నిస్తే మీరు సమాధానం చెప్పలేని పరిస్థితి వస్తుంది.

మేడమ్ స్పీకర్: మీరు ప్రశ్న అడగండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: ఈ రాష్ట్రంలో ఎన్నో సహజ వనరులు ఉన్నాయి, ముడిపదార్థాలు ఉన్నాయి. మనం వస్తువులను బయటనుండి ఉత్పత్తిచేసుకుంటున్నాము. ఉదాహరణకు తోలు పరిశ్రమను తీసుకుంటే దేశంలో 10% పశుసంపద మన రాష్ట్రంలో ఉంది. ఇక్కడ ఉన్న తోలును బయటవారు తీసుకెళ్లి ఫినిష్‌డ్ గూడ్స్‌గా తయారుచేసి ఎక్స్‌పోర్ట్‌చేస్తున్నారు. సుమారు రూ.5000 కోట్లు విలువైన వాటిని దేశంలో ఎక్స్‌పోర్ట్ చేస్తుంటే అందులో మనం చేస్తున్నది కేవలం .1% మాత్రమే. కనుక అటువంటి వాటిని ఇక్కడ యాన్సిలరీ యూనిట్స్ పెట్టుకుంటే కొంతమందికి ఉపాధిలభ్యమౌతుంది. మార్కెట్ కూడా ఉంది. అయితే దీంట్లో మధ్య దళారీలు లేకుండా చేయాలి. అటువంటప్పుడే ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి. మనకు పంబర్తిలో కలంకారీ పరిశ్రమలు ఉన్నాయి. పానిపట్టులో కూడా అవి ఉత్పత్తి అవుతున్నాయి. దేశంలో రూ. 1000 కోట్లు విలువైన వీటిని ఎక్స్‌పోర్ట్ చేస్తుంటే మన రాష్ట్రం నుండి కేవలం రూ.50 కోట్లు విలువైన సరుకులను మాత్రమే ఎక్స్‌పోర్ట్ చేయగలుగుతున్నాము. కళంకారి, బట్టల పరిశ్రమలు మనవద్ద ఉన్నప్పటికీ మనం సరిగా ఉపయోగించుకోవటం లేదు. ఇతర రాష్ట్రాలవారు వీటిని బాగా ఉపయోగించుకుంటున్నారు. మనం అక్కడనుండి తెచ్చుకుంటున్నాము, ఉత్పత్తి చేయటంలేదు. దయచేసి కుటీర పరిశ్రమలు,

చిన్న పరిశ్రమల మీద ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించి, వాటిని ఆదుకుని నిరుద్యోగ సమస్యను కొంతవరకైనా తొలగించాలి. అందుకొరకు ఒక సమగ్రమైన ప్రణాళిక రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలి.

శ్రీ టి. సీతారాం: గౌరవసభ్యులు చెప్పినవిధంగా మనకు అపారమైన సహజ సంపదలు ఉన్నాయి. మనకు జిల్లాలవారీగా పారిశ్రామిక కేంద్రాలు ఉన్నాయి. ఆయా జిల్లాల్లో మనకు లభ్యమౌతున్న ముడిపదార్థాలు తెలుసుకునేందుకు జిల్లాలవారీగా ఖచ్చితమైన, స్పష్టమైన ఒక ప్రణాళిక తయారుచేయబడింది. మానవ వనరులను కూడా జోడించి సహజ సంపదలను బయటకు తీసి అధునాతనమైన టెక్నాలజీని వినియోగించుకుంటూ ముందుకుపోవాలనే ఆలోచనతోనే టి.టి.డి.డి.సి.లను జిల్లాకు ఒకటి చొప్పున నెలకొల్పటం జరిగింది. సహజ వనరులను మానవ వనరులతో, అధునాతన టెక్నాలజీతో జోడించి ఎవరైతే ఎంటర్‌ప్రెన్యూర్స్ మరియు గ్రూప్ కాన్సెప్ట్‌తో ఉన్నవారు ముందుకు వస్తారో వారికి ప్రత్యేకమైన శిక్షణ ఇప్పించి ముందుకుతీసుకుపోవాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈనాడు టి.టి.డి.డి.సి.లను నెలకొల్పటం జరిగింది.
ఉ.9.20

శ్రీ టి .సీతారామ్:- రాష్ట్ర స్థాయిలో కూడా అందుకు సంబంధించిన రిసోర్స్ పర్సన్స్‌కు గాని, అలాగే ఎంటర్ ప్రూనర్స్‌కుగాని శిక్షణ ఇవ్వడం కోసం ఎన్ఐఆర్‌డి, నిసెట్, నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్, అలాగే రామానందతీర్థ ఇనిస్టిట్యూట్ తదితర ట్రెయినింగ్ సంస్థలను మనం ఎస్టాబ్లిష్ చేసుకున్నాము. అంతేగాకుండా ఇటీవల కాలంలో రంగారెడ్డి జిల్లా, మేడ్చల్‌లో నాలెడ్జ్ పార్కు ఒకటి పెట్టుకున్నాం, అందులో కామన్ ఫెసిలిటీస్ సెంటర్‌ను ఎస్టాబ్లిష్ చేశాము. వుమెన్ ఎంట్రిప్ర్యూనర్స్‌కు ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వడం కోసం ఈ మధ్యన 'ఎలిప్' ఆర్గనైజేషన్‌లో ఒక సెంటర్‌ను ప్రారంభించాం . అందులో కూడా కామన్ ఫెసిలిటీస్ సెంటర్‌ను పెట్టుకున్నాము. ఇటీవల కాలంలో ట్రెయినింగ్ అండ్ డెవలప్‌మెంట్ కాన్సెప్ట్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది . తద్వారా ఇండివిడ్యువల్ ఎంటర్ ప్ర్యూనర్స్‌గాని, గ్రూప్ కాన్సెప్ట్‌లో వున్న గ్రూప్ ఎంటర్ ప్ర్యూనర్స్‌కు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి కుటీర పరిశ్రమలు గాని, టినీ ఇండస్ట్రీస్‌ను గాని ముందుకు తీసుకపోవడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె .కోటేశ్వరరావు:- మేడమ్ స్పీకర్, నిర్థిష్టంగా ఎక్స్‌పోర్టు చేయడానికి సిఎంఇవై గ్రూపులు, డ్వాక్రా గ్రూపులు తయారు చేసిన వస్తువులకు అవకాశం వుంది కాబట్టి వారిని ఎంకరేజ్ చేసి, ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా, ఆదాయ వనరులు పెంచడానికి ప్రభుత్వం ఏమైనా కార్యక్రమాలు చేపడుతోందా? అలాగే స్థానికంగా ఎక్స్‌పోర్టు అవకాశాలు లేని లేసులు, పోచంపల్లి వస్తువులు, ప్రాచుర్యం పొందిన వాటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రభుత్వం వాటిని ఎంకరేజ్ చేస్తుందా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

డా. డి.శివరామ్:- మేడమ్ స్పీకర్ , ఈ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కు, ఖాదీ గ్రామీణ పరిశ్రమలకు సబ్సిడీలు ఇస్తున్నారు, లోన్లు ఇస్తున్నారు, అంతవరకు బాగానే వుంది. అయితే ఇవి ఉత్పత్తి మొదలు పెట్టిన తర్వాత క్వాలిటీ కంట్రోలు లేకపోవడం, ప్యాకింగ్ వంటివి సరిగా లేకపోవడం వల్ల మార్కెటింగ్ సరిగా జరగడం లేదు, దానివల్ల చాలావరకు ఇవి సక్సెస్‌ఫుల్ కావడం లేదు. కావున క్వాలిటీ కంట్రోలు చేయించి మార్కెటింగ్ సదుపాయాలు కలుగజేస్తే, ఇచ్చిన సబ్సిడీలు ఉపయోగపడతాయి, లోన్లు తిరిగి చెల్లించడానికి అవకాశం ఉంటుంది . ఆ మధ్యన మేము అమెరికా టూర్ వెళ్లినపుడు అక్కడ చైనీస్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి బోలెడన్ని బట్టలు, ఇతర వస్తువులు చాలా బాగున్నాయి, మంచి మార్కెట్ వుంది వాటికి .మంచి క్వాలిటీ గల వస్తువులు, ప్యాకింగ్ లాంటివి బాగా వున్నాయి కాబట్టే వాటికి మార్కెటింగ్ వుంది, కావున అదే పద్ధతిలో మన ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటే బాగుంటుంది, ఆవిధంగా ఎందుకు చేయలేదో కూడా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి .సీతారామ్:- గతంలో ఈ టినీ పరిశ్రమలకు, ఇతర వాటికి ఋణాలు ఇచ్చిన తర్వాత అవి గ్రౌండ్ అయ్యాయా, ప్రాపర్‌గా నడుస్తున్నాయా లేదా? టేకాఫ్ ఏ డైరెక్షన్‌లో వుంది, ఏవిధంగా జరుగుతోంది, ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగ్ ఎలా వుంది, ఫారెన్ మార్కెట్ ఎలా వుంది, డొమెస్టిక్ మార్కెట్ ఎలా వుందనే విషయాలను ఎవాల్యుయేషన్ చేసి చర్యలు తీసుకునేందుకు మానీటరింగ్ మెకానిజం లేకుండా పోయింది. ఇటీవల కాలంలో టిటిడి లు వచ్చిన తర్వాత టాస్క్‌ఫోర్స్‌ను పెట్టుకున్నాం . లోను శాంక్షన్ అయిన తర్వాత, ఇండస్ట్రీ గ్రౌండ్ అయిందా, లేదా? బ్యాంకర్స్ సవ్యంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారా? లేదా? ప్రాడక్టుకు మార్కెట్ ఎలావుంది?ఫారెన్ మార్కెట్ ఎలా వుంది, డొమెస్టిక్ మార్కెట్ ఎలా వుందనే విషయాలను తెలుసుకోవడానికి ఈరోజు మనం ఇంటర్‌నెట్‌లో ఇ-కామర్స్‌ను పెట్టుకున్నాం . అక్కడున్న ట్రెండ్ ఫాల్స్‌ను దృ ష్టిలో పెట్టుకుని ఇక్కడ మార్కెటింగ్ స్ట్రాటజీ ని మార్చుకుంటున్నాం . ఇటీవల కేంద్ర ప్రభుత్వ ం మల్టీ నేషనల్ కంపెనీలకు చెందిన అనుబంధ సంస్థలకు, యాన్సిలరీస్‌కు లైసెన్సు ఇవ్వడం వల్ల డొమెస్టిక్ మార్కెట్‌లో సామాన్య ప్రజలు ఉపయోగించే వస్తువులను వారు మార్కెట్ చేయడంతో, వాటితో ఈ డ్వాక్రా గ్రూపులు, ముఖ్యమంత్రి యువశక్తి గ్రూపులు, టినీ ఇండస్ట్రీస్ తయారుచేసిన వస్తువులు పోటీలో నిలబడలేక కొన్ని సమస్యలు ఎదుర్కోవడం జరుగుతోంది . కావున వీళ్లకు కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసి, స్కిల్స్‌ను డెవలప్ చేయాలనే ఆలోచనతో మానీటరింగ్ మెకానిజాన్ని, టాస్క్‌ఫోర్సును పెడుతున్నాం . ఎక్కడైతే సమస్యలున్నాయో వాటిని పరిష్కరించడానికి, ఎక్కడైతే ఆర్థిక సహాయం అవసరమో అక్కడ చేయడానికి, అదేవిధంగా టెక్నికల్ అసిస్టెన్స్ ఇవ్వడానికి టాస్క్‌ఫోర్సులో అన్ని డిపార్టుమెంట్లకు సంబంధించిన అనుభవజ్ఞులైన వ్యక్తులను పెట్టి వీటిని ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి గ్రామంవద్ద కొత్త కాలువకై ప్రతిపాదన

## క్వశ్చన్ నెం .133(214)

**శ్రీ యు . పురుషోత్తమరెడ్డి (రామన్నపేట్) :** గౌరవనీయులైన భారీ, మధ్య తరహ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు వ్యవసాయ అవసరాల నిమిత్తం నల్లగొండ జిల్లా, తిరుమలగిరి గ్రామంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద ఒక కాలువ కోసం శంఖుస్థాపన చేసిన మాట నిజమేనా?

బి) అయితే, ఇది ఎప్పటికి పూర్తవుతుంది?

సి) లేనట్లయితే, జాప్యానికి గల కారణాలు ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి(శ్రీ ఎం .వెంకటేశ్వరరావు)**

ఎ) అవునండీ

బి) శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ పనులను నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని నిర్ణయించడమైనది .

సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె.ఆర్ .సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, నల్గొండ జిల్లాకు ఈ కాలువ చాలా అవసరం . ఈ కాలువకు ముఖ్యమంత్రిగారు ఏ సంవత్సరంలో శంఖుస్థాపన చేశారు? ఆ సంవత్సరం నుంచి ఈరోజు వరకు ఆ కాలువ కోసం ఎంత నిధులను కేటాయించి, ఎంత ఖర్చు చేశారు? ఇది మొదటి ప్రశ్న . రెండవ ప్రశ్న ఏమంటే, ఈ ఫేజ్- 2 పనులను నాలుగు సంవత్సరాల్లో పూర్తి

చేయడానికి నిర్ణయించడమైనదని చెప్పారు. దీనికి కావలసిన డబ్బు ఎంత? మీరు ఈ సంవత్సరం కేటాయించిన డబ్బు ఎంత? ఈపనులను మన రాష్ట్ర ప్రభుత్వ నిధులతోటే టేపక్ చేస్తున్నారా? లేక వేరే ఫండిగ్ ఏజన్సీ నుంచి నిధులు తీసుకొస్తారా? అక్కడి నుంచి నిధులు తీసుకరావడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి? మీ ప్రయత్నాల ద్వారా ఏదైనా లింకప్ ఏర్పాటు చేశారా? మూడవ ప్రశ్న ఏమంటే, ఈ స్టేజ్-2కు ఎన్ని టిఎంసి ల నీరు వస్తుందని మీరు ఎన్విసేజ్ చేశారు? అనుకున్నంత నీరు రాకపోతే ప్రత్యామ్నాయానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా? దయచేసి వీటికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకర్‌రావు(వర్ధన్నపేట్):- అధ్యక్షా, శ్రీరాంసాగర్ ఫేజ్-2కు గౌరవ ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేయడం జరిగింది. చాలా సంతోషం, అయితే ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? ల్యాండ్ అక్విజిషన్ ఏమైనా జరిగిందా? టెండర్స్‌ను ఏమైనా పిలవడం జరిగిందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. మరొక విషయమేమంటే, శ్రీరాంసాగర్‌కు సంబంధించి వరంగల్‌లో ఎఐబిపి కింద రూ .494 కోట్లు ఖర్చు చేయడం జరిగింది . ల్యాండ్ అక్విజిషన్‌కు ఎంత ఖర్చు అయిందో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా గత నాలుగైదు సంవత్సరాల నుంచి ఈ శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేశారు? గత అయిదు సంవత్సరాల కింద కాంగ్రెస్ పరిపాలనలో ఎంత ఖర్చు చేశారో కూడా తెలియజేయాలి. 284 కాంటూరు వరకు పనులు అయ్యాయి, కాని ఫారెస్ట్ క్లియరెన్స్ లేక మహబూబాబాద్ నియోజక వర్గం దగ్గర ఆగిపోయింది. మూడు లక్షల ఎకరాలను నీరు ఇవ్వడ ం జరుగుతుందని గతంలో చెప్పారు. ఇంతవరకు ఎన్ని ఎకరాలకు నీరు ఇచ్చారు? ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం మీరు కృషి చేశారా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఎస్ఆర్ఎస్పి ఫేజ్-2 కు చివరలో వున్న నల్గొండ జిల్లాకు నీరు అందివ్వాలనే ఉద్దేశ్యంతో 6.3.96లో ముఖ్యమంత్రిగారు ఆ కాలువకు శంఖుస్థాపన చేసిన విషయం వాస్తవమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.30

ఆ కార్యక్రమాన్ని 6-3-96న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఫౌండేషన్ వేసిన మాట వాస్తవమే. ఈ సందర్భంగా గౌరవ సభ్యులు గోవర్ధన్ రెడ్డిగారికి, సురేష్‌రెడ్డిగారికి లింకప్ చేయవలసిన అవసరం ఉంది. ఎస్ఆర్ఎస్పికి దానిలో అవసరమైన నీరు స్టేజ్-2కి ఎంత? అంత అవైలబిలిటీ ఉందా? ఈ సంధర్భంగా తెలియచేసేది, ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2లో కాకతీయ కెనాల్ 284 నుంచి చివరి వరకు తీసుకోవాలంటే, మైల్ 346.88 వరకు త్రవ్వి మూసీలో కలువవలసి ఉంది. దాదాపు 63కి.మీ. అలాగే స్టేజ్-2లో కడెం ప్రాజెక్టులో ఉన్న మైల్ 77 నుంచి 144 వరకు నూతన కాలువ నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. కడెం కెనాల్ క్రింద ఉన్న కొంత పార్ట్ మోడ్రనైజేషన్ చేయవలసిన అవసరం ఉంది. దాదాపు ఐదు లక్షల పంతొమ్మిది వేల ఎకరాల న్యూ ఆయకట్టు క్రింద 68 వేల ఎకరాలు స్టెబిలైజేషన్ క్రింద వస్తుంది. వారు ఎస్టిమేట్సు అడిగారు. దాదాపు 95-96 ఎస్ఎస్ఆర్ క్రింద రు.697.7కోట్లు , 98-99 క్రింద రు.993కోట్లు ఎస్టిమేట్సుకు వచ్చింది. దీనిని నల్గొండ జిల్లాలో తీసుకున్నారు. పనుల వివరాలు అడిగారు. నల్గొండ జిల్లాలో మైల్ 330 నుంచి మైల్ 347 వరకు వస్తుంది. దీనికి రెండు లక్షల డెబ్బై ఒక్క వేల ఎకరాలు నల్గొండ జిల్లాలో ఉంది. దానికి కావలసిన ల్యాండ్ అక్విజిషన్ ప్రాసెస్ అంతా మొదలైంది. దాని క్రింద భూసేకరణ చేయడమైంది. మిగతాది ఆరు వారాలలో దాదాపు ల్యాండ్ అక్విజిషన్ డిపార్ట్‌మెంట్ ఐడెంటిఫికేషన్ జరుగబోతుంది. అలాగే కొంత ఏరియా ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్స్ ఫిక్సేషన్ చేస్తున్నారు. దీనికి కావలసిన మెయిన్ కెనాల్ త్రూ చేయాలని, మెయిన్ కెనాల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఐపి లేట్ అయింది. మెయిన్ కెనాల్‌ని తీసుకురావాలని ఎఐబిపి క్రింద అలకేట్ చేయడం జరిగింది. రు.264కోట్లతో ఎఐబిపి క్రింద ఇవ్వడం జరిగింది. అదే సందర్భంలో సిడబ్లుసి క్లియరెన్స్ కూడా 96లో వచ్చింది. అయినా కండిషనల్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంలో ఫారెస్ట్ క్లియరెన్స్, పర్యావరణ పర్మిషన్, ఆర్ అండ్ ఆర్ కండిషన్సు ఉన్నాయి. ఫారెస్ట్ వారు మొదట్లో కండిషనల్‌గా ఇచ్చారు. ఎస్ఆర్ఎస్పి స్టేజ్-1కు క్లియరెన్సు ఇచ్చినా, బ్యాచ్‌లో క్లియరెన్సు తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బంది

అవుతుంది. గౌరవ సభ్యులు దయాకర్ రెడ్డిగారు చెప్పినట్లు నాలుగైదు సార్లు ప్రపోజల్స్ పంపినా ఫారెస్ట్‌లో ఉన్న దానిని ఇవ్వమని రిజెక్ట్ చేశారు. ఆఖరికి పైపులైనుతో అయినా వేసుకోండి కాని దానిని ముట్టుకోవడానికి లేదన్నారు. ఆల్టర్‌నేట్‌గా తీసుకోవడానికి మరల పంపించాము. అది వచ్చేట్లు ఉంది. దానికి ఆదిలాబాద్‌లో ఉన్న ఫారెస్ట్ క్లియరెన్స్ జాప్యం అవ్వవచ్చు. నల్గొండ జిల్లాలో ఫారెస్ట్ క్లియరెన్స్‌లేదని గుర్తు చేస్తున్నాను. ప్రాసెస్ నాలుగు సంవత్సరాలు టైమ్ పడుతుందని చెప్పాను. దానిలో ఫైనాన్షియల్ టైఅప్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇది భారీ ప్రాజెక్ట్. ఇందాక మీరు చెప్పినట్లు ఐపి క్రియేట్ చేయాలంటే రు.1000కోట్లు పడుతుంది. కనీసం ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ క్రింద చేయాలన్నా, ఇందాక నేను చెప్పినట్లుగా ల్యాండ్ అక్విజిషన్ ప్రాజెక్ట్ ప్రాసెస్ కంప్లీట్ చేస్తున్నాము. స్ట్రక్చర్స్‌కు కొంత ఎక్స్‌పెండిచర్ ఖర్చు పెడుతున్నాము. దాని కోసం బడ్జెట్‌లో రు.20కోట్లు పెట్టడం జరిగింది. ఆన్ గోయింగ్ క్రింద ఎఐబిపి ఫండ్సు టాప్ చేయవచ్చు. ఆ విధంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను. దానిలో ఉన్న ఎలకేషన్‌లో దాదాపు 145 టిఎమ్‌సిలు స్టేజ్-1కి సరిపోతుంది. ఒరిజినల్‌గా 15 లక్షల ఎకరాలకు అనుకుంటే ఈ రోజు తొమ్మిది లక్షల ఎకరాలు ఉన్న స్టేజ్-1లో 7లక్షల ఎకరాలు మాత్రమే ఐపి కి చేయగలుగుతున్నాము. యూటిలైజేషన్‌లో 5 లక్షల ఎకరాలకు మాత్రమే జరుగుతుందని సభ్యులకు తెలుసు. ఈ సందర్భంగా ఈ రోజుకు ఎస్ఆర్ఎస్‌పికి రు.1522కోట్లు పెడితే ఇప్పటి వరకు రు.800 కోట్లు విడుదల జరిగినాయి. ఈ ఐదు సంవత్సరాలలో రు.717కోట్లు ఖర్చు అయ్యాయి. దానికి కావలసిన నీరు విషయంలో కొంత షార్టేజ్ ఉందనే మాట సిడబ్లుసి కాగితంమీద పెట్టక పోయినా, గతంలో మా దగ్గరకు వచ్చినపుడు స్పష్టంగా చెప్పడం జరిగింది. దీనిని ఆరు జిల్లాలకు కవర్ చేసేటప్పుడు ఈ ఇబ్బంది ఉంటుంది. ఐపిలో ఉన్న ఏరియాలో సింగిల్ క్రాప్‌కు 15 లక్షల ఎకరాలు లక్ష్యంగా పెట్టుకున్నా వెట్ జరుగుతుందా, లేదా? అనిపిస్తుంది. సాగుచేస్తున్న వారు వెట్‌ను కంపల్సరీ చేయాలని కోరిన సందర్భాన్ని కూడా సభకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః మేడమ్ స్పీకర్ మినిస్టరు గారు రిప్లై చాలా పెద్దగా ఇచ్చారు. కాని మేము అడిగింది, 96లో ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసిన తరువాత అప్పటి నుంచి ఇప్పటి వరకు డబ్బులు ఎంత కేటాయించారు? ఎంత ఖర్చు పెట్టారు? దీనికి కావలసిన నిధులు లేటెస్ట్ ఎస్ఎస్ఆర్ ప్రకారం రు.990 కోట్లు అని మినిస్టరు గారు చెప్పారు. అంచనాలు వేశారు. డబ్బులు తీసుకురావడానికి ఎవరెవరితో టైఅప్ చేశారు? ఆ నీళ్లు సరిపోయే పరిస్థితి లేదని మినిస్టరుగారు చెప్పారు. దానికి కారణం పైనున్న మహారాష్ట్ర వారు టాప్ చేస్తున్నారని అన్నారు. సిడబ్లుసిలో దీని గురించి అడిగి, కావలసిన నీళ్లు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తారా? ఈ సంవత్సరం ఈ కాలువకు సబంధించి బడ్జెట్‌లో సుమారు రు.1000 కోట్లు కావాలంటున్నారు. ఈ బడ్జెట్‌లో ఎంత డబ్బులు కేటాయించారు? స్టేజ్-2 నల్గొండ, ఆదిలాబాద్ అంటున్నారు. దీనికి ఎంత కేటాయించారు? ఆ వివరణ దయచేసి చెప్పండి.

శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావుః క్వశ్చన్ చాలా పెద్దగా అడిగారు. స్టేజ్-2లో సరస్వతి కెనాల్ కూడా ఉంది.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః మినిస్టరు గారు అంగీకరిస్తున్నారు. కాకతీయ, సరస్వతి కెనాల్ స్టే జ్-2లో ఉన్నాయి. వీటికి బ్రేకప్ ఇవ్వండి. ఆదిలాబాద్‌లో ఎంత కేటాయించారు? నల్గొండకు ఎంత కేటాయించారు?

శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావుః ఇందాకే స్పష్టంగా చెప్పాను. దాదాపు రు.1000 కోట్ల ప్రాజెక్ట్ ఇది నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయాలని అన్నాము. మీరు సీనియర్ మెంబర్స్. ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్ కట్టిన తరువాత మొన్నటి వరకు రు.800 కోట్లు ఖర్చు పెట్టి, ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ క్రింద విడుదల చేసిన సంగతి మీకు గుర్తుచేస్తున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః గత చరిత్ర వద్దు.

శ్రీ ఎమ్ .వెంకటేశ్వర రావుః ఈ రోజున రు.717 కోట్లు మోబిలైజ్ చేసి, దాదాపు 3,4 సంవత్సరాలలో ఇయర్‌వైజ్ బ్రేకప్ ఇస్తారు. స్టేజ్-1ని పూర్తిగా కంప్లీట్ చేయాలని, అదే కెనాల్ ద్వారా స్టేజ్-2 అని కూడా గుర్తు చేసుకోవాలి. అంటే వాటర్ షెడ్ ఉన్న పరిస్థితిని మీకు కూడా చెబుతున్నాను.
ఉ.9.40

వారు సింపుల్‌గా చెప్పారు. పైన వచ్చే దాని నుంచి మహారాష్ట్రలో ట్యాప్ చేస్తున్నారు కనుక ఇబ్బంది ఉందన్నారు. అది వాస్తవం కాదు. ఎస్.ఆర్.ఎస్.పి నీరు ప్రాజెక్టులో నీటి ఎలొకేషన్‌లో స్పష్టంగా అవైలబిలిటీతో సహా చెప్పాము.స్టేజ్ -2కి ,45, స్టేజి-1కి, 145 గాను ఇచ్చిన విషయం గుర్తు చేస్తున్నాను. ఈ రోజుకీ వాడుకుంటున్నాము. పైన కూడా దాని కంటే ఎక్కువ మొత్తం వాటర్‌ని స్టేజి-1లో వాడుతున్నాము. అవైలబిలిటీలో ఇబ్బంది ఉంది. అయినా సమగ్రంగా ఆలోచించి, బెల్లంపల్లి వద్ద బ్యారేజి నిర్మాణం చేసి, సరస్వతీ కెనాల్‌కి లిఫ్ట్ ద్వారా సప్లిమెంట్ చెయ్యాలని, స్టేజి-1 క్రింద గల డి-83, డి-86కి గాను సుమారు 19.75 టి.ఎం.సిలు లిఫ్ట్ చేసి సప్లిమెంట్ చేసి, మరొక 20 టిఎంసిలను, ఎన్.టి.పి.సికి ఒక 10 టి.ఎం .సిలను సప్లిమెంట్ చేసి మొత్తం 45 టి.ఎం .సిల వాటర్‌ను స్టేజి-2కి అవైలబిలిటీ క్రింద చేయాలనే ఉద్దేశంతో వర్కవుట్ చెయ్యడం జరుగుతోంది. స్టేజి-2లో 284 మైలు వరకు కంప్లీట్ కాలేదు. అదంతా ఈ 5 సంవత్సరాలలో 234 మైలు నుంచి 84 మైలు వరకు ఇప్పుడు కంప్లీట్ చేస్తున్నాము. గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. ముఖ్యమంత్రిగారు 1996లో ప్రారంభించిన తరువాత, దానికి కావలసిన క్లియరెన్స్‌లను తెచ్చుకొని, ఏ విధంగా ఫండింగ్స్ తెచ్చుకోవాలనేది చూసి, మైలు 84 వరకు కంప్లీట్ చేసి, అక్కడ నుంచి స్టేజి-2కి కూడా చేస్తున్నాము. ఇంతకు ముందు చెప్పిన విధంగా రు. 993 కోట్లు వచ్చింది. బ్రేకప్ కావాలంటే ఇస్తాను. ఆన్ గోయింగ్ క్రింద చూపిస్తేనే ఫండింగ్ వచ్చే అవకాశం ఉంది. ఈ రు. 20 కోట్లు బడ్జెటులో పెట్టి, ల్యాండ్ ఎక్విజిషన్ పనులు మొదలు పెడితే ఎ.ఐ.బి.పి వారు ఇస్తారని ముందుకు వెడుతున్నాము. టైఅప్‌కి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కూడా ఇంకా ఎక్కువ వస్తే, దాంతో పాటు, ప్రపంచ బ్యాంకు నుండి కూడా వచ్చేట్లయితే వాటికి కూడా ప్రయత్నం చెయ్యాలని, కంప్లీట్ చేసే ఆలోచన ఉందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి(మునగోడు)ః అడిగిన ప్రశ్నకు జవాబు రాలేదు. 4 సంవత్సరాల నుంచీ ఎంత ఖర్చు చేశారు అంటే చెప్పలేదు. తెలంగాణాకు అన్యాయం జరుగుతోంది. మీరు కూడా ప్రొటెక్ట్ చెయ్యకపోతే ఎట్లా?

**(అంతరాయం)**

## చెరకు గిట్టుబాటు ధర

ప్రశ్న నెం .134 (254)

సర్వశ్రీ డి ఉమామహేశ్వర రావు, ఎ.వి. సూర్యనారాయణ రాజు(రాజోలు), పి. రఘునాధ రెడ్డి, శ్రీమతి పి. వరలక్ష్మి(విశాఖపట్నం), సర్వశ్రీ జి. బాబూరావు(చీపురుపల్లి), ఎస్. వెంకటేశ్వర రావు, సి. ముత్యంరెడ్డి(దొమ్మాట): గౌరవనీయులైన చక్కెర, పర్యాటక శాఖల మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ)చెరకు రైతులను, ఫ్యాక్టరీలను మాత్రమే కాకుండా పంటను రక్షించడానికి చెరకు కోసం గిట్టుబాటు ధరను నిర్ణయించేందుకు కేంద్రం మీద వత్తిడి తీసుకురావలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఆంధ్రప్రదేశ్ చెరకు పెంపకందారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ నుండి ప్రభుత్వానికి ఏదేని విజ్ఞాపన అందిందా?

బి) కనీస మద్దతు ధరను నిర్ణయించే అంశంపై కేంద్రంతో చర్చించే నిమిత్తం రాష్ట్రప్రభుత్వం చెరకు పెంపకందారులతో ఒక కమిటీని ఏర్పాటు చెయ్యవలసిందిగా ఆ విజ్ఞాపనలో అభ్యర్థించిన మాట కూడా నిజమేనా?

సి) అయితే, దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

డి) లేనట్లయితే ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉంది?

**చక్కెర, పర్యాటక శాఖల మంత్రి (శ్రీ ఇ. పెద్దిరెడ్డి) ః**

(ఎ,బి) లేదండీ. అయితే, ఆంధ్రప్రదేశ్ చెరకు పెంపకందారుల సంఘం అధ్యక్షుడి నుండి 3.12.99 తేదీ గల విజ్ఞాపన పత్రం అందింది. చెరకు ధరను పరిశీలించడం కోసం ఒక మంత్రిమండలి సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆ అభ్యర్థనలో కోరడం జరిగింది.

(సి, డి) రాష్ట్ర సలహా ధరపై ప్రభుత్వానికి సిఫారసులు చెయ్యడం కోసం చెరకు పెంపకందారుల సంఘాలు, చక్కెర ఫ్యాక్టరీల ప్రతినిధులతో చక్కెర శాఖ డైరెక్టర్, చెరకు కమీషనర్ చెయిర్ పర్సన్‌గా ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతుల ప్రయోజనాలను, ఫ్యాక్టరీల స్వయం పోషకత్వాన్ని పరిశీలనలోకి తీసుకున్న తరువాతనే ప్రభుత్వం రెండు విడతలలో రాష్ట్ర సలహా ధరను నిర్ణయించింది, అవేమంటే

ః1ః రాష్ట్రంలో సగటు గిరాకీ కాలం దిగుబడికి పైబడి ఫ్యాక్టరీల కోసం ఆ చక్కెర ఫ్యాక్టరీలు చెల్లించిన గత సంవత్సరం ధర అంటే రాష్ట్ర సలహా ధరకి పైబడి 3 శాతం పెరుగుదల.

ః2ః రాష్ట్రంలో సగటు గిరాకీ కాలం దిగుబడికి మించిన ఫ్యాక్టరీల కోసం, చెక్కెర ఫ్యాక్టరీలు గత సంవత్సరం ధర అంటే రాష్ట్ర సలహా ధరకి 4 శాతం పెరుగుదల.

శ్రీ డి. ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, చెరకు ధర క్రితం సంవత్సరం 9.9 శాతం రికవరీ వచ్చిన వారికి క్రితం సంవత్సరం మీద 4 శాతం ఎక్సెస్, బిలో 9.9 శాతం వచ్చిన వారికి 3 శాతం ఎక్సెస్ మీద రేటు నిర్ణయించారు. దాని వల్ల ఎక్కువ రికవరీ పర్సంటేజి వచ్చిన వారు నష్టపోయారు. ఈ సంవత్సరం రేటు నిర్ణయించేటప్పుడు ఈ విధంగా కాకుండా భార్గవా ఫార్ములా ప్రకారం సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన రెమ్యునరేషన్ ప్రకారం రు. 125.50 పైసలు ఇంతకు ముందు సంవత్సరానికి ఎస్.ఎ.పి ఉంది. అటువంటివి దృష్టిలో పెట్టుకుని రైతు సంఘాలతో మాట్లాడి, గిట్టుబాటు ధర చేసే ఆలోచన ఉందా? కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ 17 సంవత్సరాల క్రితం నుంచి ఉంది. ఈ రోజున నష్టాలతో నడుస్తున్నది. రైతులు ఇబ్బంది పడుతున్నారు. 1,40,000 మెట్రిక్ టన్నుల చెరకు పొలాల మీద ఉంది. ఆ రైతులను ఏ విధంగా ఆదుకుంటారు?

శ్రీ ఇ. పెద్దిరెడ్డిః గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న గత సంవత్సరానికి సంబంధించినది. కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి ఎస్.ఎ.పి ఎక్కువ పెంచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందా, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధర మీద రాష్ట్ర సలహా ధర నిర్ణయించడానికి ఏదయినా సమావేశాలు పెట్టి నిర్ణయించారా, తీసుకుంటే ఏ మేరకు ప్రగతి వచ్చింది అని అడిగారు. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఎస్ఎపి రు. 561 ప్రకటించింది. అంతకంటే ముందు సంవత్సరం రాష్ట్రప్రభుత్వం అడ్వయిజరీ ప్రైస్‌లో రు. 652.50 పైసలు గత సంవత్సరం చెల్లించాము. రు. 650 కనీసం ఎస్ఎపి ఉండాలని రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపింది. పంపిన తరువాత దాని మీద రు. 561గా ప్రకటించారు. గత సంవత్సరం చెల్లించిన దాని కంటే ఎక్కువగా

రైతులకు లాభం జరగాలనే ఉద్దేశంతో షుగర్ ఇండస్ట్రీ అంతా కూడా ఇబ్బందిలో ఉన్నా, ఎస్ఎపి చాలావరకూ ఫ్యాక్టరీలకు పేమెంట్ చేసే పరిస్థితి లేక కోర్టులకు వెళ్లిన సందర్భం ఉండగా, రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రైతులతో ఒక సమావేశం పెట్టి,ఒక శాస్త్రీయమైన అవగాహనతో ఎక్కువ రికవరీ వచ్చే ఫ్యాక్టరీలలో రైతులను ప్రోత్సహించాలని స్టేట్ ఏవరేజ్ పీక్ సీజన్‌లో గల రికవరీని దృష్టిలో పెట్టుకుని, 9.5 శాతం రికవరీకి క్రింద గల వారికి 3 శాతం అడిషినల్‌గాను, దానికి పైన అయితే 4 శాతం అడిషినల్‌గాను ఇవ్వాలని నిర్ణయించాము. ఆ విధంగా చూస్తే, రు. 19.60 పైసలు నుంచి రు. 33.20 పైసల వరకూ గత సంవత్సరం ఇచ్చిన ఎస్ఎపి మీద రైతులకు పేమెంట్ చేశాము. భారత దేశంలోనే ఈ రోజు మన రాష్ట్రంలో చాలా వరకూ ఈ కేన్ ధర పేమెంట్ చేశాము. భారతదేశంలో ఇప్పటి వరకు రు. 1000 కోట్లు రైతులకు బకాయిలు ఉన్న విషయం దృష్టిలో పెట్టుకుంటే, రైతులకు గిట్టుబాటు ధర లేదని బాధపడుతున్న విషయం వాస్తవమే. అదే సమయంలో ఇండస్ట్రీస్ కూడా కన్వర్షన్ కాస్ట్ , సెల్లింగ్ ప్రైస్ మధ్య వ్యత్యాసం అంతగా లేక ఎకనమికల్‌గా ఇబ్బందిగా ఉందని చెప్పడం జరిగింది. ఈ సీజన్‌లో ఇంత వరకూ ఎస్.ఎ.పిని ప్రకటించలేదు. రైతులతో సమావేశం ఏర్పాటు చేసి, ఈ సీజన్‌కు ఎస్.ఎ.పి నిర్ణయించడానికి చర్యలు చేపట్టామని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, ......

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. గం. 9. 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీనే.

ఉ.9.50

## జిల్లా గొర్రెల పెంపకందార్ల అభివృద్ధి సంఘాలకు ఎన్నికలు

ప్రశ్ననెం . 135(517)

సర్వశ్రీ ఎన్. నరసింహయ్య, ఎస్. రాజయ్య : గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) జిల్లా గొర్రెల పెంపకందారుల అభివృద్ధి సంఘాలకు వాటి పాలక సమితులకు ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వద్ద ఉందా?

బి) గొర్రెల పెంపకం అభివృద్ధి కోసం రాష్ట్ర స్థాయి సమాఖ్యను ఏర్పాటు చెయ్యడానికి జాప్యం జరుగుతున్నదా?

సి) రాష్ట్రంలో గొర్రెల పెంపకాన్ని మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలేమిటి?

**పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (డా. ఎస్. శివప్రసాద్)**

ఎ) యూనియన్లు ఏర్పాటయిన 20 జిల్లాలలో , 16 జిల్లాలలో ఇదివరకే ఎన్నికలు నిర్వహించడమయింది. మిగిలిన 4 జిల్లాలకు ఎన్నికలు త్వరలో నిర్వహించడమవుతుంది చిత్తూరు, కృష్ణా జిల్లాలలో ఆయా జిల్లా యూనియన్లు ఏర్పాటయిన వెంటనే ఎన్నికలు నిర్వహించడమవుతుంది.

బి) రాష్ట్ర స్థాయి గొర్రెల పెంపకం అభివృద్ధి సహకార సమాఖ్యను ఏర్పాటు చెయ్యాలని ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

సి) రాష్ట్రంలో గొర్రెల పెంపకాన్ని అభివృద్ధి పరచడానికి సాధ్యమైన అన్ని చర్యలను తీసుకోవడమయింది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఒకసారి మా పరిస్థితి ఆలోచిస్తే దైన్యంగా ఉంది. ఎందుకంటే మైక్‌కు నోచుకోకుండా పోతున్నాము. చెరకుకు సంబంధించిన ప్రశ్నలో మా పేరు ఉన్నా అవకాశం రాలేదు.

ఈ ప్రశ్నకు సంబంధించి 1997లో ఎన్నికలు జరిగాయి గొర్రెల పెంపకందారుల సొసైటీకి. ఆ ఎన్నికలు అయిపోయాయి. మిగతా కోఆపరేటివ్ సొసైటీలకు ఎన్నికలు అయిన తరువాత పర్సన్-ఇన్‌ఛార్జిలను పెట్టారు. దీనికి మాత్రం దానికి కూడా నోచుకోలేదు. ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు కానీ ఇంత వరకూ చెయ్యలేదు. ఇచ్చిన సమాధానం మాత్రం భద్రంగా ఉంది. వాస్తవంగా వారి గోడు ఆలోచిస్తే, వారి పరిస్థితి చూస్తే, జిల్లా సొసైటీలు ఏర్పడిన తరువాత వారికి ఇచ్చింది ఏమీ లేదు. సొసైటీలు పెట్టుకుని వారు రు. 80 కోట్లు వాటాధనంగా ఇచ్చారు. ప్రభుత్వం వద్ద ఉంది. ప్రభుత్వం ఫెడరేషన్ పెడుతున్నామని చెప్పడమే కానీ ' లొట్టిపిట్ట పెదవులకు నక్క ఆశపడినట్లు' ఉందే కానీ కాలేదు. గొర్రెల పెంపకం దారులకు మాత్రం ఫెడరేషన్ కాలేదు. రు. 80 కోట్లు ప్రభుత్వం వద్ద ఉంది. వారికి మాత్రం రాలేదు. దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు. వారికి సంబంధించి ఇంతకు ముందు రు. 83 కోట్లు ఇస్తామని ప్రకటించారు. దానిలో రు. 10 కోట్లు రిలీజ్ చేస్తామన్నారు. చివరకు ఇచ్చింది రు. 1 కోటి 14 లక్షలు మాత్రమే. ఏ జిల్లాకూ కనీసం రు. 5 లక్షలు లేదా రు. 10 లక్షలు కూడా రాని పరిస్థితి ఉంది. బి.సిలలో గణనీయమైన జనాభా ఉందని చెబుతున్నారు. వారిది వారికి కూడా ఇవ్వడం లేదు. పైకి మాత్రం అన్ని విధాలుగా వారికి మేలు చేస్తున్నామని అంటున్నారు. ఒక వైపున 559 జి.వొ ఉంది. చెరువు గట్ల మీద మేపుకోడానికి ఉంది. తుమ్మలు కొట్టుకోడానికి 1016 జి.వొ ఇచ్చారు. దానికి కూడా అవకాశం ఇవ్వలేదు. మామిడిపల్లిలో గల గొర్రెల క్షేత్రాన్ని హార్డ్‌వేర్ పార్క్‌కు ఇచ్చారు. ఈ విధంగా చెప్పడానికి అలవి కాకుండా వారిని అభివృద్ధి చేసి వదిలిపెడుతున్నారు. అన్ని రకాలుగా భ్రమలో పెట్టి నాశనం చేస్తున్నారు. స్పెసిఫిక్‌గా అడిగిన వాటికి చెప్పమనండి. రు. 80 కోట్లు ప్రభుత్వం వద్ద ఉందా, లేదా?

డా. ఎన్. శివప్రసాద్: షేర్ క్యాపిటల్ రు. 80 కోట్లు ఉందనేది వాస్తవం కాదు. కేవలం రు. 4 కోట్లు మాత్రమే ఉంది. రు. 86 కోట్లతో ఇంటిగ్రేటెడ్ షీప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఇచ్చాము. అయితే గత సంవత్సరం వచ్చిన విపరీత కరువు వల్ల ఆ స్కీములో కేవలం రు. 2 కోట్లు ఇచ్చాము. రు. 1 కోటి – చిల్లర మాత్రమే వాడుకున్న విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తించాలి. ఫెడరేషన్ పెట్టే ఆలోచన ప్రస్తుతానికి లేదు. గతంలో ఈ స్కీమును పెట్టినప్పుడు 3 సంవత్సరాలలో స్కీమును ఇంప్లిమెంట్ చెయ్యాలని నిర్ణయం తీసుకున్నాము. గత సంవత్సరం అనుకున్న స్థాయిలో ఇంప్లిమెంట్ కాలేదు. కనుక ఈ సంవత్సరం నుంచి వచ్చే 3 సంవత్సరాలలో ఈ స్కీమును ఇంప్లిమెంట్ చేస్తాము. ఎన్నికల గురించి అడిగారు. 16 జిల్లాలలో ఎన్నికలు ఇప్పటికే జరిగాయి. ప్రాథమిక స్థాయిలో కూడా 5 జిల్లాలలో తప్ప మిగతా అన్ని జిల్లాలలో కూడా అక్టోబరు లోగా పూర్తి చేస్తాము. ఫెడరేషన్ ఏర్పాటు చేసే ఆలోచన ప్రస్తుతానికి లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: 16 జిల్లాలలో పెట్టామన్నారు. పుణ్యకాలం దాటిపోయింది. వారిని పదవి నుంచి దించేశారు. ఫెడరేషన్ పెడతారా, లేదా? టర్మ్ అయిపోయింది. తిరిగి ఎన్నికలు పెడతారా, లేదా? చెప్పమనండి.

డా. ఎన్. శివప్రసాద్ః పుణ్యకాలం అయిపోలేదు. ఇంకా ఉంది. ఉండగానే ఎన్నికలు పెట్టమని అంటున్నారు. కేవలం 4 జిల్లాలలో పెట్టాలి. అక్టోబరు లోగా పెడతాము.

శ్రీ నోముల నర్సింహయ్యః హౌస్‌ని తప్పుదోవ పట్టిస్తున్నారు.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. నెక్ట్స్ క్వశ్చన్,.....

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ పద్ధతి అయితే ఇంక ఎందుకు? మాకు అడిగడానికి హక్కు లేదు, అడగవద్దు అంటే చెప్పండి. చెరకు మీద ప్రశ్నకు సిగ్నిటరీ అయినా ఇవ్వలేదు. అడిగిన వాటికి సరైన సమాధానం ఇవ్వలేదు. మూడు రోజుల నుంచీ 304 నిబంధన క్రింద అడుగుతున్నాము. ప్రశ్న అడగవద్దనీ, సభకు రావద్దనీ రూలింగ్ ఇవ్వండి. ఇటువంటి ధోరణి ఉంటే, మంచిది కాదు. మేము కూడా ప్రజల కోసమే పని చేస్తున్నాము. ఈ కుర్చీ మీద గౌరవం ఉండే వస్తున్నాము. సభ మీద గౌరవం ఉండే వస్తున్నాము. దయచేసి మా గొంతులు నొక్కకండి.

(అంతరాయం)

పోడియం వద్దకు రాకుండా చూడండి. మా గొంతులు నొక్కకండి. ఇంత కంటే జరిగే అన్యాయం ఏముంటుంది? ఆలోచించండి.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి.

## మెదక్ జిల్లాలో హల్దీ నగరి ప్రాజెక్టు

ప్రశ్న నెం .136(836)

సర్వశ్రీ ఎ. విఠల్ రెడ్డి(రామాయంపేట), పి. కిష్టారెడ్డి(నారాయణఖేడ్), మహమ్మద్ షరీఫుద్దీన్, శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి(నర్సపూర్): గౌరవనీయులైన చిన్న తరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) మెదక్ జిల్లా, రామాయంపేటలోని హల్దీ, నగరి ప్రాజెక్టు పూర్తయిందన్న మాట వాస్తవమేనా?

బి) అయితే, కాలువ పనులు ఇప్పటి వరకూ పూర్తి కాని విషయం కూడా వాస్తవమేనా?

సి) అయితే, ఎప్పటిలోగా దీనిని పూర్తి చేసి, సాగునీటి ప్రయోజనం కోసం 14 గ్రామాలకు నీటిని విడుదల చేస్తారు?

చిన్న తరహా సాగు నీటి శాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్)

ఎ) అవునండీ.

బి) లేదండీ

సి) ఈ ప్రశ్నకు తావులేదు. 1510 ఎకరాల ఆయకట్టుకు వర్తింపచేస్తూ, ఎడమ వైపు, కుడివైపు కాలువల క్రింద 8 గ్రామాలకు నీటిని ఇదివరకే విడుదల చేయడమయినది. కాలువలకు కొన్ని మరమ్మత్తులు చేసిన తరువాత మిగతా ఆయకట్టుకు నీటిని విడుదల చెయ్యవచ్చును.

శ్రీ ఎ. విఠల్ రెడ్డిః మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ఇది వాస్తవానికి చాలా దూరంగా ఉంది. 1979లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా 14 గ్రామాలకు 29 వందల ఎకరాలకు సేద్యానికి మంజూరు చేశారు. తరువాత దానికి సమకూర్చిన నిధులతో 1985 కే ప్రాజెక్టు పూర్తి అయింది.ఆ తరువాత కాలువలకు నిధులు సమకూర్చనందు వల్ల ఇదే శాసన సభలో 1991లో క్వశ్చన్ వేసి నెం .3175. డబ్బు ఇవ్వాలని అడిగాము. కాలువలు పూర్తిగా త్రవ్వడానికి నిధులు సమకూర్చారు. 1994 వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంకా కొంత డబ్బు తక్కువ అయింది. మా టర్మ్ పూర్తి అయింది. ఈ ప్రాజెక్టు కోసం కెనాల్స్ త్రవ్వకం కానీ తగిన నిధులు కానీ ప్రభుత్వం ఇవ్వలేదు. కాలువలు ఇప్పటి వరకూ త్రవ్వలేదు. నిర్దేశించిన 14 గ్రామాలకు గాను 5 గ్రామాలకు నీరు ఇస్తున్నామన్నారు. 8 గ్రామాలకు 1510 ఎకరాలకు ఆయకట్టుకు నీరు ఇస్తున్నామన్నారు. జిల్లా సమీక్షలో ఇన్‌ఛార్జిగా గృహనిర్మాణ శాఖ మంత్రిగారు వస్తే, నీటి పారుదల శాఖ వారు 1997 నుంచీ ఈ ప్రాజెక్టు క్రింద 2900 ఎకరాలకు నీరు ఇస్తున్నామని సమాచారం ఇచ్చారు. అప్పుడే నిలదీశాము. పొరపాటని అధికారులు ఒప్పుకున్నారు. 2900 ఎకరాలకు నీటిపారుదల ఇస్తున్నట్లు సమాచారం ఉంది. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 1510 ఎకరాలకు , 8 గ్రామాలకు అని ఉంది. కాలువలు పూర్తిగా త్రవ్వామని అన్నారు. జిల్లా సమీక్షా సమావేశాలలో అడిగాము. మంత్రిగారు ఇన్స్‌పెక్ట్ చేద్దాము అన్నారు. మరి 1510 ఎకరాలనే సమాచారం ఎవరు ఇచ్చారు? నీటి పారుదల శాఖ సమీక్షా సమావేశాలలో 2900 ఎకరాలని అన్నారు. సంబంధం లేకుండా సమాచారాలు ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి కాకుండా చేస్తున్నారు. సుమారు 29 సంవత్సరాల క్రితం 2900 ఎకరాలకు ప్రతిపాదించారు. 29 సంవతరాలు గడిచినా వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి తగిన నిధులు లేవు. అదే వెనుకబాటుతనం ఉంది. ఇది సమంజసం కాదు. దయచేసి దీని విషయంలో ఎంత ఖర్చు చేశారు, ఎన్ని నిధులు ఇచ్చారు అనేది చెబుతారా? ఈ బడ్జెటులో రు. 3,89,96,000 అవసరం ఉంటే, దానిలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కాలువలు ఎట్లా పూర్తి చేస్తారు? మిగతా గ్రామాలకు ఎట్లా నీటి సరఫరా చేస్తారనేది అర్థం కావడం లేదు. ప్రజలు ఇచ్చిన పిటిషన్‌ను మీ ద్వారా వారికి పంపుతున్నాను. 27 మార్చిలో గత సంవత్సరంలో కూడా పిటిషన్ ఇచ్చారు. మంత్రిగారు తగిన చర్య తీసుకుని, తగిన న్యాయం చెయ్యాలి తప్ప ఇటువంటి అవినీతి అధికారుల రిపోర్టు మీద ఆధారపడి మాకు సమాచారం ఇస్తే చాలా ఇబ్బందిగా ఉంటుంది. సమాధానం చెప్పాలి.

( పిటిషన్‌న్ని అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

ఉ.10.00

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సత్యదూరమైన విషయాలను చెప్పడం జరిగింది. 2900 ఎకరాలు పారుతుంది అంటే 2900 ఎకరాలే పారుతుంది అని చెప్పగలం. ఎక్కువా, తక్కువా ఎందుకు చెబుతాము. 1510 ఎకరాలలో మాత్రమే పారుతోంది. కుడి కాలువ క్రింద 1050 ఎకరాలు, ఎడమ కాలువ క్రింద 900 ఎకరాలు పారుతున్నది. 8 గ్రామాలు కుడి కాలువ క్రింద, 6 గ్రామాలు ఎడమ కాలువ క్రింద పారుతున్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు. 1979 లో మర్రి చెన్నారెడ్డి గారు ప్రారంభించారని చెప్పారు. అక్కడ లైన్ ఎస్టిమేషన్, వాటర్ కమీషన్ అప్రూవల్ 145 లక్షల ఎకరాలకు ఇవ్వడం జరిగింది. 2900 ఎకరాలకు ఆయకట్ సాగు నీరుఅందించడానికి అప్పట్లో డీటెయిల్డ్ ఎస్టిమేషన్ రు.155 లక్షలకు టెక్నికల్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఆయకట్ మొత్తం 2000 ఎకరాలు కుడి కాలువ క్రింద, ఎడమ కాలువ క్రింద 900 ఎకరాలు చేయడం జరిగింది. ఇప్పుడు ఈ వర్క్స్ చేపట్టి, హెడ్ వర్క్స్ కాలువ పనులు 1985 లో పూర్తి చేయడం జరిగింది. టేలెండ్ బ్రీచెస్ పనులు తప్ప మిగతా కాలువ పనులు అన్నీ 1989 సంవత్సరంలో పూర్తి చేయబడ్డాయి. 1990 లో నాబార్డ్ ఇచ్చిన రు.60 లక్షల సహాయంతో పనులు చేపట్టడం జరిగింది. రు.60 లక్షలు కాకుండా రు.107 లక్షలు రివైజ్డ్ ఎస్టిమేషన్ కూడా ఖర్చు పెట్టడం జరిగింది. బండింగ్ విషయంలో బడ్జెటులో లేదని గౌరవ సభ్యులు చెప్పారు. కానీ హంద్రీ నీవా ప్రాజెక్టు పూర్తి అయినందున ఎటువంటి బడ్జెటు ఎలొకేషన్ చేయలేదు. దాని పైన మిగతా అవసరాలకు పనులకు డబ్బు అవసరం అని గమనించి ఎపి 3 లో ఎపిఆర్‌సి లో పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. విఠల్ రెడ్డి:- ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఖచ్చితమైన హామీ ఇవ్వవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- గౌరవ సభ్యులకు ముందుగానే చెప్పడం జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయినందున ఈ సారి బడ్జెటు ఎలొకేషన్ చేయలేదు. ఎపి 3 లో ఎపిఆర్‌సి లో కానీ పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. వరల్డ్ బ్యాంకుతో టై అప్ అయిన తరువాత ఈ ప్రపోజల్స్ అన్నీ ఎపి 3 లో ఒప్పుకున్న తరువాత పూర్తి చేయడం జరుగుతుంది.

## ''మా బడి పథకం'' క్రింద పాఠశాలలను నెలకొల్పుట

ప్రశ్న నెం.137(548)

సర్వశ్రీ ఎ.వి. సూర్యనాయణ రాజు, ఎస్. వెంకటేశ్వర రావు, గద్దె బాబూరావు, కె. కోటేశ్వర రావు: గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్‌ల క్రింద ఉన్న పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం కోసం రు.85 కోట్లను కేటాయించిన విషయం నిజమేనా?

బి) రాష్ట్రంలోని సుమారు 15,000 గ్రామాలలో పాఠశాలలు లేని విషయం కూడా నిజమేనా?

సి) రాష్ట్ర ప్రభుత్వం 'మా బడి' పథకం క్రింద ఈ గ్రామాలలో పాఠశాలలను ఏర్పాటు చేస్తుందా?

డి) అయితే ఈ విషయం ప్రస్తుతం ఏ దశలో ఉంది?

పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి):

ఎ) అవునండి.

బి) లభ్యమైన డాటా ప్రకారం, 1 కి.మీ లోపల ప్రాధమిక పాఠశాల లేని 7351 జనావాసాలు ఉన్నాయి.

(సి), (డి) పాఠశాలలు లేని జనావాసాలలో ప్రాధమిక పాఠశాలలను ప్రారంభించాలన్నదే ప్రభుత్వ విధానంగా ఉంది.

శ్రీ ఎ.వి. సూర్యనారాయణ రాజు:– అధ్యక్షా, మంత్రి గారు సమాధానంలో ఈ అదనపు గదుల నిర్మాణం గురించి మొత్తం రు.85 కోట్లు కేటాయించాము అన్నారు. ఇప్పుడైతే జిల్లాల వారిగా ఏ ఏ జిల్లాలకు ఎంత కేటాయించారు? ఇప్పటి వరకు నిర్మాణం అయిన భవనాలు ఎన్ని? ఎన్ని గుర్తించని ప్రాంతాలు ఉన్నాయి? డిపి ఇపి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఎన్ని భవనాలు చేపట్టారు? ఎన్ని పూర్తి అయ్యాయి? మొత్తం ఎంత ఖర్చు అయింది? మా బడి పథకం క్రింద ఈ బడ్జెటులో ఎంత సొమ్ము కేటాయించారు? మా బడి పథకం యొక్క విధానం ఏమిటి? మా బడి పథకం గిరిజన ప్రాంతాలలో కూడా అమలు జరుపుతున్నారా? మా బడి ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉద్యోగి అవుతారా? జడ్‌పి హైస్కూల్ లో ఉదా. ప్రకాశం జిల్లా కందుకూరులో జడ్.పి హై స్కూల్ లో ఒక ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న జూనియర్ కాలేజీని అందులో నడుపుతున్నారు. మూడు వంతుల బిల్డింగ్‌లో జూనియర్ కాలేజీ నడుస్తున్నది. హైస్కూలు పిల్లలు చెట్ల క్రింద ఉంటున్నారు. ప్రైవేటు జూనియర్ కాలేజీని జడ్.పి హైస్కూలో ప్రభుత్వం ఎలా అనుమతించింది? మా బడి పథకం యొక్క విధానం, ఉద్దేశ్యం కూడా మంత్రి గారు చెప్పాలి. గిరిజన ప్రాంతాలలో ఇది కూడా ఇన్‌క్లూడ్ అయి ఉన్నదా, లేదా చెప్పాలి.

శ్రీ కడియం శ్రీహరి:– మా బడి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రాధమిక పాఠశాలలు లేని ఆవాసాలలో ఆ ప్రాధమిక పాఠశాలలు ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఏజెన్సీ ఏరియాలను కలుపుకుని ఈ రోజు రాష్ట్రంలో 3751 ఆవాసాలు ప్రాధమిక పాఠశాలలు లేవు. ఈ సంవత్సరం ఆ ఆవాసాలలో పాఠశాలలు ప్రారంభిస్తున్నాము. స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ద్వారా రు.85 కోట్లు వివిధ జిల్లాల్లో ఉన్నత పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో అదనపు గదుల నిర్మాణం కొరకు విడుదల చేయడం జరిగింది. దానిలో ఇప్పటి వరకు రు.42.50 కోట్లు జిల్లాలలో విడుదల చేశాము. ఈ యొక్క పనులు మానిటరింగ్ పంచాయతీ రాజ్ వారు చూస్తున్నారు. ఎంత ఖర్చు అయింది అన్న విషయం పంచాయతీ రాజ్ దగ్గర సమాచారం ఉంటుంది. అదే విధంగా డిపెప్ ద్వారా ఎన్ని పాఠశాలలు నిర్మాణం చేపట్టారు అన్నారు. డిపెప్ ద్వారా రు.247 కోట్ల ఖర్చు తో 23878 అదనపు గదులు నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. అందులో 17374 అదనపు గదులు నిర్మాణం పూర్తి అయింది. రు.207 కోట్లు ఖర్చు అయింది. అదే విధంగా ప్రకాశం జిల్లాలో కందుకూరు ఉన్నత పాఠశాలకు సంబంధించి ఒక ప్రైవేటు కాలేజీకి లీజుకు ఇచ్చారు అన్నారు. వెంటనే వాటిని చూసి లీజ్ కూడా క్యాన్సిల్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో రోడ్ల అభివృద్ధి కార్యక్రమము

ప్రశ్న నెం 138 (862)

సర్వశ్రీ జి. నగేష్, ఆర్ . ప్రకాష్‌రెడ్డి, ఆర్.రమేష్, పి. రాములు.: గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ఒక్కొక్క జిల్లాకు రు.100 కోట్లు కేటాయించడం ద్వారా ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్లు జిల్లాల్లో రోడ్ల అభివృద్ధి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మాట వాస్తవమేనా?

ఎ) బి) అయితే, ఇప్పటివరకు చేపట్టిన పనుల సంఖ్య ఎంత? అందుపై ఖర్చు చేసిన మొత్తం ఎంత?

ఏ) సి) ఇంకా చేపట్టవలసి ఉన్న పనుల సంఖ్య, వాటిని పూర్తి చేయడానికి కావలసిన మొత్తం ఎంత?

ముఖ్యమంత్రి గారి తరఫున మైన్స్ అండ్ జియాలజీ మంత్రి (పి. శ్రీనివాస రెడ్డి)

ఎ) ప్రపంచ బ్యాంకు సహాయంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, ఈ క్రింది విధంగా మూడు జిల్లాలలో రోడ్డు అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది.

| జిల్లా | మంజూరైన రోడ్డు, వంతెన పనులు | అంచనా రు. కోట్లలో |
|---|---|---|
| ఆదిలాబాదు | 164 | 94.50 |
| కరీంనగర్ | 100 | 93.80 |
| వరంగల్లు | 154 | 94.30 |
| | మొత్తం 418 | 282.00 |

పై వాటిలో 76 వంతెనల పనులు చేరి ఉన్నాయి.

బి) ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఖర్చు చేసిన మొత్తం ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(రు. కోట్లలో)

| జిల్లా | 1998-1999లో ఖర్చు చేసిన మొత్తం | 1999-2000 లో ఖర్చు చేసిన మొత్తం | 2000, జూన్ వరకు ఖర్చు చేసిన మొత్తం | 1998-2000 సంవత్సరంల చేపట్టిన మొత్తం పనుల సంఖ్య | 1998-2000 సంవత్సరంలో ఖర్చు చే సిన మొత్తం పైకం |
|---|---|---|---|---|---|
| ఆది లాబాదు | 3.10 | 5.62 | 2.67 | 60 | 11.39 |
| కరీంనగర్ | 4.14 | 6.03 | 4.08 | 60 | 14.25 |
| వరంగల్లు | 3.78 | 5.91 | 2.43 | 85 | 12.12 |
| మొత్తం | 11.02 | 17.56 | 9.18 | 205 | 37.76 |

సి) ఇంకా చేపట్టవలసి ఉన్న పనుల సంఖ్య ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| జిల్లా | ఇంకా చేపట్టవలసి ఉన్న పనుల సంఖ్య | పూర్తి చేయడానికి కావలసిన మొత్తం |
|---|---|---|
| ఆదిలాబాదు | 104 | 83.11 |
| కరీంనగర్ | 40 | 79.55 |
| వరంగల్లు | 69 | 82.18 |
| మొత్తం | 213 | 244.84 |

ఉ. 10-10

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి:- అధ్యక్షా, మొత్తం 418 పనులకు గాను రు. 285 కోట్లు ప్రపంచ బ్యాంకు ద్వారా వెచ్చించడం జరుగుతుందని మంత్రిగారు సమాధానంలో చెప్పడం జరిగింది. 1998వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ పనులు 5 సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమేనా? మరి 5 సంవత్సరాలలో పూర్తి చేయాలని అనుకున్నప్పుడు ఇప్పటికి రెండున్నర సంవత్సరం జరుగుతున్నది. పూర్తి పనుల యొక్క విలువ రు. 283 కోట్లు అన్న దానిలో ఇప్పటి వరకు పనుల యొక్క విలువ చూస్తే రు. 37 కోట్లు అని మంత్రిగారు సమధానం ఇవ్వడం జరిగింది. మొదటి ఫేజ్ పనులు మాత్రం పూర్తి అయ్యాయి. అంటే నాలుగు ఫేజ్‌లుగా ఈ పనులు తీసుకోవాలని నిర్ణయించిన మాట వాస్తవమేనా? రెండవ ఫేజ్‌లో టెండర్ల ద్వారా తీసుకున్న పనులు నత్తనడక నడుస్తున్నాయనేది మంత్రిగారి సమాధానం ద్వారా అర్థం అవుతున్నది. మూడవ ఫేజ్ పనులకు ఇంతవరకు టెండర్లు కాల్‌ఫర్ చేయలేదని తెలుస్తున్నది. అది వాస్తవమేనా? నాలుగవ ఫేజ్‌లో తీసుకోవలసిన పనులను ఎస్టిమేట్ చేశారు కానీ అవి సక్రమంగా లేవని తిరిగి ఎస్టిమేట్ చేయడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ బ్యాంకు ఆదేశాలు ఇచ్చిందని చెబుతున్న మాట వాస్తవమేనా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:-అధ్య క్షా, గౌరవ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నాలుగు ఫేజుల ద్వారా తీసుకోవడం వాస్తవమేనా అని అడిగారు. వాస్తవమే. ఇందులో మొదటి ఫేజ్‌లో మూడు జిల్లాలు కలుపుకుని 90 పనులు చేయడం జరిగింది. 90 పనులలో 84 పనులు ఇప్పటికే పూర్తి చేశారు. దానికి గాను సుమారుగా ఇప్పటికే రు. 33 కోట్లు మొదటి ఫేజ్ క్రింద ఖర్చు చేయడం జరిగింది. రెండవ ఫేజ్ లో కూడా 116 పనులు టేకప్ చేశారు. దానిలో అంచనా విలువ సుమారుగా ర్లు 95 కోట్లు వున్నది. ఇప్పటికే ఆ బడ్జెట్ క్రింద ర్లు 6 కోట్ల చిల్లర ఖర్చు చేయడం జరిగింది. మూడవ ఫేజ్ క్రింద కేవలం 76 వంతెనలు తీసుకోవడం జరిగింది. మూడవ ఫేజ్ క్రింద రోడ్లు లేవు. 76 వంతెనలలో ఒక వంతెన మాత్రం ఆర్.ఆర్.ఎం. గ్రాంటు క్రింద నిర్మించడం జరిగింది కాబట్టి అది డ్రాప్ చేస్తూ మిగతా 75 వంతెనలను అంచెల వారీగా తీసుకోవడం జరుగుతున్నది. ఇప్పటికే 5 వంతెనలకు టెండర్లు కాల్‌ఫర్ చేసి కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగింది. నాలుగు వంతెనలకు టెండర్స్ స్క్రుటినీలో వున్నాయి. ఇంకొక 32 వంతెనలకు ఈ నెల 19వ తారీఖున టెండర్స్ కాల్‌ఫర్ చేశారు. 17 వంతెనలకు ఈ నెల మూడవ వారంలో టెండర్స్ కాల్‌ఫార్ చేస్తారు. మిగతా బ్యాలెన్స్ పనులు ఈ నెల నాలుగవ వారం వరకు టెండర్స్ కాల్‌ఫర్ చేస్తారని తెలియజేస్తున్నాను. ఈ పనులు ఫేజ్‌ల ప్రకారంగా ఎక్కడా కూడా జాప్యం లేకుండా ఖచ్చితంగా పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చాలా స్పష్టంగా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని చెప్పినందులకు చాలా సంతోషము. కానీ ఇప్పటి వరకు రెండున్నర సంవత్సరాలు అయింది. ర్లు 37 కోట్లు మాత్రమే వున్నది. అందుచేత ఈ పనులు త్వరితంగా చేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, ఇందులో ఈ పనులన్నీ పూర్తి చేయడంలో ఎలాంటి అనుమానం లేదు. కావలసిన చర్యలు అన్నీ డిపార్ట్‌మెంట్ పరంగా తీసుకోవడం జరుగుతుంది. మొదటి ఫేజ్ పనులు నవంబర్ 2000 నాటికి పూర్తి చేయాలి. రెండవ ఫేజ్ పనులు జూన్ 2001 నాటికి, మూడవ ఫేజ్ పనులు జనవరి 2002 నాటికి, నాలుగవ ఫేజ్ పనులు ఏప్రిల్ 2002 నాటికి పూర్తి చేయాలి కాబట్టి ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ఈ పనులు ఖచ్చితంగా స్టేజ్‌ల ప్రకారంగా పూర్తి చేయడం జరుగుతుంది.

## రాష్ట్రంలో పెరిగిపోతున్న వీధి పిల్లల సంఖ్య

ప్రశ్న. 139(21)

శ్రీ డి. నాగేందర్, శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ కె. వెంకటరెడ్డి, : గౌరవనీయ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రాష్ట్రంలో ప్రత్యేకంగా జంటనగరాలలో వీధి పిల్లల సంఖ్య తీవ్రంగా పెరిగిపోతున్న మాట వాస్తవమేనా?

బి) అయితే, అట్టి పెరుగుదలను నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి ఎస్. సరస్వతి)

ఎ) అవునండీ.

బి) హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను జరిపిన యాధృచ్చిక సర్వే ప్రకారం, జంటనగరాలలో దాదాపు 40,000 మంది వీధి పిల్లలు ఉన్నట్లుగా తెలియవచ్చింది. 1998ల డా. రెడ్డీస్ ఫౌండేషన్ జరిపిన మాదిరి యాధృచ్చిక సర్వే ప్రకారం, ఒక్క సికింద్రాబాదు రైల్వే స్టేషనులోనే, రోజూ 40 మంది పిల్లలు వచ్చి చేరుతున్నారు. ప్రభుత్వం వీధి పిల్లల సంఖ్య పెరుగుదలను నియంత్రించడానికై ఈ క్రింది చర్యలను చేపట్టింది.

1. అనాదరణకు గుర్రైన వీధి పిల్లలు కనపడినప్పుడు, వారిని జువెనైల్ వెల్ఫేర్ బోర్డుల ఛైర్మన్ల వద్దకు తీసుకురావడం జరుగుతుంది. వారు, రాష్ట్రంలో ఇప్పుడున్నటువంటి పరి అయిన అబ్జర్వేషను హోంలకు ఆ పిల్లలను పంపుతారు. వారి తల్లిదండ్రుల చిరునామాలను తెలుసుకున్న వెంటనే వారిని వారి తల్లిదండ్రులతో కలుపుతారు.

2. వీధి పిల్లలను చేరదీసి, వారి సంక్షేమాన్నిచూసే ప్రభుత్వేతర సంస్థలు అనేకం రాష్ట్రంలో వున్నాయి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు మంత్రిగారు అవునండీ అన్నారు. రెండవ ప్రశ్నకు సుమారు 40 వేల మంది వీధి పిల్లలు జంటనగరాలలో వున్నారని అన్నారు. Whenever neglected children are noticed, they are brought to the Chairman, Juvenile Board. ఈ కమిటీకి రెఫర్ చేసి వారి తల్లిదండ్రులకు అప్పజెబుతామని అన్నారు. తల్లిదండ్రులు నెగ్‌లెక్ట్ చేశారు కాబటి వారు వీధి పిల్లలుగా మారి పోయారు. అయితే ఈ మధ్య కాలంలో బిల్ క్లింటన్‌గారు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా జంటనగరాలలో వున్న వీధి పిల్లలను కానీ, బెగ్గర్స్‌ను కానీ మహబూబ్‌నగర్‌కు తరలించారు. అలా టెంపరరీగా గాకుండా పర్మనెంట్‌గా వారికి పునరావాసం కల్పించడానికి ఏమైనా హోమ్ ఫర్ ఛైల్డ్ అలాంటివి ఏమైనా ఈ ప్రభుత్వం పెట్టిందా? పెడితే దానిలోఎంత మందినిఅకామిడేట్ చేస్తున్నారు? జంటనగరాలలో 40 వేల మంది వీధిపిల్లలు వున్నారని చెప్పారు కాబట్టి వారిని అకామిడేట్ చేయాలంటే ఎన్ని చిల్డ్రన్స్ హోములు కట్టవలసి వుంటుంది? దానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించింది? కేంద్ర ప్రభుత్వం కూడా దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు ఎన్నో కోట్ల రూపాయలు దీనికి కేటయించినట్లు మాకు సమాచారం వున్నది. ఇది ఎంతవరకు వాస్తవం? కేవలం సికింద్రాబాదు రైల్వే స్టేషన్‌లోనే 40 మంది వీధి పిల్లలు వున్నారని అన్నారు. హైదరాబాద్‌లో బేగంపేట, నాంపల్లి, కాచిగూడా రైల్వే స్టేషన్స్ వున్నయి. అవిగాకుండా బస్ స్టేషన్స్ వున్నాయి. పబ్లిక్‌గార్డెన్స్ దగ్గర ఉదయం 6 గంటలకు వచ్చి చూస్తే ఎంత మంది వీధి పిల్లలు వుంటారో తెలుస్తుంది. కావాలంటే వెరిఫై చేయండి. అది గాకుండా మెయిన్ ట్రాఫిక్ సెంటర్స్‌లో సిగ్నల్స్ దగ్గర సిగ్నల్ పడినప్పుడు కారు ఆపడం తరువాయి బెగ్గర్స్ వచ్చి ఒకడు బండి తుడుస్తూ వుంటాడు. ఒకడు అడుక్కుతింటూ వుంటాడు. This is a shame on our part. Eradication of illiteracy should be done from the grass roots level.

ఉ.10.20

ఎందుకు చెబుతున్నానంటే , కృష్ణయాదవ్‌గారు మాట్లాడుతూ ఇల్లిటరసీని గ్రాస్ రూట్స్ నుండి తొలగిస్తేనే ఈ సమస్య తీరుతుందని చెప్పారు. వీధి బాలల విషయంలో సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇప్పటివరకు ఏమి చర్యలు తీసుకున్నారు? '' ఈనాడు '' పేపర్‌లో ఆగస్ట్ 9 తేదీనాడు ' కొన్ని ఏజన్సీల ద్వారా విదేశాలకు ఎగుమతి ' అని వచ్చింది. ' వార్త' పేపర్‌లో ఆగస్ట్ 17 తేదీ నాడు తిరిగి ఆగస్ట్ 29 తేదీనాడు '' అమ్మా నాన్నలు లేక అనాథలుగా మారిన వీధి బాలలు '' అని వచ్చింది. పత్రికల ద్వారా ఇటువంటి సమస్యలు ప్రభుత్వ దృష్టికి వచ్చినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. ఒక వేళ చర్యలు తీసుకుంటే ఏమి చర్యలు తీసుకుంది? మార్చ్ 11 తేదీ'' ఆంధ్ర భూమి'' పత్రికలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఛిల్డ్రన్స్ హోమ్స్‌లో ప్రాపర్ ఫెసిలిటీస్ లేని విషయం వచ్చింది. తిండి, బట్టలు, వసతులు సరిగా లేని విషయం పేపర్లలో వచ్చింది. అల్టిమేట్‌గా వారు తాము వీధుల్లో అడుక్కుంటేనే బాగుంటుందనే ఆలోచనకు వస్తున్నారు. ప్రాపర్ ఫెసిలిటీస్ వారికి ప్రొవైడ్ చేస్తే వారు వీధుల్లో ఎందుకు తిరుగుతారు? దీనికి సంబంధించి హౌస్ కమిటీ వేయడం జరిగింది. ఆ హౌస్ కమిటీ రిపోర్టు వచ్చిందా? వస్తే ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీమతి యస్. సరస్వతి: మేడం స్పీకర్, వీధి పిల్లల సంరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ చాలా ఆర్గనైజ్ చేయడం జరుగుతోంది. హౌస్ కమిటీని 15.2.98 తేదీ నాడు ఫార్మ్ చేయడం జరిగింది. హౌస్ కమిటీ రిపోర్టు 6.8.99 నాడు సబ్‌మిట్ చేయడం జరిగింది. హౌస్ కమిటీ కొన్ని రికమండేషన్స్ కూడా చేయడం జరిగింది. ఈ రికమండేషన్స్ ఆధారంగా చేసుకొని యింప్లిమెంట్ చేయడం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర వున్నాయి. స్ట్రెంగ్తెనింగ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ అనేది రికమండేషన్స్‌లో ముఖ్యంగా చెప్పడం జరిగింది. మేము వీధిబాలల కేర్ విషయంలో డిపార్ట్‌మెంట్ పరంగా డి. డి. గారిని ప్రత్యేకంగా నియమించడం జరిగింది. సర్వే కండక్ట్ చేయాలనేది మరొక రికమండేషన్. యూనివర్శిటీస్‌లోని రీసెర్చ్ స్కాలర్స్‌ను, సోషల్ వర్క్‌కు సంబంధించి రీసెర్చ్, స్పెషలైజేషన్ చేసిన విద్యార్థులను సర్వే కొరకు నియమించాలనేది ప్రభుత్వ వుద్దేశం . బడ్జెట్ ఎలకేషన్ గురించి కూడా అడిగారు. జువెనైల్ హోమ్స్, ఆబ్జర్వేషన్ హోమ్స్ కోసం రు. 6 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రొవిజన్ ఆఫ్ రైస్ అండ్ వీట్ కోసం, అదర్ ఎస్సెన్షియల్ కమోడిటీస్ కోసం హౌస్ కమిటీ రికమండ్ చేసింది. ఇది ఆల్‌రెడీ మేము యిస్తున్నాము. రైస్ లేదా వీట్ రు. 4 కి సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా వీరికి సప్లయ్ చేయడం జరుగుతోంది. అదే విధంగా ఫోటో ఐడెంటిటీ కార్డ్స్ గురించి కూడా అడగడం జరిగింది. దీనికి సంబంధించి కూడా వాలంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా వెరిఫై చేయించి అది కూడా చేయాలని అనుకుంటున్నాము. అదే విధంగా వొకేషనల్ ట్రైనింగ్‌ప్రోగ్రామ్స్ గురించి హౌస్ కమిటీ రికమండ్ చేసింది. జువెనైల్ హోమ్స్, ఆబ్జర్వేషన్ హోమ్స్‌లో వొకేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేస్తున్నామని తమ ద్వారా మనవి చేస్తున్నాను. మెడికల్ ఎయిడ్ గురించి అడిగారు. దాన్ని కూడా హౌస్ కమిటీ రికమండ్ చేసింది. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మొబైల్ క్యాంప్స్ కండక్ట్ చేసి సరియగు ట్రీట్‌మెంట్ యివ్వాలనే వుద్దేశం మాకు వుంది అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఛైల్డ్ లైన్ ఫెసిలిటీ గురించి అడిగారు, అది ఆల్‌రెడీ వుంది. హైదరాబాదుకు సంబంధించి 1098 టెలిఫోన్ నంబర్. దీని ద్వారా ఛైల్డ్ లైన్ ఫెసిలిటీ ఉపయోగించుకునే అవకాశం వుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ముఖ్యమైన పట్టణాలైన విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, మరికొన్ని పట్టణాలకు కూడా ఈ ఫెసిలిటీ కల్పించాలనే వుద్దేశంతో ప్రభుత్వం వుందని తెలియజేస్తున్నాను. టాస్క్ ఫోర్స్ కమిటీ గురించి కూడా హౌస్ కమిటీ రికమండ్ చేయడం జరిగింది. స్టేట్ లెవెల్‌లో, డిస్ట్రిక్ట్ లెవెల్‌లో టాస్క్ ఫోర్స్ కమిటీ వేయడం జరిగింది. వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ కమిషనర్ దీనికి కన్వీనర్‌గా వుంటారు. అదే విధంగా ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ కూడా కండక్ట్ చేయాలని హౌస్ కమిటీ రికమండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అవేర్‌నెస్ క్యాంప్స్ కండక్ట్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. అదే విధంగా నైట్ సెంటర్స్ కూడా ప్రొవైడ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. బ్యాంక్ ఫెసిలిటీస్ గురించి అడిగారు. సరియగు సర్వే చేయించి ఇటువంటి ఫెసిలిటీస్‌ను

ఛిల్డ్రన్‌కు కల్పిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. డయట్ ఛార్జెస్ యిస్తున్నాము. ఎస్కార్ట్ ఫెసిలిటీ గురించి హౌస్ కమిటీ రికమండ్ చేసింది. హోం డిపార్ట్‌మెంట్‌తో కన్సల్ట్ చేసి ఆ ఫెసిలిటీ కల్పిస్తామని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్: మేడం స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం వీధి పిల్లల కోసం రు. 6 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ రు. 6 కోట్లతో ఆర్ఫన్ హాస్టల్స్‌లో ఎంతమందికి ఎకామడేషన్ యిచ్చారు? టాస్క్ ఫోర్స్ విభాగం ఏర్పాటు చేశామన్నారు. ఆ విభాగం పనిచేస్తోందా? పని చేస్తే యింకా వీధులలో పిల్లలు ఎందుకు తిరుగుతున్నారని తమ ద్వారా అడుగుతున్నాను.వీధిబాలల కొరకు కేంద్రప్రభుత్వం ఎంత కేటాయించింది? వాలంటరీ ఆర్గనైజేషన్స్ గురించి చెప్పారు. ''డెక్కన్ క్రానికల్ '' జూన్ 11 తేదీ సంచికలో "Children abused in main streets; Voluntary Organisations tried their best to rehabilitate them and accommodate them" అని, వారితో కావడం లేదు కాబట్టి ప్రభుత్వం పైన గురుతర బాధ్యత వుంది. వాలంటరీ ఆర్గనైజేషన్స్ చేసినా, చేయకపోయినా అల్టిమేట్‌గా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. కేంద్రప్రభుత్వం ఎంత యిచ్చింది? అందులో మీరు ఎంత ఉపయోగిస్తున్నారు? వారికి ఎడ్యుకేషన్ ప్రొవైడ్ చేయడానికి ఏమి చేస్తున్నారు?

శ్రీమతి యస్. సరస్వతి: గవర్నమెంట్ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా 9 అబ్జర్వేషన్ హోమ్స్ వున్నాయి . అదే విధంగా జువెనైల్ హోమ్స్ కూడా నాలుగు వున్నాయి. వీధిబాలలకు ఈ హోమ్స్‌లో షెల్టర్ కల్పించి 16 సంవత్సరాల వరకు అక్కడ ట్రైనింగ్ మొదలైన ఫెసిలిటీస్ కల్పిస్తామని తెలియజేస్తున్నాను. వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం యివ్వగా మిగతా పది శాతం నిధులు వారు సమకూర్చుకుంటారు. ఈ రకంగా వాలంటరీ ఆర్గనైజేషన్స్‌ను ప్రోత్సహించి వాటి సంఖ్యను పెంచడానికి వీలయ్యే అవకాశం వుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఒంటిమిట్ట – దర్శిపల్లి మధ్య ఆర్ అండ్ బి రోడ్డు శిథిలావస్థలో ఉండుట

ప్రశ్న నం . 140(733-ఐ)

సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి, పి. బ్రహ్మయ్య, (రాజంపేట) ఎస్.ఎ. ఖలీల్ భాషా,(కడప): గౌరవనీయులైన రోడ్లు , భవనాల శాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) కడప జిల్లాలోని ఒంటిమిట్ట, దర్శిపల్లిల మధ్య వున్న ఆర్ అండ్ బి రోడ్డు అధ్వాన్నస్థితిలో వున్న మాట వాస్తవమా?

(బి) సదరు ఆర్ అండ్ బి రోడ్డుపై తారు వేసే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వద్ద వుందా?

**రోడ్లు , భవనాల శాఖామంత్రి (శ్రీ కె. విజయరామారావు)**

(ఎ) లేదండీ, కొన్ని భాగాలు మాత్రమే సరిగా లేవు.

(బి) అవునండీ .

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: ఒంటిమిట్ట, దర్శిపల్లి మధ్యగల ఆర్ అండ్ బి రోడ్డుపై దారి వేయుటకు ప్రభుత్వం ఏ స్కీము క్రింద ప్రతిపాదనలు పంపించింది? ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత? ఎప్పుడు పని ప్రారంభించి ఎప్పటిలోగా ముగిస్తారు?ఈ జిల్లాలో నాబార్డ్ క్రింద ఎన్ని ప్రతిపాదనలు పంపించారు? ఆ రోడ్ల వివరాలు ఏమిటి? ఏ దశలో వున్నాయి?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: మేడం స్పీకర్, మొదటి రెండు ప్రశ్నలకు 20 నిముషాలు తీసుకొని, చివరి ప్రశ్నలకు రెండు నిముషాల టైమ్ యిస్తే ఎలా? ఇలా చేస్తే ఎలానమ్మా?చివరి ప్రశ్నలు అడ్మిట్ అయి ప్రయోజనం ఏమిటి?

**ఉ.10.30**

శ్రీ కె.విజయరామారావు: అధ్యక్షా, ఒంటిమిట్ట--దర్శిపల్లి రోడ్డును బ్లాక్‌టాప్ చేయడానికి మొత్తం ఎంత లెంథ్ అని అడిగారు. అది 11.6 కి.మీ .లు ఇప్పుడు అది డబ్ల్యూ.బి.ఎం .రోడుఎగా ఉంది. దానిని బెటర్‌మెంట్ సర్ఫేస్‌గా చేయడానికి ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద నాబార్డుకు ప్రతిపాదించడం జరిగింది. దానికి గాను ఒక కోటి 10 లక్షల రూ.ల ఖర్చు అవుతుంది. నాబార్డు నుండి శాంక్షన్ వచ్చిన వెంటనే ఈ సంవత్సరమే పనులు మొదలు పెట్టడం జరుగుతుంది. తరువాత మంజూరు వచ్చిన 10 నెలల్లో ఈ పని పూర్తి చేయడం జరుగుతుంది తరువాత వారు కడప జిల్లాలో నాబార్డుకు ప్రతిపాదించినటువంటి రోడ్ల వివరాల గురించి అడిగారు. అది ఈ ప్రశ్నకు సంబంధం లేనిది అయినప్పటికీ మీరు అనుమతి ఇస్తే, నేను చెపుతాను.

మేడమ్ స్పీకర్: అవసరం లేదులేండి.

## ప్రకటన

MADAM SPEAKER: I am to announce to the House that a Working Lunch has been arranged at 1.00 PM today ie., 9.9.2000 in the Lobby of of the Assembly Buildings. All the Members are requested to participate. The Press is also invited.

# జీరో అవర్

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ సమస్య చాల ప్రధానమైనది. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉండి ఉంటే బాగుండేది. అక్టోబరు నెలలో ముగియనున్న గ్రామ పంచాయితీ సర్పంచుల పదవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్లు నిర్ణయించాలి. మీకు తెలియంది కాదు, గ్రామీణప్రాంతాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్రం నుండిగ్రామ పంచాయితీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం, నిర్ణీత కాల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించడం చేయాలని 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా సిఫారసులు చేయడం జరిగింది. 1994లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం యాక్ట్ నంబర్ 13 ఆఫ్ 94 రూపొందించి, ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్రంలో గల పంచాయితీ ఎన్నికల్లో షెడ్యూల్డుకులాల వారికి, షెడ్యూల్డ్ తెగల వారికి, బలహీనవర్గాల వారికి రిజర్వేషన్‌నస సెక్షన్ 15(బి) ఆఫ్ యాక్ట్ నంబర్ 13 ఆఫ్ 94 లో పొందుపరచబడింది.. అదే విధంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ రోటేషన్ పద్ధతిలో అమలు చేసే విధంగా చట్టం రూపొందించబడింది . నాకు తెలిసినంతవరకు ఈ రొటేషన్ అంటే మొత్తం మూడు పర్యాయాలు రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామ పంచాయితీలకు విధిగా ఒక పర్యాయం వెనుకవబడిన వర్గాలకు రిజర్వేషన్ చేయబడాలి. అదే విధంగా ఒకసారి రిజర్వు చేయబడిన గ్రామ పంచాయితీని మిగిలిన రెండు పర్యాయాలు వెనుకబడిన వర్గాలకు కేటాయింపబడకూడదు. అంటే ఇతర వర్గాలకు కేటాయించాలి. కాని 1995 ఎన్నికలు నిర్వహించిన సమయంలో రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్ చేశారు. కాని జిల్లాను యూనిట్‌గా తీసుకున్నారు. దాని ప్రకారం 1/3 rd of the Gram Panhayaths in the district have to be reserved for backward classes so that reservation an be implemented uniformly or else at mandal level. మండల పరిషత్ ఎన్నికల్లో మండలాన్ని మనం యూనిట్ ప్రాతిపదికగా తీసుకొని రిజర్వేషన్ నిర్ణయించడం జరిగింది ఆ విధంగా కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొంటే ఒకసారి రిజర్వు చేయబడితే, రెండో సారి దానిని రిజర్వు చేయనవసరం ఉండదు. కాని రాష్ట్రాన్ని ప్రాతిపదికగా తీసుకోవడంతో కొన్ని జిల్లాలో 33 శాతం కంటే అధికంగా రిజర్వు చేయబడ్డాయి. కొన్ని జిల్లాల్లో 33 శాతం కంటె తక్కువుగా రిజర్వు చేయబడ్డాయి. In certain

mandals 15 Gram Panchayaths are there and 11 Gram Panchayaths are reserved for BCs, 3 G.Ps for SCs and STs and one for OC. In certain mandals where there are 17 Gram Panchayaths are there 11 G.Ps are reserved for B.Cs, 3 or 4 for S.Cs and S.Ts and 2 for OCs.
దీని వల్ల ఏమవుతుందంటే, ఒక పర్యాయం బి.సి.కి రిజర్వు చేయబడిన గ్రామ పంచాయితీ తిరిగి రెండవసారి , మూడవసారి కూడ రిజర్వు చేసే పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. దీని వల్ల ఎవరే గాని కోర్టుకు వెళ్లినట్లయితే ఎన్నికలు నిలిచిపోయే పరిస్థితి ఉత్పన్నమవుతుంది. ఆ విధంగా కాకుండా కొన్ని ప్రాంతాల్లో In certain mandals where 20 Gram Panchayaths are there 2 or 3 Gram Panchayaths are indicated for weaker sections. దానితో మొత్తం ఆ 20 గ్రామ పంచాయితీలు ఆ మండలంలో విధిగా మూడు పర్యాయాల్లో ఒకసారి వెనుకబడిన వర్గాలకు కేటాయింపు జరగాలి. ఆ విధంగా జరిగే పరిస్థితి రావడం లేదు. అంటే రిజర్వేషన్ నిర్ణయించడంలో పొరపాట్లు జరుగుతున్నాయి. ఇప్పుడు రాష్ట్రంలోని వరంగల్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో రిజర్వేషన్ అమలుచేస్తున్నారు .అక్కడ ఏమి జరుగుతున్నది అంటే, ఒకసారి కేటాయించబడిన క్యాటగిరికి, రెండోసారి కూడ అదే క్యాటగిరికి కేటాయించడం జరుగుతున్నది. దాని వల్ల న్యాయపరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. దయచేసి నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, Section 15 (b) is very clear. 1/3rd of the total number of sarpanchs are from the backward classes and such Officer may be allotted by rotation to different Gram Panchayaths in the State. దయచేసి గౌరవ మంత్రిగారు సంబంధిత అధికారులతోకానివ్వండి, అఖిలపక్ష నాయకులను కానివ్వండి పిలవండి, పిలిచి ఈ చట్టంలో ఉన్న లొసుగులను....

శ్రీ పి.శ్రీనివాస్‌రెడ్డి: రెండు రోజుల క్రితమే రూల్స్‌లో పెట్టాం .

SRI T. JEEVAN REDDY: It is not the question of guidelines. Guidelines cannot be overtaken by the main act.

శ్రీ పి.శ్రీనివాస్‌రెడ్డి: రెండు రోజుల క్రితమే పెట్టాం .

శ్రీ టి.జీవన్‌రెడి;్డ వరంగల్ జిల్లా లో లింగాల ఘనాపూర్ మండలం ఉంది. గతంలో ఆ మండలంలోని గ్రామ పంచాయితీల్లో ఏదయితే వెనునకబడిన తరగతుల వారికి రిజర్వు చేశారో, తిరిగి వాళ్లకే కేటాయించడం జరిగింది. ఈ విధంగా రిజర్వేషన్ విధానాన్ని అవలంభిస్తే, ఈ రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించబడతాయనే విశ్వాసాన్ని మేము కోల్పోవలసి వస్తుంది. అదే విధంగా మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు సకాలంలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లుగా గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించబడాలంటే, మీరు పంచాయితీ రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, లా సెక్రటరీలతో నూ, అన్ని రాజకీయ పార్టీల నాయకులతోనూ ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఈ చట్టంలో , లొసుగులు అని అనను కాని, మండలాన్ని యూనిట్‌గా తీసుకోకపోవడం వల్ల రిజర్వేషన్ అమలులో వచ్చిన ఇబ్బందులను అధిగమించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. జిల్లాను ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల to certain districts it is more than 50 per cent even.

శ్రీ పి.శ్రీనివాస్‌రెడ్డి: అధ్యక్షా, జీవన్‌రెడ్డిగారు చెప్పిన దానిని నోట్ చేసుకొన్నాను.

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో 10 నిమిషాలు తీసుకొంటే ఎలాగండీ?

శ్రీ టిజీవన్‌రెడ్డి: ఇట్ ఈజ్ నాట్ టైమ్.. ఇట్ ఈజ్ యాన్ ఇష్యూ . మీరు దయచేసి సమస్యను దృష్టిలో పెట్టుకోండి
ఉ.10.40

దయచేసి సమస్యను దృష్టిలో ఉంచుకోండి. మేము రాజకీయం చేయడం లేదు. జరుగుతున్న పొరబాటును ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. జరగలేదని అంటున్నారు. I am quoting Lingala Ghanapur. Out of 17 Gram Panchayaths 11 Gram Panchayaths are reserved for B.Cs, 4 for SCs and STs and only 2 for OCs.
దీనివల్ల గతంలో రిజర్వు చేయబడినవి మళ్లీ రిజర్వు అవుతున్నాయి. కోరుట్ల గ్రామ పంచాయితీ కరీంనగరు జిల్లాలో ఉంది. In Koratla mandal there are 15 Gram Panchayaths and out of these 11 GPs are reserved for B.Cs, 3 for SCs and STs and 1 for OC.
దీనివల్ల గతంలో ఒక పర్యాయం రిజర్వు చేయబడినవి రిపీట్ అవుతున్నాయి. ఆ విధంగా కాకుండా సమస్య పరిష్కారానికి ' లా డిపార్టుమెంటు సెక్రటరీ, పి.ఆర్. సెక్రటరీ 'లతో బాటు అన్ని రాజకీయ పార్టీలను పిలవండి. He will explain.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి గారు చెప్పిన విషయాన్ని పూర్తిగా నోట్ చేసుకోవడం జరిగింది. అవసరం అనుకుంటే వారిని పిలిచి మాట్లాడతాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అందరితో పిలిచి మాట్లాడండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారిని ఒక ఆల్‌పార్టీ మీటింగు పెట్టి పిలవమనండి. అందరినీ కలవండి. వారు చెప్పినది ఇబ్బందికరమైన విషయమే.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ఇది కొంత కన్‌ఫ్యూజన్ కలిగించింది. ఆల్‌పార్టీ మీటింగు పెట్టి మా ఇంటెన్షన్ క్లియర్‌గా చెప్పవచ్చు. రొటేషనులో పెట్టుకున్నాం . ఆ రొటేషను పద్ధతిలో జరగాలి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- దయచేసి ఈవాళే పిలవండి. Let them specify.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తెచ్చి ఈవేళ పిలవమనండి.

మేడమ్ స్పీకర్ :- ఆయన చెబుతున్నారు కదా.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :- అధ్యక్షా, నేను లేవనేత్తే అంశం 243 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు ఉద్యోగ నియామకం గురించి. ముఖ్యమంత్రి గారు సమాధానం చెబితే బాగుండేది. ఫైనాన్సు మినిస్టరు గారు చెప్పినా బాగుండేది. ఇద్దరూ సభలో లేరు. ముఖ్యమంత్రి గారు వీడియో కాన్ఫరెన్సులు పెడుతున్నారు. అన్ని రకాలుగా ఇంటరాక్ట్ అవుతున్నారు. దాని వల్ల అడ్మినిస్ట్రేషను చక్కగా నడుస్తోందని భావిస్తే అది పొరబాటని మనవి చేస్తున్నాను. ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో 750 పంచాయతీరాజ్ ఎ.ఇ.ఇ.ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫీల్డు వర్కర్సు, ఎగ్జిక్యూటివ్ వర్కర్సు ఎక్కడైతే పంచాయతీరాజ్ వర్క్సు, ఆర్.డబ్ల్యు.ఎస్.వర్క్సు, బిల్డింగు వర్క్సు, నాబార్డు వర్క్సు చేస్తున్నారో వారందరూ లేకుండా అక్కడ నుంచి మీకు ఏ రకమైన ఇన్ఫర్మేషను వస్తుంది? 750 ఖాళీలు ఉంటే ఫీల్డు వర్క్సు జరగకుండా అధికారుల నుంచి ముఖ్యమంత్రి గారు ఇన్‌ఫర్మేషను వస్తున్నదనుకుంటే అవి కాకి లెక్కలు తప్ప మరొకటి కాదు. జిల్లాల నుంచి వచ్చే ఆ సమాచారం తప్పుడు సమాచారం, కాకి లెక్కలు మాత్రమే. అది స్టాటిస్టిక్సుకు మాత్రమే సరిపోతుంది. ఎపిపిఎస్‌సి వారొక నోటిఫికేషను జారీ చేశారు. తేది. 27-12-98 న 1500 పోస్టులు నింపడానికున్నాయని, 'రిటెన్ ఎగ్జామినేషను ' కూడా కండక్టు చేశారు. ఇంటర్వ్యూ కూడా చేశారు. జనవరి 1998లో 616 పోస్టులను నింపడం జరిగింది. వీటి అవసరం ఇంకా ఉందని అప్పటి పి.ఆర్. ప్రిన్సిపల్ సెక్రటరీ అర్జునరావు గారు ఇంకా 243 పోస్టులు వెయిటింగు లిస్టులో పంపించమని కోరడం జరిగింది. పి.ఎస్.సి. లిస్టు పంపించడం జరిగింది. తేది.7-1-2000 న 243 పోస్టులను ఖాయం చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. జనవరి 2000 నుంచి పోస్టింగు ఆర్డరు

కోసం వారు వెయిటింగ్ చేస్తున్నారు. ఇప్పటికి 9 నెలలయ్యింది. ఇంతవరకూ ఎటువంటి పోస్టింగ్ ఆర్డర్సూ వారికి రాలేదు. వాళ్లు 243 మంది వెయిటింగ్ లిస్టులో వున్నారు. లిస్టు వెళ్లిపోయింది గవర్నమెంటుకు. కాని పోస్టింగ్ ఆర్డర్సు లేవు. వాళ్లు అప్పటి నుంచి ' పిల్లర్ టు పోస్టు ' తిరుగుతున్నారు. మాధవరెడ్డి గారు పంచాయతీరాజ్ మంత్రి గా ఉన్నపుడు 3 సార్లు ఆయన వద్దకు వెడితే, ఆయన హామీ కూడా ఇచ్చారు. ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లారు. అప్పటి చీఫ్ సెక్రటరీ గారి వద్దకు వెళ్లారు, వారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. కీర్తిశేషులు మాధవరెడ్డి గారి పేరు అజరామరంగా ఉండాలంటే, వారి విగ్రహాలతో బాటు వారిచ్చిన హామీ లను కూడా నిలబెట్టుకోవలసిన అవసరం, బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. 243 మంది గ్రాడ్యుయేట్ ఇంజనీర్సు వారు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది.

جناب اکبرالدین اویسی- ہماری پارٹی کی نمائندگی پر حکومت نے 1979 میں اقلیتی کمیشن قائم کی ہے جس کا مقصد اقلیتوں کے ساتھ جو ناانصافیاں ہوتی ہیں اس کو دور کرنا ہے- ہماری پارٹی کی بارہا نمائندگی پر آندھرا پردیش اقلیتی کمیشن کو عاملانہ اختیارات دیئے گئے اس تعلق سے حکومت نے ایک ایکٹ 31 بنائی ہے- اس کمیشن کا چیرمین ایک سابق جج ہائی کورٹ کو بنایا گیا- اس سال کے بجٹ میں 15 لاکھ روپیئے اقلیتی کمیشن کیلئے مختص کئے ہیں جو ناکافی ہیں- میرا حکومت سے مطالبہ ہے کہ کم سے کم اس کو 30 لاکھ روپیئے کا بجٹ دیا جائے- **اقلیتی کمیشن ایکٹ** کے سیکشن 11 میں اقلیتی کمیشن کو سیول کورٹ کے اختیارات دیئے گئے ہیں اس سیکشن کے تحت کمیشن کسی بھی شخص کو طلب کر سکتا ہے، کوئی بھی دستاویزات حکومت سے طلب کر سکتا ہے- سیکشن 12 یہ کہتا ہے کہ دستور ہند میں جو تحفظات اقلیتوں کو دیئے گئے ہیں اقلیتی کمیشن کا یہ کام ہے کہ کیا وہ حقوق اقلیتوں کو مل رہے ہیں یا نہیں؟ ریاستی اور مرکزی حکومت جو اقلیتوں کے تعلق سے اسکیمات کا اعلان کرتے ہیں ان پر کہاں تک عمل آوری ہو رہی ہے یا نہیں- سیکشن 13 میں لکھا گیا ہے کہ سالانہ رپورٹ ایوان کے میز پر رکھنا ضروری ہے- کمیشن کو یہ بھی اختیار دیا گیا ہے کہ ریسرچ کا اہتمام کریں تاکہ اقلیتوں کے حقوق کی حفاظت ہو سکے- کمیشن کا کام ہے کہ وہ اپنی کارکردگی کی مرحلہ واری رپورٹ حکومت کو دیں-

میرا حکومت سے یہ مطالبہ ہے کہ فورا اقلیتی کمیشن کی گذشتہ سال کیا کارکردگی ہوئی اور کیا اقدامات کئے ہیں اور کونسے کونسے سفارشات حکومت کو پیش کئے ہیں ان تمام تفصیلات کو ایوان میں پیش کریں- اقلیتی کمیشن 13 کے تحت سالانہ رپورٹ ایوان میں پیش کردیں- اس لئے کمیشن کو چاہیئے رپورٹ ایوان میں پیش کریں-

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Minorities Commission is a statutory body. It ha to present the annual report every year before this august House. He says that it can be discussed in the Demand. But, Demand is a different thing and presentation of report is a different thing.

SRI N.MOHD. FAROOK: I will examine and I will give a detailed report.

ఉ.10.50

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, 28-8-2000 నాడు బషీర్‌బాగ్‌లో పోలీసులు ఆటో వెపన్స్‌తో గుళ్ల వర్షం కురిపిస్తే, అందులో ఖమ్మం జిల్లాకు సంబంధించిన రజక కుటుంబానికి చెందిన రామకృష్ణ గాయపడి, అపస్మారక స్థితిలో వుండి రాత్రి చనిపోయాడు. ఇంత దుర్మార్గమైన చర్య జరిగినా, ఈ ప్రభుత్వం మాత్రం కనీసం గుళ్ల వర్షానికి గురైన ఏ ఒక్కరినీ కూడా పరామర్శించలేదు. వారికోసం ఏమైనా చేద్దామన్న ఆలోచన కూడా లేదు. ఇది ప్రజల కోసం వుందో, ప్రజలకు వ్యతిరేకంగా వుందో ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. చనిపోయిన సోదరుడు ఒక పేద రజక కుటుంబం నుంచి వచ్చిన వాడు. కనీసం ప్రభుత్వం వైపు నుంచి ఒక్కరైనా వెళ్లి అపస్మారక స్థితిలో వున్న అతనిని చూడకపోవడం, అతను చనిపోయినా కూడా వెళ్లి చూడకపోవడం చూస్తుంటే, ఈ ప్రభుత్వం ఏ మాత్రం కూడా కనికరం లేని పద్ధతులలో వుంది.

రాజకీయ కక్షలకు గురైన వారికి మాత్రం ఎక్స్‌గ్రేషియాలిస్తారు. ఎక్కడో, ఏదో ఒకచోట ఏదో పేరున చనిపోతే, వారికి ఎక్స్‌గ్రేషియాలిస్తున్నారు. కాని ప్రజల కోసం వచ్చి, ప్రజల సమస్యలను చెబితే, వారిని తుపాకులతో కాల్చారు, వారు చనిపోతే మాత్రం ఎక్స్‌గ్రేషియా లేదని అంటున్నారు. ఏ ప్రభుత్వమైనా సరే, రాజరిక ప్రభుత్వమైనా, బ్రిటిష్ ప్రభుత్వమైనా సరే, ప్రజల మొరనాలకించారు, ప్రజలు చెబితే విన్నారు. ఇది ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వమేనా అనిపిస్తుంది. ఈ ప్రభుత్వం తుపాకులను అడ్డం పెట్టుకుని రాజ్యం చేస్తోంది. చనిపోయిన వారిపై కనీస సానుభూతి లేకుండా ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వడానికి సిద్ధంగా లేదు. ఇంకా చాలా మంది తుపాకి గుళ్లకు గురై ఆసుపత్రి లోనే వున్న పరిస్థితి వుంది. ప్రభుత్వం మాత్రం వారిని ఏదో ఉగ్రవాది అనే ముద్ర వేసి చూస్తోంది. మీరే వెళ్లి వారు ఉగ్రవాదులో కాదో ఒకసారి చూడమని చెప్పాము. ఎన్నిసార్లు వారు తుపాకులు పట్టుకున్నారో చూడమని చెప్పాము. ప్రభుత్వం మాత్రం అందుకు సిద్ధంగా లేదు.

ఏదో రకంగా మేము చేసిందే కరెక్టని, న్యాయ విచారణకు కూడా ఒప్పుకోకుండా ప్రభుత్వం తన బండారం బయట పడుతుందనే దురుద్దేశ్యంతో ఎక్స్‌గ్రేషియా ఇవ్వకుండా వారిని హీనంగా చూస్తోంది. ఈ దుర్మార్గాలను ప్రజలు చూస్తున్నారు. ఈ జరిగిన అన్యాయంపై న్యాయ విచారణ జరిపించాలి, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఆఖరుకు పోలీసులు శాసన సభ్యుల హాస్టల్స్ పైన, ఆఫీసు పైన పడి దాడి చేసినా కూడా దిక్కు లేదంటే ఎంత గొప్పగా వుందో వారికి పోలీసుల అండ అర్థమవుతోంది. ఇలా ఎంతకాలం పోలీసులను అడ్డం పెట్టుకుని పరిపాలన చేస్తారు? ఈ ప్రభుత్వానికి సంబంధించిన దమన నీతిని, పోలీసుల దమన నీతిని ఆలోచించాలని కోరుతూ, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. I will endorse it to the Minister concerned for taking necessary action.

శ్రీ కె.మీనాక్షి నాయుడు (ఆదోని): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయేది సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారికి సంబంధించింది. రాష్ట్రంలో 'లాండ్ సీలింగ్ యాక్ట్' వచ్చిన తరువాత మా కర్నూలు జిల్లాలో దాదాపు 55,099 ఎకరాల 44 సెంట్ల భూమిని పేద ఎస్.సి., బి.సి.లకు ఇవ్వడం జరిగింది. నా నియోజక వర్గంలో, కౌతాల మండలంలో కొంతమంది 1978-80 లో 'లాండ్ సీలింగ్ యాక్ట్' క్రింద భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేసిన రైతులు కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టు, ఏ ఏ రైతులు అయితే కోర్టుకు వెళ్లారో వారికి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేయాలని ఆర్డర్స్ ఇచ్చింది. దాదాపు 70 ఎకరాల 59 సెంట్ల భూమిని 45 మంది ఎస్.సి. పేద రైతులకు అప్పట్లో ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఆ 45 మంది రైతుల దగ్గర ఆ పొలం మళ్లీ స్వాధీనం చేసుకోవడం రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు ఇబ్బందికరంగా వుంది. ఎందుకంటే, గత 20 సంవత్సరాలనుంచి ఆ పేద రైతులందరూ ఈ భూమిని దున్నుకుంటున్నారు, సాగుచేసుకుంటున్నారు. వారు, మేము 20 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూమిని ఈ రోజున ప్రభుత్వం హాండోవర్ చేసుకుంటుందంటే వారు ఒప్పుకోవడంలేదు. కోర్టుకు వెళ్లిన వారు మేము కోర్టులో గెలిచాము కాబట్టి మా భూమిని మాకు ఇప్పించండని అధికారులను అడుగుతున్నారు.

ఆ గ్రామంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ అయ్యే పరిస్థితి వుంది. అందువల్ల ప్రభుత్వం ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా భూములను కొనుగోలు చేసి ఎస్.సి.లకు ఇచ్చే పద్ధతి వున్నందువల్ల, లాండ్ సీలింగ్ యాక్ట్‌లో కోర్టుకు వెళ్లిన రైతులు తమతమ భూములను ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధంగా వున్నందువల్ల, ఆ లాండ్ కొనుగోలు చేసి రైతులకు ఇప్పిస్తే బాగుంటుంది. ఇది నా ఒక్క నియోజక వర్గంలోనే కాదు, రాష్ట్రంలో చాలా నియోజక వర్గాలలో వుంది. మా డివిజన్‌లోని ఆలేరు, ఆదోని, ఎమ్మిగనూరు, ప్రత్తికొండలలో 43 కేసులలో, 1037 ఎకరాల భూమి కోర్టు వివాదంలో వుంది. ఒకనాటికి అవన్నీ కోర్టులో పరిష్కారమవుతాయి. కాబట్టి చాలామంది పేద ఎస్.సి.రైతులకు అన్యాయం జరుగుతోంది కాబట్టి ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఈ భూమిని కొనుగోలు చేసి ఎస్.సి. సోదరులకు ఇప్పించి, వారికి అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కె.పుష్ప లీల : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది, దానిపై తగు చర్య తీసుకుంటాము.

శ్రీమతి జి. మరియ కుమారి(నిడుమోలు) : అధ్యక్షా, గత నెలలో కురిసిన భారీ వర్షాలకు కృష్ణా జిల్లాలోని నిడుమోలు నియోజక వర్గంలోని మూడు మండలాలు పూర్తిగా ముంపుకు గురయ్యాయి. ఘంటసాల, చల్లపల్లి, మువ్వ మండలాలలో సుమారు 15,000 ఎకరాలు ముంపుకు గురయ్యాయి. మా ప్రాంతం అంతా లో లైయింగ్ ఏరియా. సముద్రానికి చాలా దగ్గరగా వున్న ప్రాంతం . విజయవాడ నుంచి దిగువ ప్రాంతాలలో వున్న నీరంతా కూడా మా ఏరియాలో వున్న అయినపూడి, గుండేరు, చిల్లల వాగు డ్రెయిన్‌లో కలవడం జరుగుతోంది. ఇలా కలవడం వల్ల, ఇక్కడ నుంచి సరియైన డ్రెయిన్ లేకపోవడంవల్ల చుట్టుప్రక్కల వున్న గ్రామాలు, పొలాలు, పూర్తిగా ముంపుకు గురయ్యాయి.

ఇదే కాకుండా వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారు మైనర్ డ్రెయిన్స్ అన్నీ క్లియర్ చేసారు. కాని మేజర్, మీడియం డ్రెయిన్స్ ఏవీ క్లియర్ కాలేదు. గత 10, 15 సంవత్సరాల నుంచి వాటికి మరమ్మతులు ఏమీ జరగలేదు. గుర్రపు డెక్క, తూటికాడ కూడా దట్టంగా అలుముకుపోయి, నీరు ప్రవహించే అవకాశం లేకుండా వుంది. అంతా నీటిమయం అయిపోయింది. దగ్గరలో సముద్రం వుంది. అలలవల్ల వచ్చిన ఇసుక మేటలు వేసి ఆ ప్రాంతమంతా ఎత్తు అయిపోయి, మా ప్రాతం పల్లంగా వుండి, సరియైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంవల్ల పూర్తిగా ముంపుకు గురయ్యాయి.

నాట్ల సమయంలో కూడా చాలా విపరీతంగా వర్షాలు కురిసి నారు మళ్లు కొట్టుకుపోవడంవల్ల మా ప్రాంతం రైతాంగం 2, 3 సార్లు నారుమళ్లు వేయవలసి వచ్చింది. ఆ రకంగా కూడా రైతాంగం ఎంతో నష్టపోయారు. మాకున్న ఒకే ఒక తీవ్రమైన సమస్య డ్రైనేజ్ సమస్య. మొన్న ముఖ్యమంత్రిగారు, అగ్రికల్చర్ మినిస్టర్‌గారూ వచ్చి సందర్శించి వెళ్లారు. సన్న, చిన్నకారు రైతులు ప్రతి సంవత్సరం కూడా ఈ డ్రైనేజ్ వ్యవస్థ వల్ల ఎంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. నేను మినిస్టర్‌గారిని కోరేదేమిటంటే, దీనికి ఒక శాశ్వత పరిష్కారం చేపట్టాలని. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది, దానిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఇది ప్రాథమిక విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించింది. 7-4-2000 నాడు జి.ఒ.ఎం .ఎస్. నెం . 43 ద్వారా ఈ రాష్ట్రంలో వున్న బి.పి.ఇడి. , క్వాలిఫైడ్ పి.ఇ.టి.లను స్కూల్ అసిస్టెంట్‌లుగా ప్రమోట్ చేస్తూ ఉత్తర్వులను ఇచ్చారు. అందులో జిల్లా పరిషత్తు, గవర్నమెంట్ స్కూల్స్‌లో పనిచేస్తున్న వారికి మాత్రమేనని ఇచ్చారు. ఎయిడెడ్ స్కూల్స్‌లో పనిచేస్తున్న పి.ఇ.టి.లకు ఈ ప్రమోషన్స్ వర్తిస్తాయని ఆ జి.ఒ.లో పొందుపరచడం జరగలేదు. ఎయిడెడ్ స్కూల్స్‌లో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు తమకు ప్రమోషన్లు వచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఇచ్చిన పిటిషన్‌ను తమద్వారా గౌరవ మంత్రిగారికి పంపుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించారు)

MADAM SPEAKER: It has to go to the Petitions Committee, not to the Minister.

ఉ.11.00

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు మీ అధ్యక్షతన, ప్రజాస్వామ్య దేశంలో, పిటీషన్ సమర్పించే పద్ధతిలో, ఒక నూతన చాప్టర్ లోకి వెళ్లబోతున్నాము. పార్లమెంట్ డెమాక్రసీలో ఆంధ్రప్రదేశ్ శాసన సభలో మొట్టమొదటి సారిగా, ***'ఇ మెయిల్'*** ద్వారా నిజామాబాద్ రైతాంగం పంపించిన పిటీషన్‌ని మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను. ఇది చరిత్రలో మొట్టమొదటి ' ఇ మెయిల్ ' పిటీషన్ . కాబట్టి దీని వివరాలు క్లుప్తముగా తెలియజేస్తాను. It has been addressed to you Madam. "We, the farmers of Siddapur village of Nizamabad district, represent the following issues to be taken up with the Government, as information technology is the tool for easy access to the Government and facilitates the Government for taking fast decisions." The gist of the subject Madam...

మేడమ్ స్పీకర్ :- పిటీషన్‌ని పంపించండి.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి :-  రైతులకు గిట్టుబాటు ధర లేదు.  మొక్క జొన్న ధర గత సంవత్సరం ధరతో పోలిస్తే సగం కూడా లేదు.  ప్యాడీ ధర కూడా తగ్గిపోయింది.  పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం ంతుల ఇన్‌పుట్స్ పెరిగాయి. రైతుల వద్ద ధనం తగ్గిపోయింది.  ఈ పిటీషన్‌ని వారు పంపించారు.  మీరు దీని విషయమై స్పందించి ప్రభుత్వానికి డైరెక్షన ఇవ్వండి.

(గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించారు)

శ్రీ బి. నారాయణ రెడ్డి (అనంతపూర్):-  అధ్యక్షా, అనంతపూరు పాలిటెక్నిక్ కాలేజీలో ఎలక్ట్రికల్ బ్రాంచ్‌లోని విద్యార్థులకు గాను 6 మంది లెక్చరర్లు కావాల్సి ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారు.  వారానికి ఒక్క క్లాసు మాత్రమే జరుగుతోంది.  అక్కడ విద్యార్థులకు ఇబ్బందిగా ఉంది.  ఈ ఆరు ఖాళీలను భర్తీ చేయాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించారు)

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :-  అధ్యక్షా, నిన్న రాజమండ్రి రూరల్ పోలీసు స్టేషన్‌లో 25 మందిని క్రిందటి నెల 29వ తేదీన రాష్ట్ర బంద్ సందర్భంగా ఎమ్.ఆర్.ఓ. కార్యాలయాన్ని బలవంతంగా మూయించడానికి ప్రయత్నం చేశారన్న ఆరోపణపై 139,147,148,427, 448 తదితర సెక్షన్స్ ప్రకారం నా భార్యతో సహా ముగ్గురు లేడీస్‌ని అరెస్ట్ చేశారు.

మేడమ్ స్పీకర్ :-  పిటీషన్ పంపించండి.  జీరో అవర్‌లో మాట్లాడినట్లు మాట్లాడితే ఎట్లా ?

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- అధ్యక్షా, వారిపై నాన్ బేలబుల్ సెక్షన్స్ పెట్టి చాలా మందిని అరెస్ట్ చేశారు.  హోం మంత్రి గార్కి ఈ విషయం తెలుసో, లేదో ....

మేడమ్ స్పీకర్ :-  సభ్యులు పిటీషన్ ఇచ్చినప్పుడు అది పిటీషన్స్ కమిటీకి వెళుతుంది. కానీ, గవర్నమెంట్‌కి వెళ్లదు. మీరు సీనియర్ సభ్యులు కదా.

(గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించారు)

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :-  అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.  అధ్యక్షా, రూల్ 146 లో ఎవరైనా పిటీషన్ ఇవ్వాలంటే ముందుగా రిటెన్‌లో వున్న ఫామ్ మీకిచ్చిన తరువాత దానిని మీరు చూసిన తరువాత దానిని ఆక్సెప్ట్ చేసిన తరువాత ...

MADAM SPEAKER:  I know it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మీకు తెలుసు. కానీ, దీని వల్ల ప్రాబ్లం ఏమౌతోందంటే, This particular issue has to go to the Petitions Committee. పిటీషన్స్ కమిటీకి చాలా పిటీషన్స్ వచ్చినప్పుడు ఇబ్బంది అవుతుంది. ఏ ఇష్యూ తీసుకోవాలి, ఏ ఇష్యూ తీసుకోవద్దు మీరు ముందే తీసుకోవాలి ఆ తరువాత అక్కడకి పంపించాలి కానీ, ఇక్కడ నుండి వచ్చిన తరువాత అవన్నీ చేస్తున్నారంటే, డెయిలీ ఇదొక జీరో అవర్ లాగానో, మరో విధంగానో ఉంటోంది. You may make some rule or change the existing rule.

శ్రీ బి. సారయ్య (వరంగల్):- 28వ తేదీన 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం కన్వీనర్ శ్రీ రామకృష్ణ , అమానుషంగా పోలీసు కాల్పులకు చనిపోవడం జరిగింది. వీరి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించారు)

శ్రీ ఎన్ నర్శింహయ్య :- అధ్యక్షా, 253 మంది బి.సి. విద్యార్థులు 1996 లో జరిగిన డి.ఎస్.సి.లో ఓపెన్ లిస్ట్‌లో సెలక్ట్ అయినారు. వీర్ని 256 మందికి అన్యాయం జరిగింది. ఇదివరకు కూడా వివరాలు ఇచ్చాము. ఇంతవరకు ఏమీ జరగలేదు. దయచేసి విద్యామంత్రి గారు పరిశీలించాలి.

(గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించారు)

మేడమ్ స్పీకర్ :-మంత్రిగారు పిటీషన్‌ని ఎట్లా పరిశీలిస్తారు. It goes to the Petitions Committee. Every time I am telling it.

శ్రీ ఎస్. రాజయ్య :- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో 'డెవిస్' ఫ్యాక్టరీ చౌటుప్పల్ వద్ద ఉంది. ఇది వ్యర్థ పదార్థాలను వదలడం వల్ల చుట్టప్రక్కల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.

(గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించారు)

## 2000 – 2001వ సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SRI N.MD.FAROOK : Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.33,58,32,000/- under Demand No.LII - Minority Welare."

SMT.K.PUSHPALEELA: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.552,52,79,000/- under Demand No.XXIV - Social Welfare."

SMT.S.SARASWATHI: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.279,86,96,000/- under Dand No.XXVII - Woman and Chld Welfare."

SMT.K.PUSHPALEELA: Madam Speaker, on behalf of Minister for Tribal Welfare, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.412, 70,30,000/- under Demand No.XXV- Tribal Welfare," and

"That the Government be granted a sum not exceeding Rs.93,52,27,000/- under Demand No.XXVI - Tribal Sub-PLan."

SRI N.NARASIMHA RAO: Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.283,48,21,000/- under Demand No.LIII- Backward Classes Welfare."

MADAM SPEAKER: Demands moved.

Cut motion Nos.206 to 239 are deemed to have been moved.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## 1. సోమశిల ప్రాజెక్టు కొరకు భూసేకరణ గురించి

ఎస్. చంద్రమోహనరెడ్డి :- అధ్యక్షా, సోమశిల రిజర్వాయర్ మొత్తం భూమి సేకరణకు 21,984 ఎకరాల భూమి అవసరమని సర్వే చేశారు. ఇంతవరకు 16,661 ఎకరాల భూమి సేకరించారు. మొత్తం రిజర్వాయర్ కెపాసిటీ 78 టి.ఎమ్.సి. లు కాగా, కేవలం ప్రాజక్టు ప్రారంభమై 20 సంవత్సరాలు పూర్తైనా 38 టి.ఎమ్.సి.లకు మించి స్టోరేజీ చేయలేకపోతున్నాము. ఇప్పటికి కుడా వరదలు వచ్చినప్పుడు సముద్రములోకి నీరు వదిలే పరిస్థితి ఉంది. మొన్న వచ్చిన వరదల్లో 50 టి.ఎమ్.సి.ల నీరు సముద్రములోకి వదిలారు. ఈ రోజు ఒక్క టి.ఎమ్.సి. నీరు 9, 10 వేల ఎకరాలను సాగుచేస్తుంది.

**ఉ.11.10**

అటువంటిది వరదలు వచ్చినప్పుడు 70 నుంచి 100 టి.ఎం.సిల వరకూ నీటిని సముద్రానికి వదలి వేయడం వల్ల నీరు వృధాగా పోతున్నది. కరువు వచ్చినప్పుడు నీళ్లు లేక పైర్లన్నిటినీ ఎండగట్టవలసిన పరిస్థితి వుంది. మరి ఈ రోజు ప్రాజెక్టు పని పూర్తి అయినప్పటికీ నెల్లూరు జిల్లాలో అత్యంత ప్రాధాన్యత కలిగినది సోమశిల రిజర్వాయర్ నుండి తెలుగు గంగకు కండలేరు ద్వారాను మరియు దాని క్రింద వుండే 2 లక్షల 50 వేల ఎకరాలకు నీరు అందిస్తుంది. చిత్తూరు జిల్లాలో 40 వేల ఎకరాలకు నీరు యిచ్చేందుకు, మద్రాసుకు త్రాగు నీరు ఇచ్చేందుకు ఈ సోమశిల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉపయోగ పడుతున్నది. అంతే కాకుండా ఈ రోజు సోమశిల రిజర్వాయరు క్రింద దాదాపు పెన్నా డెల్టాలో మొత్తం 3,20,426 ఎకరాల ' వెట్ క్రాప్ ' వరి పంటకు నీరు అందజేస్తున్నాము. అంతేకాకుండా డ్రై క్రాప్‌కు లక్షా 39 వేల ఎకరాలకు నీరు అందించవలసిన అవసరం వుంది. మొత్తం కలిపి ఈ రోజు రెండవ పంటకు 19 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందజేస్తున్నట్లుగా రికార్డ్స్ చూపుతున్నాయి . కానీ మనం లక్ష ఎకరాలకు కూడా నీటిని రెండవ పంటకు యివ్వడం జరిగింది. 1999 వ సంవత్సరంలో సోమశిల క్రింద రెండవ పంటకు లక్షా 75 వేల ఎకరాలకు నీరు అందించాము. కనీసం లక్ష ఎకరాలకు రెండవ పంట తీసుకుని ఐ.డి.బి.పి . లో లక్షా 39 వేల ఎకరాలు తీసుకుని మొత్తం కలిపి 5 లక్షల 50 వేల ఎకరాలకు ఈ సోమశిల ప్రాజెక్టు క్రింద నీరు ఇవ్వడం జరిగింది. పెన్నా డెల్టాలో గానీ, కావలి కాల్వలో గానీ, సౌత్, నార్త్ ఫీడర్స్‌లో, తణుకూర్ కెనాల్‌లో కలిపి ఈ రిజర్వాయరు క్రింద 5 లక్షల 50 వేల ఎకరాలకు మొదటి పంటకు నీరు అందించేటటు వంటి అత్యంత ప్రాముఖ్యత గల ప్రాజెక్టు యిది. అదే విధంగా 32 లక్షల ఎకరాలకు కండలేరు ద్వారా, కె.పి కెనాల్ ద్వారా , నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు ఈ రిజర్వాయరు ద్వారా నీరు యిస్తున్నాము. మద్రాసుకు 15 టి.ఎం .సి ల త్రాగు నీరు యిచ్చాము. అందుచేత కేవలం భూసేకరణ పూర్తి కానందువల్ల 38 టి.ఎం.సి ల నీటిని స్టోర్ చేసి 40 టి.ఎం.సిల నీటిని కిందకు వదులుతున్నాము. కండలేరులో 68 టి.ఎం.సిల నీరు వుంటే 15 టి.ఎమ్.సిలను స్టోర్ చేస్తున్నాము. అంటే దాదాపు 53 టి.ఎమ్.సిల నీటిని కిందకు వదులుతున్నాము. అయితే నీటిని ఫిలప్ చేసుకోలేని పరిస్థితి మనకు వుంది. మొత్తం రిజర్వాయరు కండలేరు , సోమశిల కలిపి 93 టి.ఎమ్.సి ల నీరు స్టోర్ చేయలేని పరిస్థితి వుంది. మొన్న ముఖ్యమంత్రి గారు నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. కండలేరు వెంట ఆల్టర్నేట్ రోడ్స్ ఆదేపలి–పెంచలకోన, రాపూరు – పెంచలకోన రోడ్స్‌కు నాబార్డ్‌లో రూ.14 కోట్లు పెడతామని ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు. కనుక ఈ

రెండు ప్రాజెక్టులకు వెంటనే నిధులు విడుదల చేసి, ల్యాండ్ అక్వైర్ చేసి , స్టోరేజ్ కెపాసిటీని పెంచవలసిన అవసరం వుంది. ఈ విధంగా చేసేందుకు , స్టోరేజ్ కెపాసిటీని పెంచేందుకు దాదాపు రూ.80 కోట్లు కావలసివుందని అంచనా వేయడం జరిగింది . ఈ సంవత్సరం బడ్జెటులో రూ.30 కోట్లు కేటాయించారు. అందులో రూ. 20 కోట్లు, భూమి సేకరణకు కేటాయించారు. గవర్నమెంటు ప్రపోజల్ మంత్రి గారు యిచ్చిన సమాధానం ప్రకారం, 307 కాంటూర్ నుండి 310 కాంటూర్ వరకు వుండే స్టోరేజ్ కెపాసిటీ 38 టి.ఎమ్.సిల నుంచి 41 టి.ఎమ్.సిల వరకు ఈ సంవత్సరం స్టోర్ చేస్తున్నాము. 310 కాంటూరు నుంచి 316 కాంటూరు వరకు చేసినట్లయితే 50 టి.ఎమ్.సి ల నీటిని స్టోర్ చేయగలము. అయితే అందుకు గాను రూ. 34.60 కోట్ల అవసరం అవుతుందని ఇంజనీర్లు అంచనా వేశారు. 316 కాంటూరు నుంచి 322 కాంటూరు వరకూ 78 టి.ఎమ్.సి ల స్టోర్ చేయగలము. ఈ మొత్తానికి దాదాపు రూ. 80 కోట్లు అవసరం అవుతాయి. ఈ సంవత్సరం బడ్జెటులో రూ.19 కోట్లు తీసివేస్తే ఇంకా ఇంతకు మించి అంటే, ఇంచుమించు 78 టి.ఎమ్.సి ల నీరు స్టోర్ చేయడానికి, ఇప్పుడు యిచ్చిన ఈ రూ.19 కోట్లు తీసి వేసినా, ఇంకా రూ.60 కోట్లు అవసరం అవుతాయి. అంతేకాకుండా సోమశిల పెండింగు పనుల కోసం, కావలి కాలువ, సౌత్, నార్త్ ఫీడర్స్ కలిపి 3 కాలువలకు పూర్తి సామర్థ్యంగల నీటిని స్టోర్‌చేసేందుకు రూ. 66 కోట్లు అవసరం అవుతాయని తెలియజేస్తున్నాను. ఈ మూడు కాలువలకు పూర్తి సామర్థ్యంతో నీరు అందించాలంటే దాదాపు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన రూ. 60 కోట్లు కాకుండా పనుల ఎగ్జిక్యూషన్ నిమిత్తం యిచ్చిన రూ. 66 కోట్లతో కలిపి రూ.130 కోట్లు అవసరం అవుతుంది. అయితే ఈ ప్రభుత్వం , మన చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 1997లో ఎ.ఐ.బి.పి క్రింద రూ. 193 కోట్లు ల్యాండు అక్వైర్ చేయడానికి, అదే విధంగా పనుల కోసం కేటాయించారు. అయితే మనం కొంత మాత్రమే, అంటే రూ. 40 కోట్లు మాత్రమే ఎ.ఐ.బి.పి క్రింద యివ్వబడిన దానిని ఖర్చు చేశాము. ఇంకా రూ. 140 కోట్లు ఖర్చు చేయడానికి ప్రొవిజను వుంది. దీనిని 2004 సంవత్సరం లోగా ఖర్చు పెడతామని ప్రభుత్వం చెబుతున్నది. ప్రాజెక్టు పని పూర్తి అయితే కేవలం క్వాంటిటీ ఆఫ్ వాటర్ స్టోరేజ్ పూర్తి చేయక పోవడం వల్ల 2003-2004 వరకు కాకుండా ఇంకా ముందుగా అంటే, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన రూ. 30 కోట్ల కన్నా అదనంగా నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. అంతేకాకుండా 2002 సంవత్సరానికైనా భూ సేకరణ పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా పనుల విషయంలో సౌత్ ఫీడర్, నార్త్‌ఫీడర్, కావలి కాలువలకు లక్షా చిల్లర ఎకరాలు మనం ఈ రోజు ప్రపోజ్ చేసిన ఈ మూడు కాలువల క్రిందా వున్న ఆయకట్టు ప్రాంతం లక్షా 59 వేల ఎకరాలు. తణుకూరు కాలువ కింద 17 వేల ఎకరాలు స్టెబిలైజ్ చేయబడిన ఆయకట్టు. ' వెట్ క్రాప్ ' క్రింద దాదాపు 44 వేల ఎకరాల భూమి వుంది. దీనిని ఐ. డి క్రింద డెవలప్‌చేయాలి . మూడు కాలువల క్రింద వున్న 3 లక్షల 59 వేల ఎకరాలకు గాను ఈ రోజు 52,726 వేల ఎకరాలకు మాత్రమే నీటిని అందజేస్తున్నాము. ఇంకా లక్షా 6 వేల 274 ఎకరాల భూమికి నీరు అందించడం కోసం రూ.66 కోట్లు ఖర్చు పెట్టవలసి వుంది. కనుక ఈ విషయాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుని ఫండ్స్‌ను ఎడిషనల్‌గా రిలీజ్ చేయాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు 1975-76 సంవత్సరంలో ప్రారంభించబడింది. ఇప్పటికి 25 సంవత్సరాలు పూర్తయింది. అందులో కాంగ్రెసు ప్రభుత్వం 13 సంవత్సరాలు పరిపాలన చేసింది. మిగిలిన 13 సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం పాలన చేసింది. అయితే కాంగ్రెసు ప్రభుత్వం దీని కోసం రూ. 120 కోట్లు ఖర్చు పెట్టింది అదేవిధంగా తెలుగుదేశం 13 సంవత్సరాలలో రూ. 230 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. ఆల్ రెడీ రిలీజ్ చేసిన ఎల్.ఓ.సి తో కలిపి దాదాపు రూ. 230 ఓట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అది పూర్తిచేయడానికి ఇంకా దాదాపు రూ. 140 కోట్లు అవసరం అవుతాయి. ప్రాజెక్టు ప్రారంభించి 25 సంవత్సరాలు అయినప్పటికీ యింకా పూర్తి చేయబడలేదు. కనుక దీని ఇంకో రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మా నెల్లూరు జిల్లాకు వచ్చినప్పుడు కేవలం కొన్ని కోట్ల రూపాయల అదనంగా పెట్టినట్లయితే 93 టి.ఎమ్. సిల నీటిని స్టోర్ చేసుకునే అవకాశం వుంటుంది కనుక ఆ ఆలోచన చేయమని వారికి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అలాగేనని వాగ్దానం చేశారు. ఎ.ఐ.బి.పి ఫండ్స్ అయితేనేమి, స్టేట్ గవర్నమెంటు 50 శాతం మార్జిను యిచ్చి, సెంట్రల్ గవర్నమెంట్ ఎ.ఐ.బి.పి లో ఇచ్చే 50 శాతం ఫండ్స్ వాడుకుని రాబోయే రెండు సంవత్సరాలలో దీనిని పూర్తి చేయాలని కోరుతున్నాను. పెన్నా డెల్టాలోని కావలి కాలువ, సౌత్, నార్త్ ఫీడర్స్, తణుకూరు కాలువలకు మాత్రమే ఈ సోమశిల ప్రాజెక్టు పరిమితం కాదు. శ్రీశైలం నుంచి 15 టి.ఎమ్.సిల

నీటిని డ్రా చేసి మద్రాసుకు యివ్వాలి. అదే విధంగా వరదలు వచినపుడు కండలేరుకు నీరు యిచ్చి 3 లక్షల ఎకరాలకు నెల్లూరు, చిత్తూరు జిల్లాలలోని ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వడం జరుగుతోంది. సోమశిల నుంచి కండలేరును ఫిలప్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో శ్రీశైలం రిజర్వాయరు నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు నుంచి మనం నీరు డ్రా చేస్తున్నాము. అక్కడ ఈ రోజు అప్రోచ్ కెనాల్ మొత్తం ఎస్టిమేషన్ కాస్ట్ రూ. 28 కోట్లు వుంది. 3.4 కి.మీ లెంగ్త్ అప్రోచ్ కెనాల్ వుంది. ఇప్పటివరకు రూ. 5.98 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. తక్కువ ఖర్చు పెట్టడం వల్ల ఆ పని పూర్తి కాలేదు. మనం ప్రపోజ్ చేసిన వాటర్ , డ్రా చేసిన వాటర్ దాదాపు 15 వేల క్యూసెక్స్ వుంది. మనం మనకు అవకాశం వున్న మొత్తం వాటర్‌ను డ్రా చేయడం లేదు. అందువల్ల దానిని పూర్తి చేయవలసిన అవసరం వుంది.

ఉ.11.20

పోతిరెడ్డిపల్లి హెడ్ రెగ్యులేటర్ నుంచి బనకచెర్ల దాకా 16.8 కిలోమీటర్ల పొడవు వున్నది ఈ రోజు వరకు 139 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి ఉంటే 93 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇది అత్యవసరమైన ప్రాజెక్టు. 15.5 కిలో మీటర్ల దగ్గర దండు ఒకటి ఉన్నది. 15,000 క్యూసెక్కులు డ్రా చేయవలసి వుంటే కేవలం 3,500 క్యూసెక్కులు వాటర్ డ్రా చేస్తున్నాము. అక్కడ ఎక్విడెట్ కనస్ట్రక్షన్‌లో ఉన్నది దానిని త్వరగా పూర్తి చేయవలసిన అవసరం ఉన్నది. 3 సంవత్సరాల నుంచి త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. కాని ఆలస్యం అవుతోంది. ఎంతైనా అవసరం ఉన్నది. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి ఓవర్‌ఫ్లో సముద్రానికి పోతోంది. ఎస్కేప్ చానల్ ,నిప్పులవాగు ,కుందులో నీరు పడతాయి . అక్కడ వేమ్‌పేట దగ్గర ప్రొటక్టు వాల్ ఒకటి పెండింగ్ ఉన్నది. వేల్పూరు దగ్గర బ్రిడ్జి ఉన్నది. అయ్యవారిపల్లి దగ్గర ఒక బ్రిడ్జి పూర్తి కాలవలసిన అవసరం వుంది. ఈ పనులు అన్నీ పూర్తి అయితే శ్రీశైలం నుంచి సోమశిలకు నీరు డ్రా చేసే అవకాశం ఉంటుంది. ప్రపొజ్డు కెనాల్ వచ్చి శ్రీశైలం రిజర్వాయర్ నుంచి పోతిరెడ్డిపల్లి హెడ్ రెగ్యులేటర్ నుంచి బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ వరకు కాలువ అట్లా డిజైన్ చేశారు. వెలిగోడు రిజర్వాయర్ క్రాస్ రెగ్యులేటర్ వరకు 11,150 క్యూసెక్కులు డ్రా చేసే విధంగా డిజైన్ చేశారు. అయితే వెళిగోడు నుంచి ఎ .ఐ.బి.పి.రిజర్వాయర్‌కి రెగ్యులేటర్ మెయిన్ కెనాల్ వరకు 5 వేల క్యూసెక్కులు కెపాసిటీ ఇచ్చారు. అక్కడ నుంచి పెన్నా రివర్లో పడేవరకు సోమశిల రిజర్వాయర్ నీరు చేరే కాలవకు 1500 క్యూసెక్కులు మాత్రమే డిజైన్ చేశారు. మహారాష్ట్ర, కర్నాటక , ఆంధ్రప్రదేశ్ ఈ మూడు రాష్ట్రాలు కలిపి 15 టి.ఎం .సిలు మద్రాసుకి త్రాగు నీరు ఇచ్చే అగ్రిమెంటు అయినది. ఎ.ఐ.బిపి. రిజర్వాయర్ క్రాస్ రెగ్యులేటర్‌దగ్గర నుంచి పెన్నా రివర్ సోమశిల నీరు వచ్చే కాలువ కెపాసిటీ 1500 క్యూసెక్కులకు డిజైన్ చేశారు. కాలువ పని పూర్తి కాలేదు . కాబట్టి కుందు రివర్ నుంచి డైరక్టుగా డ్రా చేసుకుంటున్నాము. అక్కడ దండు ప్రొబ్లమ్ ఉన్నది. అక్కడ 3500 క్యూసెక్కులు డ్రా చేస్తే సోమశిలకు 3500 క్యూసెక్కులు తె చ్చుకోగల్గుతాము. ఈ మెయిన్ కెనాల్‌కు 1500 క్యూసెక్కులు మాత్రమే డిజైన్ చేశారు. దీనివల్ల 15 టిఎంసి వాటర్ ఇవ్వాలంటే 6,7 రోజులు అయినా ఒక టిఎంసి వాటర్ రాదు. శ్రీశైలం రిజర్వాయర్ కెపాసిటీ 885 అడుగులైతే , 860 అడుగులు దాటితే తప్ప పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ఫంక్షన్ కాదు, సోమశిలకు నీరు వచ్చే అవకాశం లేదు. ఈ కాలువ కెపాసిటీని 1500 క్యూసెక్కులు కాకుండా కనీసం ఎ.ఐ.బి.పి. రిజర్వాయర్ వరకు 5 వేల క్యూసెక్కుల కెపాసిటీ ఉంటే అక్కడ నుంచి పెన్నా నదీ వరకు అదే కెపాసిటీని మెయిన్‌టైన్ చేయవలసి వుంటుంది. మొత్తం మీద జిల్లాలో రెండు రిజర్వాయర్ల కెపాసిటీ 93 టి.ఎం సి. అడిషనల్ స్టోరేజ్ చేసేందుకు దాని కోసం నిధులు విడుదల చేయవలసిన అవసరం వుంది. సోమశిలకు ఉండే ఉత్తర, దక్షిణ కాలువలు పని పూర్తి చేసే దానికి 66 కోట్ల రూపాయలు రిలీజ్ చేయవలసిన అవసరం వుంది. శ్రీశైలం నుంచి సోమశిలకు వచ్చే డిజైన్ మార్చవలసిన అవసరం వుంది. సోమశిల నుంచి దండలేరు ఫ్లడ్ ఫ్లో కెనాల్ 45 కిలో మీటర్లు పొడవు వుంది. దానికి డిస్‌చార్జీ కెపాసిటీ 11 వేలు, 12 వేలు క్యూసెక్కులు ఉన్నది. అయితే 2వేల క్యూసెక్కుల మించి డ్రా చేసుకోలేకపోతున్నాము. కొన్ని లీకెజస్, పెండింగ్ వర్క్స్ ఉన్నాయి. దాని ని కూడా త్వరగా పనులు పూర్తి చేసి పూర్తిస్థాయి డ్రా పరిస్థితి తేవలసిన అవసరం వున్నది. గత సంవత్సరం ప్రభుత్వం వారు సోమశిల స్వర్ణముఖి కెనాల్ కోసం డిజైన్ చేసేందుకు ఇన్‌వెస్టుగేషన్ కోసం ఒక సర్కిల్ ఒపెన్ చేశారు. ఆ కెనాల్‌వల్ల హెవీ ఫ్లడ్స్ వచ్చినప్పుడు సోమశిల బ్యాక్ వాటర్ మనం డ్రా చేసుకొని స్వర్ణముఖి వరకు నీరు తీసుకొని

వెళతాము. కండలేరులో నీరు లేనప్పుడు ఫ్లడ్సు ఎక్కువ వచ్చినప్పుడు కెనాల్ నుండి కండలేరుకు ఫిల్ చేస్తే దాని అడ్వాంటేజ్ వస్తుంది. లక్ష ఎకరాలు అడిషనల్ ఆయకట్టు వస్తుంది.. రాపూర్, వెంకటగిరి,కాళహస్తీ, సత్యవేడు మొత్తం నాలుగు నియోజక వర్గాలలో లక్షా 10వేల ఎకరాలు అడిషనల్ ఆయకట్టు వచ్చే అవకాశం వుంది. దీనిని త్వరితగతిన ఎక్స్ప్లాయిట్ చేసి ఇన్వెస్టిగేషన్ త్వరగా చేయించి చేపట్టవలసిన అవసరం ఉన్నది. ఈ ప్రాజెక్టు పనులకు రెండు సంవత్సరాల లోపల నిధులు కేటాయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి కృష్ణయ్య(ఆత్మకూరు):అధ్యక్షా, ఈ సోమశిల ప్రాజెక్టు అనేది ఆంధ్రప్రదేశ్‌లో పోచంపాడు, శ్రీశైలం, నాగార్జునసాగర్ తరువాత ఇది చెప్పుకోదగిన ప్రాజెక్టు. మా నెల్లూరు జిల్లాకు వరప్రసాదం మాదిరిగా రైతాంగం తలుచుకుంటున్నారు. 25 సంవత్సరాలు దాటినా 467 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ఇప్పటివరకు పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్నది. రైతాంగం పడేటటువంటి బాధలు అవి అన్నీ చూస్తే చెప్పడానికి వీలు లేదు. ఒక చోట అయినా పనులు పూర్తి చేసివుంటే సంతోషంగా ఉండేది. ఎక్కడైనా పనులు తీసుకుంటే అవి అన్నీ అసంపూర్తిగా ఉన్నాయి. డ్యామ్ అనేది పూర్తి అయిపోయినా గ్రౌటింగ్ అనేది సరిగా లేక పూర్తిగా 78 టి..ఎం .సి. గ్రౌటింగ్ లేని దానివల్ల కూడా ప్రమాదం ఏర్పడేటటువంటి పరిస్థితి వుంది. గ్రౌటింగ్ క్రేన్స్ ఇప్పటివరకు కట్టలేదు . అదే విధంగా షాపులాక్ గేట్సు ఎలివేటు టవర్సు ఇవి అన్నీ కూడా డ్యామ్‌లో ఉన్నటువంటి పనులు ఇప్పటివరకు కాలేదు. పనులు చూస్తే చాలా ముఖ్యమైనవి. ఉత్తర కాలువ 73 కిలో మీటర్ల పొడవు వున్నది . ఇప్పటివరకు 50 కిలోమీటర్లు మాత్రమే పూర్తి అయినది. 140 స్ట్రక్చర్స్ వుంటే 111 మాత్రమే పూర్తి అయినాయి. ఇంకా 23 అసంపూర్తిగా ఉన్నాయి. డిస్ట్రిబ్యూటరీస్ 49 ఉన్నాయి29 మాత్రమే పూర్తి అయ్యాయి ఇంకా కావలసినవి 20 ఉన్నాయి. మొత్తం మెయిన్ కాలువ త్రవ్వినా డిస్ట్రిబ్యూటరీ త్రవ్వకపోతే రైతాంగానికి అసలైన ప్రయోజనం జరగదు. 300 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తే క్రిందకు 100 క్యూసెక్కుల నీరు రాని పరిస్థితి ఉన్నది. కాలువ మధ్యలో అక్కడక్కడ పూడిపోయాయి . కొన్ని చోట్ల ఉన్న లెవెల్ కంటే హెచ్చుగా వుండి నీరు సరిగా రావడం లేదని రైతాంగం ఫిబ్రవరిలో మంత్రిగారు వచ్చినప్పుడు విన్నవించుకొన్నారు. దక్షిణ కాలవ తీసుకొంటే 76 కిలోమీటర్లో 48 కిలోమీటర్లు మాత్రమే పూర్తి అయినది. 118 స్ట్రక్చర్సు ఉన్నాయి89 పూర్తి అయినాయి ఇంకా 29 ఉన్నాయి. 46 డిస్ట్రిబ్యూటరీస్‌లో 14 పూర్తి అయినాయి 32 ఇంకా పూర్తి కావలసినటువంటి పరిస్థితి ఉన్నది.

ఉ.11.30

ఫిబ్రవరి నెలలో మా నియోజకవర్గంలోని ఒక మండలంలో నీరు తీసుకురావాలని ఎంతో ప్రయత్నం చేశాము. పైనుండి 200 క్యూసెక్కుల నీరు వదిలినప్పటికీ ఒక్క క్యూసెక్కు నీరు కూడా చెరువులోకి రాలేదు. పూడికలు ఉంటే కొంత సొంత డబ్బుకూడా ఖర్చు చేసి ప్రొక్లైయినర్స్ పెట్టించి తీపించాము, అయినప్పటికీ నీరు రాలేదు. కాలువలు త్రవ్విన 10, 15 సంవత్సరాల తరువాత గత సంవత్సరమే నీరు వదిలారు. నీరు రావటంలేదు కాబట్టిఅప్పటికే పందికొక్కులు కొన్ని కాలువల్లో పెద్దపెద్ద తొర్రలు చేశాయి. వాటినుండి నీరు లీక్ అయిపోవటంవల్ల నీరు క్రిందనున్న చెరువు వరకు రాలేదు. ఆఫీసర్స్ కూడా చాలా రకాల ప్రయత్నాలు చేశారు, చాలా బాధలుపడ్డారు. ఇక్కడ ఉత్తర కాలువ, దక్షిణ కాలువలు రెండు ప్రధాన కాలువలు. బ్యాక్‌వర్డ్ ఏరియా అయిన ఆత్మకూరు నియోజకవర్గముకు ఇవి చాలా ముఖ్యమైనవి. ఇవి రెండూ పూర్తికానందువల్ల మేము నీరు పూర్తిస్థాయిలో వాడుకోలేకపోతున్నాము. సోమశిల – కండలేరు ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఒకటి ఉంది. 11,000 క్యూసెక్కుల నీరు తీసుకుపోగలిగిన కెనాల్ ఇది. కాని ఈరోజు ఇది 1900 క్యూసెక్కుల నీటిని మాత్రమే తీసుకుపోగలుగుతున్నది. 11,000 క్యూసెక్స్‌కు డిజైన్ చేసిన కెనాల్ 1900 క్యూసెక్కుల నీటిని మాత్రమే తీసుకుపోగలుగుతున్నది. 25 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ పనులు పూర్తికాలేదు. ఇందువల్ల 40 టి.ఎం.సి.ల నీరు వృథాగా సముద్రంలోకి పోతున్నది. పనులు పూర్తిచేసినట్లయితే రోజుకు ఒక టి.ఎం.సి. కండలేరు రిజర్వాయర్‌లోకి పోవటానికి అవకాశం ఉన్నది. వరదలు వచ్చినప్పుడు కూడా ఆ నీటిని ఉపయోగించుకోలేని పరిస్థితుల్లో ఉన్నాము. పూడికలు తీయకే పరిస్థితి ఈవిధంగా ఉంది. ఇటువంటి బాధలు అక్కడ చాలా ఉన్నాయి.

సుమారు 4,89,000 ఎకరాలు సాగుచేసుకునేందుకు సోమశిలక్రింద నిర్దేశించబడింది. ఉత్తర కాలువక్రింద 43,000 ఎకరాలు సాగుకావలసి ఉండగా 10,205 ఎకరాలకు మాత్రమే నీటిపారుదల ఉన్నది. దక్షిణ కాలువ క్రింద 41,000 ఎకరాలకు అవకాశం ఉండగా 7,200 ఎకరాలకు మాత్రమే నీటిపారుదల ఉన్నది. కావలి కాలువ క్రింద 75,000 ఎకరాలు సాగుకావలసి ఉండగా కేవలం 28,000 ఎకరాలకు నేడు నీటిపారుదల ఉన్నది. అదేవిధంగా కనుపూరు కాలువ క్రింద 61,000 సాగుకావలసి ఉండగా 17,000 ఎకరాలకు మాత్రమే నీటిపారుదల ఉన్నది. మొత్తం 1,50,000 ఎకరాలు సాగులోకి రావలసి ఉండగా ప్రాజెక్ట్ పూర్తికానందున అన్ని ఎకరాలు సాగులోకి తీసుకురాలేకపోయాము. ఈరోజు మేము వాడుకోవలసిన నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. 75 టి.ఎం.సి.ల నీటిని స్టోర్‌చేసుకోగలిగితే సుమారు 1,50,000 ఎకరాల్లో ప్రతి సంవత్సరం మనం పంటలు పండించుకోవచ్చు. లెక్కవేస్తే ఇక్కడ 40 టి.ఎం.సి.లు, కండలేరులో 45 టి.ఎం.సి.లు మొత్తం కలిపి 85 టి.ఎం.సి.ల నీటితో సుమారు 6,40,000 ఎకరాలకు నీరందిచవచ్చు. ఆవిధంగా నీరందిస్తే సుమారు రూ.800 కోట్లు ఆదాయం మనకు వస్తుంది. దీనిని మనం ఉపయోగించుకోలేకపోతున్నాము. 1991-95లో స్టేట్‌లో సుమారు 119 లక్షల టన్నుల ప్రొడక్షన్ వచ్చింది. 1995-2000కు 127.7 లక్షల టన్నులకు ఇది పెరిగింది. అంటే 7,42,000 టన్నుల ఉత్పత్తి పెరిగింది. 5 సంవత్సరాల్లో ఇంత ఉత్పత్తి పెరిగింది. అదే సోమశిల, కండలేరు ప్రాజెక్ట్‌లు పూర్తయినట్లయితే వీటివల్లే సుమారు 10 లక్షల టన్నుల ప్రొడక్షన్ వచ్చేది. ఆయకట్టు విషయంలోచూస్తే 1990-95 నాటికి 1,62,000 ఎకరాల ఆయకట్టు 1998-2000 నాటికి 3,49,000కు పెరిగింది. రెండింటిలో కలిపి 85 టి.ఎం.సి.ల నీరు మనం స్టోర్‌చేసి ఏడున్నర లక్షల ఎకరాలను మనం సాగులోకి తీసుకువచ్చినట్లయితే మొత్తం ఆయకట్టు సుమారు 15 లక్షల ఎకరాలకు చేరుతుంది. కేవలం రూ.150 కోట్లు ఖర్చుపెడితే మనం దీన్ని పెంచుకోవచ్చు.

బడ్జెట్ ఎలోకేషన్స్ వైపు చూస్తే ప్రాజెక్టుకు సుమారు రూ.14,467 కోట్లు అవసరంకాగా సుమారు రూ.6,900 కోట్లు ఈరోజు వరకు మనం ఖర్చుపెట్టాము. మరో రూ.150 కోట్లు ఖర్చుపెడితే ఈ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ చాలా నత్తనడక నడుస్తుంది. కేంద్రప్రభుత్వం ఇది గమనించి Accelerated Irrigation Benefit Programme (A.I.B.P) దీనిని 1997-98లో టేకప్‌చేసి రూ.193 కోట్లు అందుకు కావాలని, అందులో రెండు భాగాలు తాము భరాయిస్తామని, ఒక భాగం రాష్ట్రం భరాయించాలని కోరింది. దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుని 1997-98లో బడ్జెట్‌లో ఎలోకేషన్ కూడా చేయటం జరిగింది. అయితే ల్యాండ్ ఎక్విజిషన్‌కు రూ.40 లక్షలు ఎలోకేట్ చేస్తే అందులో రూ.9.94 లక్షలు, వర్క్స్ విషయంలో రూ.11 కోట్లు ఎలోకేట్ చేయగా అందులో రూ.50 లక్షలు మాత్రమే ఖర్చు చేయటం జరిగింది. మొత్తం బడ్జెట్‌లో రూ.51 కోట్లు ఎలోకేట్ చేయగా కేవలం రూ.10.40 కోట్లు ఖర్చుచేశారు. 1998-99లో ల్యాండ్ ఎక్విజిషన్‌కు రూ.40 కోట్లు ఎలోకేట్ చేస్తే అందులో రూ.21.84 కోట్లు, వర్క్స్ విషయంలో రూ.28 కోట్లు ఎలోకేట్ చేయగా అందులో రూ.8 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. మొత్తం బడ్జెట్ ఎలోకేషన్ ఆ సంవత్సరం రూ.68 కోట్లుకాగా కేవలం రూ.28.84 కోట్లు ఖర్చుచేయటం జరిగింది. 1999-2000లో ల్యాండ్ ఎక్విజిషన్‌కు రూ.36 కోట్లు ఎలోకేట్‌చేయగా అందులో రూ.7.26 కోట్లు, వర్క్స్ విషయంలో రూ.26 కోట్లు ఎలోకేట్ చేయగా రూ.3.50 కోట్లు ఖర్చుచేయటం జరిగింది. మొత్తం ఎలోకేట్ చేసిన రూ.56 కోట్లలో రూ.10.76 కోట్లు విలువచేసే పనులు మాత్రమే జరిగాయి. అంతా కలిపి రూ.116 కోట్లు ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఎలోకేట్‌చేయగా అందులో రూ.39 కోట్లు మాత్రమే ఖర్చుచేయటం జరిగింది. వర్క్స్ విషయంలో రూ.59 కోట్లు ఎలోకేట్ చేయగా కేవలం రూ.8 కోట్లు ఖర్చుచేయబడ్డాయి. కనీసం 8% కూడా ఖర్చుచేయబడలేదు. రూ.175 కోట్లకుగాను మూడు సంవత్సరాల్లో కేవలం రూ.47 కోట్లు ఖర్చుచేయటం జరిగింది. ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించి రూ.82 కోట్లు కావాలన్నారు, వర్క్స్‌కు రూ.69 కోట్లు కావాలన్నారు. ఎ.ఐ.బి.పి. క్రింద వచ్చినది ఇది. ఫండ్స్ ల్యాప్స్ అయిపోతాయనే ఈరోజు మనం ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ప్రాజెక్ట్స్‌కు ప్రాముఖ్యం ఇస్తున్నాము. దీనిని నాలుగు సంవత్సరాల్లో పూర్తిచేస్తామన్నారు. 2001నాటికి నాలుగు సంవత్సరాల గడువు పూర్తవుతుంది. రూ.148 కోట్లు మనం ఇవ్వవలసి ఉండగా ఈ బడ్జెట్‌లో మనం కేటాయించింది రూ.30 కోట్లు మాత్రమే.

అందులో రూ.9 కోట్లు జీతాలకు, రూ.17 కోట్లు ల్యాండ్ ఎక్విజిషన్‌కు పోగా రూ.4 కోట్లు మాత్రమే వర్క్స్ టేకప్ చేయటానికి ఉంటాయి.

ఉత్తర కాలువ, దక్షిణ కాలువలు బ్యాక్‌వర్డ్ ఏరియాల్లో ఉన్నప్పటికీ వాటిని సరిగా త్రవ్వనందున నీరు ఉన్నప్పటికీ వాడుకోలేని స్థితిలో, పంటలు పండించుకోలేని స్థితిలో మేము ఈనాడు ఉన్నాము. సుమారు 1,50,000 ఎకరాల్లో పంట పండించుకోవలసి ఉండగా మేము పండించుకోలేకపోతున్నాము. వర్క్స్‌కు కేవలం రూ.4 కోట్లే బడ్జెట్‌లో ఇస్తే ఈ ప్రాజెక్ట్ ఎన్ని సంవత్సరాలకు పూర్తవుతుంది? ఇది మల్టి పర్పస్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫ్లడ్‌ను సులభంగా కంట్రోల్ చేయవచ్చు. మొన్న వచ్చిన ఫ్లడ్స్‌లో రిజర్వాయర్‌లోకి రెండు లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరినదాకా వారికి తెలియదు. అధునాతనమైన టెక్నాలజీ, కంప్యూటరైజేషన్ అమలులో ఉన్న మనకు ఈనాడు ఒకరోజు వర్షం వస్తే రిజర్వాయర్‌లోకి ఎంత నీరు వస్తుందనేది తెలియదు. ఫ్లడ్ కంట్రోల్ చేయాల్సిందిపోయి ఫ్లడ్‌ను క్రియేట్ చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. 15 గంటలకు ముందు రిజర్వాయర్‌కు 100 కిలోమీటర్లపైన ఎంత నీరు వస్తుందో కనుక్కునే అవకాశం ఉంది. కనుక్కోవటానికి అవకాశం ఉన్నప్పుడు డ్యామ్‌లోకి ఎంత నీరు వస్తుందో చూసి నీరు వదలాలి. మొన్న వచ్చిన ఫ్లడ్స్ మా జిల్లాలో వర్షంవల్ల వచ్చినవి కావు, డ్యామ్ గేట్లు సడన్‌గా రెండు, మూడు గంటల్లో నిర్ణయం తీసుకుని ఎత్తినందువల్ల ఫ్లడ్స్ వచ్చాయి. నా నియోజకవర్గంలో 5 మంది చనిపోయారు. నలుగురు ఆడపిల్లలు ఒక ఫర్లాంగు దూరంలో ఇరుక్కుపోయి అశక్తితో గంటసేపు ప్రాణాలకోసం పోరాడారు. ఎందుకు ఆ పరిస్థితి వచ్చింది? ఫ్లడ్‌ను కంట్రోల్ చేయవలసిన మల్టీ పర్పస్ డ్యామ్‌ను మనం సరిచేసుకోలేని పరిస్థితిలో ఉన్నాము. ఇది చాలా బాధాకరమైన విషయం. ప్రాజెక్ట్‌లో ఉన్న ప్రత్యేకతను అర్థంచేసుకుని గౌరవ మంత్రివర్యులు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ బడ్జెట్‌లో కనీసం రూ.75 కోట్లు ఎలొకేట్‌చేసి, వచ్చే సంవత్సరం మరొక రూ.75 కోట్లు ఎలొకేట్ చేసి పనులు పూర్తిచేయించగలిగినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నాను.
ఉ.11.40

శ్రీ ఎస్.రాజయ్య:- అధ్యక్షా, ఈ సోమశిల ప్రాజెక్టు ముంపు భాగోతం చూస్తుంటే ఏలేరు స్కామును మించిపోయినట్లుగా వుందని ప్రస్ఫుటంగా అర్థం అవుతోంది. ఆరోజు వున్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లోని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అక్కడ నిర్మించదలిచిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయి . ఎందుకంటే భూసేకరణ పేరుతో ఆకస్మికంగా జరుగుతున్న అక్రమ కట్టడాలు కనబడుతున్నాయి. భూసేకరణ పేరుతో అక్కడ వున్నటువంటి కొంతమంది నాయకులు కొన్ని కోట్ల రూపాయలను భోంచేస్తున్నారు . ఇందులో అధికారుల పూర్తి హస్తం వుంది . ల్యాండ్ అక్విజిషన్ సమయంలో ముంపుకు గురయ్యే గ్రామాలను గుర్తించడం జరుగుతుంది, అయితే పదులు, వందల సంఖ్యలో వుండే గ్రామాలను వేల సంఖ్యలో చూపిస్తూ అవాంతరాలు కలిగిస్తున్నారు. కావున మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి మనవి చేసేదేమంటే, ఆ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలంటే ఎటువంటి లొసుగులు లేకుండా, అవినీతిలో కూరుకపోయిన ఐఏఎస్ అధికారులను ప్రక్షాళన చేయవలసిన అవసరం వుంది. అదేవిధంగా కొన్ని కోట్ల రూపాయల నిధులను ఈ ప్రాజెక్టుకు కేటాయించి లక్షలాది ఎకరాలను సాగులోకి తీసుకరావడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ సోమశిల రిజర్వాయర్‌కు 4.6.1975 నాడు జలగం వెంగళరావుగారు పునాది వేయడం జరిగింది . అయితే పూర్తి చేయవలసిన పనులు ఉన్నందున పెద్దలు ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు అధిక నిధులు కేటాయించి పనులను పూర్తి చేసిన విషయాన్ని ఈసందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ రోజు 16.36 టిఎంసి లనీరును ఇంపౌండ్ చేయాలని చెప్పి 1973లో రూ .17.2కోట్లతో ఎస్టిమేషన్ వేశారు . అయితే తెలుగుగంగ గురించి కూడా ఆలోచన వచ్చింది ,సోమశిలను పూర్తి చేయడంతోబాటు తెలుగుగంగ కూడా దీనికి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా పనికి

వస్తుందని చెప్పి ఒక బృహత్తర కార్యక్రమాన్ని తీసుకున్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను . ఈరోజు దానికి ఎస్టిమేషన్ వేశారు, సుమారు రూ .467కోట్లు అయింది. అందులో ఇప్పటికే రూ .320కోట్లు ఖర్చు చేయడం జరిగింది . గౌరవసభ్యులు అడిగిన వివరాలను తెలియజేస్తున్నాను. 1975-76 నుంచి 1980 వరకు రూ . 23కోట్లు, 1980 నుంచి 1983 వరకు రూ .23.69కోట్లు, 1983 నుంచి 1989 వరకు రూ .82.80 కోట్లు, 1989 నుంచి 1993 వరకు రూ 63.18కోట్లు ఖర్చు చేయడం జరిగింది . ఆ తర్వాత దాన్ని త్వరిత గతిని పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో 1994 నుంచి 1999 వరకు రూ .112.34కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది . అంతేగాకుండా దీన్ని పూర్తి చేయాలంటే ప్రభుత్వ నిధులతోబాటు ఏదైనా బయటినుంచి ఫండింగ్ తీసుకోవాలని చెప్పి ఎఐబిపి క్రింద రూ .193 కోట్లను తీసుకోవడం జరిగింది . షెడ్యూల్ ప్రకారం 2004 సంవత్సరం వరకు ఆ నిధులను ఖర్చు చేయడానికి టైఅప్ చేసుకున్న విషయాన్ని గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఈరోజు 4.14లక్షల ఎకరాలు సాగుచేయవలసివుంది. అయితే ఇప్పటికే 3.38 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చిన విషయాన్ని గౌరవసభ్యులకు గుర్తు చేస్తున్నాను. పెన్నా డెల్టా కింద ఖరీఫ్‌లో 1.75లక్షలు ఎకరాలు, రబీలో 19వేల ఎకరాల సాగు వుండగా, అదనంగా 75 వేల ఎకరాలను సాగులోకి తెచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కందుకూరు కాలువ కింద 17 వేల ఎకరాలు, కావలి కాలువ కింద 18900 ఎకరాల సాగు వుండేది . ఉత్తర ఫీడర్ కెనాలు కింద 13200 ఎకరాలు సాగు అంటే రబీలో 9200 ఎకరాలు, ఖరీఫ్‌లో, 4000వేల ఎకరాలు రబీలో సాగు వుంది . అలాగే దక్షిణ ఫీడర్ కెనాలు కింద ఖరీఫ్‌లో 5100 ఎకరాలు, రబీలో 2100 ఎకరాలు సాగులో వుంది . కందుకూరు కాలువ గురించి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఇంకా 44 వేల ఎకరాలు, కావలి కాలువ కింద రబీలో 6200 ఎకరాలు, ఖరీఫ్‌లో 40800 ఎకరాలు, ఉత్తర ఫీడర్ కెనాల్ కింద ఖరీఫ్‌లో 9800 ఎకరాలు, రబీలో 16000 ఎకరాలు సాగు చేయవలసివుంది . అలాగే దక్షిణ ఫీడర్ కెనాలు కింద 10900 ఎకరాలు ఖరీఫ్‌లో, 22900 ఎకరాలు రబీలో సాగు చేయవలసివుంది . గౌరవ సభ్యులు చెప్పినట్లుగా యింకా రూ .64కోట్ల పనులున్నాయి . దీనికి సంబంధించి షెడ్యూల్ చేసుకోవడం జరిగింది . 2004 సంవత్సరం లోపు ల్యాండ్ అక్విజిషన్, ఇతర పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారుచేసుకుని ముందుకు పోతున్నాం . మీకు ఇచ్చిన నోట్స్‌లో వివరాలన్నీ వున్నాయి. ఐ .డి.కి సంబంధించి ఏవిధంగా చేయాలో ఆలోచిస్తున్నాం . 2001సంవత్సరానికి రూ .4.16 కోట్లు, 2001-2002 సంవత్సరానికి దాదాపు రూ .20కోట్లు, 2002-2003 సంవత్సరానికి రూ . 20కోట్లు, 2003-2004 సంవత్సరానికి రూ 21.80కోట్ల చొప్పున వర్క్స్ షెడ్యూల్ తీసుకోవడం జరిగింది . దాదాపు రిజర్వాయర్ పూర్తి అయింది కాబట్టి నీటిని ఇంపౌండ్ చేసే అవకాశం వుందని, మిగతా పనులను వేగిరతరం చేయాలని కోరారు. దానికిగాను ఈరోజు దాదాపు 37.5 టిఎంసిల నీటిని ఇంపౌండ్ చేస్తున్నాం . మిగతా నీటిని ఇంపౌండ్ చేయడానికి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది . 2004 వరకు కూడా టైఅప్‌లో వున్నప్పటికీ, 2003వరకే కంప్లీట్ చేయాలని యాక్షన్ ప్లాన్ తయారుచేయడం జరిగింది . ఈసంవత్సరానికి 310 కాంటూరు వరకు ల్యాండ్ అక్విజిషన్ చేసుకుని దాదాపు 41 టిఎంసిల నీటిని ఇంపౌండ్ చేసుకోవడానికి ప్లాన్ చేసుకోవడం జరిగింది . ఎఐబిపి నిధులను 2004 సంవత్సరం వరకు ఉపయోగించుకునే అవకాశం వున్నప్పటికీ, 2003 వరకే కంప్లీట్ చేయాలనే ఉద్దేశ్యంతో యాక్షన్ ప్లాన్ రీషెడ్యూల్ చేసుకున్నాము. 316 కాంటూరు వరకు తీసుకుంటే దాదాపు 50 టిఎంసి ల నీరు వచ్చే అవకాశం వుంది . దానికి గాను రూ.32.64కోట్లు ఖర్చు అవుతుంది . దానికి కూడా ఈ సంవత్సరంలో ప్లాన్ చేస్తున్నాం . దీన్ని పూర్తి చేసే కార్యక్రమాన్ని కూడా షెడ్యూల్ చేసుకోవడం జరిగింది . 322 కాంటూరు వరకు చేసి 60 టిఎంసి ల నీరు ఇంపౌండ్ చేయాలంటే రూ 24కోట్లు అవసరం వుంది . 322 నుంచి 330 కాంటూరు వరకు పనులు చేపట్టాలంటే రూ 11.30కోట్లు కావాలి . షెడ్యూల్ ప్రకారం కంప్లీట్ చేస్తున్నాం . ఈసంవత్సరం ఖర్చుకు సంబంధించి డబ్బులు రిలీజ్ చేయడం జరిగింది, ఎటువంటి ఇబ్బంది వుండదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈసంవత్సరం బడ్జెట్‌లో పెట్టే రూ 30కోట్లకు ఆల్‌రెడీ పర్మిషన్ ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.50

వర్క్స్ కోసం బడ్జెట్‌లో ఈ సంవత్సరం రు.4కోట్లు, భూసేకరణకు రు.16.95కోట్లు అదనంగా ఈ సారి ప్రయత్నం చేసి ఎఐబిపితో గ్రౌండింగ్ కార్యక్రమం తీసుకుంటున్నాము. ఇంకా కెనాల్ సిస్టమ్‌లో చిన్న చిన్న రిపెయిర్స్ ఉన్నాయని గౌరవ సభ్యులు చెప్పారు. వాటిని కూడా గ్రౌండింగ్ తీసుకోవడం జరుగుతుంది. సిపిఎమ్ గౌరవసభ్యులు చెప్పినట్లు, ల్యాండ్ అక్విజిషన్‌లో అవకతవకలు జరిగాయని చెప్పారు. స్ట్రక్చర్స్ కడుతున్నారని మా దృష్టికి వచ్చింది. దానికి సంబంధించిన సీనియర్ అధికారులను పంపి, స్ట్రక్చర్స్ రాకుండా, లాండ్ అక్విజిషన్‌లో అవకతవకలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను. షెడ్యూల్ ప్రకారం 70 టిఎమ్‌సి ల వాటర్‌ను ఇంపౌండ్ చేయడానికి, లక్షా నాలుగు వేల ఎకరాలను సాగులోకి తీసుకురావడం జరుగుతుందని తెలియచేస్తున్నాము.

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి: పెన్నా డెల్టాలో మోడ్రనైజేషన్‌కు రు.120 కోట్లతో 1985లో అంచనాలు తయారు చేశారు. కేంద్రప్రభుత్వానికి క్లియరెన్సుకు పంపారు. కొర్రీస్ వేస్తే ఇంజనీర్లు ఫైల్సు దగ్గర పెట్టుకొని రాష్ట్రప్రభుత్వానికి సబ్‌మిట్ చేయకుండా ఉన్నారు. దానిమీద మంత్రిగారు ఏ విధంగా చర్యలు తీసుకుంటారు? ఎప్పుడు కేంద్రప్రభుత్వం క్లియరెన్సుకు పంపుతారు? ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు.30 కోట్లలో రు.4 కోట్లు చిల్లర మాత్రమే పనుల కోసం పెట్టారు. జాప్యం వల్ల ఎస్టాబ్లిషిమెంట్ చార్జెస్ సుమారు రు.6 కోట్లు ఖర్చు అవుతుంది. సంవత్సరాల తరబడి ఉండటం వల్ల , పనులకు అయ్యే ఖర్చు కంటే ఎస్టాబ్లిష్‌మెంట్‌కు అయ్యే ఖర్చు ఎక్కువవుతుంది. రు.66కోట్లు రెండు, మూడు సంవత్సరాలలో ఖర్చు పెట్టకపోతే ల్యాండ్ అక్విజిషన్‌కు డబ్బులు కేటాయించకపోతే కేవలం జీతాలకే డబ్బు ఖర్చు అయ్యే ప్రమాదం ఉంది. శ్రీశైలం క్యారీయింగ్ కెపాసిటి 1500 నుంచి పెంచాలని కోరుతున్నాను. దానిని పెంచాలని కోరుతున్నాను.

శ్రీ పి.బ్రహ్మయ్య: సర్, సోమశిల గురించి మంత్రిగారు వివరణ చక్కగానే ఇచ్చారు. పేపర్‌లో ఉన్నంతవరకు ఆయన దృష్టికి వచ్చాయి. గ్రౌండ్ లెవెల్‌లో కొన్ని గ్రామాలకు నాచురల్ జస్టిస్ జరగడం లేదు. కడప జిల్లాలో సోమశిల ప్రాజెక్ట్ అంటే మునిగిపోయే ఐదు మండలాలు నావే. రెండవది మంత్రి వీరారెడ్డిగారిది. నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు బెనిఫిట్ జరిగి, మద్రాసుకు మంచినీటి సదుపాయం కల్పించాలని కట్టబడిన ప్రాజెక్టు. మొన్న వరదలలో మంత్రిగారు కూడా చూశారు. 95-96లో కొన్ని గ్రామాలకు డిఎన్‌డిడి డిక్లేర్ అవార్డ్ చేసి ఇంతవరకు డబ్బులు ఇవ్వనివి ఉన్నాయి. ఈ యాక్షన్ ప్లాన్ క్లియర్‌గా మంత్రిగారు చెప్పారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు మారుతుంది. 92లో, 97లో, 99లో వరుసగా మూడు ప్లాన్స్ స్పెషల్ కలెక్టర్ నుంచి కలెక్ట్ చేశాను. వాటిలో ఉదాహరణకు కొమ్మూరు విలేజికి ల్యాండ్ అవార్డ్ చేసి డబ్బు ఇస్తామన్నారు. ల్యాండ్స్ లేకుండా ఆ ఊరిలో ఉండే గ్రామస్తులు 2 కాంటూర్లు ఎక్కువ ఉన్నాయని అన్నారు . ఆ గ్రామ ప్రజలు ఎస్.సి, ఎస్‌టి, బిసిల వారికి భూములు లేకుండా, లైవ్‌లీ హుడ్ లేకుండా ఉన్నారు. ఎలాంటి వృత్తి లేకుండా, బ్రతుకుదెరువు లేకుండా ఆ గ్రామస్తులున్నారు. కొమ్మూరులోని హరిజన వాడ, అరుంధతి వాడ నెం .1నుంచి 5 వరకు ఎలాంటి భూములు లేకుండా ఉండాలా అని అడుగుతున్నాను. కుడుములూరు గ్రామం 306 కాంటూర్‌లో ఉంది. ఇప్పటికే చాలాసార్లు 94,97లో డిఎన్‌డిడి చేశారు. ల్యాప్స్ అయ్యాయి. కొత్తవి చేయాలన్నారు. కొత్తవి పంపారు. కొత్తవి అవసరం లేదని గవర్నమెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త వాటిలో చేస్తారా? పాత వాటిలో చేస్తారా? గవర్నమెంట్‌కే వదలివేస్తున్నాను. దానిని త్వరగా చేయవలసిందిగా కోరుకుంటున్నాను. ఆలస్యం అయితే గవర్నమెంట్‌కే నష్టం . 51లో రు.17కోట్లతో మొదలు పెడితే, ఈ రోజు రు.5లేక6కోట్లు పెరిగింది. దీనంతటికి కారణం ఆలస్యం . ఇది చాలా తీవ్రమైంది. 20,30 గ్రామాలున్నాయి. రేకలగుంట, గోపవరం మొత్తం ఊరు చుట్టు ప్రక్కల అన్ని పొలాలకు ల్యాండ్ అక్విజిషన్ ఇచ్చారు. ఆ రేకలగుంట హరిజనవాడ వారి బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. మూడు నదులు క్రాస్ చేస్తూ ఆ గ్రామం మీదుగా వెళతాయి. అక్కడ బడి పిల్లలు డెబ్బై మందిని స్కూల్ మానిపించారు . కాబట్టి దీనిని త్వరగా పరిష్కారం చేయాలి. గ్రామాల నుంచి భూములకు, భూముల నుంచి గ్రామాలకు లేకుండా ఏదైనా పరిష్కారం చేసి వారికి ఒకేసారి ఏదైనా చేయాలి. ఇందిరా జూరాల ప్రాజెక్టు, నిజామ్‌సాగర్ ప్రాజెక్ట్ మొదలైన వాటిలో అందరికి పునరావాసం కల్పించారు.

కాని సోమశిల ప్రాజెక్టులో మునిగిపోయిన వారికి ఇంతవరకు పునరావాసం ఏర్పాటు చేయలేదు. కనీసం వారిని రీహాబిలిటేట్ చేయడానికి, డ్రింకింగ్ వాటర్, రోడ్స్, హౌస్ సైట్సు కాని వీకర్ సెక్షన్సు వారికి ఇవ్వా లని మీద్వారా అడుగుతున్నాను. కనీసం హౌసింగ్ వసతినైనా ప్రభుత్వం కల్పించాలని వీకర్ సెక్షన్సుకు, ఫిషర్‌మెన్‌కు ఈ సంవత్సరం అయినా మంజూరు చేయాలని కోరుతున్నాను. వీటిని త్వరలో పరిష్కరించగలరని, దీని మీద స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డిః అధ్యక్షా ఈనాడు సోమశిల ల్యాండ్ అక్విజిషన్ గురించి ఇచ్చిన 304లో , మేము సోమశిల ప్రాజెక్టు మొత్తం మీద జరిగే వర్క్స్ గురించి ఇవ్వడం జరిగింది. కాని మీరు ఇచ్చిన సబ్జక్టులో ల్యాండ్ అక్విజిషన్ గురించే డిస్కషన్ చేయాలని ఉంది. దానిలో భాగంగా 1,2 విషయాలు మాత్రమే మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెసున్నాను. వారు ఇచ్చిన సమాధానంలో 2 లక్షల50 వేలఎకరాలకు పెన్నా డెల్టాలో నీరు ఇచ్చే అవకాశం ఉంటే దానిని 3లక్షల 25వేల ఎకరాలను నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. 75వేల ఎకరాలకు సాగునీరు అందించామని చెప్పడం జరిగింది. పెన్నా డెల్టాలో కొత్తగా ఈ ప్రాజెక్టు వచ్చిన తరువాత కొత్తగా అభివృద్ధి చెందిన సందర్భాలు లేవు. మొట్టమొదటగా ఏ రకమైన అబివృద్ధి ఉందో ఇప్పుడదే ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా స్దిరీకరణ జరుగుతుందని ఆలోచన చేశారు. డెవలప్ అయిన ప్రాంతాన్నే డెవలప్ చేసి, డెవలప్ చేశామని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. నాన్ డెల్టా ఏరియాలైన ఆత్మకూర్, కావలి ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తుందనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది. సోమశిల ప్రాజెక్టు ద్వారా దాదాపు ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందించవలసి ఉంటే, 3లక్షల 25వేల ఎకరాలకు గతంలో ఉన్న పెన్నాడెల్టా అభివృద్ధి , మరల లెక్కలు చూపిస్తూ, లక్షా యాభైఒక్క వేల ఎకరాలు నాన్ డెల్టా ప్రాంతాలుంటే దానికి సాగునీరు అందించడానికిప్రభుత్వం ఏ మాత్రం ప్రయత్నం చేయడం లేదని సవివరంగా ఉంది. యాక్షన్ ప్లాన్‌లో 97-98, 98-99, 99-00, 2000-2001 సంవత్సరానికి సంబంధించి చెప్పారు. ఇప్పుడే బహ్మయ్యగారు, కృష్ణయ్యగారు అందరూ చెప్పడం జరిగింది. నాలుగు సంవత్సరాలలో యాక్షన్ ప్లాన్ ఇస్తే, ఆ సంవత్సరాలలో రు.175కోట్లు ఇస్తే మీరు ఖర్చు పెట్టింది కేవలం రు.47.6కోట్లు. రు.145కోట్లు యాక్షన్ ప్లాన్ వెనుకకు తీసుకొని దానిని రీషెడ్యూల్ చేశాము. దానిని 2004కు రీషెడ్యూల్ చేశాము. దానిని తిరిగి 2003కు ప్రీపోన్ చేసుకుంటాము, రీషెడ్యూల్ చేస్తామంటే, సోమశిల ప్రాజెక్ట్ పూర్తి చేసే ఆలోచన ఈ కొత్త యాక్షన్ ప్లాన్‌లో కనపడుతుందా? గతంలో ఉన్న మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు చేసిన యాక్షన్ ప్లాన్ సంపూర్ణంగా పూర్తి కాలేదు. మరల మంత్రిగారు మారిన తరువాత యాక్షన్ ప్లాన్ రీషెడ్యూల్ అవుతుందా? ప్రభుత్వంలో అన్నీ ఆలోచించాలి. నాలుగుసార్లు రీషెడ్యూల్ చేస్తే సోమశిల ప్రాజెక్ట్ 99-2000కు పూర్తి చేసి నెల్లూరు జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇస్తారా? కండలేరు రిజర్వాయర్ క్రింద రెండున్నర లక్షల ఎకరాలకు, సత్తివేడు, కాళహస్తి తాలుకాలో 41వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని రూపొందించిన తెలుగుగంగ ప్రాజెక్టులో అంతర్భాగమైన సోమశిల ఎప్పుడు పూర్తి చేయాలని అనుకుంటున్నారు? ఎఐబిపి ప్రాజెక్టు క్రింద 1ః2 రేషియోలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి నిధులు సమకూర్చుకోవడం జరుగుతుంది. ఎఐబిపి ప్రోగ్రామ్ క్రింద ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ నాలుగు సంవత్సరాలలో మీరనుకున్న టార్గెట్ రీచ్ కాలేకపోయినా రాష్ట్ర

మ. 12.00

ప్రభుత్వం నిధులు వెచ్చించలేక ఈ యాక్షన్ ప్లాన్ ఫెయిల్ అవుతుంది. సోమశిల ల్యాండ్ అక్విజిషన్‌లో బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ కడపలో కొన్ని మండలాలు చాలా ముంపుకు గురి అయ్యాయని అన్నారు. అక్కడ ల్యాండ్ అక్విజిషన్ సరిగా జరగడం లేదు. 307 కాంటూర్ వరకు నీరు పడుతుంటే ల్యాండ్ అక్విజిషన్‌కు కంపెన్సేషన్ ఇచ్చిన 310లోనో, 311లోనో ఉంటుంది. ముందు ఉన్న కాంటూర్స్‌కు ఇవ్వకుండా వెనుక ఉన్న వాటికి ముందు ఇస్తున్నారు. ముందు కాంటూర్‌లలో ఉన్న భూములకు , గ్రామస్తులకు కాని మీరు నిధులు ఇవ్వలేదు. సోమశిల ప్రాజెక్టుకు గేట్సు తెరిస్తే, రాత్రికిరాత్రే నీరు వస్తుంది. మొన్న జరిగిన సంఘటనలో నెల్లూరు జిల్లాలో ఐదు మంది ప్రాణాలు పోగొట్టుకోవటం జరిగింది. కాంటూర్ లెవెల్ ఫిక్సేషన్ చేయండి. ఏ కాంటూర్ ముంపుకు గురౌతుందో, దానిని ల్యాండ్ అక్విజిషన్ చేయండి. గ్రామానికి స్ట్రక్చర్స్ ఇవ్వండి. వ్యవసాయ

భూములు ఇచ్చి రైతులను కాపాడండి. ఇన్‌ఫ్లూయెన్సుతో , ఎవరు పెత్తనం చెలాయిస్తే వారికి కంపెన్సేషన్ ఇవ్వడం, ముంపు ఉన్న గ్రామాలకు కంపెన్సేషన్ ఇవ్వకపోవడం వల్ల, సోమశిల ప్రాజెక్ట్ 90 లో కనీసం రు.27లేక రు.30కోట్లతో కంపెన్సేషన్ పూర్తి అవుతుందనుకుంటే, ఈ రోజు దాదాపు రు.120కోట్లు కంపెన్సేషన్ ఇవ్వవలసిన దుస్థితి వచ్చిందంటే, ఈ లోపభూయిష్టమైన విధానం వల్ల జరిగిందని తెలియచేస్తున్నాను. మంత్రిగారు రాబోయే రెండు సంవత్సరాలలో యాక్షన్ ప్లాన్ తయారు చేసి అధికంగా నిధులు కేటాయించి ఇచ్చినట్లయితే నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు నీరు ఇచ్చినవారు అవుతారు. చెన్నైకి సంపూర్ణంగా నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రభుత్వం మీద ఒక అపోహ ఉంది. నెల్లూరు జిల్లా రైతాంగాన్ని ఎండపెట్టి, కేవలం చెన్నై నగరానికి నీరు తీసుకువెళ్లడమే ప్రధానంగా కండలేరు రిజర్వాయర్‌ను ఈ ప్రభుత్వం వాడుకుంటుందని ఒక అపవాదు ఉంది. మీరు అపవాదు లేకుండా చేసుకోవాలంటే వీటికి ఖచ్చితమైన సమాధానాలు మంత్రిగారు ఇవ్వాలి.

శ్రీ ఎ.వివేకానంద రెడ్డిః అధ్యక్షా, సోమశిల ల్యాండ్ అక్విజిషన్ వర్క్స్ టేకప్ విషయంలో 304 క్రింద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు నెల్లూరు జిల్లా రైతాంగం యొక్క బాధలు తెలియచేయడానికి మీ ద్వారా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.ఈ రోజు ల్యాండ్ అక్విజిషన్ ఇచ్చి ఉంటే మొన్న వచ్చిన వరదల వల్ల నెల్లూరు పట్టణానికి ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదని మీ ద్వారా తెలియచేస్తున్నాను. మొన్న వచ్చిన వరదలలో జరిగిన దుర్ఘటనకు కారణం అధికారులే. వరదలు వస్తున్నాయని తెలిసిన అధికారులు వారికి వార్నింగ్ ఇవ్వాలి. ఆ ప్రాంతానికి రావడానికి 30 గంటలు పడుతుంది. వార్నింగ్ ఇవ్వకుండానే గేట్లు ఎత్తడం వల్ల ఇలా జరిగింది. రెండు గేట్లు సరిగా పని చేయని పరిస్థితి ఉందని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిని క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. మొట్టమొదటి స్కీమ్‌లోనే కండలేరు నుంచి నెల్లూరు పట్టణానికి త్రాగునీరు కోసం, నెల్లూరు చెరువుకు కాలువ శాంక్షన్ అయింది. ఆ స్కీమ్ గురించి ఈ రోజు వరకు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. దానిగురించి ఒక్క రోజు కూడా ప్రస్తావన చేయలేదు. ఇన్‌వెస్టిగేషన్ కూడా ప్రారంభం కాలేదని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఆ ఇన్‌వెస్టిగేషన్ ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పటి నుంచి నెల్లూరు పట్టణానికి నీరు అందిస్తారని, వారి దాహార్తి ఎప్పుడు తీరుస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను. నెల్లూరు పట్టణంలో చుక్కనీరు లేని పరిస్థితి ఉంది. వరదలలో జరిగిన దుర్ఘటనకు అధికారులు కారణమని తెలియచేస్తున్నాను. కండలేరు నుంచి నెల్లూరు చెరువుకు వచ్చే కాలువ గురించి వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డిః సోమశిల రిజర్వాయర్‌ను పూర్తి చేసి, సాగునీరు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదు.అసెంబ్లీ సమావేశాలలో చెబుతున్నారు. నిధులు కేటాయింపులు చాలా నామమాత్రంగా చేస్తున్నారు. కడప జిల్లాలో ఇంకా చాలా గ్రామాలు ముంపుకు గురయ్యే పరిస్థితి ఉంది. 34లేదా 35టిఎమ్‌సిల నీరు సముద్రంలోకి పోయింది. రాయలసీమలో నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అందుకని దండిగా నిధులు కేటాయించి చేయండి. టైమ్ బౌండ్ పెట్టుకొని చేయండి. మూడు సంవత్సరాలనుంచి కంటిన్యూగా అడుగుతున్నాము. సోమశిల రిజర్వాయర్ పూర్తిగా కావలసిన స్థాయిలో ఎత్తు పెంచి వాటర్ రిసోర్సెస్ పెంచమని అడుగుతున్నాము. మా ప్రాంతంలో మునిగిపోయిన ప్రాంతాలకు కంపెన్సేషన్ ఇవ్వమని అడిగినా, అసెంబ్లీలో నామ మాత్ర నిధులు కేటాయించడం, అంతటితో సరిపెట్టడం జరుగుతుంది. వీటిని చిత్తశుద్ధితో చేయండి. రాయలసీమంటే మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. కాని చెన్నైకి నీరు ఇవ్వడానికి సోమశిలను కండలేరును వాడుకుంటారు. ప్రభుత్వం మీదున్న అపవాదును తొలగించుకోవాలి. దీనికి నిధులు పెంచినట్లయితే లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. ప్రజలకు మేలు చేసిన వారమవుతాము.

శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్రమోహన్ రెడ్డిగారు పెన్నా డెల్టాను ఆధునికీకరణ పదకం గురించి అడిగారు సిడబ్లుసికి పంపించడం జరిగింది. వారు కొన్ని పర్టిక్యులర్స్ అడిగారు. అవన్నీ వెంటనే పంపి దానిని పూర్తి స్థాయిలో చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ల్యాండ్ అక్విజిషన్ విషయంలో చెప్పారు. బ్రహ్మయ్యగారు కూడా చెప్పడం

జరిగింది. గతంలో కొన్ని చోట్ల కాంటూర్స్ కాకుండా ఇచ్చారనే విషయం తెలిసిన తరువాత ప్రభుత్వం ఖచ్చితంగా కాంటూర్ లెవెల్స్ ప్రకారమే ఇవ్వాలని నిర్ణయం తీసుకొని ఖచ్చితంగా వ్యవహరించి దానిని రెగ్యులేట్ చేయడం జరిగింది.

మ.12.10

అలాగే గౌరవ సభ్యులు చెప్పారు. హయ్యర్ కాంటూర్ అవార్డులు ఇచ్చినా, ఆగిపోయి ఉండవచ్చు. ఈ రోజు మేము కాంటూర్ లెవెల్స్ కాకుండా ఎక్కడా ఇవ్వడం లేదు. లెవెల్ బై లెవెల్ ఇస్తున్నాము. ఇటువంటివి స్పెసిఫిక్‌గా తెలిస్తే, మా దృష్టికి తీసుకు వస్తే, తప్పకుండా చర్యలు తీసుకుంటాము. బ్రహ్మయ్య గారు చెప్పారు. రెండు గ్రామాలకు వారు అడిగారు. అవి రెండూ 306 కాంటూర్‌లో ఉన్నాయి. ఈ సంవత్సరంలో ఇవ్వడానికి తీసుకుని వెంటనే పేమెంట్‌కు చర్యలు తీసుకుంటాము.గతంలో గల డిఎస్ అండ్ డిడిని తీసుకుంటారా లేక మళ్లీ ప్రకటిస్తారా అని అడిగారు. తప్పకుండా పాతది ఏ విధంగా చెయ్యాలో కోర్టులో కూడా దానికి సంబంధించిన గైడ్‌లైన్స్ ఇచ్చారు. స్పెషల్‌గా ఆర్డర్ ఇచ్చారు కనుక రెండూ బేరీజు వేసుకుని తప్పకుండా లాభం జరిగే విధంగా చర్యలు తీసుకుంటాము. అట్లాగే, రామనారాయణరెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. దాదాపు 1975 నుంచీ జరుగుతూ, జరుగుతూ వచ్చిన ప్రాజెక్టు. గతంలో కూడా రామారావుగారు ఉండగా స్పీడప్ చేశారు. 6 టిఎంసిలను 78 టిఎంసిలకు తెచ్చి నిర్మాణం చేశారు అనేది మీకు గుర్తు ఉండి ఉంటుంది. గతంలో ఏ విధంగా 5 సంవత్సరాలలో నిధులు ఇచ్చారో చెప్పాము. ఇక్కడ గల నిధులు చాలవు అని ఎ.ఐ.డి.పి క్రింద టైఅప్ చేసి, దాదాపు రు. 20 కోట్లు వారి నుంచి తీసుకుని యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నాము. ప్రోగ్రెస్ కూడా చాలా స్పీడ్‌గా ఉంది.2004 నుంచీ మారే అవకాశం లేదు. రీషెడ్యూల్ కాకుండా, ప్రోగ్రాం అనేది 2004 వరకూ ఉన్నప్పటికీ, వర్క్స్, ల్యాండ్ ఎక్విజిషన్ 2003కి పూర్తి చెయ్యాలని నిర్ణయం తీసుకున్నాము. ఆ విధంగా కాకుండా అదనంగా కాంటూర్ 316 వరకూ కూడా రు. 34 కోట్లు పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నాము. అనుకోకుండా, దురదృష్ట సంఘటన జరిగింది. అప్పటికీ ఊరిలో 'టాంటాం' వేశారు. అనుకోకుండా వాటర్ రిలీజ్ అయిన సందర్భంలో అక్కడికి ఒక పెళ్లి బృందం, వివరాలు తెలియక దానిలోకి వెళ్లిన విషయం తెలిసింది. ఏమయినా సరే అనుకోకుండా 2,70,000 క్యూసెక్కుల వరకూ నీరు వచ్చినా ముందుగానే ఊహించి,ఫోర్‌కాస్ట్ చెయ్యడం జరిగింది. ఆ మధ్యాహ్నం నుంచీ చర్యలు తీసుకున్నారు. అందరూ కోరినట్లుగా కావలసిన కెనాల్స్ విషయంలో పరిశీలించి, చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తాము.

## 2. అనంతపురం జిల్లాలోను, రాష్ట్రంలోని కొన్ని ఇతర ప్రాంతాలలోను వేరుశెనగ పంటకు వచ్చిన వైరస్ తెగులు వల్ల జరిగిన నష్టం గురించి.

----

శ్రీ జె. సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, రాయలసీమకు ప్రధానమైన వాణిజ్య పంట వేరుశనగ. దానిలో కూడా అనంతపురానికి మరింత ప్రధానమైనది వేరుశెనగ పంట. ఇటువంటి జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా కంటిన్యుయెస్‌గా కరువు ప్రాంతంగా గల విషయం మీకు తెలుసు. ఈ రాష్ట్రంలోనే అతి తక్కువ వర్షపాతం గల జిల్లా ఇది. నిజానికి దేశంలోనే అతి తక్కువ వర్షపాతం గల రెండవ ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. ఇది ఎడారి అవుతున్నదనే భయాందోళనలను ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తున్నారు. ఒక చెవిటి మేఘమో, గుడ్డి మేఘమో సకాలంలో వర్షించి, మే నెలలో తొలకరి వర్షం వచ్చినందు వలన రైతులు వ్యవసాయం చేసుకుని, జూన్ నెలలో విత్తనం వెయ్యడం జరిగింది. గత 4 సంవత్సరాలుగా కరువు అనే మాట తెలిసిందే. ఈ సభలో చాలా సార్లు ప్రస్తావించారు. త్రాగడానికి నీరు లేదు, తినడానికి తిండి లేదు. పశువులకు మేత లేదు. ఆర్థిక సహాయం చెయ్యాలని చాలాసార్లు చెప్పాము. ఈ సారి సకాలంలో వర్షం పడినందువల. 12 లక్షల హెక్టార్లలో అనంతపూర్‌లో వ్యవసాయానికి ఉపయోగించేది, ఈ సారి దానిలో 8 లక్షల హెక్టార్లలో మాత్రమే వేరుశెనగ పంట వేశారు. నిన్న ఈ సభలోనే ముఖ్యమంత్రిగారు చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎప్పుడూ లేని విధంగా అనంతపూర్‌లో వేరుశెనగ పంట ఉంది. చాలా బాగుంది అన్నారు. వాస్తవమే. చూడడానికి పంట బాగుంది కానీ మా దురదృష్టం అనాలో, శాపం అనాలో కానీ అర్థం కావడం లేదు. ఒక వైపున పందులు, ఆవులు, జింకల బెడద వల్ల పంట

నష్టపోతున్న పరిస్థితి ప్రతి సారీ ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం అదనంగా ముప్వ తెగులు అనే వైరస్ వచ్చింది. ముప్వ లో నల్లగా వచ్చి, కాయలో నల్లగా మచ్చలు వచ్చి, విత్తనంలో జీవం లేకుండా పోతుంది. వేరుశెనగ పీకే ప్రయత్నం చేస్తే, తెగిపోయి, భూమిలోనే ఉండిపోయే పరిస్థితి అనంతపురం జిల్లాలో అంతటా ఉంది. కానీ మంత్రి గారి సమాధానంలో అధికారులు ఏ రకంగా అసెస్ చేశారో కానీ 8 శాతం నుండి 10 శాతం ఉందనేది సత్యదూరం . ఈ విధమైన తప్పుడు అంచనాలు అధికారులు ప్రభుత్వానికి పంపడం న్యాయం కాదు. 30 శాతం నుండి 40 శాతం వరకూ ఉంది. ఇది కేవలం ఒక భూమిలో, ఒక ప్రాంతంలో అని కాకుండా క్యాన్సర్ మాదిరిగా ప్రాంతాలకు, ప్రాంతాలు వస్తున్నది. అక్కడ అధికారులకు చెబితే, మేము ఏమీ చెయ్యలేము, పీకేసి గట్టు మీద పెట్టి, కాల్చివెయ్యండి అంటున్నారు. ఎట్లా నివారించాలో అర్థం కావడం లేదు. అనంతపూర్ జిల్లాలో రు. 1500 కోట్లు దీని మీద వస్తుందని ఆశ పెట్టుకుంటే, ఈ వ్యాధి వల్ల రు. 100 కోట్ల నుంచి రు 150 కోట్ల వరకూ ప్రతి రోజునా నష్ట వస్తోంది. 9వ తేదీన రు. 150 కోట్లు నష్టం అయితే, 10వ తేదీ వచ్చే సరికి రు. 350 కోట్ల నష్ట వచ్చి, ఊహించని విధంగా అతి వేగంగా పంట నష్టం కలుగుతున్నది. దీనిని నివారించాలి. పైరు పీకి కాల్చాలని అధికారులు అంటున్నారు. మోనోఫొటోఫాస్ట్ స్ప్రే చేస్తే నివారణ అవుతుందనుకుంటున్నాము. మరొక దాని వల్ల కాదు. దానికి హెక్టారుకు రు. 350 అవుతుందని అంచనా. కలెక్టర్ల అంచనా ప్రకారం, వారి రిపోర్టు ప్రకారం 6 లక్షల లీటర్ల మందు స్ప్రే చెయ్యాలి. ఇంతకు ముందు వచ్చిన కరువు వల్ల ఎంతో నష్టం జరిగింది. సర్కార్ ప్రాంతం వారు కానీ, ఈ సభ వారు కానీ అనుకోవచ్చును – రు. 350 అయినా ఖర్చు పెట్టలేరా అనుకోవచ్చు. వాస్తవం చెప్పాలంటే పంట వేసుకోడానికే మా ప్రాంతం వారు భార్య పుస్తెలు తాకట్టు పెట్టో, అమ్మివేసో, వేసుకోవలసిన పరిస్థితి ఉంది. నిజంగా రు. 350 కూడా ఖర్చు చెయ్యలేని పరిస్థితిలో ఉన్నారు. మంత్రిగారు నోట్‌లో చెప్పారు. 350 యూనిట్స్ పంపాము, 150 వెహికిల్స్ బాడుగకు తీసుకున్నాము అన్నారు. పంపి ఉండవచ్చు, వెహికిల్స్ బాడుగకు తీసుకుని ఉండవచ్చును. వాస్తవంగా, రైతులకు చేస్తున్న సహాయం ఏమిటి? ఇప్పటి వరకూ ఏమయినా మందులు సరఫరా చేశారా? మేము స్వంతగా జేబు నుంచి రు. 10 కూడా ఖర్చు చెయ్యలేని పరిస్థితి ఉంది. ఏ బ్యాంకు కూడా సహాయం చేసే పరిస్థితి లేదు. ఇటువంటి నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారు. మా జిల్లాలో కందుకూరు గ్రామంలో ఎంత పంట ఉందంటే, ఎకరానికి 20 నుండి 25 మూటల వరకూ వచ్చే దానిని రైతులు కాల్చి వేస్తున్నారు – అంటే హార్వెస్ట్ చేస్తున్నారు. కాయలు వస్తాయనే ఉద్దేశంతో కాదు. ప్రతి సంవత్సరం కూడా అనంతపూర్ జిల్లాలో పశువులకు మేత లేక కసాయిలకు అమ్మి వేసే ఆనవాయితీ ఉంది. దాని నుంచి రక్షించడానికి తనకు గల పశువులను రక్షించుకోడానికి, ఈ మేత అయినా పనికి వస్తుందనే ఉద్దేశంతో పీకేస్తున్నారు. బ్లాక్ సాయిల్ ఉంటే, ఉలవ, జొన్న, సజ్జల వంటివి వేసుకోవాలనే సదుద్దేశంతో, తప్పనిసరి పరిస్థితిలలో ఆ పని చేస్తున్నారు. దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఫైట్ చెయ్యవలసిన అవసరం ఉంది 250 స్ప్రేయర్లను ఇచ్చాము, దాంతో ఇన్ని లక్షల హెక్టార్లను కాపాడండి అంటే సాధ్యమా?
మ.12.20

అధ్యక్షా, ఇది మాన్యుయల్‌గా కంట్రోలు చేసే పరిస్థితి లేదు. ఇవ్వాళ హైటెక్ విధానం వచ్చింది. చాలా నూతన మైన పద్ధతులు వచ్చాయి. హెలికాప్టర్ల ద్వారా 6 లక్షల లీటర్ల మందు స్ప్రే చేస్తే కొంత కాకపోతే కొంతైనా పంట చేతికి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఈ రైతులను రక్షించాలి. దాదాపు 4 సంవత్సరాలుగా కరువుతో మాడి మసి అవుతున్న రైతులను రక్షించడానికి ప్రభుత్వానికి ఎంతో డబ్బు ఖర్చు అవుతున్నది. 6 లక్షల లీటర్లు కొనాలి అంటే దాదాపు రు.10, 11 కోట్లు అవుతుంది. స్ప్రే చేయాలంటే అదనంగా 5, 6 కోట్లు అవుతుంది. మొత్తం రు. 15, 16 కోట్లు ఈవెన్ రు.20, 30, కోట్లు అయితే కూడా పెద్ద విశేషం కాదు. గత సంవత్సరం మీరు ఇన్‌పుట్స్‌కి సబ్సిడీ ఇచ్చారు. నిన్న మొన్నటి వరకు కూడా ప్రతి వారు చెబుతున్నారు. ప్రతి చోట చెబుతున్నారు. అనంతపురం జిల్లాకు రు.40, 50 కోట్లు ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇచ్చాము అన్న మాట చెబుతున్నారు. ఒక తెల్ల కాగితం పైన కేంద్ర ప్రభుత్వం రికమెండేషన్ తప్ప ఒక్క రాగి పైసా కూడా ఖర్చు పెట్ట లేదు. ఇప్పుడైనా ముందుకు వచ్చి ఈ రు.15, 20 కోట్లు ఖర్చు చేసి రైతులను కాపాడండి. ఎవరి సహాయం వస్తుందో, రాదో అనే మాట కాకుండా వెంటనే మీరు అక్కడ స్ప్రే చేయవలసిన అవసరం ఉంది. ఎందుకు ఈ మాట చెబుతున్నాను అంటే హార్వెస్టింగ్ సీజన్ వచ్చింది. ఈ 15 వ తేదీ నుంచి నెలాఖరు లోపల అనంతపురం జిల్లాలో ఉన్న పైరు చేతికి వచ్చే అదును కాబట్టి ఒక్క

రోజైనా, ఒక్క గంటైనా, ఒక్క నిముషం అయినా ఆలస్యం చేస్తే పంట నాశనం అయ్యే పరిస్థితి కాబట్టి ఆలస్యం చేయకుండా ఈ సభ లోనే మంత్రి గారు నిర్ణయం తీసుకుని ఎవరి కన్సల్టేషన్ అనకుండా యుద్ధ ప్రాతిపదిక పైన వెంటనే స్ప్రే చేయవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా రెండవ పంటకు ఉలవ, జొన్న, మరొక పైరో, మరొక పైరో వేసుకోవడానికి ఎవరైతే ముందుకుగ వస్తారో వారికి ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏది ఏమైనా సరే రేపటి రోజు నుంచి కానీ, వీలైతే ఇవ్వాళ లేకపోతే రేపు ఉదయం 6 గంటలకు స్ప్రే చేసే కార్యక్రమం చేపట్టవలసిన అవసరం ఉంది. అలా కాకుండా 4 రోజులో 10 రోజులో వారం రోజులో అంటే ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టినా కూడా ఈ రు. 1500 కోట్ల విలువ చేసే పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి దయచేసి అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఇవ్వాళ సాయంత్రంలోపల మంత్రి గారు చేపట్టిన నిర్ణయాన్ని సభకు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ సి.సి. వెంకట్రాముడు(హిందూపూర్):- అధ్యక్షా, మిత్రులు, గౌరవ సభ్యులు దివాకర రెడ్డి గారు అనంతపురం జిల్లా పరిస్థితి గురించి చాలా చక్కగా చెప్పారు. ముఖ్యంగా దానికి అనుగుణంగా అనంతపురం జిల్లా లోని పేద రైతులను ఆదుకోవాలని మంచి తపనతో, ఈ ప్రభుత్వం 1997-99 సంవత్సరాలలో కరువు కాటకాలకు గురయినప్పుడు పూర్తిగా పంట నష్ట పోయినప్పుడు కూడా రైతులను ఆదుకోవాలనే మానవతా దృక్పధంతో సబ్సిడీ ఇచ్చింది. నష్టపరిహారం ఇచ్చింది. అదే విధంగా 1.20 లక్షల టన్నుల వేరుశనగ విత్తనం ఇచ్చి సక్రమంగా సరఫరా చేయించింది. క్రాప్ ఇన్స్యూరెన్సు ఇచ్చారు. ఆరోజు రైతాంగాన్ని ఆదుకున్నారు. అదే విధంగా 1999-2000 సంవత్సరంలో కూడా పూర్తిగా ఆ మూడు సంవత్సరాలు కంటిన్యుయస్‌గా కరువు రావడం వల్ల అన్నమో రామచంద్రా అని రైతులు అలమటించినప్పుడు ముఖ్యమంత్రి గారు వారి ప్రభుత్వం దయార్ధ హృ దయంతో, మానవతా దృక్పధంతో రైతాంగాన్ని మరొకసారి కూడా రు.100 కోట్లు క్రాప్ కమీషనర్ గారి తరఫున సకాలంలో మంచి వేరుశనగ విత్తనం 1.75 లక్షల టన్నుల విత్తనం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకున్న ప్రభుత్వం అటువంటి నాయకుడు చంద్రబాబు నాయుడు గారు తప్ప మరొకరు కారు. ఈ రోజు చేతికి వచ్చిన పంట నోటి వరకు రాకుండా పోతున్నది. రైతులను ఆదుకోవాలని సకాలంలో మంచి వేరుశనగ విత్తనం ఇచ్చి రు.100 కోట్లు ఖర్చు పెట్టి చేశారు. మే, జూన్ నెలల్లో మంచి వర్షాలు రావడం పంటకు కావలసిన నీరు అందడం జరిగింది. కాని ఈరోజు దురదృష్టవశాత్తు చీడ పీడ అనంతపురం రైతుల బాగును చూడలేక వారి వెంట పడింది. కనుక చీడ పీడ నుంచి రైతులను ఆదుకోవాలి. ఈ రైతాంగాన్ని ఈ బాధ నుంచి రక్షించే గురువు, దైవం ఒక్క చంద్రబాబు నాయుడు గారు వారి ప్రభుత్వమే. కాబట్టి మరొకసారి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి, ఒక రైతుకు పుట్టిన బిడ్డ మాన్య ముఖ్యమంత్రి గారు, మంత్రి శోభనాద్రీశ్వర రావు గారు అనంతపురం జిల్లాను ఆదుకోవాలని కోరుతున్నాను. గత మూడు రోజుల నుంచి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతున్నది. దాదాపు మూడు రోజుల నుంచి ఇప్పటికే 126 టీమ్స్ వేసి ప్రతి మండలంలో ఉన్న పరిస్థితి అంచనా వేసుకుని తగిన సూచనలు ఇవ్వడం ద్వారా, పత్రికల ద్వారా పాంప్లెట్స్ ద్వారా, మైకుల ద్వారా రైతాంగాన్ని మేల్కొలుపుతున్నారు. ప్రభుత్వం ఇన్ని చేస్తున్నప్పటికీ రైతులు ఒక్క పైసా డబ్బు ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. రైతులను ఆదుకోవడానికి నాబార్డ్ ద్వారా, ఆప్కాబ్ ద్వారా, కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా రు.1000 కోట్ల తక్షణ సహాయం చేయమని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వాలి. దివాకర రెడ్డి గారు చెప్పినట్లు, ఒక్క నిముషం ఆలస్యం అయినా ప్రాణం పోయే పరిస్థితి కాబట్టి రైతాంగాన్ని ఆదుకోవడానికి వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఏది ఏమైనా ముచ్చుకుళ్లు తెగులును నివారించడానికి మోనోక్రోటోఫాస్ చల్లే కార్యక్రమం ఆసన్నమైంది కాబట్టి దానిని ముఖ్యంగా హెలికాప్టర్ల ద్వారా స్ప్రే చేయవలసిందిగా ప్రభుత్వం ముందుకు రావాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. ట్రాక్టర్ల ద్వారా, పవర్ స్ప్రేయర్స్ ద్వారా చేయించాలి. రైతుల దగ్గర ఉన్నా, ప్రభుత్వం దగ్గర ఉన్నా, ఎక్కడ ఉన్నా పవర్ స్ప్రేయర్స్ తెప్పించి ఎక్కడికి అక్కడ ప్రతి గ్రామంలో యుద్ధప్రాతిపదిక మీద ఈ కార్యక్రమం చేపట్టాలని కోరుకుంటున్నాను. రైతాంగానికి ఈరోజు ప్రధానమైన పంట వేరుశనగ పంట. కాబట్టి ఈ పంట నష్టపోతే రు.1500 కోట్ల విలువ చేసే పంట అనంతపురంలో నష్టపోతాము కాబట్టి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఆర్థికంగా దేశంలో అన్ని చోట్లా బాధపడే పరిస్థితి ఉంది. ముఖ్యంగా నూనె గింజల పంట కాబట్టి దానిని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. ఎందుకంటే రైతులు ప్రతి సంవత్సరం కూడా వైరస్ ద్వారా వచ్చే ఈ

వ్యాధిని అరికట్టలేకపోతున్నారు. క్రాప్ అసోసియేషన్స్ ద్వారా పంట మార్పిడి చేసుకునే అవకాశం ఉంది. ఇంతకు ముందు 1000, 2000 ఎకరాలల్లో ఈ వ్యాధి వచ్చేది. ఇప్పుడు 2 లక్షల ఎకరాలలో ఒక్కుమ్మడిగా వచ్చింది. కాబట్టి ఆ పంట నష్ట పోకుండా రైతులను చైతన్యవంతులను చేయాలి. వ్యవసాయ అధికార యంత్రాంగం అంతా గ్రామాలకు తిరిగి రైతులను ఎడ్యుకేట్ చేయాలి. పల్స్‌పోలియో ప్రోగ్రాం ఏ విధంగా ప్రతి గ్రామానికి ఇంటింటికీ తిరిగి అందరినీ ఎడ్యుకేట్ చేస్తున్నామో అదే విధంగా వ్యవసాయ యంత్రాంగం అంతా ముందుకు వచ్చి ఈ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి ఎడ్యుకేట్ చేయాలి. ఇప్పుడు వచ్చిన ఆపదను సరిచేసుకోవాలంటే యుద్ధప్రాతిపదికన దేశంలో ఉన్న హెలికాప్టర్ల ద్వారా ఎక్కడైతే పంట పూర్తిగా నష్టపోతున్నదో అక్కడ స్ప్రే చేయించాలని కోరుకుంటున్నాను. దాదాపు రు.15, 20 కోట్లు ఖర్చు చేసి రు.1500 కోట్ల విలువ చేసే పంటను కాపాడుకునే పరిస్థితి ఉంది కాబట్టి, ముఖ్యమంత్రి గారు ఇప్పటికే జిల్లాను ఆదుకున్నారు కాబట్టి మరొకసారి ఎంత భారమైన, బరువు అయినా ఈ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రతి సంవత్సరం అనంతపురం జిల్లా కరువు కాటకాలతో బాధపడుతున్నది. అన్నమో రామచంద్రా అని ఆకాశం వైపు చూస్తున్న పరిస్థితి ఉంది . అటువంటి పరిస్థితి రాకూడదంటే అఫారెస్టేషన్, ఇంకా అనేక రకాలైన కార్యక్రమాలు జిల్లా స్థాయిలో, వివిధ స్థాయిలలో నూటికి నూరు శాతంగా చేయాలి. అన్నా హజారే గారు ఏ విధంగా చేశారో అదే విధంగా ముఖ్యమంత్రి గారు కూడ మరో అన్నా హజారేగా అనంతపురం జిల్లాకు అన్ని సహాయ కార్యక్రమాలు చేసి రైతాంగాన్ని, అనంతపురం జిల్లా ప్రజలను ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

మ. 12–30

ముఖ్యమంత్రిగారు ఈ రోజు సాయంత్రం అయినా సరే, లేక రేపు ప్రొద్దున అయినా సరే అనంతపురం జిల్లాలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికపైన కార్యక్రమాలు చేపట్టి దౌర్భాగ్య పరిస్థితులలో వున్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం.ఎస్. పార్థసారధి:–అధ్యక్షా, ప్రతి నాలుగు లేదా అయిదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పంట పండే అవకాశం వున్న అనంతపురం జిల్లాలో అదృష్టవశాత్తు ఈసారి వర్షాలు సక్రమంగా పడ్డాయి కాబట్టి పంట బాగా వస్తుందని ఆలోచన చేసి అందరు ఆనందంగా వున్న తరుణంలో దురదృష్టవశాత్తు ఈ రోజు మా ప్రాంతంలో వచ్చిన పరిస్థితులు పత్రికలలో గమనిస్తే అర్థం అవుతుంది. '' రైతుల గుండెలలో గుబుళ్లు రేపుతున్న తెగుళ్లు; మొవ్వకుళ్లు తెగులు నివారణకు తక్షణ చర్యలుచేపట్టవలసిన అవసరం; వేరుశెనగపై ఎర్రగొంగళి దాడితో అన్నదాతల బేజారు; అన్నదాతకు నష్టాలే మిగిల్చిన ప్రొద్దుతిరుగుడు; తెగుళ్లతో ఉల్లి రైతులకు కన్నీళ్లు; మువ్వకుళ్లు సోకిన ప్రాంతాల్లో వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం; యు.ఎన్.డి.పి. సహాయంతో ఆలమూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో డెమాన్‌స్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్లాంట్‌లో కూడా వ్యాధిసోకి నల్లమచ్చ ఏర్పడిన కాయలు , ఇది ఏమి ప్రయోగమో పంటంతా సర్వనాశనం''. ఆఖరుకు ఇంతకుముందు దివాకరరెడ్డి చెప్పినట్లు గా కంబదూరు ప్రాంతంలో పంట ఎలాగు కోల్పోతామనే ఉద్దేశ్యంతో చేతికి వచ్చే పంటను కూడా పెరికి వేసే దౌర్భాగ్య స్థితి వచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి నేను ఒక్కటే విజ్ఞప్తి చేయాలనుకున్నాను. ''ప్రివెన్షన్ ఈజ్ బెటర్ ద్యాన్ క్యూర్ '' అని మనందరం తెలుసుకున్నాము కానీ ఆచరణాత్మకంగా ప్రివెంటివ్ చర్యలేవీ తీసుకోలేకపోవడం నిజంగా చాలా దౌర్భాగ్యకరం . ముఖ్యంగా విత్తనశుద్ధి లేని కారణంగానే ఈ ప్రమాదం వచ్చిందనేది స్పష్టం గా తెలుస్తోంది. విత్తనం కొరత కారణంగా ఎప్పటికప్పుడు అనేక రకాల చర్యలు తీసుకుని ప్రక్క రాష్ట్రాల నుంచి విత్తనాలైతే మొన్న మన రాష్ట్రప్రభుత్వం తెప్పించగలిగింది కానీ సకాలంలో స్పందించి ఆ విత్తనాలను శుద్ధిచేసి వుంటే ఈ రోజు ఈ ప్రమాదం వచ్చేది కాదు. మనందరం అనుకున్నట్లుగా రు.1,500 కోట్ల విలువచేసే పంట నష్టం వచ్చేది కాదు కాబట్టి ప్రభుత్వం ఇకనుంచైనా ముఖ్యంగా ప్రివెన్షన్ మెజర్స్‌ను స్పష్టంగా తీసుకోవలసిన అవసరం వున్నది. ఈ రు. 1,500 కోట్ల విలువచేసే పంట చేతికి రావాలంటే గౌరవనీయ సభ్యులు దివాకరరెడ్డిగారు, సి.సి. వెంకట్రాముడుగారు చెప్పినట్లుగా ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన దాదాపు 15 కోట్లు, లేదా 20 కోట్ల రూపాయల ఖర్చుతో ఏరియల్ సర్వే ద్వారా మందును స్ప్రే చేస్తే 1500 కోట్ల రూపాయల విలువ చేసే

పంటను కాపాడుకునే అవకాశం వున్నది కాబట్టి తప్పనిసరిగా మంత్రిగారు స్పందించవలసిన అవసరం వున్నది. దీనికి రెండు, మూడుకారణాలు కారణమవుతున్నాయి. ఆ ప్రాంతాలలో టెక్నికల్‌గా అగ్రికల్చర్ సబ్జక్ట్ చదివిన అధికారులు గాకుండా ప్రమోషన్ మీద వచ్చిన అధికారుల కారణంగా ఇలా జరిగి వుండవచ్చు. ఎందుకంటే అధికారుల దగ్గరకు వెళ్లి ఏమయ్యా పంటకు ఈ సమస్య వచ్చింది, ఏమి చేయాలని అడిగితే ఆ సమస్య గురించి మాకు తెలియదనే పరిస్థితిలో వున్న అధికారులు అక్కడ వున్న మాట వాస్తవం. దయచేసి దానిని కుడా నివారించవలసిన అవసరం వున్నది. ఇది కేవలం మూడు నెలల సీజనే కాబట్టి అగ్రికల్చర్ బి.ఎస్.సి. డిప్లొమా చేసిన ఉద్యోగము లేని యువకులను కొంత మందిని టెంపరరీ బేసిస్ మీద తీసుకుని కనీసం మండలానికి ఒకరు చొప్పున ఆ మూడు నెలలు డెపూట్యట్ చేసి ఎప్పటికప్పుడు ప్రాబ్లంను ప్రభుత్వం తెలుసుకుని దానికి వెంటనే నివారణ చర్యలను ప్రజలకు సూచించవలసిన అవసరం వున్నది. కేబుల్ టి.వి. ద్వారా, పత్రికల ద్వారా నివారణ చర్యలు చెబుతున్నాం కానీ పేద నిరక్షరాస్యులైన రైతులకు అవి ఇంకా చేరడం లేదు కాబట్టి ఆ మూడు నెలలు పంటను ఎలా పరిరక్షించుకోవాలనే విషయాలతో క్యాసెట్‌ను తయారు చేసి ప్రతి మండలానికి కూడా ఒక మైక్ మరియు ఆటో ఇచ్చి ఆ క్యాసెట్ ద్వారా వినిపించి రైతులను చైతన్యవంతం చేయవలసిన అవసరం వున్నది. అలాగే మందులు తీసుకునే సత్తా వున్న కొంత మంది రైతులు కూడా నకిలీ మందుల కారణంగా నష్టపోతున్నారు. ఆ నకిలీ మందులను అరికట్టడమనేది పెద్ద సమస్య. అందుకోసం దాడులను ముమ్మరం చేసి నకిలీ మందులను నివారించవలసిన అవసరం వున్నది. ఆ నకిలీ మందుల నివారణ కోసం చేసే చర్యలలో కూడా స్థానికంగా వున్న రైతులను కూడా కలుపుకుని చేసినప్పుడు మాత్రమే సజావుగా జరుగుతుంది. లేకపోతే దాడి పేరుతో అధికారులు భోంచేయడానికి ఉపయోగపడుతుంది తప్ప ఏదీ కాదనేది స్పష్టంగా తెలియజేస్తున్నాను.

అలాగే వేరుశెనగ సాగుకు ఫాస్ఫేట్ చాలా అవసరం వున్నది. దురదృష్టవశాత్తు వున్నది ఒకే డీలర్. ఆ డీలర్ సరైన సమయానికి అది తెప్పించకుండా అధిక ధరకు బ్లాక్‌లో ఆ ఫాస్ఫేట్‌ను అమ్మడం ద్వారా రైతులు నష్టపోతున్నారు. ఈ రోజు 20 లక్షల ఎకరాలలో ఎకరానికి 10 బస్తాల చొప్పున 5 వేల రూపాయలు వచ్చిన రు. 1000 కోట్ల విలువ చేసే పంట మనకు వచ్చే అవకాశం వున్నది కాబట్టి ఈ ప్రివెన్షన్ మెజర్స్‌ను తప్పకుండా వెంటనే చేపట్టాలి.

అంతేగాకుండా ఈ జాతీయోత్పత్తి ర్లు 1500 కోట్ల విషయంలో ఒక గంట ఆలస్యమైనా కోటి రూపాయిల నష్టం వచ్చే ప్రమాదం వున్నది కాబట్టి దానిని రక్షించాలంటే యుద్ధ ప్రాతిపదికన అధికారులను వెంటనే అక్కడకు పంపించి ఏరియల్ సర్వే ద్వారా సక్రమమైన మందులను చల్లించి ఆ ప్రాంతాన్ని ఆదుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మామూలుగా వేరే స్ప్రే ద్వారా చేసే అవకాశం ఎంత మాత్రం లేదు. కాబట్టి దయచేసి ఏరియల్ స్ప్రే మాత్రమే ప్రస్తుత నివార్థస్తుత నివారణ మార్గం కాబట్టి దానిని వెంటనే అమలుచేయవలసిందిగా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా ఇది క్లారిఫికేషన్ సబ్జక్ట్ ఏమీ కాదు. మంత్రిగారు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగ ఆ ఇమీడియట్‌గా చర్య తీసుకుంటారనేది ఒక్కటే తప్ప వేరే కాదు. దివాకరరెడ్డిగారు కానీ, సి.సి. వెంకట్రాముడుగారు కానీ, పార్థసారధిగారు కానీ వున్న విషయాలు చెప్పారు. ఇవాళ ఇమీడియట్‌గా ఆదుకోకపోతే మరల ఆత్మహత్యలు అనేవి చాలా పెద్దఎత్తున జరిగే ప్రమాదం వున్నది. ఈనాడు పేపర్‌లో వ్రాసారు. '' నేతలారా రైతు వ్యథ వినే వ్యవధే లేదా '' అని ప్రజాప్రతినిధులమైన మమ్ములను, ఆ జిల్లాలో వున్న 14 మంది శాసన సభ్యులను రైతులందరు ప్రశ్నిస్తున్నారు. ఆ పేపర్‌ను తమరికి పంపిస్తున్నాను.

(పేపరును గౌరవ సభాపతికి పంపడం జరిగింది)

ఎంత దౌర్భాగ్యం అంటే జులై మూడవవారం, నాల్గవవారం సోయింగ్ జరిగితే ఇది అక్టోబర్ మూడవ వారం లేక నాల్గవవారం హార్వెస్ట్ కావాలి. కేవలం 50 నుంచి 60 రోజులు మాత్రమే సోయింగ్ జరిగితే అప్పుడే ఒక ప్రక్కనుంచి అర్థాంతరంగా హార్వెస్ట్ చేసుకునే పరిస్థితి వచ్చిందంటే ఇక గ్రావిటీ ఎంత వున్నదో ఒకసారి మనం ఆలోచన చేసుకోవాలి. ఈ రోజు పశువులకు మేతకు మాత్రమే తీసి వేసే పరిస్థితి వచ్చింది. ఇవాళ రైతులు దాదాపు దీని మీద 800 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేశారు. మొత్తం పంట చేతికి వస్తే చాలా బాగుండేది. పంట ఎంత బాగుందంటే ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదని, 60, 70 సంవత్సరాలు వున్న మా పెద్దలు కూడా చెబుతున్నారు. రైతులు శ్రమించారు. గ్రౌండ్ నట్‌సీడ్స్ డిస్ట్రిబ్యూషన్‌లో కానీ, వాళ్లకు ఇన్‌పుట్స్ సబ్సీడీ ఇవ్వడంలో కానీ ఇంత శ్రమించినా రు. 1500 కోట్లు కూడా బూడిదలో పోసిన పన్నీరు అయ్యే ప్రమాదం వున్నది.

ఉ.12.40

నేను ఈరోజు ఉదయం కలెక్టర్ గారితో ఫోన్ చేసి మాట్లాడితే యాజ్ ఆన్ టుడే రు. 350 కోట్ల నష్టం వాటిల్లినట్లుగా తెలిపారు.ఒక్క రోజు ఆలశ్యం చేసినా మరొక వంద కోట్ల రూపాయల నష్టం వస్తుంది. 15 కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి ఏమాత్రం జంకినా 1500 కోట్ల రూపాయల పంట నాశనమయ్యే పరిస్థితి వుంది. ఇప్పుడు జంకుతే వచ్చే సంవత్సరం రు. 100 కోట్లు యిన్‌పుట్ సబ్సిడీ , సీడ్ సబ్సిడీ యివ్వవలసిన పరిస్థితి వుంది . కనుక ఆ పరిస్థితి రాకుండా వెంటనే ఏరియల్ స్ప్రే చేయించవలసిన అవసరం వుందని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. ఎర్ర గొంగళి తెగులు కొత్తేమీ కాదు. దానికి తోడు " గోరుచుట్టుపై రోకటి పోటు " అన్నట్లుగా మొవ్వతెగులు వ్యాధి వచ్చింది. వేరుశనగకు ఎయిడ్స్ వ్యాధి వచ్చిందని అందరూ అంటున్నారు. అది స్పీడ్‌గా స్ప్రెడ్ అవుతోంది. నారాయణదర్గం లాంటి చోట్ల పెద్ద చెట్లు ఎక్కువగా లేనందున ఏరియల్ స్ప్రే చేయడానికి వీలుగా వుంటుంది. మడకసిర లాంటి చోట్ల చెట్లు ఎక్కువ గనుక ఏరియల్ స్ప్రే సాధ్యం కాదు. అక్కడ ట్రాక్టర్ల ద్వారా స్ప్రే చేయించండి . 70 శాతం ఏరియాలో ఏరియల్ స్ప్రే చేయించవచ్చు. మిగతా ప్రాంతాలలో ట్రాక్టర్లతో చేయించవచ్చు. వ్యవసాయ శాఖ మంత్రిగారికి వ్యవసాయం మీద ఆసక్తి ఎక్కువ . మన ఈల్డ్ యితర రాష్ట్రాలతో పోలిస్తే ఎలా వుందో చెబుతాను. ఒక హెక్టారుకు ప్రొడక్టివిటీ తీసుకుంటే తమిళనాడులో 1,630 కిలోలు, గుజరాత్‌లో 1,358 కిలోలు, రాజస్థాన్‌లో 1,122 కిలోలు, మహారాష్ట్రలో 1,119 కిలోలు వుండగా ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 630 కిలోలు మాత్రమే వుంది. ఎంత వ్యత్యాసం వుందనేది గమనించవలసిందిగా కోరుతున్నాను. ఈ 630 కిలోలు వచ్చే పంటనైనా సేవ్ చేయలేకపోతే పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుంటుంది. అందువల్ల ఏమాత్రం జాప్యం చేయకండి.. ఈరోజు సాయంకాలమో, రేపు ఉదయమోస్ప్రే చేయించండి. అనంతపురం జిల్లా రైతాంగం అంతా టివిల ముందు కూర్చొని వడ్డె శోభనాద్రీశ్వరరావు ఏమి చెబుతారో అని వొళ్లంతా కళ్లు చేసుకొని ఎదురు చూస్తున్నారు. వారు తప్పకుండా హామీ యిస్తారు. ఇప్పుడే హెలికాప్టర్ పంపుతారు. ముఖ్యమంత్రిగారి దగ్గర ఒక హెలికాప్టర్ వుంది. పెట్రోలుకు తప్ప రూపాయి ఖర్చు చేయవలసిన అవసరం లేదు. కనుక ఆ హెలికాప్టర్ పంపించండి. అవసరమయితే మరొక రెండు, మూడు హెలికాప్టర్లు తీసుకోండి. దయచేసి వెంటనే ఈ కార్యక్రమానికి ఉపక్రమిస్తారని రైతులు ఎదురుతెన్నులు చూస్తున్నారు. నాకు రైతుల నుండి చాలా ఫోన్స్ వచ్చాయి. ఈరోజు 304 నిబంధన క్రింద అడ్మిట్ చేశారని, వ్యవసాయ శాఖ మంత్రిగారు కానీ, ముఖ్యమంత్రిగారు కాని జవాబు చెబుతారని చెప్పాము. వ్యవసాయ శాఖామంత్రిగారు చాలా పాజిటివ్‌గా రెస్పాండ్ అవుతారని, ఈరోజో, రేపో ఏరియల్ స్ప్రే తప్పకుండా చేయిస్తారని వారికి ఆశలు కల్పించాము. వారిని దయచేసి ఆదుకోండి. మీకు మంచి పేరు వస్తుంది. రైతుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న వారు అవుతారు. అందువల్ల పాజిటివ్‌గా రియాక్ట్ కాండి. వెంటనే ఆరు లక్షల లీటర్ల మోనో క్రోటోఫాస్ అవసరమని జిల్లా కలెక్టర్ గారు చెప్పారు. మీరు హోల్‌సేల్‌గా కొంటారు కనుక చౌక అవుతుంది. మాకు రు. 300 కి అమ్మేది మీకు రు. 200 కే వస్తుంది. ఇండస్ట్రీస్ వారితో మాట్లాడుతే మీకు ట్యాక్స్ ఫ్రీగా కూడా యిస్తారు. రైతులు ఖర్చు చేస్తే రు. 20 కోట్లయ్యేది, మీరు ఖర్చు చేస్తే రు. 10 కోట్లలో పూర్తవుతుంది. వెంటనే ఉపక్రమించవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(Dr.M.V.Krishna Rao in the Chair)

శ్రీ కె. జయరాం: అధ్యక్షా, అనంతపురం జిల్లాలో వర్షపాతం చాలా తక్కువ. సంవత్సరంలో ఒకే పంట వేస్తారు, అదీ వేరుశనగ పంట. ఈ పంట దెబ్బతింటే కరువు తప్ప మరేమీ వుండదు. ఈ పంట దెబ్బతింటే చాలా దుర్భర పరిస్థితులను ఎదుర్కొనే ప్రమాదం వుంది. గత సంవత్సరం వర్షాభావం వల్ల వేసిన పంట రాక చాలా యిబ్బందిపడడం జరిగింది. అంతకు ముందు సంవత్సరం, దానికి ముందు సంవత్సరం కూడా పంట పోవడం జరిగి, యిది పరిపాటి అయి పోయింది. దేవుని దయవల్ల ఈ సంవత్సరం వర్షాలు బాగుండడం వల్ల గత రెండు, మూడు సంవత్సరాలుగా వచ్చిన నష్టం తీరుతుందని భావించాము. అదే తరుణంలో ఈ రోగాలు రావడం, రైతుల ఆశలు అడియాసలు కావడం జరిగే పరిస్థితి జిల్లాలో వుంది. జిల్లాలో వినిపిస్తున్న మాట వేరుశనగకు ఎయిడ్స్ వచ్చిందనేది . ఎయిడ్స్‌కు మందు లేదనేది వుంది. దీనికి మందు కనుక్కోని స్ప్రే చేయడం జరుగుతోంది. జిల్లాలో దగ్గరదగ్గర ఏడు, ఎనిమిది లక్షల హెక్టార్లలో ప్రతిసంవత్సరం వేరుశనగ వేయడం జరుగుతోంది. వేరుశనగకు పురుగు ఆశించడం, తెగులు రావడం ఇవన్నీ సహజంగా వున్న పరిస్థితులు వున్నాయి. నేను ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. పంట వేసిన తరువాత ఎన్ని రోజులకు ఏయే తెగుళ్లు, రోగాలు, రుగ్మతలు వస్తాయనే విషయం ముందుగానే వ్యవసాయ శాఖ అధికారులు తెలుసుకొని , రైతులను ఎడ్యుకేట్ చేసి, తగినటువంటి మందులను కొని వాటిని అదుపు చేయగలుగుతే చాలా బాగుంటుందని తెలియజేస్తున్నాను. లేనట్లయితే ఈ జిల్లాలో పంట పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది. లేదా ఆల్టర్‌నేటివ్ క్రాప్ ఏదయినా వుంటే వేరుశనగకు బదులుగా పెట్టడానికి రైతులకు సజెస్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ తెగుళ్లు ఏవిధంగా సబ్సయిడ్ అవుతాయని జిల్లా ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలోని రెండు, మూడు గ్రామాల ప్రజలు – కొర్రపాడు, చెదళ్ల, మందనేరు– గ్రామాల రైతులు చెట్లు పట్టుకొని తమ బాధను వ్యక్తం చేస్తున్న ఫోటోలు పేపర్లలో కూడా వచ్చాయి. ఎంత త్వరగా వీలవుతే అంత త్వరగా పంటను రక్షించడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రైతాంగాన్ని ఆదుకోవడం కోసం డబ్బు ఎక్కువ ఖర్చయినా తక్కువ ఖర్చయినా చూసుకోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, మా ప్రాంతంలో అతి ప్రధానమైన పంట వేరుశనగ పంట. గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర కరువు కాటకాలు వచ్చాయి. వర్షాభావపరిస్థితుల వల్ల ప్రజలు తినడానికి తిండి, త్రాగడానికి నీరు లేక ఎన్నో యిక్కట్లు పడ్డారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా వచ్చినందున పంటలు బాగాపండుతాయని రైతులు ఎంతో ఆనందంతో వున్న సమయంలో అశనిపాతంగా , ఈ దశాబ్దంలో కనీవినీ ఎరుగని రీతిలో ఈ తెగుళ్లు రావడం జరిగింది. మొవ్వుకొల్ల వైరస్ అంటే'' బడ్ నెక్రోసిస్ '' ఎర్ర గొంగళి తెగులు ''రెడ్ హెయిర్ క్యాటర్'', ఆకుముడత తెగులు ''అసిఫెడ్'' వేరుపురుగు మొదలగు భయంకర రోగాలు వేరుశనగ పంటకు రావడం వల్ల కనీవినీ ఎరుగని రీతిలో అనంతపురం జిల్లాలో రైతాంగం 40 లక్షలమంది కంటి మీద కునుకు లేకుండా చాలా బాధలు పడుతున్నారు. చాలా ఆందోళన పడుతున్నారు. వారి హృదయాలను యిది కలచివేస్తోంది. రఘువీరారెడ్డిగారు, పార్థసారధి గారు చాలా విషయాలు చెప్పారు. వార్త పేపర్‌లో వేసిన బొమ్మలు చూస్తూ వుంటే హృదయం కలచివేస్తుంది. చెబితే అతిశయోక్తులు చెప్పామనుకుంటారు. అన్ని పేపర్లలో కలచివేసే వార్తలు వచ్చాయి. ప్రజలు చాలా ఆందోళనపడుతున్నారు. దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అధ్యక్షా, నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. దీనికి క్రిమిసంహారక మందుగా మోనోక్రొటోఫాస్ కాని, ఎడార్ అసిఫెడ్ కాని వాడితే తగ్గుతుందని వ్యవసాయశాఖాధికార్లు సూచించారు. వీటిని వెంటనే సరఫరా చేయవలసిన అవసరం వుంది. ఒక చిన్న క్లారిఫికేషన్. కొన్ని మండలాల్లో మొవ్వ తెగులు సోకుతే రాగులు చల్లుతున్నారు. దానివల్ల ఆ తెగులు అరికట్టవచ్చునా అని అడుగుతున్నాను.

**మ.12.50**

ప్రభుత్వం ఏరియల్ సర్వే చేసి, హెలికాప్టర్స్ ద్వారా మందులను పిచ్‌కారీ చేయవలసి ఉందేమో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. అదే విధంగా ఇన్‌స్యూరెన్స్ కవర్ చేస్తూ నిధులు ఇస్తే, కొంతవరకు ఉపయోగపడుతుంది. అంతేకాకుండా, ఈ సమయంలో బ్యాంకుల నుండి అప్పులిస్తే, కొంతవరకు ప్రజలకు ఊరట కలుగుతుంది. అదే విధంగా మందుల మీద సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా వ్యాధి నివారణకుగాను రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియచెప్పేందుకు కరపత్రాల జారీ, వాల్‌పోస్టర్లను అతికించడం గాని మైకుల ద్వారా చెప్పించడం గాని చేసి, రైతుల్లో చైతన్యం తీసుకొని రావలసి ఉంది. రైతుల్లో మనోనిబ్బరం కల్గించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అనంతపురం జిల్లా కలెక్టరును ఈ సందర్భంగా అభినందించవలసి ఉంది. ఆయన దాదాపు 125 టీమ్స్ పెట్టి రాత్రింబగళ్లు కష్టపడి పనిచేస్తున్నట్లుగా ఈ మధ్య పేపర్‌లో కూడ వచ్చింది. కాబట్టి ప్రస్తుతం వేరుశనగ రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను చాల తీవ్రమైన సమస్యగా పరిగణించవలసిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. యుద్ధప్రాతిపదికన దీనిని అత్యంత ప్రధానమైన సమస్యగా పరిగణించి, వేరశనగ పంటకు సోకిన ఈ బడ్ నైక్రోసిస్ వ్యాధి నివారణకు వెంటనే నివారణ చర్యలు తీసుకొని మా జిల్లా రైతులను ఆదుకోవలసిందిగా ముకుళిత హస్తాలతో ప్రార్థిస్తున్నాను.

శ్రీ పి.వేణుగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటకు సోకిన వ్యాధి వల్ల జరుగుతున్న నష్టం గురించి ఇక్కడ చాల మంది చెప్పడమే కాకుండా, అనేక న్యూస్‌పేపర్లో కూడ వార్త వచ్చింది. అదే విధంగా ఇప్పుడిప్పుడే మాకు ఫ్యాక్స్‌ల ద్వారా ఇన్‌ఫర్మేషన్ వస్తున్నది. అదే విధంగా అక్కడి నుండి కొంత మంది రైతులు మాకు ఫోన్స్ చేసి చెపుతున్నారు. ఫోన్‌ల్లో వాళ్ల గొంతులు వింటుంటే బాధతో ఎంతగానో బొంగురుపోయాయి. అనంతపురం జిల్లాలో వేరుశనగ రైతులు ఈ వ్యాధి వల్ల ఎదుర్కొంటున్న నష్టం, కష్టం గురించి ఈనాడు దినపత్రికలో హెడ్‌లైన్స్ క్రింద వ్రాశారు. ఒక వ్యక్తికి ఏయిడ్స్ సోకితే, కనీసం అయిదారు సంవత్సరాలు అయినా బ్రతుకుతాడు. అదే విధంగా క్యాన్సర్ సోకినా కొంత కాలం బ్రతుకుతాడు. గతంలో ప్లేగు, కలరా వచ్చి ఒక్కసారే మూకుమ్మడిగా ఏ విధంగా అయితే చనిపోయారో, ఇప్పుడు ఈ బడ్ నైక్రోసిస్ వ్యాధి వల్ల పంట మొత్తం నాశనం అయిపోతున్నది. గత 70,80 సంవత్సరాలుగా ఏనాడు రాని వేరుశనగ పంట దిగుబడి ఈసారి మా అనంతపురం జిల్లాలో వచ్చింది. మేమందరం కూడ చాల ఆశపడ్డాం . మన ముఖ్యమంత్రిగారు కూడ ఇదే హౌజ్‌లో చెప్పారు .ఈసారి అనంతపురం జిల్లాలో వేరుశనగపంట చాల బాగా వచ్చిందని సంతోషపడ్డారు. కాని ఈ నాలుగైదు రోజుల్లో బడ్ నైక్రోసిస్ అనే మహమ్మారి వ్యాధి సోకి చాల ట్రబుల్ ఇస్తు న్నది. ఈ వ్యాధి రోజు రోజుకు పెరిగిపోతున్నది . ఈ రోజు 10 ఎకరాల్లో సోకిన వ్యాధి రేపటికి 100 ఎకరాల్లోనూ, 100 ఎకరాల్లో సోకిన వ్యాధి మరుసటి రోజు 1000 ఎకరాలకు స్ప్రెడ్ అవుతున్నది. కేవలం 8 నుండి 10 శాతం మాత్రమే వ్యాధి సోకిందని ప్రభుత్వం ఇచ్చిన వివరణలో ఉంది. అది కరెక్టు కాదు పేపర్ వాళ్లు కూడ ఇప్పటికే 50 పర్సెంట్ 10 తాలుకాల్లో సోకిందని వ్రాయడం జరిగింది. యావత్ భారతదేశంలో వేరుశనగ పంటను అత్యధికంగా పండించే రాష్ట్రం గుజరాత్ అయితే, దాని తరువాత మన రాష్ట్రంలోనే, అది కూడ ఒక్క అనంతపురం జిల్లాలోనే అధికంగా పండిస్తారు. ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారమే దాదాపు 19 లక్షల ఎకరాల్లో ఈ రోజు వేరుశనగ పంట పెట్టడం జరిగింది. గవర్నమెంట్ ఏర్పాటు చేసిన టీమ్స్ వల్ల ఏమీ ఉపయోగం ఉండదు . వారు కేవలం ప్రభుత్వానికి నివేదికలు అందించడం వరకే సహాయపడుతున్నారు. కాబట్టి ఈ వ్యాధి నివారణకు గాను గౌ.మంత్రిగారు ముఖ్యమంత్రితో మాట్లాడి, స్ప్రేయర్ల ద్వారా మందులు చెల్లించవలసిందిగా కోరుతున్నాను. గత సంవత్సరం కరవు దృష్ట్యా 55 కోట్ల రూ .లు ఇచ్చి రైతులను ఆదుకొన్నామని చెప్పారు . కాని ఈ సంవత్సరం అంత డబ్బు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు . హెలికాప్టర్స్ ద్వారా మందుల్ని స్ప్రే చేయించేందుకు 15 కోట్ల రు .లు ఖర్చు పెడితే చాలు . దాని వల్ల దాదాపు 1200 కోట్ల రూ.ల విలువ చేసే పంట మన రైతులకు అందుతుంది. రైతుల్ని ఆదుకొన్నవాళ్లమవుతాం . కాబట్టి ఈ విషయంలో గౌ.మంత్రిగారు ముఖ్యమంత్రితో మాట్లాడి, చర్చించి, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొనేటట్లు చూడాలి. ముఖ్యమంత్రిగారికి కూడ అనంతపురం జిల్లా పట్ల ఒక ప్రత్యేక శ్రద్ధ ఉంది . నిన్న పర్యావరణ విషయమై మాట్లాడుతూ కూడ అక్కడ అడవులను పెంచడం గాని, పర్యావరణాన్ని కాపాడటంలో గాని చాల బాగా చేస్తున్నారని చెప్పారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో కూడ చొరవ చూపించి, వ్యాధి నివారణకు యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు

తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా 50 రోజుల క్రిందట వేసిన వేరుశనగ పంటకు వ్యాధి సోకిన కారణంగా పీకేసారు. వారికి సబ్సిడీ ఇచ్చి, మళ్లీ కొత్తగా విత్తనాలు కొనుక్కొని పంటే పెట్టుకొనేందుకు చర్యలు తీసుకొని, అనంతపురం జిల్లా రైతుల్ని ఆదుకోవలసిందిగా రెండు చేతులు జోడించి నేను వేడుకొంటున్నాను.

శ్రీమతి ఎ .శారదాంబ: అధ్యక్షా, నేను నా నియోజకవర్గం అయిన కళ్యాణదుర్గం నుండి వచ్చి చాల రోజులయింది. నేను ఇక్కడకు వచ్చే ముందు పంట చాల పచ్చగా, మంచి దిగుబడిని ఇచ్చే విధంగా పంటచేలు కనిపించింది. గత అయిదారు సంవత్సరాలుగా ఎన్నడూ లేని పంట దిగుబడి వస్తుందని అందరం ఆశపడ్డాం . రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆందోళనలు, అప్పుల బాధలు తీరిపోతాయనే ఆశ మాలో కల్గింది. కాని ఈనాడు వచ్చిన వరదల మూలంగా పంటకు వైరస్ సోకి, పంటకు విపరీతంగా నష్టం జరుగుతున్నది. గతంలో ముఖ్యమంత్రి మా ప్రాంతానికి వచ్చి, పంట నష్టపోయినవారికి సబ్సిడీపైన 2980 మెట్రిక్ టన్నుల వేరుశనగ విత్తనాలను అందించారు. కాని ఇంత సహాయం చేసినప్పటికీ, ఈ వైరస్ వ్యాధి సోకిన కారణంగా పంట నష్టపోయే ప్రమాదం వచ్చింది. ఏ ఒక రోజు ఆలస్యం చేసినా కోట్లాది రూపాయాల నష్టం వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని అనంతపురం జిల్లా రైతులను కనికరించి వాళ్లకు త గినటువంటి సహాయం చేసి, చర్యలు తీసకోవలసిందిగా ఈ సభా ముఖంగా నేను వేడుకొంటున్నాను.

శ్రీ బి.నారాయణరెడ్డి: అధ్యక్షా, అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటకు సోకిన వ్యాధి గురించి చాల మంది చెపుతున్నారు. మొన్నటి వరకు కరవుతోబాధ పడితే, ఈనాడు ఈ బడ్ నైక్రోసిస్ వ్యాధితో తిరిగి రైతులు బాధపడుతున్నారు. ఇప్పటికే చాల గ్రామాల్లో ఈ వ్యాధి సోకి, తీరని నష్టాన్ని కల్గించింది. తక్కువ సమయంలో విపరీతమైన నష్టాన్ని కల్గిస్తు న్నది. వెంటనే ప్రభుత్వం స్పందించి, నష్టాల బారి నుండి రైతులను కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. ఎవరు ఎన్ని చెప్పినప్పటికీ, రైతులు ఈనాడు పంటను రక్షించుకొనే పరిస్థితిలో లేరు. వ్యా ధి నివారణకుగాను మందు కొట్టడానికి కూడ రైతులకు ఆర్థిక స్థోమతు లేదు. దయచేసి ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి. ఏరియల్ సర్వే చేయాలా,హెలికాప్టర్ల ద్వారా మందులు స్ప్రే చేయాలా అని మేము సలహాలిస్తే, వాటిని అమలు చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. రైతుల్ని ఆదుకోవడానికి ముఖ్యంగా పంట రక్షించవలసిన బాధ్యత మన అందరిపైన ఉంది .

మ.1.00

ముఖ్యంగా ప్రభుత్వం పైన బాధ్యత ఉంది. రైతుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వేరుసెనగకు డబ్బులేని పరిస్థితిలో ప్రభుత్వం సప్లయి చేశారు. పంట వేసుకున్నాక మంచి దిగుబడి వచ్చే పరిస్థితులలో ఈ వ్యాధి భయంకరంగా రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతోంది. కాబట్టి ఈ వ్యాధి బారి నుండి రైతును రక్షించి, రైతు బాగుపడే విధంగా, అబద్ధాలు చెప్పకుండా, నిజంగా చేసే కార్యక్రమాలను మాత్రమే చెప్పాలని కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో రైతులు కష్టపడి పండించుకునే శక్తి లేని సమయంలో ఆరోజు ప్రభుత్వం ఇచ్చిన నిధులతో వేరుసెనగ పంటను వేసుకుని, తీరా పంటను చేతికి తెచ్చుకోలేని స్థితిలో ఉన్నారు.

శ్రీ ఆర్. సాయినాధ్‌గౌడ్ ః- అధ్యక్షా, ఇంతవరకూ మా జిల్లా సభ్యులందరూ చాలా విషయాలు చెప్పారు. కాబట్టి ఎక్కువ చెప్పకుండా త్వరగా ముగిస్తాను. మా జిల్లాలో అతి తక్కువ వర్షపాతం ఉంటుందన్న విషయం అదరరికీ తెలుసు. దేశంలో రెండవ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం అనేది చారిత్రాత్మక సత్యం. ఈనాడు ఎక్కడో వర్షాలు అధికంగా కురిసి వరదలు వస్తే, మాకు వర్షాలు వస్తాయి. ఎక్కడో నష్టం కలిగితే మాకు పంట పండుతుంది. మూడు నాలుగేళ్ల నుండి కరువుతో అల్లాడిపోతున్న ఈ జిల్లా ప్రజలకు ఒక సంవత్సరం వర్షాలు పడి, పంటలు పండే అవకాశం వచ్చింది. 8 లక్షల హెక్టార్సులో పంట బాగా పండుతుందనుకుంటే దురదృష్టవశాత్తు ఈనాడు చీడపురుగు పట్టడం, దాని వల్ల రైతులు నష్టపోవడం జరుగుతోంది. ఈ

సందర్భంలో ప్రభుత్వం ముందుకు వచ్చి సాధ్యమైనంతవరకు మందులను హెలికాప్టర్ ద్వారా పంపిణీ చేయాలని కోరుతున్నాను. గతంలో నష్టం వచ్చినపుడు రైతులకు ఇదే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడమే కాకుండా, గ్రూప్ ఇన్సూరెన్సుగా ఇవ్వడం వల్ల రైతు బాగుపడటానికి అవకాశం కలిగింది. మా జిల్లాలో 3 మండలాలలో గ్రూపు ఇన్సూరెన్సు కవరు కాలేదు. మంత్రి గారు దీనిని దృష్టిలో ఉంచుకుని, సాధ్యమైనంత వరకు ఆ 3 మండలాలను కూడా కవర్ చేయాలని కోరుతున్నాను. రాబోయే రోజులలో ఈ డిసీజెస్ రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ, పంట మార్పిడి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. కొన్నేళ్ల తరబడి రైతులు వేరుసెనగ పంటకు అలవాటు పడ్డారు. అది కమర్షియల్ క్రాపు కనక, పంట పండిన వెంటనే డబ్బు వస్తుంది. అలా కాకుండా రెండేళ్లపాటు ఆ పంటను వదిలిపెట్టి, వేరే కంది వంటి పంటను వేయడానికి రైతులను ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నాను. సాయంత్రాలు రైతుల సభలను ఏర్పాటు చేసి, ఎడ్యుకేట్ చేసి, కంటిన్యువస్‌గా ఒకే పంటను వేయడం వల్ల జబ్బులు వస్తాయని, కాబట్టి వేరుసెనగ పంటను కొంతకాలం మార్పు చేయమని చెప్పాలి. దయచేసి వీటిని దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత వరకూ రైతులను ఎడ్యుకేట్ చేయడానికి అధికారులను పంపిస్తారని కోరుతూ ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

డా. జి. కుతూహలమ్మ :– అధ్యక్షా, కరువు జిల్లాలలో చిత్తూరు జిల్లా ఒకటి. నిన్నటి దాకా మనం ఒకటి చెప్పుకున్నాం . ''అసలే కరువు , ఆపై విద్యుత్ బిల్లుల బరువు '' అని. చిత్తూరు జిల్లాలో వాణిజ్య పంటలు చెరకు, వేరుసెనగ. రైతులే కాక రైతు కూలీలు కూడా దీని మీద బ్రతుకుతున్నారు. విత్తనాలు వేసేటప్పుడు, పంట దిగుబడి వచ్చినపుడు, కలుపు తీసేటప్పుడు రైతులతో బాటు రైతు కూలీలు కూడా పని చేస్తూ ఉంటారు కనుక వారికి కూడా ఈ పంటలు బ్రతుకు తెరువుగా ఉన్నాయి. మరి మా చిత్తూరు జిల్లాకు చెందినవారే ముఖ్యమంత్రి గా ఉన్నారు. అందరికీ తెలుసు, ఈ జిల్లాలో పడమటి తాలూకాలలో వేరుసెనగ పంటకు ఎర్రగొంగళి పురుగు పట్టి, పంట నష్టానికి గురైంది. ముఖ్యమంత్రిగారు ఈజిల్లాకు చెందినవారుగా వారికి తెలుసు ఏ విధంగా చర్యలు తీసుకోవాలో, ఏ విధంగా రైతులను ఆదుకోవాలనేది. కాబట్టి వారు దీనిని గమనించి తగు విధంగా స్పందించాలని కోరుతున్నాను.

మరొక విషయం, వ్యవసాయ శాఖా మంత్రి గారు ఈ పంట వేయడానికి రెండు మాసాల ముందు రాయలసీమ రీజినల్ మీటింగు నొకదానిని ఏర్పాటు చేశారు. తిరుపతిలో మేము ప్రజాప్రతినిధులుగా అన్ని జిల్లాలకు సంబంధించిన వారం హాజరయ్యాము. కాని క్యాబినెట్ మీటింగు వల్లనో మరే కారణం వల్లనో మంత్రి గారు రాలేదు.అయినప్పటికీ మేము, రైతులకు సంబంధించిన కొన్ని సలహాలు, సూచనలు చేశాము. ఈ మీటింగును కమిషనరు గారు కన్వీన్ చేశారు. ఇప్పుడు కొన్ని సూచనలు తెలియజేస్తాను.

మొదటిది, వ్యవసాయ శాఖకు సంబంధించి ఇంతకు ముందు ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు ఉండేవారు. వారిని వ్యవసాయ విస్తరణాధికారి అంటారు. ఆ పోస్టులు ఖాళీలుగా ఉన్నందువల్ల ప్రచార కార్యక్రమం గాని, రైతులతో సంబంధం గాని తగ్గిపోతోంది. ఆ విధంగా ఎన్‌లైటెన్ చేయడం తగ్గిపోతోంది. అందువల్ల ఈ విషయమై తగు చర్య తీసుకోవాలి.

అలాగే ఫీల్డ్ ఆఫీసర్సు కొరత ఉంది. డిపార్టుమెంటల్‌గా వారు రైతుకు పొలానికి వెళ్లి ప్రాక్టికల్‌గా చెప్పవలసి ఉంటుంది. అందువల్ల ఆ కొరతను తీర్చి, పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. సభ్యులు ఇంతకు ముందు చెప్పినట్లు విత్తనశుద్ధి లేనందున, ట్రాన్స్‌మిషన్ ఆఫ్ డిసీజెస్ జరుగుతుంది. పంట నష్టం అవుతుంది. అలాగే నేల శుద్ధి కూడా ఉండాలి. నేల కూడా వైరస్ రెసిస్టెంట్‌గా ఉండాలి. లేకపోతే అనుకూల పరిస్థితులు వస్తే మళ్లీ వైరస్ వ్యాపించే అవకాశం ఉంటుంది. సభ్యులు కోరినట్లు ఆ ఏరియాలను సర్వే చేయించి, మందులు స్ప్రే చేయించాలి. ఒక్క నిముషం ఆగినా కూడా కొన్ని కోట్ల రూపాయల నష్టం వస్తుందని చెబుతున్నారు.

అలాగే పంట నష్టపోయిన రైతులకు తదుపరి పంటకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు సప్లయి చేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :– అధ్యక్షా, ఈ వేరుసెనగ పంటకు వచ్చిన తెగులు కంట్రోల్ అవుతుందా కాదా అని రైతాంగం ఎంతో ఆందోళన చెందుతున్నారు. అసలే కరువుతో ఉన్నపుడు, '' మూలిగే నక్క మీద తాటిపండు పడింది '' అన్నట్లు, రైతాంగం పరిస్థితి ఉన్నదీనాడు. గౌరవ ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి గారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారు. ఈనాడు ఒక ఎకరానికి రూ.350 తక్కువ కాకుండా మోనోక్రోటోఫాస్ పట్టే అవకాశం ఉంది. మ.1.10

అందుకని, రైతులు ఎవరికి వారు ఇండివిడ్యువల్‌గా తెచ్చుకోలేరు కాబట్టి ప్రభుత్వమే అందుకు తగిన చర్యలు చేపట్టాలి. మందును వెంటనే స్ప్రే చేయకపోవడంవల్ల డిసీజ్ కంట్రోల్ కాకుండా పోవడానికి వీలుంది. అందుకని ప్రభుత్వం ఈ మందును వెంటనే బల్క్‌లో కొని, పవర్‌ఫుల్‌గా స్ప్రే చేయించడంవల్ల ఇమ్మీడియట్‌గా కంట్రోల్ అయి, రైతాంగానికి లాభం చేకూర్చే పరిస్థితి వుంది. ఇది వాస్తవంగా వున్న పరిస్థితి. ఈసారి కదిరి–3 అనే వెరైటీ వేస్తే ఈ పంటకు సంబంధించి ఈ రకమైన జబ్బులు రావని అగ్రికల్చర్ శాస్త్రజ్ఞులు చెబుతున్న మాట. కాని మనం క్రాప్ సబ్సిడీ ఇచ్చాము అనే పేరుతో వారు ఇచ్చింది ఏది పడితే అది రైతాంగం వేసుకున్నారు, ఇది జరిగింది. ఇంకా నష్టపోకుండా వుండాలంటే ముఖ్యమంత్రిగారు వెంటనే రియాక్ట్ అయి ఈ విషయంలో శ్రద్ధ తీసుకుంటే, కొంత రైతాంగానికి నష్టం ఆగే వీలుంది. వేరుశనగకు సంబంధించి, దానికి వున్న ప్రాధాన్యత ఏమిటంటే, ఆకు మీద వున్న సస్యశ్యామలం పోయిందంటే, కాయ పట్టదు. కాయ పట్టకపోతే రైతుకు అవసరం కూడా లేదు. ప్రజలకు ప్రాణాలను అర్పించే ముఖ్యమంత్రి, పంటలు కాపాడి, రైతాంగాన్ని కాపాడవలసిందిగా తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ వై.శివరామి రెడ్డి : అధ్యక్షా, మా జిల్లా గురించి గౌరవ శాసన సభ్యులందరూ చెప్పినట్లుగా గత 3 సంవత్సరాల నుంచి విపరీతమైన కరువు కాటకాలతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇంచుమించు ప్రతి సంవత్సరం, ఫ్లడ్స్ వస్తున్నాయని, వివిధ ప్రాంతాలకు వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న వాస్తవం అందరికీ తెలిసిందే. కాని మా ప్రాంతం కరువుతో అల్లాడుతున్నప్పటికీ ఇంతవరకు కనీసం మామూలు చర్యలు కూడా చేపట్టడం లేదు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 500 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా వుండడం కూడా ఒక కారణం కావచ్చు. దయచేసి రు.10.00 కోట్లు, రు.20.00 కోట్లను ఖర్చు చేసి హెలికాప్టర్‌ద్వారా మందు స్ప్రే చేయించినట్లయితే మనం రు.1500.00 కోట్ల వరకు వచ్చే నష్టాన్ని అరికట్టుకోగలము. రోజులు గడిచే కొద్దీ ఆలస్యం జరిగి నష్టం తీవ్రతరం అయ్యే అవకాశం వుంది కాబట్టి, వెంటనే, ఈవాళ కాని, రేపు కాని చర్యలు చేపడితే బాగుంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం .తిప్పేస్వామి : అధ్యక్షా, ఈ రోజు చాలా మంది గౌరవ శాసన సభ్యులు వేరుశనగ పంట గురించి, దానికి వచ్చిన జబ్బు గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పారు. నేను మీద్వారా విన్నవించుకుంటున్నాను. చిత్తూరు జిల్లాలో ఈ సారి అన్ని జిల్లాలకంటె తక్కువగా వర్షం పడింది. అంతే కాకుండా పంట కూడా 50 శాతం వేయలేదు. వేసిన పంటకు కూడా ఈ రోజు జబ్బు రావడం, ఆ జబ్బు కూడా ఆల్‌మోస్ట్ 75 శాతం పంటకు తగిలి పూర్తిగా పంట దిగుబడి రాని పరిస్థితి ఏర్పడింది.

మీకు తెలుసు, పోయిన సంవత్సరం, 66 మండలాలకు గాను , 65 మండలాలలో కరువు వుంది. కాని ఈ రోజు వర్షమే లేదు. ఆ తరువాత వేసిన పంట పూర్తిగా పాడైపోతోంది. కాబట్టి వెంటనే చిత్తూరు జిల్లా రైతులకు అందరికన్నా ముందుగా మందు సరఫరా చేయాలి. ఆ విధంగా సప్లయ్ చేసి వేసిన తక్కువ పంటలను కాపాడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రం కాని, మన దేశం కాని, వంట నూనెలలో ఇంకా స్వయం సమృద్ధి సాధించలేదు. వంట నూనెలకు వేరుశనగ అతి ప్రధానమైనది. మన రాష్ట్రంలో మనం పండించే ఆయిల్ సీడ్స్‌లో 80 శాతం స్థానాన్ని గ్రౌండ్ నట్ ఆక్రమిస్తోంది. అటువంటి వేరుశనగ పంట పోయిన సంవత్సరం విపరీతమైన కరువు అనంతపురం జిల్లాలో రావడం వల్ల దాదాపుగా 10.00 లక్షల టన్నుల ఉత్పత్తి పడిపోయింది. అనంతపురం జిల్లాలో వేరుశనగ ఎంత ప్రాధాన్యత సంతరించుకున్నదంటే, దేశంలో ఏ జిల్లాలో, ఏ ఇతర ప్రాంతం కూడా ఇంత ఎక్కువ విస్తీర్ణంలో పంట లేదు. దానికి గల ప్రధానమైన కారణం, వేరుశనగ పంటకు అనంతపురం జిల్లా చాలా అనుకూలంగా వుంటుంది. ఈ రాష్ట్రంలో అతి తక్కువ వర్షపాతం వుండే జిల్లా అనంతపురం జిల్లా.

ఆ వర్షపాతం ఈ వేరుశనగ పంటకు బాగా సూట్ అయింది. వేరుశనగ లక్షణం ఏమిటంటే, విత్తినపుడు తేమ వుండి, దాని తరువాత నెల రోజుల వరకు తక్కువ వర్షపాతం వుంటే ఆ పంట బాగా పండుతుంది. ఎప్పుడైతే పూత వస్తుందో, అప్పుడు వర్షాలు ఎక్కువ రావాలి. ఆ విధంగా రెయిన్ డిస్ట్రిబ్యూషన్ అనంతపురంలో వుండడంవల్ల అక్కడ ఎక్కువగా వేరుశనగ పంట వుంది. ఈనాడు ఏదైతే 'బడ్ నక్రోసిస్' గురించి మనం చెబుతున్నామో, అది ఒక వైరల్ డిసీజ్. దీనికి కంట్రోల్ లేదు. ఈనాడు ప్రివెన్షన్ తప్ప, కంట్రోల్ చేయలేము వైరల్ డిసీజ్‌ని.

త్రిప్స్ అనే ఒక కీటకం ద్వారా వ్యాప్తి చెందుతోంది. మనం కొట్టబోయే 'మోనోక్రోటాఫాస్' ఈ 'త్రిప్స్'ను చంపడానికి పనికి వస్తుందే కాని 'బడ్ నక్రోసిస్'ను కంట్రోల్ చేయడానికి కాదు. బడ్ నక్రోసిస్ ద్వారా పంట నష్టం జరుగుతోంది కాబట్టి దాని బారి నుంచి పంటను రక్షించాలి. బడ్ నక్రోసిస్ మిగతా ఏరియాలకు స్ప్రెడ్ కాకుండా కంట్రోల్ చేయవలసిన అవసరం వుంది. అనంకతపురం కు చెందిన మిగతా శాసన సభ్యులు చెప్పినట్లుగా వీలైనంత త్వరగా 'త్రిప్స్'ను కంట్రోల్ చేయడానికి 'మోనోక్రోటాఫాస్'ను చాలా పెద్దఎత్తున చల్లాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్న మాట్లాడుతున్నపుడు చెప్పడం జరిగింది. ఈ రోజున దాదాపుగా 2.30 లక్షల క్వింటాల్స్ గ్రౌండ్‌నట్ సీడ్స్‌ను రాయలసీమ జిల్లాలకు ఇప్పించినట్లుగా చెప్పడం జరిగింది.

చాలా మంది సభ్యులు చెప్పారు, వాస్తవంగా మన వ్యవసాయ విశ్వవిద్యాలయం దగ్గర కాని, వ్యవశాయ శాఖ దగ్గర కాని కేవలం 10,000 హెక్టార్లకు మాత్రమే సరిపోయే సర్టిఫైడ్ గ్రౌండ్‌నట్ సీడ్ వుంది. అది కేవలం 0.5 శాతం మాత్రమేనని మనవి చేస్తున్నాను. పోయిన సంవత్సరం కరువు వచ్చింది కాబట్టి ఆ కరువులో పంట నాశనం అయిపోతే, విత్తనం లేకపోతే, ఓపెన్ మార్కెట్‌లో ఈ విత్తనాన్ని కొనడం జరిగింది. ఆ విత్తనాన్ని శుద్ధి చేయకపోవడంవల్ల బడ్‌నక్రోసిస్ వచ్చింది. పోయిన సంవత్సరం విపరీతమైన కరువుతో అనంతపురం జిల్లా రైతులందరూ బాధ పడ్డారు. ఈ సంవత్సరం పంట బాగుంది, వర్షాలు బాగా వచ్చాయనుకుంటే, బడ్‌నక్రోసిస్ రావడం జరిగింది. దానిని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నా రిక్వస్ట్ ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు సభకు వచ్చారు. ఆయనకు తెలుసు. ఇంతకు ముందు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చింది కాని, సీడ్స్ ఇచ్చింది కాని వారికి బాగా తెలుసు. రైతాంగానికి

రు.1500.00 కోట్ల మేరకు ంనష్టం జరిగింది. రు.10 నుంచి రు.15.00 కోట్ల మేరకు సహాయానికి వెనుకంజ వేస్తే, రు.1,500.00 కోట్ల నష్టం వస్తుంది. పంట నాశనం అవుతోంది. ముఖ్యమంత్రిగారు ఇమ్మీడియట్‌గా రియాక్ట్ అయి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఛైర్మన్ : అగ్రికల్చర్ మినిస్టర్‌గారు సమాధానం ఇస్తారు. ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు కదా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు : అధ్యక్షా, వర్షాలు ముఖ్యమైన సమస్య. తరచుగా కరువుతో బాధపడే రాయలసీమ ప్రాంతంలో వర్షపాతం తక్కువ. భారతదేశంలోనే అతి తక్కువ వర్షపాతంలో జైసల్‌మెట్ తరువాత స్థానం అనంతపురం జిల్లాదే. అటువంటి జిల్లాలో అతి ప్రధానమైన పంట వేరుశనగ పంట. అక్కడ వున్న భూమి పరిస్థితులు, శీతోష్ణ పరిస్థితుల వల్ల వేరుశనగ పంట అన్నిటి కంటె ఎక్కువ సూటబుల్‌గా వుంటుందని అక్కడ రైతాంగం అంతా భావిస్తూ, దానిని ఎక్కువగా ప్రేమిస్తూ ఆ పంట వేస్తూ వుంటారు. గౌరవ ముఖ్యమంత్రిగారూ, ఈ ప్రభుత్వమూ ముందునుంచీ కూడా అనంతపురం జిల్లా విషయంలో ఒక ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులతో ఆ జిల్లాను ఆదుకోవడానికి అన్ని విధాలుగా కార్యక్రమాలను తీసుకొంటోంది.

మ. 1.20

ఎందుకంటే గత సంవత్సరాలలో అనంతపూర్ జిల్లాలో అత్యధికస్థాయిలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం, క్రాప్ ఇన్సూరెన్స్ గురించి వారికి సహాయం ఇవ్వడానికి ప్రభుత్వ పక్షంగా చేయాల్సినది చేస్తున్నాము. ఆ జిల్లాలో వర్షాభావ పరిస్థితుల్లో తప్ప, వర్షం వచ్చినప్పుడు మంచిగా పంటలు వేసుకోమని సహకారం అందజేస్తున్నాము. పోయిన డ్రౌట్ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద 45 కోట్ల రూపాయలు, క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద రూ.49 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇంకా రెండు మండలాలలో డిస్‌క్రిపెన్సీలు ఉన్నాయి. వాటిని సరిచేయాలి. గతంలో ఎప్పుడూ లేని విధంగా, ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన ఆదేశాలు ఇచ్చి మన రాష్ట్రములోనే కాకుండా ప్రక్కన ఉన్న ఒరిస్సా, మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి వేరుశెనగ విత్తనాలను తెప్పించి అత్యధిక స్థాయిలో వేరుశెనగ విత్తనాలను అందించడం జరిగింది. భగవంతుని దయవల్ల వర్షాలు పడ్డాయి. రైతులు భవిష్యత్తుపై ఆసక్తితో విత్తారు. తరువాత ఆ ***' బడ్ నెక్రోసిస్ '*** వ్యాధి వ్యాపించింది. ఇతర ప్రాంతాలలో అధిక వర్షాల ప్రభావం వల్ల ఫ్లడింగ్ జరిగింది. ఈ రకమైన పిరిస్థితుల్లో వేసిన పంటలకు ***'థిప్స్'*** వల్ల ***' బడ్ నెక్రోసిస్ '*** వ్యాధి వ్యాపించింది. దీని వల్ల సుమారు 1,38,358 ఎకరాలలో వేరుశెనగ పంటకు నష్టం జరుగుతోంది. కర్నూల్లో 25 వేల ఎకరాలకు ఇదే తెగులు రావడం వల్ల నష్టం జరుగుతోందనే సమాచారం ఉంది. గత నెల జూన్ 29వ తేదీన ఈ విషయం మా దృష్టికి వచ్చింది. వెంటనే 30 వ తేదీన మా కమీషనర్ తెలుసుకొని జిల్లాలో ఉన్న టాప్ సైంటిస్టులను, లోకల్ ఎక్స్‌టెన్షన్ సిబ్బందినీ రంగంలోకి దింపి రైతులతో ఇంటరాక్ట్ అయిన తరువాత, రైతులకు తీసుకోవాల్సిన చర్యల గురించి చెప్పడం జరిగింది. కలెక్టర్ కోరినందున ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం నుంచి సైంటిస్టులను పంపించడం జరిగింది. జూన్ చివరి వారములో, జూలై మొదటి వారంలో వేసినటువంటి సోయింగ్సే ఎక్కువగా ఎఫెక్ట్ అయ్యాయి. సభ్యులు శ్రీ దివాకరరెడ్డి గారు చెప్పినట్లు, నల్ల నేలల్లో కంటే, ఎర్ర నేలల్లోనే ఎక్కువగా వేసిన వేరుశనగ పంటని తెగులు ఆశించింది. అందులో జె.ఎల్. 24 వెరైటీకి ఎక్కువగా ఆశించింది. టి.ఎన్.వి. 2 కి కొద్దిమేర ఈ తెగులు ఆశించింది. గౌరవ సభ్యులు శ్రీ దివాకరరెడ్డి, వెంకటరాముడు గారు, పార్థసారధి గారు, రఘునాథరెడ్డి గారు, నారాయణరెడ్డి గారు, శారదాంబగారు, సాయినాథరెడ్డి గారు, చిన్నారెడ్డి గార్లు చాలా విషయాలు చెప్పారు. గౌరవ సభ్యులు చాలా ఆందోళన వ్యక్తం చేశారు. మాకు వచ్చిన తాజా సమాచారం ప్రకారం ఎక్కడైతే పంట ఎఫెక్టు అయ్యిందో, ఆ ప్రాంతాలలో కర పత్రాలను పంచి ఫలానా, ఫలానా విధాలుగా మందులు కొట్టండని సమాచారం రైతులకు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ అన్న విషయాన్ని ముందే గ్రహించి యాక్షన్‌లోకి ముందే వెళ్లాము. రాష్ట్రములోని ఇతర

ప్రాంతాలలో పెసర పంటకి కొమ్ముపురుగు పట్టినప్పుడు, కమీషనర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రత్యేకముగా ఒక టెలీఫోన్ పెట్టించి, కంట్రోలింగ్ పాయింట్ పెట్టి, ఇటువంటి సమాచారం అందిన వెంటనే యాక్షన్ తీసుకొనే విధంగా ఉద్యోగులను, సైంటిస్టులను, సమాయత్తం చేయడానికి ప్రయత్నం చేశాము. ఇప్పుడూ అదే మాదిరిగా అనంతపూరు జిల్లాలో, 154 స్క్వాడ్‌లను ఫామ్ చేయడం జరిగింది. 136 వాహనాలలో ఈ సంబంధిత కరపత్రాలను తీసుకొనివెళ్లి అక్కడి రైతులందరికీ తెలియజేసి వివిధ మందులను కొట్టమని చెప్పడం జరిగింది. ఒకేసారి పురుగుల మందు కొడితే ఉపయోగం ఎక్కువగా ఉంటుందని ప్రచారం చేయడం జరుగుతోంది. జిల్లాలో 25వేల లీటర్ల ' మోనో క్రోటోఫాస్ ' అవేలబిలిటీ ఉంది. పెస్టిసైడ్స్ ఒక లక్ష లీటర్లు, ఇతర పెస్టిసైడ్స్ కూడా అక్కడ సప్లయి చేశాము. ఇప్పుడక్కడ పవర్ స్ప్రేయర్ల కొరత ఉందని కలెక్టర్ ద్వారా తెలిసింది. వెంటనే 50 పవర్ స్ప్రేయర్లు పంపించడం జరిగింది. ఈ రోజు మరో 150 వెళుతున్నాయి.
మరో వంద స్ప్రేయర్లు రేపు పంపిస్తాము. మూడు వందల స్ప్రేయర్లు అక్కడ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా రైతులకు అందజేసే కార్యక్రమం జరుగబోతోంది. మాకు వచ్చిన సమాచారం ప్రకారం అనంతపూర్ జిల్లాలో దాదాపు 63 మండలాలు ఎఫెక్ట్‌అయ్యాయి. అందులో కొన్ని 5% , 4% , 3%, వి ఉన్నాయి. రామగిరి మండలం కనగాల పల్లి గ్రామంలో 37శాతం, అనంతపూరులో 20%, మదిగుబ్బ లో 25 నుండి 30 శాతం వరకు, నల్లమడ లో 45%, ఎన్.పి. కుంటలో 35% అని రిపోర్టు వచ్చింది. మిగిలిన వాటిలొ 5,6,7,12 శాతమని సమాచారం వచ్చింది.

ఆయా ప్రాంతంలో ఏరియల్ స్ప్రే చేయాలని అన్నారు. అది సాధ్యం కాదు. ఇప్పటికే చాలా మంది మందులను స్ప్రే చేసుకొని ఉన్నారు. కొంత మంది రైతులు అందజేసిన సూచనల ప్రకారం మందులు వాడక పోవడం వల్ల రైతులకు ఎక్కువగా నష్టం వచ్చిన మాట వాస్తవం. కొన్ని కొన్ని చోట్ల వేరు వేరుగా పాకెట్స్ ఉన్న పరిస్థితుల్లో ఏరియల్ స్ప్రే చేయడమన్నది అంత సులభం కాదు. దీనికి ఉపయోగించాల్సిన కెమికల్స్‌ని సపరేట్‌గా తయారుచేయాల్సి ఉంటుంది. హెలీక్యాప్టర్ ప్రొక్యూర్ చేయాల్సిన అవసరం ఉంటుంది. దానికి కొన్ని ప్రొసీజర్స్ ఉన్నాయి. ఆ ప్రొసీజర్సు ప్రకారం వెళ్లి చేస్తే కాలయాపన జరిగే పరిస్థితి ఉంటుంది. ఈ జిల్లాలో వర్షాభావం వల్ల, రైతులు ఆయా మందులు కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉన్నారని సభ్యులు చెప్పారు. ప్రభుత్వం వీరికి ఇవ్వగల్గిన సహాయాన్ని మందుల రూపంలో ఇస్తుంది. దానిని ఉపయోగించుకొని రైతులు మందులు వాడాల్సిన అవసరం ఉంది. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ద్వారా ఒక హెక్టారుకి ఒక లీటరు ' మోనో క్రోటోఫాస్ ' అందజేయడం జరుగుతుంది. ఆ విధంగా ఆ కెమికల్స్‌ని ఉపయోగించి దానిని నివారించవచ్చు.
మ. 1.30

రెండో విషయం . ఇందాక గౌరవ సభ్యులు , ముఖ్యంగా రఘువీరారెడ్డిగారు చెప్పారు. తమిళనాడులో 1600 కె.జి.ల దిగుబడి వుంది అన్నారు. మనకు ఎకరానికి 630 కె.జిలు మాత్రమే వుంది. అది వాస్తవమే. మేము కూడా దీనిని ఏ విధంగా పెంచాలన్న ఆలోచన చేస్తున్నాము. మన రాష్ట్రంలో వరి పంట తరువాత, వేరుశెనగ పంటే అత్యంత ప్రాధాన్యం కలిగిన పంట. భారతదేశం వేరుశెనగ పంటలో ప్రపంచంలోనే ఒకటవ స్థానంలో వుందని అంగీకరిస్తున్నాము. దాదాపు రెండు లక్షల హెక్టార్ల విస్తీర్ణం లో ఈ పంట వుంది. భారతదేశంలో గుజరాత్ తరువాత విస్తారంలో వచ్చినప్పుడు మన రాష్ట్రం 2 వ స్థానంలో వుంది. ప్రొడక్షనులో మూడవ స్థానంలో వున్నాము. ప్రొడక్టవిటీలో 9 వ స్థానంలో వున్నాము. మన రాష్ట్రంలో ఎకరానికి 630 కె.జి.లు మాత్రమే మనం పండిస్తున్నాము. దానిని బాగా పెంచవలసిన అవసరం వుంది. దానికి రైతులు కూడా కొన్ని కార్యక్రమాలను చేయవలసి వుంది. ప్రత్యేకించి పంట ఉత్పాదతకతను పెంచడానికి , ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ఏ నాడో రాయల కాలంలో గానీ, అంతకు ముందుగానీ త్రవ్విన చెరువులు వున్నాయి. ఆ చెరువులను, కుంటలను పూడికలను తీయడానికి మన గౌరవ ముఖ్యమంత్రి గారు 'నీరు మీరు ' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. చెరువులలో పూడుకు పోయిన మట్టిని తీసి, దానిని చేలలోకి తోలుకున్నట్లయితే, అది చేలకు ఎరువుగా ఉపయోగపడుతుంది. దీనిమూలంగా చేలలో నీరు ఎక్కువగా నిలువ వుండి, ఆయకట్టు క్రింద వున్న భూములకు నీరు తగినంతగా లభించి పంట ఉత్పాదకత పెరగడానికి అవకాశం వుంటుంది.

అలాగే వాటర్ షెడ్స్ కార్యక్రమాన్ని తీసుకున్నట్లయితే, అనంతపురం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకున్నారు. లోపరహితంగా, నాణ్యతతో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లయితే అందరికీ ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. మరొక విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను. ' డ్రాట్ ' సందర్భంలో గౌరవ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ గారిని, అలాగే ఎస్పిబికె సత్యనారాయణ గారిని నేను కలవడం జరిగింది. అప్పుడు వారితో బాటు అనంతపురం జిల్లాను సందర్శించాను. అక్కడ మిగతా జిల్లాలకు భిన్నంగా 20, 30, 40 ఎకరాల భూములకు గట్టు అనేది లేకుండా చేలు వున్నాయి. దాని వల్ల వర్షాలు పడినప్పుడు భూమి పైన లేయర్ , అంటే టాప్ లేయర్ పోయి, వాగులలోకి చేలలోని మట్టి అంతా పోయే పరిస్థితి వుంది. భూమి పైన లేయర్‌లో వుండే సారమంతా కొట్టుకు పోతున్నది. అందువల్ల అక్కడ భూములలో ఉత్పాదకత తగ్గే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. కనుక గౌరవ సభ్యులకు మీ ద్వారా అప్పీలు చేసేదేమంటే, వీలైనంత వరకూ గట్లు కట్టించవలసిందిగా కోరుతున్నాను. అందుమూలంగా చేలలో తేమ ఎక్కువ కాలం వుండి పంటలకు నీరు లభించి ఉత్పాదకత బాగుంటుంది. ఎక్కువ ప్రొడక్షను వస్తుంది. అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకుగాను ఇన్‌టిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్‌ని కూడా అమలు చేయవలసి వుంది. ఈ ప్రభుత్వం వ్యక్తిగతంగా ఈ విషయమై మానిటరింగ్ చేస్తున్నది. ఏ పరిస్థితులలోనూ పంటలకు నష్టం రాకుండా చూడటానికి కావలసిన కార్యక్రమాలను చేపడుతున్నది. రైతులు పేదవారై, పురుగు మందులను కొనుక్కోలేని స్థితిలో వుంటే అటువంటి వారికి అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీల ద్వారా కెమికల్స్, పెస్టిసైడ్స్‌ను అందించేటటువంటి కార్యక్రమాన్ని కూడా మేము చేస్తున్నాము. ఒక హెక్టారు భూమికి లీటరు మోనోక్రోటాన్‌ను వారికి అందించడం జరుగుతుంది. దీనిని సైమల్‌టేనియస్‌గా జరిపితే తప్పనిసరిగా మనకు పంటలలో లీస్ట్ డ్యామేజ్ జరిగి అతి తక్కువ ఉత్పత్తి నష్టం వస్తుందనీ, మంచి పంటను పండించుకోగలుగుతామనీ తెలియజేస్తున్నాను. వేరుశెనగ పంటల విషయంలో కొన్ని చోట్ల, కొన్ని సందర్భాలలో రెడ్ క్యాటర్ పిల్లర్ పంటకు నష్టాన్ని కలుగ చేసినా, అది యిప్పుడు ప్యూపా స్టేజ్‌లోకి వెళ్లిపోయింది. పంట ఇక సేఫ్‌గా వుంటుదని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డిః- అధ్యక్షా, మంత్రిగారు చాలా చాలా డీటేల్డ్‌గా సమాచారం చెప్పారు. వారు తాము చెప్పబోయే సమాచారాన్ని మాకు 12 గంటలకు యిక్కడ సప్లయ్ చేశారు. ఉదయం మేము మంత్రిగారిని పంట నష్టం 40 శాతం పెరిగిందా అని అడిగినపుడు నష్టం 8 నుంచి 10 శాతం వుందని చెప్పారు. ఇప్పుడు సమయం 1.30. వారు సమాధానంలో 20 శాతం పంట నష్టం జరిగిందని చెప్పారు. అంటే ఏవిధంగా పంటలకు నష్టం జరుగుతోందన్న విషయాన్ని తమరు ఒకసారి ఆలోచించాలి . కనుక మంత్రి గారు మాకు సమాధానం ఒకే మాటలో చెప్పాలి. క్రాప్స్‌కు ఇన్‌పుట్ సిబ్సిడీ యిస్తారా? లేక అప్పు యిస్తారా? లేకపోతే రూ. 100 కోట్లో, 200 కోట్లో నష్టపరిహారం యిస్తారా? లేదా రూ. 15 కోట్లో,రూ. 20 కోట్లో ఖర్చు పెట్టి మీరు పంటను కాపాడి, రైతులను ఆదుకుంటారా అని అడుగుతున్నాను. ఈరోజు పంటలను కాపాడాలంటే మందులను స్ప్రే చేయవలసి వుంది. అది కూడా రైతు భుజానికి సంచీని తగిలించుకుని స్ప్రే చేయడం సాధ్యమయ్యేది కాదు. ఏరియల్ స్ప్రేను చేసి పంటలను కాపాడాలి. ఈ విషయమై మేము అడగుతూ వుంటే అధికారులంతా అభ్యంతరాలు చెపుతున్నారు. వీలు కాదంటున్నారు. మా ఆశయం ఒక్కటే, యిప్పుడీ పంటలను పీడిస్తున్న వ్యాధి క్యాన్సర్ లాంటిది. దానిని వదిలించాలంటే ఏరియల్ స్ప్రే చేయాలి. మీరు రైతులను ఆదుకోవడానికి ఏదో రూ. 250, 350 ఖరీదు చేసే స్ప్రేలను అనంతపురం జిల్లాకు పంపించామన్నారు. ఆవిధంగా ఈ మందును రైతు స్ప్రే చేయగలిగే పరిస్థితిలేదు. కనుక సర్కారు ప్రాంతాల నుంచి ట్రాక్టర్ మౌన్టెడ్ మెషనరీ తెప్పించి ఆ స్ప్రేయర్స్‌తో మందు కొట్టించాలి. అంతే తప్ప మనిషి స్ప్రే చేయగలిగే స్థితిలేదు. మంత్రిగారు మరొక మాటన్నారు. రైతులు పేదవారై తాము మందులు కొనలేని పరిస్థితిలో వుంటే వారికి ఒక లీటరు మందును సరఫరా చేస్తామన్నారు. నేను ఈ మాటలు చెపుతున్నందుకు నన్ను క్షమించాలి, అయినా చెప్పక తప్పదు. మీరు యిచ్చే ఆ లీటరు మందుతో రైతు తన పంటను రక్షించుకోలేడుగానీ, తన ప్రాణాన్ని తీసుకోవడానికి మాత్రం అది ఉపయోగపడుతుంది. నేను మొదటే చెప్పాను. గత మూడు సంవత్సరాలుగా కరువు వున్నందువల్ల పంటలను వేసుకునేందుకు రైతు తన భార్య మెడలోని మంగళ సూత్రాలను అమ్ముకునో,

కుదువ పెట్టుకునో డబ్బును తెచ్చుకున్నాడు. పంటలను వేసుకున్నాడు. వ్యవసాయం చేశాడు. ఇప్పుడు మళ్లీ అతను రూ. 350 ఎప్పుడు , ఎక్కడ నుండి తెచ్చుకుంటాడు? కనుక ఆ పరిస్థితి లేదు. మీరే మందులను కొని స్ప్రే చేయించండి అందుకుగాను మీరు రూ. 100, రూ.150 కోట్లు నష్టపరిహారంగా యిస్తారో , ఇన్స్యూరెన్స్‌లు యిస్తామని చెపుతారో మాకు తెలియదు. రైతులకు పట్టెడన్నం పెట్టినవారవుతారు. కనుక రూ.15 కోట్లో, రూ. 20 కోట్లో మీరు ఆలస్యం చేయకుండా వెంటనే వినియోగించి, పంటలను రక్షిస్తే, మనం అనుకుంటున్నట్లుగా రూ.1500 కోట్లు కాకపోయినా రూ.400 లేక రూ. 500 కోట్లయినా ఈ పంటద్వారా చేతికి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి గారు ఈ విషయమై స్పందించాలి. ఈ ప్రశ్నకు క్లారిఫికేషన్సు ఏమీ లేవు కనుక తమరు చేస్తారా లేదా అన్నది ఒకే మాటలో సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.
మ.1.40

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మంత్రిగారు ఇంతకుమునుపే వివరాలు అన్నీ చెప్పారు. ఆ వివరాలలోకి నేను పోవడం లేదు. ఈ డిసీజ్‌ను వెంటనే కంట్రోల్ చేయవలసిన అవసరం వున్నది. 25 రోజులు ఈ వ్యాధి నుంచి కాపాడుకోగల్గితే వస్తాయి. లేకపోతే పంటలు చాలా ఫాస్టుగా పోయే అవకాశం వున్నది. దీనికి మెనోక్రోటోఫాస్‌ని వాడాల్సిన అవసరం వుంది. ఒక ఎకరానికి 250 రూపాయల టిన్ కావాలి నీమ్ ఆయిల్ కొంత కలపాలి. ఈ రెండు కలిపితే హెక్టార్‌కు 300 రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం వుంది. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడినా కొంతవరకు పంటలు బాగా వచ్చే పరిస్థితి వచ్చినప్పుడు కడపటి రోజుల్లో ఈ యొక్క కడపటి రోజుల్లో ఈ డిసీజ్ వచ్చింది. దీనిని ఏ విధంగా అయినా కంట్రోల్ చేయవలసిన అవసరం ఉన్నది. ఎప్పుడు వేరుశనగ పంట వేస్తే ఇలాంటి డిసీజ్ వచ్చే అవకాశం ఉన్నది రైతాంగంలో మార్పు రావాలి. నిన్న అనంతపూర్ జిల్లాకు సంబంధించిన ఎంఎల్‌ఏలు అందరూ వచ్చి నాకు చెప్పారు. మేము మోటివేటివ్ చేస్తామని, రైతుల్లో చైతన్యం తీసుకొనివస్తే , రాబోయే రోజుల్లో చేయకపోతే ఎప్పటికైనా ఇది తప్పదని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. చాలామంది రైతులు మందులు చల్లుతున్నారు మధ్యలో ఒకరో ఇద్దరో రైతులు మందులు చల్లకపోతే అక్కడ నుంచి వైరస్ చాలా ఫాస్టుగా పిక్అప్ అవుతోంది. చల్లిన తరువాత కూడా మళ్లీ ఇబ్బంది పడే పరిస్థితికి రైతులు వస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని డిపార్టుమెంటుని యాక్టివేటు చేశాము. ఇక్కడే సెక్రటరీగారు, కమీషన్‌గారు ఉన్నారు ,ఈ రోజు సాయంత్రం నుంచో రేపు మార్నింగ్ నుంచో అన్నీ మండల హెడ్‌క్వార్టర్సులో ఈ మందు పెట్టుకొని పట్టాదారు పాస్ బుక్ తీసుకొని వచ్చిన వారికి డిస్ట్రిబ్యూట్ చేయవలసిందిగా చాలా స్పష్టంగా ఆదేశిస్తున్నాను. వీలైతే ఏరియల్ స్ప్రే చేయమన్నారు నేను అది కూడా ఎగ్జామిన్ చేశాను. ఏరియల్ స్ప్రే చేయాలంటే రెండు, మూడు ఇబ్బందులు ఉన్నాయి. పైనుంచి స్ప్రే చేస్తారు కాబట్టి పవర్‌ఫుల్‌గా మెడిసిన్ తయారు చేయచేయవలసిన అవసరం ఉన్నది. ఈ మెడిసిన్ ఉపయోగించాలంటే స్పెషల్ ఆర్డర్ ఇస్తే 5,6 రోజులు పడుతుంది. ఈ 5,6 రోజుల్లో మొత్తం పంట నష్టపోయే అవకాశం ఉన్నది. ఎలిక్ట్రికల్ పోల్సు, పెద్ద చెట్లు ఉంటే మందు క్రిందికి దిగే పరిస్థితి రాదు. రఫ్‌గా 4,5 వేల హెక్లార్లకి ఒక ఎయిర్ స్ట్రిప్ తయారు చేయాలి. అది తయారు చేస్తే తప్ప మందు చల్లే పరిస్థితి లేదు. దూరం నుంచి పోతే వీళ్లకి ఫ్యూయల్ ఇబ్బందులు వస్తాయి. దానిని మనం మొబిలైజ్ చేయలేకపోతున్నాము. బెంగుళూరు, ఆంధ్రలో కాని మౌంటెడ్ స్ప్రేయర్సు ఎన్ని ఉంటే అన్నీ తెప్పించమని నేను డిపార్టుమెంటుకు ఆదేశాలు ఇస్తున్నాను. అవి అన్నీ కూడా వార్‌ఫుటింగ్‌లో తెప్పించమంటున్నాము. రైతుల దగ్గర ఉన్న స్ప్రేయర్స్ అన్నీ జిల్లాల నుంచి మొబలైజ్ చేస్తున్నాము. ఆ ప్రాంతాలలో డిపార్టుమెంటు వారే మందు చల్లుతారు అంటే కొన్ని ఇబ్బందులు వస్తాయి. మందు ఉచితంగా సప్లయి చేయిస్తున్నాను. మేము ఈ రో జు సాయంత్రం నుంచే పని ప్రార ంభిస్తాము. కావాలంటే ప్రతిరోజు అసెంబ్లీలో మంత్రిగారిని స్టేటుమెంటు ఇవ్వమంటాను. రోజు సమాచారం తెప్పిస్తాను. చేతికి వచ్చిన పంటను కాపాడుకోవడం మనందరి బాధ్యత తప్పకుండా కాపాడడం కోసం ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకొంటామని తెలియచేస్తున్నాను. ఆ ప్రాంతానికి సంబంధించిన ఎంఎల్‌ఏలు అందరు కూడా సమాచారం తెప్పించండి, నేను డిపార్టుమెంటు నుంచి తెప్పిస్తాను. 4,5 రోజుల్లో మొత్తం స్ప్రే ద్వారా మందు చల్లించే కార్యక్రమ పూర్తి చేస్తామని మీకు తెలియచేస్తున్నాను. సర్వశక్తులు వడ్డి పంటను కాపాడుకోడానికి ప్రయత్నం చేస్తాను ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ ఇవ్వవలసిందిగా మీ అందరికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఫ్రీగా సరఫరా చేస్తామన్నారు. దానికి థ్యాంక్స్. ప్రభుత్వం ఫ్రీగా మందు ఇచ్చినా రైతులు ఉపయోగించుకొనే పరిస్థితిలో ఉన్నారా లేదా అన్న ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది. భుజానికి కట్టుకొని చేసేటటువంటి స్ప్రేయర్సు చాలా తక్కువ ఉన్నాయి. కొన్ని వేల స్ప్రేలు తెప్పించినా వెంటనే ఉపయోగ పడే పరిస్థితి ఉండదు కాబట్టి సర్కారు ఏరియా మిగతా ప్రాంతాలకు పంపించి ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేలు తెప్పించి రైతులకు ఫ్రీగా సరఫరా చేయాలి. మరి వాటికి కూడా డబ్బు అంటే అది జరిగేది కాదు. రైతులు డబ్బులు ఇచ్చుకొనే పరిస్థితిలో లేరు. రాష్ట్రంలో ఉన్నటువంటివి స్ప్రేలు తెప్పించి ఫ్రీగా స్ప్రే చేయించే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు: అధ్యక్షా, దివాకరరెడ్డిగారు సరిగా అర్ధం చేసుకోలేదు. రాష్ట్రంలో ఉన్నటువంటి ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్సు అన్నీ తెప్పించమని స్పష్టంగా ఆదేశిస్తున్నాను. ఒక ప్రక్క బెంగుళూరు నుంచి స్ప్రేయర్సు తెప్పిస్తున్నాను. ఆ స్ప్రేయర్సు వస్తాయని చెప్పి వెయిట్ చేస్తే మాత్రం మొత్తం నష్టపోతాము. మనుషులు మోసుకుపోయే స్ప్రేస్ అన్నీ మొబలైజ్ చేస్తున్నాము. వార్‌ఫుటింగ్‌లో అన్నీ ప్రాంతాలలో మందు చల్లడానికి ప్రయత్నం చేస్తున్నాను . నేను అయితే చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. వ్యవసాయ శాఖ మంత్రి సమచారం తెప్పించి మీ ముందర పెడతారు. ఏమన్నా సమాచారం వుంటే చెప్పండి అక్కడ పరిస్థితులు కాపాడడానికి అన్నీ ప్రయత్నాలు కూడా చేస్తున్నామని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. ఏ మాత్రం ప్రయత్న లోపం ఉండదు . ఇంకా పద్దతులు ఉంటే చెప్పండి ఆ విధంగా చేస్తామని మీకు తెలియచేస్తున్నాను.

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు

రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాలలో అక్షరాస్యతను మరియు
విద్యావకాశాలను మెరుగు పరచుట గురించి

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:అధ్యక్షా, నిన్న ఇంటర్‌నేషనల్ వరల్డు లిట్రసీ డే ఆ సందర్భంగా నిన్న మీటింగ్ పెట్టుకొన్నాము. అసెంబ్లీ జరుగుతోంది కాబట్టి ప్రపంచ అక్షరాశ్యత దినోత్స వ సందర్భంగా హౌస్‌లో చెప్పకుండా అనౌన్సు చేస్తే బాగుండదని ఉద్దేశ్యంతోటి ఈ రోజు కొన్ని నిర్ణయాలు చేసుకొని రేపు అసెంబ్లీలో అనౌన్సు చేస్తాను అని చెప్పాను . దాని ప్రకారం ఈ స్టేటుమెంటు మీ ముందర పెడుతున్నానని నేను మీకు తెలియచేస్తున్నాను. ఈ రో జు ప్రపంచం మొత్తం చూస్తే చదువుకు ప్రాధాన్యత ఇస్తున్న సమాజం అన్ని విధాల అభివృద్ది అయ్యే అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో నాలెడ్జి కోసం చదువు కోసం ఎనలేని ప్రాధాన్యత ఉన్నది. సెల్ఫ్ రెస్పెక్టు కాపాడడం కోసం, డిగ్నిటీ, సెల్ఫ్ కాన్ఫిడెన్సు, సివిక్‌సెన్సు వాల్యుస్ కూడిన పార్టిస్పేట్ డెమాక్రసీలో ఇలాంటివి చాలా అవసరం అని మీకు తెలియచేస్తున్నాను. ఈ రోజు నాలెడ్జి సొసైటీకి 21 సెంచరీలో ఎంతో ప్రాధాన్యత ఉన్నది. 1991 సెన్‌సెస్ ప్రకారం లిట్రసీ 44 శాతం ఉంటే 1997లో శాంపుల్ సర్వే చేస్తే 54 శాతానికి వచ్చింది. దానిని 95 శాతం చేయాలనే ఆలోచన ఉన్నదని మీకు తెలియచేస్తున్నాను. 5 సంవత్సరాలు నుంచి 14

సంవత్సరాల వరకు కంపల్సరిగా స్కూలుకు పంపించడం, ఈ రోజు రాష్ట్రంలో ఆ వయస్సులో ఉన్న పిల్లలు కోటి 75 లక్షల మంది పిల్లలు ఉన్నారు. అందులో కోటి 35 లక్ష ల మంది స్కూలుకు వెళ్లే పరిస్థితిలో ఉన్నారు. 40 లక్షల మంది పిల్లలు స్కూలు నెట్‌లో బయట ఉన్నారు. ఇటీవల చదువుకుందాం రా అనే కార్యక్రమం పెట్టి 7 లక్షల మంది పిల్లలను మళ్లీ స్కూలుకు తీసుకొచ్చాము.
మ.1.50

అయినప్పటికీ సుమారు 33 లక్షలమందిని ఈనాడు స్కూల్‌కు తీసుకురావలసిన అవసరం ఉన్నది. 15 – 30 సంవత్సరాల మధ్య వయస్కులలో సుమారు ఒక కోటిమంది చదువురాని వారు ఉన్నారు. వారి మీద శ్రద్ధ తీసుకోవాలి. 2 – 14 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలను స్కూల్స్‌కు పంపాలని, 15 – 30 సంవత్సరాల మధ్య వయసున్నవారికి వయోజన విద్య ద్వారా విద్య ఇప్పించాలని చూస్తున్నాము. దీనిపై ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకుపోతున్నాము. ఈరోజు రాష్ట్రంలో 80,000 మంది టీచర్స్‌ను గడచిన నాలుగు సంవత్సరాలుగా రిక్రూట్‌చేశాము. 34,200 మంది విద్యా వాలంటీర్లను అపాయింట్‌చేశాము. 100, 200 పాప్యులేషన్ ఉన్న చోట కూడా ' మాబడి ' కార్యక్రమంపెట్టి పిల్లలందరినీ స్కూల్‌కు పంపిస్తున్నాము. 313 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఇప్పుడు రన్‌చేస్తున్నాము. ముందుకుపోవాలనే ఉద్దేశ్యంతో భారీయెత్తున మరికొన్ని స్కూల్స్ తీసుకున్నాము. 100 లేక 200 జనాభా ఉండి ఒక కిలోమీటరు దూరంలో స్కూలు లేకపోతే అలాంటిచోట స్కూల్ శాంక్షన్ చేస్తున్నాము. ఆవిధంగా రాష్ట్రంలో 7,350 స్కూల్స్ శాంక్షన్ చేశాము. సుమారు 200 మండలాల్లో లిటరసీ రేటు తక్కువగా ఉంది. అవి తీసుకున్నాము. అటువంటి చోట్ల ఎక్కువ స్కూల్స్ ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యంతో 7,351 ప్రైమరీ స్కూల్స్ శాంక్షన్ చేస్తున్నాము. శ్రీకాకుళంలో 486, విజయనగరంలో 339, విశాఖపట్నంలో 1546, ఈస్ట్‌గోదావరిలో 215, వెస్ట్‌గోదావరిలో 105, కృష్ణాలో 14, గుంటూరులో 38, ప్రకాశంలో 94, నెల్లూరులో 99, చిత్తూరులో 759, కడపలో 385, అనంతపూర్‌లో 170, కర్నూలులో 23, మహబూబ్‌నగర్‌లో 306, రంగారెడ్డిలో 150, మెదక్‌లో 98, నిజామాబాద్‌లో 125, ఆదిలాబాద్‌లో 362, కరీంనగర్‌లో 240, వరంగల్‌లో 503, ఖమ్మంలో 696, నల్గొండలో 598, మొత్తం కలిపి 7351 ప్రైమరీ స్కూల్స్ కొరకు ప్రయత్నం చేస్తున్నాము.

5వ తరగతివరకు చదుకున్నవారు పాఠశాల దూరంగా ఉండటంవల్ల 6వ తరగతికి పోవటంలేదు. ఇటువంటి వారి కోసం ఒక ప్రోగ్రామ్ తీసుకున్నాము. ఎక్కడైతే ప్రైమరీ పాఠశాలలు ఉన్నాయో అవి అప్పర్ ప్రైమరీ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని సంకల్పించాము. సుమారు 4,352 అప్పర్ ప్రైమరి స్కూల్స్‌ను ఈ సం వత్సరమే స్టార్ట్ చేస్తున్నాము. శ్రీకాకుళంలో 65, విజయనగరంలో 283, విశాఖపట్నంలో 370, ఈస్ట్‌గోదావరిలో 65, గుంటూరులో 109, ప్రకాశంలో 152, చిత్తూరులో 22, అనంతపూర్‌లో 44, కర్నూలులో 218, మహబూబ్‌నగర్‌లో 762, రంగారెడ్డిలో 174, మెదక్‌లో 522, నిజామాబాద్‌లో 261, ఆదిలాబాద్‌లో 522, కరీంనగర్‌లో 348, వరంగల్‌లో 152, ఖమ్మంలో 174, నల్గొండలో 109, మొత్తం కలిపి రాష్ట్రంలో 4,352 అప్పర్ ప్రైమరి స్కూల్స్‌ను ఈ సంవత్సరం మనం స్టార్ట్ చేస్తున్నాము. 1985 నుండి 1995 వరకు హైస్కూల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వకుండా వారినే అందుకు కావాలసిన డబ్బులు సమకూర్చుకుని వాడుకోమన్నాము, 5 సంవత్సరాల తరువాత స్కూల్ అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పాము. కాని అప్‌గ్రేడ్ చేయలేదు. హెడ్ మాస్టర్స్, టీచర్స్ లేకుండా, కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా 1648 హైస్కూల్స్ క్వాలిటీ లేకుండా దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఆ 1648 స్కూల్స్‌ను గవర్నమెంట్ టేకప్ చేసి, గ్రాంట్ ఇచ్చి అప్‌గ్రేడ్ చేస్తున్నాము. ఇందుకు రూ.10.50 కోట్లు ఖర్చవుతుంది. అంతేకాకుండా 40 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను శాంక్షన్ చేశాము. శ్రీకాకుళంలో 4, విజయనగరంలో 4, ప్రకాశంలో 1, విశాఖపట్నంలో 1, చిత్తూరులో 4, అనంతపూర్‌లో 4, కర్నూలులో 1, ఆదిలాబాద్‌లో 4, మహబూబ్‌నగర్‌లో 4, మెదక్‌లో 1, నిజామాబాద్‌లో 2, కరీంనగర్‌లో 2, వరంగల్‌లో 2, నల్గొండలో 2, రంగారెడ్డిలో 1, ఖమ్మంలో 1, మొత్తం 40 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఈ సంవత్సరం ప్రారంభించాలనుకుంటున్నాము. ఇందుకు రూ.100 కోట్లు ఖర్చవుతుంది. ఈవిధంగా ప్రయత్నం చేస్తున్నాము.

2005 సంవత్సరానికల్లా టోటల్ లిటరసీ సాధించాలని ఒక కార్యక్రమం ఈరోజు పెట్టుకున్నాము. అన్ని మార్గాలలో ఏవిధంగా ముందుకుపోవాలో ఆలోచిస్తున్నాము. లిటరసీ మెషిన్ ఒకటి కాన్స్టిట్యూట్ చేసుకున్నాము. దానికి ఈరోజో, రేపో పేరు ఫైనలైజ్ చేస్తాము. అక్టోబర్ 2 నాడు, గాంధీ జయంతి నాడు ఈ లిటరసీ మెషిన్‌ను ప్రారంభిస్తాము. మూడు నెలల్లో 15 – 30 సంవత్సరాల మధ్య వయసున్నవారిని, ముఖ్యంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల వారందరినీ ప్రోత్సహించే విధంగా, చదివించే కార్యక్రమం ఒకటి తీసుకుంటున్నాము. నెలనెలా మానిటర్ చేస్తాము.

మ.2.00

ఇటీవల వెస్ట్ గోదావరిలో ఒక ఎక్స్‌పరిమెంట్ చేశారు, చాలా బ్రహ్మాండంగా చేశారు, 36వేల మంది మహిళలకు చదువు చెప్పాలనే కార్యక్రమాన్ని పెట్టుకుని మూడు నెలల్లో కంప్లీట్ చేయగలిగారు. 29వేల మంది చదవడం, వ్రాయడం నేర్చుకోగలిగారు. ఇక్కడ ఖర్చు జరిగింది కూడా ఏమీ లేదు. రూ.10 నుంచి రూ. 12 పుస్తకాలకు మాత్రమే ఖర్చు చేశారు. వేరే ఖర్చు ఏమీ లేదు . అక్కడ వుండే చదువుకున్న మహిళలే పదిమందికి చదువు చెప్పించి, ఆవిధంగా బ్రహ్మాండంగా జరిపారు. మూడు నెలల్లో 60 లక్షల మందికి చదువు చెప్పాలనే టార్గెట్ పెట్టుకుని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుగాని, సిఎంఇవై గ్రూపులు గాని , ఇతర గ్రూపులలో వున్న వారిని 60 లక్షల మందిని లిటరేట్స్ చేయడానికి ఈకార్యక్రమం పెట్టడం జరిగింది . అదేమాదిరిగా వచ్చే సంక్రాంతిని ''అక్షర సంక్రాంతి'' గా జరుపుకోవాలని, అంత లోపల ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని చెప్పి ముందుకు పోతున్నాం . రిసోర్సెస్ ఏవైతే వున్నాయో వాటి గురించి ఆలోచించవలసిన అవసరం వుంది . 50 సంవత్సరాల్లో చేసిన కార్యక్రమాలను మనం అయిదారు సంవత్సరాల్లో భారీ ఎత్తున చేయాలనుకున్నపుడు రిసోర్సెస్‌ను చూసుకోవాలి . ఇటీవల 27 మంది టీచర్స్‌ను నియమించాం, వీరుగాకుండా ఈ కార్యక్రమం క్రింద రూ .30కోట్లు ఖర్చు చేసి 50వేల మంది విద్యా వాలంటీర్లను నియమించబోతున్నాం . టోటల్ లిటరసీ ప్రోగ్రాం కింద వయోజన విద్య కోసం రూ.21కోట్లు ఖర్చు పెడుతున్నాం . ఈసంవత్సరం ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేయడం కోసం రూ .11.50 కోట్లు ఖర్చు పెడుతున్నాం. హైస్కూల్స్ అప్‌గ్రెడేషన్ చేశాం, దానికి రూ.10.50కోట్లు ఖర్చు పెట్టాము. అంతేగాకుండా 40 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఒక స్థాయికి తీసుకరావాలంటే వంద కోట్ల రూపాయలవుతుంది . కావున వీట న్నింటిని చేయడానికి రూ .203 కోట్లు ఖర్చు చేయవలసిన అవసరం వుంది .

ఈరోజు మనం డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను ప్రమోట్ చేయాలి. అనుకున్న వాటిని సాధించాలంటే ఒకే మార్గం – డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను ప్రమోట్ చేయవలసిన అవసరం వుంది . ఇందుకోసం 'కె.యు .బ్యాండు' ను ఇస్రో నుంచి తీసుకున్నాం, 'సి' బ్యాండు కూడా ఈరోజు తీసుకున్నాము . రెగ్యులర్ టి.వి.లు ఏవైతే వున్నాయో, ఆ టి.వి.లో ఒక దానిని ప్రతి క్లాసులో పెట్టుకోగలిగితే ఈ బ్యాండ్స్ ద్వారా మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇచ్చే అవకాశం వుంటుంది, దాన్ని ప్రాసెస్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ప్రతి స్కూల్‌లో ఒక టి.వి .పెట్టుకుంటే, హైదరాబాదు నుంచి కాంటెంట్స్‌ను తయారుచేసుకోగలిగితే, అక్కడి నుంచి నేరుగా అన్ని స్కూల్స్‌కు ఈ కాంటెంట్ పోయే అవకాశం వుంటుంది . రెగ్యులర్ నెట్‌వర్క్‌లో కేబుల్ ఆపరేటర్స్ ఎవరైతే వున్నారో అది గాని, దూరదర్శన్ ను గాని మనం ఉపయోగించుకోవచ్చు . దూరదర్శన్ టి.వి. అయితే ప్రతి రిమోట్ ఏరియాకు పోయే అవకాశం వుంది . ఈరోజు కేబుల్ నెట్‌వర్క్ కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఉంది . ఈ రెండింటి గురించి ఆలోచిస్తున్నాం . అదేవిధంగా 'సి' బ్యాండ్ ద్వారా అన్ని ప్రాథమిక స్కూల్స్‌కు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా రీచ్ కావాలని అనుకుంటున్నాం . టీచర్స్‌ను ఇవ్వలేకపోవచ్చు గాని ఈ టి.వి.సెట్స్ పెట్టుకోగలిగితే చాలావరకు ఉపయోగకరంగా వుంటుంది . టి.వి.సెట్స్‌ను గవర్నమెంట్ సప్లై చేస్తే వాటిని సరిగా మెయిన్‌టెయిన్ చేయరనే బాధ వస్తుంది కాబట్టి మండలాల వారీగా గాని, జిల్లాల వారీగా గాని ఆపనిని కాంట్రాక్టర్స్‌కు యిచ్చి, సంవత్సరానికి ఇంత అని పే చేసి వాళ్లను మెయిన్‌టెయిన్ చేయమని, హార్డ్‌వేర్ గాని, హైదరాబాదులో టివి టెలికాస్ట్‌ను మెయిన్‌టెయిన్ చేయగలిగితే కాంటెంట్స్ ఈజీగా పోతాయి . ఈరోజు మనకు కె.యు .బ్యాండ్ మనకు యిచ్చారు . దీనిద్వారా అన్ని హైస్కూల్స్ మనం కాంటెంట్స్ పంపించవచ్చు. అయితే దీనికి ఒక

యాంటెన్నా యాడ్ చేసుకోవాలి, రూ .80వేలు అవుతుంది . దీంట్లో మూడు కిలోమీటర్ల ఏరియాలో ఎన్ని టివి లు కావాలంటే అన్ని పెట్టుకోవచ్చు. అదేవిధంగా కె.యు బ్యాండ్ ద్వారా యాంటెన్నా పెట్టుకుని సుమారు 8వేల హైస్కూల్స్‌లో డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను ప్రమోట్ చేయాలని అనుకున్నాం . ఒక యాంటెన్నా పెట్టుకుంటే అదే స్కూల్‌లో నాలుగైదు టి.వి .లు పెట్టుకొని, నాలుగైదు క్లాసు రూములు రన్ చేసుకునే అవకాశం వుంటుంది . ఎక్కడైనా టీచర్స్ లేకపోయినా కె .యు.బ్యాండ్ ద్వారా టీచింగ్ తీసుకోవచ్చు . సప్లిమెంటేషన్ కావాలంటే స్థానికంగా వుండే టీచర్స్ ఇస్తారు. దానికి ఒక సెట్–ఆఫ్ బాక్స్ యాడ్ చేసుకుంటే అందులో ఆటోమేటిక్‌గా టూ–వే కమ్యూనికేషన్ వస్తుంది. ఎప్పటికపుడు ఏమైనా డౌట్స్ వుంటే వైర్‌లెస్ ద్వారా , ఫ్యాక్స్ ద్వారా అడిగి తెలుసుకుని క్లియర్ చేసుకునే అవకాశం వుంటుంది . ఒక్క హైస్కూల్స్‌లోనే కాకుండా పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కాలేజీల్లో కూడా ఈ కె..యు .బ్యాండును ఉపయోగించుకోవడానికి ఆలోచిస్తున్నాం . ఈసభలో వుండే అందరినీ కోరుతున్నాను, ప్రాథమిక విద్య కోసం డబ్బులు ఖర్చు చేసి ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, హైస్కూల్ ఎడ్యుకేషన్, హైయర్ ఎడ్యుకేషన్‌లో ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంటును కూడా ప్రోత్సహించి ముందుకు పోవాలనుకుంటున్నాం. గడిచిన నాలుగైదు సంవత్సరాల్లో 65 ఇంజినీరింగ్ కాలేజీలను మనం పెట్టుకున్నాం, మళ్లీ ఈరోజు 45 ఇంజినీరింగ్ కాలేజీలకు అప్లికేషన్స్ పెట్టుకోమన్నాం .

డా.ఎం .వి.మైసూరారెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ . మీరు మాకు ఇచ్చింది Statement by Sri N.Chandrababu Naidu, Chief Minister of Andhra Pradesh . స్టేట్‌మెంట్ అంటే చదవాలి గాని ఆయన ఉపన్యాసం ఇస్తున్నారు. మీరు రూలింగ్ ఇవ్వాలి .

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:– నేను ప్రాథమిక విద్య వరకే కన్‌ఫైన్ అవుతున్నాను, వాటిని ఎక్స్‌ప్లెయిన్ చేశాను అంతే . సభలో సాంప్రదాయం ఉంది, స్టేట్‌మెంటును ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాము, ముఖ్యమంత్రిగా నేను అయిదు సంవత్సరాల నుంచి యిదే పని చేస్తున్నాను.

డా .ఎం .వి .మైసూరారెడ్డి:– మీరు స్టేట్‌మెంటు చదవడం లేదు, ప్రసంగం చేస్తున్నారు, రూల్ బుక్ చూడండి తెలుస్తుంది . వారు ఉపన్యాసం చేయడం ఏమిటి? ఆయన ఉపన్యాసం చేశారు కాబట్టి మాకు క్లారిఫికేషన్ కావాలి . హౌస్‌లో స్టేట్‌మెంటును పెట్టే అవకాశం మీకు, మాకు అభ్యంతరం లేదు. ప్రసంగం చేశారు కాబట్టి క్లారిఫికేషన్ ఇవ్వండి . మీరు రూల్స్ డీవియేట్ అవుతున్నారు కాబట్టి క్లారిఫికేషన్ ఇవ్వండి .

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:– అందుకనే నేను ముందే చెప్పాను. అయిదు సంవత్సరాల నుంచి వస్తున్న సాంప్రదాయం ప్రకారం యిక్కడ నేను స్టేట్‌మెంటు చదవలేదు. డీవియేట్ కాలేదు, ప్రాథమిక విద్య గురించే చెప్పాను.

డా .ఎం .వి.మైసూరారెడ్డి:– సభా సాంప్రదాయాలున్నాయి, హౌస్ లీడర్‌గా వీటిని కాపాడవలసిన బాధ్యత మీమీద వుంది . మీరు వాటిని కాపాడితే కాపాడండి, లేకపోతే లేదు. మీరు వాటిని అతిక్రమిస్తున్నారు. హౌస్‌లో స్టేట్‌మెంటు పెట్టడానికి మంత్రులకుగాని, ముఖ్యమంత్రిగారికి గాని హక్కు వుంది . స్టేట్‌మెంట్ పెట్టినపుడు దాన్ని చదవాలి . కాని మీరు సాంప్రదాయాలను అతిక్రమించి, స్టేట్‌మెంటును మించి ప్రసంగించారు కాబట్టి క్లారిఫికేషన్ కావాలి. దయచేసి క్లారిఫికేషన్ ఇవ్వాలని అడుగుతున్నాను.
మ.2.10

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను అందరి ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. ఇది ఒక కార్యక్రమం . లిట్రసీ ప్రోగ్రామ్ కాబట్టి రాజాకీయాలకు అతీతంగా మనం చేయాల్సిన కార్యక్రమం . టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్‌లో కూడా కౌన్సిలింగ్ పెట్టాము.దానికి నార్మ్స్ ఎస్టాబ్లిష్ చేశాము. అందరు ఎమ్.ఎల్.ఎ.లు కాన్‌స్టిట్యుయెన్సీల వారిగా ఏ ఏ స్కూల్సున్నాయో, ఎంతమంది పిల్లలున్నారో, ఎంతమంది పిల్లలు స్కూల్స్‌కు వస్తున్నారు? ఎంతమంది స్కూల్స్‌కు రావడం లేదు. మీ నియోజక వర్గాలలో ఎంత లిట్రసీ రేటు ఉంది? ఆ విధంగా అన్ని విషయాలు మూడు నెలలకు ఒకసారి రిపోర్టు ఇస్తామంటే, అందరికీ పంపిస్తాను. అందరూ లిట్రసీ పైన కాన్‌సంట్రేట్ చేస్తే తప్ప మనం ప్రగతి సాధించలేము. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు అందరూ కలిసి సమిష్టిగా పని చేయాలి. ఎక్కడైనా తప్పులుంటే చెప్పండి. అల్టిమేట్‌గా పిల్లలందరికీ క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇప్పించాలి. నూటికి 95 శాతం లిట్రసీ రేటును సాధించే విధంగా సమిష్టి గా అందరూ కృషి చేయాలి. దీనిలో చదువుకున్న వారందరూ పాల్గొనాలి. ఎన్‌జిఒలు, సోషల్‌వర్కర్స్ అందరూ పిల్లలకు చదువు చెప్పగలగాలి. అలాగే చదువుకున్న ప్రతి వ్యక్తి 5 లేక 10 మందికి చదువుచెప్పగలిగితే ఈ సమస్యను పరిష్కరించగలుగుతాము. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను, లిట్రసీ డే నిన్న అయినా, ఆ సందర్భంగా నేను చేస్తున్నాను. ఆ విధంగా ఐదు సంవత్సరాలలో ముందుకుపోదాము. రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించవలసిందిగా మరొక్కసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎమ్.వి .మైసూరారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, ఐదు సంవత్సరాలలో ముందుకు పోవాలని అన్నారు . అందులో ఎలాంటి అభ్యంతరం లేదు. అందరినీ లిటరేట్ చేయాల్సిన బాధ్యత ఉంది. అప్పుడే ఆంధ్రప్రదేశ్ అబివృద్ధి చెందుతుంది. ఈ స్టేట్‌మెంట్ చూశాను, వరల్డ్ బ్యాంక్ అప్రైజల్ డాక్యుమెంట్ కూడా చూశాను. ఇది రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్ అని మీకు తెలుసు. చదివి వినిపించమంటే వినిపిస్తాను. అవన్నీ వరల్డ్ బ్యాంక్ రీస్ట్రక్చరింగ్ ప్రోగ్రామ్‌లో ఏమి కండిషన్సు ఉన్నాయో, అవే స్టేట్‌మెంట్‌లో కూడా ఉన్నాయి. చదివి వినిపించ మంటే వినిపిస్తాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః మైసూరారెడ్డిగారు మీరు చదివి చూడండి. ఇన్ని ప్రైమరీ స్కూల్స్, ఇన్ని అప్పర్ ప్రైమరీ స్కూల్స్ పెట్టమని వరల్డ్ బ్యాంక్ చెప్పిందా? మీరు చదవండి. ఒకసారి చదివి చెప్పండి. ఎపిఇఆర్‌పి అనేది డిఫరెంట్. ఆరు , ఏడు కాంపోనెంట్సున్నాయి. బిల్డింగ్స్, రోడ్సు ఉన్నాయి దానిలో . మీరు బాగా చదువుకొని చెప్పండి. దానిని వక్రీకరించకుండా చదువుకోండి సరిపోతుంది.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః నేను వక్రీకరించడం లేదు. ఈ రిపోర్టులు నా దగ్గర ఉన్నాయి. ఈ స్టేట్‌మెంట్ నా దగ్గర ఉంది. పది నిమిషాలు సమయం ఇస్తే చదివి వినిపిస్తాను. అవునో, కాదో మీరే చెప్పండి.పి-పాలసీ రిపార్మ్స్ సపోర్టెడ్ బై ది ప్రాజెక్ట్, ప్రైమరీ ఎడ్యుకేషన్ ఉంది. పాలసీ ఆబ్జెక్టివ్స్ ఉన్నాయి. నాకు పది నిమిషాలు సమయం పడుతుంది. ఆయన అర్థగంటసేపు చెప్పారు. ఇక్కడ ఏమేమో విషయాలు చెప్పారు. అన్నీ అప్రైజల్ రిపోర్టులో ఉన్నాయి. అది వాస్తవమా, కాదా?

ఛైర్మన్ః మీరు స్టేట్ మెంట్ చదివారు కదా దానిలో ఏముందో మీరే ఒకసారి చెప్పండి.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః పాలసీ వచ్చిఒక్కొక్క దానిలో ఒక్కొక్కటి ఉంది. ఇది మంచి పనే కాదనలేదు. క్లారిఫికేషన్సుకు సమయం ఇవ్వమని అడుగుతున్నాను. ఎందుకు అంత బాధ పడుతున్నారు? ఎందుకంత ఇబ్బంది? ఒక్కొక్క దానిలో ఒక్కొక్కటి ఉంది. 5,6 పేజీలలో ఉంది. ఇవన్నీ వినిపించమంటే వినిపిస్తాను. ఒక్కదానిలోనే అన్నీ రావు కదా. క్లారిఫికేషన్సుకు సమయం ఇవ్వండి.

ఛైర్మన్ః మీరు స్టేట్ మెంట్ చదివారు కదా దానిలో ఏముందో మీరే ఒకసారి చెప్పండి.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః పాలసీ వచ్చిఒక్కొక్క దానిలో ఒక్కొక్కటి ఉంది. ఇది మంచి పనే కాదనలేదు. క్లారిఫికేషన్సుకు సమయం ఇవ్వమని అడుగుతున్నాను. ఎందుకు అంత బాధ పడుతున్నారు? ఎందుకంత ఇబ్బంది? ఒక్కొక్క

దానిలో ఒక్కొక్కటి ఉంది. 5,6 పేజీలలో ఉంది. ఇవన్నీ వినిపించమంటే వినిపిస్తాను. ఒక్కదానిలోనే అన్నీ రావు కదా. క్లారిఫికేషన్సుకు సమయం ఇవ్వండి.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః పాలసీ వచ్చిఒక్కొక్క దానిలో ఒక్కొక్కటి ఉంది. ఇది మంచి పనే కాదనలేదు. క్లారిఫికేషన్సుకు సమయం ఇవ్వమని అడుగుతున్నాను. ఎందుకు అంత బాధ పడుతున్నారు? ఎందుకంత ఇబ్బంది? ఒక్కొక్క దానిలో ఒక్కొక్కటి ఉంది. 5,6 పేజీలలో ఉంది. ఇవన్నీ వినిపించమంటే వినిపిస్తాను. ఒక్కదానిలోనే అన్నీ రావు కదా. క్లారిఫికేషన్సుకు సమయం ఇవ్వండి.

శ్రీ కడియం శ్రీహరిః ఎపిఇఆర్‌పిలో టేకప్ చేసే ప్రోగ్రామ్స్ వేరు. ముఖ్యమంత్రిగారు అనౌన్సు చేసిన ప్రోగ్రామ్స్ ఎంటైర్లీ డిఫరెంట్. దయచేసి ఆలోచించండి. ఈ రోజు ఒక మంచి ఆలోచనతో, వరల్డ్ లిట్రసీ డేని దృష్టిలో పెట్టుకొని, మన రాష్ట్రంలో విద్యావ్యవస్థను ముందుకు తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రిగారు ఉన్నారు. లిట్రసీ ఉద్యమంలో లిట్రసీ ఏరియాస్‌ను ఐడెంటిఫై చేసి, ఆ ఏరియాలకు ఖచ్చితంగా ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు ఇస్తామంటే, దానికి వరల్డ్ బ్యాంకుతో ముడిపెట్టడం సభ్యుడి యొక్క విజ్ఞతకే, సీనియారిటీకే వదలిపెడుతున్నాను. ఇది సరైన పద్ధతి కాదు. మంచి పనులు చేస్తే అయినా ఎప్రిషియేట్ చేసే సద్గుణం లేకపోతే ఎలాగండీ? ఈ రోజు రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఈ ప్రోగ్రామ్ పెట్టారు. ఈ ప్రోగ్రామ్‌కు అందరూ సహకరించవలసిందిగా కోరుకుంటున్నాను. దీనిని సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. పేద వర్గాల వారు, బలహీన వర్గాల వారు, మహిళలను లిట్రసీ పూల్‌లోకి తీసుకురావాలని చేసే ప్రయత్నానికి, రాజకీయాలకు అతీతంగా అందరూ స్పందించాలని అభ్యర్థిస్తున్నాను.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః నేను అంత దూరం కూడా పోవడం లేదు. మీ పాలసీ స్టేట్‌మెంట్‌లో ఇచ్చాను. వరల్డ్ అప్రైజల్ రిపోర్టులో, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్‌లో ఉన్న మాట వాస్తవమా, కాదా?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః సభ్యులు ఒకటి అర్థం చేసుకోవాలి. ఎపిఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్టులో చాలా వరకు 5నుంచి 11 సంవత్సరాల పిల్లలందరూ స్కూల్‌కు రావడం కోసం స్కూల్ బిల్డింగ్సు కట్టడం కోసం డబ్బులు ఇచ్చారు. తరువాత టీచింగ్‌ను సపోర్టు చేయడానికి కొంతవరకు ఇచ్చారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 70-30 రేషియోతో మనకు లోన్ గ్రాంట్ ఇస్తారు. 12 1 /2రేట్ ఆఫ్ ఇంట్రస్టు పే చేస్తాము. ఈ ప్రాజెక్టులో న్యూట్రిషన్ ఫుడ్ ఎడ్యుకేషన్‌కు కాని రెంటికి రు.900కోట్లు అవుట్‌రేట్‌గా గ్రాంట్ వస్తుంది. ఎపిఇఆర్‌పి రు.900కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒప్పుకొని వరల్డ్ బ్యాంక్ ఇచ్చింది. డైరెక్ట్ గ్రాంట్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. నాతో చదువుకోమని చెప్పారు. తప్పు లేదు. మీరు అపోజిషన్‌లో ఉన్నా, మేము రూలింగ్‌లో ఉన్నా చదువు విషయంలో డిఫర్ కాలేకపోతున్నారు. మనం కంటిన్యువస్ లిట్రసీ క్రింద పోతున్నాము. ఒక డ్రైవ్ పెట్టుకొని అందరినీ లిటరేట్ చేయాలని ఒక కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. పావర్టీ ఎరాడికేషన్ స్కీమ్‌లో ఆరు జిల్లాలకు 4-4 రెసిడెన్షియల్ స్కూల్స్ వచ్చాయి. అవేకాకుండా, 16 రెసిడెన్షియల్ స్కూల్స్ అదనంగా ఇచ్చాము. కొన్ని వెనుకబడిన ప్రాంతాలను చూస్తే చాలా భయంకరంగా ఉన్నాయి. 91 సెన్సెస్ ఉన్నది. ఇంకా ఈ సెన్సెస్ రావాలి. అన్ని జిల్లాలలో లిట్రసీ రేటు మరియు ఫిమేల్ లిట్రసీ రే టు ఈ విధంగా ఉంది.

| | | | |
|---|---|---|---|
| శ్రీకాకుళం | - | 36.22 (మొత్తం) | 23.52 (ఫిమేల్ శాతం) |
| విజయనగరం | | 34.19 | 24.47 |
| విశాఖపట్టణం | | 45.51 | 45.60 |
| ఈస్ట్‌గోదావరి | | 48.79 | 42.26 |
| వెస్ట్ గోదావరి | | 53.37 | 46.98 |

| | | |
|---|---|---|
| కృష్ణా | 53.16 | 45.54 |
| గుంటూరు | 46.35 | 35.85 |
| ప్రకాశం | 40.30 | 27.6 |
| నెల్లూరు | 47.76 | 36.99 |
| చిత్తూరు | 49.75 | 36.44 |
| కడప | 48.12 | 32.35 |
| అనంతపురం | 42.18 | 27.61 |
| కర్నూలు | 32.97 | 26.01 |
| రంగారెడ్డి | 42.07 | 36.91 |
| హైదరాబాద్ | 71.52 | 63.56 |
| మెదక్ | 34.18 | 21.38 |
| నిజామాబాద్ | 34.41 | 19.25 |
| ఆదిలాబాద్ | 32.96 | 20.60 |
| కరీంనగర్ | 37.17 | 23.37 |
| వరంగల్ | 39.30 | 26.08 |
| ఖమ్మం | 40.50 | 30.53 |
| నల్గొండ | 38 | 21.92 |

మ.2.20

మహబూబ్‌నగర్ టోటల్ లిట్రసీ 1991లో 29.58 అదేమాదిరిగా ఫిమేల్ లిట్రసీ ఇంకా అన్యాయం 18.03. శాతం మాత్రమే ఇవే ఈ మాదిరిగా ఉంటే ఎస్‌సి, ఎస్‌టిలు ఎంత భయంకరంగా ఉంటాయో మనం ఆలోచించాలి.

ఇవన్నీ చూసిన తరువాత ఈ రోజు నేను అనౌన్సు చేశాను. అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్ గా అప్‌గ్రేడేషన్ చేశాము. వెనుకబడిన ప్రాంతాలను అన్ని ప్రాంతాలతో సమానంగా తేవడం కోసం ఈ అనౌన్స్‌మెంట్ చేశాను తప్ప ఎవరి రిపోర్టో చూసుకుని ఇచ్చింది కాదని తెలియచేసుకుంటున్నాను. ఈ ప్రాంతాలలో పూర్తిగా లిట్రసీ తీసుకురావాలి. ఈ సిద్దాంతం కోసం ఖచ్చితంగా రు.500కోట్లు కాని రు.1000కోట్లు బారో చేసి అయినా 2005 నాటికి పూర్తిగా చదువుకునే వారి సంఖ్య పెరగాలని నేను ప్రయత్నం చేస్తున్నాను. మైసూరా రెడ్డిగారిని అడుగుతున్నాను. మీ నియోజక వర్గంలో నూటికి నూరు శాతం లిట్రసీ తెప్పించండి. ఆ విధంగా చదివించండి, మిమ్మల్ని అభినందిస్తాను. ఈ రిపోర్టులో ఉంది, ఆ రిపోర్టులో ఉంది అని కాకుండా ఈ కార్యక్రమానికి పూర్తిగా సహకరించమని మైసూరా రెడ్డిగారిని మరొక్కసారి కోరుతున్నాను.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః మాకు ఇబ్బంది లేదు. నాకు ఏమి ఇబ్బంది లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ చూసిన తరువాత జెనియన్ అనుమానం వస్తుంది. ఆయన అంటున్నారు, 54 శాతం లిట్రసీ ఉంది, దీనిని మరొక్క నాలుగు, ఐదు సంవత్సరాలలో 95 శాతానికి తీసుకువెళతామన్నారు. నాకు ఒక డౌట్ వస్తుంది. అసలు ఈ రాష్ట్రానికి గడచిన ఆరు సంవత్సరాలుగా ఎవరు అధికారంలో ఉన్నారు? ఎవరి పార్టీ అధికారంలో ఉంది? అప్పటి నుండే ఈ కార్యక్రమాన్ని ఎందుకు మొదలు పెట్టలేదు. ఆయన మాట్లాడడం

చూస్తుంటే, నిన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈరోజే ఎన్నికలు జరిగాయి. ఈ రోజే అధికారంలోకి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇంకా ఐదు సంవత్సరాలలో నేనంతా పొడిచేస్తాను అంటున్నారు. మీరు పొడవండి, మాకభ్యంతరం లేదు. గడచిన సంవత్సరాలలో ఎందుకు నిద్రపోతున్నారు? ఈ రోజు సౌత్ ఇండియన్ స్టేట్సులో చూస్తే ఈ రాష్ట్రం లోయెస్ట్ లిట్రసీ రేటు. షేమ్. ఈవెన్ టు టాక్ అబౌట్. సౌత్ ఇండియన్ స్టేట్సుతో కంపేర్ చేసుకోండి. ఏ ఒక్క పేరామీటర్‌తో చూసినా ఆంధ్రప్రదేశ్ ఎక్కడుందో దయచేసి గమనించండి. కొత్తగా ఒక ఎఫర్ట్ చేస్తామన్నారు. దానికి మా పూర్తి సహకారం ఉంటుంది. తప్పనిసరిగా మీరు చేసే ఎఫర్ట్‌కు మేము అన్ని విధాల కోపరేట్ చేస్తాము. గడచిన కొన్ని సంవత్సరాలుగా మీరు కాని, అంతకుముందున్న ప్రభుత్వాలు కాని చేస్తున్న ఎఫర్ట్సుకు అనుకున్నంత రిజల్టు రావడం లేదు. ప్రతి గ్రామంలో వెయ్యి, రెండు వేల ఉన్న జనాభాకు ప్రభుత్వ స్కూల్‌కంటే, ఆ ఏరియాలో ఉన్న కాన్వెంట్స్, మరొక ప్రయివేటు స్కూలో ఉంటుంది. ఆ కాన్వెంట్సులో రు.1500 లేక రు.2000వేలకు కేరళనుంచి వచ్చిన టీచర్స్ పనిచేస్తారు. గ్రామాలలో ఉన్న వారు ఆ స్కూల్స్‌కు ఎగబడుతున్నారు. రు.30 లేక రు.50ల ఫీజ్ కట్టడానికి కూడా ముందుకు వస్తున్నారు. ఒకసారి గమనించండి. మీ అడ్మినిస్ట్రేషన్‌ను స్ట్రెంతెన్ చేసుకోండి. ఇంకా మేలైన విధంగా పిల్లలకు చదువులు ఇప్పించండి. గడచిన 18 సంవత్సరాలలో 13 సంవత్సరాలు మీరే అధికారంలో ఉన్నారని గమనించండి. నిన్న అధికారంలోకి వచ్చాం కాబట్టి ఈ రోజు పొడుస్తామని చెప్పకండి. మీరు చేసే మంచి పనులకు మా సంపూర్ణ సహకారం ఉంటుంది. కంటిన్యూ లిట్రసీకి, మళ్లీ బడికి ఇంకా అటువంటి ప్రోగ్రామ్స్‌కు మా పూర్తి సహకారం ఉంటుందని తెలియచేస్తున్నాను. 95, 100 శాతం లిట్రసీ రావాలి. అది వచ్చిన రోజు తప్పనిసరిగా అన్నిరకాలుగా డెవలప్ కాగలుగుతాము. సాంస్కృతిక రంగంలో ఒక నాగరికతకు కొలమానంగా తీర్చి దిద్దండి. ఫ్యామిలీ ప్లానింగ్ లాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకురావడానికి, టోటల్ లిట్రసీ, ఫిమేల్ లిట్రసీ అన్నీ కూడా చాలా అవసరం . వీటన్నిటికి మా సంపూర్ణ సహకారం ఉంటుంది.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఫ్యామిలీ ప్లానింగ్, వాతావరణ పరిరక్షణ, లిట్రసీ విషయంలో అన్ని పార్టీలు ఒకే తీరుగా స్పందిస్తున్నాయి. అందరూ కలిసి వస్తున్నారు. దీని విషయంలో నిన్న ముఖ్యమంత్రిగారు, అందరూ మాట్లాడిన తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకున్నారు. దీనిలో కొంతమంది మాట్లాడిన తరువాత వారు ఇచ్చే సజెషన్సు చూసిన తరువాత చేయడం మంచిదని నా అభిప్రాయం . ఈ రోజు ముఖ్యమంత్రిగారు , వరల్డ్ లిట్రసీ డేని బేసేగా తీసుకొని కొంత అవేకినింగ్ తీసుకురావడానికి స్టేట్ గవర్నమెంట్ నుండి ప్రపోజల్సు పెట్టారు. అది మంచిది. ముఖ్యమంత్రిగారు బడికిపోదాం రా అని చెప్పి ప్రోగ్రామ్ తీసుకున్న తరువాత ఆల్ పార్టీ మీటింగ్ పిలిచారు. దానిలో కాంగ్రెస్ నుంచి కేశవరావుగారు, మిగతా సభ్యులు వచ్చారు. ఆరోజు కొన్ని సజెషన్సు ఇచ్చాము. బేసిక్‌గా గ్రామాలలో పూర్ పీపుల్, చిన్నపిల్లలు ఎవరైతే ఉన్నారో, వారి విషయంలో అదే రకంగా అందరం చైల్డ్ లేబర్‌ను తీసివేసే కార్యక్రమంలో సరైన చర్యలు తీసుకోవాలని ఆ రోజు చెప్పాము. సెక్రటేరియట్‌లో, అసెంబ్లీలో ఇటువంటి చోట్ల చైల్డ్ లేబర్ ఉన్నారు. ఎక్కడో అరికట్టడం కాదు, ముందు మన దగ్గర జరగకుండా చూడాలని ఆ రోజు చెప్పాము, ఈ రోజు కూడా చెబుతున్నాను. మనం ఆ రోజు ఇచ్చిన రికార్డులలో ఆల్ పార్టీ మీటింగ్‌లో సజెషన్సు తీసినట్లయితే మనం చాలా వెనుకకు ఉన్నాము.

మ.2.30

ఇప్పుడు కూడా చాలా వరకూ వారు చెప్పారు. దీనికి నా ముఖ్యమైన సజెషన్ ఏమంటే , రాజకీయ నాయకులు, పార్టీల వారం అందరం కూడా గ్రామగ్రామానా, ప్రతి బస్తీలో ప్రజలను ఎడ్యుకేట్ చెయ్యాలి. సోషల్ అవేకనింగ్‌ను తీసుకురావలసిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా పని చెయ్యాలని చెప్పాలి. ప్రభుత్వం తరపున ఆ రకమైన కార్యక్రమాలు తీసుకుని, అందరినీ ఇన్‌వాల్వ్ చెయ్యాలి. ఎం ఎల్ ఎలను మండలాలలో ప్రెసిడెంట్స్‌ను , అందరినీ కూడా కలుపుకుని, ఈ విధంగా కార్యక్రమాలు చెయ్యాలని చెప్పాలి. కొన్ని ప్రదేశాలలో క్రింద ఇచ్చే స్కీములు డూప్లికేషన్ ఉన్నాయి. ఒకటే షెడ్ క్రింద రెండు రిజిస్టర్స్ పెట్టి, డబ్బు డ్రా చేస్తున్న విషయం ఉంది. ఇంతకు ముందే మనవి చేశాను. టోటల్‌గా లిటరసీ కావాలంటే ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో ఏ రకంగా బెనిఫిట్స్ ప్రకటిస్తున్నామో, ఏ విధంగా కండిషన్స్ పెట్టి లింకేజ్ చేస్తున్నామో, రేషన్ కార్డులు, గ్యాస్ వంటివి ఇవ్వడంలో ఏ

రకంగా చేస్తున్నామో, ఆ రకంగానే ఎవరు పిల్లలను స్కూలుకు పంపుతారో, వారికి ఈ సౌకర్యాలు ఎక్స్‌టెండ్ చేస్తామనే పద్ధతిలో ఆలోచించి, ప్రతి పిల్లవాడు స్కూలుకు వెళ్లేలా, మినిమం లిటరసీ రావాలని ప్రయత్నం చెయ్యాలి. రాజకీయాలకు అతీతంగా మిగతా వాటిలో ఎట్లా ప్లాన్ చేశారో, ఆ విధంగా అవేకనింగ్ తీసుకురావాలి. అసెంబ్లీలో మాట్లాడడమే కాకుండా, అవుట్‌సైడ్ అసెంబ్లీలో కూడా వీరందరినీ కలిపే ప్రయత్నం చెయ్యాలి. మిగతా సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Sir, the Hon'ble Chief Minister has given a statement over here. In Page 3 of the Statement there is a mention viz., 'Sanction of new primary schools in school-less habitations'. In this connection, I would like to state that there are 13 districts in our State where the district literacy rate based on the 1991 Census is below the State average. Among these districts the least literacy rate is in the districts of Mahabubnagar and Adilabad. But, highest number of schools are given for the district of Visakhapatnam and the number is 1546. The Chief Minister has awarded 759 schools to his own district viz., Chittoor. For Mahabubnagar which has the least literacy rate of 29.56 per cent you have sanctioned only 306 schools. For Medak the figure is only 98.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఒక కిలోమీటరు దూరంలో స్కూల్స్ లేని చోట ఇచ్చాము. విశాఖపట్నంలో ఏజెన్సీ ప్రాంతం కనుక ఎక్కువ ఇచ్చాము. పాడేరు, చింతపల్లిలలో ఇచ్చాము. చిత్తూరులో స్మాల్ హ్యాబిటేషన్స్ కనుక ఇచ్చాము. అక్కడ కూడా ఒక కిలో మీటరు దూరంలో స్కూల్స్ ఇస్తున్నాము. ఎక్కడయినా అంతే. యూనిఫామిటీ ఉండాలనేది పాలసీ. రాష్ట్రమంతా అదే విధానం ఉంది. ఏవయితే అప్పర్ ప్రయిమరీ స్కూల్స్ ఉన్నాయో, అవి సభ్యులు చెప్పిన జిల్లాలలో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో 762, మెదక్‌లో 522, అదిలాబాదులో 522 హయ్యస్ట్ ఉంది. ఇక్కడ మాత్రం కిలో మీటరు అని కాకుండా ఎక్కువ ప్రమోట్ చెయ్యాలని ఇచ్చాము. హైస్కూల్స్ విషయం చూస్తే, లో- లిటరసీ రేటు ఉంది. అక్కడ అప్‌గ్రేడ్ చేశాము. ఇంకా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము.

SRI ASADUDDIN OWAISI: I request the Chief Minister to look into the National Educational Policy which has been announced in 1993. It clearly says that the minorities including the SCs, STs and BCs have the least literacy rate. Is the policy formulated based on that? Why I am asking is because a majority of the people who go to the Government Schools is from these communities. If the concept of social justice has to be successful some special package needs to be announced for these people. In this budget which has been presented in this august House only an amount of Rs.1.50 crores has been ear-marked for minorities exclusively for their educational upliftment. I am not against the Government giving Rs.150 crores or Rs.200 crores or Rs.300 crores to the S.C, S.T and B.C Welfare Departments. I do agree that they are weak people. I accept that they need to be uplifted. But, at the same time, according to the National Educational Policy announced in the year 1991 the minorities are very weak. The Government is kind enough to upgrade 4,352 primary schools into upper primary schools. I want to know that out of these schools how many are Urdu medium schools. Further, for upgradation and for sanction of new schools what sort of financial allocation the Government is going to make because this Government is claiming that by the year 2005 there should be 95 per cent literacy rate in the State. Their Vision document says this. In this Budgetary document

for construction of new schools and for upgradation of primary schools in the Twin Cities only Rs.50 lakhs are given. For maintenance of primary schools in urban areas only one crore rupees are given. On the other hand, the Ministers are going on record to say that 90 per cent of the budgetary allocation is going towards salaries. How long we go on relying on the World Bank or some other international funding institutions? Let us think about our own resources. As far as this Policy of the Government is concerned we welcome it. We rise above our political differences.

(Interruptions)

Yes, it is a fact that there are differences on many points on which we do not agree with the Hon'ble Chief Minister. But, in the overall development of the State in so far as the education is concerned I am thankful to the Chief Minister that he has changed his priorities. He is no more talking about Computers or hi-tech digital devices. I am very happy on that score. This is a positive change in him. I do not know what has happened. The need of the hour is that the Government should focus its attention at the primary education. It is a fact that the State of Andhra Pradesh will be built not on bricks or bikes but built on brains. We want enlightenment to come here and not software to come here because the main concern is about the poor people. I request the Hon'ble Chief Minister to give the top-most priority to this item out of the many items in his personal agenda so that we can have a vibrant society wherein the deprived sections of the population will come up. If this is done, then I am sure that if you want people like Bill Gates to come up from Andhra Pradesh such people will come up. The vision should be such that all the MLAs sitting in this august House should aspire that by 2005 A.D their children or grand children should go to the Government schools.That is the reason that we do not want to give computer education to our children so immediately. Let the Government schools' standards go up. Investment is the criterion. Investing in education in 1940s was a rare thing. Now, investing in educational institutions is a fashion and that the Government should look into it.

The Hon'ble Chief Minister is giving top-most importance to basic education and he has put education in his own personal agenda. I have one suggestion to make in this connection. Kindly make the Hon'ble Minister, Sri K. Srihari as Number Two in your Cabinet. You give him this much importance.We want to know the financial allocation for this subject because he has presented the Zero Based Budget. Where is the money? Have you made any allocation for this or not?

Regarding the Vidya Volunteers an amount of Rs.1200/- per month is given as stipend for two years. The period if extended to four years. What sort of standards you are setting here? How do we expect a private institution to pay more to a lecturer when you are giving Rs.1200/- per month to a lecturer? For four years the person has to drag on with the meagre amount of Rs.1200/- per month. One more point which I would like to bring to the notice of the Hon'ble Chief Minister is about the B.Ed and M.Ed vocational courses in the Osmania University. In this respect how many zero result years

have come up so far? The Vice-Chancellor of the Osmania University is contemplating to discontinue the M.Ed course.

The World Bank document says that there should be 12 per cent increase in power tariff. That is fine. That is in their realm.

CHAIRMAN: Please do not deviate.Please conclude.

SRI ASADUDDIN OWAISI: Okay. I am coming to that. Merely issuing an executive order that by 2005 A.D you want to have 95 per cent literacy rate is not sufficient. I am not a mathematician. But, as far as my knowledge goes you should have a growth rate of 12 per cent literacy every year. That you have to work out. You have signed agreement with the World Bank. It is an executive order.But, the real work starts at the ground level. More money should be given.

The Hon'ble Chief Minister sanctioned so many schools in school-less habitations and ordered conversion of primary schools into upper primary schools. But, what is the infrastructure available? I request the Hon'ble Chief Minister to go deep into the issue. He came to the Old City fourteen times. Unfortunately, he had never gone inside a Government school there. I request him to go to a Government school in the Old City and see the plight for himself. Sir, you come with us. You have called for the school committee and you have openly scolded the school committee chairman. But, you never bothered to visit a Government school. You go and see for yourself. As a matter of a fact, I am asking you to go and see whether there are black-boards, whether chalk-pieces are available, whether there is drinking water facility available, how many teachers are there on the rolls, how many teachers are attending regularly, how many students are there, how many students are getting through and what is the pass rate. These are the important things which the Government should look into. Merely giving a paper order is not going to work.

As far as our co-operation is concerned we are totally with you and we will rise above our politics. Even our Party wants that our State should have 100 per cent literacy rate by the year 2005. We fully co-operate with you. We will come out on the streets if there is need to convince the people. But, I request the Chief Minister to ensure that there is a financial backing for his programme. Do not make empty rhetorics. Do not make this programme to be useful for only unemployed Telugu Desam Party leaders because they may abuse the whole process.

Thank you for the opportunity given to me.

మ.2.40

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రాథమిక విద్య విషయంలో ఒక మంచి కార్యక్రమం ప్రకటించారు. దీనికి సబంధించి వాస్తవ విషయాలను కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. గత అనుభవాలను కూడా విశ్లేషించి దానిలో ఉన్న లొసుగులు ఏమిటి, అవి ఎందుకు విఫలం అయ్యాయి అని ఆలోచించుకోవాలి. ఈ సందర్భంగా ఒక విషయం గుర్తు చేయక తప్పదు. భారత రాజ్యాంగంలోనే దురదృష్టవశాత్తు ఆదేశిక సూత్రాలు ఉన్నాయి. ప్రాథమిక విద్య నిర్భంధంగా ప్రవేశ పెట్టాలని క్రోడీకరించబడి మన రాజ్యాంగంలోనే 5న్న మాట పాలకులు విస్మరించడం వల్ల, నెగ్లెక్ట్ చేయడం వల్ల ఈ పరిస్థితి దాపురించింది అన్నది సత్యం. 1.75 కోట్లు స్కూల్ గోయింగ్ చిల్డ్రన్ మిగలిపోయి ఉన్నారు. వారి కోసం ఒక బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు చేపట్టారు. ఇది లిటరసీ సందర్భం గానీ, మరి ఏ ఆలోచనతో కాన్టేట్‌మెంట్ ప్రజల ముందు, సభ ముందు ఉంచారు. బాగానే ఉంది. కానీ మళ్లీ బడికి అని చెప్పి ఇంతకు ముందు చెప్పారు. మళ్లి బడికి సంబంధించి అది మనకు ఉపయోగపడింది కానీ సమ్మర్‌లో పిల్లలకు అకామడేషన్ ఇవ్వలేకపోయాము. దాని తరువాత కంటిన్యూ కాలేదు. అడ్మిషన్స్ ఇవ్వలేకపోయాము. కంటిన్యూ కాలేక పోయారు. ఆ సమ్మర్ మెయిన్‌టెయిన్ చేసిన హాస్టల్ బిల్స్ సంవత్సరం తరువాత కూడా ఇవ్వకపోవడం వల్ల గత సంవత్సరం వారిని మెయిన్‌టెయిన్ చేయమంటే మీరు ప్రకటించారు కానీ మేము మాత్రం చేయము అన్నట్లుగా వారు పక్కకు ఉన్నారు. వాస్తవ విషయం. ఇంత మంచి కార్య క్రమం ప్రకటిస్తున్నాము. దానిలో ఉన్న మంచి చెడులను చూడకుండా ప్రకటించామని ఆర్భాట పడడం తప్ప మరోటి లేదు. మా దగ్గర ఒక సామెత ఉంది. **"గుళ్లో లింగం ఉంది. అంగట్లో బెల్లం ఉంది. అంగట్లో ఉన్న బెల్లం గుళ్లో లింగం దగ్గరకు వచ్చేది ఎప్పుడు?"**

బడ్జెటులో తమరు కేటాయించిన కేటాయింపులు ఎన్ని? ఇప్పుడే నా ప్రియాతి ప్రియమైన మిత్రులు ఒవైసీ గారు చెప్పారు. జీరో బేస్డ్ బడ్జెట్ అన్నారు. బడికి పోదాం రా అంటున్నారు. కలసి పోదాం రా అంటున్నారు. అభివృద్ధి చేద్దాం రా అంటున్నారు. స్లోగన్స్ మంచివే. కానీ మీరు తొందర పడ్డారు. అకడమిక్ ఇయర్ స్టార్టింగ్‌లో జూన్ లోనే ఎందుకు చేయలేదు? జూన్ ఆఖరికి ఎందుకు చేయలేదు? అది ఆగస్టు వరకు వచ్చింది. అంటే అది ప్రజల భాగస్వామ్యం చేసి ప్రజలకు అప్పచెబితే మీరు ఫెయిల్ అయ్యారు కాబట్టి నేను ఏమి చేస్తాను అని తప్పుకోవాలని ప్రభుత్వానికి ఆలోచన ఉందేమో అని ప్రజలు అనుకుంటున్నారు. అది వాస్తవం అవునా, కాదా? 4352 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ అప్‌గ్రేడ్ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు అంటున్నారు. కానీ ఈ సందర్భంగా నేను కోరేది ఉదాహరణకు నల్గొండ జిల్లాలో 308 హైస్కూల్స్ ఉంటే 100 పాఠశాలల్లో ఒక్క సబ్జెక్ట్ టీచర్ లేరు. జీరో రిజల్ట్ వస్తే నీదే రెస్పాన్సిబిలిటీ అని చెబుతున్నారు. మేము ఏమి చేయాలి అని ప్రశ్నిస్తే శుభ్రంగా ఆ 100 పాఠశాలలకు తాళం వేయమని చెప్పాను. ఈ రకంగా కాంట్రాడిక్టరీ స్టేట్‌మెంట్ ఉంది. కాంట్రాడిక్టరీ యాక్టివిటీస్ ఉన్నాయి.

ఇకపోతే చదువు బాగానే పెరగవలసిన అవసరం ఉంది. చదువుకు సంబంధించి ఫెసిలిటీస్ ఇవ్వవలసిన అవసరం ఉంది. నిన్ననే దురదృష్టవశాత్తు బి.సి విద్యార్థుల స్కాలర్‌షిప్స్ విషయం చర్చించాము. వారికి సంవత్సరం మొత్తం రాలేదు. ఆఖరికి ఈ సంవత్సరం వచ్చే సరికి విడుదల దగ్గర ఆగి ఉంది. మొత్తం ఈ సమాజానికి ఊడిగం చేస్తున్న చేతి వృత్తుల వారి పిల్లలు వారందరు.. వారి పరిస్థితి ఎంతో దయనీయంగా ఉంది. ఒకసారి ఆలోచన చేస్తే రంగుల కల కంటున్నామా? అన్నీ అయిపోతున్నాయి, వచ్చేసింది అంటే కరక్టు. ఈ వచ్చిన వాటికి సంబంధించి దయచేసి ఒకసారి చూడండి. హాస్టల్స్ మెయిన్‌టెనెన్స్ ఒకసారి చూడండి. ంత అధ్వాన్నమైన పరిస్థితి ఉందీ అంటే అకామడేషన్ లేదు. వంద కంటే పెంచ వద్దు అని ప్రకటిస్తున్నారు. ఒక్కో హాస్టల్‌లో 200 వచ్చేది ఉండి కూడా మరి ఈ పరిస్థితి ఏమిటి? అందుకని బి.సి రెసిడెన్షియల్ హాస్టల్స్ చాలా వెంటనే పెట్టవలసి ఉన్నా కూడా వీటిని పెంచము అని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి పోయిన శాసన సభ సమావేశాలలో చెప్పాము. కొన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు మూసివేస్తాము అన్న ఆలోచన వచ్చింది. అది ఎట్లా కరక్టు? ఒకవైపు ఆరోహణ, మరో వైపు అవరోహణ. ఇది ఔనా, కాదా చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

(అంతరాయం)

మనం గొడవ చేసుకుంటే ఏముంది? వినండి. ఈ లిటరసీ మెషీన్ పెట్టారు. గాంధీ జయంతి నాడు దీనికి అట్టహాసం చేశాము. కాదనడం లేదు. చదువు, సాక్షరత అనేర రకాల కార్యక్రమాలు కూడా మీరే పెడుతున్నారు. రాత్రి బడికి పోయి చదువుకోమంటే అక్కడ ఉన్నటువంటి పంతుళ్లు తిట్లు తిన్నారు. మా కడుపుకు తిండి లేదు. మాకు కూలి లేదు. మా పిల్లలకు చదువు చక్కగా ఏడవడం లేదు. మాకు చదువు చెప్పడానికి వచ్చారా అని పంతుళ్లను తిట్టడం జరిగింది?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నర్సింహయ్య గారూ మీరు కనీసం ఈ కార్యక్రమంలో అయినా పాజిటివ్‌గా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది. ఎటూ మీరు పాజిటివ్‌గా మట్లాడలేరని, మాట్లాడే పరిస్థితిలో లేరు. ఎన్ని సంవత్సరాలు అయింది. ఎంతమందికి మీరు చదువు చెప్పించారు? చెప్పండి. కనీసం ఒక్కరికైనా చదువు నేర్పించావా? నేను ఊరికే సామాజిక బాధ్యత తీసుకోండి, నేను మీ అందరి సహకారం కావాలని అంటే దీనిని కూడా రాజకీయం చేస్తే ఎలా? కాకపోతే మనకు డబ్బు లేదు అంటున్నారు. కరక్టే. అన్నీ ఒకేసారి చేయలేము. అట్లా అని ఊరిలో ఉండే పిల్లలను పశువుల దగ్గరకో, ఇంకో దగ్గరకో పంపించలేము. మీరు మంచి ప్రయత్నం చేయలేరు. అందుకని మంచి మాట మాట్లాడమని కోరుతున్నాను. శుభం పలకమంటే దీనిని కూడా అడ్డం పెట్టే పరిస్థితిలో ఉన్నారు అంటే దానిని మీ విజ్ఞతకే వదిలి పెడుతున్నాను. రాష్ట్రంలో ఉండే ప్రజలే నిర్ణయిస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య:- గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన సూచన విషయంలో నేను దానిని పాజిటివ్‌గా రిసీవ్ చేసుకుంటూ ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఎందుకంటే నేను గతంలో 10 సంవత్సరాలు ఎమ్‌పిపి అధ్యక్షునిగా పని చేశాను.

శ్రీ ఇ. దయాకర రావు:- రెసిడెన్షియల్ స్కూల్స్ మూత పడ్డాయని స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. రాష్ట్రంలో ఎక్కడైనా రెసిడెన్షియల్ స్కూల్స్ మూత పడ్డాయని వారు నిరూపించినట్లయితే నేను ఛాలెంజ్ చేస్తున్నాను. అనవసరమైన స్టేట్‌మెంట్స్, అబద్ధాలైన స్టేట్‌మెంట్ ఇస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- నేను నా మండలానికి సంబంధించి, నా ప్రాంతానికి సంబంధించి విద్య విషయంలో ఒకసారి నల్గొండ జిల్లాకు సంబంధించిన అధికారులతో ఎంక్వయిరీ చేస్తే ఎంత పాజిటివ్‌గా చేశామో తెలుస్తుంది. నేను అనేది ఏమంటే కడుపు ఆకలితో మాడిపోతుంటే కనీస సౌకర్యాలు కల్పించిన తరువాత ఇది చెబితే ఉపయోగపడుతుంది అన్నది మా సూచన. దానిని రిసీవ్ చేసుకోమని చెబుతున్నాను. అంతే కాకుండా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. ఆర్థిక దుస్థితి తొలగించకుండా వారు చదువుకోవడానికి సిద్ధంగా లేరు. మీరు ఎంతో ఆదుర్దాలో ఉన్నారు. నేను అటువైపు వెళ్లను కానీ 50 వేల మంది విద్యా వాలంటీర్స్‌ను పెట్టామంటున్నారు. విద్యా వాలంటీర్స్ చదువు చెబుతున్నారు. కాదనడం లేదు. గత సంవత్సరం మా దగ్గరకు వచ్చారు.

మ. 2-50

గత సంవత్సరం వారి దగ్గరకు వచ్చారు. ఈ సంవత్సరం ప్రైమరీ స్కూల్స్‌కు అయినా సరే, హైయ్యర్ సెకండరీ స్కూల్స్‌కు అయినా సరే ఇప్పటి వరకు టీచర్స్ అప్పాయింట్ కాలేదు. మూడు నెలలు దాటిపోయింది. 50 వేల రూపాయలు తరువాత పెడతామంటున్నారు. 34 వేల రూపాయలు ఇంతకు ముందు అప్పాయింట్ చేసిన దాని క్రింద వచ్చింది. కానీ వాళ్లను

అప్పాయింట్ చేయలేదు. ముఖ్యమంత్రిగారు పాజిటివ్‌గా రిసీవ్ చేసుకుంటానని అంటున్నారు. మరి స్కూల్స్‌లో టి.వి.లు పెట్టాలంటున్నారు. ఇంతకు ముందు దృశ్యశ్రవణ యంత్రాల ద్వారా విద్యను బోధించారు. ఆ దృశ్య శ్రవణ యంత్రాలు ఇసుకలో నీళ్లు పోస్తే మాయమైనట్లు మాయమైనాయి. అవి ఎక్కడికి పోయాయి. స్కూల్స్‌లో కనీసం కరెంట్ ఫెసిలిటీ లేనందువలననే అది లక్షలాది రూపాయల నష్టం జరిగింది. మనం స్పీడీ కమ్యూనికేషన్, స్పీడీ విద్యాబోధన ఇవ్వగలము. కానీ లిట్రసీ రేటు పెరగడం కోసం నాకు వున్న అనుభవం మేరకు నేను సూచించేది ఒక్కటే. రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలు వాళ్ల పిల్లలను బడికి పంపడానికి సిద్ధంగా వున్నారు. వాళ్ల కనీస అవసరాలు తీర్చవలసిన అవసరం , వాళ్ల మీద పడే భారాన్ని తగ్గించవలసిన అవసరం, సుఖశాంతులతో వాళ్లు వుండవలసిన అవసరం వున్నది. రైతాంగానికి మౌలిక సౌకర్యాలు ఇవ్వాలి. ఇవన్నీ వుంటే వాడంతట వాడే ఖచ్చితంగా మనలను ప్రోత్సహించడనికి వస్తాడు. మన మోటివేషన్ తప్పు అనలేదు. మోటివేట్ చేయవలసినదే కానీ ఈ మోటివేషన్ చేసేది ప్రచారంగా ఎక్కువగా వుంటుంది. ఆచరణలో తక్కువగా వుంటుంది. ఎంత సేపు మేము ఏదో నెగటివ్‌గా మాట్లాడుతున్నట్లు ముఖ్యమంత్రిగారు అన్నీ పాజిటివ్‌గా ప్రజలకు చేస్తున్నట్లు అంటే వారు చెప్పేది, మేము చెప్పేది ప్రజలంతా వింటూనే వున్నారు. ఇప్పటి వరకు పంతుళ్లు లేక ఎన్ని స్కూల్స్ వున్నాయో ఒకసారి చూస్తే అర్థం అవుతుంది. దయచేసి నిర్భందంగా ఉచిత విద్య ప్రవేశపెట్టి రాజ్యాంగంలో జోడించిన విషయానికి కట్టుబడి ఇప్పటికైనా పని చేస్తుందని అనుకుంటాను. కాకపోతే ప్రపంచ బ్యాంకు వాడు 'మీ దగ్గర లిట్రసీ రేటు ఎక్కువ లేదు, ఇంత తక్కువ వున్నది, నువ్వు డెవలప్ అవుతావా, కావా అంటే దీని కోసం ఆదుర్దా పడడంలో తప్పు ఏమీ లేదు. దాని కోసం పట్టుపట్టండి. మౌలిక సదుపాయాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు నర్సింహయ్యగారు చాలా విషయాలు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా విద్యాఆస్తి కొరకు అక్షరాస్యతా ఉద్యమం వైపు మనం అందరం కలిసి పని చేయాలని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎడ్యుకేషన్ స్టేటస్‌లోకి వెళ్లకుండా గతంలో ఎవరు ఏ రకంగా చేశారనే విషయాలను బేరీజు చేసుకోకుండా ఇక నుంచైనా 2005 నాటికి మనం చిత్తశుద్ధితో కలిసి పని చేసి లిట్రసీ డ్రైవ్ తీసుకువద్దామన్నారు. ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తున్నామని చెప్పి నర్సింహయ్యగారు చెబుతున్నారు. ఇతర కార్యక్రమాలను ఎలాచేస్తున్నారో అదే చిత్తశుద్ధితో అంతకంటే ద్విగుణీకృతమైన ఉత్సాహంతో అక్షరాస్యతా ఉద్యమాల్లో ఇవాళ పాల్గొంటే ప్రజలు తప్పకుండా వాళ్లను ఒప్పుకుంటారని, ఆశీర్వదిస్తారని నేను అంటున్నాను. ఆ రకంగా ఒక మంచి కార్యక్రమానికి మంచి ఉద్దేశ్యంతో ముందుకు రావలసినదిగా నేను కోరుతున్నాను. దయచేసి దీని మీద రంధ్రాన్వేషిన కాదు. మనం ఏ రకంగా ముందుకుపోవాలని ఆలోచించి చెబితే బాగుంటుంది. సి.పి.ఐ.ఎం. పార్టీగా నర్సింహయ్యగారు కలిసిరండని అభ్యర్థిస్తున్నాను.

విషయాలను బేరీజు చేసుకోకుండా ఇక నుంచైనా 2005 నాటికి మనం చిత్తశుద్ధితో కలిసి పని చేసి లిట్రసీ డ్రైవ్ తీసుకువద్దామన్నారు. ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తున్నామని చెప్పి నర్సింహయ్యగారు చెబుతున్నారు. ఇతర కార్యక్రమాలను ఎలాచేస్తున్నారో అదే చిత్తశుద్ధితో అంతకంటే ద్విగుణీకృతమైన ఉత్సాహంతో అక్షరాస్యతా ఉద్యమాల్లో ఇవాళ పాల్గొంటే ప్రజలు తప్పకుండా వాళ్లను ఒప్పుకుంటారని, ఆశీర్వదిస్తారని నేను అంటున్నాను. ఆ రకంగా ఒక మంచి కార్యక్రమానికి మంచి ఉద్దేశ్యంతో ముందుకు రావలసినదిగా నేను కోరుతున్నాను. దయచేసి దీని మీద రంధ్రాన్వేషిన కాదు. మనం ఏ రకంగా ముందుకుపోవాలని ఆలోచించి చెబితే బాగుంటుంది. సి.పి.ఐ.ఎం. పార్టీగా నర్సింహయ్యగారు కలిసిరండని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఈ రోజు వున్న పరిస్థితులను విద్యాశాఖామంత్రిగారు చెప్పారు. సి.పి.ఐ.ఎం.పార్టీ శాసన సభా పక్షాన కానీ, పార్టీగా కానీ , నర్సింహయ్యగారు ఇండివిడ్యువల్‌గా కానీ, విద్యకోసం అసలు ప్రజలు ఎడ్యుకేట్ కావాలని వుండే వాళ్లలో మొట్టమొదటి వాళ్లం మేము. దృశ్యశ్రవణ యంత్రాల గురించి మీ అందరికి తెలుసు. దానికి సంబంధించిన నష్టం ఎందుకు వచ్చిందని ఒకసారి నెమరు వేయండి. మరల మనం ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అంటున్నాము. లక్షల రూపాయలు వృధా అయ్యాయి. అది కూడా ఆలోచన చేయాలని చెబుతున్నాను. నల్గొండ జిల్లాలోనే అడల్ట్ ఎడ్యుకేషన్‌కు

సంబంధించి చిన్న, చిన్న వస్తువులతో మనం చదువు చెబుతామని అనుకుంటే పయోజనులకు పెట్టే ఈ ఖర్చు దుర్వినియోగం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఆందోళన జరిపితే దాని మీద వీటన్నిటిని సరిచేసి ఎంకరేజ్ చేయడానికి సిద్ధంగా వున్నామని చెబుతున్నాము. వాస్తవాలు మాట్లాడినా వారు రిసీవ్ చేసుకోలేని పరిస్థితిలో వున్నారు కాబట్టి వుపయోగం లేదు. మేము ఎప్పుడైనా సరే మంచి కార్యక్రమాలకు తప్పకుండా సహకరిస్తామని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. ఉమ(తెనాలి):- అధ్యక్షా, ఈ రోజు పూర్తి అక్షరాస్యతా ఉద్యమాన్ని చేపడుతున్నందులకు ముందుగా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఈ మార్పులు అలాగే ఈ పోటీ పరిస్థితులను మనం ఎదుర్కోవాలంటే పూర్తి అక్షరాస్యత అనేది ప్రతి ఒక్కరికి అవసరం. అలాగే మన రాష్ట్ర ప్రగతికి ఈ అక్షరాస్యత ఎంత అవసరమనేది ఈ రోజు ఈ సభలో ముఖ్యమంత్రిగారు ఎంతో చక్కగా వివరించినప్పటికి కూడా ఈ రోజు ప్రతిపక్షాలు వరల్డ్ బ్యాంక్ డాక్యుమెంట్స్‌లోను లేక ఇతర డాక్యుమెంట్స్‌లోను ఈ అక్షరాస్యత గురించి సూచించి ఇలాంటి ఉద్యమం చేపట్టారని అనడం చాల బాధాకరమైన విషయం. రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే వారు ఎవ్వరైనా సరే రాజకీయాలకు అతీతంగా ఈ ఉద్యమంలో పాల్గొని మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెడితే బాగుంటుందని అనుకుంటున్నాను. ఈ రోజు ఈ విధంగా చెప్పే వారే గత కొన్ని సంవత్సరాల క్రిందటి విషయాలను ఆలోచిస్తే గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలకు భవనాలు లేక బడి పిల్లలు అందరు చెట్ల క్రింద, గుళ్లలో ను చదువుకునే పరిస్థితి వుండినది. ఈ రోజు ఈ రాష్ట్రప్రభుత్వం ప్రతి చోట భవనాలు నిర్మించడంలో కానీ, ఉపాధ్యాయుల నియామకంలో కానీ ఎంతో శ్రద్ధ వహిస్తూ ఈ రోజు అక్షక్యాతకు ప్రముఖస్థానాన్ని ఇస్తున్నది. దీనికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ అందరు కూడా ఎంతో త్యాగనిరతితో ముందుకు వస్తే తప్పకుండా ముఖ్యమంత్రిగారు ఆశిస్తున్న ఈ పూర్తి అక్షరాస్యతను 2005 నాటికి సాధిస్తాము. అలాగే ఇందాక నర్సింహయ్యగారు చెప్పారు. వారు ఏ రోజైనా కానీ నైట్ కళాశాలలు కానీ, పాఠశాలలు కానీ లేదా వారి గ్రామాలలో ఏ విధంగా పూర్తి అక్షరాస్యతను సాధించారనేది కూడా నేను ఈ సభ ద్వారా వారిని కోరుతున్నాను.

SMT. PINNINTI VARALAKSHMI: Sir, the people of Andhra Pradesh should feel proud for having a Government at the helm of affairs of which is the Hon'ble Chief Minister with a vision and a practical approach towards realising this vision.

It is a well-known fact that the social development of any society is dependent on literacy. In order to develop literacy, the literacy rate should be increased. I don't see any reason why the Hon'ble Members of the opposition are finding fault with the Chief Minister's statement if the World Bank suggests that total literacy should be achieved soon. What is wrong in it, then? Don't we all want to hasten this process? I think it is the duty of each one of the Members of this august House to hasten the programme of literacy in this country and I don't understand why the Hon'ble Leader of the Opposition should criticise this statement of the Chief Minister. He pointed out that this Government has been in power since 1983 and wanted to know what it did since then. I want to know what the Congress did since 1947 towards the end of total literacy. The Hon'ble Member of C.P.I.{M} has outdated ideas. He has not changed. He does not want to speak about the necessity of information technology. In the present state through T.Vs. it is much easier to approach the people in the remote villages. So, I don't know why he is against having T.Vs. in the remote areas.

I thank the Hon'ble Chief Minister for coming out with such a good project towards increasing the literacy rate, Sir.

మ.3.00

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రిగారు మన ముందుంచినటువంటి స్టేట్‌మెంట్ ను అందరూ బలపర్చవలసిన అవసరం వుంది. వాస్తవంగా ఎన్నడూ ఈ రాష్ట్రంలో కానివ్వండి, ఈ దేశంలో కానివ్వండి ఎప్పుడు ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనంత పెద్ద ఎత్తున 7,351 స్కూల్స్‌ను ఒకేసారి ప్రారంభించడమే కాకుండా 4,352 స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నారంటే యిది నిజంగా చరిత్రలో మిగిలిపోయే విషయం .

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు )

వాస్తవం చెప్పాలంటే మా కాన్‌స్టిట్యుయెన్సీలో కానివ్వండి, మా ప్రాంతంలో కానివ్వండి ఒక స్కూల్‌ను అప్‌గ్రేడ్ చేయాలంటే మూడు సంవత్సరాల పాటు చెప్పులు అరిగే విధంగా తిరిగితే కూడా అయ్యేది కాదు. కానీ మన ముఖ్యమంత్రిగారు ఒక్క స్ట్రోక్‌తో దాదాపు 4,500 స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేసి 7,000 పైచిలుకు స్కూల్స్‌ను ఒకేసారి శాంక్షన్ చేశారు. ఇది ఎంతో దూరదృష్టితో కూడిన విషయం . డియస్‌సి సెలక్షన్స్ విషయంలో, విద్యా కమిటీల ఏర్పాటులో , వాలంటరీ టీచర్స్ నియామకంలో ఎంతో దూరదృష్టితో వ్యవహరించడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం విద్యా వ్యాప్తి కోసం మొదటి నుండి కృషి చేస్తోంది. వరల్డ్ బ్యాంక్ అనే విషయం క్రొత్తగా వింటున్నాము. ఓర్వలేక క్రిటిసైజ్ చేయడం తప్ప మరేమీ కాదు. మంచిని మంచిగా, చెడును చెడుగా చూడాలి. ప్రభుత్వానికి ఒక సూచన. ఈనాడు వున్న స్కూల్స్‌కు సంబంధించి నాణ్యత పెంచవలసిన అవసరం వుంది. ఒక ఉదాహరణ చెబుతాను. వేలాది మంది టీచర్స్ ఈ స్కూల్స్‌లో పనిచేస్తున్నారు. వారు తమ పిల్లలను ఈ స్కూల్స్‌లో చదివించకుండా ప్రైవేటు స్కూల్స్‌లో చేర్పిస్తున్నారు. అంటే వారు పని చేస్తున్న స్కూల్స్‌లోని ఎడ్యుకేషన్ పట్ల వారికే నమ్మకం లేదన్నమాట. అందువల్లనే ఆశించిన ఫలితాలు రావడం లేదు. విద్యా నాణ్యత పెరగవలసిన అవసరం వుంది. వారి పిల్లలనే వారు చదువు చెబుతున్న స్కూల్స్‌లో చేర్పించనప్పుడు జనరల్ పబ్లిక్ తమ పిల్లలను ఏరకంగా చేరుస్తారు? విద్యా నాణ్యత పెంచడమే కాకుండా పాఠశాలల సంఖ్య కూడా పెంచవలసిన అవసరం వుంది. మిగతా రాష్ట్రాలతో పోల్చినప్పుడు మనం లిటరసీ విషయంలో పూర్తిగా క్రింది స్థాయిలో వున్నాము. మన పరిస్థితి అవమానకరంగా వుంది. ముఖ్యమంత్రిగారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ తప్పక బలపర్చవలసిన అవసరం వుంది. ఇందులో ఏమాత్రం రాజకీయాలకు తావు లేదు. నేను ముఖ్యమంత్రిగారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. నా ప్రాంత ప్రజానీకం తరఫున వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

SRI K.R.SURESH REDDY: Sir, we would like to reiterate once again what the Leader of the Opposition stated that our party stands committed to the support which the Government is seeking to enhance the educational levels in our State. Speaker Sir, I would like also to state that as part of the Delhi declaration it was stated that the primary education was the best investment India could make. That was part of the Delhi Declaration and it was Congress which moved it. We would also like to support the Government if they move in that direction. గత 16, 17 సంవత్సరాల్లో ఏమి చేశారనేది కాదు. అపోజిషన్ లీడర్ గారి ఆవేదన ఏమంటే, వారు రెయిజ్ చేసిన యిస్యూ ఏమంటే గత ఐదు సంవత్సరాలుగా మీ బడ్జెటరీ ఎలకేషన్ ఎంత, ప్రతి సంవత్సరం ఏ రేషియోలో వుండాలో ఆ రేషియోలో కాకుండా తక్కువగా ఎలకేషన్ చేయడం జరిగిందనేది. అందువల్ల ఈ రాష్ట్రంలో లిటరసీ రేటు పెరగలేదనేది వారు చెప్పారు. గౌరవసభ్యురాలి రికార్డు సరిచేయడం కోసం యిది

చెబుతున్నాను. నేను ఒక స్కూలుకి వెళ్లినప్పుడు అక్కడి విద్యార్థిని '' మన దేశం ఎందుకు ముందుకు పోవడం లేదు '' అని అడిగాను. ఆ విద్యార్థి '' హిమాలయ పర్వతాలు అడ్డంగా వున్నందున ముందుకు వెళ్లడం లేదు '' అని చెప్పాడు. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌లో క్వాలిటీ, క్వాంటిటీ ఈ రెండు యిస్యూస్ మెన్షన్ చేశారు. ఎడ్యుకేషన్‌లో క్వాలిటీ వుండాలని, అందరూ ఎడ్యుకేటెడ్ అయి వుండాలని వారు చెప్పారు. నిన్న విద్యామంత్రిగారు తమ జవాబులో విద్యా ప్రమాణాలను పెంచడం కోసం 40 మంది విద్యార్థులకు ఒక టీచర్‌ను యివ్వడం కోసం రేషియో ఫిక్స్ చేసినట్లుగా చెప్పారు. క్వాలిటీ పెంచడం కోసం ఆరేషియో యింకా తగ్గించే ప్రపోజల్స్ ఏమయినా వున్నాయా? 40 మంది విద్యార్థులకు ఒక టీచర్‌ను యిచ్చినా యిప్పుడున్న టీచర్స్ సరిపోరని కూడా వారు చెప్పారు. దాన్ని మెరుగుపర్చడం కోసం చేపట్టదలచిన చర్యలు ఏమిటి? అదే విధంగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విషయంలో యస్ బ్యాండ్ ద్వారా , మిగతా విధానాల ద్వారా జరుపుతామన్నందుకు సంతోషం . Modern technology should definitely be used. ప్రైమరీ ఎడ్యుకేషన్ పరిస్థితి యిబ్బందికరంగా వుంది. ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌తో లింక్ చేస్తే పిల్లలు కేవలం టివి చూసి బయటకు వెళ్లే పరిస్థితి వుంటుంది. ఆశించిన ఫలితాలు రాని ప్రమాదం వుంది. అప్‌గ్రెడేషన్ ఆఫ్ స్కూల్స్‌కు సంబంధించి ప్రభుత్వం చేసేది ఏమీ లేదు. వారు అనుమతి యిస్తే కావలసిన డబ్బు, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా గ్రామస్థులే క్రియేట్ చేస్తున్నారు. కాబట్టి పెద్దగా గొప్పగా చెప్పుకునేది ఏమీ వుండదు.

ఇచ్చిన నోట్ చివరలో 2000 ఎడి చివరకల్లా టోటల్ లిటరసీని సాధిస్తామని చెప్పారు. " "The Government firmly believes that the above steps will yield significant results and enable us to move rapidly towards the ambitious goals that we have set for ourselves of achieving the total literacy by 2000 A.D." స్టేట్‌మెంట్ చివరలో 2000 ఎడి అని యిచ్చారు. అది క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. ఎడల్ట్ లిటరసీ కూడా చాలా అవసరం . దానికి సంబంధించి మీరు ఎటువంటి కార్యక్రమం చేపడతారు? డిపార్ట్‌మెంట్ ద్వారా చేపడతారా, లేక నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ద్వారా చేపడతారా? మిగతా రాజకీయ పార్టీ లతో కూడా చర్చించి చేస్తే ఆ కార్యక్రమం యింకా ఫ్రూట్‌ఫుల్‌గా వుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )**

శ్రీ టి. జీవనరెడ్డి: అధ్యక్షా, ఈనాడు వరల్డ్ లిటరసీ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా ముఖ్య మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారు . పాఠశాలలు లేని చోట్ల 7531 పాఠశాలలు ఈ సంవత్సరం పెడుతున్నట్లుగా వారు చెప్పారు. అంటే గతంలో డిపెప్ ప్రోగ్రామ్ ద్వారా ప్రారంభించిన స్కూల్స్‌కు వీటిని అదనంగా చేపడుతున్నారా? లేక డిపెప్ స్కూల్స్ ద్వారా ప్రారంభింపబడిన స్కూల్స్‌లో భాగంగా చేపడుతున్నారా? వాటి వివరాలు తెలియజేయండి . రెండు, అప్‌గ్రెడేషన్ ఆఫ్ స్కూల్స్ విషయంలో 1985 నుండి నేను ఫాలో అప్ చేస్తున్నాను. కేవలం అప్‌గ్రెడేషన్ వరకే ప్రభుత్వం బాధ్యత తీసుకుంటోంది. అప్‌గ్రేడ్ చేసిన ఐదు సంవత్సరాల తరువాత గ్రాంట్ యిన్ ఎయిడ్ శాంక్షన్ చేయవలసి వుంటుంది. గడచిన 15 సంవత్సరాల కాలంలో ప్రైమరీ స్కూల్స్ నుండి అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ నుండి హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేసిన పాఠశాలలకు సంబంధించి ఎక్కడా ఒక్క పోస్టు కూడా మంజూరు కాలేదు. కేవలం అప్‌గ్రేడ్ చేసినంతమాత్రాన సరిపోదు. అమలులో వున్న ఆదేశాలకు అనుగుణంగా గ్రాంట్ యిన్ ఎయిడ్ పోస్ట్స్ శాంక్షన్ చేస్తేనే విద్యా వ్యాప్తి జరిగి విద్యకు ప్రోత్సాహం లభిస్తుంది. కేవలం మంజూరు చేస్తే సరిపోదు. మూడు, విద్యా వాలంటీర్స్ గురించి ముఖ్యమంత్రి చెప్పారు. 50 వేల మంది విద్యా వాలంటీర్స్‌ను రు. 30 కోట్ల ఖర్చుతో నియామకం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం స్కూల్స్ తెరిచి మూడు మాసాలు అవుతోంది .

**మ.3.10**

ఈ మూడు మాసాల నుండి విద్యా వాలంటీర్స్‌గా ఎవరయితే కొనసాగుతున్నారో, వారికి జీతాలు చెల్లించబడతాయనే విశ్వాసంతో పనిచేస్తున్నారు. బహుశా వరల్డ్ లిటరసీడే గురించి ఆపి ఉంటారేమో తెలియదు కాని, ఇప్పటికైనా జాప్యం జరగకుండా వారికి చెల్లించవలసిన జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

ప్రాథమిక విద్యా వ్యాప్తి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏ చర్యలు చేట్టినా పాలకపక్షం, ప్రతిపక్ష ం అనే తేడా లేకుండా మేము ముందు ఉండి ఆ కార్యక్రమంలో పాల్గొంటాం . కాని ఇంతవరకు ప్రభుత్వం ఏదయితే ప్రకటించిందో అది కేవలం ప్రచారోద్యమంగానే మిగిలిపోయింది తప్ప ఆచరణలో ఏమి జరగలేదనే విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ రోజు ఉదయం హైయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ఒక ప్రశ్నకు సమాధానంగా మాట్లాడుతున్నప్పుడు కూడ చెప్పాం మా తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వ కళాశాలలు తగిన సంఖ్యలో లేవు అని. ఈరోజు మా పిల్లల్ని కూడ కళాశాలలకు పంపించి చదువు చెప్పిద్దాం అనే ఆలోచన రేకెత్తే సమయంలో మా దగ్గర ప్రభుత్వ కళాశాలలు ఇవ్వమని చెపుతున్నారు . కావాలంటే ప్రయివేట్ కాలేజీలు కాని,లేకపోతే ఆర్థిక సహాయం కాని చేస్తామంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రాంతంలో ఎక్కడయిత కళాశాలలు పెట్టేందుకు ప్రయివేట్ వ్యక్తులు ముందుకు రారో అక్కడ తప్పనిసరిగా ప్రభుత్వం జూనియర్ కళాశాలల్ని నెలకొల్పడానికి ఏర్పాట్లు చేయండి. దానివల్ల తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా.కె.లక్ష్మణ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ అక్షరాస్యత దినోత్సావాన్ని పురస్కరించుకొని ఒక నూతన కార్యక్రమాన్ని , సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం చేపట్టినందుకు నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వాస్తవంగా రాజ్యాంగంలోనే యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ అని స్పష్టంగా చెప్పుకొన్నప్పటికీ, ఈ రోజు వరకు కూడ ఇంకా ఏ శాతం వరకు అక్షరాస్యత సాధించాం అనే విషయం మీద చర్చించుకోవడం బాధాకరంగా భావిస్తున్నాను. 1991 సెన్సెస్ ప్రకారం మన రాష్ట్రంలో అక్షరాస్యత శాతం 44 కాగా, ఆ రోజు యావత్ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ 26వ స్థానంలో ఉంది. అక్షర కార్యక్రమంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, అక్షరాస్యత విషయంలో 26వ స్థానంలో ఉంది. మళ్లీ 1997లో అది 55 శాతానికి పెరిగిందని లెక్కలు చెపుతున్నాయి. ఈ ఆరు సంవత్సరాల్లో 10 శాతం మేరకు లిటరసీ రేటు పెరిగినప్పటికీ మన స్థానం 26 నుండి 29 కి పెరిగింది. యావత్ భారతదేశంలో మిగతా రాష్ట్రాలు ఎంత స్పీడ్‌గా తమ యొక్క అక్షరాస్యత శాతాన్ని పెంచుకుంటున్నాయో, అంత స్పీడ్‌గా మన రాష్ట్రం తమ అక్షరాస్యత పెంచుకోవడం లేదు. దానిని మనం పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. వాస్తవంగా ఈ రోజు ఎడ్యుకేషన్ గురించి మాట్లాడటం లేదు. కేవలం అక్షరాస్యత గురించి, అక్షరాస్యత రేటు గురించిమాట్లాడుతున్నాం . చదవడం, వ్రాయడం, మాట్లాడటం వంటి మూడు ఆర్ట్సుల్లో కనీస పరిజ్ఞానం పెంపొందించాలని మనం భావిస్తున్నాం . కాబట్టి దానిని ఈ రాష్ట్రంలో సాధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా 5 నుండి 14 సంవత్సరాల వయస్సు కలవారు . 1 కోటి 72 లక్షల మంది ఈ రోజు చదువుకోవడానికి వెళ్లవలసి ఉంటే, అందులో 1 కోటి 30 లక్షల మంది మాత్రమే చదువుకోవడం జరుగుతున్నది. అంటే ఇంకా 40 లక్షల మంది విద్యకు దూరంగా ఉన్నారు అని చెపుతున్నారు. గతంలో ఆ సంఖ్య 50 లక్షలు ఉండగా, ఇప్పుడు 40 లక్షలు అని అంటున్నారు. అయితే ఇటీవల ప్రభుత్వం జూలై నెలలో 'చదువుకొందాం' కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా మరో 7 లక్షల మందిని అదనంగా స్కూల్స్ ల్లో చేర్పించామని ప్రభుత్వం ప్రకటిస్తున్నది. చాల సంతోషకరమైన విషయం . అయితే ఆనాడు కూడ మేము స్పష్టంగా చెప్పాం రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమం నిర్వహించి, కేవలం వారోత్సవాలకే పరిమితం కాకుండా, ఒక కంటిన్యూస్ ప్రాసెస్‌గా జరగాలి, దానికి మేము సహకరిస్తామని చెప్పడం జరిగింది. అదే విధంగా ఈ రోజు డ్రాప్ అవుట్స్ ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు యావరేజ్‌గా 60 పర్సెంట్ ఉంటుందని చెపుతున్నారు. కాబట్టి దీని మీద ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ఈ డ్రాప్ అవుట్స్ కింద సంవత్సరానికి యావరేజ్‌గా 50 లక్షల మంది వరకు స్టూడెంట్స్ ఉంటారు. అంటే 'చదువుకొందాం' కార్యక్రమం ద్వారా 7 లక్షల మందిని చేర్పిస్తే, సంవత్సరానికి 50 లక్షల మంది స్టూడెంట్స్ డ్రాప్ అయితే, ఇంకా 43 లక్షల మంది వరకు స్టూడెంట్స్ చదువుకు దూరంగా ఉంటున్నారు . అదే విధంగా టీచర్స్ విషయానికి వస్తే,

డిఎస్‌సి--2000 ద్వారా 27 వేల మంది టీచర్స్‌ను రిక్రూట్ చేసుకొంటామని చెపుతున్నారు . గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది టీచర్స్ ఉంటే, ఈ సంవత్సరం 10 వేల మంది రిటైర్ కాబోతున్నారు. అంటే 70 ప్లస్ 27 మొత్తం 97 వేల మంది టీచర్స్ ఉంటారు. అంటే ఇంకా 10 వేల మంది టీచర్స్ కొరత ఉంటుంది. అంటే 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలంటే, మన యొక్క రాష్ట్రంలో ఆన్ యాన్ యావరేజ్ మొదటి సంవత్సరంలో 20 లక్షల మంది స్టూడెంట్స్‌ను అడ్మిట్ చేస్తే గాని సాధ్యమయ్యే పరిస్థితి లేదు. 20 లక్షల స్టూడెంట్స్ అంటే, ఆన్ యాన్ యావరేజ్, టీచర్--స్టూడెంట్ రేషియో అయిన 1:40 లెక్కన చూసుకొంటే, మొదటి సంవత్సరంలోనే కనీసం 50 వేల మంది టీచర్స్‌ను రిక్రూట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ రకంగా రాబోయే 5 సంవత్సరాల్లో 2,50,000 మంది టీచర్స్‌ను రిక్రూట్ చేసుకొంటే కాని సంపూర్ణ అక్షరాస్యత సాధించలేము. అదే విధంగా ఆపరేషన్ బ్లాక్ బోర్డు కింద కూడ పోస్టులను ఫిల్ అప్ చేయాలి. ఖాళీలు అనేకం ఉన్నాయి. ఏయిడెడ్ స్కూల్లో కాని, గవర్నమెంట్ స్కూల్స్‌ల్లో కాని ఇంకా ఎస్.సి, ఎస్.టి,బిసి మరియు ఆడపిల్లలు చదువుకు దూరంగా ఉంటున్నారు. వారిని ఎంకరేజ్ చేసి, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారిని చదువుకొనేందుకు ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఈ రోజున ప్రభుత్వం పాఠశాలలకు వెళ్లే పిల్లలకు మూడు కిలోల బియ్యాన్ని ఇచ్చే పథకం ప్రవేశపెట్టింది. కాని నాకు తెలిసినంతవరకు ఎక్కడా మంత్లీ ఇస్తున్నట్లుగా తెలియదు. మూడు నెలలకు ఒకసారి సప్లయ్ చేస్తున్నారు . వాస్తవానికి చూస్తే నెలకు 75,80 శాతం అటెండెన్స్ ఉండాలి . కాని అటెండెన్స్‌తో నిమిత్తం లేకుండా మూడు నెలలకు ఒకసారి బియ్యం ఇస్తున్నారు . దీని మీద ప్రభుత్వం దృష్టి సారించి, ఆ విధంగా ముందుకు పోవలసి ఉంది.

అదే విధంగా ఈ రోజున 60 శాతం ప్రైమరీ స్కూల్స్‌కు శాశ్వత భవనాలు లేవు . 25 శాతం అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు బిల్డింగ్స్ లేవు. అదే విధంగా హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో 20 శాతం వరకు కాలేజీలకు శాశ్వత బిల్డింగ్స్ లేవు. అదే విధంగా మన రాష్ట్రంలో 17 లక్షల మంది బాల కార్మికులు ఉన్నారు .అంటే రాష్ట్ర టోటల్ పాప్యులేషన్‌లో 2.5 లక్షల మంది ఉన్నారు. వీరందరికీ విముక్తి కల్గించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసి ఉంది. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ దీనిని రాజకీయాలకతీతంగా జరిగే చక్కని కార్యక్రమం అని చెప్పారు. అందరూ కూ డ ముందుకు వచ్చి సహకరించాలని చెప్పారు. ఎం .ఎల్.ఏ లు ముందుకు రావాలని చెప్పారు. నేను నా నియోజకవర్గంలో కేవలం ప్రచార కార్యక్రమంగా కాకుండా ఎస్. సి. లొకాల్టీలో ఉన్న స్టూడెంట్స్‌ను 200 మందిని ఐడెంటిఫై చేసి ప్రయివేట్ స్కూల్‌లో అడ్మిట్ చేసిన విషయాన్ని గౌ.ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ విషయాన్ని డి .ఇ.ఓ కూడ చెప్పడం జరిగింది. అయితే అది ఏయిడెడ్ స్కూల్ అని చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారు. యు షుడ్ ప్రొవైడ్ సమ్ కన్‌సెషన్ టు దెమ్.

ఈ రోజు హైదరాబాద్ సిటీలో పరిస్థితి ఏ విధంగా ఉందంటే, ప్రయివేట్ స్కూల్స్ వాళ్లు డొనేషన్స్ ఎక్కువుగా కలెక్టు చేస్తున్నారు . అదే విధంగా ప్రయివేట్ స్కూల్స్ రికగ్నిషన్ పొందాలంటే చాల గైడ్‌లైన్స్ పెట్టారు. ప్రతి స్కూల్‌కు ప్లే గ్రౌండ్ ఉండాలని,హైదరాబాద్‌లో అయితే దానికిగాను 1000 చదరపు గజాలు, 500 గజాలు ఉండాలని చెప్పారు. అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. ఈ గైడ్‌లైన్స్‌ను అడ్డంగా పెట్టుకొని, డి.ఇ.ఓ కార్యాలయాలు అవినీతికి నిలయాలుగా మారిపోతున్నాయి. దానిని వారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఇక స్కూల్స్ అప్‌గ్రేడేషన్ విషయానికి వస్తే, హైదరాబాద్ స్కూల్స్ గురించి ఎక్కడా చెప్పలేదు. నా నియోజకవర్గంలో 5 గవర్నమెంట్ స్కూల్స్‌ను మర్జ్ చేసి ఒకే బిల్డింగ్‌లో నడిపిస్తున్నారు. మనం ఏదయితే ఒక కిలోమీటర్ రేడియస్ అనే రూల్ పెట్టుకున్నామో, ఆ రేడియస్ పరిధిలో గవర్నమెంట్ స్కూల్స్ లేవు. నేను చెప్పిన ఈ 5 స్కూల్స్ ఇంతకు ముందు ప్రయివేట్ బిల్డింగ్స్‌లో ఉంటే, వాటి యజమానులు ఖాళీ చేయిస్తున్నారనే నెపంతో మర్జ్ చేసి ఒకే బిల్డింగ్‌లో నడిపిస్తున్నారు . దాని వల్ల కూడ కొంత మంది విద్యార్థులకు స్కూల్‌కు దూరమై, చదువుకు దూరంగా ఉంటున్నారు. వారు చదువుకొనే పరిస్థితిలో లేరు. ఈ వాస్తవ విషయాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి.
మ.3.20

ముఖ్యంగా ఈ వరద తాకిడికి గురైన ప్రాంతాలలో విద్యార్థులకు ఫీజు మాఫీ చేసి, అక్షరాస్యత పెంపొందింపజేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ దాడి వీరభద్రరావు :–అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు అక్షరాస్యత మీద ప్రకటన చేయడం చాలా సంతోషం . మన రాష్ట్రంలో నిరక్షరాస్యత పరిస్థితిని చూస్తే కేవలం రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా మనందరమూ కూడా ఎంతో ఆందోళన పడాల్సిన అవసరం ఉంది. అక్షరాస్యతను సాధించడంలో మనం ఒక టార్గెట్‌ను సాధించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పర్సంటేజి కేవలం 54 శాతం అని వారు చెప్పడం జరిగింది. దీనిని 100 శాతం చేయడం కోసం ముఖ్యమంత్రి గారు విశేష కృషి చేస్తున్న విషయం మనకు తెలిసిందే. రాజ్యాంగపరంగా ప్రైమరీ ఎడ్యుకేషనును ప్రొవైడ్ చేసే బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. ఆ బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నదే తప్ప కంపల్సరీగా ఎడ్యుకేషనును ఇంపోజ్ చేసే అధికారం ఈనాడు మనకు లేదు. ఇటీవలనే మన ప్రధాని వాజ్‌పేయి గారు ప్రైమరీ ఎడ్యుకేషనును కంపల్సరీ చేయాల్సిన అవసరం ఉందని, దానిని పార్లమెంటులో ఎనాక్ట్‌మెంటుగా తీసుకురావాలని వారు చెప్పడం జరిగింది. అది కూడా చేయాల్సిన అవసరం ఉంది. ఏదో ఈనాడు ఫ్యామిలీ ప్లానింగు కోసం ప్రజలను బ్రతిమిలాడి, ఇన్సెంటివ్వు ఇచ్చి అమలు చేయమని చెప్పే పరిస్థితి ఎట్లా ఉందో, అదే విధంగా '' విద్యార్థులను పంపండి, వారికి భోజనం ఏర్పాటు చేస్తాము, పుస్తకాలు ఇస్తాము '' అనే సిస్టం పోయే పరిస్థితి రావాలి. ప్రజలు తమ పిల్లలను ఖచ్చితంగా స్కూలుకు పంపించాలనే కమిట్‌మెంటు వారిలో రావాలి. ఇంతవరకూ పెద్దలు చెప్పారు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. 1981 సెన్సెస్ చూస్తే, నిరక్షరాస్యత 29 శాతం మాత్రమే ఉంది. 1983లో కూడా అక్షరాస్యత 29 శాతం మాత్రమే ఉంది. కాని ఈవేళ అది 54 శాతానికి వచ్చింది. ఇటీవలి కాలంలో 5 సంవత్సరాలు తప్ప మిగిలిన కాలం అంతా తెలుగుదేశం ప్రభుత్వ హయాము ఉంది. ఇదివరకు చెట్ల కింద, పుట్ల కింద బడులు పెట్టి, చదువు చెప్పే పరిస్థితి ఉంటే, ఈనాడు మంచి భవనాలలో విద్య చెప్పే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంఖ్య లక్షా నాలుగు వేల వరకు పెంచడం జరిగింది. స్కూలు భవనాల నిర్మాణం కూడా అత్యధికంగా చేయడం జరిగింది. ఎన్నో కార్యక్రమాలు విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేయడం జరిగింది. హయ్యర్ ఎడ్యుకేషనులో అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. విద్యార్థులు కర్ణాటక, తమిళనాడు, మహరాష్ట్ర లకు హయ్యరు ఎడ్యుకేషను కొరకు పోకుండా, 150 ఇంజనీరింగ్ కళాశాలలను ఎస్టాబ్లిష్ చేసే పరిస్థితి ఏర్పడింది. డెంటల్ కళాశాలు, మెడికల్ కళాశాలలు, బి.ఎడ్. విద్యాసంస్థలను కొత్తగా ఏర్పాటు చేయడానికి అనుమతిని ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం ద్వారా ఇప్పించారు. ఆ విధంగా అత్యధిక ప్రాధాన్యత ఎడ్యుకేషనుకు ఇచ్చారు. సాధారణంగా ఏ ప్రభుత్వమైనా షార్టుటెర్మ్‌కు ఎక్కువగానూ, లాంగ్ టెర్మ్‌కు తక్కువగానూ ఇన్‌వెస్టు చేస్తుంది. కాని విద్య లాంగ్ టెర్మ్. చదువు మీద పెడితే , కొంత కాలానికి ఆ ఇన్‌వెస్టుమెంటు యొక్క ప్రయోజనం కనిపిస్తుంది. ఆ ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం విద్య మీద ఎక్కువ పెట్టడం జరిగింది. భారతదేశం మొత్తం మీద అన్ని రాష్ట్రాలలోకంటే మన రాష్ట్రమే ఎక్కువగా విద్య మీద పెట్టడం జరిగింది. ఈనాడు విద్యావ్యాప్తి కోసం రాష్ట్రప్రభుత్వం అనేక స్కీమ్ను పెట్టడం జరిగింది. విద్యావాలంటీర్సును నియమించడం, 'మాబడి' – అనగా ఒక కిలోమీటరు కంటే ఎక్కువ దూరం కాకుండా స్కూలును ఏర్పాటు చేయడం వంటివి ప్రవేశపెట్టింది. 'చదువుకుందాం రా' పేరుతో 'డ్రాప్ అవుట్స్'ను తగ్గించి, చదువును ప్రోత్సహించే సిస్టమ్ను ప్రవేశపెట్టడం జరిగింది. తర్వాత, ' ఛైల్డ్ లేబర్ ' ఉంది. పిల్లలు పొట్టకూటి కోసం అక్కడక్కడా కాలక్షేపం చేసే పరిస్థితి ఉంది. అటువంటి వారిని స్కూల్సులో చేర్పించే పరిస్థితి. ప్రైమరీ ఎడ్యుకేషనును అభివృద్ధి చేయడానికి, లిటరసీని పెంచడం కోసం ముఖ్యమంత్రి గారు ఎంతో కృషి చేస్తున్నందుకు వారికి, రాష్ట్రప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డి :– అధ్యక్షా, ఇప్పుడే ముఖ్యమంత్రి గారు ఇచ్చిన గణాంక వివరాల ప్రకారం అతి తక్కువ అక్షరాస్యత కలిగిన జిల్లాకు చెందినవాడిని నేను. ముఖ్యమంత్రి గారు 2005 సంవత్సరానికి 95 శాతం అక్షరాస్యత సాధించడానికి నిర్ణయించుకున్నామని చెప్పారు. కాని కేవలం 30 శాతం కూడా అక్షరాస్యత లేని మహబూబునగరు జిల్లాకు ఇది చాలా

కష్టసాధ్యమైన విషయమనే ఉద్దేశంతో ఉన్నాను. దీనికి ప్రభుత్వం యొక్క కృషి, అదే మాదిరిగా చాలా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఈ జిల్లాలో అక్షరాస్యత పెంచడానికి తప్పకుండా చర్యలు తీసుకోవాలి. మేము కూడా సహకరిస్తాము. కేవలం క్వాంటిటీ పైననే దృష్టి కేంద్రీకరించకుండా, ఎడ్యుకేషను క్వాలిటీ పైన కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నాను. ప్రైమరీ ఎడ్యుకేషను అనేది, మనకు ఒక బేస్‌మెంట్. ఈ బేస్‌మెంట్ బాగుంటేనే భవనం గట్టిగా కట్టగలుగుతాము. బేస్‌మెంటు సరిగా లేకపోతే భవనం కట్టినప్పటికీ పేకమేడలా కూలిపోతుంది. ఈ రోజు రాష్ట్ర రాజధాని గాని, జిల్లా హెడ్‌క్వార్టర్సు గాని, తాలుకా హెడ్‌క్వార్టర్సు గాని ఈ ప్రాంతాలలో నివసించే జనాభా పిల్లలకు వాళ్ల తల్లిదండ్రులు ఉద్యోగరీత్యా ఈ ప్రాంతాలలో ఉండడానికి ప్రైవేటు స్కూల్సు ఒక బాధగా అయ్యే పరిస్థితి చూస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో రైతులు, రైతు కూలీలు తమ పిల్లలను, అందుబాటులో ఉండే జడ్‌పి, లేక గవర్నమెంటు స్కూల్సుకు పంపుతున్నారు. ఈనాడు ఎడ్యుకేషను స్టాండర్డ్సు కంపేర్ చేయాల్సిన అవసరం లేదు. ఇది అందరికీ తెలిసిందే. హైదరాబాదులో పబ్లిక్ స్కూలులో స్టాండర్డ్సు ఎలా ఉన్నాయో, వనపర్తి, మెదక్, ఆదిలాబాదు వంటి మారుమూల ప్రాంతాలలోని జడ్‌పి స్కూల్సు, గవర్నమెంటు స్కూల్సులో స్టాండర్డ్సు ఎలా ఉన్నాయో అందరికీ తెలుసు. స్కూలు ఫైనల్ అయ్యాక, ఇంటర్మీడియెట్ అయ్యేక, మెడిసిన్, ఇంజనీరింగ్, వ్యవసాయ కోర్సులు, వెటర్నరీకి దేనికి పోవాలన్నా కామన్ ఎంట్రన్స్ టెస్టు రాయాలి. హైదరాబాదు పబ్లిక్ స్కూలు విద్యార్థి, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థి ఒకే ఎంట్రన్సు టెస్టుకి ఎపియర్ అవుతున్నారు. పబ్లిక్ స్కూలులో చదివే విద్యార్థి అడ్వాంటేజియస్ పొజిషనులో ఉంటాడు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థి డిసెడ్వాంటేజియస్ పొజిషనులో ఉంటాడు. వారిద్దరికీ ఈక్వల్ ఆపర్చ్యూనిటీ దొరకడం లేదు. ఈ విషయంలో నేను నా ఆవేదనను వ్యక్తం చేస్తున్నాను. నేను విదేశాలకు వెళ్లాను. మలేషియాలో ఉన్నాను. అక్కడ క్వాడ్రల్ దట్టమైన ఫారెస్టు ఉంది. ఆ అడవులలో మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రైమరీ స్కూలు స్టాండర్డ్సును కౌలాలంపూర్‌లోని ఒక ప్రైమరీ స్కూలు స్టాండర్డ్సుతో చూస్తే ఈక్వల్ స్టాండర్డ్సు ఉన్నాయి.

సా.3.30

ఈక్వల్ ఆపర్‌ట్యునిటీస్ వారికి దొరుకుతున్నాయి. తమరి ద్వారా నేను విద్యాశాఖా మంత్రిగారికి మనవి చేసేది, మనం క్వాంటిటీ పైన కాన్‌సన్‌ట్రేట్ చేసి 95 శాతం అచీవ్ చేసాము, 100 శాతం చేయబోతున్నాము అనే మాట కాకుండా క్వాలిటీ విషయంలో కూడా శ్రద్ధ వహించాలి. భారతదేశం మొత్తం మీద కాని, ఆంధ్ర ప్రదేశ్‌లో కాని 70 శాతం మంది ప్రజలు గ్రామాలలో వున్నారు. అటువంటి వారిని నిర్లక్ష్యం చేయకుండా గ్రామీణ ప్రాంతాలలో వుండే జిల్లా పరిషత్తు స్కూల్స్ లో కాని, గవర్నమెంట్ స్కూల్స్‌లో కాని ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం సరియైన శ్రద్ధ కనబరచాలని తమరిని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

جناب اکبرالدین اویسی- محترمہ اسپیکر صاحبہ چیف منسٹر چاہتے ہیں کہ 95فیصد خواندگی کے ٹارگیٹ کو چھونا چاہیئے- میں ان کے اس خواب کا خیر مقدم کرتا ہوں اور یہ کہنا چاہونگا کہ

---

Education is a key to mobile dynamic and divergent society.

آپ سے یہ کہنا چاہتا ہوں پرانے شہر میں 80 فیصد ایسے مدارس ہیں جو کرایہ کے بلڈنگ میں چل رہے ہیں- یہ تمام بلڈنگس خستہ حالت میں ہیں- یہ بلڈنگس بالکل بوسیدہ ہوگئے ہیں-یہ گرنے کے قابل ہوگئے ہیں- ہر سال 6 تا 8 مدارس پرانے شہر میں بند ہو رہے ہیں اس کے ساتھ یہ کہنا چاہتا ہوں کہ 50 سال قبل سرکاری مدارس میں تعلیم حاصل کرنا ایک اعزاز سمجھا جاتا تھا مثال کے طور پر عالیہ اسکول، چادر گھاٹ اسکول اور جاگیردار اسکول جیسے اب پبلک اسکول کہا جاتا ہے ان مدارس میں معیار اتنا اچھا تھا کہ وہاں پر تعلیم حاصل کرنا ایک اعزاز سمجھا جاتا تھا- ان مدارس کا تعلیمی معیار اب ختم ہوگیا- حکومت یہ چاہتی ہے کہ 2005 تک 95% خواندگی لانا چاہتی ہے- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اردو مدارس میں 75 فیصد نتیجہ نکلنے کی کوشش کریں- جب حکومت بچوں کو تعلیم دلانا چاہتی ہے تو ہم یہ چاہتے ہیں کہ تعلیم معیاری ہونا چاہیئے یہ حکومت کی ذمہ داری ہے- اردو کے ساتھ آپ نے کتنا انصاف کیا ہے- آپ نے 8 اضلاع میں اردو کو دوسری سرکاری زبان کا اعلان کیا- میری درخواست ہے کم سے کم اور 4 رہائشی اسکول کا اعلان کریں تب ہی اردو کے ساتھ انصاف ہوگا- اردو پڑھنے والوں کے ساتھ انصاف ہوگا- یہ بات غلط ہے کہ اردو مدارس کے نتیجے اچھے نہیں نکل رہے ہیں- ایک مثال دینا چاہتا ہوں کہ شہر حیدرآباد و سکندرآباد میں صرف ایک رہائشی اسکول بارکس میں چل رہا ہے جس کا نام قلی قطب شاہ رہائشی اسکول ہے-

SRI KADIAMSRIHARI: Madam, he is speaking in pure Urdu. Let him speak either in Hyderabad Urdu or in English.

MADAM SPEAKER: It may be difficult for him to speak in English.

SRI AKBARUDDIN OWAISI: No. I can speak in English also. But I prefer to speak in Urdu because Urdu is a dying language in this country. If I don't speak at least here, it will die in this House also. That's way I speak in Urdu. However, I switch on to English.

MADAM SPEAKER: You can speak in any language as you like. Please carry on.

اردو مدارس کا تعلیمی معیار بہت اچھا ہے- بڑی افسوس کی ساتھ کہنا پڑتا ہے کہ آج قلی قطب شاہ رہائشی مدرسہ ایک بلڈنگ میں چل رہا ہے- اس بلڈنگ میں پرائمری اسکول، ہائی اسکول وجونیر کالج چل رہے ہیں- بچے ہوئے حصہ پر رہائشی اسکول چل رہا ہے- میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ قلی قطب شاہ رہائشی اسکول کے لئے زمین الاٹ کریں اور وہاں پر جلد سے جلد ایک بلڈنگ تعمیر کریں- سٹی ہائی اسکول 50 سالہ پرانہ ہے- یہ اسکول اب کرایہ کی بلڈنگ میں چل رہا ہے- حالیہ بارش کی وجہ سے یہ بلڈنگ بھی گر گئی ہے وہاں بچے جھاڑوں کے نیچے بیٹھ کر تعلیم حاصل کر رہے ہیں- اگر بلڈنگ میں بیٹھ کر پڑھینگے تو ان کی جان کو خطرہ ہے- چیف منسٹر صاحب نے یہ بھی وعدہ کئے تھے کے فری کمپیوٹر ٹریننگ دیا جائیگا- 5 کروڑ روپیے کا بجٹ بھی دینے کا وعدہ کئے تھے-

For the year 1999-2000 one Urdu medium student was selected for MBBS in Government College, four students were selected in Government Engineering Colleges and five students were selected in other Professional Courses.

ایک بچہ کو بھی فری تعلیم نہیں دی گئی- پرانے شہر میں اردو مدارس کے ساتھ انصاف کریے- رہائشی اسکول کیلئے ایک زمین الاٹ کریں اور وہاں پر جلد جلد اس بلڈنگ کی تعمیر شروع کریں

Finally, I would like to conclude by saying this. In future Nation's power will depend less on financial wealth than on its grey matter.

I am thanking you for giving me this opportunity.

Ms. DELLA GODFREY: Madam Speaker, I thank you for giving me this opportunity. I wish to congratulate the Hon'ble Chief Minister and the Government for the Statement made today on World Literacy Day about 'Improving Literacy and Educational Facilities in Backward Areas of the State.' Education is the most important key for progress. Education is the basis for humanity to progress for which our Hon'ble Chief Minister has given such a great impetus. This great milestone which has been laid today when we are moving on to 21st Centuary will definitely go to bring a great advancement for the less fortunate children of the State. The Christian minority has contributed 25% to the Education in this country. I am very happy with the statement of the Hon'ble Chief Minister that we will reach 95% from 54% within five years. On behalf of the Christian community, I wish to offer complete and total support. Madam, the Christian community as you are aware, contributes 25% to the educational institutions in India. We will leave no stone unturned in the State of Andhra Pradesh to take up more educational institutions and spread as much as we can for the benefit of the less fortunate.

There are few points which I would like to bring to the notice of the Government while I am talking on the improvement for the children. It is very important....

MADAM SPEAKER: Why? What for?

Ms. DELLA GODFREY: There are few suggestions I would like to make. I have noticed in few cases. I am not very sure how the mid-day meal is being given to the children. But I can tell you, while advancing education of the child, we must give sufficient nutrition to the child which enable him/her to study well. A glass of milk to the child will definitely improve the child's resistance and he/she will be able to educate himself/herself better. This is what many of the missionary schools are doing. In mid-day meal the child may be given rice and dall. This will improve his/her general health and nutrition because unless a child is able to have sufficient nutrition, it is not possible for us to look into the advancement of a child in studying and progressing in his own education.

Secondly in many of the schools not only in Government but in private schools, classes are over-crowed. One teacher cannot handle 60 or 70 students. There should be some condition laid down by the Government where this number should be reduced in the classes and more and personal attention should be paid towards the children.

మ.3.40

Thirdly, in districts where we are running school buses for children to reach the schools, the schools should be closure to areas/places where the children and their parents are residing so that the children will not get tired before reaching the school. Further,we should reduce syllabus as is the case with ICSE and ISC Board of Education which reviewed the system in the last year. They have made education more relevant to the present day trend because it is very streneous for a child to study so many subjects and be perfect in every subject. There should be an education which provides aptitude to the children. The children should learn at the primary level. We should be able to know what is the aptitude of the children. We should be able to give a career guidance to the children and we should encourage in whatever subject he wishes to study. We should not impose too much burden of syllabus.

Further, timings of the school may be reviewed. As we all know that traffic is getting congested in the city. It would be better if we start classes in the morning as in the case of Delhi. In Delhi schools run from 7-30 or 8-00 AM to 1-30 PM so that there will not be any clash between the people going to the working places and the children. This should be reviewed. We can think of shift system also.

I wish to state here Madam that we extend our full support to the statement made by the Hon'ble Chief Minister today. We will encourage more NGOs from the community to come forward and move to the places where there are no schools .

I thank you once again for giving me this opportunity.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అన్నట్లు సమాజంలో గుడికి, బడికి రాజకీయాలు రాకూడదని అన్నారు. గుడికి రాజకీయాలు వచ్చేశాయి, బడికి రాకూడదని కోరుకుంటున్నాను. Universalisation of education కావాలని, 100% లిటరసీ సాధించాలని ఇంతకుముందు మనం అనుకున్నాం. కాని దానిని పొడిగిస్తూ, పొడిగిస్తూ వస్తున్నాము. ముఖ్యమంత్రిగారు అన్నట్లు దీనిని ఇంటెన్సివ్‌గా టేకప్ చేస్తేగాని 2005 నాటికి ఈ 95% అక్షరాస్యత సాధించలేము. ఇంటెన్సివ్‌గా ఇప్పుడు టేకప్ చేస్తున్నామో, లేదో ఒక్కసారి పరిశీలించాలి. ఆవిధంగా అమలుజరుగుతున్నట్లు నాకన్పించటంలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో 306 ప్రైమరి స్కూల్స్‌కు మాత్రమే శాంక్షన్ ఇవ్వటం జరిగింది. అన్‌ఎక్స్‌ప్లోర్డ్ ట్రైబల్ తండాలు కొన్ని ఉన్నాయి. 40, 50 గుడిసెలు ఉన్న తండాలు కూడా ఉన్నాయి. 40, 50 గుడిసెలు ఉన్న ' పెంటలు ' ఉన్నాయి. అచ్చంపేట ఏరియాల్లో చెంచులుంటున్న వాటిని ' పెంటలు ' అంటారు. ట్రైబల్ పాప్యులేషన్‌లో లిటరసీ ఎంత శాతం ఉందో, చదువుకోవటానికి అక్కడ ఎన్ని అవకాశాలు ఉన్నాయో మనకు తెలియంది కాదు. 306 తండాల్లోనే కాకుండా ఎన్ని వందల తండాలు ఉంటే అన్ని వందల తండాల్లో, ట్రైబల్ గ్రామాల్లో లిటరసీ తీసుకురావాలంటే, ఎడ్యుకేషన్ తీసుకురావాలంటే మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంకా ఎక్కువగా, ప్రతి ఒక్క తండాలో ఒక స్కూల్ ఎస్టాబ్లిష్ చేయాలి. 200 పాప్యులేషన్ ఉంటేనే ఒక స్కూల్ ఇస్తామనే పద్ధతిలో కాకుండా 50 లేక 60 మంది పాప్యులేషన్ ఉన్న తండాలకు కూడా ఒక స్కూల్ ఇవ్వాలి. 306 కాదు, ఈ సంఖ్యను రెండు, మూడింతలు పెంచాల్సిన అవసరం ఉన్నది. స్కూల్ ఎస్టాబ్లిష్ చేసిన తరువాత టీచర్‌నుగాని, వాలంటీర్‌నుగాని ఏర్పాటుచేసే పరిస్థితి ఉంది. ఇన్ని స్కూల్స్‌కు వాలంటీర్స్‌ను పెట్టుకోవటం కష్టమే. మనం ఇచ్చే 1200, 1000 రూపాయలకు కనీసం 5, 6 గంటలైనా చదువుచెప్పగలరా అనేది అనుమానమే. వీరిని ఏవిధంగా నియమిస్తారు, ఏవిధంగా ఇది సాధిస్తారు అనేది ముఖ్యమైన విషయం. కనీసం 5, 6 గంటలు చదువుచెప్పటంతోపాటు ఎడ్యుకేషన్‌లో క్వాలిటీ, క్వాంటిటీ ఇంప్రూవ్‌చేయాలి. ఆంధ్రరాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లాలో లిటరసీ చాలా తక్కువగా ఉంది. ఇది పెంచటానికి ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేయాలి. ఎక్కడైతే ఫారెస్ట్ ఏరియా, ట్రైబల్ ఏరియా ఉందో అక్కడ శ్రద్ధ వహించాలి. ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సె లవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మేడమ్, ఒక ambitious programmeను ముఖ్యమంత్రిగారు తన స్టేట్‌మెంట్‌ద్వారా చెప్పటం జరిగింది. దీనిని పూర్తిగా మేము వెల్‌కం చేస్తున్నాము. గతంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టోటల్ లిటరసీ కోసం అనేక పథకాలు తీసుకురావటం జరిగింది. స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు కూడా 2000 సంవత్సరం నాటికి దేశంలో పూర్తి అక్షరాస్యత సాధించాలనే ఒక వినూత్నమైన పథకాన్ని ఎనౌన్స్‌చేశారు. కాని అది సాధించలేకపోయాము. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మెలగాలి. ఈరోజు ముఖ్యమంత్రిగారు ఈ ambitious programmeను ఎనౌన్స్‌చేశారు, దీనిపై చాలా జాగ్రత్తతో వ్యవహరించాలి. "Yes" man is your enemy ఈ పథకంపై మా సంపూర్ణ సహకారం ఉంటుంది, మేము కూడా అదే విధంగా ఆశిస్తున్నాము. 95% కాదు, 100% అక్షరాస్యత సాధించాలని ఆశిస్తున్నాము. గతంలో చాలా చేదు అనుభవాలు చూశాము. అటువంటి తప్పిదాలు భవిష్యత్తులో జరగకుండా జాగ్రత్తపడవలసిన అవసరం ఉన్నదని చెప్పటానికి, కొన్ని లోపాలు ఈవిధంగా ఉంటాయి, ఈవిధంగా సరిచేసుకోవాలనే మా సూచనలను పాజిటివ్‌గా రిసీవ్‌చేసుకునే స్థైర్యం మీకుండాలి. లిటరసీలో రాజకీయాలు వద్దనుకుంటున్నాను. లిటరసీలో, ఫ్యామిలీ ప్లానింగ్‌లో, ఇరిగేషన్‌లో, అగ్రికల్చర్‌లో, అన్నిచోట్లా రాజకీయాలు వద్దు. ఓవరాల్ డెవలప్‌మెంట్‌లో రాజకీయాలు వద్దు.

**మ.3.50**

ఎందులోనూ రాజకీయాల అవసరం లేదు. But at the same time మీకు ప్రజలు అవకాశం యిచ్చారు. మీరు రూలింగ్‌లో వున్నారు. మాకు ప్రజలు అవకాశం యిచ్చి మమ్ములను ప్రతిపక్షంలో కూర్చోపెట్టారు. మీరు ఏవైతే కార్యక్రమాలను చేయాలనుకుంటున్నారో, దానికి ఏ ఉద్దేశాలను నిర్దేశించారో అవి ప్రజలకు సజావుగా అందాలి. ఆ ఉద్దేశ్యంతోనే మేము రూల్స్‌మీద , కార్యక్రమాల మీద విమర్శలు చేస్తాము. వాటిని మీరు విమర్శలుగా తీసుకోకూడదు. ఈరోజు క్వాలిటేటివ్, క్వాంటిటేటివ్ ఎడ్యుకేషన్ చాలా అవసరమని ప్రస్తావించారు. అది మంచి మాట. ఇవ్వాళ దాదాపు రాష్ట్రంలో 7 వేల ప్రైమరీ స్కూల్స్ వుంటే వాటిలో 4 వేల స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. చాలా మంచిది. మరి హైస్కూల్స్‌ను కూడా అప్‌గ్రేడ్ చేసే విషయం ఆలోచించండి. దాదాపు 7 , 8 సంవత్సరాల క్రితం మంజూరయినటువంటి గవర్నమెంటు స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను హైస్కూల్స్‌గానూ, ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గానూ మార్చడం జరిగింది. అయినప్పటికీ ఆ స్కూల్స్ ఇంకా అన్ ఎయిడెడ్ స్కూల్స్‌గానే నడుస్తున్నాయి. టీచర్స్ పోస్టులు కూడా శాంక్షన్ చేయలేదు. దయచేసి ఆ వివరాలను తెప్పించుకోండి. నా నియోజక వర్గంలో 1992 సంవత్సరంలో 52 ప్రైమరీ స్కూల్స్ ను కొత్తగా శాంక్షను చేశారు. వాటికి బిల్డింగ్స్ కట్టారు. అదే విధంగా 11 ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేశారు. 7 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేశారు. దురదృష్టవశాత్తు టీచర్స్ పోస్టులు ఇప్పటికీ శాంక్షన్ కాలేదు. అటువంటివి ఈ రాష్ట్రంలో చాలా వున్నాయి. టీచర్స్ లేక చాలా స్కూల్స్ మూతపడ్డాయి. నేను ఈ విషయమై కలెక్టరుతో మాట్లాడాను. డి.ఇ.ఓ.తో మాట్లాడాను. మీరు టీచర్స్ కోసం డి.ఎస్.సి కి నోటిఫికేషన్ యిచ్చారు. 1800 టీచర్స్ పోస్టులను భర్తీ చేయబోతున్నారు. ఆ పోస్టులు శాంక్షన్డ్ పోస్టులకా అని నేను కలెక్టరుగారిని అడిగాను. కానీ ఆయన ఆ పోస్టులు రిటైర్ అయిన టీచర్స్‌వి మాత్రమేనని చెప్పారు. తాము ఈ విషయమై గవర్నమెంటుకు పంపడం జరిగిందనీ, మిగిలిన వాటికి శాంక్షను యివ్వలేదనీ అన్నారు. నా రిక్వెస్టు ఏమంటే ఎలాగూ మీరు డి.ఎస్. సి నిర్వహించడం జరిగింది. కనుక దయచేసి ఈ శాంక్షను చేయబడిన టీచర్స్ పోస్టులను కూడా భర్తీ చేయండి. కావాలంటే ఒకసారి ఆ జాబితాను తెప్పించుకుని పోస్టులను ఫిలప్ చేయమని, అప్పుడే క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ యివ్వడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను.

ఇక అడల్ట్ ఎడ్యుకేషన్, నైట్ స్కూల్స్ కోసం కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్నారు. కానీ వాటి మూలంగా ఏ మాత్రం ఫలితాలు కనపడలేదు. అయినా వాటిని యింకా కొనసాగిస్తూనే వున్నారు. నిజం చూసినట్లయితే నైట్ స్కూల్స్, అడల్ట్ స్కూల్స్‌లో ఎవరు టీచింగ్ చేస్తున్నారు? ఎవరు చదువు తున్నారు? ఈ విషయాలు ఎవరికీ తెలియని పరిస్థితులున్నాయి. 80 శాతం గ్రామాలలో మనం ఎంత ప్రయత్నించినా, ఎంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యిచ్చినా, గ్రామాలలోని విద్యార్థులు సిటీ వాళ్లతో, టౌను వాళ్లతో పోటీ పడలేక పోతున్నారు. సోషల్, ఎకానమిక్ కండిషన్స్ దీనికి దోహదపడుతున్నాయి. ఈ రోజు గ్రామీణ విద్యార్థిని, పట్టణ విద్యార్థిని గమనించినట్లయితే, ఇద్దరూ ఒకే విధమైన తెలివితేటలు కలవారయినప్పటికీ , గ్రామీణ ప్రాంతాలలో చదివిన విద్యార్థి తల్లిదండ్రుల తపస్సు చేసినప్పటికీ 60 శాతం కన్నా ఎక్కువ మార్కులను పొందలేడు. సిటీ విద్యార్థి అదే తెలివితేటలతో 80 శాతం మార్కులను పొందుతున్నాడు. ఇందుకు కారణం ఎన్విరాన్‌మెంట్ గాని, లేకపోతే ప్రపంచంలోని కాంపిటేటివ్ స్పిరిట్‌గానీ సిటీ విద్యార్థి కలిగి వుండటమే. కనుక గతంలో 10, 12 సంవత్సరాల క్రితం కర్ణాటక ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న వారికి ఉద్యోగాలలోగానీ, కాలేజీలలో అడ్మిషన్స్ విషయంలో గాని 10 శాతం మార్కుల వెయిటేజీని యివ్వడం జరిగింది. కనుక మన ప్రభుత్వం కూడా విద్యార్థులలో అసమానతలను తొలగించడానికి గాను ఈ విధానాన్ని ప్రవేశపెట్టి సంపూర్ణ అక్షరాస్యతను కలిగించాలని కోరుతున్నాను. సంపూర్ణ అక్షరాస్యత అన్న పథకం విజయవంతం కావాలంటే, డబ్బుకంటే కమిట్‌మెంటుకు ఎక్కువ ప్రాధాన్యతను యివ్వాలి. అందుకు మేమంతా సహకరిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి హైమవతీ దేవి శోభా (శృంగవరపుకోట):- అధ్యక్షా, ఈ రోజు నాకు అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మన ముఖ్యమంత్రి గారు ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇంత మంచి స్టేట్‌మెంట్

యిచ్చినందుకు వారికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నేను కొత్తగా ఈ శాసన సభకు సభ్యురాలిగా రావడం, ఈ సారి బడ్జెట్ సమావేశాలు 45 రోజులు జరుగుతాయన్నప్పుడు చాలా చక్కగా నిర్వహించాలని చూశాము. కానీ ఇక్కడికి వచ్చిన తరువాత ఎన్నో అడ్డంకులు వచ్చాయి. కాంగ్రెసు పార్టీ వారి దయవల్ల యిప్పటికి నాకు మాట్లాడే అవకాశం వచ్చింది. ఈ రోజు దేశం ముందుకు రావాలన్నా, అభివృద్ధిని సాధించాలన్నా ఎడ్యుకేషన్ ఎంతో అవసరం . నిజంగా మన దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలన్న ఉద్దేశ్యమే వుంటే, ఈ కాంగ్రెసు పార్టీ వాళ్లు సుమారు 30 సంవత్సరాలు పాలించినపుడు మంచి నిర్ణయాలు చేసి వుండేవారు. దాని మూలంగా ఇప్పటికే 80 శాతం అక్షరాస్యతను మనం సాధించి వుండేవారం . మేము చదువు కున్న రోజులలో చెట్ల క్రింద కూర్చుని చదువుకోవడం జరిగింది. ఈ నాడు ప్రతి ప్రాంతంలోనూ, అంటే పట్టణ ప్రాంతాలు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎడ్యుకేషన్ విషయంలో మంచి డెవలప్‌మెంట్ జరిగింది. అదేవిధంగా మనం చూసినట్లయితే 'మా బడి ',' చదువుకుందాం రండి ' అనే ప్రోగ్రాముల మూలంగా రాష్ట్రంలో 7 లక్షల మంది స్కూల్స్‌లో జాయిన్ అయినారు. ఈ ఘనత అంతా తెలుగుదేశం పార్టీ వారిదేనని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మా ప్రాంతాన్ని చూసినట్లయితే ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ ప్రకారం, వెనుకబడిన జిల్లాల విషయంలో చాలా ప్రాధాన్యం యిస్తున్నారు. విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు కూడా ప్రాధాన్యత యిచ్చి, ఆ ఏజన్సీ ప్రాంతాలలో ఎక్కువగా స్కూల్స్ వచ్చే విధంగా ఒక ప్రణాళిక చేసినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ 5 సంవత్సరాలలో అన్ని విధాలుగానూ ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయవలసి వుంది. అందుకుగాను గౌరవ సభ్యులందరూ తమ పూర్తి సహాయాన్ని , సహకారాన్ని యివ్వాలనీ, ప్రతిపక్ష సభ్యులు ఈఅభివృద్ధికి ఆటంకంగా నిలువకూడదనీ, కనీసం ఎడ్యుకేషన్ విషయంలోనైనా సంపూర్ణంగా మాతో సహకరించవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

గిరిజనులలో అక్షరాస్యతను పెంచేందుకుగాను తగు చర్యలు చేపట్టవలసి వుంది. ప్రస్తుతం ఈ అక్షరాస్యతా శాతం గిరిజనులలో 17 శాతం మాత్రమే వుంది. అందులోనూ మహిళా అక్షరాస్యతా శాతం 8 మాత్రమే వుంది. కనుక దీనిని పెంచేందుకుగాను ఈ ప్రాంతాలకు అత్యంత ప్రాధాన్యం యివ్వవలసి వుంది. టి.డి.పి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రం మొత్తంలో 4,370 ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 450 ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో వుండే వారికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో వారికి విద్య అందుబాటులోకి తెచ్చేందుకుగాను 501 వసతి గృహాలను పెట్టడం జరిగింది అలాగే 53 కళాశాలలను, 4 ఐ.టి.ఐ.లను, 3 పాలిటెక్నిక్ కాలేజీలను, భద్రాచలంలో ఒక బి.ఎడ్ కాలేజీని పెట్టడం జరిగింది. అలాగే రెండు ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను కూడా ఉట్నూర్, అరకులలో ఈ ప్రభుత్వ హయాములోనే ఏర్పాటు చేశారు. ఈ విధమైన చక్కటి ఏర్పాట్లను చేసి గిరిజన ప్రాంతాల వారికి విద్యావకాశాలను కల్పించడంలో సహకరించినందుకు ముఖ్యమంత్రిగారికి మా గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

సా.4.00

ఇవి కాకుండా ఇంకా 940 ప్రాథమిక పాఠశాలలు మంజూరుచేయవలసిన అవసరం ఉంది. 50 గిరిజన ఆశ్రమ పాఠశాలలు, 7 గురుకుల కళాశాలలు కూడా ఏర్పాటుచేయాలి. దీనిని కూడా దృష్టిలో పెట్టుకోమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. 2,970గా ఉన్న గిరిజన గూడాలు, తండాలలో పాఠశాలలు ఏర్పాటుచేయాలి. ఏజన్సీ ప్రాంతాల్లోకి ప్రైవేటు వ్యక్తులువెళ్లి ప్రైవేటు కళాశాలలు ఏర్పాటుచేయటానికి అవకాశం లేదు. గిరిజన యాక్ట్ ప్రకారం ప్రైవేటు వ్యక్తులు అక్కడకు వెళ్లి ఈవిధంగా చేయటానికి అవకాశం లేదు కాబట్టి గవర్నమెంట్ కళాశాలలు గిరిజన ప్రాంతాల్లో ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఇంచుమించు 3,000 గిరిజన ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఫిలప్‌చేసి గిరిజనుల్లో అక్షరాస్యతా శాతం పెంచాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. రాములు: అధ్యక్షా, సమాజ సర్వతోముఖాభివృద్ధికి విద్య అవసరం. సంపూర్ణ అక్షరాస్యత సాధించిన దేశాలు, రాష్ట్రాలు అన్నివిధాల అభివృద్ధి చెందుతున్నాయనే నగ్నసత్యాన్ని మనందరం గ్రహించాలి. ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్రంలో 95% అక్షరాస్యత సాధించాలనే ఒక ధృఢ సంకల్పంతో ఈ రాష్ట్రాధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తీసుకున్న ఈ కార్యక్రమం ఈ రాష్ట్ర ప్రజలకు ఒక వరం. ఈనాడు రాష్ట్రంలో నెలకొల్పబోతున్న 7,351 క్రొత్త పాఠశాలలను చూస్తే, పి.ఎస్.లనుండి యు.పి.ఎస్.లుగా అప్‌గ్రేడ్ చేయబోతున్న 4,352 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను చూస్తే , క్రొత్తగా నెలకొల్పబోతున్న 40 రెసిడెన్షియల్ పాఠశాలలను, మొత్తం నెలకొల్పబోతున్న 11,743 పాఠశాలలను చూస్తుంటే ఇంత పెద్ద మొత్తంలో వీటిని ముఖ్యమంత్రిగారు ప్రారంభించటం నిజంగా దేశ చరిత్రలోనే ఒక ప్రధానమైన ఘట్టమని మనవిచేస్తున్నాను. మహబూబ్‌నగర్ వెనుకబడిన జిల్లా. అక్షరాస్యులు 30% మాత్రమే అక్కడ ఉన్నారు. వెనుకబడిన మరియు అక్షరాస్యత తక్కువగా ఉన్న మహ బూబ్‌నగర్ జిల్లాలోని ' గట్టు ' మండలంలో '' చదువుకుందాం రా '' అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు గతనెలలో ప్రకటించారు. దీనిని వారు ప్రత్యేకంగా పర్యవేక్షించటం జరిగింది. అదేవిధంగా '' మళ్లీ బడికి '' అనే వినూత్న కార్యక్రమం ద్వారా బడుగు, బలహీనవర్గాలవారిని చదుకునేట్లు చేసి వారిని కూడా నాగరిక సమాజంలో నిలబడేవిధంగా చేయటానికి వారు ఎన్నో రకాల చర్యలు తీసుకున్నారు. దీనిని ఇంకా ముందుకు తీసుకుపోవాలి. అందుకొరకై నేను కొన్ని సూచనలు చేయదలచాను. చదువు విషయంలో ఉపాధ్యాయుల బాధ్యత ఎంతైనా ఉంది. ఈనాడు ప్రభుత్వ పాఠశాలలకు, ప్రైవేటు పాఠశాలలకు ఎంతో భేదం ఉంది. రోజుకు యాభై, అరవై రూపాయలు సంపాయించుకునే కూలివాడు కూడా ప్రభుత్వ పాఠశాలకు పంపితే తన బిడ్డకు చదువురాదని, ప్రైవేటు పాఠశాలలకు పంపించి చదివిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా క్వాలిఫై అయిన టీచర్స్ ఉన్నారు. ప్రభుత్వం కూడా వారికి మంచి జీతభత్యాలనే ఇవ్వటం జరుగుతోంది. ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యా ప్రమాణాలు తక్కువగా ఉన్నందువల్లే ఈనాడు ప్రైవే టు కళాశాలలపై విపరీతంగా మోజు పెరిగిన కారణంగా కొన్ని గ్రామాల్లో కూడా ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. పాఠశాలల్లోని ఉపాధ్యాయులపై ఎక్కువ బాధ్యత పెట్టాలని మంత్రి శ్రీహరిగారిని కోరుతున్నాను. కొన్ని వేలమంది విద్యార్థులు హాస్టల్స్‌లోవుండి చదువుతున్నారు. వారియొక్క పర్సంటేజ్ చాలా తక్కువగా ఉంది. అక్కడ ఉన్నటువంటి సాంఘిక సంక్షేమాధికారులపై మరియు, అక్కడ ఉన్నటువంటి వార్డెన్స్‌పై కూడా విద్యార్థుల చదువు బాధ్యత పెట్టినట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది. దీనిని మంత్రిగారు దృష్టిలో ఉంచుకోవాలి.

ప్రభుత్వం విద్యపై దృష్టి కేంద్రీకరించటంవల్లనే గత నాలుగు సంవత్సరాలుగా 80,000 పోస్టులను మంజూరుచేసి భర్తీచేసింది. ఈ సంవత్సరం కూడా డి.ఎస్.సి. సెలెక్షన్స్ పూర్తయ్యాయి. నాలుగు, అయిదు రోజుల్లో రిజల్ట్ వస్తే ఖచ్చితంగా 30,000 మంది ఉపాధ్యాయులను నియమించవచ్చు. అదేవిధంగా 34,000 విద్యా వాలంటీర్లను నియమించటం జరిగింది. విద్యపైన ఈ ప్రభుత్వానికి ఎంత మక్కువ ఉందో దీనినిబట్టి అర్థమౌతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉర్దూ మీడియం పాఠశాలలు ఉన్నాయి. అక్కడ ఉర్దూ ఉపాధ్యాయులు లేని కారణం చేత చాలా పాఠశాలలు మూతపడుతున్నాయి. దయచేసి వీటిల్లో ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలి. విద్య విషయంలోఎలాంటి రాజకీయాలకు తావులేకుండా ప్రభుత్వం ఒక మంచి పారదర్శకతతో ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సిలింగ్ ద్వారా ఏర్పాటుచేసి వారు కోరుకున్నచోటుకు బదిలీలు చేయటమే కాకుండా చేస్తుంది. జన్మభూమి కార్యక్రమంలో ఎన్నో పాఠశాలలకు ప్రహరీ గోడలు, అదనపు గదులు నిర్మించారు. ఈనాడు పాఠశాలలకు భవనాలు కూడా నిర్మించటం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న పిల్లలకు బస్సు సౌకర్యం కల్పించి, ఉచితంగా బస్ పాస్ ఇప్పించి వారిలో విద్యావ్యాప్తికి తోడ్పడుతున్న విషయం ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రతి ఉన్నత పాఠశాలలో ఒక పి.ఇ.టి.ని నియమించాలని కోరుతున్నాను. పి.ఇ.టి. ద్వారా విద్యార్థులు స్పోర్ట్స్ డెవలప్ చేసుకోవటానిక అవకాశం ఉంది. అదేవిధంగా ప్రతి సబ్జక్ట్‌కు ఒక టీచర్‌ను నియమించాలని కోరుకుంటున్నాను. విద్యా విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయం. గత నలభై సంవత్సరాల్లో ఇటువంటి చర్యలు తీసుకుని ఉన్నట్లయితే ఇదివరకే ఈ రాష్ట్రం నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించి ఉండేది, ఆంధ్రప్రదేశ్ ఎప్పుడో గణనీయ అభివృద్ధిని సాధించి ఉండేది. ఈరోజు చాలామంది ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సంవత్సరమే ఎందుకు ప్రకటించవలసి వచ్చిందని ఒకరు అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో

ముందుకుపోతున్నప్పుడు, ఒక సంకల్పంతో ముందుకుపోతున్నప్పుడు ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఉంది. వ్యతిరేక ధోరణిలో ఆలోచిస్తే రాష్ట్రం వెనుకబడిపోతుంది తప్ప ప్రయోజనం ఉండదు. కనుక అందరూ దయచేసి దీనికి తమ హర్షామోదాలు తెలియచేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమం తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణగౌడ్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 2005 సంవత్సరం లోపల సంపూర్ణ అక్షరాస్యత సాధిద్దామని ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి నేను వారిని అభినందిస్తున్నాను. దీనికి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో టీచర్స్ పూర్తిగా లేరు. ఒక స్కూళ్లో మేథమేటిక్స్ టీచర్, మరొక స్కూళ్లో ఇంగ్లీష్ టీచర్, ఆవిధంగా స్కూలుకొక టీచర్ ఉండటంలేదు. స్కూల్ భవనాలు లేవు, కొన్ని స్కూళ్లలో టాయిలెట్స్ లేవు, చివరకు మంచినీరు కూడా లేని పరిస్థితులు ఉన్నాయి. కనుక మౌళిక అవసరాలు ముందు తీర్చాలి. మరొక విషయం ఏమంటే గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలు ఉన్నారు. వారందరినీ కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, అవసరమైతే జన్మభూమి కార్యక్రమం సమయాన వారందరికీ సన్మానం చేసే కార్యక్రమం తీసుకుంటే వారు కూడా ఇందులో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేయటానికి అవకాశం ఉంటుంది. గ్రామగ్రామంలో ఉన్న రాజకీయపార్టీల కార్యకర్తల పేర్లు నోట్‌పై చేసుకోండి. తప్పనిసరిగా ఒక్కొక్కచోట మనకు 20, 30 కార్యకర్తలు దొరుకుతారు. పదిమందికి కలిపి మనం ఒక ల క్ష్యాన్ని నిర్దేశించినట్లయితే రాబోయే నాలుగు, అయిదు సంవత్సరాల్లో మనం లక్ష్యం చేరవచ్చు.

సా.4.10

అంగన్‌వాడీ టీచర్స్, ఐ.సిడిఎస్ ప్రాజెక్టు ద్వారా చేస్తున్నటువంటి 6 కార్య క్రమాలతోబాటు స్వశక్తి సంఘాలు, డ్వాక్రా కార్యకర్తలు చక్కగా పనిచేస్తున్నారు. నేను ఒక సమావేశంలో పాల్గొన్నాను వాళ్లు అందరూ చదువు చెప్పేందుకు చాలా ముందుకు వస్తు న్నారు. వాళ్లు జీతాలు పెంచమని డిమాండు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎన్నో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. 300,500 రూపాయలు సరిపోవు వాళ్ల జీతం కూడా పెంచి ఈ కార్యక్రమంలో మోటివేట్ చేస్తే , వీళ్లను కాన్ఫిడెన్సులోకి తీసుకొని ఆ దృష్టితో అందరం సమిష్టిగా కృషిచేస్తే ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు చక్కగా ఆ లక్ష్యాన్ని పూర్తి చేసుకుంటాము. ఇంతకుముందు మహిళా శాసనసభ్యులు మాట్లాడినప్పుడు సభ్యులకు అడ్డం చెప్పాలని ఉద్దేశ్యం నాది కాదు. నేను ముఖ్యమంత్రిగారు ప్రసంగించినప్పటి నుంచి నేను చేయి ఎత్తుతున్నాను నాకు అవకాశం ఇవ్వలేదు. ఆ ఆవేదనతో గౌరవ సభ్యులకు అడ్డు పడాలని ఉద్దేశ్యంకాదు , తప్పుగా అర్థం చేసుకొని తెలుగుదేశం శాసన సభ్యులు కూర్చో, కూర్చో అని లొల్లి పెట్టారు. ఆ విధంగా కాదని సవినయంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం .నరసింహులు: అధ్యక్షా, విప్లవాత్మకమైనటువంటి ఆలోచనతోటి సమాజంలో అట్టడుగు,అణగారిన వర్గాలు గ్రామీణ ప్రాంతాల ప్రజానీకానికి విద్య అందుబాటులో ఉండేందుకు వినూత్నమైనటువంటి మార్పులు తీసుకొచ్చి రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను కల్గించడానికి ముఖ్యమంత్రిగారు తీసుకున్నటువంటి ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఉన్నవాడు ఎక్కడైనా చదువుకోగల్గుతారు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజానీకం ముఖ్యంగా లంబాడా తండాలలోనివారు, హరిజనులు, బలహీన వర్గాల వారు కిలో మీటర్లు వెళ్లి చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారు. వాళ్లకి ఈ కార్య క్రమం ద్వారా చదువు అందుతుంది అనే నమ్మకం ఈ నాడు ప్రజలకు వచ్చే అవకాశం ఉన్నది. మీరు సోషల్ వెల్ఫేర్ మంత్రిగా పనిచేశారు . నేను సోషల్‌వెల్ఫేర్ మంత్రిగా పనిచేశారు. గతంలో హాస్టల్‌లో ఒక్కొక రూమ్‌లో 10 మంది పడుకునేవారు. స్కూల్‌కు వెళితే టీచర్ ఉండే వాళ్లు కాదు. చదువుకోడానికి స్కూలు బిల్డింగ్ కూడా సరిగా ఉండేది కాదు. ఈనాడు దళితులు, అట్టడుగు వర్గాలకు, పేద ప్రజానీకానికి రెసిడెన్షియల్ స్కూల్సు ఏర్పాటు చేసి కోటి రూపాయల చొప్పున బిల్డింగ్ కట్టించి ఈ భారతదేశంలోనే ఒక ఆదర్శవంతమైన రెసిడెన్షియల్ స్కూల్సు కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి

దక్కిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఢిల్లీ ,ఉత్తర ప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి రెసిడెన్షియల్ స్కూల్సు ఎట్లా పెట్టారు, కోటి రూపాయలతో బిల్డింగ్ ఎట్లా కట్టిస్తున్నారు, పిల్లల ఆరోగ్యం చూడడానికి నర్సులను ఏ విధంగా ఏర్పాటు చేశారు అని వారు చూసి వెళ్లారు. 1983 సంవత్సరానికి ముందు కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఉన్నది. దళితులు అంటే పేద వర్గాలు అంటే పారేసినట్లుగా ఏదో దానం ఇచ్చినట్లు చేశారే తప్పా బాధ్యతతో పనిచేయలేదని విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇంటర్‌మీడియట్‌వారికి రెసిడెన్షియల్ కాలేజీలు ప్రవేశపెట్టి ఈ భారత దేశంలో నూతన అధ్యాయాన్ని సృష్టించిన ఘనత ఈ చంద్రబాబునాయుడుకే దక్కిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మా జిలాల్లో ప్రయిమరీ స్కూల్సు సుమారుగా 598 ఉన్నాయి ప్రయిమరీ స్కూలు నుంచి అప్పర్ ప్రయిమరీ స్కూల్సు 109 ఇవ్వడానికి అంగీకరించారు . అక్షరాస్యతలో నూటికి నూరు శాతం సాధించాలనే నమ్మకంతో ముందుకు సాగుతున్నాము. ప్రభుత్వం ఈ విధంగా ముందుకు సాగుతున్నందుకు అప్రిషియేట్ చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. శ్రీ చంద్రబాబునాయుడుగారు భారత దేశంలోనే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తునందుకు పార్టీలకు అతీతంగా మాట్లాడి సహకరించవలసిన బాధ్యత అందరి మీద ఉన్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రతి దానికి వెక్కిరింపులు దాదాగిరి అనేటటువంటివి బయట బజారులో చేసుకోవాలి అసెంబ్లీలో ప్రజల అవసరాలను బట్టి మాట్లాడాలి, ప్రజల ఆలోచనలు ఏ విధంగా ఉన్నాయో ఆ విధంగా నడవడిక రావాలి. ఎవరు ఏమి మాట్లాడుతున్నది ఈ రోజు మీడియా చూస్తున్నది. ఇవాళ కావలసిందిల్లా ఆదర్శవంతమైన సామాజిక న్యాయం కావాలి సామాజికమైన పరివర్తన రావాలి , ప్రజలలో వస్తునటువంటి పరివర్తన చూసి రాజకీయ నాయకులు మారాలి, రాజకీయ పార్టీలు మారాలి పేదతనానికి రూపురేఖలు పోయేటందుకు ఏ విధంగా ఉండాలో ఆలోచించి చేయడానికి ప్రయత్నం చేయాలి తప్ప ప్రతి దానిని కూడా వక్రీకరించి మాట్లాడడం విధానం సరైనటువంటిది కాదని ఒక దళిత శాసన సభ్యుడిగా ఈ సందర్భంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లె రఘునాదరెడ్డి: అధ్యక్షా, నాకు విద్యాసంస్థలు ఉన్నాయి. విద్యతో అంతో ఇంతో అనుబంధం ఉన్నది. ఇప్పటికైనా విద్య మీద మాట్లాడడానికి అవకాశం కల్గించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని దేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలు రెండు అవి అధిక జనాభా, నిరక్షరాస్యత. పార్టీలకు అతీతంగా జాతి యావత్తు ఈ రెండు విషయాల మీద అధిక శ్రద్ధ తీసుకోవలసిన సమయం ఆసన్నమైనది అని ఈ సభాముఖంగా తెలియచేస్తున్నాను. పేదలు చాలా మంది ఉన్నారు, పేదరికంతో మగ్గిపోతున్నారు. చాలా మంది స్కూలు పోకుండా చిన్న,చిన్న పనులు చేసుకుంటూ బాల కార్మికులుగా మారిపోతున్నారు. బాలకార్మికులుగా మారకుండా ఉండడానికి ఏదైనా చట్టాన్ని తీసుకొచ్చే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయవలసిందిగా కోరుతున్నాను. నిర్బంద ప్రాతిపదిక మీద ప్రవేశపెట్టే అవకాశం ఉన్నదేమో పరిశీలించాలి. వాళ్లకి కొన్ని రాయితీలు అంటే బట్టలు, పుస్తకాలు ఇచ్చే పద్దతిలో స్కూలుకు పంపించే బాధ్యత తీసుకుంటే బాగుంటుందని చెబుతున్నాను. అంతే కాకుండా సి.ఎం .ఇ.వై .గ్రూపులు, డ్వాక్రా, పొదుపు, స్వచ్ఛంద సంస్థలకు టార్గెట్ ఫిక్సు చేసి నూరు మందికో ఇన్నూరు మందికో విద్యాభ్యాసం చేసే తరహాలో అన్నీ తప్పకుండా చేయవలసిన సమయం ఆసన్నమైనది. ఎలక్ట్రానిక్ మీడియా టి.వి., రేడియో, వార్తా పత్రికలు ద్వారా ఎక్కువ ప్రచారం చేయవలసిన అవసరం వచ్చింది. ఎస్.సి., ఎస్.టి., బి.సి. మహిళలకు , రూరల్ ప్రాంతాలలో స్కూల్సుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉన్నది. వాటిని ప్రభుత్వం గుర్తించి వాటి మీద ఎక్కువ దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం వచ్చింది. యావత్ భారతదేశంలో అన్నీ రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే స్కాలర్‌షిప్పు ఎక్కువ ఇస్తున్నారు. తత్ఫలితంగా విద్య వ్యాప్తి చెందుతున్నది. ఇంతకు ముందు ఇంజనీరింగ్ కళాశాలలు లేక మన విద్యార్దులు కర్నాటకకుపోయి మన డబ్బులు ఖర్చు పెట్టి కర్నాటకను అభివృద్ధి చేశారు . ఈ ప్రభుత్వం ధారాళంగా ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చిన దానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియచేస్తున్నాను.

సా.4.20

స్కూల్స్‌లో టీచర్స్ సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా వుండడం లేదు, గం .3.40 నిముషాలకే వెళ్లిపోతున్నారు. డి.ఇ.ఓ కు చెబుతారో, లేక వేరే అధికారులకు చెబుతారో తెలియదు గాని టీచర్స్ సాయంత్రం స్కూలు అయిపోయిన తర్వాత ఒక గంట సేపు కూర్చుని యాభైమందికో, వంద మందికో చదువు చెప్పేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఎంతోమంది మేధావులు రిటైర్ అవుతున్నారు, అందులో టీచర్స్, డాక్టర్స్ కూడా వున్నారు . వారంతా ఒక సంఘంలా ఏర్పడి సమాజానికి సేవ చేయాలని కోరుతున్నాను. 'పరోపకారార్థం మిథం శరీరం' అనే భావన వారిలో కలిగే విధంగా చేయాలి . ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే సమస్యలుంటే విమర్శించండి, మంచి పనులను కూడా విమర్శిస్తే ప్రజలు హర్షించరు . 7.6కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు, సమస్యల మీద స్పందించవలసిన అవసరం వుంది . ప్రతిపక్షంలో వున్నాం గదా అని ప్రతి విషయాన్ని విమర్శిస్తే మీరు ఆ హక్కును కోల్పోతారని గుర్తు చేస్తున్నాను. ఉర్దూ స్కూల్స్ బాగానే వున్నాయి, కాని ఎక్కువ మంది టీచర్స్‌ను నియమించవలసిన అవసరం వుంది . చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుని, ఈ రాష్ట్ర ప్రజల కొరకు రాత్రింబవళ్లు కష్టపడుతున్న గౌరవ ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడిగారిని ఈసందర్భంగా అభినందిస్తూ, ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.కిష్టారెడ్డి:- అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకొస్తాను. ఆంధ్ర రాష్ట్రంలో అయిదు సంవత్సరాల్లో పూర్తి అక్షరాస్యతను తీసుకొస్తామని చెబుతూ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇంతకుముందు చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. విద్య కోసం ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు పెడుతోంది, ఒక్కొక్క టీచర్‌కు పదివేల రూపాయలు, ఆ పైన ఇస్తున్నాం . అయితే ఆ టీచర్స్ పిల్లలు మాత్రం ప్రభుత్వ స్కూల్స్‌లో చదువుకోవడం లేదు. కావున వారి పిల్లలు కచ్చితంగా ప్రభుత్వ స్కూల్స్‌లో చదువుకునే విధంగా ఒక కండిషన్ పెట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వ ఉద్దేశ్యం బాగానే వుంది, కాని అమలులో సమస్యలున్నాయి . గ్రాస్‌రూట్ లెవెల్‌లో టీచర్స్ సరిగా పని చేయడం లేదు . స్కూల్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా వున్నా ఏ టీచర్ కూడా స్కూల్‌కు ఉదయం పది గంటలకు రాడు. ఎక్కడో బయట ప్రైవేట్ ట్యూషన్స్ చెప్పుకుని వస్తున్నారు. అక్షరాస్యతను పెంచాలని ప్రభుత్వం ఆశిస్తోంది,కాని దీనికి ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ చాలా అవసరం . గ్రాస్‌రూట్ లెవెల్‌లో అవకతవకలు జరుగుతున్నాయి, దీనికి సంబంధించి సమగ్రమైన రిపోర్టును తెప్పించుకుని చర్యలు తీసుకుని, ముఖ్యమంత్రిగారు దీన్ని ఇంప్లిమెంటు చేస్తే వారికి మంచి పేరు వస్తుంది, అయిదు సంవత్సరాల్లో నూరు శాతం అక్షరాస్యత సాధించడానికి కూడా వీలవుతుందని చెబుతూ, ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ హౌస్‌లో మెజారిటీ మంది సభ్యులు ఎడ్యుకేషన్ మీద చాలా మాట్లాడారు. వాళ్లందరూ కూడా ఒకే పద్ధతిల్లో ఒక ట్యూన్‌లో మాట్లాడారు. కృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, టీచర్లు సరిగా పని చేయడం లేదని చెప్పారు. వారు మాట్లాడిన విషయాన్ని చూస్తే, ఈరోజు మనం విద్యకు చాలా ఖర్చు చేస్తున్నాము గాని అనుకున్న ఫలితాలు రావడం లేదు. ఎడ్యుకేషన్‌లో క్వాలిటీ రావడం లేదు. టీచర్లతో పని చేయించాలని చెప్పారు. విద్యకు ఇంకా ఎక్కువ డబ్బులు కేటాయించాలని అడిగారు. 1997-98లో రూ.1295కోట్లు బడ్జెట్‌లో వుంటే, రూ .1507 కోట్లు మనం ఖర్చు పెట్టాం . 98-99లో రూ .1388 కోట్లు బడ్జెట్‌లో వుంటే రూ .1779 కోట్లు మనం ఖర్చు పెట్టాం . ఈ సంవత్సరం అయితే రూ .2500 కోట్లను బడ్జెట్‌లో పెట్టుకుంటున్నాం . ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టే అవకాశం వుంది . ఇంత డబ్బు ఖర్చు పెట్టినా, చివరికి లిటరసీ చూస్తే అనుకున్నది సాధించలేదు, దాని గురించి ఆలోచిస్తున్నాం . ఈ చర్చలను చూస్తుంటే ఒక దశలో నాకు ఆనందం కలిగింది .

ఒక మంచి సబ్జెక్ట్ మీద చాలా వరకు రాజకీయాలకు అతీతంగా అందరూ కూడా ఒకే మాట మాట్లాడారు. అదేవిధంగా విద్యకు చాలా ప్రాధాన్యముందని, మేమందరమూ కూడా సహకరిస్తాం, ఏమాత్రం రాజకీయాలు లేకుండా అందరమూ కలిసి పని చేద్దాం అని చాలామంది చెప్పారు. అందుకని మనం ఎంతోమంది టీచర్స్‌ను రిక్రూట్ చేశాం . మొత్తం 3,42,470 మంది టీచర్లు, డిఎస్‌సి-2000 లో రిక్రూట్ చేయబడే వారితో కలుపుకుని, వున్నారు. ప్రైవేట్ ఎయిడెడ్ టీచర్స్ 72603మంది వున్నారు, ప్రైమరీ స్థాయిలో 1,36,323 మంది వున్నారు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో 63,845మంది, హైస్కూల్స్‌లో 1,15,670 మంది వున్నారు. ఇంతమంది వున్నా ఇంకా చాలడం లేదు, టీచర్లను నియమించాలని అంటున్నారు. ఇపుడున్న విద్యా వాలంటీర్లు కాకుండా, మరో 50వేల మంది విద్యా వాలంటీర్లను నియమిస్తున్నాం. ప్రతి ఒక్కరు మాట్లాడుతూ, ఎక్కువ టీచర్లు కావాలని అంటున్నారు. కాని కొంతమంది మరో స్టెప్ ముందుకు వేసి విద్యా వాలంటీర్లకు ఎక్కువ జీతాలు ఇవ్వాలని, అందరినీ పర్మనెంట్ చేయాలని అడుగుతున్నారు. ఇక్కడ నేను స్పీచ్‌లు ఇస్తూ, అందరినీ రిక్రూట్ చేస్తాను, అందరికీ పే స్కేల్స్ ఇస్తానని చెప్పడానికి నేను సిద్ధంగా లేను.

మనం రూ 2500 కోట్లు ఖర్చు పెట్టినా ఇంకా 45లక్షల మంది పిల్లలు స్కూల్స్‌కు రానివారున్నారు. మనం ఖర్చు చేసింది 1.35కోట్ల మందికి. ఇంకా 45 లక్షల మంది బడికి రాకుండా బయట వున్నారు. చాలా హైస్కూల్స్‌లో, అప్పర్‌ప్రైమరీ, ఎలిమెంటరీ స్కూల్స్‌లో టీచర్స్ లేని పరిస్థితి వుంది . ప్రభుత్వం ఒకేసారి ఏదో చేసేస్తుందనే ఆలోచన మంచిది కాదు. పిల్లలను స్కూల్‌కు రానీయకుండా, చదువుకోవలసిన వయసులో చదువు చెప్పించకుండా వుండడం కరెక్టు కాదు. మనం ఖర్చు చేసే డబ్బులు ఏవిధంగా సద్వినియోగం చేయగలుగుతామో ఆలోచించాలి, వీలైనంత తక్కువ డబ్బుతో చదువు చెప్పించుకోవాలనుకున్నపుడు రిసోర్సెస్ గురించి ఆలోచించాలని చెప్పాను. ఏ ప్రాంతంలో అయితే రిక్రూట్‌మెంట్ తక్కువగా ఉందో వాటిని దృష్టిలో పెట్టుకుని, అక్కడ ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నాం . ఒక కిలోమీటర్ కంటె ఎక్కువ దూరం వుంటే పిల్లలు స్కూలుకు పోరు కాబట్టి, ఒక కిలోమీటరు లోపే స్కూల్స్‌ను ఏర్పాటు చేశాము. హైస్కూల్స్‌లో హెడ్‌మాస్టర్స్ లేకుంటే , వాటిని కూడా శాంక్షన్ చేశాం . ఈరోజు మీ అందరూ మాట్లాడుతూ, ఎక్కువ మందిని రిక్రూట్ చేయండి, ఖర్చులన్నీ మీరే భరించండి అని అంటే బడ్జెట్ అంతా ఒక ఎడ్యుకేషన్‌కే సరిపోయే పరిస్థితి వుంది . కొంతమంది 'సి' బ్యాండ్ గురించి మాట్లాడారు. ఈరోజు మనం టి .వి. లు చూస్తున్నాం, టి .వి .లు ఈ నాలుగైదు సంవత్సరాల్లో వినుత్నమైన మార్పులను తీసుకొచ్చాయి . కె.యు .బ్యాండ్‌ను గాని, 'సి' బ్యాండును గాని మారుమూల ప్రాంతాల్లో ఉపయోగించుకొని టి .వి.లకు అనుసంధానం చేస్తే ఉపయోగకరంగా వుంటుంది, మంచి ఎడ్యుకేషన్ వస్తుంది .మంచి టీచర్లతో కాంటెంట్స్ తయారు చేయించి ప్రసారం చేయడం జరుగుతుంది. సప్లిమెంటేషన్ కావాలంటే స్థానికంగా టీచర్స్ వుంటారు, వారి సహాయం తీసుకోవచ్చు . హైస్కూల్స్‌ను చూసినట్లయితే, కె.యు బ్యాండ్ ద్వారా అనుసంధానం చేస్తూ, ఒక యాంటెన్నా, సెట్-ఆఫ్ బాక్స్‌పెట్టుకుంటే టూ-వే కమ్యూనికేషన్ వస్తుంది కాబట్టి సబ్జెక్టులో ఏమైనా డౌట్స్ వస్తే , అర్థం కాకపోతే ఫ్యాక్స్, ఇ-మెయిల్ పంపిస్తూ క్లియర్ చేసుకోవచ్చు. వాయిసర్‌ను పెట్టుకునే అవకాశం వుంది . ఒకవైపు ఎంతమంది టీచర్లను రిక్రూట్ చేయగలమో అంతమందిని రిక్రూట్ చేస్తున్నాం . మరొక వైపు 50వేల మంది విద్యా వాలంటీర్లను తీసుకుంటున్నాము. కమిట్‌మెంట్, ఎఫిషియెన్సీ వున్న ఉద్యోగులను ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో పోస్ట్ చేశాము. నేను, మంత్రులందరూ చాలా సమయాల్లో ఎడ్యుకేషన్ మీద కాన్‌సంట్రేట్ చేయాలని కోరడం జరిగింది . అదేవిధంగా స్వర్ణాంధ్రప్రదేశ్ గురించి, విజన్-2020 గురించి కూడా మాట్లాడారు.

సా. 4.30

ఈ రోజు 2020 జయప్రదం కావాలంటే మానవ వనరులు అభివృద్ధి కావాలి. మానవవనరులు అభివృద్ధి కావాలంటే సరైన ఎడ్యుకేషన్ ఉండాలి. ఆ విధంగా టోటల్ లిటరేట్సును చేస్తే తప్ప సాధ్యం కాదు. మరియు హెల్త్ పైన కూడా కాన్‌సన్‌ట్రేట్ చేయాలి. ఇవి రెండూ పూర్తి స్థాయిలో చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. హయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్, మెడికల్

ఎడ్యుకేషన్ ప్రయివేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ అట్రాక్ట్ చేశాము. ప్రతి ఒక రెవిన్యూ డివిజన్‌లో ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో మెడికల్ కాలేజీలు, డెంటల్ కాలేజీలు వచ్చాయి. రెవిన్యూ డివిజన్‌లో పాలిటెక్నిక్ కాలేజీలు వచ్చాయి. ఆ విధంగా చేస్తేనే ప్రయివేటు ఇన్‌వెస్ట్‌మెంట్‌ను అట్రాక్ట్ చేశాము. కొంతమంది ఇది వద్దన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజిలు, డెంటల్ కాలేజిలు పెడితే ఒక హాస్పిటల్ వస్తుంది. వీటి వల్ల సామాన్య ప్రజానీకం చదువుకునే అవకాశాలు వచ్చాయి. ఒకప్పుడు వేరే రాష్ట్రానికి వెళ్లి చదువుకునే పరిస్థితి. కాని ఇప్పుడు మన రాష్ట్రంలో చదువుకునే పరిస్థితి క్రియేట్ చేయగలిగాము. అందుకనే డిపార్ట్‌మెంట్‌కు స్పష్టంగా చెప్పాను. ఈ రాష్ట్రంలో ఉండే కోటి డెబ్బై ఏడు లక్షల మంది పిల్లల వివరాలు కంప్యూటర్‌లో మానిటర్ చేయమని చెప్పాము మండల్ లెవెల్‌లో ఏ క్లాస్‌లో, ఏఊరిలో ఎంతమంది పిల్లలున్నారు? వారి డేటా అంతా కంప్యూటర్‌లో పెట్టమని చెప్పాను. మండల్ రిసోర్సెస్ పర్సన్స్ ఉన్నారు. పది స్కూల్స్‌కు ఒక రిసోర్స్ పర్సన్‌ని పెట్టాము. అతను పది స్కూల్స్ ఒక వారం రోజులలో ఒక రౌండ్ వేయాలి. ఏస్కూల్‌లో ఎంతమంది పిల్లలు వచ్చారు? టీచర్ కరక్ట్‌గా వస్తున్నాడా, లేదా? అనేవన్నీ ఎప్పటికప్పుడు మండల్ హెడ్ క్వార్టర్సుకు వచ్చి రిపోర్టు చేయాలి. జిల్లా స్థాయిలో ఏ స్కూల్‌లో, ఏ టీచర్, ఎలా పని చేస్తున్నాడు? ఏ స్కూల్‌లో, ఏ విలేజ్ కమిటీ పని చేస్తుంది? పిల్లలు సరిగా స్కూల్‌కు వచ్చారా? రాకపోతే కారణమేమిటి? జిల్లా స్థాయిలో మానిటర్ చేయమంటున్నాను. క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ చూసుకోకుండా పరీక్షలు పూర్తిగా మరచి పోయాము. ఏడవ తరగతి తప్ప మిగిలిన పరీక్షలు ఎక్కడా సరిగా పెట్టడం లేదు. ప్రయివేటు స్కూల్స్‌లో క్వాలిటీ బాగుంది. టీచర్స్ కూడా వారి పిల్లలను వారి స్కూల్స్‌లో పెట్టకుండా, ప్రయివేటు స్కూల్స్‌కు పంపిస్తున్నారు. వారు అక్కడ నెలనెలకు పరీక్షలు పెడుతున్నారు. మంచి క్రియేటివ్ యాక్టివిటీ ఇస్తున్నారు. చదువుబాగా చెబుతున్నారు. కొంతమంది, డబ్బులు ఎక్కువైనా ప్రయివేటు స్కూల్స్‌కు పంపే పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం నుంచి అన్ని స్కూల్స్‌లో మొదటి తరగతి నుంచి పదవ తరగతి పరీక్షలు పెడుతున్నాము. మొదటి తరగతి నుంచి ఐదవ తరగతి వరకు మండల్ స్థాయిలో, 6,8,9తరగలుల వరకు జిల్లా స్థాయిలో ఎగ్జామ్స్ పెడుతున్నాము. ఆ విధంగా ఎన్యుమరేట్ చేస్తున్నాము.

చాలామంది రాజకీయాలకు అతీతంగా మాట్లాడారు. చాలా సంతోషం . రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్దిష్టమైన విధానాలను అవలంభించి రాజకీయాలు లేకుండా టీచర్స్ ట్రాన్స్‌ఫర్‌లో కూడా కౌన్సిలింగ్ పెట్టాము. రాజకీయాలకు అతీతంగా ఏ టీచర్ బాగా చదువు చెబితే, అతనికి కావలసిన ప్లేస్ ఇవ్వడంకోసం కౌన్సిలింగ్ విధానం పెట్టాము. మెరిట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని కామన్ ఎంట్రన్స్ పెట్టి, స్పాట్ వాల్యూషన్ పెట్టి , ఓరల్ ఇంటర్వ్యూ లేకుండా, రిటన్ ఎగ్జామ్స్‌తో మార్కులు వేశాము. ఇది మార్పు కాదా అని అడుగుతున్నాను. ఎవరెన్ని సార్లు చెప్పినా ఎడ్యుకేషన్ విషయంలోరాజకీయాలకు పోకూడదు. రేపు రాబోయే రోజులలో ప్రతి ఒక్క స్కూల్‌కు ఒక టీచర్‌ను ఎవాల్యుయేట్, చేసి అతను ఎలా చదువు చెప్పాడు? పిల్లలకు ఏ విధంగా మార్కులు వచ్చాయి? ఎంత మంది స్కూల్‌కు వచ్చారు? స్కూల్ యొక్క అభివృద్ధికి ఎవరు ఎక్కువ కృషి చేశారు? అవన్నీ పెట్టి, ఎవరు చాగా చదువు చెబుతున్నారో, వారికి రేపు ఏదైనా ట్రాన్స్‌ఫర్స్ ఉంటే వారికి ప్రిఫరెన్స్ ఇస్తాము. మీరంతా ఒప్పుకుంటే ఇంక్రిమెంట్సు, ఇన్సెంటివ్స్ ఇచ్చే అవకాశం ఉందని తెలియచేసుకుంటున్నాను. ఇంత ఖర్చు పెడుతున్నామంటే, చదువు చెప్పకుండా డబ్బులు తీసుకోమని కాదు. కొంతమంది టీచర్సులో 10-12 గంటలకు వచ్చేవారున్నారని చెబుతున్నారు. సాయంత్రం 20 కి.మీ దూరంలో ఉన్న వేరే ఊరుకి వెళ్లే వారు కూడా ఉన్నారు. టీచర్స్‌ను చదువుకే పరిమితం చేద్దాము. రాజకీయాలకు దూరంగా వారిని ఉంచి వారు చదువు చెబితే అప్రిషియేట్ చేద్దాము. చదువు చెప్పకపోతే నిర్దాక్షిణ్యంగా వారిమీద చర్య తీసుకుంటే తప్ప సాధ్యం కాదు. పోయిన సంవత్సరం ఎన్నో కష్టాలు పడి విద్యావాలంటీర్స్‌ను పెట్టాము. వారిని పర్మినెంట్ చేయలేమని, ఆర్థిక ఇబ్బందులున్నాయని ఖచ్చితంగా చెప్పాము. రేపు ఏదైనా పర్మినెంట్‌గా వస్తే, ఆ వేకెన్సీలలో ప్రిఫరెన్సు ఇస్తామని చెప్పాము. కాని అపాయింట్ చేసిన ఆరు నెలలకే పర్మినెంట్ చేయాలంటే, ఏమి చేయాలో అర్థం కావడం లేదు. ఇవన్నీ వారికి అప్పచెప్పాము. వారు ఆ విధంగా చేస్తారని తెలియచేసుకుంటున్నాను.

లిట్రసీ విషయం మాట్లాడారు. వంద శాతం ఏ విధంగా చేయాలో పూర్తిగా సహకరిస్తామని కొంతమంది చెప్పారు. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ చైల్డ్ లేబర్ సెక్రటేరియట్‌లో ఉన్నారని చెప్పారు. ఎవిడెన్స్ చూపించగలిగితే ప్రయివేటు కాని, సెక్రటేరియట్ అని కాని భేదం లేకుండా, చైల్డ్ లేబర్‌ను నియమించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తెలియచేసుకుంటున్నాను. అవసరమైతే కొత్త చ ట్టం తెద్దాము. అరెస్టులు చేద్దాం . ఆ విధంగా కఠినంగా చేద్దామని తెలియచేసుకుంటున్నాను. పొలిటికల్ పార్టీస్ వారిని, ఎలక్టెడ్ రిప్రజెంటేటీవ్స్‌ను కోరుతున్నాను. 3 కెలలకొకసారి, నియోజకవర్గాలలో లిట్రసీ ఏ విధంగా ఉంది? ఎంత మంది చదువుకున్నారు? దానికి కారణాలేమిటి? డేటా పెడదాం మీరు కూడాఆలోచించండి మీమీ నియోజక వర్గాలలో ఏ విధంగా విద్యను ముందుకు తీసుకుపోవాలో, ఆ విధంగా ముందుకు తీసుకుపోండి. కంపల్‌సరీ ఎడ్యుకేషన్ గురించి చెప్పారు. కేరళలో కంపల్‌సరీ ఎడ్యుకేషన్ లేకపోయినా 100 శాతం సాధించగలిగాం . మన రాష్ట్రంలో కూడా అలా చేస్తామని అనుకుంటున్నాను.

ఈ రోజు ఒవైసీ మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ పెట్టాలి అన్నారు. ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వ మని చెప్పాను. దీనిలో ఎన్ని ఉర్దూ స్కూల్స్ పెడతారని అన్నారు. అదే ఆలోచిస్తున్నాం . మొత్తం స్కూల్స్ ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్ బాగా చేస్తున్నాం . ఉర్దూలో ఉన్న ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్ చేస్తున్నాం . మైనారిటీ పిల్లలు ఎక్కువ ఉన్నచోట ఉర్దూ స్కూల్స్ స్టార్ట్ చేస్తున్నాం . హైస్కూల్స్ అప్‌గ్రెడ్ చేయాలని అవన్నీ చేస్తున్నామని తెలియచేసుకుంటున్నాను. ఒవైసీ గారు ఇంకా చాలా మంది మాట్లాడుతు ఇన్‌ఫ్రాన్‌స్ట్రక్చర్ ఏమి చేస్తారని అడిగారు. హైమావతి గారు ఒకమాట చెప్పారు. నేను చిన్నపుడు చెట్ల క్రింద చదువుకున్నానని చెప్పారు. ఇపుడు కూడా చాలామందిచెట్ల క్రిందనే చదువుకుంటున్నారని చెప్పారు.

25 వేల స్కూల్స్ డిపెప్ క్రింద కన్‌స్ట్రక్ట్ చేసాము. హైదరాబాద్‌లో డిపెప్ ఏదీ లేకుండా కొంత వరకు చేయగలిగాము. ఐనా కూడా 15 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి హైదరాబాదాలో స్కూలు బిల్డింగ్స్ తీసుకున్నాము. ఇంకా చేయవలసినవి చాలా ఉన్నాయి. మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా కట్టి టీచర్స్ అందరూ వచ్చిన తరువాత పిల్లలను స్కూలుకు పంపుతామంటే సాధ్య మయ్యే పని కాదు. ఒక పక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డప్ చేస్తూ మరొక పక్క టీచర్స్‌ని రిక్రూట్ చేసుకొంటూనే విద్యా వాలంటీర్సును పెట్టుకొని చిన్న పిల్లలు అందరినీ చదివించ వలసిన బాధ్యత మనందరిపైనా ఉంది ఇవన్నీ చేయాలని ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. డబ్బులు ఏవిధంగా ఐనా తీసుకువస్తాము. అవసరమైతే ప్రైమరీ ఎడ్యుకేషన్ కొరకు ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసి ఎక్స్‌టర్నల్ ఏజెన్సీస్ పెట్టి పూర్తిగా 5 సంవత్సరాలలో 100% లిటరసీ ఏవిధంగా చేయాలోఆలోచిస్తాయని తెలియ చేసుకొంటున్నాను.

సా.4.40

ఇంకో మాట ఓవైసిగారన్నారు . ముఖ్యమంత్రిగారు బ్రెయిన్స్ గురించి మర్చిపోయారన్నారు . కంప్యూటర్ మర్చిపోయారు, పూర్తిగ చేంజ్ వచ్చింది అన్నారు . ఒకటి గుర్తుపెట్టుకోవాలి . బ్రెయిన్స్ గురించి మాట్లాడారు . ఈరోజు మొత్తం రెసిడెన్షియల్ స్కూల్సు, సోషల్‌వెల్‌ఫేర్‌లో ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్సు ఉన్నాయో అవన్ని కూడా హైదరాబాదులోని కాన్‌వెంటు స్కూల్సుకంటె కూడా ఎక్సులెంటుగా పనిచేస్తున్నాయి . క్వాలిటి అక్కడ వుంది . ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటి, బిసి . పిల్లలకు వేదికగా చేశాము . మంచి టీచింగు వుంది . ఇంకా ఇంప్రూవ్ చేయాలిన అవసరం వుంది . ఆ స్టాండర్డ్సును ఇంప్రూవ్ చేస్తామనే విశ్వాసం నాకుంది . ఎవరు అయితే పేద పిల్లలు వున్నారో వారు వండర్స్ చేస్తారు – అందులో అతిశయోక్తి లేదని మీకు తెలియచేసుకుంటున్నాను . మట్టిలో నుంచి మాణిక్యాలు వస్తాయి . పుట్టుకతోనే పెద్దలు కాలేరు . ఎసి, ఎస్‌టి, బిసి. గాని చూస్తే, వారికి కూడా సరైన

అవకాశాలు వస్తే, బ్రహ్మాండంగా చదువుకోగలుగుతారు. ఆ ఉద్దేశ్యంతో, 40 స్కూళ్లను పెంచాము. ఎంతో మంది ఈరోజు చదువుకుంటున్నారు. ఇంకా ఎంతో మందికి అవకాశం వుంది. ఆశ్రమ స్కూల్సులో 8ం వేల మంది పిల్లలు వున్నారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో వున్న రెసిడెన్షియల్ స్కూల్సును ముందుకు తీసుకుపోతున్నాము. వెల్‌ఫేర్ స్కూల్సు, వెల్‌ఫేర్ హాస్టల్స్‌లో మంచి రిజల్ట్సు వచ్చాయి. హ్యూమన్ బ్రెయిన్స్ గురించి ఓవైసి చెప్పారు. నాకు అనుమానం లేదు. హ్యూమన్ బ్రేన్స్ కంప్యూటర్ బ్రెయిన్స్ అవుతాయి. రాష్ట్రానికి వన్నె తెస్తారు. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేస్తారని మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ పేద ప్రజలకోసం – ఎవరు అయితే వీకర్‌సెక్షన్స్ వున్నారో వారికి ప్రాధాన్యత ఇస్తున్నాము. ఎడ్యుకేషన్‌కు ఎంఫాసిస్ ఇస్తామని తెలియచేసుకుంటున్నాను. అదేమాదిరిగా ఈరోజు వారు ఒక మాట చాలా స్పష్టంగా చెప్పారు. మన పిల్లలు అందరిని గవర్నమెంటు స్కూల్సుకు పంపించే పరిస్థితి రావాలని అన్నారు. తప్పకుండా ఆ రోజు రావాలి – అలాంటి క్వాలిటి పెంచడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం వుందని మీకు తెలియచేసుకుంటున్నాను. ఎంత డబ్బు ఖర్చు చేస్తారని అన్నారు. అపొజిషన్ – పొలిటికల్ పార్టీ అడిగినట్లే అడిగారు. ఎంత ఖర్చు పెడతారని శ్రీ రఘువీరారెడ్డిగారు అన్నారు. డబ్బులకంటె కమిట్‌మెంటు ముఖ్యం. తప్పకుండా సాధ్యం అవుతుందనే విధానంతో ఈరోజు కార్యక్రమం అంతా చేసుకున్నాము. ఆ ఉద్దేశ్యంతో ఎవరు అయితే పిల్లలు వున్నారో ఆ పిల్లలందరూ చదువుకునే అవకాశం రావాలి. చిన్న పిల్లలందరూ ప్రాథమిక విద్యాఅవకాశాలు రావాలి. ప్రాథమిక విద్య చదువుకునేవారు తరువాత టెక్నికల్ విద్య చదువుకోవాలి. శ్రీ జీవన్‌రెడ్డిగారు అన్నారు. కొన్ని ప్రాంతాలలో జూనియర్ కాలేజీలు లేవన్నారు. అందువల్ల ఇబ్బంధులు వస్తున్నాయన్నారు. నేను కూడా ఆలోచిస్తున్నాను. ఈరోజు జూనియర్ కాలేజీలు చాలావరకు ప్రైవేటు కాలేజీలుగా వున్నాయి. కొన్ని ప్రాంతాలలో జూనియర్ కాలేజీలు లేకుంటె, ఏజెన్సి ఏరియాలో, బాకువార్డు ఏరియాలో ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము. తప్పకుండా పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రైవేటులో పెడుతున్నాము. అప్పటికి కూడా రాకపోతే అవసరం అయితే కొన్ని ఇన్‌సెంటివ్స్ ఇచ్చి రమ్మంటాము. అప్పటికి కూడా రాకపోతే, అక్కడ గవర్నమెంటే స్టార్టు చేస్తుంది. అనుమానం లేదని తెలియచేసుకుంటున్నాను. ఈరోజు 650 ప్రైవేటు కాలేజీలున్నాయి. ఇంకా 100 కాలేజీలు స్టార్టు చేశాము. మళ్లీ అప్లికేషన్స్ కాల్‌ఫర్‌చేశాము. దాంట్లో ఎంతమంది వస్తారో చూసినతరువాత – ఎక్కడ అయితే లో లిటరెసి ఏరియా వుందో అక్కడ ఒక ప్రొగ్రాము ఇచ్చి 3 సంవత్సరాలవరకు గవర్నమెంటు డబ్బులు ఇస్తున్నది. ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నది. అప్పటికి కూడా రాకపోతే ప్రభుత్వం అక్కడ కాలేజీలను స్టార్టు చేస్తుంది. సభలో వున్నవారందరికి తెలుసు. అదిలాబాదులో – ఏజెన్సి ఏరియాలో, గిరిజన ప్రాంతాలలో ఇంజనీరింగు కాలేజీలు వచ్చాయి. ఎవరూ ఊహించని విధంగా మారుమూల జిల్లాలలో – శ్రీకాకుళం, విజయనగరం, అదిలాబాదులో కాలేజీలు వచ్చాయి. ఇవన్ని కూడా చేస్తున్నాము. శ్రీ నర్సింహయ్యగారు అయితే అంతకంటె, చాలా బాధపడుతున్నారు. ఎందుకు అన్నాను అంటె, కనీసం ఇప్పుడు అయినా ఇంత మంచి కార్యక్రమం అని అనలేకపోతున్నారు. ఆవిధంగా బాధపడుతున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య :- మనకు ఆ సిద్దాంతం తెలియదు ఈ సిద్దాంతం తెలియదు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : నర్సింహయ్యగారు నేను చెప్పింది ఏమిటం టె, మీ ఆలోచనా విధానం వేరు. టివి సెట్ల గురించి చెప్పారు. అవన్ని కూడా ఆరోజు వీడియో కోసం పెట్టారు. ఈరోజు నవేరుగా టివి లు పెడితే ఇక్కడనుంచి కంటెంట్సు పోయే అవకాశం వుంది. ఆరోజు పెట్టినవి కొన్ని దెబ్బతిన్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య : బిల్డింగ్సు లేవు – కరెంటు లేదు – ఎలా పనిచేస్తాయి .....అవి రిసివ్ చేసుకోలేవు. జరిగింది చెప్పాలి.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు :- ఈరోజు టివిలు మెయిన్‌టెయిన్ చేయలేని పరిస్థితులున్నాయని ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నాము . మీరు ప్రైవేటుకు వ్యతిరేకం . హౌసులో అంతా ఏమన్నారంటె, ప్రైవేటు స్కూల్సు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయి – గవర్నమెంటు స్కూల్సు పని చేయడం లేదన్నారు . నేను ఒప్పుకుంటున్నాను . ప్రభుత్వ సంస్థలు ఎంతో ఇనెఫిషియెన్సిగా పనిచేస్తున్నాయి , ఇది వాస్తవమని ఒప్పుకుంటున్నాను . ఎవరు అయినా ఒప్పుకోవాలి . ఇది నగ్న సత్యం – అది మీ సిద్ధాంతం . లేక పోతే మేము ఒప్పుకోము అని అంటె, మీరు చాలా వెనుకడి పోతున్నారు . ఇంకా పాతపద్ధతిలో ఆలోచిస్తున్నారు . ఆరోజులు అయిపోయాయి .

శ్రీ నోముల నర్సింహయ్య :- బెంగాల్‌లో అక్షరాస్యత 72 శాతం వుందని, కేరళలో ఇప్పుడు చెప్పినట్లు 100 శాతం వుందని మీరు చెపుతున్నారు . అక్కడ, ఇక్కడ ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాదు .

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు :- మీకు అర్థం కావాలంటె, చాలా ఏళ్లుపడుతుంది . అంతా ముందుకు పోతే, మీరు ఇక్కడే కూర్చోండి . తరువాత అఆర్థం అవుతుంది, ఇప్పుడు అర్థం కాదు .

డా. జి . చిన్నారెడ్డి :- ముందుకు పోతే వెనక్కు రావడమే ....

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు :- మీరు బాగా చదువుకున్నారు . కాని వెనుకబడి పోయారు . ఆ సిద్ధాంతంలో వున్నారు తప్ప, ముందుకు పోయే సిద్ధాంతంలో లేరు మీరు . దానికి నేను బాధపడుతున్నాను .

శ్రీ చల్లా రామకృష్ణ రెడ్డి :- మీరు ఆవేశపడకండి? ....

శ్రీ ఎ న్ . చంద్రబాబునాయుడు :- నాకు ఆవేశం లేదు . ఆవేశానికి మారు పేరు మీరు . ఈరోజు టివి సెట్స్ రెంటుకు తీసుకుని, అన్ని స్కూల్సులో పెట్టాము . పేపర్లో చూశాము – వెస్టు బెంగాల్‌లో రాజకీయ పార్టీలు కూడా ఒక ఛానెల్‌ను పెట్టుకున్నారు . ఇక్కడ ప్రభుత్వం ఎడ్యుకేషన్‌కు పెడుతున్నది . దీనిని కూడా అపోజ్ చేస్తున్నారు . నాకు అర్థం కావడం లేదు . సబ్జెక్టు టీచర్సు విషయంలో చాలా స్పష్టంగా చెప్పాను . రాష్ట్రంలో వుండె టీచర్సు అందరిని వీలైనంతవరకు రేషనలైజ్ చేయాలనుకుంటున్నాము . మారుమూల ప్రాంతాలలో వుండె, స్కూల్సుకు టీచర్సు ను పంపించి, లేదా కాంట్రక్టు ద్వారా, లేదా విద్యా వాలంటీర్స్‌ను , టీచర్సును ఉపయోగించుకొని ఎక్కడ కూడా టీచర్సు లేరు అనకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మీకు తెలియచేసుకుంటున్నాను . ఇంకా కొంతమంది మాట్లాడుతూ, విలేజ్ ఎడ్యుకేషన్ గురించి చెప్పారు . ఆ బిల్లు కూడా తీసుకువస్తున్నాము . ఒక విషయం అందరిని అడుగుతున్నాను . వారి పిల్లలను చదివించుకోవాలని, చదువు చెప్పించుకోవడానికి టీచరును సరిగా వుండేటట్లు చూసుకోవాలని, ఆ బాధ్యత విలేజ్ ఎడ్యుకేషన్ కమిటిస్‌కు ఇచ్చామని తెలియచేస్తున్నాను . వారి పిల్లలయొక్క చదువుమీద ఇంటరెస్టు లేకపోతే బయటి వారు ఎవరు వచ్చి చెబుతారు . ఆ చైతన్యం రావాలి . అందుకని ఆలోచిస్తున్నాము . విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీల్లో 50 శాతం మారుమూల ప్రాంతాల్లో బ్రహ్మాండంగా పని చేస్తాయనే ఆశ నాకు వుంది . డ్వాక్రా – మహిళా సంఘాలు బాగా పనిచేస్తున్నాయి .

సా.4.50

నేను వెస్ట్ గోదావరిలో చెప్పాను. 3 నెలలలో 36 వేల మందికి చదువు చెప్పి, 29 వేల మందిని చదువుకున్న వ్యక్తులుగా చేసిన ఘనత డ్వాక్రా మహిళలకు దక్కింది. విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీలో 50 శాతం రిజర్వేషన్ ఆడపడుచులకు ఇస్తున్నాము. ఆ బిల్లు

కూడా వస్తుంది. కనీసం ఆడపడుచులు కొందరు కమిటీలో ఉంటే, మిగతా వారు కూడా శ్రద్ధ తీసుకునే అవకాశం ఉంటుంది. ఎవరైతే పిల్లలు ఉన్నారో, వారి తల్లులను కనీసం 50 శాతం వరకయినా కమిటీలలో స్థానం ఇస్తున్నాము. సురేష్ రెడ్డిగారు చెప్పారు. క్వాలిటీ గురించి చెప్పారు. 40 మందికి ఒక టీచర్ ఉన్నారని చెప్పారు. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను వారు అభినందించారు. ఇంతకు ముందే చెప్పాను. ఆ విధంగా వర్కవుట్ చేస్తున్నారు. జీవన్ రెడ్డిగారు మాట్లాడుతూ 7,351 ప్రయిమరీ స్కూల్స్ అడిషినల్‌గా ఇచ్చారా, పాతవా, డిపెప్‌రా అన్నారు. డిపెప్ కాదు, అడిషినల్‌గా ఇస్తున్నాము. ప్రయిమరీ నుంచి అప్పర్ ప్రయిమరీకి అప్‌గ్రేడ్ చేస్తున్నారు, ఇది పేరుకేనా అన్నారు. టీచర్లను ఇస్తున్నారా అని అడిగారు. ఇంతకు ముందు డిపాజిట్‌గా కానీ వాలంటరీగా కానీ డబ్బు అడిగేవారము. అదే కాకుండా, అన్ని స్కూల్స్‌లో ప్రభుత్వమే టీచర్లను ఇస్తున్నది. అయితే అందరినీ పర్మనెంట్‌గా రిక్రూట్ చేసుకుంటామని కాదు. విద్యా వాలంటీర్స్‌ను, సబ్జెక్ట్ టీచర్లను నియామకం చేసి ప్రభుత్వమే ఖర్చు భరిస్తుంది. వెయిటేజ్ మార్క్స్ గురించి మాట్లాడారు. దీనిని చర్చించాలి. రూరల్ ఏరియాస్‌లో గల స్టూడెంట్స్‌కు గాను ఎక్కడికక్కడ విద్యా వాలంటీర్స్‌ను పెట్టడం జరుగుతుంది. పేమెంట్స్ గురించి చెప్పారు. అన్నిటిని ఎప్పటికప్పుడు ఇస్తున్నాము. గతంలో మాదిరిగా పెండింగ్‌లో లేవు. లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ 33 లక్షల మంది స్కూల్‌కు రావాలి అన్నారు. వారందరికీ టీచర్లను ఇవ్వాలి అన్నారు. అనేక మార్గాల ద్వారా అందరికీ చదువు చెప్పడానికి ఏం చెయ్యాలో, విద్యా వాలంటీర్స్‌ను కానీ, కాంట్రాక్ట్ పద్ధతి మీద కానీ, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కానీ అన్నిటినీ తీసుకుని, క్వాలిటీ ఎడ్యుకేషన్ ఎట్లా ఇవ్వాలి అనే దానికి చర్యలు తీసుకుంటున్నాము. మూడు కిలోల బియ్యం ఇస్తున్నారు. దానిని సమర్ధవంతంగా చెయ్యాలి అన్నారు. దీనిని మానిటర్ చేస్తున్నాము. ఒక మాట చెప్పారు. 200 మంది ఎస్.సి విద్యార్థులను ప్రయివేటు స్కూల్‌లో చేర్చాము అన్నారు. నేను పదే పదే అడుగుతున్నాను. మనందరం ఆదర్శంగా ఎక్కడకు పోయినా ఈ సబ్జెక్ట్ గురించి మాట్లాడాలి. ప్రభుత్వమే అన్నిటినీ చెయ్యాలి అని కాకుండా, ప్రయివేటు సంస్థలు, ఎన్.జి.ఓలు, సోషల్ వర్కర్స్ అందరినీ కూడా ఇన్‌వాల్వ్ చేసే అవసరం ఉంది. ఆ విధంగా మాట్లాడి, ప్రజలందరిలో చైతన్యం తెచ్చి, చదువు ఇంపార్టెన్స్‌ను ప్రాపగాండా చెయ్యాలి. దాడి వీరభద్రరావుగారు అడిగారు. ఫ్యామిలీ ప్లానింగ్ మాదిరిగా ఎడ్యుకేషన్‌ను కూడా టేకప్ చెయ్యాలి అన్నారు. ఈ సభలో మూడు అంశాల మీద ఒక యూనిటీ వచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో ప్రతిపక్షాల వారు అంతా కూడా చెప్పారు. పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పని చెయ్యాలి అన్నారు. 2001 ఏప్రెల్ నుంచి ఇన్‌సెన్టివ్స్ ప్రభుత్వం ఇచ్చి అన్ని కార్యక్రమాలను ఎవరయితే ఫ్యామిలీ ప్లానింగ్ అడాప్ట్ చేస్తారో, వారికే ఇవ్వాలని అన్నారు. ఇది చాలా మంచి సూచన. ఎన్విరాన్‌మెంట్ విషయం వస్తే, అందరూ ఒప్పుకున్నారు. అందరూ సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇది మూడవ సబ్జెక్ట్. ఎడ్యుకేషన్ మీద అందరికీ ఒక అభిప్రాయం ఉంది. మంచిదే. ఇంకా 4 సంవత్సరాల, 4 నెలల కాలం ఉంది. సభ్యులంతా వారి వారి నియోజక వర్గాలలో లిటరసీని సాధించండి. ఆ విధంగా మూడు నెలలకు ఒకసారి నియోజక వర్గాలకు స్టేటస్ రిపోర్టును పంపుతాము. ఏం సమస్యలున్నాయో చెప్పండి.అందరూ సమిష్టిగా పని చేసి, 100 శాతం లిటరసీని సాధిద్దాము. చిన్నారెడ్డిగారు మాట్లాడుతూఈక్వల్ స్టాండర్డ్స్ గురించి చెప్పారు. రూరల్, అర్బన్ ఈక్వల్ స్టాండర్డ్స్ రావాలంటే, మానిటర్ చెయ్యాలి. రాజకీయాలకు దూరంగా టీచర్లను పెట్టాలి. యూనియన్స్ లేకుండా చదువు చెప్పాలని గట్టిగా చెబితే కొంత వరకూ సాధ్యం అవుతుంది. ఆ రకంగా చెయ్యాలి. మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన జిల్లా. అయతే అక్కడి ఎం ఎల్ ఎలు మాత్రం చదువుకున్న వారు. అంతా ఉత్సాహంగా ఉన్నారు. 7 జిల్లాలలో లిటరసీ రేటు చాలా తక్కువగా ఉంది. దీనిని ప్రెస్టీజ్‌గా తీసుకోవాలి. ఆ రకంగా వారంతా తీసుకుంటే, ప్రభుత్వపరంగా కూడా ఏ విధంగా సహకరించాలో అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. పోయిన సంవత్సరం అనుకుంటాను, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 10వ తరగతిలో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. ఆ విధంగా మంచి పిల్లలు ఉన్నారు కానీ అవకాశాలు లేవు. అవి కూడా చూడాలి. అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతూ ఉర్దూ స్కూల్స్ కావాలన్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: జనార్దన రెడ్డి గారిని ఎడ్యుకేషన్ మినిస్టర్‌ను చెయ్యండి. మహబూబ్‌నగర్‌లో బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఈ సభలో వారు, రాష్ట్రంలోని ప్రజలూ అంతా గమనించాలి. ఇంత వరకూ ఏం చేస్తున్నామంటే, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ స్కూల్స్ పెట్టి, కేవలం ఎస్. టి పిల్లలను ఆశ్రమ పాఠశాలలో పెట్టడం, ఉర్దూ మైనారిటీ స్కూల్స్‌లో మైనారిటీ పిల్లలను పెట్టడం, ఈ విధంగా ఏ కమ్యూనిటీకి చెందిన వారిని ఆ కమ్యూనిటీకి సంబంధించిన స్కూల్‌లో పెడుతున్నందు వల్ల ఇంటరాక్షన్ లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. 40 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టి, వాటిలో పర్సంటేజ్ పెట్టి, ఆ ప్రకారం రిజర్వేషన్స్ పెట్టి అందరూ ఉంటే బాగుంటుందనే అభిప్రాయం ఉంది. దీని వల్ల అన్ని విధాలుగా అవగాహన ఉంటుంది. కలిసి ఉంటే చక్కటి అవగాహన వారిలో ఉంటుందని భావిస్తున్నాము. దీనిపై రేపో, ఎల్లుండో ప్రకటిస్తాము. మైనారిటీలను కూడా పెట్టే అవకాశం ఉంది. స్ట్రీట్ చిల్డ్రన్‌కు కూడా అవకాశం ఉంది.పాత నగరంలో స్కూల్స్ రెంటెడ్ బిల్డింగ్స్‌లో ఉన్నాయని అన్నారు. వాటిని ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నాము. ఏ విధంగా చెయ్యాలనేది ఆలోచిస్తున్నాము. రవీంద్రనాథ రెడ్డిగారు మాట్లాడుతూ తాండాల గురించి చెప్పారు. 50,60 కుటుంబాలు ఉన్న చోట కూడా స్కూలు పెట్టాలన్నారు. 15,20 మంది పిల్లలు ఉన్నా స్కూలు పెట్టాలని ఆలోచిస్తున్నాము. ఆ విధంగా ముందుకు పోవాలని ఉంది. రఘువీరా రెడ్డిగారు మాట్లాడుతూ చాలా ఆశాజనకంగా ఉంది, పెద్ద ఆశతో చేస్తున్నారు. రాజకీయాలు లేకపోతే ముందుకు పోవచ్చు అన్నారు. ఎన్నికల సమయంలో తప్ప, మిగతా కాలంలో రాజకీయాలు ఉండరాదని చెబుతున్నాను. అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో అందరూ భాగం పంచుకోవాలి. ఎన్నో సార్లు చెప్పాను. అప్పుడప్పుడూ నన్ను రాజకీయాలలోకి లాగుతున్నారు. ఆ సమయానికి చెప్పి, మళ్లీ వెనక్కి వెడుతున్నాను. పోయిన 5 సంవత్సరాలలో ఎన్నో ప్రయత్నాలు చేసినా నేను రాజకీయాలకు రాలేదు. ఎన్నికల సమయంలోనే మాట్లాడుతున్నాము. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధికి పూర్తిగా శ్రద్ధ తీసుకుందాము.

శ్రీ ఎ. వివేకా నంద రెడ్డిః ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో కూడా రాజకీయాలు చేస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః వివేకానంద రెడ్డిగారు క్రొత్తగా వచ్చారు. కనుక రాజకీయాలు వస్తున్నాయి. ఎవరు ఎక్కువ రాజకీయాలు చేశారో వారు అసెంబ్లీకి మళ్లీ రాలేదు. ప్రజలు ఒకటి గుర్తు పెట్టుకుంటున్నారు.

శ్రీ ఎ. వివేకానంద రెడ్డిః ముఖ్యమంత్రిగారిని చూసి ఆ నమ్మకం పోయింది. వారెప్పుడూ రాజకీయాలలోనే ఉన్నారు. మళ్లీ మళ్లీ వస్తున్నారు. అంతకు ముందు ఆ విషయం మీద నమ్మకం ఉండేది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఛేంబర్‌లో ఆయన రాజకీయాలకు అతీతంగా ఉండేవారు. ఆ తరువాతే రాజకీయాలకు వచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడ అక్కడ రాజకీయాలకు అతీతంగా ఉన్నారు కనుకే ఎం ఎల్ ఎ అయినారు. ఇప్పుడు మళ్లీ రాజకీయాలకు పోతే తిరిగి వచ్చే అవకాశం ఉండదు. కాబట్టి రాజకీయాలు తగ్గించాలి.

శ్రీ ఎ. వివేకానంద రెడ్డిః దీనిలో మాత్రం నాకు ముఖ్యమంత్రిగారేఆదర్శం .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నన్ను ఆదర్శంగా తీసుకుంటే ఏ బాధా ఉండదు. సమస్య ఉండదు. అదే విధంగా రఘువీరా రెడ్డిగారు మాట్లాడుతూ డి.ఎస్.సిలో అందరినీ తీసుకోమన్నారు.
సా.5.00

నేను క్లారిఫై చేస్తున్నాను. తీసుకున్నంత మంది టీచర్స్‌ను తీసుకున్నప్పటికీ యింకా వేకెన్సీస్ వున్నందున యింకా తీసుకోవలసిందిగా అడిగారు. కానీ బడ్జెట్ చూసుకోవాలి . కొన్ని స్కీమ్స్ విషయంలో మూడు, నాలుగు సంవత్సరాలు కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేసిన తరువాత కొందరు టీచర్స్‌ను పర్మనెంట్ చేస్తున్నాము. కొన్ని చోట్ల విద్యా వాలంటీర్లను తీసుకుంటున్నాము. కొన్ని చోట్ల సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్‌ను కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకోవాలనుకుంటున్నాము. ఉన్న వనరులతో మేక్సిమం ఎలా కవర్ చేయాలో అలా చేయడం కోసం అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాము. అందరినీ పర్మనెంట్ చేయాలన్నా యిబ్బందులు వున్నందున అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అన్ని స్కూల్స్‌ను నేను ఏదో ఒక విధంగా మానిటర్ చేస్తాను, రికార్డు యిస్తాను. నెలకు ఒకసారి యిన్ఫర్మేషన్ యివ్వమంటాను మంత్రిగారిని . పీరియాడికల్‌గా రెవ్యూ చేస్తాము. సెంట్ పర్సంట్ ఏదో ఒక విధంగా టీచర్ వుంటారు, చదువు చెప్పిస్తాను. నియోజకవర్గంవైజ్ సమాచారం యిస్తాము.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి: ఒక నెల తరువాత మేమే చెబుతాము ఎక్కడ టీచర్ లేడనేది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నేను యిచ్చిన సమాచారంలో తప్పు వుంటే చెప్పండి. అదేమాదిరిగా వెయిటేజ్ మార్కులను గురించి రఘువీరారెడ్డి గారు చెప్పారు. కర్నాటకలో పెట్టినట్లుగా యిక్కడ కూడా పెడితే బాగుంటుందని వారు సూచించారు. ఇది సెన్సిటివ్ సబ్జెక్ట్ కనుక డిస్కస్ చేయాలి మనం గ్రామీణ ప్రాంతాల నుండి అర్బన్ ప్రాంతాలకు వచ్చాము. అర్బన్ వారికంటే సమర్థవంతంగా పని చేయగలుగుతున్నాము. అర్బన్ ఏరియాస్‌లో యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్‌పోజర్ బెటర్‌గా వుంది. గ్రామీణ ప్రాంతాల పిల్లలు కూడా బాగా పైకి వస్తున్నారు. వెయిటేజ్ మార్కుల విషయం చర్చించవలసిన అవసరం వుంది. శ్రీమతి శోభా హైమవతి గారు ఏజన్సీ ఏరియాస్ గురించి చెప్పారు. షెడ్యూల్డ్ ట్రైబ్స్, షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వారి ఎడ్యుకేషన్ గురించి వారు చెప్పారు. వారి నియోజకవర్గంలో ఎక్కువ స్కూల్స్ కావాలని కోరారు. అది ఆలోచిస్తున్నామని తెలియజేస్తున్నాను. రాములు గారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం స్కూల్స్‌లో టీచర్స్‌ను రిక్రూట్ చేయవలసిందిగా కోరారు. ఎక్కడ అవసరమైతే అక్కడ రిక్రూట్ చేస్తున్నాము. ఉర్దూ టీచర్స్‌కు రిజర్వేషన్స్ పెట్టినా రావడం లేదు. అటువంటిచోట్ల తీసివేయకుండా వుంచండని కోరారు. ఆదేశాలు యిచ్చాము, ఆ విధంగా ముందుకు పోతున్నాము. సబ్జెక్ట్ టీచర్స్, పిఇటిస్ అన్ని స్కూల్స్‌లో పెట్టవలసిందిగా కోరారు. కాంట్రాక్ట్ బేసిస్ మీద కానివ్వండి, మరొక రకంగా కానివ్వండి ఏదో ఒక విధంగా అన్ని చోట్ల టీచర్స్ వస్తారు. సత్యనారాయణ గౌడ్ విలేజెస్‌లోని స్కూల్స్‌లో కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి టాయిలెట్స్ గురించి చెప్పారు. వారు మంచి సూచనలు చేశారు. జన్మభూమి కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలను యిన్‌వాల్వ్ చేసి , రాజకీయాలకు అతీతంగా కృషి చేసి ప్రతి ఊరిలోను లిటరసీ పెరిగే విధంగా కృషి చేస్తే బాగుంటుందని సూచించారు. బాగా పనిచేసే వారికి జన్మభూమి కార్యక్రమం సందర్భంగా సన్మానం చేసి రికగ్నిషన్ యిస్తే బాగుంటుందని వారన్నారు. ఆ విషయం ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను. వారు యింకో ఆలోచన కూడా యిచ్చారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, అంగన్ వాడీ టీచర్స్‌ను కూడా యిందులో యిన్‌వాల్వ్ చేయవలసిందిగా, వారికి ప్రిఫరెన్స్ యివ్వవలసిందిగా వారు సూచించారు. రుణాలు యిచ్చేటప్పుడు, వారికి కావలసిన గ్రాంట్స్ యిచ్చేటప్పుడు వెయిటేజ్ మార్కులు పెడదామనుకుంటున్నాము. సీనియర్ స్టూడెంట్స్, పిజి చేసేవారు, ఇటువంటి వారు పదిమందినో యిరవై మందినో లిటరేట్ చేస్తే వారికి వెయిటేజ్ మార్కులు యిచ్చే ఆలోచన వుంది. మీరు కూడా ఆలోచించాలని కోరుతున్నాను. దీనికంటే మంచి కార్యక్రమం లేదు. ఎంఏ, ఎంఫిల్, పిహెచ్‌డి చేసేవారు హాలిడేస్‌లో పదిమందికో, యిరవై మందికో చదువుచెప్పి లిటరేట్ చేస్తే వెయిటేజ్ మార్క్స్, సర్టిఫికేట్స్ యిప్పిస్తామనే విషయం తెలియజేసుకుంటున్నాను. నర్సింహులు గారు మాట్లాడుతూ చాలా క్లియర్‌గా చెప్పారు. సోషల్‌వెల్ఫేర్ స్కూల్స్ కంటే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఎడ్యుకేషన్ క్వాలిటీ బాగుంటుందన్నారు. నా వుద్దేశం ఏమంటే రాబోయే రోజుల్లో రెసిడెన్షియల్ స్కూల్స్ బాగా పెంచాలనేది. సోషల్‌వెల్ఫేర్ హాస్టల్స్ సరిగా పనిచేయడం లేదు. నిర్వహణ ఖర్చు మాత్రం పెరుగుతోంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఖర్చు డబుల్ అవుతోంది. అయినప్పటికీ ఎడ్యుకేషన్ క్వాలిటీ ఎక్సలెంట్‌గా వుంటోంది. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను తగ్గించి రెసిడెన్షియల్ స్కూల్స్ ఎక్కువ చేయాలి. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను గ్రాడ్యుయల్‌గా తగ్గిస్తూ, పిల్లలను రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పెడితే బ్రహ్మాండమైన క్వాలిటీ

**వస్తుందని తెలియజేస్తున్నాను.** కొంతమంది మాట్లాడుతూ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు కంపల్సరీగా ఎడ్యుకేట్ చేసే ప్రోగ్రామ్ ఎన్‌ట్రస్ట్ చేస్తే బాగుంటుందని తెలిపారు. కృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. రామకృష్ణారెడ్డి గారు లెటర్ పంపించారు. ఆ లెటర్‌లో హైస్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేసిన తరువాత కావలసిన టీచర్స్‌ను యివ్వవలసిందిగా కోరారు. ఈ ప్రోగ్రామ్ గురించి నేను ముందే చెప్పాను. 1985– 95 మధ్య వచ్చిన 1600 స్కూల్స్‌కు హెడ్‌మాస్టర్స్‌ను, సబ్జెక్ట్ టీచర్స్‌ను యిచ్చి అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులనుండి హర్షధ్వానాలు)

కదిరి ఎంఎల్‌ఏ మాట్లాడుతూ చిన్న పిల్లలు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, మోయలేనన్ని పుస్తకాలు వుంటున్నాయని, వాటిని తగ్గించండని కోరారు. దీన్ని ఆలోచించవలసిన అవసరం వుంది. క్వాలిటీ అండ్ క్రియేటివ్ ఎడ్యుకేషన్ గురించి ఆలోచించవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. నీతి, జాతి, వేల్యూస్ గురించి క్లాసెస్ కూడా పెడితే బాగుంటుందని వారు సూచించారు. దాని గురించి కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. వృత్తి విద్యా కోర్సులు పెట్టాలని కొందరు సూచించారు. వృత్తి విద్యకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చాము. హైస్కూల్స్‌లో వృత్తి విద్యకు ప్రాధాన్యత యిచ్చి యింకా విస్తరింపజేస్తామని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉర్దూ మీడియం స్కూల్స్ నాలుగు వున్నాయి. ఈ నాలుగు హైస్కూల్స్‌ను జూనియర్ కాలేజెస్‌గా మార్చాము. 1566 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ , 1039 ప్రైమరీ ఉర్దూ స్కూల్స్ వున్నాయి. 427 అప్పర్ ప్రైమరీ, 100 హైస్కూల్స్ వున్నాయి. ఇందులో ఎక్కువగా యిస్తున్నామని తెలియజేస్తున్నాము.

SRI AKBARUDDIN OWAISI: One residential Urdu school is also there.But, there is no permanent building and infrastructure.I request the Government to allot Government land for the Urdu residential school.

SRI N. CHANDRABABU NAIDU:I will do it. Immediately, I will do it. We will provide land and infrastructure.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: డబీర్‌పురాలో వన్ వీక్ బ్యాక్ ఓనర్స్ స్కూల్ బిల్డింగ్ కూలగొడుతున్నారు. ఆపవలసిందిగా చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మేము చర్య తీసుకుంటాము. పోయిన సంవత్సరం ఎపిఇఆర్‌పి క్రింద , ఎడ్యుకేషన్ క్రింద రు. 715 కోట్లు, ఐసిడియస్ క్రింద రు. 392 కోట్లు, మొత్తం రు. 1107 కోట్లు పోయిన సంవత్సరం గ్రాంట్ వచ్చిందని తెలియజేసుకుంటున్నాను. ఆవిధంగా ఎపిఆర్‌ఇపి వల్ల లాభం వచ్చిందే తప్ప నష్టం రాలేదు. ఆవిధంగా ఉచితంగా గ్రాంట్ వచ్చింది. ఆ డబ్బు స్కూల్ బిల్డింగ్స్‌కు, ఐసిడియస్ క్రింద పేద పిల్లలకు ఆహారం కోసం ఖర్చు చేశామని తెలియజేసుకుంటున్నాను. మరొకసారి సభలోని ఎంఎల్‌ఏలు అందరినీ కోరుతున్నాను. అందరినీ చదివించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఎంఎల్‌ఏ తమ తమవ నియోజకవర్గాల్లో నూటికి నూరు శాతం చదివించే బాధ్యతను చేపట్టండి. ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలియజేసుకుంటున్నాను. వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి , ఈరోజు ఏవిధంగా కుటుంబ నియంత్రణ విషయంలో ఎవరు మాట్లాడినా ఆంధ్రప్రదేశ్ మోడల్

చెబుతున్నారో అలాగే విద్య విషయంలో కూడా చెప్పుకునే విధంగా ఫలితాలను సాధించండి . మొన్నటివరకు కుటుంబ నియంత్రణ విషయంలో కేరళను చెప్పేవారు. మన రాష్ట్రంలో లిటరసీ రేటు అక్కడితో పోల్చితే తక్కువయినా ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మాండంగా చేశాము. ఆంధ్ర మోడల్ ఎడాప్ట్ చేయండని నేషనల్ లెవెల్‌లో చెబుతున్నారు. ఎన్ని యిబ్బందులున్నా కలిసి పనిచేసి రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో లిటరసీ విషయంలో భారతదేశం మొత్తంలోనే ఆంధ్ర మోడల్‌ను ఎడాప్ట్ చేయండి అనే రోజు రావాలని , అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మిమ్ములనందరినీ కోరుతున్నాను. కొంతమంది యిప్పుడే అడుగుతున్నారు, కాన్‌స్టిట్యుయెన్సీ లెవెల్‌లో లిటరసీ డవలప్‌మెంట్ కమిటీలను వేసి, ఎంఎల్‌ఏలను ఛైర్‌మెన్‌గా పెట్టి చేస్తే బాగుంటుందని . ఆ విషయం పరిశీలిస్తాను. ఏమాత్రం ఆబ్జెక్షన్ లేదు. అందరం కలిసి పని చేయగలుగుతే బ్రహ్మాండంగా వుంటుంది. ఎప్పటికప్పుడు రెవ్యూ చేయండి. ఆవిధంగా ముందుకు పోదామని తెలియజేసుకుంటున్నాను. గ్రామీణ ప్రాంతాలలోని కొన్ని గరల్స్ హైస్కూల్స్‌లో యూరినల్స్ లేవని జనార్ధనరెడ్డిగారు చెప్పారు. వాటిని ప్రొవైడ్ చేయమన్నాము. అన్ని బాలికల స్కూల్స్‌లో యూరినల్స్ పెట్టడం కోసం అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేసుకుంటున్నాను. ఈ చర్చలో అందరూ భాగస్వాములు కావడమే కాకుండా ప్రతి ఒక్కరు పాజిటివ్‌గా మాట్లాడి పూర్తి సహకారం యిచ్చారు. అందరికి నమస్కారాలు తెలియజేస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

సా.5.10

శ్రీ జె. సి . దివాకరరెడ్డి: ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా ఈ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ఏయే అవకాశాలు వున్నాయో చెప్పారు. మారు మూల గ్రామాల్లో ఎంతో కష్టపడి స్కూల్స్ పెట్టినా , యిన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా వున్నా, టీచర్స్ మండల్ హెడ్ క్వార్టర్స్ నుండో, తాలూకా హెడ్ క్వార్టర్స్ నుండో వస్తున్నారు. బస్సులు కూడా సరిగా వెళ్లని పరిస్థితిలో ఎన్నో గ్రామాలు వున్నాయి. బస్సు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు పోదో ఎవరికీ తెలియదు. విద్యార్థులకు అయ్యవారు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి వుంది. విద్యాభివృద్ధికి మీరు చేస్తున్న కృషికి మా సంపూర్ణ సహకారం వుంటుందని తెలియజేస్తూ , మారు మూల గ్రామాల్లో సింగిల్ టీచర్ కాకుండా ఇద్దరు టీచర్స్ వుండే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను. అలా అవుతే ఒకరికి ఒకరు వాచ్‌గా వుంటారు. వారికి నివాస వసతి కలుగజేస్తే వారు అదే గ్రామంలో వుండి పిల్లలకు చదువు చెప్పే వీలు వుంటుంది. ప్రతి సంవత్సరం ఎన్నో వేల ఇళ్లు కడుతున్నాము. ప్రతి గ్రామంలో రెండు ఇళ్లు కట్టడం పెద్ద సమస్య కాదు, భారం కాదు. దయచేసి రెసిడెన్స్ కంపల్సరీ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. రెండు, ఈ రోజు ఈ రాష్ట్రంలో రమారమి 27 వేల ప్రైవేట్ స్కూల్స్ అప్‌గ్రేడ్ అయినవి హైస్కూల్స్ కావచ్చు, కాలేజెస్ కావచ్చు ఈ రకంగా చాలా వున్నాయి. వీటన్నింటికి యూనిట్‌కు రు. 7.40 చొప్పున విద్యుత్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారు. చాలా భారంగా వుంటోంది. విద్యాసంస్థలకు ప్రోత్సాహం యిస్తున్నాము కనుక ఈ సంస్థల విషయంలో ఛార్జెస్ తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా?

మేడమ్ స్పీకర్: డిమాండ్స్ మీద చర్చ తీసుకుందాము.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: మేడమ్ స్పీకర్. చిన్న క్లారిఫికేషన్. నా నియోజకవర్గంలోని ఉస్నాబాద్ ప్రాపర్‌లో ప్రైమరీ స్కూల్ కూలిపోయింది. ముఖ్యమంత్రిగారి రాక సందర్భంగా వారు రు. 75 లక్షలు గ్రాంట్ ఎనౌన్స్ చేశారు. పిల్లలు, టీచర్స్ ఎండలో, వర్షంలో చెట్ల క్రింద కూర్చుంటున్నారు. అందువల్ల ఆ గ్రాంట్ శాంక్షన్ చేయించవలసిందిగా కోరుతున్నాను. కోహెడ మండల్ హెడ్ క్వార్టర్స్‌లో బడ్జెట్ శాంక్షన్ అయి రెండు సంవత్సరాలు అయింది. పిల్లలు కిరాయి యింట్లో బడిలో

యిబ్బందులుపడుతున్నారు. వాటర్ ఫెసిలిటీ, బాత్‌రూం ఫెసిలిటీ అక్కడ లేదు. ముఖ్యమంత్రిగారు శాంక్షన్ చేస్తారనే వుద్దేశంతో మనవి చేస్తున్నాను. వారికి నా అభినందనలు .

శ్రీ సయ్యద్ సజ్జాద్: అధ్యక్షా, నా కాన్‌స్టిట్యుయెన్సీలో టప్పాచపుత్రలో ఒక్క ప్రైమరీ స్కూలు వుంది. నేను సిటీ మినిష్టర్స్ కృష్ణయాదవ్ గారిని, విజయరామారావు గారిని రిక్వెస్ట్ చేశాను. ల్యాండ్ గ్రాబర్స్ స్కూల్ ఖాళీ చేయించారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఉర్దూ రెసిడెన్షియల్ కాలేజ్ యివ్వవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. వివేకానందరెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను. రాష్ట్రం మొత్తం మీద ఎయిడెడ్ స్కూల్స్‌లో టీచర్స్ పోస్టులు చాలా వేకెన్సీస్ వున్నాయి . వీటిని ఫిలప్ చేయకపోవడం వల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఎయిడెడ్ స్కూల్స్‌లో కానీయండి, గవర్నమెంట్ స్కూల్స్‌లో కానీయండి, ఉత్తీర్ణత శాతం పడిపోవడానికి ముఖ్య కారణం సంవత్సరాల తరబడి టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులలో అభ్యర్థులను భర్తీ చేయకపోవడమే. విద్యా ప్రమాణాలు పడిపోవడమే కాకుండా , అడ్మిషన్స్ కూడా తగ్గుతున్నాయి. ఎప్పటివరకు ఫిలప్ చేస్తారు?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మా దగ్గర ఉర్దూ మీడియం స్కూల్ యిచ్చారు.అప్పటికప్పుడు ప్రకటించినా యింకా మొదలు కాలేదు. దయచేసి దాన్ని ప్రారంభించండి. నెక్రెకల్‌లో ఎయిడెడ్ టీచర్స్‌కు గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. చిట్టిమర్తిలో మేము నడుపుతున్న జడ్‌పి హైస్కూల్ ఆదర్శవంతంగా వుంది. అక్షరాశ్యత ఉద్యమంలో వారు మమ్ములను యిన్‌స్పిరేషన్‌గా తీసుకొని పనిచేశారు . కేరళను ఆదర్శంగా తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారికి నా అభినందనలు. మా సిద్ధాంతం ఔట్ డేటెడ్ సిద్ధాంతం అని సోదరి చెప్పారు, దాన్ని రెక్టిఫై చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. సారయ్య(వరంగల్): అధ్యక్షా, అర్బన్ ఏరియాస్‌లో చాలా వరకు స్కూల్స్ ప్రైవేట్ ఇళ్లలో వుంటున్నాయి. స్వంత భవనాలు లేకపోవడం వల్ల చాలా యిబ్బందులు వున్నాయి. నేను విద్యాశాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో కోటి రూపాయలు యిస్తే ల్యాప్స్ అయ్యాయి . ప్రైవేటు బిల్డింగ్స్ నుండి స్వంత భవనాలు కట్టుకొని వెళ్లడం కోసం వీరందరికి ముఖ్యమంత్రిగారు నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, దివాకరరెడ్డి గారు మాట్లాడుతూ రిమోట్ ప్రాంతాల్లో యిద్దరు టీచర్స్ వుంటే బాగుంటుందని అన్నారు. ఇళ్లు లేక దూరం నుండి వస్తున్నారని, యిబ్బందులు వున్నాయని వారన్నారు. చాలచోట్ల స్కూల్ బిల్డింగ్స్ లేక చెట్ల క్రింద చదువు చెప్పే పరిస్థితి వుంది. వీకర్ సెక్షన్స్ హౌసింగ్ క్రింద వీరికి యిచ్చినా వుండలేరు. మంచి ఇళ్లు కట్టాలంటే ఫండ్స్ మొబిలైజేషన్ గురించి ఆలోచించాలి. వీరికి రెసిడెన్స్ ఫెసిలిటీస్ లేకపోవడం వల్ల వుండడం లేదనే పరిస్థితి లేదు. చాలామంది దగ్గరలో స్వంత ఊరు వుంటే అక్కడ వ్యవసాయం చేసుకుంటూనో, పిల్లలను చదివించుకుంటూనో ఐదు నుండి పది కిలోమీటర్ల దూరం నుండి కూడా రావడం, మొక్కుబడిగా వచ్చే టీచర్స్ వున్నారు. జెన్యూయిన్‌గా వుండి చదువు చెప్పాలనుకుంటే యింటి సమస్య పెద్దగా లేదనేది నా అభిప్రాయం . ఇది ఆలోచిద్దాము. ఫండ్స్ పోగు చేయగలుగుతే ఓపెన్ మైండ్‌తో హడ్కో గాని మరొకటి గాని వుంటే ఆలోచిస్తాము. ఈ సంవత్సరం రెండవ టీచర్‌ను బ్యాలెన్స్‌గా పెడుతున్నాము.
సా. 5-20

క్రొత్తగా వచ్చిన టీచర్స్‌ను ఇంటీరియర్ ఏరియాలో పెట్టి విద్యావాలంటీర్లను ఇద్దరిని పెట్టి ఆ మెంబరును బట్టి 40మంది పిల్లలకు ఒక టీచర్‌ను పెట్టాలని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాము.ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్‌లో కరెంట్ బిల్లు ఎక్కువగా వున్నదని

అది ఏమైనా తగ్గిస్తారా అని అడిగారు. వారు చెప్పినట్లు కొంత ఎక్కువగా వున్నది. దానిని పాజిటివ్‌గా ఆలోచించే అవకాశం వున్నది. జనవరిలో రెగ్యులేటరీ కమీషన్ ముందు ప్రభుత్వం పెడుతుందని తెలియజేసుకుంటున్నాను.

వెంకటేశ్వరరావుగారు నియోజక వర్గానికి సంబంధించి తప్పకుండా ఆ డబ్బు రిలీజ్ అవుతుందని తెలియజేసుకుంటున్నాను. వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ ఎయిడెడ్ స్కూల్స్‌లో స్టాండర్డ్ పడిపోతున్నదని ఇమీడియట్‌గా టీచర్ పోస్టులు ఇవ్వాలని అన్నారు. సాధారణంగా నాకు తెలిసినంతవరకు శాంక్షన్డ్ పోస్టులు అన్నీ ఇచ్చారు. క్రొత్తగా శాంక్షన్ అయితే నాకు తెలియదు. ప్రొసీజర్ ప్రాబ్లమ్స్ వుంటే నాకు తెలియదు. నేను కనుక్కొని చర్య తీసుకుంటానని తెలియజేసుకుంటున్నాను. సజ్జాద్‌గారు మాట్లాడుతూ ఉర్దూ రిజిష్టర్స్ గురించి అడిగారు. అవన్న ప్రతి ఒక్క నియోజక వర్గంలో ఒకటి పెట్టే అవకాశం వున్నదని తెలియజేసుకుంటున్నాను. నర్సింహయ్యగారు ఎయిడెడ్ స్కూల్స్ గురించి , సాలరీస్ గురించి అడిగారు. పే చేశామని మంత్రిగారు చెబుతున్నారు. పే చేయలేదని వారు అంటున్నారు కాబట్టి కనుక్కోమని మంత్రిగారికి చెబుతాను. వరంగల్‌లో రెంటెడ్ బిల్డింగ్స్‌లో స్కూల్స్ నడుపుతున్నారని అన్నారు. ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో ఒక సమస్య అయితే, అర్బన్ ఏరియాలలో కొన్ని సమస్యలు వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో చాలా వరకు డి.పి.ఇ.పి. ద్వారా కానీ, ఇంకా అనేక ప్రాజెక్ట్స్ ద్వారా స్కూల్ బిల్డింగ్స్ కట్టగలిగాము. పట్టణ ప్రాంతాలలో కొన్ని ఇబ్బందులు వున్నాయి. వాటిని కూడా ఏ విధంగా చేయాలనేది ఆలోచించి వీలైనంత తొందరలో చేస్తామని తెలియజేసుకుంటున్నాను. రఘువీరారెడ్డిగారు నాకు లెటర్ పంపించి పరీక్షలు పెడుతున్నారు, బాగానే వున్నది. డిటెన్షన్ పెట్టకపోతే క్వాలిటీ పెరగదని అన్నారు. అందుకే ఒకటేసారి డిటెన్షన్ పెడుతున్నామంటే ఇమీడియట్‌గా వారు యాజిటేషన్ చేస్తామని అన్నారు. వాళ్లకు క్వాలిటీకంటే కూడా యాజిటేషన్ చేయడమే ముఖ్యం. ప్రతి ఒక్క తల్లిదండ్రి ఆలోచించేది వాళ్ల పిల్లలకు మంచి చదువులు కావాలని. ఆ విధంగా మంచి చదువు రావాలంటే ఈరోజు పరీక్షలు పెట్టాలి. క్వార్టర్లీ పరీక్షలు పెట్టాలి. ప్రోగ్రెస్ రిపోర్టు పంపించాలి. డిటెన్షన్ భయం వుంటే తప్ప పిల్లలు కానీ, టీచర్స్ కానీ భయంగా వుండరు. ముందు ఇది ప్రయత్నం చేద్దాము. అందరు ఒప్పుకుంటే ఈ సంవత్సరం మే నుంచి డిటెన్షన్ పెట్టడానికి కూడా నేను సిద్ధంగా వున్నానని తెలియజేసుకుంటున్నాను. ఏ విధంగా చేయాలనేది ఆలోచిస్తాను. పాజిటివ్‌గా ఆలోచిస్తాను. అందరు చాలా ఉత్సాహంగా ఈ సబ్జెక్ట్ మీద భాగస్వామ్యం అయ్యారు. చాలా సంతోషం. ఈ రోజు కావడం కాదు. నాలుగున్నర సంవత్సరాలు ఇదే విధంగా మానిటర్ చేయండి. తప్పకుండా వందకు వంద లిట్రసీ సాధిస్తామని తెలియజేసుకుంటూ సభ్యులందరు ఇచ్చిన సహకారానికి మరొకసారి మనస్ఫూర్తిగా నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, మొత్తం స్కూల్ ఎడ్యుకేషన్ పైన ఈ రోజు థరోగా చర్చ చేశాము కాబట్టి డిమాండ్స్ పాస్ చేసుకుందాము. Atleast, we can save another day for other Demands.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, మొత్తం స్కూల్ ఎడ్యుకేషన్ పైన ఈ రోజు థరోగా చర్చ చేశాము కాబట్టి డిమాండ్స్ పాస్ చేసుకుందాము. Atleast, we can save another day for other Demands.

మేడమ్ స్పీకర్:- ఎడ్యుకేషన్ డిమాండ్స్‌కు సంబంధించి అందరు పాస్ చేసుకుందామని అంటే పాస్ చేసుకుందాము. సభ్యులందరి ఒపీనియన్ తీసుకుని చేద్దాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- మేడమ్ దాదాపు నాలుగు గంటలు ఈ విద్య మీద చర్చ చేశాము. డిమాండ్స్ మీద ఇంతకంటే చర్చ చేసేది ఏమీ వుండదుకాబట్టి మంత్రిగారిని డిమాండ్స్ మూవ్ చేయమని చెప్పండి. పాస్ చేసుకుందాము.

మేడమ్ స్పీకర్:- అందులో టెక్నికల్ ఎడ్యుకేషన్ కూడా వున్నది .

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- దానిని ఎలా చేయము. ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన డిమాండ్ మాత్రమే మూవ్ చేయమనండి.

మేడమ్ స్పీకర్:- ఓకే.

SRI Y.RAMAKRISHNUDU: Let us not create a new precedent because it is not listed in today's agenda. ఆ వేళ కావాలనుకుంటే చర్చ లేకుండా పాస్ చేయమనండి. అభ్యంతరం వుండదు.

MADAM SPEAKER: I do not have any objection.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:-అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని సమస్యలకు పరిష్కారం చెప్పారు . విద్యా వాలంటీర్లు గత మూడు మాసాలుగా సాలరీస్ లేకుండా పని చేస్తున్నారు. దయచేసి వెంటనే ఆ మూడు మాసాల సాలరీస్ ఇప్పించే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జీవన్‌రెడ్డిగారు ఇప్పటికైతే రిన్యూవల్ చేయలేదు. అక్టోబర్ మొదటి తారీఖునుంచి చేయాలని చెబుతున్నాము. ఆఫీషియల్‌గా అయితే లేదు. ఎక్కడయినా ఒకటి లేదా రెండు వుంటే అవన్నీ ఎగ్జామిన్ చేయమని చెబుతాను. దానిని జనరల్ పాలసీ చేయడం కరెక్ట్ కాదు. ఎందుకంటే పది నెలలు విద్యావాలంటరీస్‌కు ఇచ్చాము. 10 నెలలు అయిన తరువాత మరల స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీ కూర్చుని అతనిని సెలెక్ట్ చేసుకోవాలి. లేకపోతే వారు చెప్పినట్లుగా లేని, పోని ఇబ్బందులు వస్తున్నాయి. అందుకనే నేను ఆ బిల్లులో కొద్దిగా అమెండ్‌మెంట్ తీసుకువస్తున్నాము. స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ పెట్టి ఆ విధంగా క్రొత్త కమిటీలు వస్తున్నాయి. వారు క్రొత్తగా రిక్రూట్ చేసుకోవాలి. ఒక వేళ వారి నియోజక వర్గంలో ఎక్కడైనా జరిగివుంటే దానిని స్పెషల్‌గా తీసుకుని చేస్తాము. ఇక్కడే సెక్రటరీగారు వున్నారు. తప్పకుండా వారికి చెప్పి ఎగ్జామిన్ చేయిస్తాను.

రఘువీరారెడ్డిగారి సూచనపైన చర్చించవలసిన అవసరం వున్నది. మా వాళ్లు కొంత మంది అప్పుడే చర్చ మొదలు పెట్టారు. ఒకవేళ డిటెన్షన్ పెరిగిపోతే దాని వలన కొంత డ్రాపౌట్స్ పెరుగుతాయనే అనుమానం వున్నది. దానిపైన చర్చ చేద్దాము. 5వ తరగతి వరకు మండల్ లెవల్‌లో కామన్ ఎగ్జామినేషన్స్ పెడుతున్నాము. అదే మాదిరిగా 6, 7, 8, 9 తరగతులకు జిల్లా లెవల్‌లో కామన్ ఎగ్జామినేషన్స్ పెడుతున్నాము. ఏ టీచర్ ఏ విధంగా చదువు చెప్పార నేది ఎవాల్యుయేషన్ చేస్తున్నాము. ఎగ్జామినేషన్స్ పెడుతున్నాము కానీ వాల్యుయేషన్ మాత్రం ఆ టిచర్ చేయడు. వేరే టీచర్‌కు పంపిస్తాము. ఆ విధంగా ప్రతి ఒక్క టీచర్ ఫెర్‌ఫార్మెన్స్ కానీ ఆ విధంగా పిల్లలయొక్క క్వాలిటీ కానీ ఎప్పటికప్పుడు టెస్ట్ చేస్తున్నాము. అవన్నీ ఫైనలైజ్ చేస్తాము. ఇది బాగుందనుకుంటే డిటన్షన్ సిస్టం ఎలా పెట్టాలో ఆలోచిద్దాము. కానీ ఇది ఫైనల్ డిసిషన్ కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- గ్రామాలలో ఒక్క టీచర్ కూడా లేరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-అందరు టీచర్లు స్కూలుకు వచ్చే పరిధి పెట్టాలని అన్నాము. మీరందరు కూడా ఆలోచించండి. అదిగాకుండా నియోజకవర్గంలో కావాలనుకుంటే ఒక కమిటీ మాదిరి పెడదాము. ఎక్కడికక్కడ లోకల్ బాడీస్ వున్నాయి. అవన్నీ కూడా ఆలోచన చేద్దాము. మీరు కూడా సమచారం ఇవ్వండి.

సా.5.30

# 2000 - 2001 సం. నకు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | |
|---|---|
| అభ్యర్థన నెం . XXXI | వ్యవసాయం |
| అభ్యర్థన నెం . XXXIV | అడవులు |
| అభ్యర్థన నెం . XLVIII | పౌరసరఫర |
| అభ్యర్థన నెం . XXXV | సహకారం |
| అభ్యర్థన నెం . XXXII | పశుసంపర్థనం, పాడిపరిశ్రమాభివృద్ధి |
| అభ్యర్థన నెం . XXXIII | మత్స్యాగారము |

శ్రీ జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, వ్యవసాయం, ఉద్యానవనాలు, అడవులు, పౌర సరఫరాల నిర్వహణ, సహకారం, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ పద్దులపై చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు తమరికి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

(అధ్యక్షస్థానంలో శ్రీ ఎం .వి .కృష్ణారావు ఉన్నారు)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం . రాష్ట్రంలో ఉండేటటువంటి జనాభాలో70 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి, దానినే ప్రధాన వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్నారు .వ్యవసాయం, వ్యవసాయానికి అనుబంధంగా ఉండేటటువంటి పరిశ్రమల నుండి దాదాపుగా 60 శాతం ఆదాయం రాష్ట్రానికి వస్తున్నది ఈనాడు. అలాంటి వ్యవసాయ రంగాన్ని ఈనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నది . పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది. రైతుల కష్టసుఖాల చూసే ప్రభుత్వం ఈనాడు లేదు. చాల బరువైన హృదయంతో, బాధాతప్త హృదయంతో నేను ఈ చర్చలో పాల్గొంటున్నాను అని తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను. 1980వ సంవత్సరంలో వ్యవసాయ శాఖకు కేటాయించిన బడ్జెటును చూసినట్లయితే మన వార్షిక బడ్జెట్‌లో దాదాపుగా 10 శాతం వ్యవసాయ శాఖపైనే వెచ్చించారు. 15 సంవత్సరాల తరువాత, 1994--95 సంవత్సరంలో అది 5 శాతానికి తగ్గిందని మనవి చేస్తున్నాను. ప్రస్తుత సంవత్సరంలో కనుక ఈ అలొకేషన్ చూస్తే, అది 0.8 శాతం కంటె ఎక్కువగా లేదని నేను తెలియచేయడానికి చాల బాధపడుతున్నాను. మన ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాలతో పోల్చుకొంటే, మన ఆంధ్రప్రదేశ్‌లో 93 లక్షల వ్యవసాయ కుటుంబాలుండగా, 1998--99 వ సం .లో 178.42 కోట్ల రూ లను బడ్జెట్‌లో కేటాయించారు. మహారాష్ట్రలో 94 లక్షల వ్యవసాయ కుటుంబాలున్నాయి. ఇక్కడ బడ్జెట్ కేటాయింపు 1998--99వ సం .లో 536 కోట్ల 14 లక్షల రూ .లు . అంటే మన రాష్ట్ర బడ్జెట్ కన్నా దాదాపుగా మూడింతలు ఎక్కువ. కర్ణాటకలో 58 లక్షల వ్యవసాయ కుటుంబాలు ఉంటే, బడ్జెట్ కేటాయింపు 1998--99వ సంవత్సరంలో 219.06 కోట్ల రు .లు కేటాయించడం జరిగింది. అదే కేరళ విషయానికి వస్తే, ఇక్కడ కేవలం 54 లక్షల వ్యవసాయ కుటుంబాలుండగా, బడ్జెట్ కేటాయింపు చూస్తే, 1998--99వ సంవత్సరానికి 193.20 కోట్ల రూ .లు అని మీకు మనవి చేసుకొంటున్నాను. మన కన్నా తక్కువ వ్యవసాయ కుటుంబాలున్న కేరళలో బడ్జెట్ కేటాయింపులు ఎక్కువగా ఉన్నాయి. అదే విధంగా ఈ సంవత్సరం మన బడ్జెట్ చూసుకొంటే కేవలం 181.64 కోట్ల రూ.ల మాత్రమే ఉంది అని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అంటే బడ్జెట్ కేటాయింపు తగ్గుతున్నది . వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత తగ్గుతున్నది . ఇది మంచి పరిణామం కాదు . కేటాయించిన బడ్జెట్‌లో కూడ కేంద్రప్రభత్వం నుండి వచ్చేటటువంటి అనేక స్కీమ్‌లున్నాయి. 1998--99,1999-2000 సంవత్సరాల్లో మనకు కేంద్రం నుండి దాదాపుగా 40 కోట్ల 50 లక్షల రూ .లు రావడం జరిగింది . 75 శాతం కేంద్రం నుండి వస్తే, దానికి 25 శాతం మన రాష్ట్రం కాంట్రిబ్యూట్ చేయాలి . అంటే 9 కోట్ల 62 లక్షల రూ .లు మనం ఇవ్వవలసి ఉంటుంది. కాని మనం ఇవ్వవలసిన వాటా ఇవ్వకపోగా, కేంద్రం ఇచ్చే నిధుల్ని మన రాష్ట్రం వాడకపోవడం వల్ల

1999-2000 సం .లో 21 కోట్ల రూ .లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. 2000-01 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ సీజన్ దాదాపుగా పూర్తయ్యే సమయం ఆసన్నమయింది. ఇంతవరకు కేంద్రం నుండి ఒక్క నయా పైస రాలేదు. ఆన్ గోయింగ్ స్కీమ్స్ అన్నీ అదే మాదిరిగా ఉన్నాయి. స్క్రాప్ కాలేదు. అయితే గత సంవత్సరం మనం చేసిన నిర్వాకం వల్ల ఈనాడు కేంద్రం నుండి రావలసిన డబ్బులు రాలేదు . ఈ ఖరీఫ్ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ నుండి ఏ ఒక్క స్కీమ్ ద్వారా రైతు నయా పైస పొందలేదు. అదే విధంగా మన రాష్ట్ర వ్యవసాయ శాఖను సమర్థవంతంగా నిర్వహించే పరిస్థితి లేదు. కారణం ఏమిటంటే గ్రామీణ ప్రాంతాల్లో, మండల హెడ్ క్వార్టర్స్‌ల్లో ఉండవలసిన అగ్రికల్చరల్ ఆఫీసర్స్ పోస్టులు చాల ఖాళీగా ఉన్నాయి. ఇంతకు ముందు బడ్జెట్ కేటాయింపులను ఏ విదంగా అయితే కంపేర్ చేసుకొన్నామో, అదే విధంగా ఉద్యోగాల సంఖ్యను కూడ ఒకసారి కంపేర్ చేసినట్లయితే, మన రాష్ట్రంలో 93 లక్షల వ్యవసాయ కుటుంబాలుండగా, మనకు శాంక్షన్ అయిన అగ్రికల్చరల్ ఆఫీసర్స్ స్ట్రెంథ్ 2070, అందులో 700 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా సబ్‌అసిస్టెంట్, అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ శాంక్షన్డ్ స్ట్రెంథ్ 4150 అయితే, అందులో దాదాపు 1500 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే మన ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్ర చూసుకొంటే, అక్కడ 90 లక్షల వ్యవసాయ కుటుంబాలుంటే, అగ్రికల్చరల్ ఆఫీసర్స్ శాంక్షన్డ్ స్ట్రెంథ్ దాదాపు 6 వేలు . 4150 ఎక్కడ, 19 వేలు ఎక్కడ? దయచేసి ఈ విషయాన్ని గమనించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా.5.40

అదే విధంగా కర్ణాటకలో 57 లక్షల వ్యవసాయ కుటుంబాలుండగా అగ్రికల్చర్ ఆఫీసర్స్ శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 3,100. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే సబ్ అసిస్టెంట్సు శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 4,853. తమిళనాడులో దాదాపు 80 లక్షల వ్యవసాయ కుటుంబాలుంటే అగ్రికల్చర్ ఆఫీసర్సు శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 2,196. సబ్ అసిస్టెంట్సు డిప్లమా హోల్డర్సు 5,482. మనకున్న శాంక్షన్డు స్ట్రెంగ్త్ తక్కువ. చాలా పోస్టులు ఖాళీగా పెట్టడం వల్ల మండల స్థాయిలో, గ్రామీణ స్థాయిలో ప్రభుత్వం తరపున స్కీమ్సు పర్యవేక్షించడానికి అధికారులు లేరు. అదే మాదిరిగా గ్రామీణ ప్రాంతాలలో ఈనాడు రైతుకు ఇవ్వవలసిన స్థలాలు ఇవ్వడం లేదు. అందువల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

తర్వాతి విషయానికి వస్తే, ఈనాడు మనకు ఈ రాష్ట్రంలో దాదాపు వ్యవసాయానికి అనుకూలంగా ఉండే భూభాగంలో 40 శాతం మాత్రమే నీటి వసతి కలిగి ఉంది. 60 శాతం వర్షాధార వ్యవసాయం చేస్తున్నాము. ఈ 40 శాతం భూమి నుంచి మనకు దాదాపు 58 శాతం ఉత్పత్తులున్నాయి.గతంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడినపుడు చెప్పారు, గత సంవత్సరం 612 మండలాల్లో కరువు ఉన్నప్పటికీ 132 లక్షల టన్నుల ధాన్యం పండించామని, గొప్పలు చెప్పారు. అప్పుడు నేను జ్ఞాపకం చేశాను. ఆ సంవత్సరం నిర్ణయించుకున్న టార్గెట్ ఎంత, 165 లక్షల టన్నుల వ్యవసాయోత్పత్తులు పండించాలని నిర్ణయించుకున్నపుడు కేవలం 132 లక్షల టన్నులు మాత్రమే చేయగలిగారని. దాదాపు 32 లక్షల టన్నుల షార్టుఫాల్ ఉంది గొప్పగా దానిని చెప్పుకున్నారు. వాస్తవమే. సగం మండలాల్లో కరువు ఉంది. కాదనడం లేదు. కాని మంత్రి గారు ఇచ్చిన అగ్రికల్చర్ డిమాండు నోట్‌లో చెబుతున్నారు. However, our Hon'ble Chief Minister has personaly visited the districts and closely monitored the implementation of the relief activities resulting in production of normal foodgrains. ఫస్టు పేరాయే తప్పు సమాచారం ఇస్తున్నారు. ముఖ్యమంత్రి గారు కరువు ప్రాంతాలలో తిరిగారు. మానిటర్ చేశారు. దానివల్ల నార్మల్ ఫుడ్‌గ్రెయిన్ ప్రొడక్షను వచ్చిందని వారు చెప్పారు. ఇలా కరువు కాటకాలు వచ్చినపుడు వర్షాధారం మీద పండే 60 శాతం పొలాలు, ఆ ప్రాంతం వారు ఎక్కువ నష్టపోతున్నారు. ఇటువంటి డ్రైల్యాండు అగ్రికల్చరు మీద ఎక్కువ శ్రద్ధ చూపించాలి . ప్రధానంగా నీటిని ఆదా చేసుకునే హార్టీకల్చర్,డ్రిప్ ఇరిగేషను, స్ప్రింకిల్ ఇరిగేషనుకు పోవాలి. విచారకరమైన విషయం ఏమిటంటే, గత సంవత్సరం వరకూ హార్టీ కల్చర్, డ్రిప్ ఇరిగేషను ఎస్‌సి, ఎస్‌టి, ఆడవారి పేరు మీద పొలాలుంటే, వారికి 90 శాతం సబ్సిడీ ఇచ్చేవాళ్లం . ఈ సంవత్సరం 50 శాతానికి తగ్గించారు దానిని. పెద్ద భూకమతాలకు, మగవాళ్ల పేరు మీద పొలం ఉన్నవారికి గత సంవత్సరం 70 శాతం సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషను ఇస్తే, దానిని సగానికి తగ్గించి, 30 శాతానికి తగ్గించారు. ఇలాంటి సందర్భాలలో

డ్రైల్యాండు ఏరియాలలో వ్యవసాయాన్ని ఎంకరేజ్ చేయాలి. సబ్సిడీని 100 శాతం పెంచాలి గాని, 90 శాతం నుంచి 50 శాతానికి చేయడం వల్ల వ్యవసాయాభివృద్ధి మెట్ట ప్రాంతాలలో చేయలేము.

తరువాత, వ్యవసాయంలో ప్రధానంగా కావలసింది నాణ్యమైన విత్తనాలు. ఈనాడు నాణ్యమైన విత్తనాలను సప్లయి చేయాలంటే, డిపార్టుమెంటుకి శక్తి, స్తోమతు, స్థాయి లేదు. దానికి కారణాలేమిటంటే, ఈ డిపార్టుమెంటులో సీడ్ ప్రొడక్షను క్రింద దాదాపు 45 సీడ్ ప్రొడ్యూసింగ్ ఫర్మ్స్ ఉంటే, ఈనాడు ప్రభుత్వం ప్రైవేటైజేషను పేరుతో దాదాపు 18 ఫర్మ్సును వేరే డిపార్టుమెంట్సుకి అప్పజెప్పింది. ఈ 27 గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్ ఫర్మ్సును ఎంత త్వరగా వదిలించుకుందామా అనే ఉద్దేశంతో ఉన్నారు. వాటిలో అధికారులను తీసివేశారు. రీఆర్గనైజేషను పేరుతో వేరే శాఖలకు వారిని పంపించారు. గత సంవత్సరం రాయలసీమలో ముఖ్యంగా అనంతపురంలో వర్షాలు లేకపోవడం వల్ల వేరుసెనగ పంట పూర్తిగా నష్టపోయాము. అప్పుడు రాయలసీమ ప్రాంతాలకు 2 లక్షల 30 వేల క్వింటాళ్ల వేరుసెనగను సప్లయి చేశామని మంత్రి గారు గొప్పగా చెప్పుకున్నారు. నేను మనవి చేసేది, రికార్డు ప్రకారంగా, వాస్తవం ఏమిటంటే, ఈ రాష్ట్రంలో మనకు సర్టిఫైడ్ గ్రౌండ్‌నట్ 10 వేల హెక్టార్లకు సరిపోయేది లేదు. అంతకన్న ఉత్పత్తి చేసే శక్తి లేదు. కేవలం గ్రౌండ్‌నట్ ఏరియా 0.5 శాతం మాత్రమే సరిపోయేది ఉంది. మీరు సప్లయి చేసిన మిగతా గ్రౌండ్‌నట్ అంతా వనపర్తి, గద్వాలలో కొన్నారు. రైతులు మార్కెట్‌లో అమ్ముకోడానికి తెచ్చిన, శుద్ధి చేయబడని వేరుసెనగను కొని రాయలసీమలో డంప్ చేశారు. మీరు చేసిన పొరపాటు ఫలితంగా నాణ్యమైన సీడ్ కాకపోవడం వల్ల, సర్టిఫైడ్ కాకపోవడం వల్ల డిసీజెస్ రావడానికి ఆస్కారం ఏర్పడింది. రాష్ట్రంలో మనకు ప్రధానమైన పంటలు వరి, వేరుసెనగ. వరి వేస్తే, సర్టిఫైడ్ సీడ్ ఉంటే అది వైశాల్యంలో కేవలం 16 శాతానికి మాత్రమే నాణ్యత గల విత్తనాలు సప్లయి చేయగలిగే స్థితిలో ఉన్నాము. కనుకనే రైతు తన వద్దనున్న విత్తనాలనే వాడుకుంటున్నాడు. ప్రభుత్వం పైన ఆధారపడటం లేదు. ప్రతి 3 సంవత్సరాల కొకసారి నాణ్యమైన విత్తనాలను మార్చుకోగలిగితే, ఉత్పత్తి పెంచడానికి అవకాశం ఉంటుంది. ఆ మాదిరిగా భవిష్యత్తులో ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఈ నాడు ప్రధానమైన మరో అంశం, ఋుణ సదుపాయం . రైతుకు ఈనాడు కావలసిన ఋుణ సదుపాయం కల్పించడానికి ప్రభుత్వం రూ.4,500 కోట్లు ఇవ్వడానికి ప్రణాళిక తయారు చేసుకున్నాం . జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకుల నుంచి ఋుణాలిస్తామంటున్నారు. నేను మీద్వారా కోరేది ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులకు ఋుణాలు ఇవ్వదలచుకుంటే ఎంత డబ్బు ఇవ్వాలని అంచనా వేశారని అడుగుతున్నాను. నా వద్దనున్న సమాచారం ప్రకారం చిన్న, సన్నకారు రైతులకు ఋుణం ఇవ్వాలంటే రూ.14 వేల కోట్లు కావాల్సి ఉంటుంది. అవసరమయ్యే చోట్ల కేవలం రూ.4,500 కోట్లు ఇవ్వడానికి సిద్ధపడితే, అది కూడా సీజను అయిపోయాక ఇస్తే, ఆ అవసరం రూ.2 వేలు లేక 3 వేల కోట్లకు మించదు. మిగతా రూ.10 వేల పైచిలుకు కోట్లు రైతు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పుతెచ్చుకున్నది. వరంగల్, మెదక్, మహబూబ్‌నగరు జిల్లాలలో గత ఎండాకాలంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే అది పెరిగిన వడ్డీల వల్ల, చేతికి వచ్చిన పంటను కాపాడుకోలేని పరిస్థితి వల్ల, వడ్డీ వ్యాపారస్థుల బాధ పడలేకనే ఆత్మహత్యలు చేసుకున్నారు.

సా.5.50

అందుకని నేను కోరేది, రైతుకు, ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతుకు కావలసిన రుణ సదుపాయాన్ని ప్రభుత్వం తరపున ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువగా ఇవ్వడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. రుణ సదుపాయం పెంచకపోతే రైతు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేసే అవకాశం లేదు. అదే విధంగా వ్యవసాయానికి కావలసిన ఎరువులు,

పురుగు మందులు విషయంలో, వాటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రయోగశాలలు, పెస్టిసైడ్స్ కల్తీ లేకుండా సరఫరా అవుతున్నాయా లేదా అనేది చూడడానికి ప్రతి మండలంలో వ్యవసాయాధికారి వుండవలసిన అవసరం వుంది.

నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా దాదాపు 700 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు వేకెంట్‌గా పెట్టి ఇవన్నీ పర్యవేక్షించాలంటే ఎవరివల్లా కాదు. కల్తీ ఫెర్టిలైజర్స్, ఎరువులు మార్కెట్‌లో వస్తున్నాయి. తప్పకుండా వాటి శాంపిల్స్ తీసుకుని చెక్ చేసి తప్పు చేసిన వారికి శిక్ష విధిస్తే తప్పు చేసే అవకాశం వుండదు, రైతుకు కూడా న్యాయం జరుగుతుంది. పెస్టిసైడ్స్‌లో ఎక్కువగా స్పూరియస్ పెస్టిసైడ్స్ వస్తున్నాయి. వాటిని తప్పకుండా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేయాలి. పెస్టిసైడ్స్ ఉపయోగంలో భారతదేశం మొత్తం మీద పంజాబు తరువాత రెండవ స్థానంలో వున్నాము.

కాని ఈనాడు ఒక ఆలోచన ఏమిటంటే, రసాయినిక ఎరువులు తక్కువగా వాడి, పెస్టిసైడ్స్ తక్కువగా వాడి పంట పండిస్తే, మన ఆరోగ్యానికి బాగుంటుందనే ఆలోచన చాలామంది చేయడం జరుగుతోంది. అందుకని, ఈనాడు 'నీమ్ బేస్డ్' ఫెర్టిలైజర్స్ విషయంలో కాని, పెస్టిసైడ్స్ విషయంలో కాని చాలా శ్రద్ధ వహించాలని చాలమంది చెప్పడం జరుగుతోంది. ఈ 'నీమ్ కేక్ ఫెర్టిలైజర్స్' నీమ్ ఆయిల్‌తో తయారు చేసిన పెస్టిసైడ్స్ పై ఈ రోజున పెద్దఎత్తున పరిశోధనలు చేయవలసిన అవసరం వుంది. అమెరికా వంటి దేశాలు కాని, యూరోపియన్ దేశాలలో కాని, 'నీమ్ ప్లాంట్'కు చాలా ఎక్కువగా ప్రాధాన్యత కలుగుతోంది. నీమ్ బేస్డ్ ఫెర్టిలైజర్స్ తయారు చేయడానికి చాలా సంస్థలు ముందుకు వస్తున్నాయి. మన దేశంలో, మన రాష్ట్రంలో, దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ప్రభుత్వ డాక్యుమెంట్ ప్రకారం, విజన్-2020 లో ప్రతి సంవత్సరం 6 శాతం వ్యవసాయ రంగంలో గ్రోత్ రేట్ ఇస్తామని చెప్పడం జరుగుతోంది. ఈ 6 శాతం పెరుగుదల చూపించడానికి మనకు దాదాపుగా ఇన్‌వెస్ట్‌మెంట్ ఎంత కావాలంటే, 2010 వరకు రు.70,000.00 కోట్లు అవసరమవుతుందని చెప్పడం జరిగింది. ఆ విధంగా సంవత్సరానికి రు.7,000.00 కోట్లు ఒక్క వ్యవసాయ రంగంపైనే ఇన్‌వెస్ట్ చేయవలసిన అవసరం వుంది. దాని తరువాత 2010 నుంచి 2020 వరకు రు.90,000 కోట్లు కావాలి. దాదాపుగా సంవత్సరానికి రు.9,000.00 కోట్లు ఇన్‌వెస్ట్‌మెంట్ అవసరం వుంది.

ఇంత క్రితమే మీకు మనవి చేయడం జరిగింది. మన రాష్ట్రంలో మొత్తం మన బడ్జెట్ రు.8,200.00 కోట్లు వుంది. ఈ రు.8,200.00 కోట్లలో కూడా రు.1600.00 కోట్లు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇచ్చిన సబ్సిడీ కలుపుకుంటేనే అవుతుంది. అన్ని శాఖలపైనా మనం ఖర్చు పెడుతున్న డబ్బు కేవలం రు.6600.00 కోట్లు వున్నపుడు, ఎలక్ట్రిసిటీ బోర్డు సబ్సిడీ తీసివేస్తే, ఒక్క వ్యవసాయ రంగానికే రు.7,000.00 కోట్లు అవసరమవుతుంది. గ్రోత్ రేట్ 6 శాతం వుంటుందని మీరు చెబుతున్న మాట విజన్ కాదు, కేవలం ఇల్యూజన్ మాత్రమే అవుతుందని మనవి చేస్తున్నాను. కేటాయింపులు చేయకుండా ఎవరో విదేశీయులు తయారు చేసిన డాక్యుమెంట్లు మన ముందర పెట్టుకుని విజన్-2020 వచ్చేస్తోంది, 6 శాతం గ్రోత్ రేటు వస్తోంది, సెల్ఫ్ సఫిషియన్సీ వచ్చేస్తోందనే భ్రమలో వుంటే మనం పొరపాటు పడినట్లే అవుతుంది. మనం ఈ ఏడాది కేటాయించింది రు.181.00 కోట్లు. రు.7,000 కోట్లు ఎక్కడ, రు.181.00 కోట్లు ఎక్కడ?

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా పోతోంది. గిట్టుబాటు ధర లేకపోవడానికి కారణం, పోయిన సంవత్సరం కరువు వున్నా కూడా వరిధాన్యం కొనేవారు ఎవరూ లేరు ఈ రాష్ట్రంలో. అందుకు కారణం, ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం మియాన్మార్ నుంచి 50,000 టన్నుల బియ్యం దిగుమది చేసుకోవడం జరిగింది. ఎందుకు చేసుకున్నారంటే, ఆ దేశంతో సంబంధాలు పెంచుకోడానికి దిగుమతి చేసుకున్నామని చెబుతున్నారు. మన రాష్ట్రంలో రైతు

దగ్గర వుండే ధాన్యాన్ని కొనడానికి లేదు కాని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ వుంటే, రైతుకు గిట్టుబాటు ధర లేకుండా పోతోంది. ఇది కేవలం ప్రభుత్వాలు చేసే తప్పు. మనం నిన్నా, మొన్నా కూడా ఈ సభలోనే చర్చించుకోవడం జరిగింది. బోధన్‌లో వుండే నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూత పడే పరిస్థితిలో వుంది. దానిని ప్రైవేటుపరం చేయడానికి సిద్ధపడుతున్నారు. చక్కెర ధరలు పడిపోయాయి, షుగర్‌కేన్‌ను కొనేవారే లేరు.

కార్గిల్‌లో యుద్ధం జరుగుతున్నపుడు కేంద్రంలో వున్న బి.జె.పి. ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి షుగర్ దిగుమతి చేసుకున్నారు. ఒక ప్రక్క మనం యుద్ధం చూస్తున్నాము. ఇంకొక ప్రక్క పాకిస్థాన్ నుంచి షుగర్ కొంటే, దేశంలో షుగర్ రేటు పడిపోయింది. కందులు, పోయిన సంవత్సరం సీజన్‌లో బస్తా రు.3, 000/- వుంటే, కందులను బంగ్లాదేశ్ నుంచి దిగుమతి చేసుకోవడంవల్ల మన దేశంలో బస్తా రు.1,000/- లకు పడిపోయింది . ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఇంపోర్ట్ పాలసీవల్ల రైతుకు గిట్టుబాటు ధర లేకుండా పోతోంది.

అదే విధంగా సెరికల్చర్‌లో, సిల్క్ కకూన్స్ ప్రొడ్యూస్ చేస్తున్నాము. చైనా నుంచి రా-సిల్క్ కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ చేసుకోవడంవల్ల సెరికల్చర్ రైతులకు సరియైన ధర రాలేదు. 'న్యూ అగ్రికల్చర్ డ్రాఫ్ట్ పాలసీ' ని తయారుచేసారు. కేంద్రంలో ఒక పాలసీ తయారు చేసారు, రాష్ట్రంలో ఒక పాలసీ తయారు చేసారు. మన దేశం వ్యవసాయక దేశం . మనకు 1947 లో స్వాతంత్ర్యం వస్తే 1950 లోనే మనం ఇండస్ట్రియల్ పాలసీ తయారు చేసుకున్నాము. కాని మన దౌర్భాగ్యం ఏమిటంటే, 70 నుంచి 75 శాతం వరకు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నా, మనం ఒక ముసాయిదా తీర్మానాన్ని తయారు చేసుకోలేకపోయాము. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఒక ముసాయిదా తీర్మానాన్ని తయారు చేయడం జరిగింది. అందులో ఎక్కడా గిట్టుబాటు ధరలను గురించి చర్చించబడలేదు. ఇజ్రాయిల్ ఒక ఉదాహరణగా తీసుకుంటే, కమాడిటీ బోర్డులను మనం ఏర్పాటు చేయగలిగితే, రైతుకు గిట్టుబాటు ధర రావడానికి అవకాశం వుంది.

ఈ వ్యవసాయదారులు పండించే పంటకు, వ్యవసాయదారుడి భాగస్వామ్యం ఏమీ లేకుండానే ఈ ధర నిర్ణయించేవారు - కేంద్ర ప్రభుత్వం నియమించే అగ్రికల్చర్ కమిషన్ వారు - ఎ.సి.రూమ్‌లలో కూర్చునే అధికారులు గ్రౌండ్ రియాలిటీస్ మరచిపోయి ధరలు నిర్ణయిస్తున్నారు. అందుకని ఈ ముసాయిదా తీర్మానంలో కమాడిటీ బోర్డులను కనుక చేర్పించగలిగితే -- మనకు కాఫీ బోర్డు, టీ బోర్డు, కాజూనట్ బోర్డు వున్నట్లుగానే, ప్యాడీ డవలప్‌మెంట్ బోర్డు అని, గ్రౌండ్‌నట్ డవలప్‌మెంట్ బోర్డ్ అని ఏర్పాటు చేయగలిగితే, అందులో 50 శాతం రైతులకు అవకాశం ఇచ్చి, 5 శాతం, 10 శాతం అధికారులకు అవకాశం ఇచ్చి, అందులో హోల్‌సేలర్లను, రిటైలర్లను మనం సభ్యులుగా చేర్పించగలిగితే, రైతు ఈ ధాన్యానికి ఇంత ధర అని ని ర్ణయించగలుగుతాడు.

మన చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో వున్న ఈ ప్రభుత్వం హైటెక్ అని, ఇంటర్‌నెట్ అని ఎన్నో మాటలు చెబుతోంది. ఆస్ట్రేలియా వంటి దేశంలో చూస్తే ఈ సంవత్సరం రైతు ఏ పంట పండించాలనేది ఇంటర్‌నెట్‌లో చూసి ఆ పంట క్రింద ఎంత విస్తీర్ణం వుందో ఆ పంట కనుక మనం వేస్తే అది అధిక దిగుబడిని మించిపోతుందనే ఉద్దేశ్యంతో రైతు నిర్ణయించుకోడానికి అవకాశం వుంది.

(బెల్ )

అధ్యక్షా, కొంచం సమయం కావాలి, నేను అనవసరంగా ఏమీ మాట్లాడను.

ఛైర్మన్ః మీరు అనవసరంగా మాట్లాడుతున్నారని కాదు, మనకు సమయం లేదు.

డా. జి.చిన్నారెడ్డి ః మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

ఛైర్మన్ః నేను కూర్చోమని అనడంలేదు, సమయం చూసుకుని ముగించండి.

డా. జి.చిన్నారెడ్డి ః కాని మన రాష్ట్రంలో వుండే వ్యవసాయ శాఖ మన రాష్ట్రంలో వున్న పంటల విస్తీర్ణం ఇంటర్‌నెట్‌లో పెడతాము, వెబ్‌సైట్‌లో పెడతాము అనే మాట కోటి రూపాయలిచ్చినా చెప్పరు అనే పద్ధతిని మనం చూస్తున్నాము.

సా. 6.00

Agriculture in Andhra Pradesh is at cross roads with no significant growth rate in the last two decades. The growth of agriculture as a whole has been slow and the state share in major crops i.e. rice, groundnut jawar etc. has fallen down and it is embarassing without improving extension reach and quality. It is just not possible to improve the growth rate of the agriculture and achieve target proposed in the vision 2020. This statement is given by the department. This is the state of affairs of the agriculture in the state of Andhra Pradesh. అధక్షా, ఈనాడు పామ్ ఆయిల్ ఇండస్ట్రీని చాలా పెద్దఎత్తున ప్రారంభించడం జరిగింది. మలేషియాలో గత సంవత్సరం కంటే మూడు లక్షల టన్నుల ఉత్పత్తి ఎక్కువయ్యింది. మన ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ఆ దేశంలో పండే పామ్ ఆయిల్ ని మన దేశంలో డంప్ చేయడం జరిగింది. అక్కడి ఆయిల్ ఇక్కడకి రావడం వల్ల మన దేశంలో పండించిన పామ్ ఆయిల్‌కి ధరలేకుండా పోయింది. మన రైతులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం సబ్సిడీని పెంచడం జరిగింది. మన డబ్బుని ఇలా వృధా చేసే బదులు ఇంపోర్ట్, ఎక్స్‌పోర్ట్ పాలసీని ఒక పర్యాయం రెవ్యూ చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. చక్కెర, బియ్యం, కందులు పామ్ ఆయిల్ తదితరాలన్ని ఇంపోర్ట్ చేసుకోవడం వల్ల మన దగ్గర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

ఫ్లోరీకల్చర్‌ని డెవలప్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ ఇండస్ట్రీ అని మనవి చేస్తున్నాను. ఈ పరిశ్రమకి విద్యుత్ ఛార్జీల్లో రిబేట్ ఇస్తున్నాము. 25% in power bills in a period of three years. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బీద రైతులకు విద్యుత్ ఛార్జీల్లో సబ్సిడీ ఇచ్చే ఆలోచనను మీరు చేయడం లేదు. విద్యుచ్ఛక్తి మెట్ట ప్రాంత బావులపై వ్యవసాయం చేస్తున్నారు. 9 గంటల సేపు నేడు కరెంటు ఇస్తున్నామని అంటున్నారు. విపరీతమైన లో ఓల్టేజీ సమస్య ఉంది. కాంగ్రేస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 13 గంటల సేపు కరెంటు ఇచ్చినా ఆ రోజుల్లో సరిపోలేదు. కరెంటుని ఎక్కువ సేపు ఇవ్వాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ 1999 వ సంవత్సరం ఎన్నికల సమయంలో ఇచ్చిన మ్యానిఫెస్టోని చదివి వినిపిస్తాను. మన రాష్ట్రములో నూటికి 70 మందికి పైగా ప్రజలకు వ్యవసాయరంగం ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ జీవనాధారంగా ఉంది. వ్యవసాయ రంగ పురోభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కంకణం కట్టుకొంది. ఆపత్కాలంలో రైతులను ఆదుకోవడమే కాకుండా రైతులకు ఎరువులు, విత్తనాలు, విద్యుత్ అందించడం జరుగుతోంది. నీటి సరఫరా విస్తరించడం జరుగుతోంది. కల్తీ పురుగు మందులను అరికట్టడానిక చట్టపరమైన ప్రయత్నాలు చేస్తున్నాము.

ఛైర్మన్ :- చిన్నారెడ్డి గారూ కంక్లూడ్ చేయండి.

డా. జి. చిన్నారెడ్డి :- పంటల భీమా పథకాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతోంది.

CHAIRMAN: He has come to the criticism.

శ్రీ ఎమ్. ధర్మారావు :- అధ్యక్షా, వ్యవసాయ సంబంధిత డిమాండ్స్‌పై నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రోజు వర్షాలపై కర్షకుడు ఆధారపడ్డ వ్యవసాయ విధానం రాష్ట్రములో చోటుచేసుకొంటోంది. సుమారు 93 లక్షల పై చిలుకు కుటుంబాలు వ్యవసాయంపైన ఆధారపడి జీవిస్తున్నాయి. స్వాతంత్ర్యము లభించిన 53 సంవత్సరాలలో మొట్టమొదటిసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు **సక్రమమైన వ్యవసాయ విధానాన్ని** ప్రవేశపెట్టినందుకు, నేను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభినందిస్తున్నాను. ఎంతో బాధ్యతతో వ్యవసాయాన్ని ఆదుకొనే రీతిలో వ్యవసాయ మంత్రి గారు ప్రయాసపడినా, వ్యవసాయానికి కావాల్సిన విత్తనాలు, వర్షం, వాతావరణం కలసి రావడం లేదు. విత్తనాల మందకోడి తనం, రాష్ట్ర మొత్తములో విత్తనాలు లోపభూయిష్టంగా ఉండడం వల్ల రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎంతో ఆశతో వర్షాకాలంలో విత్తనాలు వేస్తే, మళ్లీ రెండవ పంటకి విత్తనం కూడా లేని దుస్థితి ప్రధానముగా గోచరిస్తోంది. మన రైతు విత్తనాన్ని పండించి తన భూముల్లో దాచుకొనే పద్ధతి నేడు క్రమక్రమంగా తప్పుతోంది. విత్తనాన్ని కూడా ప్రభుత్వం సప్లయి చేసే పరిస్థితుల్లో లేదు. ప్రయివేటు యాజమాన్యాలు, కంపెనీలు కోకొల్లలుగా వచ్చి వివిధ ముద్రలు వేసి ఎమ్.ఆర్.పి. ప్రైసెస్‌కి రైతులకిచ్చి దోచుకొంటుంటే, వ్యవశాయ శాఖ ప్రేక్షక పాత్ర వహిస్తోంది. రైతులు పండించిన పంట, విత్తనాల రూపంలో రెండవ పంటకి, మరుసటి పంటకి గాను విత్తనాన్నిదాచుకొనే పరిస్థితి నేడు పోయింది. ప్రయివేటు సీడ్ కంపెనీలు, వ్యవసాయదారుని దోచుకొనే విధంగా ప్రవర్తిస్తుంటే, రైతులు ప్రభుత్వాన్ని తప్పుపట్టే అవకాశం ఉంటుంది. నిర్ధాక్షిణ్యంగా విత్తనాలను నిల్వ చేస్తున్న ప్రయివేటు కంపెనీల ఆధిపత్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం సక్రమమైన చట్టాలను నేడు చేయకపోవడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. క్యాష్ క్రాప్స్ అయిన మిర్చీ, ప్రత్తి పంటలకు కావాల్సిన టెక్నికల్ అసిస్టెన్స్ ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది. గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ప్రత్తి, మిర్చీ, కంది పంటల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామీణ ప్రాంతాలలో రైతు క్లబ్స్ ని ఏర్పాటు చేసుకొని ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. ఈ విషయానికి నేను అభినందిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో అగ్రికల్చరల్ ఆఫీసర్లు అన్ని గ్రామాలు తిరగలేని పరిస్థితి ఉంది. జూన్ 6వ తేదీన వర్షాలు పడి విత్తనాలు వేస్తే అక్టోబరు చివరి నాటి వరకు ఆ గ్రామాలను సందర్శించలేని పరిస్థితి ఆ అగ్రికల్చరల్ ఆఫీసర్స్‌కి ఉంది. 7వందల పై చిలుకు అగ్రికల్చరల్ ఆఫీసర్స్ పోస్టుల ఖాళీలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో మండలాల్లో ఉన్న 20 నుంచి 42 గ్రామ పంచాయితీలను అగ్రికల్చరల్ ఆఫీసర్స్ ఎట్లా తిరగగల్గుతారని ప్రశ్నిస్తున్నాను. ఈ విషయమై ఆలోచన చేయండని తెలుపుతున్నాను. ప్రధానముగా, రేపు రాబోయే రబీ సీజనులో, వృత్తిపరంగా ఎవరైతే రిటైర్డ్ అగ్రికల్చరల్ ఆఫీసర్లు ఉన్నారో, వారందరూ తప్పకుండా, విధిగా, ట్రైనింగ్ రైతు క్లబ్స్ ద్వారా ఇవ్వడానికి గాను వీరి సహాయం తీసుకోని వచ్చే రెండవ పంటకు ఆధారంగా చేయాలి.

సా.6.10

ఈ సంవత్సరం ఒక మంచి వర్షం పడటం, అదీ సమయానికి రావడం వల్ల వరదలు వచ్చినపుడు కూడా రైతులు సంతోషంగా పంటలు వేసుకుని, రేపు రెండో పంట పండించే అవకాశం ఉంది. భూగర్భ జలాలు కూడా పెరిగాయి. వ్యవసాయ మంత్రి గారు కనీసం రెండో పంట పండించుకునేందుకు గాను ఏ విధమైన పనులు చేపట్టబోతున్నారో ఆలోచించాలి. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 16 జిల్లాలలో 22 విత్తన కేంద్రాలున్నట్లు తెలుస్తోంది. ఇవి ఏ మాత్రం మనకు సరిపోవు. ముఖ్యంగా విత్తన విషయంలో ప్రైవేటు వారి గుత్తాధిపత్యం అక్కడి అధికారులలో ఉన్న లంచగొండితనం ఈ కేంద్రాలను నాశనం చేయడం జరుగుతోంది. కనుక ఈ విషయమై ప్రభుత్వాన్ని, అధికారులను తప్పుపట్టక తప్పదు. నాసి రకం విత్తనాలను ప్రోత్సహించడంలో అధికారులకు నూటికి నూరు శాతం పాత్ర ఉంది. అందువల్ల ఈ విత్తనాలను 1999లో పరీక్షిస్తే , అందులో 10 వేల పరీక్షలు నిర్వహిస్తే 808 శాంపిల్సు ఫలితాలు నాసిరకం విత్తనాలుగా నిరూపింపబడినాయి. అంటే సుమారు 10 శాతం సీడ్ నాసిరకంగా

ఉంది. ఆసియాలోకెల్లా దేశంలోకెల్లా వరంగల్ మార్కెట్ చాలా పెద్దది. ఇందులో పెసలు, కందులు, వేరుసెనగ వంటి ధాన్యాలను కొని కనీసం ప్రాసెసింగ్ కూడా చేయకుండా వెంటనే అక్కడి కక్కడే ప్యాక్ చేసే పరిస్థితి ఉంది. ఇంతకంటే దుస్థితి మరొకటుందా? ప్రధానంగా పెసలు, వేరుసెనగలను బహిరంగ మార్కెట్‌లో కొని వాటిని రీప్యాక్ చేసి, అమ్మేపరిస్థితి అక్కడ ఉంది. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసా? విత్తన కేంద్రాల చట్టాన్ని 1966లో తెచ్చారు. 1966 నుంచి 1983 వరకూ ఏవో కొన్ని మార్పులు చేశారు. అయినప్పటికీ ప్రభుత్వ పరంగా మాత్రమే దీని విస్తరణ కార్యక్రమాలు నడిచేయి. ఈ మార్కెట్‌లో ప్రయివేటు యాజమాన్యం 1966లో లేదు. 1980 తర్వాతనే హైబ్రీడ్ సీడ్సు ప్రధానంగా మార్కెట్‌లోకి వచ్చాయి. 1980-83 తరువాత ఈ హైబ్రిడ్ సీడ్స్ మార్కెట్‌లోకి వచ్చిన తరువాత గుత్తాధిపత్యాన్ని హైబ్రిడ్ మేనేజ్‌మెంట్ టేకప్ చేసింది. లోపభూయిష్టమైన విషయాలు యిందులో చోటు చేసుకోవడంతో వాటి నియంత్రణ విధానం ప్రభుత్వం చేతుల్లో వుండేది. అందువల్ల కేసులు పెడుతున్నామని చెబుతున్నప్పటికి కనీసం ఎన్ని కేసులు బుక్ చేయబడినవీ, ఎంత మందిని అరెస్టు చేసి ఎంతమంది లైసెన్సులను క్యాన్సిల్ చేసిందీ, కేవలం లెక్కలు చెప్పడమే తప్ప వాస్తవంగా రైతులను ఆదుకోవడానికి రైతులకు కావలసిన సౌలభ్యాలు సమకూర్చడానికి ప్రభుత్వం వెనుకబడుతున్నది. వాస్తవానికి ఈ కేసుల విషయంలో ఎన్ని చట్టాలు చేసినప్పటికీ, వాటిని అమలు చేయడానికి , కఠినమైన చర్యలు తీసుకుని, చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందో తెలియడం లేదు.

రైతుకు శాపంగా మారిన ఎరువులు, రసాయనాలు , పెస్టిసైడ్స్ వాడకం విపరీతంగా పెరిగింది. 3, 4 సంవత్సరాల నుంచీ రాష్ట్రంలో ఈ వాడకం పెరిగింది. 1997-98, 98-99 సంవత్సరాలలో రాష్ట్రంలో ప్రధానంగా 3, 4 జిల్లాలలోని రైతులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. **Highest sales of pesticides was noticed in Warangal District.** నిజామాబాద్ , మెదక్, గుంటూరు జిల్లాలలో ఈ విషయాలను గూర్చి గవర్నమెంట్ రికార్డులు చెపుతున్నాయి. ఈ విత్తనాలు, పెస్టిసైడ్స్ వాడకం వల్ల పంట నష్ట పోవడంతో ప్రభుత్వం ఆనాడు రైతాంగాన్ని ఆదుకునేందుకు కొద్దోగొప్పో ప్రయత్నించింది. అయినప్పటికీ, సగటున పెస్టిసైడ్స్‌ను ఎవరైతే అమ్మారో వారి మీద ఎన్ని కేసులు పెట్టారు? ఎంతమంది లైసెన్సులను క్యాన్సిల్ చేశారు? ఎంతమందిని శిక్షించారు? ఎన్ని కేసులను రివైవ్ చేశారు? మంత్రిగారు సమాధానం చెప్పాలి. మనం అనేక సార్లు అనేక విషయాలలో చూస్తున్నాం, ఈ కేసులు పెట్టడం పరిపాటిగా మారింది . ముఖ్యంగా పంటల సీజను రాగానే కలెక్టర్స్ సమావేశం ఏర్పాటు చేయడం ఆ ప్రాంతానికి ఎంత సీడ్ అవసరం అవుతుందన్న విషయాలను చూసుకోవడం జరుగుతుంది. అయినా సమయానికి సీడ్ అందక , బజారులో ఏ సీడ్ దొరికితే దానిని రైతులు కొనుక్కోవలసిన పరిస్థితులు వస్తున్నాయి. దాని వలన రైతులు నష్టపోయి, చివరికి కూలీలుగా మారే దుస్థితి వస్తున్నది. దాని వల్ల రైతులు వ్యవసాయం వృత్తిగా జీవించే వారంతా కనపడకుండా పోతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల రైతులు పండించే పంట 42 శాతం మాత్రమే వుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల ధరలను మార్కెట్ వ్యవస్థను సక్రమంగా ఉంచడానికి, అదుపు చేయడానికి సుమారు రూ. 100 కోట్లతో స్కీములను ప్రవేశపెట్టవలసి వుంది. ఆ స్కీములు కుడా లోపభూయిష్టంగా వున్నాయి. ఉల్లిగడ్డలు, చింతపండు స్టోర్ చేయడంలో అనేక అవకతవకలు ఎదురవుతున్నాయి. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి. రాబోయే రోజులలో ఈ విషయాలను క్రమబద్ధీకరించడం ద్వారా సీజన్ బేస్డ్‌గా యాక్షను ప్లానును తయారు చేసి టేకప్ చేస్తే చింతపండు , టమేటా, ఆలుగడ్డల రేట్లను మార్కెటులో తప్పనిసరిగా నియంత్రించే అవకాశం వుంటుంది. క్రింది స్థాయిలో లోపాలు వుండటం వల్ల ఎక్కడికక్కడ లారీల సరుకు మాయమైపోతున్న దుస్థితి వుంది. కాబట్టి సక్రమమైన పద్ధతిలో రైతుల ఉత్పాదనలను మార్కెట్ రీట్రేడింగ్ స్కీమ్స్‌ను ఇన్‌టెలిజన్స్ విభాగం క్రమబద్ధీకరించినట్లయితే దిగుబడి ఎక్కువగా రావడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా వచ్చే ధాన్యం, మిగతా వస్తువుల గురించి అమ్మకం దారులు ముందుగా అంచనా వేసి ప్రొక్యూర్‌మెంట్ కార్యక్రమాలను సక్రమంగా చేసి, సరైన సమయంలో తగు చర్యలు తీసుకుంటే తప్పనిసరిగా రేట్లను అదుపు చేసి నియంత్రించడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. ఇప్పటివరకు కొనసాగిన పంటల బీమా పథకం మొట్టమొదటగా భారతీయ జనతా పార్టీ కేంద్రంలో పాలనలోకి వచ్చిన తరువాత, శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయ్‌గారి నేతృత్వంతో జాతీయ వ్యవసాయ విధానంగా ప్రవేశపెట్టబడింది. కేవలం అప్పు తీసుకున్న వారికే కాకుండా , తీసుకోని వారికి కూడా కోపరేటివ్ బ్యాంకులు గానీ, కమర్షియల్ బ్యాంకులు గానీ, మరే

బ్యాంకు గానీ రైతులకు అప్పులిచ్చి వారిని ఆదుకునే విధంగా కార్యక్రమాలను ఇంప్లిమెంట్ చేయడం జరుగుతోంది. అనేక పంటలకు ఈ విధానాన్ని విస్తరింపజేసి, జాతీయ పంటల బీమా పథకం అందరు రైతులకూ వర్తించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో దీనిని ఎక్కువగా ప్రచారం చేయడానికి, రైతాంగానికి ఇటువంటి విషయాలలో అవగాహనను కల్పించడానికి, అందరు రైతులనూ ఇందులో ఇన్వాల్వ్‌చేసి, భాగస్వాములుగా చేయడానికి ఈ పథకం అత్యంత ఆవశ్యకం అన్న విషయాన్ని అందరికీ తెలిపేందుకు, దీనిని జన్మభూమి, మహిళా జన్మభూములలో పెట్టవలసి వుంది. అందుమూలంగా రైతులకు ఈ విషయాల పట్ల అవగాహన పెరిగి 70 శాతం వున్న రైతాంగానికి దీని సౌలభ్యాలకు తెలిసేందుకు వీలుంటుంది.

రైతు క్లబ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సదుద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేసినప్పటికీ ఇందులోని సభ్యులైన గ్రామీణులందరికీ ప్రమోషన్ లెవల్‌లో ప్రోత్సాహకాలు, బహుమతులు యిచ్చినట్లయితే విద్యావంతులైన కర్షకులు, యువకులు ఉత్సాహంతో వ్యవసాయం పట్ల సదవగాహనతో దృష్టిని కేంద్రీకరించే అవకాశం వుంటుందని, దానితోబాటు వారు తగు ప్రయోజనం పొందగలరనీ మనవి చేస్తున్నాను.

సా.6.20

పాడి పరిశ్రమ విషయంలో రాష్ట్రం ఎంతో ముందడుగు వేస్తోంది. గ్రామీణులలో ప్రధానంగా సన్న,చిన్నకారు రైతులు బడుగు, బలహీనవర్గాలు ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఆలోచన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీంట్లో కొంత చొరవ చూపించి ఇంకా ఎక్కువ భాగం శ్రద్ధ చూపాల్సిన అవసరం వుంది. వెనుకబడిన ప్రాంతాలలో బడుగుబలహీన వర్గాల ప్రజలు తమ జీవితాలను మల్చుకోవడంలో ప్రధానమైనటువంటి భూమిక ఈ పాడి పరిశ్రమ అనిచెప్పి మీ దృష్టి తీసుకని వస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం స్వయంశక్తి గ్రూపులు , డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా చేరిన వాళ్లకి గ్రాంటు రూపంలో కాని మ్యాచింగ్ గ్రాంటు రూపంలో కాని 10, 15 వేల రూపాయలు చొప్పున ఇస్తున్న దీనికి తప్పనిసరిగా కన్వర్షన్ చేయాలి. రోజు రోజుకు రూపాయి చొప్పున బ్యాంకులలో దాచుకుంటున్నారు, నిజమైన లబ్దిదారులను ఎంపికచేసి నట్లయితే వాళ్లు చేపట్టే కార్యక్రమునికి తప్పనిసరిగా న్యాయం చేసినట్టు అవుతుంది. ఈ కార్యక్రమాన్ని పాడి పరిశ్రమ వాళ్లు తీసుకుంటే బాగుంటుందని నేను సలహా ఇస్తున్నాను. ఆసియాలోనే ఆంధ్ర ప్రదేశ్ పౌల్ట్రీ పరిశ్రమలో మొట్టమొదటి స్థానంలో ఉన్నది. ప్రభుత్వం ఎందుకు దీనిని అభివృద్ధి పథంలో నుంచి అధమ స్థానంలో తొక్కిపడుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. 15,16 సంవత్సరాల నుంచి పౌల్ట్రీఫార్మర్‌గా నాకు ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ప్రమేయం లేకుండా రాష్ట్రం మొత్తం మీద ఆల్టర్‌నేటివ్‌గా వ్యవస్థ నడుపుతున్న ది ఒక పౌల్ట్రీ అని చెప్పకతప్పదు. పౌల్ట్రీ ఫార్మింగ్ ప్రయివేటు యాజమాన్యాలు, సంస్థల యొక్క గుత్తాదిపత్యంలో ఈరోజు నడుస్తున్నాయి. ఎస్ సి కార్పొరేషన్, డి.ఆర్.డి.ఎ. పౌల్ట్రీ పరిశ్రమను స్థాపించి దానిని ముందు తీసుకొనిపోయే ప్రయత్నం చేసి పూర్తిగా విఫలం అయిపోయాయి. ఇవాళ పెద్దు మొత్తం కూడా అమ్ముకొనే దుస్థితి తీసుకొని వచ్చి ప్రభుత్వాన్ని తప్పు పట్టకతప్పలేదు. రాష్ట్రంలో సుమారుగా రెండు లక్షల కుటుంబాలు పౌల్ట్రీ ఫార్మింగ్ మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. సుమారు 36 వేల మంది రైతులు ఈయొక్క అనుబంధ పరిశ్రమ మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. ప్రభుత్వం ఇది పరిశ్రమ లేదా వ్యవసాయం అనే విషయాన్ని ఈ రోజువరకు నిర్ధారణ చేయకపోవడం చాలా పొరపాటు అని తెలియచేస్తున్నాను., మధ్యప్రదేశ్, మహరాష్ట్ర, కర్నాటక, గోవా, ఈ రాష్ట్ర ప్రభుత్వాలు పౌల్ట్రీ పరిశ్రమను వ్యవసాయ అనుబంధ పరిశ్రమ క్రింద ట్రీట్ చేయడంవల్ల రైతుకు కొంత వెసులుబాటు జరిగింది. పౌల్ట్రీ పరిశ్రమ రైతులు 2 1/2 సంవత్సరాల నుంచి ఖచ్చితంగా నష్టాలతో నడుస్తున్నది రైతులు అప్పులు బాధలు,తిప్పలతో ఆత్మహత్య చేసుకొనే స్థితిలోకి వచ్చారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న లోన్‌లు కట్టలేని అటువంటి దుస్థిలో ఉన్నారు. 2 1/2 సంవత్సరాల నుంచి గిట్టుబాటు ధర లేదు. ఫీడ్ కొనుక్కోకుండా విపరీతంగా మార్కెటులో ధర పెరిగింది. ముడిసరుకులు దొరకని దుస్థి ఉన్నది. ఈ యొక్క పరిశ్రమను ఆదుకొనే దానికి తప్పనిసరిగా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మధ్య కాలంలో 4 శాతం సేల్సు ట్యాక్స్‌ని పౌల్ట్రీ పరిశ్రమ మీద ప్రవేశపెట్టడం చాలా ఘోరమైన విషయం దీనికి తప్పనిసరిగా 2 శాతానికి తీసుకురావలసిన అవసరం వున్నది.

మొత్తం వ్యవసాయ ఉత్పత్తులు తౌడు, జొన్నలు, మొక్కజొన్నల మీద ఉన్న 4 శాతం సేల్సు ట్యాక్సన తీసివేయవలసిందిగా కోరుతున్నాను. కమర్షియల్ బేసిస్‌లో పెంచినటువంటి విద్యుచ్ఛక్తి చార్జీలు రమారమీ యూనిట్ 7 రూపాయలు అయితే సాధారణంగా సన్నకారు చిన్న కారు రైతులు చెల్లించవలసిన చార్జీలు 3,500 నుంచి 5 వేల రూపాయల వరకు వచ్చే ప్రమాదం ఉన్నది. తాను తీసుకున్న అప్పుకు వడ్డీ కట్టలేని దుస్థితిలో ఉన్న రైతు ఈ 5 వేల రూపాయలు కరెంటు బిల్లు కట్టే దుస్థి తి నుంచి దూరం చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వ్యవసాయదారులకు శ్లాబ్ రేటు విస్తున్న విధంగానే ఈ పౌల్ట్రీ రైతులకు శ్లాబ్ రేటు ఇచ్చే విధంగా ఆలోచన చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముడిసరుకులు ఎవైల్‌బుల్టీ మార్కెట్‌లో షార్టేజ్ ఉన్నది నాబార్డు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ సిస్టమ్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ముడిసరుకులు ప్రొక్యూర్‌మెంట్ చేయడంలో రైతులకు సహకరించడం కోసం ఎం .ఐ .స్కీమ్ తప్పనిసరిగా ప్రభుత్వం చేపట్టవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో లక్షలాదిమంది మత్స్య కార్మికులు దినదినం తుఫాను ఎప్పుడు వస్తుందో అనేటటువంటి భయంకరమైన పరిస్థితులలో సుదూరమైన వెయ్యి కిలోమీటర్ల ప్రాంతంలో నివశిస్తున్నారు. మత్స్య కార్మికులకు వెసులుబాటుగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టింది తప్పనిసరిగా నేను హర్షిస్తున్నాను. లక్షల సంఖ్యలో కార్మికులు ఉంటే వెసులుబాటు మాత్రం వేలసంఖ్యలో ఉంటుంది. గ్రూపు యాక్సిడెంట్సు స్కీమ్ అందరికి వర్తించేటటుగా తప్పనిసరిగా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 35 వేల రూపాయలు చొప్పున ఇప్పటివరకు ఇస్తున్నారు దానిని 50 వేలకు పెంచడం చాలా సంతోషంగా ఉన్నది. లక్ష రూపాయలు ఎక్కువ మందికి వర్తింపచేసే విధంగా ప్రభుత్వం ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. రిలీఫ్ కాంపెన్‌జేషన్ స్కీమ్ ప్రధానంగా సంవత్సరానికి 6,8 నెలలు పాటు చేపలు పట్టుకొనుటకు సముద్రంలోక వెళ్లి అతను డబ్బు సంపాదిస్తే నెలకు 45 రూపాయలు చొప్పున సేవింగ్స్ చేసుకొని ప్రభుత్వ ఖాతాలో కట్టినట్లయితే ఆధారంలేని వ్యాపారంలేని పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 360 రూపాయలు చొప్పున సహకారం ఇస్తావుంటే మొత్తంగా 1080 రూపాయలు చెల్లిస్తున్నారు. ఈ స్కీమ్ విస్తరించే కార్యక్రమాన్నీ తీసుకురావలసిందిగా కోరుతున్నాను. లక్షలాదిమంది మత్స్య కార్మికులు ఉంటే 2 వేల మందికి మాత్రమే ఇది వర్తింప చేయడం అన్యాయం మళ్లీ పెంచడం కోసం పునరాలోచన చేయమని కోరుతున్నాను. మత్స్య కార్మికులకు హౌసింగ్ ప్రోగ్రాము ఉన్నది. వరదలు ,తుపానులు వచ్చినప్పుడు మత్స్య కార్మికుల ఇళ్లు కొట్టుకుపోవడం మనం చూస్తున్నాము. ఈ మద్య కాలంలో వచ్చిన తుఫానువల్ల వేలాదిమంది మత్స్య కార్మికులు ఇల్లు కోల్పోవడం జరిగింది. ప్రభుత్వ లెక్కల ప్రకారంగా సుమారు 8వేల పై చిల్లర కోల్పోయినారని చెప్పడం జరిగింది.

సా.6.30

ఆవిధంగా ఈ పథకం గురించి వర్క్‌వుట్ చేయాలి. ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీల విషయానికొస్తే రాష్ట్రంలో విచ్చలవిడిగా ఉన్న ఈ సొసైటీల్లో బోగస్ సభ్యత్వం ఎక్కువగా ఉంది. అనేకమంది బోగస్ సభ్యత్వం తీసుకుని ఆధిపత్యం చెలాయిస్తున్నారు. చెరువులలో కూడా కాంట్రాక్ట్ వ్యవస్థ పెట్టి కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడుతున్నారు. వీరిని తొలగించి వీరి ఆధిపత్యానికి తెరదించినట్లయితే కార్మికులకు న్యాయం జరుగుతుంది. పెద్దపెద్ద చెరువుల్లోనే కాకుండా చిన్నచిన్న కుంటల్లో కూడా ఈ బోగస్ సభ్యత్వాన్ని తీసేసి నిజంగా ఏ కార్మికులైతే దీనిపై ఆధారపడి బ్రతుకుతున్నారో వారికి చేయూతనివ్వాలి. భావనంపాడు ఫిషింగ్ హార్బర్‌ను కోటి రూపాయలతో నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించినప్పటికీ సాంకేతికపరమైన కొన్ని కారణాలవల్ల అది సాధ్యపడలేదు. దానిని నిర్మించటానికి ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు చేపట్టి కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించిన డిమాండ్స్‌పై ఈరోజు మాట్లాడాల్సి వచ్చింది. ఇది చాలా ఎలాబొరేట్ సబ్జక్ట్. భారతదేశంలోగాని, ఆంధ్రదేశంలోగాని నూటికి 70% మంది ఈ వ్యవసాయంపైనే ఆధారపడి బ్రతుకుతున్నారు. కరువుకాలంవల్ల కడుపు మాడ్చుకుంటూ అర్థాకలితో అలమటిస్తున్న రంగం ఇది. వ్యవసాయం చేసుకుంటున్నాడంటే సబంధం చూద్దామనే వారు కూడా రాకుండా పోయే పరిస్థితి వచ్చింది.

ఛైర్మన్: బొత్తిగా వారి పరువు తీస్తున్నారు.

శ్రీ ఎన్. నరసింహయ్య: ప్రభుత్వం రైతును అన్నదాతని, దేశానికే వెన్నుముక అని ముద్దుముద్దు పేర్లతో పిలుస్తుంది తప్ప రాయితీలు ఇవ్వటంలేదు. కొన్నికొన్నిసార్లు వీరిగురించి చాలా గొప్పగా చెబుతారు. '' పేరు గొప్ప, ఊరు దిబ్బ '' అన్నట్లుగా ఇది ఉంది. 1996-97లో 136 లక్షల టన్నుల ప్రొడక్షన్ వచ్చింది. 1997-98లో అది 108 లక్షల టన్నులైనది, 1998-99లో 128 లక్షల టన్నులకు వచ్చింది. ఇట్లా పెరుగుతుంటే ఏమనాలో నాకైతే అర్థంకావటంలేదు. 1998-99 రాగానే వీరు మేమెంతో కష్టపడుతున్నామని చెప్పారు. ప్రొద్దున లేచిన దగ్గరనుండి వ్యవసాయం గురించే పరిశోధనలు చేస్తున్నామంటారు. అందుకనే దిగుబడులు ఈరకంగా పెరుగుతున్నాయని చెబుతున్నారు. '' ఎవరు ఏమనకపోతే ఊరంతా దెబ్బలు కొడతారు '' అన్నట్లుగా ఇది ఉంది. 1998-99లో 165 లక్షల టన్నులు నిర్దేశించి కేవలం 128 లక్షల టన్నులు మాత్రమే పండించారు. ఎందుకు తగ్గిందంటే 800 మండలాల్లో కరువు వచ్చిందంటున్నారు. కరువు కాలం మీద ఆధారపడి చెప్పేది అభివృద్ధి రేటు కాదు. నిర్దిష్ట కార్యక్రమాలు తీసుకోనందున, మనకు ఉన్న భూమి ఎంత సేద్యం అవుతుంది, ఏ సోర్సెస్ ద్వారా సేద్యం అవుతుంది, కాన్‌స్టంట్‌గా ఆ భూమిని ఏవిధంగా చేస్తే సేద్యంలో ఉంటుందనే విధంగా ఆలోచనచేయకుండా, తగిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేసినందువల్లే ఈ ఫ్లక్చు యేషన్స్ వస్తున్నాయి. ఇది గమనించాలి. ఇప్పుడు ఇక్కడ ఇచ్చిన లెక్కల ప్రకారం 42% ఇరిగేటెడ్ ల్యాండ్ అవుతుందని, కెనాల్స్‌నుండి నీటిని ఉపయోగించుకుని, మోటార్స్‌తో నీరు పంప్ చేసుకుని కొన్ని లక్షల ఎకరాలు సేద్యంలోకి తీసుకువస్తామని చెప్పారు. గత రెండు, మూడు సంవత్సరాల బడ్జెట్‌లో కూడా ఇదే ఉంది. అదెప్పుడు వస్తుందో, లేదో తెలియదు. అయితే గత సంవత్సరంనుండి దీన్ని బడ్జెట్‌లో పెట్టడం కూడా మానేసారు. మొత్తంగా కార్పొరేట్ వ్యవసాయంలోకి పోతున్నామని చెబుతున్నారు. వ్యవసాయానికి సంబంధించినంతవరకు చిన్న రైతులు మిగలకుండా కార్పొరేట్ సెక్టార్లకే ఈ భూములు కేటాయించే పద్ధతిలో పోతున్నారు. పేదరైతులు మనలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం మనకు 38% ఆదాయం వ్యవసాయరంగం నుండే వస్తున్నది. ఇంత ప్రాముఖ్యత కలిగిన ప్రభుత్వరంగాన్ని సక్రమమైన పద్ధతిలో నడిపిస్తున్నారా? ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా, వ్యవసాయదారునిపై '' సీతకన్ను '' వేస్తున్నారన్నది నిజం. చేస్తున్నామని చెబుతున్నారే తప్ప చేయటంలేదు.

మిత్రులు చెప్పనట్లు గత సంవత్సరం కేంద్రప్రభుత్వం ఇచ్చిన గ్రాంట్స్ మాత్రమే ఖర్చుపెట్టారు. మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇవ్వవలసిన 20% రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టలేదు. అందువల్ల కేంద్రప్రభుత్వం ఈసారి అసలే ఇవ్వలేదు. ఈ విషయం అన్ని వార్తాపత్రికల్లో వచ్చింది. మనం బేస్ అయిన వార్తాపత్రికలో కూడా దీనిపై ఆర్టికల్స్ వచ్చాయి. ఇంత దయనీయమైన పరిస్థితులు ఉండటంవల్లే ఈనాడు వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయింది. సంక్షోభంలో వ్యవసాయరంగం కూరుకుపోయిందంటే మా జనార్థనరెడ్డిగారు కోప్పడతారు. మహబూబ్‌నగర్ జిల్లాలో తిండిలేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మేము గంజి కేంద్రాలు పెట్టి నడిపిస్తున్నామంటే మేము రాజకీయం చేస్తున్నామని అంటారు. అంతదాకా ఎందుకు గుంటూరు జిల్లాలో రైతులు ఢిల్లీ పురవీధుల్లో కిడ్నీలు అమ్ముకుంటున్నారు. దీనినిబట్టి రైతాంగం ఎంత ఇబ్బందిపడుతుందో అర్థంచేసుకోవచ్చు. మనం అభివృద్దే చేస్తున్నాము, ముందుకేపోతున్నాము. అభివృద్ధి ముందుకేపోతుంది. కాని వ్యవసాయరంగంకు సంబంధించినంతవరకు పేదరికంపోవటంలేదు. డాక్యుమెంట్స్‌లో మనం స్పెసిఫిక్‌గా చూపించటం తప్ప ఏమీ రైతులకు ఒరగటంలేదు. రైతులు 50% వ్యవసాయం మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారు. విద్యుత్‌భారం వారిమీద మోపిన తరువాత వారి పరిస్థితి ఏమిటి?

ఇప్పుడు రాయలసీమ, తెలంగాణా రైతాంగం వ్యవసాయం వదిలిపెట్టి వేరే ఏ పని చేసుకోవాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. రోజురోజుకు పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారవుతున్నది.

రైతు పండించిన పంటకు మార్కెట్ లేక, పంటకు గిట్టుబాటుధర అందక వారి పరిస్థితి దయనీయంగా తయారైనది. రైతువద్ద కల్లంలో పంట ఉన్నప్పుడు ధర ఉండదు. ఉదాహరణకు పెసలు రూ.1600 నుండి రూ.1000లకు ధర పడిపోయింది. ఈరకంగా రైతు మోసపోతున్నాడు, నిలువు దోపిడీ చేయబడుతున్నాడు. నిల్వ చేసుకుందామని రైతులు ఎవరైనా ముందుకువస్తే వారికి కూడా గిట్టుబాటు ధర లభించటంలేదు. మిరపకాయలను కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లలో నిల్వచేసినప్పుడు వారికి ఆ నిల్వచేసినదానికి సరిపడా ఛార్జెస్ మాత్రమే వస్తాయి. '' చేస్తే ఆరు అప్పు, చేయకపోతే మూడు అప్పు'' అన్నట్లుగా ఇప్పుడు వారి పరిస్థితి తయారైంది. వాటిని ఎక్కడివక్కడ వదిలిపెట్టే పరిస్థితుల్లో ఇప్పుడు రైతులు ఉన్నారు. గిట్టుబాటు ధర లేదు, పండించిన పంటకు మార్కెట్ లేదు. రైతు ఇంటినుండి బయటకు వెళ్లి మరలా ఇంటికి వచ్చేవరకు అనేక రకాలుగా మోసపోబడుతున్నాడు. వ్యవసాయరంగంలో క్రొత్తక్రొత్త కీటక నాశన మందులు రావటంవల్ల వాటిని కొనుగోలు చేయటానికి బస్సు ఎక్కినదగ్గర నుండి ఇంటికిపోయేవరకు రైతును అందరూ దోపిడీచేస్తున్నారు.

విజన్ 2020 ప్రకారం రాష్ట్రం స్వర్ణాంధ్ర అవుతుందన్నారు. రైతులు స్వర్ణాంధ్రలోకి వెళతారో, కార్యకర్తలు స్వర్ణాంధ్రలోకి వెళతారో తెలియదుకాని మొత్తానికి ఎవరో ఒకరు స్వర్ణాంధ్రలోకి వెళతారు. ప్రాధాన్యతా రంగంగా ఎగుమతికి ఆధారమైన కమర్షియల్ క్రాప్స్ పెంచాలని అందులో చెప్పారు. వరి, ప్రత్తి, పొగాకు, మిర్చి, పౌల్ట్రీ, చెరకు, డెయిరీ, ఉద్యానవనాలకు సంబంధించినవానిని డెవలప్‌చేయాలని అందులో చెప్పారు. ఒక్కసారి మనం ఎంత దయనీయ పరిస్థితుల్లో ఉన్నామో ఆలోచించుకోవాలి. పొగాకు పరిస్థితి మీకు తెలుసు, మిర్చి పరిస్థితి ఇప్పుడే చెప్పాను, కాటన్‌కు కనీస గిట్టుబాటు ధర కూడా లేకుండా ఇష్టంవచ్చినట్లు చేస్తున్నారు. విజన్‌లో పేర్కొన్నది ఒకటి, బయట జరిగేది మరొకటి. రైతు ఎక్కడకు పోతున్నాడో అర్థంకాని పరిస్థితి నెలకొని ఉంది. ప్రత్యామ్నాయ పరిస్థితుల గురించి చెబుతున్నారు. ఏమి చేస్తే ప్రత్యామ్నాయ పంటలు పండించగలమో ఆలోచించాలి.

సా.6.40

షుగర్ గురించి ఉదయమే మాట్లాడాం, చెరకు రైతు పరిస్థితి అధ్వాన్నంగా వుంది . ప్రభుత్వ ఫ్యాక్టరీలు, ప్రైవేటు ఫ్యాక్టరీలు గాని రైతులకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వడం లేదు, రైతును దగా చేస్తున్నారు. వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడితే రైతు ఏమి చేయాలి, దిక్కుతోచని పరిస్థితి వుంది . ఈరోజు విజన్-2020 గురించి చెబుతున్నారు, ఈవిధంగా చెబుతూ ప్రభుత్వ 420 అయిపోతోందా లేక రైతును 420గా చేస్తోందా? చెరకు రైతులు దయనీయమైన పరిస్థితుల్లో వున్నారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నిమ్మకాయల ధర కూడా అదేవిధంగా వుంది, ఒక సిమెంట్ సంచీ నిండా నిమ్మకాయలు తీసుకపోతే అన్‌సీజన్‌లోకూడా రూ.20 లు వస్తున్నాయి. కూలీకి రూ .20 లు ఇవ్వాలి, బస్తాకు ఒక పది రూపాయలు ఇవ్వాలి . చేస్తే ఆరు అప్పులు, చేయకుంటే మూడు అప్పులు అన్నట్లుగా ఉంది పరిస్థితి. బత్తాయిల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది . ఎక్కడ చూసిన రైతు దగాకు గురవుతున్నాడు. రైతుకు ఏవిధంగా చూసినా నష్టం కలిగిస్తున్నారు. శోభనాద్రీశ్వరరావుగారు మంచిగా, ప్రశాంతంగా వింటున్నారు. ఆయన మంత్రి కాకముందు అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఒక మంచి లెక్చర్ ఇచ్చారు, మంచి వ్యాసం వ్రాశారు. అది చూసి నేను చాలా ఇంప్రెస్ అయిపోయాను. రైతు ఏవిధంగా దగాకు గురవుతున్నాడు, ఎందుకు మంచి మార్కెట్ రావడం లేదు మొదలైన విషయాలపై మంచిగా వ్రాశారు, నేను చాలా ఆనందపడ్డాను. కాని ఆయన మంత్రి అయిన తర్వాత, పర్టిక్యులర్‌గా వ్యవసాయ మంత్రి అయిన తర్వాత ఎందుకో వ్యవసాయం మీద కొంత కాంప్రొమైజ్ అయ్యారు. రైతుల గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది . వ్యవసాయానికి సంబంధించి 80 శాతం వరకు చిన్న కమతాలున్నాయి. ఇది పనికి రాదు, చిల్లర చిల్లర వ్యవసాయం

ఏమి చేస్తారు, మొత్తం అంతా కలిపి పెద్దగా చేస్తాం అని చెప్పి 177 ఎకరాలను కలిపి కుప్పంలో ఒక విధానం పెట్టారు. దానికి సుమారుగా రూ. 10కోట్లు ఖర్చు చేస్తే, వచ్చిన రిటర్న్స్ చూస్తే అవి కేవలం రూ.2కోట్లు మాత్రమే . లీజుకు తీసుకున్న రైతు వాడి భూమి ఎక్కడుందో తెలుసుకోలేని పరిస్థితి, డెమార్‌కేట్ చేసుకోవడానికి తల ప్రాణం తోకకు వచ్చే పరిస్థితి వుంది . ఏలక్ష్యాలనైతే నిర్ధేశిస్తున్నామో, వాటిని సాధించడం లేదు. ఈనాడు వున్న పరిస్థితుల్లో అన్ని రకాలుగా రైతులు ఇబ్బంది పడుతున్నాడు. సాంకేతికపరంగా ఇవ్వవలసిన పద్ధతిలో ఇవ్వలేని పరిస్థితి వుంది . అమెరికాలో చేపట్టిన వ్యవసాయ పద్ధతులు బాగున్నాయి, విజయవంతం అయ్యాయని చెబుతున్నారు. అమెరికాలో వ్యవసాయం మీద ఆధారపడిన ప్రజల శాతం ఎంత? భారతదేశంలో వ్యవసాయం మీద ఆధారపడిన ప్రజల శాతం ఎంత? ఇక్కడి పరిస్థితులు ఏమిటి? అక్కడి పరిస్థితులు ఏమిటి? ఒకసారి ఆలోచించండి. రైతులు విత్తనాల విషయంలో కూడా అనేక రకాలుగా దగాకు గురవుతున్నారు. ప్రభుత్వం రైతుకు చేయవలసింది చేయడం లేదు. ఏరకంగా రైతు ముందుకు వచ్చే పరిస్థితి లేదు, ఈ సమస్యలనుంచి బయటపడే పరిస్థితి లేదు. వాతావరణం అనుకూలించక కొన్ని సార్లు అనావృష్టికి, మరికొన్నిసార్లు అతివృష్టికి గురై మ్రగ్గిపోతున్నాడు, బయటకు రాలేక కొట్టుమిట్టాడుతున్నాడు.అసలు ప్రభుత్వం శాస్త్రోక్తంగా ఎంత చేసినా తక్కువే గాని మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఈ వైఫల్యాలను సవరించాలంటే, సాంకేతికంగా గాని, విత్తనాల విషయంలో జరుగుతున్న దగా గాని, ఎరువుల విషయంలో జరుగుతున్న దగా మొదలైన వాటిని అరికట్టి, రైతులకు మద్దతు ధర ఖచ్చితంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలి . ధాన్యానికి మార్కెట్‌లో సరైన రేటు రాకపోతే ప్రభుత్వం దాన్ని కొనడానికి సిద్ధంగా వుండేలా ఎస్యూరెన్స్ ఇవ్వకపోవడం వల్ల రైతు ఇబ్బందులకు గురై నష్టపోతున్నాడు.

ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో కార్పోరేట్ వ్యవసాయ పద్ధతి గురించి ఆలోచిస్తే రైతు ముందుకు రాడు. చిన్న,సన్నకారు రైతుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది . ఒకసారి ఈ వ్యవసాయానికి సంబంధించిన కేటాయింపులు చూస్తే, పోయినసారి రూ.183కోట్లు కేటాయించారు. ఈసారి బడ్జెట్ డాక్యుమెంటులో చూస్తే అది రూ .215కోట్లు వుంది . స్పిల్‌ఓవర్ ఎక్స్‌పెండిచర్ అంతా కూడా ఇందులో వుందనే విషయం వాస్తవం . ఇందులోఇబ్బందేమంటే కేటాయించిన దాంట్లో సిబ్బందికి సంబంధించి సాలరీస్ తప్ప వ్యవసాయానికి ఇతర కేటాయింపులు తగ్గాయి. వ్యవసాయశాఖలో 1/3వంతు పోస్టులు ఖాళీగా వున్నాయి. వ్యవసాయానికి సంబంధించి మండల కేంద్రాల్లో కన్‌సల్టెంట్ కేంద్రాలు పెట్టారు. రైతు తన పైరుకు సంబంధించి తెగులు వచ్చినపుడు, ఏమందు వాడాలి, ఎటువంటి చర్యలు తీసుకోవాలనే విషయాలను తెలుసుకోవడానికి అక్కడ వందరూపాయలో లేకపోతే నిర్ధేశించి ఫీజును చెల్లించి తెలుసుకోవచ్చని చెప్పారు. ఇక్కడ కూడా మేనేజ్‌మెంటు వారు రైతులకు సలహాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు, ఇది చాలా బాధాకరమైన విషయం . ఇకపోతే క్రాప్ ఇన్సూరెన్స్ గురించి చెప్పాలంటే, నిన్న మంత్రిగారు సభలో దీనిగురించి చెప్పడం జరిగింది, ఒక నోట్ కూడా ఇచ్చారు. గతంలో 1998-99లో రూ.24కోట్లు ఖర్చు పెడితే పోయిన సంవత్సరం రూ .9.5కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. క్రాప్ ఇన్సూరెన్స్ కొంతమందికి వచ్చింది, మరికొంత మందికి రాలేదు. పోయినసారి వచ్చిన క్రాప్ సబ్సిడీ ఏమీ ఇవ్వలేదు. క్రాప్ లోను తీసుకోలేదు కాబట్టి ఇన్సూరెన్స్ రాదని చెప్పారు. అది రాలేదు, ఇది రాలేదు, చివరికి రెండింటికీ చెడిన రేవడి లా అయిపోయాడు రైతు. రైతుకు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరుగుతోంది, ఎక్కువ వర్షాలు పడి వరదలు వచ్చిన ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వీటిని అధికమించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి . ఆయిల్ సీడ్స్‌ను ప్రోత్సహించాలని చెప్పి చర్యలు తీసుకుని 1998-99లో రూ .22కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది . ఇపుడు అది బడ్జెట్‌లో రూ. 21కోట్లు అయింది. తెలంగాణాలో ఒక సామెత ఉంది, 'నూరంగా నూరంగా తరిగిపోయిందని' అంటుంటారు. ఆవిధంగా ఉంది పరిస్థితి. ఈ ఆయిల్‌సీడ్ ఫార్మింగ్ వల్ల నష్టం వచ్చిందో, లాభం వచ్చిందో ప్రభుత్వం వారే సెలవు ఇవ్వాలి . విత్తనాలకు సంబంధించి పోయిన సారి 1.62లక్షల క్వింటాళ్ల పైన ఉత్పత్తి చేసి సీడ్స్ ఇస్తామని చెప్పడం జరిగింది . ఈసంవత్సరం అది 25వేల క్వింటాళ్లకు తగ్గిపోయింది. సీడ్ విలేజ్ ప్రోగ్రాం క్రింద భర్తీ అయిపోతుందని చెప్పడానికి బాగానే వుంటుంది, కార్యక్రమానికి వచ్చేసరికి అనుకున్నంతవ ఇంటెన్సివ్‌గా ముందుకు పోవడం లేదు. ఈరోజు ఉన్న పరిస్థితిని ఒకసారి గమనించవలసిన అవసరం వుంది . ఇంటెన్సివ్ కాటన్ ప్రోగ్రాము కింద 6800 క్వింటాళ్ల సీడ్‌ను ఉత్పత్తి చేసి సరఫరా చేయాలని

ఉద్దేశిస్తే, ఒక కిలో సీడు కూడా ఇప్పటివరకు తీయలేదు. గత సంవత్సరం దీనికి రూ.285లక్షలు కేటాయిస్తే, ఈ సంవత్సరం అది ఇంకా తగ్గించబడింది . పబ్లిసిటీకి మాత్రం తక్కువేమీ లేదు, పోయిన సంవత్సరం కేటాయించింది రూ.97లక్షలు, ఈ సంవత్సరానికి వచ్చే సరికి అది రూ.3కోట్లు చేశారు. ఎక్సిటెన్సివ్ ఫార్మర్స్ ప్రోగ్రాముకు 19989-99 లో రూ.14కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం సగానికి సగం తగ్గిపోయింది . రైతులను ఎడ్యుకేట్ చేశాం, ముందుకు వెళుతున్నాడు కాబట్టి అవసరం లేదునుకున్నారో ఏమో అర్థం కావడం లేదు.ఈరోజు రైతు ఎక్కడ చూసినా దగాకు గురవుతున్నాడు. మార్కెట్‌కు వస్తే సరైన ధరలు లభించడం లేదు, మధ్య దళారీలు వచ్చి దగా చేస్తున్నారు. హైదరాబాదులో రైతు బజారులో కూడా అదేవిధంగా జరుగుతోంది, రెండు, మూడు సార్లు నేను పర్సనల్‌గా వెళ్లి చూశాను. కావున వున్నటువంటి లొసుగులను అరికడితే కొంత ఉపయోగం జరుగుతుంది, ఆవిధంగా చేస్తే రైతుకు కొంత ఎంకరేజ్‌మెంట్ వస్తుందని మనవి చేస్తున్నాను.
సా.6.50

అధ్యక్షా, కోపరేటివ్ సెక్టార్‌కు సబందించి 1964లో చట్టం తెచ్చాము. దీనికి సంబందించి 500 వాటాధనం ఉంది. దానిని వెయ్యికి పెంచాము. ఎక్కడా రాజకీయాలు వద్దు వద్దు అంటారు. దీని మెంబర్సు ఒకకోటి ముప్పైఐదులక్షల మంది ఉన్నారు. అప్పు తీసుకున్నవారు ముప్పై లక్షల మంది మాత్రమే. మిగిలిన వారంతా స్లీపింగ్ మెంబర్స్. ఎన్నికల రోజు వచ్చి ఎవరు ఖర్చు పెడితే వాడిని గెలిపించి పోతారు. సహకార రంగానికి ఈ రకమైన చీడ పట్టింది. అనేక రంగాలకు ఈ రకమైన చీడ పట్టింది. అనేక రకాల అవినీతికి గురౌతుంది. అందుకని సహకార రంగాన్ని ఎంతో కొంత రెక్టిఫై చేసి రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలి. రాజకీయాలకు దూరం అంటున్నాము, కాని రోజురోజుకు మరింత దగ్గర అవుతుంది. దీనిని ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ మధ్య ఒక క్వశ్చనీర్ ఇచ్చి పాత మెంబర్స్, కొత్త మెంబర్స్, ప్రజాప్రతినిధులు అందరం ఏ రకంగా చేస్తే ముందుకు పోతామో చెప్పమన్నారు. అనేక రకాల సూచనలు ఇచ్చారు. వాటిని పాటిస్తే కొంత మెరుగౌతుంది. సహకార రంగం డెవలప్ కావాలంటే ప్రభుత్వ రంగం, ప్రయివేటు రంగం చేయలేని పనులు, సహకార రంగంలో చేయాలని స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అనుకున్నాము. అందుకోసం ప్రభుత్వం తన వంతు కర్తవ్యంగా తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా లేక ఈ విధంగా నష్టపోతుందనేది వాస్తవము.

పశుసంవర్థక శాఖః దీనికి సంబందించి మనుష్యులకు ఏ రకంగా ఇబ్బంది ఉందో, పశువులకు నోరులేనివి వాటి వైద్యం కోసం సరైన చర్యలు తీసుకోవాలి. హైదరాబాదులో బొచ్చుకుక్కలకున్న వైద్యం గ్రామీణ స్థాయిలో ఉన్న పశువులకు లేదు. గ్రామాలలో ఏ రకమైన జబ్బుకైనా వాక్సిన్ మా దగ్గర లేదని అంటారు. మంత్రిగారూ కోప్పడకండి. అందుకని సీజనల్‌గా వచ్చే పశువుల జబ్బుల కోసం సీజన్‌లో మందులు ఉంచుకోకపోవడం వల్ల నష్టం జరుగుతుంది. పోయిన సంవత్సరం రు.114లక్షలు కేటాయించారు. ఈ సంవత్సరం రు.29లక్షలకు కుదించబడింది. మందుల ధర రోజురోజుకు పెరిగిపోతుంది. అందుకని బడ్జెట్‌లో దీని మీద శీతకన్ను పెట్టారు. గొర్రెలకు సంబంధించిన 200 స్పెషల్ సెంటర్సు ఉన్నాయి. వాటిని కూడా అబాలిష్ చేసే పుణ్యాం కట్టుకుంది. ఈ రకంగా పశువైద్యం కూడా అనేక రకాల ఇబ్బందులకు గురౌతుంది. ఇంతకుముందు ఈ సెంట్రలైజ్డ్ సెమన్ సెంటర్స్‌కు సంబంధించి 98-99లో రు.125కోట్లు ఖర్చు చేస్తే, ఈ సంవత్సరం రు.42కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపులను బట్టి పశు సంవర్థక శాఖ ఏమౌతుందో అర్థం అవుతుంది.

సివిల్ సప్లయిస్‌కి సంబందించి కూపన్స్ ప్రవేశ పెడుతున్నట్టుగా పేపర్‌లో ప్రకటించారు. ఈ కార్డు సిస్టమ్ వల్ల పేదవాడు లాభపడుతున్నాడు. వైట్ కార్డ్ హోల్డర్ రైట్‌ఫుల్‌గా అంతో, ఇంతో పేదరికంలో ఉన్నానని, అంతో ఇంతో ప్రభుత్వ సహాయం తీసుకుంటున్నానని అనుకుంటాడు. ఈ కూపన్సులో ఎంత దగా జరగాలో రేషన్ దగ్గర అంత దగా జరుగుతుంది. కూపన్స్ అన్నీ ఒక్కడే కలెక్ట్ చేసుకొని వీరికి అన్యాయం జరిగే అవకాశం ఉంది. మంత్రిగారు కోప్పడకుండా ఉంటే చెబుతాను. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ స్కీమ్‌లో ఒప్పుకున్న ప్రకారం రేషన్ మీద ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలి. కార్డులు పోతే ఏదో రకంగా కొత్త

కార్డులు రైట్‌ఫుల్‌గా క్లెయిమ్ చేస్తున్నాడు. ఈ కూపన్సు ఊడపీకేస్తే రేపు వరల్డ్ బ్యాంక్ చెప్పే పద్ధతిలో అది కూడా దూరం చేసే పరిస్థితి ఉంది. కనీస సహాయం అందాలంటే కార్డు సిస్టమ్ కొనసాగించాలి. సివిల్ సప్లయిస్‌కి సంబంధించి, కరువులో అంతో ఇంతో ఇస్తామని నిన్ననే చెప్పారు. మంత్రిగారు దానిని ఒకసారి రీకలెక్ట్ చేసుకోవాలి. సివిల్ సప్లయిస్‌కి కరువులో ఇవ్వవలసిన బియ్యం చౌటుప్పల్‌లో దానిని 50-50కేజీలు చేసి ఆఖరికి మన ఎఫ్‌సిఐలో అమ్మితే, దాని గురించి పేపర్లో కూడా వచ్చింది ఆ రకంగా జరగడానికి కారణం ఏమిటని ఆలోచించాలి. బ్రిటిష్‌వాడు తయారుచేసిన నార్మ్స్ ప్రకారం డ్రౌట్‌ను ఫిక్సప్ చేస్తున్నాము. ఈ రోజు ఉన్న పరిస్థితులలో 50శాతం పంట పెట్టుబడి క్రింద రైతుకు పోతుంది. నీకు రెండు క్వింటాల్‌పత్తి వస్తుంది కదా, పంట పోలేదనే చెప్పే పరిస్థితి ఉంది. లేకపోతే 10,15 బస్తాల ధాన్యం వస్తుంది, పంట పోలేదనే పరిస్థితి ఉంది. దీనిని మార్చడం కోసం ఇమ్మీడియట్‌గా రికమెండ్ చేయాలని కోరుతున్నాను. ఈ పద్ధతి సరైంది కాదు కాబట్టి దీనిని ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఫిషింగ్‌కు సంబంధించి అన్ని రకాలుగా మధ్య దళారుల దోపిడీకి గురౌతున్నారు. సొసైటీస్ ఉన్నాయి. అవి అలైడ్ పర్సన్స్, తెలివిగల వాడి చేతిలో ఉన్నాయి. పేదవాడి విషయంలో సభ్యత్వం ఉన్నా లేనట్టుగా తయారౌతుంది. వారికి వచ్చే రాయితీలు అందడం లేదు. బోగస్ సంఘాలున్నాయి . వాటిలో జెనియన్ సభ్యులను చేర్చుకోవడం లేదు. కార్మికులకు సంబంధించి భద్రతా విషయాలు మెరుగుపరచాలని అనేకసార్లు ప్రభుత్వానికి తెలియచేశాం కాని వాటి వైపు చూసినట్టు లేదు. మిత్రులు చెప్పారు. వారు వర్షం నీళ్లలో, సముద్రంలో , చెరువులలో అన్ని రకాలుగా మునిగిపోతున్న పరిస్థితి. అందుకోసం కనీసం హౌసింగ్ ప్రోగ్రామ్, ఓల్డేజ్ పెన్షన్‌లు, ఇతర రాయితీలు ఇవ్వడానికి ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక అడవుల విషయానికివస్తే అడవులలో ముఖ్యమైంది స్మగ్లింగ్. అడవులను మేకలు తింటున్నాయని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. మేకలు తినడం లేదు. రెండు కాళ్ల మేకలు తింటున్నాయి. కోట్లాది రూపాయలు కలప స్మగ్లింగ్ చేస్తున్నారు. దీనిని అరికట్టగలగాలి. ప్లాంటేషన్ విషయంలో ప్రోత్సాహించాలి. బంజరు భూములకు సంబందించి తొలగించకుండా, వారికి రాయితీలు ఇచ్చి ప్లాంటేషన్ చేయించి ముందుకు తీసుకువెళ్లే పద్ధతిలో ఉంటేనే ఉపయోగం జరుగుతుంది. విలేజ్ ఫారెస్ట్ వర్కర్స్‌ను కొంతమందిని తొలగించారు. ముఖ్యమంత్రిగారు వారందరిని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఆ విధంగా వారిని కొనసాగించాలి. ఫారెస్టు యెడల చిత్తశుద్ధితో చేయాలనుకుంటే దానిలో ఉన్న ముడి పదార్థాలను ఆ కాపరికే రైట్‌ఫుల్‌గా ఉండేవిధంగా గిరిజనులకు మాత్రమే అప్పచెప్పి, రక్షణకు కావలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటే ఉపయోగం జరుగుతుంది తప్ప మరొక మార్గం లేదు.

ఇక పౌల్ట్రీ గురించి ఇప్పుడే చెప్పారు. వ్యవసాయం మీద ఎంత నిర్లక్ష్యం ఉందో పౌల్ట్రీ కూడా అంతే నిర్లక్షానికి గురి అవుతుంది. ఎందుకంటే, ఎవడో వాడు పరిశ్రమ పెట్టుకున్నాడు, వాడి తంటాలు వాడే పడతాడు. దీనికి ప్రభుత్వ బాధ్యత లేదా? ప్రభుత్వం, వారి కోసం ఏ రకమైన వెసులుబాటు ఇచ్చింది?

రా.7.00

ఏరకంగానూ, ఇవ్వలేదు . కాని, ఆంధ్రదేశం అన్నిటిలో ముందున్నది . పౌల్ట్రిలో కుడా ముందు వుంది . ఏషియాలో ప్రథమ స్థానంలో వుందని చెప్పడానికి పనికి వస్తుంది . ఇవాళ బివి . రాజుగారు ఎక్కడో వుండి పౌల్ట్రి పరిశ్రమకు గురు పితామహులు గా వున్నారు . అన్నిరకాలుగ ప్రభుత్వం దీనిపై సీతకన్ను వేసింది . ఏరకంగానూ రైతులకు

సహాయం అందించడం లేదు. రైతులకు ఆదుకోవలసిన అవసరం వుంది. పాడిపరిశ్రమ కూడా వ్యవసాయంలో భాగమే. పాడిపరిశ్రమ అంటే అందరికి తెలుసు. నీరు ఏమో 14 రూపాయలకు సీసా అమ్ముతున్నారు. పాలు ఏమో అంతకంటె తక్కువకు అమ్ముతున్నారు. పాల ఉత్పత్తి చేసేవారికి ఇంకా ప్రోత్సాహకాలు ఇచ్చి వారు నిలబడే ఆలోచన ప్రభుత్వానికి లేదు. బ్యాంకర్సు విషయం కూడా చెప్పాలి -- చెప్పులు అరిగేటట్లు తిరిగినా అప్పు తేలేని పరిస్థితి వుంది. వారు నిలబడడానికి ఇంకా ఎక్కువ చర్యలు తీసుకోవాలి ఎపి. డెయిరి గాని, ఇంకెవరు అయినా ఇప్పుడున్న జనాభాకు సరిపోయే పౌష్టికాహారం ప్రొడక్షన్ లేదు. దీనిని అభివృద్ధిచేయడానికి అందరు కృషిచేయాలని ఈసందర్భంగా మనవిచేస్తున్నాను. హైదరాబాదుకు సంబంధించి, ఇక్కడ దీనిపై ఎక్కువ మంది బ్రతుకుతున్నారు. హైదరాబాదు పోయి ఇది సైబరాబాదు అవుతోంది. బర్రెలను బయటకి గెంటేస్తున్నారు. కాని, అందుకు తీసుకున్న చర్యలు ఏమిటి? మీరు ఏమైనా బర్రెలు వున్న వారికి వెసులుబాటు కల్పించారా? రాజధాని నగరం అందంగా వుండాలని అందరం ఒప్పుకుంటాం. కాని, వారు బ్రతకడానికి ఏమైనా ఏర్పాటుచేశామా? క్లింటన్‌గారు వచ్చినప్పుడు బిక్షగాళ్లను ఎత్తివేసినట్లు ఇక్కడ వున్న బర్రెలను కనిపించకూడదు అంటె, వారికి వున్న కనీస హక్కులను కాలరాయడం తప్ప మరొకటి కాదు. ఇది కూడా ప్రభుత్వం గమనించాలి. ఓవర్‌ఆల్‌గా తమకు విజ్ఞప్తిచేస్తున్నాను. ఎన్ని చేసినాసరె, ఈ డిమాండ్సును అన్నింటిని ఒకసారి పరిశీలిస్తే ఉపయోగం వుంటుంది. మార్కెట్‌లో వ్యవసాయదారునికి మద్దతుధర కొనసాగిరిచాలి. చెరుకు రైతులకు బకాయిలు చెల్లించాలి. ఇన్స్యూరెన్సు బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయాన్ని ప్రైవేటుపరం చేస్తే రైతాంగం ఎదురు తప్పకుండా తిరుగుతుంది. ఆ రకంగా కాకుండా చూడాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవాలంటె, అన్ని రకాలుసగా ఆలోచించాలి. అన్ని ఇబ్బంధులను ఆలోచించి మధ్యదళారీలకు గురి కాకుండా చూడాలి. కల్తీవిత్తనాలు, కల్తీ ఎరువుల వల్ల నష్టపోయి, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని అందరు విశ్లేషించి చెప్పిన మాటను గమనించాలి అని వ్యవసాయశాఖమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ పరిస్థితులు అర్థం అయ్యాయి కాని, అక్కడ ఒక విజన్ వుంది. దాని వల్ల కొంత వెనుకాముందు అవుతున్నారు. కలో, గంజో తాగి ఆంధ్ర దేశంలో బ్రతికే రైతులను బ్రతుకనీయండి? ఎక్కడనుండో వచ్చేవారికి గుత్తాధిపత్యం ఇవ్వకుండా ప్రయత్నం చేయాలని మీద్వారా కోరుకుంటూ, అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి :- ప్రైమరి సెక్టారులో వున్న డిమాండ్సు మీద జరుగుతున్న చర్చలో నేను ఎక్కువగా ఎగ్రికల్చరు, డెయిరి మీదనే నా చర్చను కన్‌ఫైనవ్ చేసుకుంటాను. చాలా దురదృష్టం – ఈనాడు వ్యవసాయ రంగంగాని, ప్రైమరి సెక్టారుగాని, 2 95 పర్సెంటు నెగెటివ్ గ్రోత్‌రేటు లో వుండగా మనం చర్చ చేసుకుంటున్నాము. ఇంత దారుణమైన పరిస్థితి వుంది. ఈనాడు ప్రైమరి సెక్టారు, సెకండరి సెక్టారు, సర్విసు సెక్టారు అని మూడు వున్నాయి. వాటిలో వున్న గ్రాసు డొమెస్టిక్ ప్రొడక్షన్‌కు ఈ ప్రైమరి సెక్టారుకు ఎంత కంట్రిబ్యూట్ చేస్తూవున్నాం అంటె, దాదాపుగా చాలాకాలంనుంచి కూడా తరిగిపోతూ 28 శాతానికి ఈ సంవత్సరానికి వచ్చింది అధ్యక్షా. మిగతా సెక్టార్సులో గ్రోత్‌రేటు, వ్యవసాయరంగంలో పర్‌ఫార్మెన్సు చూస్తే, చాలా భయంకరంగా వుంది. గ్రాస్ నేషనల్ ప్రొడక్టుల్లో కూడా వ్యవసాయ రంగం యొక్క కంట్రిబ్యూషన్ 26 శాతంగా వున్నది ఈనాడు గ్రాసు స్టేటు ప్రొడక్టుకు 28 శాతం కంట్రిబ్యూట్ చేస్తున్నటువంటి ఈ వ్యవసాయరంగానికి ఈనాడు బడ్జెట్ కేటాయింపుల్లో దాదాపుగా ప్లాన్డు నాన్ ప్లాన్డు లో 32 వేలు పైచిలుకు కోట్లరూపాయలు కేటాయింపులు జరిగాయి. దాంట్లో వాస్తవంగా దాదాపుగా 65 శాతానికి పైగా వున్న ఈ వ్యవసాయరంగాన్ని ఆధారంగా చేసుకుని బత్రుకుతెరువు సాగిస్తున్న ప్రజానీకం కోసం ఈ వ్యవసాయ రంగం కోసం కేటాయించిది ఎంత అంటె, -- దురదృష్టకం -- కేంద్రంలో బడ్జెట్ కేటాయింపుల్లో మొత్తంలో 0.8 పర్సెంటు మాత్రమే వుంటె, మన స్టేట్‌లో 3,200 కోట్లు రూపాయలు ఎస్టిమేటు వేసుకుంటె, వ్యవసాయరంగానికి ఇచ్చింది 215 కోట్లు మాత్రమే అని చెప్పి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మీ అందరికి తెలుసు -- మన చరిత్ర చూస్తే, అసలు వ్యవసాయం అంటె ఏమిటో, పంటలు ఏరకంగా వేయాలో, ఏ రకంగా విత్తనాలు

వేయాలో, దాని మీద బ్రతుకుతెరువు సాగించాలని ప్రపంచానికి మనం చాలా నిరూపించాము . మీఅందరికి తెలుసు . గ్రీకు వారు వస్తే – 3వ సెంచురి, బిసి –– 5వ సెంచురి బిసిలో , వారు చెరుకు తోటలను చూసి చెట్లమీద తేనె పండిస్తున్నారని అనుకున్న పరిస్థితుల్లో ఆనాడు వుండె . పూర్తిగా వ్యవసాయం మీద బ్రతుకుతెరువు సాగిస్తున్న భారతదేశ ఆర్థిక పరిస్థితుల్లో దీనిని నేషనల్ లెవెల్‌లోగాని, స్టేట్ లెవెల్‌లో గాని ఈ రంగాన్ని పూర్తిగా నెగ్లెక్టు చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది . స్వాతంత్ర్యం వచ్చినపటి నుండి, కేవలం వ్యవసాయం – రైతు అనేది పార్టీ చిహ్నాలకు పరిమితం అయ్యాయి . కాడెద్దులు, కాడిపట్టిన రైతు, సుత్తికొడవలి వంటి చిహ్నాలను అయితే వాడుకున్నారు తప్ప, వ్యవసాయ రంగాన్ని బాగుపర్చడానికి ఎవరు కూడా కృషిచియలేదు . చాలా నష్టపరిచింది . దివాళా తీసే పరిస్థితి వచ్చింది . 1994 వరల్డు ట్రేడ్ ఆర్గనైజేషన్ తో కుదుర్చుకున్న, ఒప్పందాలే కారణమని ఈసందర్భంగా మనవిచేస్తున్నాను . ఈనాడు పెట్టుబడుల విషయం చూస్తే, 1980 నుంచి 1991 వరకు – ప్రతిసంవత్సరం తరిగిపోతూవుంది . ప్రైవేటు పెట్టుబడులు, ప్రభుత్వ పెట్టుబడులు పూర్తిగా దిగజారిపోయే పరిస్థితులు వచ్చాయి . శ్రీ జి . చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు – వ్యవసాయరంగం, రైతుయొక్క భవిష్యత్తు భారతిదేశంలో ఉన్నటువంటి యూనియన్ గవర్నమెంటు యొక్క ఎగ్జి ం పాలసి మీద ఆధరపడి వుంది . ఎక్సుపోర్టు, ఇంపోర్టు పాలసి తో రైతు బ్రతికి బట్ట కడతాడా లేడా? లేకపోతే రైతు ఆత్మహత్య చేసుకుని చస్తాడా అనేది డిసైడ్ చేసేది ఎగ్జిం పాలసి . వ్యవసాయ రంగానికి మనం ఎంతో బడ్జెట్‌ను కేటాయించుకొంటున్నాము . రైతు సంక్షే మం కోసం ఎన్నో ఎన్నో పాలసీలను చేస్తున్నాము కాని, వాస్తవంగా రైతు నడ్డి విరిచేది, రైతును పూర్తిగా సపోర్టు చేసేది పైకి తీసుకువచ్చేది కూడా నేషనల్‌లెవెల్‌లో వున్న పాలసి మాత్రమే . ఇది నేషనల్ ఎజెండా తప్ప రాష్ట్రం ఈ స్టేజిలో డిస్కస్ చేసే పరిస్థితిలో లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . నిన్న,మొన్న పేపర్లో చూశాము . టీ ఇండస్ట్రీ మీద బ్రతుకుతున్న రాష్ట్రాల్లో, పూర్వం వున్నట్లుగా పరిస్థితి లేదు .

రా.7.10

ఈనాడు దిగజారిపోయి చివరికి 5 రూపాయలకు కిలో టీని అమ్మేపరిస్థితి వచ్చింది . అస్సాంలో వున్న రైతులను ఎజిటేట్ అయి మూమెంటుగా తయారవుతున్నది . కొన్ని వేల టన్నుల టీపొడరును తీసుకుపోయి, ప్రొటెస్టు చేస్తూ, బ్రహ్మపుత్రానదిలో డంప్ చేశారు . అదేరకంగా రైసు వుంది . రైసు అత్యంత ప్రధానమైన పంట, ఈ రాష్ట్రంలో ఈ దేశంలో వుంది . రైసుకు పట్టి పీడిస్తున్న సమస్య మీకు తెలుసు . మనం కనుక అప్రమత్తంగా లేకపోతే, మనం పండించే పంట అంతా వృధా అవుతుంది . చైనావారు ఫుల్‌గా సబ్సిడైజ్డ్ రేట్లకు ఇన్‌పుట్స్ ఇస్తున్నారు . పంట కూడా మనకంటె 5 – 6 రెట్లు ఎక్కువగా పండించే పరిస్థితులు వున్నాయి . ఎగ్జింపాలసిలో అప్రమత్తంగా లేకపోతే, ఖచ్చితంగా వారు తక్కువ రేటుతో, తక్కువ ఇన్‌పుట్స్ రేట్సుతో పండించే పంటను మన దేశంలో డంపింగ్ చేయడం జరుగుతుంది . డంపింగు డ్యూటీస్‌ను మనం విధించకపోతే కష్టం . నిన్న మనం పొగాకు కు క్రాప్ హాలిడేగా డిక్లేర్‌చేశాము . ఎగ్జిం పాలసి దారుణమైన కొన్ని నిర్ణయాలు తీసుకుంటె మాత్రం మనం ఖచ్చితంగా దెబ్బతినే పరిస్థితి వుంది . ఖచ్చితంగా మన పంటలను కొనేవారు ఎవరుకూడా వుండరు . దీంట్లో అప్రమత్తంగా వుండాలి . ఇటువంటి పరిస్థితిలో కుడా ధాన్యాలు, కాటన్, ఏ రకమైన పంటను కూడా మీరు వేసుకోవడానికి వీలు లేదు అంటున్నారు . అన్ని రికాలైన చర్యలు తీసుకోకపోతే, కంట్రోల్సు విధించకపోతే, కోటాలను రెస్ట్రిక్టు చేయకపోతే మాత్రం మన రైతాంగం దెబ్బతినే పరిస్థితి వుంది . అది ఈనాడు మనలను పట్టి పీడిస్తున్న సమస్య . మొన్ననే చక్కెర ఇంపోర్టు చేశారు . రైసు ఇంపోర్టుచేశారు . అదేరకంగా కాటన్ ఈనాడు వాస్తవం గా రైతు దగ్గర ఎవరు కొనకుండా వుంది . రైతు దెబ్బతినానికి కారణం ఇదే . కాటన్ కొనేవారు రాకుండా వుండే పరిస్థితి వచ్చింది . పాలిస్టర్ వస్త్రాలను తయారుచేసి వాటిని ధరించడానికి ప్రిఫరెన్సు ఇస్తున్నాము . వాస్తవంగా ఇటువంటి ప్రొడక్ట్సును

ఇంతకు ముందు బ్రిటిష్ కాలంలో చూశాము -- ఎన్నో ప్రొడక్ట్స్ వచ్చాయి. మనదేశానికి తెచ్చి మన దేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టుకుపోయారు. ఆనాడు సుగంధద్రవ్యాలు, లవంగాలు, ఏలకులు ఎక్సుపోర్టుచేసుకుని, తీసుకుపోవడం జరిగింది. కాని, స్వాతంత్ర్య పోరాటంలో ఆనాడు మనకాళ్లమీద మనం నిలబడాలని, సెల్ఫ్ రిలయెన్సును సాధించడానికి మహాత్మాగాంధిగారు ఆనాడు స్వదేశీ ఉధ్యమాన్ని నడిపారు. ఆరకంగా ఫారెన్ గూడ్స్ ఏవి అయితే వున్నాయో వాటిని ఆనాడు కాల్చివేయడం జరిగింది. తిరిగి ఆ స్వదేశీ ఉద్యమం వచ్చే పరిస్థితి వుంది. అది గమనించాలని మనవిచేస్తున్నాను. కాటన్ విషయంలో గాని, ఆయా పంటల విషయంలో ఇంపోర్టు పాలసి విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే యూనియన్ గవర్నమెంటు చర్యలు తీసుకోకపోతే మాత్రం ధారుణంగా మనం దెబ్బ తీసే పరిస్థితులు వున్నాయి. ఇంకొక విషయం ఏమిటంటె, ఈనాడు 65 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. ప్రైమరి, సెకండరి , సర్వీసు సెక్టార్లకు, డివైడ్ చేసి, తలసరి ఆదాయం ఎంతయని నిర్ణయం తీసుకున్నాము. ఆ లెక్కలు చేసేటప్పుడు అట్లాకాకుండా, పర్‌క్యాపిటా ఇన్‌కం రూరల్ ఏరియాలో ఎంత? అర్బన్ ఏరియాలో ఎంత అని చూసినప్పుడు వాస్తవంగా రూరల్ ఏరియాలో బ్రతికుతెరువు సాగిస్తున్నటువంటి వారియొక్క దుర్భర పరిస్థితులు గమనించాలి. వారు వెనుకబడి పోయారు. ముఖ్యంగా మనం అనుకుంటున్నాం – 9 వేల పైచిలుకు ఇన్‌కం వుంటుంది అనుకున్నాం. రూరల్ ఏరియాలో ఈనాడు 3 వేలు కూడా తలసరి ఆదాయం సంవత్సరానికి లేదు. అండర్ ఎంప్లాయిమెంటు, అన్‌ఎంప్లాయిమెంటు పట్టి పీడిస్తున్న సమస్య ఈనాడు రూరల్ ఏరియాలో వుంది. కాబట్టి, ఎక్కువ మంది పొలాలు సాగుచేసుకుని బ్రతికే పరిస్థితి వుంది., ముఖ్యంగా వ్యవసాయ రంగం మీదనే మనం అంతాకూడా బ్రతుకుతెరువును సాగిస్తున్నాము. ఈనాడు ప్రతివారు కూడా గ్రామాలకు పోయి తమ బ్రతుకుదెరువును సాగించడం జరుగుతూ వుంది. ఫుడ్ గ్రేన్సు విషయం చూస్తే ధారుణమైన పరిస్థితులున్నాయి . ఇక్కడ ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 1995లో ప్లానింగు కమీషన్ ఆఫ్ ఇండియా ఒక ఫైండింగును ఇచ్చింది. In the year 1995, in a severe indictment of the Government's Economic policy, the Planning Commission of India revealed that poverty levels in the country had not declined significantly and the jobs were not created at the expected rates. It suggested that if all Indians had to remain on the same globe the Government would have to get serious about the anti poverty programmes and the special rural works programmes. ఇది వారు ఇచ్చిన ఫైండింగ్సు. వాస్తవంగా 1951తో పోల్చినప్పుడు పర్‌క్యాపిటా అవెలిబిలిటి ఆఫ్ ఫుడ్‌గ్రేన్సు తగ్గిపోయాయి. ఈనాడు 474 గ్రాములు ఫుడ్ గ్రేన్సు తలసరిగా మనకు లభ్యమవుతున్నాయి. ఈనాడు ఇంకా ఎక్కువగా వున్నాయి. 1951లో 61 గ్రాములు పల్సెస్ పర్‌హెడ్ పర్‌డే వుంటె, ఈనాడు అది 38 గ్రాములకు దిగిపోయింది. అంటే, ఎక్కడికి పోతున్నాము. ఫుడ్ గ్రేన్సు అవెలిబిలిటి వస్తుందా లేదా? మనకు ఎన్ని కాలరీస్ అందుతున్నాయి – అని చూస్తే కేవలం 40 శాతం మాత్రమే రూరల్ ఏరియాస్‌లో వున్న వారికి అందుతుంది.

రా.7.20

అంటే ఇంత దారుణమైన పరిస్థితి ఇది. వాస్తవం కూడా ఇది. ఈ నాడు ప్రభుత్వం అగ్రికల్చర్ సెక్టార్‌ని బాగుపరచాలి. ఈ అగ్రికల్చర్ సెక్టార్ పాడైపోతే వాస్తవంగా ఇంకో విప్లవం రాక తప్పదు. ఖచ్చితంగా ఇంకొక స్వదేశీ మూవ్‌మెంట్ రాక తప్పదు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తే మాత్రం తప్పని సరిగా మనం అంతా నష్టపోతాము. మన దేశం ఖచ్చితంగా ఇంకొకరికి తిరిగి బానిస

అయ్యే పరస్థితులు ఉన్నాయి. విదేశీ పాలసీస్ అయితేనేమి, గాట్ ఒప్పందం అయితేనేమి సీడ్స్ మనం తెచ్చుకునే విధానంలో అయితే చాలా పొరపాట్లు చేస్తున్నాము. రైతును రక్షించడానికి సబ్సిడీ ఇవ్వక పోతే దారుణంగా దెబ్బ తినే పరిస్థితి ఉంది. వాస్తవంగా ఇంకొక విషయం మీ దృష్టికి తీసుకు రావాలి. అదేమంటే ముఖ్యంగా రైతులకు అప్పులు కావాలి. పెట్టుబడులు కావాలంటే రైతు అప్పు చేయాలి. రైతు అప్పు చేయాలంటే కమర్షియల్ బ్యాంక్స్ దగ్గరకు పోతే డబ్బు ఇచ్చే పరిస్థితి లేదు. వెనక్కు తిరిగి పంపిస్తున్నారు. రైతుకు రు.100 లు అప్పు కావాలంటే కేవలం 8 శాతం మాత్రమే బ్యాంక్స్ రుణాలు ఇస్తున్నాయి. అదే విధంగా క్రెడిట్ సొసైటీలు 30 శాతం లోపు మాత్రమే రైతులకు రుణాలు వస్తున్నాయి. ఎన్నిసార్లు తిరిగినా కూడా అప్పు పెట్టే పరిస్థితి లేదు. రైతులను నమ్మక అప్పు ఇచ్చేవారు లేరు. కాబట్టి అప్పు కోసం ప్రైవేట్ మనీ లెండర్స్ దగ్గరకు పోవడం నెలకు నూటికి రు.5.00 లు, 10.00 లు వడ్డీ చెల్లించడం దివాళా తీసి ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురైన పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వం అప్పులు ఇచ్చే పరిస్థితి రావాలని కోరుతున్నాను. 65 శాతం రైతులు ప్రైవేట్ మనీ లెండర్స్ నుంచీ అప్పు తెచ్చుకునే దారుణమైన పరిస్థితి ఉంది. ముఖ్యంగా మనం చేతకాని వారం కాదు. చాలా నీతివంతమైనది మన రైతాంగం కనుక ఈ దేశంలో వ్యవసాయానికి అన్ని రకాలుగా సపోర్టు ఇవ్వవలసిందే. కష్టపడి పని చేస్తాము. నీతికి నిజాయితీకి మారు పేరైన రైతు ఈనాడు ఎదురు చూస్తున్నారు. ఇన్‌పుట్స్‌లో కనుక రైతాంగానికి సరయిన రీజనబుల్ రేట్స్‌లో కనుక ఇచ్చి పెట్టుబడి పెట్టి మనం రైతులకు సహకరించి ఇన్‌పుట్స్ సప్లయ్ చేస్తే జపాన్ కంటే, చైనా కంటే, నదర్‌ల్యాండ్స్ కంటే కూడా ఎక్కువగా పండించే అవకాశం ఉంది. అమెరికాలో బాగా అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకు తెరువు సాగించే వారు 3 శాతం మాత్రమే. టోటల్ జనాభాలో అని గుర్తు చేస్తున్నాను. కానీ భారత దేశం లాంటి వ్యవసాయక దేశంలో దాదాపు 65 శాతం అని లెక్క చెబుతున్నారు కానీ అది తప్పు. నూటికి నూరు శాతం వ్యవసాయం మీద బ్రతుకుతున్న వారమే. ఏ వ్యాపారాలు చేసినా, ఏ ఉద్యోగాలు చేసినా దాదాపు 70 శాతం వ్యవసాయం మీద బ్రతుకు తెరువు సాగిస్తూ 30 శాతం మాత్రం మిగతా వృత్తుల మీద బ్రతుకుతున్నారు. నేను అప్పుడు కూడా కరువు మీద డిస్కషన్ జరిగినప్పుడు ఆనాడు చర్చలలో కూడా చెప్పాను. If the Indian farmer smiles the whole Indian economy will smile. If the Indian farmer cries the whole Indian economy will cry. అని కూడా గుర్తు చేయడం జరిగింది.

మహాత్మా గాంధీ గారు కూడా ఆనాడు పాల్గొన్న స్వతంత్ర పోరాటంలో ఏ కార్యక్రమానికి పోయినా కూడా ఆనాడు సబర్మతీ ఆశ్రమం నుంచీ బయలు దేరి కార్యక్రమాల్లో మాట్లాడేటప్పుడు మొట్టమొదటి మాట ఏమంటే నేను సబర్మతీ ఆశ్రమం నుంచీ వచ్చాను, రైతుగా మీ ముందుకు వచ్చాను అని చెప్పేవారు. వ్యవసాయం మీద, రైతు మీద ఒక పెద్ద నమ్మకం ఉంది. ఈ దేశ ఆర్థిక పరిస్థితులు, మన అందరం, ఈ దేశం అన్ని కూడా వ్యవసాయం మీద ఆధార పడుతోంది.. సోషల్ స్ట్రక్చర్ మొత్తం, సోషల్ ఫ్యాబ్రిక్ మొత్తం వ్యవసాయంతో ముడిపడి ఉంది. ఈ యొక్కఆర్థిక పరిస్థితులు, ఆర్థిక విధానాలు ఈనాడు రైతును ఆదుకునే పరిస్థితి లేదు. రు.23 వేల కోట్ల ఎస్టిమేషన్‌లో రు.215 కోట్లు ఇక్కడే కాదు దేశంలో ఏ రాష్ట్రంలో చూసినా, యూనియన్ బాడీ చేసినది తీసుకున్నా కూడా వ్యవసాయ రంగానికి కేటాయింపులు కేవలం బిలో పాయింట్ ఐదు శాతంగా ఉంది అంటే ఏడవాలో నవ్వాలో అర్థం కావడం లేదు. దీనిలో వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలి. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ప్రొటెక్టు చేయాలి. ఏదైతే అగ్రిమెంట్స్ వ్రాసుకున్నామో మళ్లీ వాటి మీద ఒకసారి చర్చ చేసుకుని తిరిగి నిర్ణయం తీసుకుంటే తప్ప ఈ దేశం యొక్క ఆర్థిక పరిస్థితి బాగుపడదు అని హెచ్చరిస్తున్నాను. దివాళా తీసే పరిస్థితులు ఉన్నాయి. మళ్లీ ఒకసారి బానిస అయ్యే పరిస్థితి ఉంది. మనం సంతోష పడవలసిన అవసరం లేదు. టెరిటోరియల్ సెక్టారలో, సర్వీస్ సెక్టార్‌లో కానీ బాగా ఇంప్రూవ్ అయ్యాము. లేకపోతే ఇండస్ట్రియల్ సెక్టార్‌లో గణనీయమైన ప్రగతిని సాధించాము అని మనం అనుకుంటే తప్పు. ఖచ్చితంగా వ్యవసాయమే డిసైడ్ చేసేది. వ్యవసాయం బాగుంటేనే ఈ దేశ ప్రజలు బాగుంటారు. వ్యవసాయం పాడైపోతే మాత్రం ఈ దేశ ప్రజలు ఊరుకోరు. యూనియన్ గవర్నమెంట్ పాలసీస్ కానీ, స్టేట్ గవర్నమెంట్ పాలసీస్ కానీ రైతులను దృష్టిలో పెట్టుకుని మనం చేయాలి అదే రకంగా ఈ నాడు రైతు కూలీలు ఉన్నారు. రైతు కూలీలకు ఎన్ని పని దినాలు లభ్యం అవుతున్నాయి అంటే సంవత్సరంలో 100 రోజులు కూడా దొరకడం లేదు. దాదాపు 265 రోజులు ఇంటి దగ్గర కూర్చుని, వలసలు పోయి, అప్పులు

చేసి, అప్పులు చేయాలన్నా నమ్మకం పోయి పూర్తిగా సర్వనాశనం అవుతున్నారు. వాస్తవం నేను చెబుతున్నాను. నాకు రూరల్ బ్యాక్‌గ్రౌండ్ ఉంది. వాస్తవంగా చాలా ప్రాస్పరస్‌గా ఉన్న నా ఊరిలో కూడా పోయిన సంవత్సరం వలసలు చూశాను. కంట తడి పెట్టాము ఆనాడు. ఎక్కడో హైదరాబాదుకో, బెంగుళూరుకో, ఇంకో చోటుకో, ఇంకో చోటుకో పోయి బ్రతికే పరిస్థితులు ఈనాడు వచ్చాయి. వాస్తవంగా ఇది అంతా కూడా కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పుడు విధానాల వల్లే. ఆనాడు కాంగ్రెస్ పార్టీ సబ్సిడీలు విత్‌డ్రా చేసింది ఎరువుల క్రింద. అదే విధంగా ఆనాడు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌లో 135 మంది సభ్యులు ఉంటే భారత దేశాన్ని కూడా తీసుకున్నారు. మెంబర్‌గా చేశారు. ఈనాడు ఎంతో మంది మాట్లాడుతున్నారు. వరల్డ్ బ్యాంక్ అని , ఇంకొకటి అని, ఇంకొకటి అని. రాజకీయ లబ్ధి కోసం తప్ప వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ తో నీవు చేసిన సంతకం ఎవరిని అడిగి చేశావు ఆనాడు అని చెప్పి ఒకరైతుగా ఈనాడు వారిని ప్రశ్నిస్తున్నాను. వారు చేసిన తప్పుల వల్ల మనం సర్వ నాశనం అవుతున్నాము. మనం కనుక కళ్లు తెరవక పోతే మనకు భవిష్యత్తు లేదు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా ఈ అన్‌ఎంప్లాయ్డ్ యూత్ ఈ దేశంలో దాదాపు 4 కోట్ల మంది రిజిస్టర్ చేసుకుని ఉన్నారు. ఒక్కో నెల దాదాపు 10 లక్షల మంది రిజిస్టర్ చేసుకుంటూ పోతున్నారు. ప్రతి నెల ఎన్ని ఉద్యోగాలు ఇస్తున్నారు అంటే ఈ దేశ వ్యాప్తంగా కేవలం నెలకు 10 వేల ఉద్యోగాలు మాత్రమే ప్రొవైడ్ చేస్తుంటే మిగతా అనెంప్లాయ్డ్ మొత్తం కూడా తిరిగి వ్యవసాయం మీద ఆధార పడుతున్నారు. రూరల్ ఏరియాలకు పోయి బ్రతుకు తెరువు సాగించే పరిస్థితి ఉంది. దీనిని బాగు చేయాలి. తిరిగి మరొకసారి ఇది నేషనల్ లెవల్లో చర్చ జరగవలసిన విషయం. బియ్యం ఎక్కడ చీప్‌గా దొరుకుతుందో అక్కడ తీసుకురావడం టీ ప్రపంచంలో ఎక్కడ చీప్‌గా దొరుకుతుందో అక్కడ తీసుకు రావడం లేకపోతే పాలియస్టర్ యార్న్ తీసుకు రావడం, చిన్న చిన్న పరిశ్రమలను దెబ్బ తీయడం, రైస్‌ను కూడా ఇం పోర్టు చేసుకున్నారు. ఇప్పుడే సోదరులు చిన్నా రెడ్డి గారు మాట్లాడుతూ చక్కెర కూడా ఇంపోర్టు చేసుకున్నట్లు చెప్పారు. ఇది సిగ్గస చేటు అధ్యక్షా. అందరూ తల దించుకోవలసిన విషయం. కార్గిల్ యుద్ధం జరుగుతుంటే ఈ రైతు వెన్ను విరుస్తూ స్వార్థపరమైన నిర్ణయం తీసుకున్నారు. చక్కెర పాకిస్థాన్ నుంచి ఇంపోర్టు చేసుకున్నారు. ఇది ముమ్మాటికి వాస్తవం అని మనవి చేస్తున్నాను.
రా. 7-30

వాస్తవం, ముమ్మాటికి వాస్తవం అని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఇంకో విషయం వ్యవసాయశాఖా మంత్రిగారు గమనించాలి. మధ్యదళారీలని చెప్పి కొంత మంది రైతులే మధ్యదళారీలుగా వ్యవహరిస్తున్నారు. అత్యంత పెద్ద మధ్యదళారీ ఎవరంటే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అని మనవిచేస్తున్నాను. ఎందుకంటే రైతు దగ్గర ఎఫ్.సి.ఐ. సేకరించే ధర క్వింటాల్‌కు రు. 916. మన రాష్ట్రప్రభుత్వానికి అమ్మే బియ్యం ధర దాదాపు రు. 1120 లు. అంటే రు. 280 ల లాభంతో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మనకు సప్లయ్ చేస్తూ వుంటే నష్టపోయింది రాష్ట్ర ప్రభుత్వం కాదు, కేంద్ర ప్రభుత్వం కాదు, కష్టపడి పండించిన రైతు నష్టపోతున్నాడని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియానే రైతాంగాన్ని మోసం చేసే పరిస్థితి వుంటే ఇక మధ్య దళారీలు ఎందుకు మోసం చేయరని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రు. 215 కోట్లు నాన్ ప్లాన్‌లో పెట్టారే కానీ ఒక్క రూపాయి కూడా రైతుకు అందే పరిస్థితి లేదు. అన్నీ జీతభత్యాలకు, వాహనాల నిర్వహణ, రుణాలు, సామాగ్రి సరఫరాలు ఇవి మాత్రమే వున్నాయి. అసలు వ్యవసాయ రంగం అనేది వుందా, లేదా అనే అనుమానం కలుగుతున్నది. రైతుల గురించి ఆలోచన చేయకపోతే వ్యవసాయ రంగానికి హాలిడే డిక్లేర్ చేయవలసి వస్తుంది. జాగ్రత్తగా చర్చ చేసుకొని కొన్ని నిర్ణయాలు తీసుకోవాలి. ఎగుమతి, దిగుమతి పాలసీలో ప్రతి రాష్ట్రం, ప్రతి రైతు అప్రమత్తంగా వుండకపోతే మాత్రం సర్వ నాశనం అయిపోతామని హెచ్చరిస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి(రాయదుర్గ్):- అధ్యక్షా, ఈ రోజు రైతు పరిస్థితుల గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఈ రోజు మనిషికి కావలసినది ముఖ్యంగా గాలి, నీరు, ఆహారం. ఈ మూడు లేకపోతే మనిషి వుండే పరిస్థితి లేదు. ప్రతి మనిషికి గాలి, నీరు దేవుడు ఇచ్చిన వరం. కానీ ఆహారం అయితే మాత్రం రైతులు పండించి ఇస్తున్న తరుణంలో పండించిన పంటకు మన రాష్ట్రంలో సక్రమమైన ధర ఇవ్వడం లేదు. కేవలం భూమి మీద ఆధారపడిన ప్రతి రైతుకు గిట్టుబాటు ధర లేక అప్పులు మాత్రం మిగిలిపోయాయి. ఈ రోజు పరిస్థితి ఏలా వున్నదంటే ఒక కటిక వాడికి గొర్రెను అమ్మితే అది ఏ విధంగా వెనకు తిరిగి రాదో, అదే విధంగా గోడకు కొట్టిన సున్నం ఏ విధంగా వెనక్కు తిరిగి రాదో ఆ విధంగా ఈ రోజు వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి పరిస్థితి వున్నది. చాలా దయనీయమైన పరిస్థితి వున్నది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కరువు పరిస్థితితో లేకపోతే వరద పరిస్థితో ఏర్పడినప్పుడు మనం ఆహారధాన్యాలు ఇంపోర్ట్ చేసుకునే పరిస్థితి వున్నది. కానీ ఈ రోజు కరువు వల్ల కానీ, తుఫాను వల్ల కానీ రెండు లేదా మూడు సంవత్సరాలు పంట పండకపోయినా, పంట దెబ్బతిన్నా కూడా రెండు, మూడు సంవత్సరాలకు స్టాక్ పెట్టుకునే పరిస్థితికి మనం వచ్చాము. రైతుకు ఈ రోజు ప్రభుత్వ నుంచి ఏ రకమైన సహకారాలు అందడం లేదు. ' జై కిసాన్, జై జవాన్ ' అని మా పెద్దకు అన్నారు. ఈ రోజు జై కిసాన్ పరిస్థితి ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. అదే విధంగా ఈ దేశానికి రైతే వెన్నెముక అనే మాట కూడా చెప్పడం జరిగింది. చాలా మందికి వెన్నెముక ప్రాధాన్యత గురించి తెలియదేమో కానీ నాకు మాత్రం బ్యాక్ పెయిన్ వున్నది కాబట్టి తెలుసు. 15 సంవత్సరాల క్రితమే వెన్నెముకకు ఆపరేషన్ చేయించుకుందామనుకుంటే అమెరికాలో అయినా కూడా వెన్నెముకకు ఆపరేషన్ చేయించుకోవద్దని చెప్పారు. ఎందుకంటే వెన్నెముకలో ఏ చిన్న పొరబాటు జరిగినా కుడా మెదడు దెబ్బతింటుంది, లేకపోతే కాళ్ళు, చేతులుదెబ్బతింటాయి, ఏ అవయవాలు దెబ్బతింటాయో చెప్పలేము కాబట్టి వద్దని అన్నారు. వేరే రకమైన ట్రీట్‌మెంట్ తీసుకోవడం జరిగింది. ఆ ఉదాహరణ ఎందుకు చెబుతున్నానంటే దేశానికి రైతే వెన్నెముక అని చెప్పినప్పుడు , దేహంలో వెన్నెముక లేకపోతే ఏ పరిస్థితి వుంటుందో ఆ విధంగా దేశానికి కూడా ప్రమాదం వచ్చే పరిస్థితి వుంది. ఆందోళన వచ్చే కార్యక్రమాలు వున్నాయని ఇందాక గౌరవ సభ్యులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి చెప్పారు. తప్పకుండా వస్తాయి కాబట్టి రైతు కష్టాలను నివారించవలసిన పరిస్థితి ఎంతైనా వున్నది. అదే విధంగా రైతు అంటే చాలా చిన్నచూపు వున్నది. ఈ రోజు ఒక ఆటో తీసుకున్నా, లేకపోతే ట్రాన్స్‌ఫోర్ట్ తీసుకున్నా ప్రతి ఒక్కరికి యూనియన్లు వున్నాయి. కానీ ఇంత కష్టపడి గాలి అనక, వాన అనక, ఎండ అనక సంవత్సరంలో వచ్చే అన్ని రుతుపవనాపలకు తలవంచి, కష్టపడి పని చేసే రైతుకు మాత్రం గిట్టుబాటు ధర లేకుండా, ఏ విధమైన సౌకర్యాలు లేకుండా చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఈ రోజు రాష్ట్రంలో వుండడం అనేది చాలా కష్టతరమైన విషయం. కరువు వచ్చినప్పుడు రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్ అయితే ఏమి, రైతుకు అవసరపడిన ఇన్సూరెన్స్ అంటేనే పెడచెవిన పెడుతున్నారు. ఈ ఇన్సూరెన్స్ కంపెనీలు సక్రమంగా పని చేసి రైతును ఆదుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా పెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ ఎప్పుడు ఎక్కడ చూసినా నాసిరకం ఫైర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అని చాలా మంది చెబుతూ వుంటారు. నేను కూడా రైతునే. ఆ మందులు ఎక్కడ నుంచి తెస్తారో తెలియదు కానీ ఆ ఫెస్టిసైడ్స్ ప్రత్తికి కానీ, శెనక్కాయకు కానీ వాడితే ఆ పురుగు చావడం లేదు కానీ ఇంకా లావు అవుతున్నదని రైతులు చెబుతున్నారు. ఇలాంటి ఫెస్టిసైడ్స్ ఈ రోజు మనకు సప్లయ్ చేస్తున్నారు.

అదే విధంగా బ్యాంక్ లోన్స్ గురించి రైతు వెడితే ఎంతో చిన్న చూపు చూస్తున్నారు. అదే ఒక బీడీ కొట్టువాడు బ్యాంకు మేనేజర్ దగ్గరకు వెళ్లి 10 రూపాయలు లోను అడిగితే కనీసం 5 రూపాయలు అయినా ఇస్తారేమో కానీ ఈ రైతు మాత్రం వాడి చెప్పులు అరిగేటట్లు బ్యాంకుల చుట్టూ తిరిగినా 10 రూపాయల లోను కూడా ఇచ్చే పరిస్థితి లేదు. దానికి కూడా మనం ఆలోచన చేయవలసిన పరిస్థితి వున్నది. బయట రెండున్నర రూపాయలు, లేదా మూడు రూపాయల వడ్డీకి తెచ్చుకుని భూములు వ్రాసిఇచ్చే పరిస్థితులు వచ్చాయి. ఏ విధమైన గిట్టింపు లేని పరిస్థితి వున్నది. కాబట్టి వీటన్నిటిని మనం ఆలోచన చేయవలసిన

పరిస్థితి వున్నది. అదే విధంగా ఎకరాకు 70 బస్తాలు పండించిన నాకు ఇప్పుడు అంత రావడం లేదు. మన రఘువీరారెడ్డిగారు కూడా దాదాపు 30 ఎకరాల పంట పెట్టడం జరిగింది.

రా.7.40

అదే విధంగా అనంతపురం జిల్లాలో చాలామంది రైతులు ఎకరానికి 70 సంచులు పండుతాయని ఆశపడితే చివరకు 5, 6 సంచులు పండిన పరిస్థితులు వచ్చాయి. స్టిల్ ఇటీజ్ పెండింగ్ ఇన్ ది కోర్ట్. కోర్టులో జరుగుతోంది. అదే విధంగా నా కాన్స్టిట్యుయన్సీలో చర్లపల్లి గ్రామంలో ప్రత్తి విత్తనాలు ఇస్తే చెట్లు అయితే పెరిగాయి కానీ చెట్టుకు రెండు, మూడు కాయలు కాయ లేదు. అది కూడా మొన్ననే అగ్రికల్చర్ ఆఫీసర్స్ అందరూ కలసి కోర్టులో వేసారు. అది కూడా పెండింగ్‌లో ఉంది. రైతులకు మీరు ఏ విధంగా సహాయం చేయకపోయినా తట్టుకుంటారు. ఏ రకమైన ఇబ్బంది పెట్టినా తట్టుకునే శక్తిని ఇచ్చారు. కానీ కేవలం నకిలీ విత్తనాలు ఇస్తే మాత్రం దాని కన్నా ఇంత విషం పెట్టి చంపినా ఫర్వాలేదు. దాని కన్నా అధ్వాన్నమైన పరిస్థితి. ఎట్లా అంటే వారు ఒకసారి పంట పెట్టి ఫెయిల్ అయితే మళ్లీ 5, 10 సంవత్సరాల వరకు కోలుకునే పరిస్థితి లేక అప్పుల ఊబిలోకి పోవడం, లేకపోతే మందు తాగి చనిపోయే పరిస్థితి వస్తున్నది. అన్నిటికన్నా ముఖ్యమైనది ఫెర్టిలైజర్స్ ఇస్తే ఇంకో రకంగా కావచ్చు, పంట తగ్గ వచ్చు కాని నకిలీ విత్తనాల విషయంలో మాత్రం ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోక పోతే చాలా అధ్వాన్నమైన పరిస్థితి. రైతుకు అంతకన్నా దెబ్బ కొట్టే పరిస్థితి ఇంకొకటి ఉండదు అని మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

పాడి పరిశ్రమ విషయానికిస్తే వ్యవసాయానికి సంబంధించి అధ్వాన్న పరిస్థితి ఉంది కాబట్టి చాలా మంది బర్రెలను, ఆవులను పెట్టుకుని పాలు అమ్ముకుని బ్రతికే పరిస్థితి ఉంది. వీటికి మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ లేవు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డిపిఏపి నుంచి 5 మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ అనంతపురం జిల్లాలో రఘువీరా రెడ్డి గారు యానిమల్ హజ్బెండరీ మంత్రిగా ఉన్నప్పుడు శాంక్షన్ చేయిస్తే అవి ఇంతవరకూ కాలేదు. అవి ఏమయ్యాయో తెలియదు. నా కాన్స్టిట్యుయన్సీ రాయదుర్గ్‌లో హెచ్ఎల్‌సి పారుతోంది. పశువులను, ఎనుములను పెట్టుకుని చాలా మంది రైతులు పాలు అమ్ముకునే పరిస్థితిలో ఉన్నారు. పరిస్థితి ఎలా వచ్చింది అంటే ఈ రోజు పాడి పరిశ్రమకు రోజు రోజుకు ప్రజలు దూరం అయ్యే పరిస్థితి వచ్చింది. ఇంతకు ముందు కూడా సభ్యులు చెప్పారు. దీనిని ఈ రోజు ప్రభుత్వం సక్రమమైన చర్యలు తీసుకోకుంటే చాలా నష్టాలు వచ్చే పరిస్థితి వచ్చింది. కాబట్టి ఇది ఏమవుతుందో అని భయం కనిపిస్తున్నది. పాడి పరిశ్రమ ఎత్తి వేస్తారా? లేకపోతే దీనిని కూడా ప్రైవేటీకరణ చేస్తారా అన్న అనుమానాలు ఉత్పన్నం అవుతున్నాయి. దీనిని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇంత కంటే ముందు నర్సింహయ్య గారు చెప్పారు. మా నినాదం అప్పటి నుంచి ఉంది.

డిస్టల్డ్ వాటర్ ఒక బాటిల్ రు.15 లు ఇచ్చి కొనుక్కుని త్రాగి బాటిల్ అవతల పడవేసి పోయే పరిస్థితి ఉంది. కానీ అంత కష్ట పడి మేత పెట్టి వాటిని సాకి పాలు పితికి తీసుకు వస్తే పాలకు గిట్టుబాటు ధర లేదు. లీటరుకు రు.10, 12 లకు మించి ఎక్కువ రావడం లేదు. దీనిని ప్రోత్సహిస్తే బ్రహ్మాండంగా అభివృద్ధి చేసే పరిస్థితి ఉంది. ప్రతి గ్రామంలో మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ పెట్టే మంచి ఆలోచన రావాలి. దయచేసి ఆలోచన చేయమని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాలి. ప్రతి ఒక్క గ్రామంలో ఈ కార్యక్రమం తీసుకుని రావాలని మే ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. గ్రామాలలో రూట్స్ లేనందున బ్యాంకులకు వెళ్లి లోన్స్ అడిగినప్పుడు రూట్స్ లేవు కాబట్టి లోన్స్ ఇవ్వము అని చెబుతున్నారు. ఌయచేసి దానిని గుర్తించాలని కోరుతున్నా ను. అదే విధంగా అనంతపురం జిల్లాలో పది మిల్క్ రూట్స్ ఉండే అవి క్యాన్సిల్ అయ్యాయి. వాటిని ఇమీడియట్‌గా తీసుకు రావాలి. గొర్రెల అభివృద్ధి విషయనానికి వస్తే ఇంతకు ముందే మనం మేకల గురించి చర్చించుకున్నాము. 20 సంవత్సరాల క్రితం మా తండ్రి గారు ఉన్నప్పుడు 300, 400 గొర్రెలు ఉండేవి. 5, 10 మేకలు ఉండేవి. నేను చదువుకునేటప్పుడు మా తండ్రి గారిని అడిగే వాడిని. గొర్రెలు 300, 400 ఉంటే మేకలు ఇంత కొద్దిగా ఎందుకు ఉన్నాయి అంటే మేకలు గొర్రెలకు దారి చూపడానికి మాత్రమే అంతకు

మించి లేదు అన్నారు. అంటే ఇది రాను రాను ఎలా అయింది అంటే కరువు కాటకాలు ఎక్కువ అయ్యాయి. మేక ఏదయినా తిని బ్రతుకుతుంది. కానీ గొర్రెలను పెంచడం కష్టం. ఈ మేకలు 20, 30 సంవత్సరాల నుంచి పెరిగాయి కానీ మొట్టమొదటి నుంచి లేవు. గొర్రెలే ఎక్కువ ఉన్నాయి. మేకలు ఎక్కువ లేవు. ప్రభుత్వం ఆలోచన చేసి ఈ యొక్క కార్యక్రమం తీసుకునే ప్రయత్నం చేయాలి. దీనిని ఆలోచన చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది.

వెటర్నరి హాస్పిటల్స్ చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉన్నాయి. ఒక్క హాస్పిటల్‌లో కూడా మందులు లేవు. కృత్రిమ గర్భ ధారణకు ఫెసిలిటీసే లేవు. ఎటలీస్ట్ స్టోర్ చేసుకునే నైట్రోజన్ క్యానన్స్ కూడా లేని పరిస్థితి ఉంది. వాటిని అన్నిటినీ సప్లయ్ చేయవలసిన అవసరం ఉంది. జన్మ భూమి కార్యక్రమంలో పశువులకు ఇన్ని మందులు ఇచ్చాము అనే మాట మాట్లాడుతున్నాము కానీ మూడు నెలలకు ఒకసారి మనం జన్మ భూమి కార్యక్రమానికి పోతే మిగతా రెండు మూడు నెలలు ఏమి చేయాలో కూడా ఆలోచన చేయని పరిస్థితి ఉంది. ఫిషరీస్ విషయం కూడా అంతే. ఈ రోజు తుఫాను బాధితులలో చనిపోయిన దాదాపు 700 మందికి ఇప్పటికి కూడా కాంపెన్సేషన్ రాలేదు. ఒక్కో ఇంటికి ఒకరికి, ఇద్దరికీ ఇచ్చారు కానీ అందరికి ఇవ్వలేదు అంటున్నారు. వారిని కూడా ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలని చెబుతున్నాను.

ఇంకో ముఖ్యమైన విషయం – మనం ఈ రోజు పక్క రాష్ట్రాలను, పక్క దేశాలను ఆదర్శవంతంగా తీసుకుంటున్నాము. తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. ఇప్పుడు ఏ విధంగా అయితే వేరే దేశాలలో క్రాప్ హాలిడేస్ రైతుకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నారో ఆ విధమైన కార్యక్రమాన్ని మన ఆంధ్రప్రదేశ్‌లో ఇంప్లిమెంట్ చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. కోళ్ల ఫారమ్ గురించి చెప్పారు. దానిని కూడా ఈరోజు మన భారత దేశంలో దాదాపు 15 రాష్ట్రాలలో పౌల్ట్రీస్ ఉన్నాయి. కానీ ఏ రాష్ట్రంలో కూడా ఈ యొక్క 4 శాతం సేల్స్ ట్యాక్స్ వేయడం లేదు. మన రాష్ట్రంలోనే 4 శాతం సేల్స్ ట్యాక్స్ వేస్తున్నారు. కాబట్టి మనం పక్క రాష్ట్రాలను ఆదర్శవంతంగా తీసుకుంటున్నప్పుడు ఈ ట్యాక్స్ ఎత్తి వేయాలి. కోళ్ల ఫారాలలో ఎక్కువ కరెంటు వాడుతారు కాబట్టి రైతులకు అంతో ఇంతో కరెంటు రాయితీలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటే కోళ్ల ఫారాలు ఇంప్రూవ్ అవుతాయి. మంత్రి గారికి తెలుసు. అధ్యక్షా తమకు తెలుసు. కోళ్ల ఫారాలు చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయి. వాటి అన్నిటి పైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎర్రా నారాయణ స్వామి:- అధ్యక్షా, వ్యవసాయం, అడవులు, ఫిషరీస్, సివిల్ సప్లయ్స్ పద్దుల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన భారత దేశంలో ప్రత్యేకంగా మన ఎ.పి లో వ్యవసాయం ప్రకృతి పైన రుతుపవనాల పైన ఆధారపడి ఉంది. రుతు పవనాలు సరిగా ఉన్నప్పుడు మన రైతాంగం కష్టపడి పండించి అధిక ఉత్పత్తి తెస్తున్నారు. మన భారత దేశంలో పంజాబు తరువాత మన ఆంధ్రప్రదేశ్ రైతాంగం కష్టపడి కొత్త టెక్నాలజీతో ఆహార ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెంచడానికి ఎంతో కష్టపడి పండిస్తున్నారు. ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు విజన్ డాక్యుమెంటు ప్రకారం మన వ్యవసాయ పద్ధతులను ఆధునికీకరణ చేస్తున్నారు. కొత్త టెక్నాలజీతో, సాంకేతిక పరిజ్ఞానంతో అధికంగా ఉత్పత్తులు సాధించాలనే భావనతో ధ్యేయంతో ఈ నాడు మన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఈ బడ్జెటు డిమాండులో గౌరవ వ్యవసాయ శాఖా మాత్యులు 2021 సంవత్సరానికి 25 శాతం గ్రోత్ పెంచాలనే ధ్యేయంతో 165 లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు సాధించాలన్న ఆశయంతో ముందుకు పోతున్నందుకు చాలా సంతోషం. అయితే ఈ సంవత్సరం బే ఆఫ్ బెంగాల్‌లో ఏర్పడిన వాయుగుండాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల మన రాష్ట్రంలో సుమారు 13, 14 జిల్లాలలో వ్యవసాయ ఉత్పత్తులు అన్నీ కూడా, పంటలు అన్నీ కూడా తీవ్రంగా నష్టపోవడం వల్ల ఆ ధ్యేయాన్ని అధిగమించలేము అని అనుకుంటున్నాము.

రా.7.50

ప్రధానంగా ఈనాడు రైతాంగానికి వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు.గిట్టుబాటు ధర కూడ కాదు, గిట్టుబాటే కావడం లేదు . దానికి కారణం ఏమిటంటే విపరీతంగా కెమికల్ ఫెర్టిలైజర్స్ పెరిగిపోవడం, అదే విధంగా పెస్టిసైడ్స్ , పురుగుల మందుల వాడకం విపరీతంగా పెరిగిపోవడం వల్ల ఈవేళ రైతాంగానికి వ్యవసాయం అంటేనే గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడింది. ప్రకృతి అనుకూలించకపోవడం, కొన్ని ప్రాంతాల్లో అనావృష్టి, కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, చీడ పురుగుల బెడద వల్ల రైతాంగానికి చాల ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడుతున్నది.అయినప్పటికీ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి అనేకమైనటువంటి చర్యలు తీసుకున్నది . ముఖ్యంగా మన ముఖ్యమంత్రిగారు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీల యార్డ్లల్లోనే రైతు విజ్ఞాన సదస్సులును ఏర్పాటు చేసి, ఈనాడు రైతుకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందచేయడానికి కృషి చేస్తున్నారు. ఈ సదస్సులను మరింత విస్తృతపరిచి గ్రామాల్లో ఉండే రైతులందరికీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. 'ల్యాబ్ టు ల్యాండ్ ' అన్నారు. అంటే ల్యాబ్లో ని సాంకేతిక పరిజ్ఞానం అంతా సన్నకారు, చిన్నకారు రైతాంగానికి అందచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా మన ప్రభుత్వం గ్రామాల్లోని రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని కలుగచేయడానికి రైతు క్లబ్బులు ఏర్పాటు చేయడం జరిగింది . దీని విషయమై ఇంతకుముందే మిత్రులు, వ్యవసాయశాఖామాత్యుల వారికి చెప్పాను--- రైతు క్లబ్బుల్లో అప్పులు తీసుకొన్నవారికే సభ్యత్వం ఇవ్వకుండా, గ్రామాల్లో ఉండే రైతులందరికీ ఇవ్వాలని సూచించడం జరిగింది. ఆ విధంగా ఇచ్చినప్పుడే రైతు క్లబ్బుల యొక్క కార్యకలాపాలుగాని, సాంకేతికపరమైన విజ్ఞానం గాని అందుతుంది. అదే విధంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీల నుండి ఎక్స్పర్ట్స్ వచ్చినపుడు వారి యొక్క సలహాలను రైతులు పాటించడానికి ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. మరి ముఖ్యంగా కెమికల్ ఫెర్టిలైజర్స్ ఎక్కువుగా ఉపయోగించడం వల్ల భూసారం బాగా తగ్గిపోతున్నది . దీనిని నివారించడానికి గాను బయో ఫెర్టిలైజర్స్ను ఎక్కువుగా ప్రోత్సహించవలసిన అవసరం ఉందని గౌ.మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. బయో ఫెర్టిలైజర్స్ అయితే రైతుకు ఖర్చు కూడ తక్కువు అ వుతుంది . ఎక్కువ దిగుబడి రావడానికి అవకాశం ఉంది. ఈనాటి స్లోగన్ ఏమిటంటే, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి . కాబట్టి దానిని గురించి రైతులకు తెలియచేసి, వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఈనాడు విదేశాల నుండి ఇంపోర్ట్ చేసుకొంటున్న పామ్ ఆయిల్ వల్ల అనేక ఇబ్బందులు కల్గుతున్నాయి. దీని గురించి ఇంతకు ముందే బైరెడ్డి రాజశేఖర్రెడ్డిగారు చెప్పారు. మన కేంద్రప్రభుత్వం యొక్క దిగుబడి విధానం వల్ల మన వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర రావడం లేదు అని. ఎంచేత అంటే, ప్రపంచ వాణిజ్య సంస్థలో మన ం మెంబర్ అవడం వల్ల ఏ దేశమైన సరే మన దేశంలోని వ్యవసాయోత్పత్తులను గాని, ఆహారోత్పత్తులు గాని దిగుమతి,ఎగుమతి చేసుకోవడానికి అవకాశం ఉంది . అంచేతనే ఇటీవల పాకిస్థాన్ మన దేశం నుండి పంచదార కొనుగోలు చేసుకొంది, అదీ ప్రయివేట్ రంగంలో . అయితే డబ్ల్యూ.టి.ఓ. లో మెంబర్ కావడం వల్ల, కేంద్రప్రభుత్వం యొక్క దిగుమతి విధానం వల్ల మన రైతులు పండించిన పంట, ముఖ్యంగా మన దేశంలో మన రాష్ట్రంలో పండించిన పంట వరి ధాన్యం కాని, బియ్యం గాని ఎక్కడా మార్కెట్ లేదు. ఈనాడు ఎఫ్.సి.ఐ. వాళ్లు తమ గోడౌన్స్ అన్నీ ధాన్యంతో నిండిపోయాయి, ఇక మేము కొనుగోలు చేయమని స్పష్టంగా చెప్పారు. గత సంవత్సరం రబీ సీజన్లో పండించిన పంటే రైతుల వద్ద గోడౌన్స్ల్లో మూలుగుతున్నది . అదే విధంగా రైస్ మిల్లర్స్ వద్ద , డీలర్స్ వద్ద నిల్వలు ఉండిపోయాయి. అందువల్ల ఈరోజు ధాన్యం కాని, బియ్యం కాని కొనే పరిస్థితి లేదు అమ్మే పరిస్థితి లేదు. అంచేత మన రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్.సిఐ. మీ ద ఒత్తిడి తెచ్చి ఎక్కువుగా వాళ్లు కొనుగోలు చేసేటట్లు చేయాలి. భవిష్యత్లో ఎఫ్.సి.ఐ.కాకుండా 'కార్గిల్ ' వంటి ఇంటర్నేషనల్ కార్గిల్ అంటే యుద్ధం కాదు , అదొక ఇంటర్నేషనల్ కంపెనీ, వారికి అప్పజెప్పడం జరుగుతుందని కేంద్రం ప్రకటించింది. ఈ కంపెని ద్వారా ఫుడ్ స్టఫ్స్, ఫుడ్ గ్రేయిన్స్ అన్నీ కూడ స్టోర్ చేయడానికి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఒకవేళ అదే కనుక జరిగితే, మన రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లభించవు. తక్కువ ధరకే అమ్మవలసిన పరిస్థితి వస్తుంది. ఎఫ్.సి.ఐ. యొక్క ముఖ్య విధి సోషల్ ఆబ్లిగేషన్.. రైతుకు తాను పండించిన పంటకు సరైన ధర రాకపోతే సపోర్టు ప్రైజ్ ఇచ్చి ఆదుకోవలసిన బాధ్యత ఎఫ్సిఐ మీద

ఉంది. కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొనివచ్చి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎఫ్‌సిఐ యాక్టివిటీస్ యధాతథంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇకపోతే సమగ్ర పంటల బీమా పథకం . నిన్ననే 304 క్రింద చర్చించడం జరిగింది. మండలాన్ని యూనిట్‌గా కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సూచించడం జరిగింది. అయితే భారతదేశంలో ఇతర రాష్ట్రాల్లో పంచాయితీ సమితులు, తాలూకాలను యూనిట్లుగా తీసుకొన్న విషయంతో పోల్చుకొంటే, మన రాష్ట్రంలో మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల కొంత వెసులుబాటు లభించింది. ఆనాడు ఎన్.టి.రామారావుగారు మాండలిక విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల ఈనాడు కొంత వెసులుబాటు లభించింది.దానివల్ల ఇటీవల వరదలకు నష్టపోయిన రైతులకు రాయితీగాని, సహాయం గాని చేసే అవకాశం కల్గింది. అయితే మండల భౌగోళిక పరిస్థితులు అన్ని ప్రాంతాల్లో ఒకే రకంగా లేవు. కొన్ని ప్రాంతాల్లో మెట్ట ఉంటే, కొన్ని ప్రాంతాల్లో డెల్టా ఉంది .డెల్టా ప్రాంతంలో కొల్లేరు, ఎర్రకాలువ , పల్లపు ప్రాంతాల్లోఉన్న రైతాంగానికి ఈ పంటల బీమా పథకం క్రింద రాయితీ రాకపోవడం వల్ల కొంత ఇబ్బంది ఉంది. గత సంవత్సరం వరకు క్రాప్ లోన్ ఇన్స్యూరెన్స్ స్కీమే. అయితే ఈ సంవత్సరం నుండి ఎవరయితే అప్పులు తీసుకోరో, వారికి కూడ క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ వర్తిస్తుంది. అయిత ఎవరయితే అప్పులు తీసుకోరో వారికి క్రాప్ ఇన్స్యురెన్స్ గురించి వివరాలు తెలియవు. ఇటీవల నేను కొల్లేరు ముంపుకు గురైన ఒక గ్రామానికి వెళ్లి అక్కడి రైతులను క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ గురించి అడిగితే,ఆ వివరాలు తెలియవు అన్నారు. వాళ్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఆంధ్రా బ్యాంక్‌కు వెళ్లితే మాకు ఆర్డర్స్ రాలేదని చెపుతున్నారని రైతులు చెప్పారు. అంచేత అప్పులు తీసుకోని వారిని కూడ క్రాప్ ఇన్స్యూరెన్స్ క్రింద కవర్ చేయాలని అందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

నా నియోజకవర్గమైన తాడేపల్లిగూడెం, అదే మాదిరిగా ఎర్రకాలువ క్రింద ఉన్న భూములన్నీ మొన్నటి వరదలకు దెబ్బతిన్నాయి.అదే విధంగా కొల్లేరు లో వేలాది ఎకరాల భూమి ముంపుకు గురైంది. రెండవసారి పంట వేసుకోవడానికి ఇప్పటి నుండే డిపార్టుమెంట్ ద్వారా నాణ్యమైన విత్తనం సరఫరా చేయాలని నేను కోరుకొంటున్నాను. ఈ విధంగా ముంపుకు గురైన భూములకు మన రాష్ట్రప్రభుత్వం ఇచ్చేటటువంటి రాయితీ రూ . 650.00 లుగా ప్రకటించింది. అయిత అది సరిపోదు. కనీసం హెక్టారుకు రూ. 1000.00లు అయినా ఇవ్వాలని కోరుకొంటున్నాను. ఇదే మాటను మొన్న మా జిల్లాలో జరిగిన మీటింగ్‌లో అడిగిత, ఏమి చెప్పారంటే రైతులు వేసిన పంట పూర్తివ్వలేదు, కాబట్టి హెక్టారుకు 650 రూ .లు మాత్రమే ఇస్తామన్నారు. అయితే రైతు పెట్టవలసిన పెట్టుబడి అంతా పెట్టాడు కాబట్టి హెక్టారుకు రూ .1000.00 లు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా ఇక్కడే ఫిషరీస్ మినిస్టర్‌గారున్నారు. కొల్లే రు ప్రాంతంలో మొన్న వచ్చిన వరదలకు మత్స్యకారులందరూ చాల నష్టపోయారు. వారికి ఉపయోగపడే వలలు, దోనెలు నష్టపోయారు. కాబట్టి మత్సకారులందరికీ వెదురు సప్లయ్ చేయాలని , వారికి కావలసిన దోనెలు, వలలు సప్లయ్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

రా.8.00

సివిల్ సప్లయిస్ మంత్రి గారితో మనవి చేసేది ముఖ్యంగా ఈవేళ ఆంధ్రలో చాలామంది వద్ద బోగస్ వైట్ రేషన్ కార్డులు కలిగి ఉన్నారు. దారిద్ర్య రేఖకు ఎగువ ఉన్నవారికి ఈ వైట్ రేషన్ కార్డులున్నాయి. బోగస్ రేషన్ కార్డులను 'వీడవుట్ ' చేయండి. ఇనెలిజిబుల్ వారిని వీడవుట్ చేసి, లక్షలాది మంది దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ప్రత్యామ్నాయంగా వైట్ రేషన్ కార్డులను ఇవ్వాలని కోరుకుంటూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణగౌడ్ :- అధ్యక్షా, చాలా విషయాలున్నాయి , నూతన వ్యవసాయ విధానం గురించి చెప్పాలంటే ఎంత సమయం తీసుకున్నా సరిపోదు. ఎక్కువ విషయాలలోకి పోకుండా ముఖ్యంగా మెట్ట ప్రాంతాల సమస్యలను దూరదృష్టితో చూడాల్సిన అవసరం ఉంది. కమాండ్ ఏరియాలో కాల్వలున్న రైతులకు ఒక పంటకు రూ.200 ఖర్చు పెడితే సేద్యం చేసుకునే అవకాశం ఉంది. నాన్ కమాండ్ ఏరియాలలో కాలువలు లేని ప్రాంతాలలో వ్యవసాయం చేసుకోవాలంటే బావులు త్రవ్వుకోవాలంటే లక్ష రూపాయలు ఖర్చు చేసి, రూ.24 వేల వరకూ మిత్తికి ఖర్చు పెట్టాల్సి వస్తోంది. కరెంటుతో కలిపి ఏ విధంగా చూసినా రూ.30 వేల వరకూ అదనంగా నష్టపోతున్నారు. గౌరవ మంత్రి గారికి కూడా తెలుసు. విజన్ 2020లో చెప్పాము. మాతో బాటు హరీశ్వరరెడ్డి గారు, ఇంకా కొందరు తెలుగుదేశం సభ్యులు కూడా పాల్గొన్నారు. సమాధానంలో మంత్రి గారు చెప్పారు. రాబోయే నూతన వ్యవసాయ విధానంలో తప్పనిసరిగా నాన్ కమాండ్ ఏరియా వారి గురించి ఆలోచిస్తామని చెప్పారు. కాని దురదృష్టవశాత్తు వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక గురించి గాని, నూతన వ్యవసాయ విధానంలో మెట్టప్రాంతాల గురించి గాని వారు ప్రస్తావించలేదు. రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులకు ఇది భంగకరం . అన్ని ప్రాంతాలను సమానంగా, న్యాయంగా చూడాల్సిన అవసరం ఉంది. కాలువలు ఉన్న ప్రాంతాలలో లక్షా, రెండు లక్షలు పెట్టి కాలువలు తవ్వించుకుంటే కాలువలు లేని ప్రాంతాలలోని వారు అదనంగా నష్టపోతున్న దానిని ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. సబ్సిడీ మీద బావులు, ట్రాక్టర్లు, పవరు టిల్లర్లు ఇస్తారా? ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా అమలు చేస్తారా?

అదే విధంగా డైరీ ఉత్పత్తుల ద్వారా వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్నవాటిని ఎంకరేజ్ చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో దళితులు, బలహీనవర్గాలు, వ్యవసాయ కూలీలకు బర్రెలు, గొర్రెలు కొనుగోలు చేయడానికి వస్తే, సబ్సిడీ ఇచ్చి ప్రభుత్వం వాటిని కొనుగోలు చేయడానికి, డైరీ ఉత్పత్తులను పెంచడం కోసం శ్రమ తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈరోజు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎగుమతి విధానం వల్ల డైరీ ఉత్పత్తులు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం, తద్వారా డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషనుతో సహా, రైతులు కూడా బాధ పడుతున్నారు. దిగుమతి సుంకాన్ని పెంచితే దిగుమతి ఆగిపోతుందనే ఉద్దేశంతో వారున్నారు.

అదే విధంగా ఆయిల్ పామ్ ఉత్పత్తుల విషయంలో మన విదేశాంగ విధానంలో పూర్తి తప్పు ఉంది. విదేశీ మారక ద్రవ్యం నష్టపోతామని చెప్పి దేశంలో పామాయిల్ ఉత్పత్తి కోసం పంటలు వేసుకుంటే, తీరా పంట చేతికి వచ్చే సమయానికి విదేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకున్నారు. లక్షా 50 వేలు ఉత్పత్తి చేసుకునే పంట నష్టమైందని రైతులు బాధపడుతున్నారు.

ఈ మధ్య ప్రభుత్వం 'నీరు – మీరు ' అనే కార్యక్రమంలో ప్రొక్లేన్స్ ద్వారా మండలాల్లో రెండు మూడు గ్రామాలలో పూడికలు తీస్తున్నారు. వ్యవసాయ కార్మికులకు ఈ అవకాశం ఇస్తే, రోజుకు వారికి రూ.100 ఇచ్చివుంటే 20 రోజులకు సుమారు 2 లక్షల మందికి అవకాశం వచ్చి ఉండేది. ప్రొక్లేన్‌ల ద్వారా కాకుండా రాబోయే కాలంలో వ్యవసాయ కార్మికులకు అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా యానిమల్ హస్బండరీ గురించి గత శాసనసభలో చర్చించాము. ప్రభుత్వం ఒక యాక్షను ప్లాను తీసుకుంది. రూ.86 కోట్ల 90 లక్షలతో సమగ్ర గొర్రెల పథకానికి ప్రభుత్వం చొరవ తీసుకుంది. మా జిల్లాలో 480 యూనిట్సు మంజూరు చేశారు. 3 సంవత్సరాల యాక్షను ప్లానులో మొదటి విడతగా 480 యూనిట్సు అయితే అందులో 102 ఇప్పటికీ ఇంప్లిమెంటు చేయలేకపోయాము. మరి లక్ష్యాన్ని ఏ విధంగా సక్సెస్ చేయగలుగుతారు? బలహీనవర్గాలను ఎట్లా పైకి తీసుకుపోగలుగుతాము? ఈ విధంగా పావర్టీ లైను కింద ఉన్నవాళ్లను ఏ విధంగా అభివృద్ధి పథం వైపు తీసుకుపోతాము? ప్రభుత్వం ఆలోచించాలి. యాక్షను ప్లానులో ఇచ్చిన దానినైనా ఇంప్లిమెంటు చేయాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఈరోజు అసంఘటితంగా ఉన్న వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి అవుతోంది. సంఘటితంగా ఉన్న వాళ్లు ట్రేడ్‌యూనియన్సు, ప్రభుత్వోద్యోగులు అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారు. రైతులకు ఏముంది? ఏమీ లేదు. రైతులు బాధపడుతున్నారు. వారికి గిట్టుబాటు ధర లేదు, నకిలీ విత్తనాలు, మందుల తోను, ప్రకృతి వైపరీత్యాలతోను నష్టపోతున్నారు. 68.5 శాతం మంది

వ్యవసాయరంగంపై ఆధారపడి బ్రతుకుతున్నారు. ఈరోజు బడ్జెటులో పెడుతున్నదానిలో 10 –12 శాతం కూడా వ్యవసాయ రంగానికి పెట్టడం లేదు. దీనిని సవరించి, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. దీనికి ప్రాధాన్యత ఇస్తే రాబోయే కాలంలో పావర్టీ లైను కింద ఉన్న వ్యవసాయ కూలీలకు, దళితులకు పని దొరికే అవకాశం ఉంటుంది.

అదే విధంగా మత్స్య కార్మికులు బి.సి. – డి గ్రూపులలో ఉన్నామని బాధపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో, తెలంగాణా జిల్లాలలో వీరు చేపలు పట్టుకోవడమే కాకుండా పండ్లు అమ్ముకుంటున్నారు. వీరందరికీ ఉచితంగా భూమి ఇవ్వడం గాని, లేక వీరిని డి గ్రూపు నుంచి ఎ గ్రూపుకు మార్చే విధంగా చర్యలు తీసుకోవాలి. వాళ్లు చాలా పేదరికంలో ఉండి బాధ పడుతున్నారు. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనమీద ఉంది.

సహకార శాఖ ద్వారా గీత కార్మికులపై ఆడిట్ చేయడానికి అధికారులను నియమించారు. వారి వల్ల ప్రభుత్వానికి లాభం లేదు. కార్మికులకూ లాభం లేదు. అధికారులు మాత్రం లాభపడుతున్నారు. ఆడిట్ పేరు మీద వీరు ఒక్కొక్క సంఘం నుంచి సుమారు రూ.10 వేల వరకూ లంచాలుగా తీసుకుంటున్నారు. దీని వల్ల సహకార శాఖకు లాభం ఉందా? ఎక్సైజు శాఖకు లాభం ఉందా? ప్రభుత్వం నుంచి వారికి ఋణం ఇచ్చేదిలేదు. ఆడిట్ పేరు మీద పైసలు వారు తీసుకుంటున్నారు. కాబట్టి వారిని తొలగించాల్సిన అవసరం ఉంది. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ, మన తెలంగాణా ప్రాంతం బాగా వెనుకబడి ఉంది, కనుక మన వద్ద అగ్రికల్చర్ యూనివర్సిటీ స్థాపించడం కోసం చొరవ తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. పెదరత్తయ్య :–అధ్యక్షా, ఈ వ్యవసాయం రానురానూ సంవత్సరం సంవత్సరానికి రైతుకు నష్టదాయకంగా తయారవుతోంది. దాని ఫలితంగా మెట్ట ప్రాంతాలలో ఏ గ్రామంలో చూసినా నూటికి 70 మంది బాకీలతో కొట్టుమిట్టాడే పరిస్థితి ఉంది. ఏటేటా పెట్టుబడులు పెరుగుతున్నాయి గాని, గిట్టుబాటు ధరలు లేవు. ఈ విధంగా ఈ సంవత్సరం తీసుకుంటే ఒక్క మినుముకు తప్ప ఏ పంటకు కూడా సరైన ధర లేదు. పంటలు లేక నష్టపోవడం ఒక విధంగా వుంటే, పంటలు పండి ధర లేకపోవడం వల్ల కూడా నష్టపోవడం జరుగుతూ ఉంది. ఎప్పుడూ లేనిది, ఈ సంవత్సరం ధాన్యాన్ని కొనే నాథుడు లేడు. ధర లేదు. మరి దీనికి తోడు కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు. ఎవరు ఎంత మొత్తుకున్నప్పటికీ, విజిలెన్సు ఉన్నప్పటికీ యధేచ్ఛగా ఇవి సాగుతున్నాయి. అయితే ఈ సంవత్సరం కొంతవరకూ ఇవి కంట్రోలు చేయబడినాయి. దీని ఘనత ప్రభుత్వానికి దక్కుతుంది. అయినప్పటికీ ఎ.పి. సీడ్సు వారు తయారు చేసి సర్టిఫై చేసిన సీడ్సు ఇస్తున్నారు. వాళ్లు కూడా సరైన పద్ధతులలో తయారు చేయడం లేదన్నదానికి ఉదాహరణ మా నియోజకవర్గంలో విజిలెన్సు అబ్జర్వేషను సరిగ్గా లేకపోవడం, గైడులైన్సు సరిగా చేయకపోవడం, మామూలుగా తీసుకువచ్చే సీడ్సు ఇవ్వడం వంటివి చేశారు. ఈ విధంగా ఏ.పి.సీడ్సు కార్పొరేషనులో అవకతవకలు జరుగుతున్నాయి. దీనిని పై అధికారులు కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది.
రా.8.10

తరువాత, గిట్టుబాటు ధరలు లేకపోవడానికి గల కారణాలను గురించి చాలామంది చెప్పారు. ధాన్యం గురించి చెప్పారు. అదర్ స్టేట్స్‌లో కూడా పంటలు పుష్కలంగా పండాయి, దానివల్ల మనకు కొంత ఇబ్బంది వచ్చింది. అదే విధంగా కొన్ని దేశాల నుంచి బియ్యం కూడా దిగుమతి చేసుకున్నామని చెప్పారు. అదే విధంగా ఇంకా కొన్ని పంటలు కూడా మన దేశంలో పుష్కలంగా పండుతూ వుంటే కేంద్ర ప్రభుత్వం కొన్ని సరుకుల దిగుమతి చేసుకోవడమనేది రైతుకు ఎంతవరకు ఉపయోగకరంగా వుంటుందో ఆలోచించ వలసిన అవసరం వుంది. ఇందాక పెద్దలు నారాయణ స్వామి గారు చెప్పారు. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌లో చేరడం, దాని ఫలితంగా 'ఫ్రీ ట్రేడ్' వుండడం, దానివల్ల మనం ఇక్కడ పండించే పంట ఖర్చు కంటె తక్కువ ధరలలో ఇతర దేశాల నుంచి దిగుమతి అవడం జరుగుతోంది. దీనిని కంట్రోల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని పరిస్థితులలో టాక్సేషన్ పెంచడంవంటి చర్యలను చేపడుతున్నది.

అయితే రానురాను ఈ అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి వుండదని చెబుతున్నారు. 'ఫ్రీ ట్రేడ్' వితౌట్ టాక్సేషన్ వస్తుంది, అటువంటి పరిస్థితులలో రైతులు ఏమి కావాలి, వారి పంటలకు గిట్టుబాటుధరలు లేనపుడు పెట్టుబడులు కూడా అదే నిష్పత్తిలో తగ్గుతూ వుంటే రైతుల పరిస్థితిని గురించి ప్రభుత్వం లోతుగా ఆలోచించవలసిన అవసరం వుంది. 70 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రతి ఒక్కరము రైతుల గురించే మాట్లాడుతున్నాము. రాజకీయ నాయకులు కాని, అధికారులు కాని, ఎక్కువగా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే. కాని వారికి చేయగలిగినంత చేస్తాము, ఎంత వరకు చేస్తున్నాము అనేది ఆలోచించాలి. ఎంతవరకు చేయగలుగుతాము అనేది కూడా ఆలోచిస్తే కొంత వెయిటేజ్ దానికి వుంటుంది.

అయినప్పటికీ ఒక హైస్కూల్ టీచర్ నెలకు రు.10,000/- లకు తక్కువ కాకుండా జీతాన్ని పొందగలుగుతున్నాడు. కొత్తగా వచ్చే ప్రైవేటు సెక్టార్‌లో నెలకు రు.50,000/- లకు అన్ని ఫెసిలిటీస్‌తో ఉద్యోగాలు ఇస్తున్నారు. ఈ విధంగా ఒక వైపు ఆదాయాలు పెరుగుతున్నాయి కాని, గ్రామాలలో వుండే రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారే విధంగా వుంటోంది. పిల్లల చదువుకు ఖర్చు పెట్టే స్తోమత లేకుండా అప్పులలో కూరుకుపోయిన పరిస్థితిని మనం చూస్తున్నాము. ఇది మాటలతో చెబితే అయ్యేది కాదు. ప్రతి ఒక్కరూ కొంత లోతుగా ఆలోచించి, రైతుకు ఏ విధంగా సహాయం చేయగలుగుతామని ఆలోచించాలి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటె కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా చేయగలుగుతుంది. అది కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి.

అయితే రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సిబ్బంది చాలా వరకు న్యాయం చేయడంలేదని చెప్పడానికి కూడా నేను సాహసిస్తున్నాను. ముఖ్యంగా మండల లెవెల్‌లో తీసుకుంటే, ఎ.ఒ. కాని, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ కాని, ఎవరూ పల్లెలకు వెళ్లేవారు లేరు. అక్కడ పంటలు వేసేదాకా వుండేవారు లేరు. ప్రతి ఒక్కరు టౌన్‌లో వుండడం, హెడ్‌క్వార్టర్‌కు వెళ్లడం, అప్పుడప్పుడు రావడం తప్ప సరిగా అంకిత భావంతో పనిచేసే వారే లేరు. మేము వింటూ వుండేవారం . మా ఏరియాలో, మా చిన్నతనంలో, అగ్రికల్చర్ ఆఫీసర్ ఇంటి దగ్గర ఉదయం చద్దన్నం తిని పొలాలకు వెళ్లి చూసి, రైతు పొలంలో వుంటే ఏమి కావాలో కనుక్కుని, అతను అక్కడ లేకపోతే, అతనికి ఏమి అవసరమవుతుందో పొలంలో చూసి ఒక స్లిప్ మీద వ్రాసి ఇంట్లో ఇచ్చి వెళ్లే వారని విన్నాను. ఆ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేస్తే, ఆ విలేజర్స్ అందరూ కలిసి 5 సంవత్సరాలపాటు వారే జీతం ఇచ్చి వుంచుకున్నారని చెబుతూ వుండేవారు. ఆ విధంగా అంకిత భావంతో పనిచేసే వారుంటే వారికి ప్రజలలో గుర్తింపు వుంటుంది. అటువంటి వారు లేకపోవడంవల్ల ఈనాడు సమాజంలో ఈ విధంగా ఇక్కట్లు వస్తున్నాయి. ముఖ్యంగా వ్యవశాయ శాఖాధికారులు ఒక క్రమశిక్షణ, అంకిత భావం, డ్యూటీ, రెస్పాన్సిబిలిటీ డవలప్ చేస్తే ఇంకా కొంతవరకు మార్పు తీసుకురావడానికి అవకాశం వుంటుంది.

అదే విధంగా మార్కెట్ యార్డులను ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత బాగా యాక్టివైజ్ చేసారు. శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. కల్తీని నిరోధించడానికి, ఎరువులు కాని, పెస్టిసైడ్స్ కాని, విత్తనాలు కాని, మార్కెట్ యార్డుల ద్వారా సప్లయ్ చేయించగలిగితే కొంతవరకు రైతులకు మేలు జరుగుతుంది.

క్రాప్ ఇన్‌సూరెన్స్ గురించి ఇప్పుడు చెప్పారు. ఇప్పటివరకు కాంప్రహెన్సివ్ క్రాప్ ఇన్‌సూరెన్స్ వుంది, ఇప్పుడు నేషనల్ అగ్రికల్చర్ ఇన్‌సూరెన్స్ పెడుతున్నారని అన్నారు. దాని ద్వారా లోన్స్ తీసుకోని వారికే కాకుండా లోన్స్ తీసుకున్న వారికి కూడా ఫెసిలిటీ వుందని మంత్రిగారు చెప్పారు. మండలాన్ని ఒక యూనిట్‌గా కాకుండా గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలని కూడా చెప్పారు. గ్రామాలలో కూడా కొన్ని ఇబ్బందులున్నాయి. ఎందుకంటే ఒకే గ్రామంలో

కొంత మాగాణి వుంటుంది, కొంత మెట్ట ప్రాంతం వుంటుంది. డ్రౌట్ ఎఫెక్ట్ అయిన పరిస్థితులలో ఆ మెట్ట ప్రాంతానికి చెందిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవలసి వున్నపుడు, మాగాణిని కౌంట్‌లోకి తీసుకుని, మెట్టను ఒదిలిపెట్టే పరిస్థితి వుంది. ఈ విధంగా వచ్చే గ్రామాలు తక్కువ కాదు. ఇన్‌సూరెన్స్ వారికి కూడా పెద్దగా ఇబ్బంది వుండదు. అందుచేత సర్వే నెంబర్లను యూనిట్‌గా తీసుకుని అటువంటి గ్రామాలను దృష్టిలో పెట్టుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

తరువాత పెస్టిసైడ్స్ విషయానికి వస్తే, ఆసియాలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో వాడడం, అందులో గుంటూరు జిల్లాలో ఎక్కువగా వాడడం జరుగుతోంది. ఈ పెస్టిసైడ్స్ ఎక్కడా ఎవరికీ స్టాక్ ఇవ్వకపోయినా గుంటూరు జిల్లా అంటే ముందుకు వస్తారనే నానుడి కూడా వుంది. ఈనాడు అగ్రికల్చర్ సైంటిస్ట్‌లు చేసిన ప్రచారం వల్ల రైతులలో వచ్చిన అవేర్‌నెస్ వల్ల కొంత వాడకం తగ్గిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. వాటితోపాటుగా క్రాప్ పాటర్న్ కూడా చేంజ్ చేయవలసిన అవసరం వుంది. వేసిన పంటనే వేయడం, ఈల్డ్ లేకపోవడం, ఈల్డ్ వున్నా క్వాలిటీ లేకపోవడం, ఈ విధంగా జరుగుతున్న పరిస్థితి వుంది. ఇందులో కూడా కొంత ఛేంజ్ తీసుకురావడానికి డిపార్ట్‌మెంట్ వారు ఇంకా కృషి చేయవలసిన అవసరం వుంది. ఇంకా హై ఈల్డింగ్ వెరైటీస్ వస్తున్నాయి. యూనివర్సిటీ వారు కొత్త కొత్త వంగడాలు తీసుకు వస్తున్నారు. ఇంకా విస్తృతమైన ప్రచారం చేయవలసిన అవసరం వుంది. అది దృష్టిలో పెట్టుకుని మంచి క్వాలిటీ గల విత్తనాలు, ఎరువులు, పెస్టిసైడ్స్‌తోపాటు, పెట్టుబడి తగ్గే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

కోపరేటివ్ సెక్టార్ తీసుకుంటే, అందులో పెయిడ్ సెక్రటరీస్ విషయంలో ప్రభుత్వం కూడా ఏమీ చేయలేని పరిస్థితి వుంది. వారు జీతాలను తాము పనిచేసే సొసైటీల నుంచి తీసుకోవడంవల్ల ఆ సొసైటీలు ఆర్థికంగా తట్టుకోలేని పరిస్థితులలో వున్నాయి. ఆ జీతాలను జిల్లా శాఖ కొంత, రాష్ట్ర శాఖ కొంత భరాయిస్తే బాగుంటుందని సూచన ఇస్తున్నాను. అదే విధంగా నాన్ ఫార్మల్ సెక్టార్‌లో కొత్తగా లోన్స్ ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. దీనిని అడ్డం పెట్టుకుని కోట్లాది రూపాయలను తీసుకోవడం, అవి తిరిగి కట్టే పరిస్థితి లేకపోవడం మనం చూస్తున్నాము. అదే రైతు తీసుకుంటే జప్తు చేస్తారు. లక్షలలో ఇచ్చే నాన్ ఫార్మల్ సెక్టార్ రుణాలను రైతులకు వందలలో ఇవ్వవచ్చు. అవి దృష్టిలో పెట్టుకుని కనీసం రు.10.00 లక్షలు మించకుండా జిల్లా శాఖలో అవి ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను సూచన చేస్తున్నాను. అదే విధంగా కోపరేటివ్ సెక్టార్‌లో లోన్స్ విషయంలో, మా జిల్లాలో 35 శాతం ఇస్తే, మిగతా 65 శాతాన్ని కమర్షియల్ బ్యాంకుల వారు ఇస్తున్నారు. డిపాజిట్లకు వస్తే, కోపరేటివ్ బాంకులలో 5 శాతం కంటె ఎక్కువ వుండడం లేదు. గుంటూరు జిల్లాలో, నేషనల్ బ్యాంకులలో రు.22.00 కోట్ల డిపాజిట్లు వుంటే, జిల్లా బాంకులలో కేవలం రు.125.00 కోట్లు వున్నాయి. దీని గురించి కోపరేటివ్ డిపార్ట్‌మెంట్ వారు శ్రద్ధ తీసుకోవాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి : అధ్యక్షా, చాలా మంది వ్యవసాయం మీద మాట్లాడుతూ చాలా సూచనలు చేసారు. నేను వాటన్నిటిలోకి పోకుండా నాకు మీరిచ్చిన సమయంలోనే పూర్తి చేస్తాను. విత్తనాల పంపిణీ విషయంలో ప్రతి జిల్లాకు ఇక్కడ సీడ్ కార్పొరేషన్ ద్వారా విత్తనాలను సప్లయ్ చేయడం జరుగుతోంది. కాని మా చిన్నతనంలో, ఎ.ఒ.లకు మీరు మంచి విత్తనాలను సప్లయ్ చేసి, ఆ పొలాలలోనే విత్తనాలను పండించి, అక్కడ రైతులకు విక్రయించే అవకాశం వుండేది.
రా.8.20

ఈ మధ్య కాలంలో ఉద్యోగాల కోసం సీడ్ కార్పోరేషన్, సీడ్ సర్టిఫికేషన్ ఏజన్సీ రాష్ట్రములో ఏర్పాటు చేసుకొన్నట్లు కనిపిస్తున్నది. వీటి ద్వారా సరఫరా చెస్తున్న విత్తనాలు మొలకెత్తలేని పరిస్థితులు ఉన్నాయి. పూర్వ పద్ధతి ప్రకారం మంచి విత్తనాలని జిల్లాలకు సప్లయిచేసి, అక్కడున్న అగ్రికల్చరల్ ఆఫీసర్లకిచ్చి, అక్కడున్న పొలాలను గుత్తాకి తీసుకొని పండించడం వల్ల రెస్పాన్సిబిలిటీ ఫిక్స్

అయ్యేది. ఈ విధంగానే నేడు చేసినట్లయితే వారు పొలం దగ్గరకి వెళ్లి మంచి విత్తనాన్ని తయారు చేసుకొనే పరిస్థితి ఉంటుంది. ఇక్కడ నుంచి విత్తనాన్ని కడప జిల్లా కి పంపిస్తున్నామని అంటున్నారు. నిజామాబాద్, విజయవాడ లోనో ఎక్కడో కొంటారు. ఎవరికీ జవాబుదారీ తనం ఉండడం లేదు. సరైన విత్తనాలు పంపించడం లేదు. విత్తనాలు మొలకెత్తక రైతులు తీవ్ర నష్టానికి గురౌతున్నారు. ఇక్కడున్న సీడ్ సర్టిఫికేషన్ ఏజన్సీని, సిడ్ కార్పోరేషన్ని తీసివేసి అవసరమైతే ఆఫీసర్లను జిల్లాలకు పంపించి ఏ జిల్లాల్లో కావాల్సిన విత్తనాన్ని ఆ జిల్లాల్లోనే తయారుచేసుకొనే విధానాన్ని ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. వేరు శెనగ విత్తనాలను కొని రైతులకు ఇస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీని భరిస్తోంది. కానీ రైతులకు మార్కెట్ లోనే విత్తనాలు మంచిగా లభిస్తున్నాయని తెలియజేస్తున్నాను. మనమిస్తున్న సబ్సిడీ అంతా ట్రాన్స్‌పోర్టుకి, ఎక్కువ రేటు పెట్టి కొనడం వల్ల సొమ్ము అధికారుల జేబుల్లోకి పోతోందని తెలియజేస్తున్నాను. సబ్సిడీ క్రింద మీరిచ్చే సొమ్ము రైతులకు అందడం లేదు. అవినీతి పెరుగుతోంది. పంపుసెట్ల విషయంలో, జింక్ సల్ఫేట్ వి షయంలో, పెస్టిసైడ్స్ విషయంలో అవినీతి వల్ల అవి రైతులకు సక్రమంగా ఉపయోగపడం లేదు. అధికారులు, వ్యాపారస్థులు, రాజకీయనాయకుల జేబూల్లోకి మనం ఇచ్చే సబ్సిడీ పోతోందని తెలియజేస్తున్నాను. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ రైతులకి ఏమాత్రం ఉపయోగపడని పరిస్థితుల్లో ఉంది. ఈ శాఖ నిర్వీర్యమైపోయింది. ఎ.ఎ.ఓ. లు, ఏ.ఇ.ఓ.లు అగ్రికల్చర్ శాఖలో ఉండి గ్రామాలలోని రైతులను ఆదుకోవాల్సి ఉన్నా వారు గ్రామాలలో ఉండరు. వీరు మండల మీటింగ్స్‌కి రారు. అగ్రికల్చరల్ ఆఫీసర్లు గ్రామాలలోకి వచ్చి పర్యటన చేయడం లేదు. వీరు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనో, పెద్ద పెద్ద టౌన్స్ లోనే ఉంటున్నారు. రైతులకు అందుబాటులో ఉండి వీరు సలహాలు సూచనలు ఇచ్చే పరిస్థితుల్లో లేరు. మీరు కఠినమైన చర్యలు తీసుకొని ఎ.ఇ.ఓ. లు గ్రామాలలో ఉండేట్లు చేయాలి. అగ్రికల్చరల్ ఆఫీసర్లు మండల హెడ్ క్వార్టర్లలో ఉంటే రైతులు ఎప్పుడు కావాలంటే అప్పుడు తగు సూచనలు తీసుకొంటారు. ఆ విధంగా వారు ఉండేట్లు చేయాలి. నేడు అగ్రికల్చర్ శాఖ వారు ఏ ఒక్క రైతుకి సలహాలు ఇవ్వడం లేదు. ఎరువుల కంపెనీ వారు, పెస్టిసైడ్స్ కంపెనీ వారు గ్రామాలకు వచ్చి కంపెనీ తరఫున వివిధ రకాల ప్రొడక్టుల ఉపయోగాల గురించి చెపితే తెలుసుకొని రైతులు ముందుకు వెళుతున్నారు. మన శాఖలో నూటికి 90% అధికారులు లంచాలు తింటున్నారు. మనమిచ్చే డబ్బు రైతులకు అందడం లేదు. కడప జిల్లా, జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్ డబ్బులు తింటున్నాడు. నేను రిప్రజంటేషన్ కూడా ఇచ్చాను. మీరు విచారణ జరిపించండి. నేను సాక్షాలతో సహా నిరూపిస్తాను. మీరు యాక్షన్ తీసుకోండి. ఇక్కడ మరియు ఇతర జిల్లాల్లో, ఉన్నంతలో మంచి అధికార్లను పోస్టు చేయాల్సినదిగా కోరుతున్నాను. రైతులను ఆదుకోవాలని మరోమారు విజ్ఞప్తి చేస్తున్నాను. అగ్రికల్చర్ శాఖ ద్వారా సప్లయి చేస్తున్న విత్తనాలు మొలకెత్తడం లేదు. సొసైటీల ద్వారా అందజేసిన విత్తనాలను సొసైటీలకే ఇవ్వడం జరుగుతోంది. మీరు ఫెర్టిలైజర్ షాప్స్‌కి ఇచ్చారు. వారు సబ్సిడీని తినేస్తున్నారు. మామూలు బజారు రేట్లకే వారు అమ్మడం జరుగుతోంది. ఈ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌ని ఎత్తి వేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని నా అభిప్రాయం. ఉద్యోగుల జీతాల క్రింద, సబ్సిడీ క్రింద అయ్యే నాలుగు వందల కోట్ల రూపాయలను రైతులకిస్తే బాగుంటుంది. రాష్ట్రములోని రైతులకు ఎరువుల సబ్సిడీ క్రింద ఆ సొమ్ముని పెడితే జిల్లాకి 18 కోట్ల రూపాయల చొప్పున వస్తుంది. ఒక్కో యూరియా బస్తాకీ, ఫాస్పేట్ బస్తాకీ వంద నుండి 150 రూపాయల వరకు తగ్గుతుంది. రైతులకు మేలు జరుగుతుందన్నది నా అభిప్రాయం. మీరు ఈ శాఖని ఇప్పటికైనా పటిష్ట పరిస్తే బాగుంటుంది. లేకపోతే నామ్ కే వాస్తే గానే ఈ శాఖ ఉండి రైతుకి ఉపయోగపడని విధంగా ఉంటుందని తెలియజేస్తున్నాను. మీరు జోక్యం చేసుకొని అగ్రికల్చర్ శాఖకి సంబంధించిన వార్ని వెంటనే గ్రామాలకు పంపించి రైతులకు ఎప్పటికప్పుడు వారి సేవలను అందించాలని కోరుతున్నాను. అగ్రికల్చర్ శాఖని ఎత్తేసినా ఏమీ కాదు. రైతులు వారి వారి బ్రతుకు దెరువు కోసమే వ్యవసాయం చేస్తున్నారు. ఫెర్టిలైజర్ కంపెనీల వారు వచ్చి వారికి సలహాలు ఇస్తున్నారు. ఈ విధానాన్ని గురించి ఆలోచించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాల తెలియజేస్తున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వ వ్యవసాయ పద్దు క్రింద కేటాయించిన సొమ్ము వ్యవసాయదారులకు ఏ కోశానా సరిపోదని చెపుతున్నాను. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వము, కేంద్రములో కేంద్ర ప్రభుత్వము రైతు వ్యతిరేక విధానాన్ని

అవలంభించడం వల్ల నేడు రైతు నష్టి విరిగిందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. రాష్ట్రములో కరెంటు ఛార్జీలు పెంచారు. కేంద్రములో రైతు వ్యతిరేక విధానాలను ఆచరించారు. బయటి దేశాల నుండి అవసరం లేకపోయినా, షుగర్‌ని ఇంపోర్ట్ చేసుకొని, రైతులకు అవసరమైన ఫెర్టిలైజర్స్ ధరలను పెంచి రైతుని నడిబజారున పడేసిన ఘనత ఈ ప్రభుత్వాలకే దక్కిందని తెలియజేస్తున్నాను. మేము రైతు కుటుంబం నుండి వచ్చాము. మా ప్రాంతములో ఫ్యాక్టరీలు లేవు, బిజినెస్ లేవు చేలల్లో పంటలు పండితే తప్ప వేరే ఇన్‌కం లేని ప్రాంతం మాదని తెలియజేస్తున్నాను. రాష్ట్రములో వర్షాలు ఉన్నా, లేకపోయినా , కరువు ఉన్నా లేకపోయినా ఈ డిమాండ్స్ పుస్తకంలో ఎంత పంట కావాలంటే అంత పండిస్తామని చెపుతున్నారు. గ్రామాలకు వచ్చి చూస్తే ప్రభుత్వానికి తెలుస్తుందని తెలుపుతున్నాను. మిత్రులు పెదరత్తయ్య గారు చెప్పినట్లు ఈ ఖరీఫ్‌ల మినుములు తప్ప ఏమీ మిగల లేదని అన్నారు. మా తెలంగాణా ప్రాంతములో అది కూడా మిగల లేదు. భారీ వర్షాల వల్ల మొత్తం నాశనమయ్యింది. అందిన కొద్దో గొప్పో పంట కూడా బజారుకి తీసుకువెళితే ఎవరూ ఖరీదు చేయడం లేదు. ఈ ప్రభుత్వం మటుకు చాల విషయాలు చెపుతుంది.

రా.8.30

The State policy is to raise and stabilise the income of the farmers and there is no need to integrate the subsistance of agricultural production, marketing and process. వ్యవసాయం పూర్తి గా జరగడంలేదు. అదే విధంగా ఆగ్రో ఇండస్ట్రీస్ బేస్డ్ ఇండస్ట్రీస్ పెట్టి రైతులకు రెమ్యునిరేటివ్ ప్రైసెస్ యివ్వాలి. ఈ ప్రభుత్వ కేటాయింపుల వల్ల ఏమీ జరగదు, ఎవరూ ఉద్ధరించబడరు. ఈనాడు శాసన సభ్యులు చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధరలుండాలని అన్నారు. నిజానికి గిట్టుబాటు ధర కాదు, అసలు వ్యవసాయమే రైతులకు గిట్టుబాటు కాని పరిస్థితి వుంది. రైతులు రైతు కూలీలుగా మారుతున్నారు. చాలా మంది పరిస్థితి ఈ విధంగా వుందని ఆవేదనతో చెపుతున్నారు. నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడను. మాది వ్యవసాయం . మా ప్రాంతం అంతా వ్యవసాయం మీదే ఆధారపడి వుంది. ఈనాటి ఈ విధానం వల్ల రైతు పడుతున్న బాధల గురించి అందరూ చెపుతున్నారు. కానీ ప్రభుత్వం 'మొసలి కన్నీరు ' కార్చి లాభంలేదు. వారిని ఆదుకోవాలి. తమ ద్వారా చెప్పేదేమంటే, ఏ దేశమైనా, రాష్ట్రమైనా బాగుపడాలి, బాగుండాలి అంటే అక్కడ వున్న రైతాంగం, రైతు విధానాలు బాగుండాలి. వారి ఆర్థిక స్థితిగతులు బాగుంటే, రాష్ట్ర ఆర్థిక స్థితి బాగుంటుంది. రైతు పంటను పండిస్తున్నాడు. కానీ అతనికి మార్కెటులో గిట్టుబాటు ధర లభించడంలేదు. ఈనాడు పంటలు పండించాలంటే, వ్యవసాయానికి ఇన్వెస్ట్‌మెంట్ అవసరం అవుతుంది. అది ఈనాడు పెరగడమే కాకుండా, కూలీల ధరలు కూడా పెరిగాయి. ఫర్టిలైజర్స్, సీడ్స్ ధరలు పెరిగాయి. ఇన్నీ భరించి పండించిన పంటను మార్కెటుకు తీసుకు పోతే అక్కడ మధ్య దళారులే లాభాలను పొందుతున్నారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధివుంటే, వ్యవసాయదారులకు లాభం చేకూర్చాలన్న ఆలోచన వుంటే, వారికి అడ్వాన్స్డ్ ప్రైసెస్‌ను ప్రభుత్వం డిక్లేర్ చేయాలి. ఒక వేళ మార్కెట్‌లో రేటు వీళ్లు అనుకున్నంత రాకపోయినప్పటికీ, ఈ నిర్ణయించిన ధరలకే ప్రభుత్వం పంటను రైతుల నుండి కొనుగోలు చేయాలి. ఎందుకంటే గతంలో 10, 12 సంవత్సరాల క్రితం మహారాష్ట్ర, కర్ణాటకలలో మార్కెట్ రేటు ఆ ప్రభుత్వాలు నిర్ణయించినంత పలకక పోయినా, వారు ముందుగా చెప్పిన ప్రకారం అడ్వాన్స్డ్ ప్రైసెస్‌ను రైతులకు చెల్లించవలసి వచ్చింది. చెల్లించడం జరిగింది. అందువల్ల రైతు బాగుపడుతున్నాడు. మొన్న పడిన భారీ వర్షాల వల్ల హార్వెస్టింగ్ మార్కెటులో రూ.400 వుంది. అంత ధర పెట్టి హార్వెస్టింగ్ చేసుకునే పరిస్థితి యిక్కడి రైతుకు లేదు. కనుక నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, రైతులను ఆదుకోవాలనుకుంటే, కేంద్ర ప్రభుత్వం ఆల్‌రెడీ ధరను ఫిక్స్ చేసింది కనుక ఆ ధరకే మన ప్రభుత్వం కూడా కొనుగోలు చేయాలని తమద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా వ్యవసాయంలో ఇన్వెస్ట్‌మెంట్ రేట్ రోజు రోజుకూ పెరుగుతోంది. కనుక వారికి అప్పులు యివ్వడానికి కూడా ఏ బ్యాంకులూ ముందుకు రావడం లేదు. బ్యాంకులు 30 శాతం కన్నా ఎక్కువ లోనింగ్ కూడా యివ్వడంలేదని మన శాసన సభ్యులు చెప్పారు. ఎకరా భూమిలో వ్యవసాయం సాగించాలంటే , పంటకు పెట్టవలసిన పెట్టుబడి శాతం పెరుగుతున్నది. ఆ పెట్టుబడి లేక రైతులు ఎంత బాధలు పడుతున్నారు, ఏ విధంగా వుంటున్నారన్న విషయాలు మీకు తెలియవు. ఎందుకంటే ఏర్ కండీషనింగ్ రూమ్స్‌లో కూర్చుని మీరు మాట్లాడుతున్నారు.

ఇక్కడ కూర్చుని చెప్పడం కాదు. పొలాలలోకి పోయి చూసినట్లయితే మీకు తెలుస్తుంది. వారు ఎంత కష్టపడుతున్నదీ, ఏ విధంగా వుంటున్నదీ తెలుస్తుంది. నేను స్వయంగా కర్షకుణ్ణి కనుక, నాకు ఆ విషయాలు తెలుసు. కనుక కోఆపరేటివ్‌గాగానీ , కమర్షియల్‌గాగానీ మరే యితర బ్యాంకులు ద్వారా గానీ రైతులకు అవసరమైనంత మేరకు లోన్సను యిచ్చే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లయితే వారు పైర్లు వేసి, వ్యవసాయం సాగించి లాభాలను పొందేందుకు అవకాశం వుంటుంది. ప్రభుత్వ ఉద్దేశ్యం చాలా బాగుంది. డ్రై ఏరియా డెవలప్‌మెంట్‌కు, గ్రౌండ్ వాటర్ అభివృద్ధికి, హార్వెస్ట్‌ను డెవలప్ చేయాలన్న ఉద్దేశాలు మంచివే కానీ, అందులో అవకతవకలు జరిగితే మీరు అనుకున్న ఉద్దేశ్యం నీరు కారిపోతుందని గత సంవత్సరం కూడా నేను ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది.

150 వాటర్ షెడ్స్‌ను 19 జిల్లాలలో ఏర్పాటు చేయాలని ఈ సంవత్సరం ప్రభుత్వం నిర్ణయించింది. గత 4 సంవత్సరాలలో నా నియోజక వర్గమైన నారాయణ్‌ఖేడ్‌లో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ నిమిత్తం 37 వాటర్‌షెడ్స్‌కు రూ.7.20 లక్షలను ఒక ఏజన్సీ పి.ఏ., ఆజాద్ అనే అతనికి అప్పగించితే, డబ్బయితే తీసుకున్నారు గానీ, ఇంతవరకూ ఎక్కడా ఒక్క చెట్టును కూడా వేయలేదు. ఈ విషయాలను యాంటీ కరప్షన్ బ్యూరో వారికి , డి.జి.పి ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు యివ్వడం జరిగింది. కలెక్టరుగారు ఎంక్వయిరీ పుటప్ చేశారు. ఒక్క కృష్ణాపురం విలేజ్‌లోనే లక్షలాది రూపాయల అవకతవకలు జరిగినట్లుగా తెలిసింది. అక్కడ పనులు ఎక్కడా జరగలేదు కానీ వర్క్ మాత్రం రికార్డులలో వుంది. ఆవిధంగా రికార్డులు సృష్టించారు. ఈ విషయమై పేపర్లో కూడా వచ్చింది. ఒక్క వాటర్ షెడ్‌లోనే 3 లక్షల రూపాయల అవినీతి జరిగితే, ఇటువంటివి 36 షెడ్స్ వున్నాయి. మరి వాటి సంగతి ఎలా వుంటుందో ఆలోచించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ విధంగా అవినీతి ప్రబలి వుంటే మీరు ఆశించిన విధంగా అభివృద్ధిని ఎలా సాధిస్తారని అడుగుతున్నాను. ఈ 36 షెడ్స్ ఎక్కడెక్కడ వున్నాయో తమ దృష్టికి తెస్తున్నాను. నాగ్దార్, కలేడ్, బుక్కారం, ముబారక్‌పూర్, మక్దూర్, కంజమాన్‌పూర్, బేమారం, నాగూర్‌బీ, బుక్కసం, కొడంగల్ తదితర ప్రాంతాలలో లక్షలాది రూపాయలు వాటర్ షెడ్స్‌కు యివ్వడం జరిగింది. అయితే యిక్కడ ఒక్క మొక్కను కూడా నాటలేదు. ముఖ్యమంత్రిగారు నిన్ననే యిక్కడ మాట్లాడుతూ చెట్లను పెంచండి, మొక్కలు పెంచండని అన్నారు. అలా చేయడం మూలంగా కాలుష్యం పోతుంది, పరిశుభ్రమైన గాలి వస్తుంది అన్నారు. కానీ ఇటువంటి ఏజన్సీలకు యిచ్చినట్లయితే అక్కడ చెట్లను నాటినట్లుగా రికార్డులు వుంటాయి తప్ప, పని జరగదనీ, దీనిని వారు గుర్తించి తగు చర్యలు తీసుకోవలసి వుందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు యిలాంటి అక్రమాలు జరిగినాయని తెలిపినట్లయితే, ఆ అధికారుల నుండి డబ్బును రికవరీ చేస్తామని, ప్రాసిక్యూట్ చేస్తామనీ అన్నారు. నా నియోజక వర్గంలో ఈ విషయంలో చాలా అవినీతి జరిగింది. రూ.7 కోట్ల 20 లక్షలు దిగమింగారని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం కొత్త పాలసీ కార్పొరేషన్ వ్యవసాయ పద్ధతి. దీని వలన చిన్న, సన్నకారు రైతులు కూలీలుగా మారిపోతారు. పేద రైతు పూర్తిగా బజారు పాలయ్యే అవకాశం వుంది . ఆత్మహత్యలు చేసుకోవలసిన స్థితి వస్తుందని, కనుక ప్రభుత్వం దీనిని మరల ఆలోచించి చేయాలని కోరుతున్నాను. కనుక రైతు సభలను నిర్వహించండి. వారి సలహాలు తీసుకోండి. ఆ విధంగా రైతులను గూర్చి ఈ కొత్త విధానాన్ని అమలు చేయవచ్చేలేదో ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక రైతు శిక్షణా శిబిరాల గురించి చూసినట్లయితే నిజమైన రైతులకు ఈ శిక్షణ గరపబడటం లేదు. ఎవరో బజారులో పోయేవారిని పిలిచి కూర్చోపెట్టి, వారికి బత్తాలు యిచ్చి, భోజనాలు పెట్టి శిక్షణ యిస్తున్నాం అంటున్నారు తప్ప, గ్రామీణ రైతులను చైతన్యవంతులను చేసే విధంగా శిక్షణ తరగతులు నిర్వహించడంలేదు. కనుక మీరనుకున్న కార్యక్రమ ధ్యేయం నీరుకారుతున్నది. కనుక నేను యిచ్చే సలహా ఏమంటే రైతులకు తగువిధంగా రుణాలను యిచ్చి, సబ్సిడీలను యిచ్చి, ఎరువులలో 50 శాతం సబ్సిడీ యిచ్చి, అగ్రికల్చరల్ సర్వీసులను ఏర్పాటు చేసినట్లయితే వ్యవసాయదారులు అభివృద్ధి పొందడమే

కాకుండా రాష్ట్రం కూడా అభివృద్ధిచెందుతుందని తెలియజేస్తున్నాను. కనుక ఆవిధమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

రా.8.40

ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అవసరమైన అప్పులు ఇప్పించేందుకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రైతు పండించిన పంటకు మార్కెటులో ధరలేకపోతే ప్రభుత్వం ప్రకటించిన ధరకు కొనుగోలు చేయవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. తెలంగాణా , రాయలసీమ జిల్లాలోకలసి 22 లక్షలు అగ్రికల్చర్ విద్యుత్ కనక్షన్సు ఉంటే , తెలంగాణాలో 12 లక్షల అగ్రికల్చర్ కనక్షన్సు ఉన్నాయి. తెలంగాణాలో రైతులు బావులు త్రవ్వుకుని విద్యుత్ మోటార్ల ద్వారా లేక బోరుల ద్వారా వ్యవసాయం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడంవలన రైతు కట్టుకోలేని పరిస్థిలో ఉన్నాడు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలని మీద్వారా కోరుతున్నాను. ఆగ్రో బేస్ట్ పరిశ్రమల ద్వారా రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. మొన్న 304 క్రింద ప్రయివేటైజేషన్ షుగర్ ఫ్యాక్టరీస్ గురించి చెప్పడం జరిగింది. ఈ రోజు తెలంగాణాలో జహీరాబాద్, మెదక్, మెట్‌పల్లి , బోధన్, బోధన్ షుగర్ ఫాక్టరీస్ క్రింద 8 ఇండస్ట్రీస్ ఉంటే ప్రభుత్వం చేత కాని తనంవల్ల ప్రయివేటైజేషన్‌కు పోతోంది. గతంలో చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో చెరకు పండించే రైతులకు ఏ విధంగా లాభం వస్తుందో పరిశీలించడానికి బాగారెడ్డిగారి అధ్యక్షతన కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ సిఫార్సులను ఇంప్లిమెంటు చేస్తే ప్రయివేటైజేషన్ చేయవలసిన అవసరం లేదు. ప్రభుత్వానికి కొన్ని వందల కోట్ల రూపాయలు డిస్ట్రీలరీల ద్వారా లాభం వస్తుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ రోజు ప్రయివేటు డిస్టిలరీస్ మొలాసిస్ ప్రభుత్వం దగ్గర తీసుకొని కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. Agricultural production in the Narayanakhed Constituency is the lowest in the Medak district. It is on the border of Karnataka and Maharastra. There is no canal flow irrigation in the entire constituency. Compared with other constituencies 5 per cent less irrigation is there.
సింగూర్ ప్రాజెక్టు క్రింద 30 గ్రామాలు సబ్‌మర్జీ అయిపోయాయి ఇరువైపుల భూములు కోల్పోయి కాంపెన్‌జేషన్ దొరకనందువల్ల రైతులు రోడ్ల మీద పడ్డారు. ఈ రైతులకు వెంటనే కాంపెన్‌జేషన్ ఇవ్వాలి లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకొని బావులు త్రవ్వుకొని కరెంటు మోటార్ల ద్వారా వ్యవసాయం చేసుకునే వాళ్లను ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం పొగాకు , మిర్చికి క్రాప్ హాలిడే ఇచ్చింది కొన్ని రోజులైతే ఈ ప్రభుత్వానికి కూడా హాలిడే ఇచ్చే రోజు వస్తుందని చెప్పి ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. ఎస్ .రెడ్యానాయక్: అధ్యక్షా, ఈ సంవత్సరం వ్యవసాయానికి 218 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించామని సభ ముందు పెట్టామని ఆమోదించమని మంత్రిగారు చెప్పారు. ఈ 218 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో ఉన్న రైతుల సమస్యలు అన్నీ పరిష్కారం అవుతాయా? వాళ్ల సమస్యలు ఏ విధంగా పరిష్కాం చేస్తారు? ఈ నాడు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాను. రైతు పచ్చగావుండాలంటే వారికి గిట్టుబాటు రేటు వుంటే తప్ప జీవనం లేదని మనం గమనించవలసిన అవసరం ఉన్నది. మనందరం కూడా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లము. దేశంలో 70 శాతం ప్రజానీకానికి పని కల్పించి జీవనం సాగిస్తున్న రైతుల గురించి మనం ఆలోచించికపోతే భవిష్యత్తు మనల్నీ క్షమించదు రైతాంగం అంతా ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి ఉందని చెప్పి మనవిచేస్తున్నాను. గత సంవత్సరం ధరలతో పోల్చుకుంటే వరి విత్తనాలు 30 కేజిల సంచి 216 రూపాయలకు ఇస్తే ఈ సంవత్సరం 276 రూపాయలకు ఇచ్చారు. ప్రత్తి విత్తనాలు 400 గ్రాములు 450 రూపాయలకు ఇస్తే ఈ సంవత్సరం బజారులో 685, 700 రూపాయలకు అమ్ముతున్నారు. మిర్చి గింజలు కెజి 250 రూపాయలకు ఇస్తే ఈ సంవత్సరం 350,400 రూపాయలు అమ్ముతున్నారు. వేరుశనగ 1350 రూపాయలకు అమ్మితే ఈ సంవత్సరం 1800,1900 రూపాయలకు అమ్ముతున్నారు. రైతుకు కావలసిన ఇన్‌పుట్సు గత సంవత్సరం 190 రూపాయలు వుంటే ఈ సంవత్సరం 235 రూపాయలకు అమ్ముతున్నారు. డిఏపి 415 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం 462 రూపాయల రేటు వున్నది. పొటాష్ 190 రూపాయలు వుంటే ఇప్పుడు 226 రూపాయలు ఉన్నది. గత సంవత్సరం కన్నా

ఈ సంవత్సరం రేట్లు బాగా పెరిగాయి అదే విధంగా కరెంటు చార్జీలు పెరిగాయి. కాని రైతులు పండించిన పంటకు గత సంవత్సరంతో పోల్చుకుంటే దాదాపు 30,40 శాతం రేట్లు పడిపోయాయి. కొన్ని పంటలకైతే 50 శాతం రేట్లు పడిపోయాయి. గత సంవత్సరం మార్కెట్‌లో క్వింటాలు సాంబామసూరు 900 రూపాయలకు అమ్మితే ఈ రోజు 600 రూపాయలకు కూడా బజారులో కొనే వాడు లేడు. పసుపు క్వింటాలు 3 వేలు, 3,200 రూపాయలు వుంటే ఇప్పుడు 1200,1300 రూపాయలకు కూడా అమ్ముడు పోవడం లేదు దాదాపు 1/3 వంతు రేటుకు వచ్చింది. మిర్చి 4 వేల రూపాయల వరకు అమ్మితే ఇప్పుడు2300,2400 రూపాయలు, ఖర్చులుపోను 1700,1800 రూపాయలు చేతికి వచ్చే పరిస్థితి వచ్చింది. పెసర 1800,1900 రూపాయలు ఇవాళ మార్కెట్‌లో 1200,1300 రూపాయల కంటే ఎక్కువ లేదు. కందులు 1900,2000,2100 రూపాయలు అమ్మితే ఈనాడు 1500,1600 రూపాయలకు కొనే నాధుడు లేడు. అంటే దీనిని బట్టి రైతు ఏవిధంగా ముందుకు పోతాడు వాళ్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వుందని తెలియచేస్తున్నాను. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే ముందుకు పోలేమని చెప్పి మనవిచేస్తున్నాను. పొగాకు పంటకు హాలిడే ప్రకటించారు ఆ పరిస్థితి వరి పంటకు వస్తుందని చెప్పి తెలియచేస్తున్నాను. ఇవాళ మిల్లర్ల దగ్గర లక్షలాది క్వింటాళ్లు బియ్యం పేరుకుపోయి ఉన్నాయి. పంట వచ్చేముందే బియ్యం అమ్ముకోకపోతే ఖరీఫ్ పంటను ఎవరూ మార్కెట్‌లో కొనేవాడు ఉండడు. 300,400 రూపాయలకు క్వింటాలు కొనే వాడు ఉండడు దయచేసి దీనిని గ్రహించాలని కోరుతున్నాను. గిట్టుబాటు రేటు వుంటే రైతుకు ఏమి చేసిన చేయకపోయినా పైకి వస్తాడు. కూలివాడికి రేటు పెరుగుతోంది , కిరాణా కొట్టువాడు హాయిగా బ్రతుకుతున్నాడు, వ్యాపారం చేసేవాడు బిల్డింగ్‌లు కడుతున్నారు , ఉద్యోగస్థులకు 5 సంవత్సరాలకు ఒకసారి పే రివిజన్ కమీషన్ ఇస్తున్నాము, మన జీతాలు కూడా పెరగలేదనే పరిస్థితిలో శాసన సభ్యులం ఉన్నాము. రైతు పంటకు ప్రతి సంవత్సరం రేట్లు తగ్గిపోతే ఎట్లా జీవనం సాగిస్తాడు?రైతు పెట్టుబడి మీద రేట్లు తగ్గుతున్నాయా అంటే ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. కాబట్టి దీనిని పరిశీలించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. రైతుకు ఎట్లా మేలు చేద్దాము, గిట్టుబాటు రేటు గురించి మాట్లాడే దానికి కావాలంటే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయండి. కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుంచి ఇబ్బడిముబ్బడిగా ఎటువంటి ఆంక్షలు లేకుండా దిగుమతి చేసుకుంటున్నది. ఒకప్పుడు కిలో 40 రూపాయలకు కందిపప్పు అమ్మితే ఇప్పుడు 35 రూపాయలకు అమ్ముతున్నారు. పెసర పప్పు20,25 రూపాయలకు బజారులో దొరుకుతోంది. కన్‌జ్యూమర్‌కు చౌకగా దొరుకుతుంది నేను కాదనడం లేదు. ఇతర దేశాల నుంచి లక్షల క్వింటాళ్లు దిగుమతి చేసుకుంటున్నాము. ఇక్కడ ఉన్న రైతకు
రా.8.50

గిట్టుబాటు రేటు ఇచ్చి మనకు కావలసినంత పండిస్తున్నాడా అనే ఆలోచన మనం చేయడం లేదని మనవిచేస్తున్నాను. దిగుమతి చేసుకోవడమే సొల్యూషన్ కాదు రైతును పరిపుష్టి చేయకపోతే అతని కాళ్ల మీద అతను నిలబడే పరిస్థితి ని కల్పించకపోతే భవిష్యత్తులో ఆహారధాన్యాలు దేశంలో పండించరు. ఈ పంటలను వదిలేసి వేరేవైపుకు వెళ్లిపోతారు. కూలి వాళ్లు గ్రామాలలో కూలి దొరకకపోతే పట్టణాలకు వలస వెళుతున్నారు. ఆ విధంగా రైతు వేరే దారి చూసుకోవలసిన పరిస్థితి వస్తుంది. వరంగల్ జిల్లాలో 200 మంది పత్తి రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మిర్చి,ఇతర పంటలు పండించిన రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం 680 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. క్రాపు ఇన్సూరెన్సు గురించి మాట్లాడుతున్నారు బాగానే ఉన్నది. రైతులు తీసుకున్న అప్పుల మీద ఇన్సూరెన్సు రియంబర్సు అయినదా? లేదా? ఇంతవరకు ఎన్ని కోట్ల రూపాయలు రియంబర్సు ఇచ్చారు. కనీసం లెక్కలు అయినా చూశారా? ఒకసారి ఆలోచించండి. గత సంవత్సరం కరువు ప్రాంతాలకు ఇన్సురెన్సు ఆఫీస్ నుంచి బ్యాంకులకు మొత్తం రియంబర్సు అయి వాళ్ల రుణాలు తీరిపోయే విధంగా చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. దేశంలో రాష్ట్రం విద్యుత్ కనక్షన్స్ విషయంలో రెండవ స్థానంలో ఉన్నది బాగానే ఉన్నది. వాస్తవంగా 15 లక్షల కనక్షన్సు మాత్రమే ఇచ్చాము. పేపర్ మీద 21 లక్షల కనక్షన్సు ఇచ్చాము అని అంటున్నాము. 4 లక్షల కనక్షన్సుకు పోల్ ,వైర్ ఇవ్వలేదు. సర్వీస్ వైర్ తగిలించుకొని రైతులు మోటార్లు నడుపుకుంటున్నారు. సర్వీస్ వైర్ రాత్రిపూట దొంగలు తీసుకుని వెళుతున్నారు. రైతులు మళ్లీ కొనుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఈ సర్వీస్ వైర్ తగిలించుకుంటే

ట్రాన్సుఫార్మర్స్ కాలిపోతున్నాయి, మోటర్లు కాలిపోతున్నాయి. ఈ అసెంబ్లీలో నేను ఎన్నోసార్లు అడిగాను. రైతుల దగ్గర హెచ్.పి.కి 1300 రూపాయలు చొప్పున లక్షా 65 వేల రూపాయలు డిపాజిట్ కట్టించుకున్నారు. 3 సంవత్సరాల నుంచి కరెంటు బిల్లులు కట్టించుకుంటున్నారు . కాని ఇంతవరకు పోల్, వైర్ కనక్షన్ ఇవ్వలేదు కావలసినటువంటి ట్రాన్సుఫార్మర్స్ ఇవ్వలేదు. మాకు ఏమైనా జవాబు చెప్పవలసిన అవసరం వుంది. రైతులు చాలా బాధపడుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న రైతులకు కరెంటు పంపు సెట్లు కలిగిన వారికి ఉచితంగా కరెంటు ఇస్తేనే వాళ్లకు న్యాయం చేసిన వాళ్లం అవుతాము. ప్రభుత్వానికి రైతులకు ఉచిత కరెంటు ఇస్తే పోయే నష్టం ఏమిలేదు. వాళ్లను ఆదుకున్నవాళ్లం అవుతాము చెప్పి మీద్వారా రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. రైతులకు 3 ఫేజ్‌లు కరెంటు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. 9 గంటల కాదు 24 గంటలు కరెంటు ఇస్తే రైతుకు ఎప్పుడు వీలుంటే అప్పుడు పంపుసెట్టు ఉపయోగించు కునే అవకాశం ఉంటుంది. రైతులకు బ్యాంకుల ద్వారా ఇతోధికమైన రుణాలు ఇవ్వాలి . రైతుకు ఎకరానికి 10 వేల రూపాయలకు తగ్గకుండా సహకార బ్యాంకుల ద్వారా కాని క మర్షియల్ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. వేరుసెనగ ఎకరానికి 2,3 క్వింటాళ కంటే పండడం లేదు. కొత్త వంగడం 3,4 గింజలు లేకపోతే 10 క్వింటాళ్లు దిగుబడి వచ్చే విధంగా మనం చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది. పశుసంవర్ధక శాఖలో ఎన్నో లైవ్‌స్టాక్, సూపర్‌వైజరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి వీటిని వెంటనే భర్తీ చేయాలి. నా నియోజకవర్గంలో ఎల్లంపేట పరిసరాల్లో 4 గ్రామాలు ఉన్నాయి అక్కడ ఎల్.ఐ .యు.స్టాక్సు ఏమి లేవు. వాటిని మంజూరి చేయడానికి పశుసంవర్ధక శాఖ మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మహబూబాద్ చాలా ఓల్డు డివిజన్ ఆ సెంటర్లో పాలశీతలీకరణ కేంద్రాన్ని మంజూరు చేసి ఆ ప్రాంతంలో ఉన్న రైతులు వాళ్లు జీవనం సాగించే విధంగా అవకాశాలు కల్పించాలని తెలియచేస్తున్నాను . ఆ క్రెడిట్ ఈ ప్రభుత్వానికి వస్తుంది. అడవులు తరిగిపోతున్నాయి. అడవులు లేకపోతే పర్యావరణం చెడిపోయి వర్షాలు కురవక పోతే కరువు వస్తుందని మీకు తెలుసు. రైతులు టేకు చెట్లు పెట్టుకునే విధంగా బయోటెక్నాలజీ ద్వారా మొక్కలను తయారు చేయండి . డ్రిప్ ఇరిగేషన్ ను టేకు మొక్కలకు కూడా వర్తింప చేస్తే మా నియోజకవర్గంలో చాలామంది రైతులు పెట్టుకుంటారు. ఫారెస్టు మీద ఖర్చు పెట్టే కోట్ల రూపాయలు పండ్ల తోటలకు ఇవ్వండి . రైతు విధిగా 3,5 ఎకరాలు మామిడి తోట పెట్టాలని , వాళ్లకి పూర్తి సబ్సిడీ ఇచ్చి మొక్కలు ఇచ్చి, రుణాలు ఇస్తే ఆటోమ్యాటిక్‌గా ఫారెస్టు అభివృద్ధి అయ్యే అవకాశం ఉన్నది. గత సంవత్సరం మామిడి తోట రైతులకు సబ్సిడీ ఇస్తామన్నారు. ఆ సబ్సిడీ వెంటనే విడుదల చేయించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని చెప్పి మీ దగ్గర నుంచి సెలవు తీసుకుంటున్నాను.

రా.9.00

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు:- అధ్యక్షా, మన దేశంలో అలాగే మన రాష్ట్రంలో నూటికి అరభై ఆరు మందికి పైగా జీవనాధారమైన, అతి ప్రాముఖ్యత గల వ్యవసాయ రంగానికి సంబంధించిన డిమాండ్ గురించి చర్చ జరుగుతున్న సందర్భంలో గౌరవసభ్యులు చిన్నారెడ్డి, ధర్మారావు, నర్సింహయ్య బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఎర్రా నారాయణస్వామి, రెడ్యానాయక్, కిష్టారెడ్డి, వరదరాజులరెడ్డి, డా.పెదరత్తయ్య, సత్యనారాయణ గౌడ్ మొదలైన వారంతా చాలా విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే వారు కొన్ని ప్రధానమైన అంశాలను, ప్రశ్నలను లేవనెత్తారు. వాస్తవంగా దీనికి ఉన్నటువంటి ప్రాధాన్యం దృష్ట్యా చాలా సమయం తీసుకుని చెబుతామనుకున్నప్పటికీ, ఇప్పటికే ఉదయం నుంచి హౌస్ మొదలై 12గంటలు దాటి ఒక అరగంట కూడా అయింది, మొత్తం పనెండున్నర గంటలైంది కాబట్టి గౌరవ శాసనసభ్యుల సహనాన్ని పరీక్షించే ఆలోచన నాకు లేదు. చాలా విషయాలను ఇంతకుముందు బడ్జెట్ పేపర్స్‌లో, అలాగే నిన్న క్రాప్ ఇన్సూరెన్స్ సందర్భంగా సభలో వున్న గౌరవసభ్యులకు అందించినటువంటి నోట్సులో, అగ్రికల్చర్ పాలసీ గాని, గత సంవత్సరం వ్యవసాయ రంగంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు గాని, లేకపోతే ఈ ప్రస్తుత వర్ధమాన సంవత్సరంలో మేము చేపట్టే విషయాల గురించి, అలాగే నూతనంగా వున్నటువంటి పంటల బీమా పథకం మొదలైన వాటిగురించి వివరంగా తెలియజేయాలనే ఉద్దేశ్యంతో వాటిని అందించడం జరిగింది . ఎందుకంటే ఈ ప్రభుత్వానికి పారదర్శకత మీద పరిపూర్ణమైన విశ్వాసం వుంది కాబట్టి ప్రతిదీ ప్రజల దృష్టికి వెళ్లాలనే

అభిప్రాయంతో ఆవిధంగా చేశాము. అయిత ఇపుడు వాటిల్లోకి వెళ్లకుండా గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి జవాబు ఇవ్వడం నా ధర్మంగా భావిస్తున్నాను.

రైతుల పరిస్థితి ఏమీ బాగాలేదని అందరూ యునానిమస్‌గా చెప్పారు. గొర్రె తోక బెత్తెడు లాగా వుందని, గిట్టుబాటు ధరలు లభించడం లేదనే విషయాల మీద అందరూ కూడా ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారెడ్డిగారు వ్యవసాయ శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యేషన్ చేసినవారు, ఆయనకు వ్యవసాయ రంగం గురించి మంచి ఐడియా వుంది . బర్మానుంచి 50వేల టన్నుల బియ్యాన్ని ఇంపోర్టు చేశారు, పాకిస్తాన్ నుంచి షుగర్ ఇంపోర్టు చేశారు, మలేషియా నుంచి పామాయిల్ అగ్రిమెంటు అవుతోంది, బంగ్లాదేశ్ నుంచి రెడ్‌గ్రామ్ ఇంపోర్టు చేశారు, చైనా నుంచి సెరికల్చర్ సీడ్ కు సంబంధించి అగ్రిమెంటు అవుతోంది అన్నారు, వాస్తవమే, ఇందులో ఏమాత్ర ం అబద్ధం లేదు. ఈ సందర్భంగా మీద్వారా సభ దృష్టికి, గౌరవ సభ్యుల దృష్టికి, మన రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం దృష్టికి తీసుకెళ్లేదేమంటే, ఇది చాలా బాధాకరమైన పరిస్థితే. ఇది ఎందుకు వచ్చిందో కూడా మనం అర్థం చేసుకోవాలి.

10వ లోక్‌సభ కాలంలో నేను ఆరోజు లోక్‌సభ సభ్యునిగా వున్నపుడు, ఆనాడు అక్కడ వున్న కేంద్ర ప్రభుత్వం తాను తీసుకున్న నిర్ణయాల గురించి భారత ప్రజానీకానికి తెలియనీయలేదు. అమెరికా దేశంలో అయితే ఆ దేశంలో వున్నటువంటి చట్టం, అక్కడ వున్న కాంగ్రెస్ గాని సెనేట్ గాని పాస్ చేసిన చట్టం మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఇతర దేశాల చట్టాలు గాని, అంతర్జాతీయ సంస్థల్లో తీసుకున్న నిర్ణయాలుగాని, అగ్రిమెంట్లు గాని అమెరికాలో చెల్లుబాటు కావు **unless until they are ratified by the American Congress or Senate.** కాని ఈ దేశంలో 99కోట్ల ప్రజలకు, కోట్లాది మంది రైతుల భవితవ్యాన్ని శాసించే ''గాట్'' అగ్రిమెంట్ గురించి ఆనాడు ప్రజలకు కనీసంగా తెలియజేయవలసిన అంశాలను కూడా కేంద్రప్రభుత్వం వాళ్లు తెలియజేయకుండానే మన భారత ప్రభుత్వం తరపున అక్కడ సంతకాలు చేయడం జరిగిందనే విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ దేశంలో వుండే ప్రజలకు చాలా ఉపయోగంగా వుంటుంది, మంచి జరుగుతుందని, అభివృద్ధి చెందిన దేశాల్లో సబ్సిడీలు తగ్గుతాయని, మన దేశంలో మన వ్యవసాయ ఉత్పత్తులకు బ్రహ్మాండమైన మార్కెట్ ధరలు లభిస్తాయని, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందనే విధంగా చెప్పారు. కాని ఆవిధంగా జరుగలేదు. ఎందుకంటే ఆదేశాల్లో చాలా ఎక్కువగా వుంది. ఇంతకుముందు గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. అమెరికాలో ఈరోజు వ్యవసాయం 2శాతం మాత్రమే వుంది. యూరప్‌లో 6శాతం, జపాన్‌లో కూడా అంతే, ఆ దేశాల్లో ఒక్కొక్క రైతుకు కొన్ని వేల డాలర్ల సబ్సిడీలు ఇస్తున్నారు. అత్యంత స్థాయిలో వ్యవసాయ రంగంలో సబ్సిడీలు ఇస్తున్నారు. యూరప్‌లో దాదాపు 40శాతం నుంచి 50 శాతం, జపాన్‌లో 65శాతం, అమెరికాలో 25శాతం నుంచి 30శాతం సబ్సిడీ వుంది . వీటిల్లో కేవలం 20శాతం మాత్రమే అగ్రికల్చర్ మెజర్‌మెంట్ ఆఫ్ సపోర్టు తగ్గుతుంది, మిగిలిన 80 శాతం కంటిన్యూ అవుతూనే వుంటుంది . ఎక్స్‌పోర్టు సబ్సిడీల్లో గణనీయమైన భాగం 64శాతం కంటిన్యూ అవుతూనే వుంటుంది .

గౌరవ సభ్యులు ప్రధానంగా ఆవేదన వ్యక్తం చేసిన విషయం మార్కెట్ యాక్సెస్ . మన దేశంలోకి స్వేచ్ఛగా ఇతర దేశాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసే విధంగా మనం అగ్రిమెంట్ ఆన్ అగ్రికల్చర్‌లో ఒప్పుకుంటున్నామని చెప్పి బ్లాక్ అండ్ వైట్‌లో అక్కడ సంతకం పెట్టామన్న నగ్న సత్యాన్ని సభకు గుర్తు చేయవలసిన అవసరం వుంది . మనకు బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ ప్రాబ్లమ్ వుంది, కండిషన్స్ మనకు అప్లై కావని ఈరోజు చెప్పారు. కాని కొద్దిరోజుల్లోనే మన్మోహన్‌సింగ్ చేసిన ఎకనామిక్ రీఫార్మ్స్‌గాని, ఎకనామిక్ రీస్ట్రక్చర్, ఫైనాన్షియల్ మెజర్స్ వల్ల గాని క్రమేపీ దేశంలో ఫారెన్ రిజర్వ్స్ పెరుగుతూ వచ్చాయి . అమెరికా ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లో అయితే, నో మోర్, ఇది మాకు వర్తించదు, మీరు తప్పకుండా మార్కెట్ యాక్సెస్‌కు ఒప్పుకోవలసిందేనని పట్టుబడితే అంగీకరించడం జరిగింది . మన దేశంలో 1986-88 మధ్య కాలంలో మన ఉపయోగిస్తున్న, వాడకుంటున్న వ్యవసాయ ఉత్పత్తుల్లో మూడు శాతం మినిమమ్ యాక్సెస్ కంపల్సరీగా మనం తీసుకోవలసిన అవసరం ఏర్పడింది

. మినిమమ్ ఇంపోర్టు చేయవలసిన అవసరం ఏర్పడింది . అలాగే కరెంట్ యాక్సెస్ పేరుతో 2001 సంవత్సరనుంచి రాబోయే కాలంలో ఆరు శాతం వరకు దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది .

ఈనాడు మన దేశంలోకి అవసరం వున్నా లేకపోయినా మనం కొన్ని పంటల విషయంలో స్వయంసమృద్ధి సాధించినా దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉదాహరణకు రూ .30వేలు ఉన్నటువంటి పామాయిల్ రూ.9500 కోట్ల విలువ చేసే పామాయిల్‌ను దిగుమతి చేసుకోవడం వల్ల మన దేశంలో ఈరోజు రూ .18వేలకు పడిపోయి, మిల్లుల వారు రూ.2300 కంటె ఎక్కువ ఇవ్వమని అంటే నిరుడు రైతులకు రూ.3000లభిస్తే , ఈ సంవత్సరం రూ. 2300 లు కూడా వచ్చే పరిస్థితి లేదు. తోటలన్నీ పీకేయవలసిన పరిస్థితి వచ్చింది . దేశంలో అత్యధిక స్థాయిలో మన రాష్ట్రంలో 30వేల హెక్టార్లలో పామాయిల్ పంట పండిస్తున్నాము. తక్కువ ఏరియాలో ఎక్కువ ఎడిబుల్ ఆయిల్‌ను తీయడానికి అవకాశం వుంటుంది ఈ పామాయిల్ ఫార్మింగ్‌లో . అందువల్ల గౌరవ ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రితో, అక్కడ వుండే వ్యవసాయ మంత్రిగారితో మాట్లాడి మనం ఈరోజు రైతుకు రూ.2750 ఇస్తున్నాం .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.450 చొప్పున సబ్సిడీ భరించి ఈవిధంగా ఇవ్వడం జరుగుతోందని మనవి చేస్తున్నాను.

దాదాపు వ్యవసాయ రంగానికి సంబంధించి ఇంతకుముందున్నటువంటి రీస్ట్రిక్షన్స్ అన్నీ కూడా ఎత్తేశాం . ఈరోజు గౌరవ సభ్యులు ఒకరు చెప్పినట్లుగా మన దేశం ప్రపంచంలో పాల ఉత్పత్తిలో, పాల ఉత్పత్తుల ఉత్పత్తిలో మొదటి స్థానంలో వున్నప్పటికీ మన దేశంలోకి యూరో పియన్ యూనియన్ నుంచి పాల ఉత్పత్తులు దిగుమతి చేసుకునే పరిస్థితులు వచ్చి భవిష్యత్తులో కొన్ని కోట్ల మంది జీవనాధారమైన, వ్యవసాయంతో చన్నీళ్లకు వేడి నీళ్లనే విధంగా వుండే పాడిపరిశ్రమ ద్వారా, పశుపోషణ ద్వారా జీవనం గడిపే వారి విధానాల్లో గణనీయమైన ఇబ్బందులు కలిగే పరిస్థితి ఈనాడు మన ముందు వుందని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈరోజు we can not go back ఎందుకంటె గాట్‌లో భారతదేశం వ్యవస్థాపక దేశాల్లో ఒకటిగా వుంది . అయితే మన ప్రయోజనాలు కాపాడుకునే విధంగా మనం ఏనాడు కూడా వ్యవహరించలేదు. పైపెచ్చు ఈ దేశ ప్రజలకు తెలియనీయలేదు. ప్రజలను దానికి సంసిద్ధులను చేయలేదనే విషయాన్ని గుర్తు పెట్టుకుని, జరిగిందేదో జరిగింది, దీన్ని ఏవిధంగా మనం అధిగమించాలి, ఎలా ఓవర్‌కమ్ చేయాలి, అందుకోసం మన రైతాంగం వ్యవసాయ ఉత్పత్తుల్లో సమస్యను తెలుసుకుని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించగలిగినపుడు అలాగే మరింత నాణ్యతతో కూడిన వ్యవసాయ ఉత్పత్తులను తీయగలిగినపుడే ఈ పరిస్థితిని ఓవర్‌కమ్ చేయడానికి స్కోప్ వుంటుందని మనవి చేస్తున్నాను. అలాగే కేంద్ర స్థాయిలో కేవలం కామర్స్ మినిస్ట్రీ వాళ్లే ఎక్స్‌పోర్ట్స్, ఇంపోర్ట్సు కు సంబంధించిన పాలసీ డెసిషన్లు తీసుకుంటున్నారు.
రా.910.

ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకు , రాష్ట్రాలకు అధికారం వున్నప్పటికి కూడా రాష్ట్రప్రభుత్వాలను సంప్రధించకుండా వారే నిర్ణయం తీసుకోవడం వల్ల నష్టం జరుగుతోంది . కాబట్టి, కేంద్రంలో వున్న కామర్సు మంత్రిత్వశాఖ, అక్కడ వున్న వ్యవసాయశాఖ ,ఆర్థికశాఖతో సర్వీసుకు గాని, కమొడిటి గురించి గాని, తీసుకోబోతున్నారో, వాటి గురించి రాష్ట్రప్రభుత్వాలను కాన్ఫిడెన్సులోకి తీసుకుని చర్చించాలి . ఆ విధంగా చేస్తే, దానికి వున్న ఇబ్బంధికరమైన పరిస్థితిని ఓవర్‌కవ్ కావడానికి అవకాశం వుంటుందని మీద్వారా మనవిచేస్తున్నాను . అట్లాగే, గౌరవసభ్యులు బడ్జెటరి ఎలొకేషన్స్ గురించి చెప్పారు . వాస్తవమే . వ్యవసాయ రంగానికి సంబంధించినంతవరకు పూర్తిగా మనకు కొన్ని ఇబంధులున్నాయి . గౌరవ ముఖ్యమంత్రిగారు వ్యవసాయానికి సంబంధించి మన రాష్ట్రాన్ని మనం అక్షరక్రమంలో కాకుండా అభివృద్ధి క్రమండలో కూడా మొదటి స్థానంలో నిలబెడుతున్నారు . అలాగే, స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది . వ్యవసాయం, హార్టికల్చరు, ఎనిమల్ హస్బండరి, పౌల్ట్రి , ఫిషరీస్ ఈ రంగాలకు ఆ రకంగా తీసుకోవడానికి పారదర్శకతను పాటిస్తున్నారు . ఎగ్రికల్చరు మార్కెట్‌ను , డిపార్టుమెంటుకు వున్న నిధుల గురించి

వ్యవసాయాభివృద్ధికి ఖర్చుచేయడానిక ముఖ్యమంత్రిగారు ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నారని మనవి చేస్తున్నాను . ఆ గవర్నమెంటు అట్లా చేసిందని కాదు . కర్ణాటక రాష్ట్రం గురించి చెప్పారు . రాయలసీమ జిల్లాలో, వేరుశనగ విత్తనాలు ఇచ్చినప్పుడు 16 రూపాయలకు ఇస్తుంటె, 15 రూపాయలకే అనంతపూర్ జిల్లాలో , అక్కడ రైతు సోదరులు , సంఘాలు కలిసినప్పుడు వెంటనే ముఖ్యమంత్రిగారు అంగీకరించి, దాదాపు 9 కొట్ల రూపాయలు సబ్సిడీ భారం పడినప్పటికీ కూడా 2 లక్షల 30 వేల క్వింటాళ్లు విత్తనాన్ని ఇవ్వడం జరిగిందని మీకు మనవిచేస్తున్నాను . ఇంకా చెప్పారు గౌరవసభ్యులు – అనంతపూర్ జిల్లాలో తెగులు గురించి చెప్పారు . వెంటనే ముఖ్యమంత్రిగారు ఏమైనా సరె పంటను వీలైనంతవరకు కాపాడాలని రైతులకు మేలు జరగాలని, నష్టపడకూడదనే ఉద్దేశ్యంతో, నిర్ణయం తీసుకుని ప్రకటించారు . ఆయిల్ పామ్‌కు సంబంధించి కూడా, ప్రక్క రాష్ట్రాలతో పోల్చుకోకుండా మనం ముందు నుంచి నిర్ణయం తీసుకొని, అమలు చేస్తున్నాము . ప్రభుత్వం కేంద్రప్రభుత్వం నుంచి వచ్చినా రాకపోయినా we have got our own responsibility towards the interest of our farmers. ఉద్దేశ్యంతో, దానిని కంటిన్యూ చేస్తున్న పరిస్థితి వుంది . అట్లాగే గత సంవత్సరం (డా టీకు సంబదించి ఎప్పుడు కుడా లేదు 136 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడిగా ఇచ్చిన పరిస్థితి వుందని మీకు మనవిచేస్తున్నాను . అట్లాగే సోదరులు చెప్పారు –రైతులయొక్క ఆత్మహత్యల గురించి చెప్పారు . ప్రత్యేకించి కాటన్, చిల్లి, రెడ్ గ్రామ్ , టొబాకొ గురించి చెప్పారు . కాటన్ విషయంలో, మీరు ప్రత్యేకంగా వరంగల్ జిల్లా గురించి చెప్పారు . ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వాస్తవమే . మనం చాల అధికమైన కాస్టు కల్టివేషన్‌లో పెడుతున్నాము . మహారాష్ట్ర, గుజరాత్‌తో పోలిస్తే దాదాపు నాలుగురెట్లు, ఎక్కువగా మన కల్టివేషన్ కాస్టు వుంది . ఎక్కువగా ఉత్పత్తికి ఖర్చుచేస్తున్నాము . అవసరానికి మించి ఖర్చుచేయడం, ఎరువులను, పురుగుమందులను, వాడడం ఆకారణం వల్ల వాతావరణం అనుకూలించక తరచుగా వర్షాలు పడి వృధా అయి మళ్లీ మళ్లీ పెట్టుబడి పెట్టడం ఈ రకంగా చేసేటప్పుడు దిగుబడి తగ్గిపోయి అప్పు తీర్చడం ఎట్లాయని భాధతో అనేక మంది సోదరులు మానసిక ధైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకున్నారు . దురదృష్టకరమైన విషయం . అయినా వారిని కాపాడాలి . వారి ప్రాణాలను తీసుకురాలేము కాని , ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకుంటున్నది . లోగడ గుంటూరు జిల్లాలో 40 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు . నగలు కూడా తాకట్టు పెట్టే పరిస్థితుల్లో వరికి ఒక్కరుపాయి కూడా సహాయం రాలేదు . కాని, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వమే రైతులకు వారి యొక్క కుంటుంబాలను ఇ ఆదుకోవడానికి లక్ష రుపాయలు సహాయం ఇవ్వడం కాకుండా, చీడ పీడలవల్ల జరిగిన నష్టానికి , ప్రకృతి వైపరిత్యాల వల్ల జరిగిన నష్టానికి రైతులను ఆదుకునే పరిస్థితి వుంది . కేంద్రప్రభుత్వం నుంచి మనకు రిలీఫ్ రూపంలో సహాయం పొందడానికి ఈరోజు ఆస్కారం ఏర్పడింది . అట్లాగే చిల్లీస్ కూడా చెప్పారు .

(అంతరాయం )

చాలా క్లుప్తంగా చెపుతున్నాను . చిల్లీస్ విషయంలో మనదేశం ప్రపంచం మొత్తం దేశాల్లో కంటె ఎక్కువగా పండిస్తున్నాము . దాదాపు 350 కోట్ల రూపాయలు చిల్లీస్ ఈరోజున కోల్డు స్టోరేజ్‌లో వున్నాయి . కాబట్టి, రాష్ట్రంలో వున్న రైతాంగానికి చిల్లీస్ పంటను ఈ సంవత్సరం మనం కొంత నియంత్రించుకోవలసిన అవసరం వుంది . ఆ క్రాప్‌ను తగ్గించుకోవాలి . ఆల్టర్‌నేటివ్ క్రాప్‌ను వేసుకుంటారని మీద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను . విత్తనాల గురించి గౌరవసభ్యులు చెప్పారు . కేంద్రప్రభుత్వాన్ని దీని గురించి అడుగుతున్నాము . సీడ్ ఏక్టులో మార్పులు ఏసి, ఇంకా స్ట్రాంగుగా , స్ట్రెంతెన్ చేయాల్సిన అవసరం వుంది . ఇంకా ఆ పని జరగాల్సి వుంది . శ్రీ వరదరాజులు రెడ్డిగారు చెప్పారు . కాబట్టి, గ్రామాల్లో విత్తనాలను స్వయంగా తయారు చేసుకోవాలి . సీడ్ విలేజ్ కమిటిని స్ట్రెంతెన్ చేయాలి . నాణ్యమైన విత్తనాలను తయారు చేయాలని అభిప్రాయం కూడా ప్రభుత్వానికి వుంది .. అందుకని ఎన్నడూ జరగనివిధంగా, 2 లక్షల 5 కిలోలు గలవి పాకెట్లను – ఫౌండేషన్ సీడ్‌ను మొట్టమొదటిసారిగా అంధించామని

తెలియచేస్తున్నాను అంతేకాకుండా, గౌరవసభ్యులు కొంతమంది చెప్పారు, ఈ సీడ్‌లో స్పూరియస్ – సబ్‌స్టాండర్డు విత్తనాలు చాలా వస్తున్నాయని అన్నారు అందుకు కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నాము. రేడ్స్ చేస్తున్నాము. పట్టుకుంటున్నాము. సీజ్ చేస్తున్నాము. ఈ మధ్య కొందరు సాచెట్స్ తయారు చేసి మార్కెట్ చేయాలని ట్రై చేశారు. వారిని పట్టుకోవడమేకాకుండా, తప్పు చేసిన వారిని అనేక రోజుల పాటు జైలులో వుండేటట్లుగా, ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నది. సీడ్ టెస్టింగు లాబరెటరిని స్ట్రెంతెన్ చేస్తున్నాము. పెస్టిసైడ్స్ విషయంలో కూడా చంద్రబాబునాయుడుగారు కేంద్రప్రభుత్వంతో 1986 ఇన్‌సెక్టిసైడ్స్ ఏక్టును స్ట్రెంతెన్ చేయాలని అడగడం జరిగింది. లేకపోతే రైతులు నష్టపోతారు. అక్రమ లాభాలను ఆర్జిస్తున్న పెస్టిసైడ్స్ మాన్యుఫ్యాక్చరర్స్ చాపల్లాగా జారిపోతున్నారు. పనిచేయాలని ముఖ్యమంత్రిగారు చెపుతున్నది కేంద్రప్రభుత్వం అంగీకరించింది. దానిపై ఏక్టులో మార్పులు పార్లమెంటులో పాసు చేస్తుంది. కఠినంగా రేడ్సు చేస్తున్నాము. పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ కు లైసెన్సు ఇష్యూ చేసేటప్పుడు గ్రాడ్యుయేట్స్‌కు, డిప్లొమా హోల్డర్స్‌కు అవకాశాలు కల్పించాలని వుంది. ఇందాక సభులు చెప్పారు. ఎగ్రికల్చరు మార్కెటింగు కమిటిలో శిక్షణా తరగతులు ఎందుకు పెడుతున్నారు అన్నారు. ఇది న్యాయం కాదని మనవిచేస్తున్నాను మొట్టమొదటిసారిగా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆనాటి నుంచి ఎక్సుటెన్షన్ విధానం వుండడం కరెక్టు కాదని, సైమల్టేనియస్‌గా ఫార్మర్స్‌కు అన్ని విషయాలు చెప్పాలని, పెట్టాము. ఫలితంగా అంతకు ముందు దాదాపుగా 11 వేల టన్నుల పెస్టిసైడ్స్‌ను, టెక్నికల్‌గా యుటిలైజేషన్ ఈరోజు 4 వేల టన్నులకు తగ్గిపోయింది. ఈరోజు హార్డు ఫ్యాక్టు ఏమిటంటె, కృష్ణా,గుంటూరు, కోస్తా, గోదావరి జిల్లాలలో చూస్తే ఆశ్చర్యకరమైన విషయం ఒకటి వుంది. మాస్ ప్రొడక్షన్ మూలంగా ఎక్కువ ఎరువులు వాడడం వల్ల ఎక్కువ రెసిడ్యూస్ వున్నాయని ప్రయోగంలో తెలిసింది. మనం పండిస్తున్న ఆహార పధార్ధాలు గాని, పంటలుగాని, డెవలప్‌మెంటు కంట్రీస్‌కు వెళ్లేటటువంటి పరిస్థితులు వుండడం లేదు. దానికి కారణం ఏమిటంటే, మనం ఎక్కువగా పురుగుల మందులు వాడుతున్నాము. మన పంటల ఎక్కువగా ఉండిపోతున్నాయి. ఆ దేశాల్లో వీటిని

రా.9.20

బాడ్‌గా, ఎక్కువ కంటెంట్సు ఉండడం వల్ల అనుమతించడం లేదు. ఆర్గానిక్ ఫెర్టిలైజర్ ద్వారా, కంపోస్టు ఎరువుల ద్వారా పండించితే చాలా మంచి ధర వచ్చే అవకాశం వుంది. ఇంకా టి. గురించి చెప్పారు. మన తేయాకును ఆర్గానిక్ ఎరువుల ద్వారా పండించడం లేదు. అందువల్ల ధర తగ్గుతున్నది. మన రాష్ట్రంలో కుడా వరి, ఇతర పంటలకు, హార్టికల్చరు, గార్డెన్స్‌కు ఆర్గానిక్ ఎరువులను ఎక్కువగా వాడాలి. వెంటనే కెమికల్ ఎరువులను అంతా మానేయాలి. పశువుల ఎరువు, కంపోస్టు ఎరువు, గ్రీన్ మాన్యూర్ వాడడం వల్ల మనం తయారు చేసే పంటల ఉత్పత్తులు కల్టివేట్‌చేయడం ఈరోజు చాలా అవసరం. We are subjected to the cold-war competitive atmosphere. ఆ విధంగా ఆపాలని మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు చాలామంది క్రెడిట్ గురించి చెప్పారు. 1994 – 95 నాటికి కేవలం 2,16o కోట్లు వుంటె, గత సంవత్సరం 4,200 కోట్లు ఇచ్చాము. 6 వేల కోట్లు పంటల రుణాలను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఆ రకంగా కార్యక్రమం తీసుకున్నాము. ముఖ్యమైన విషయం – ఇందాక గౌరవసభ్యులు చెప్పరు. అసలు వ్యవసాయ డిపార్టుమెంటును తీసివేసినాగాని బాధలేదన్నారు. శ్రీ జి. చిన్నారెడ్డిగారు ఎగ్రికల్చరు డిపార్టుమెంటులో పోస్టు లు ఖాళీ వున్నాయన్నారు. ఈనాడు చంద్రబాబునాయుడు ప్రభుత్వం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం వాస్తవ పరిస్థితిని ఫార్మర్స్‌కు తెలియపరచాలని చేయడం జరిగింది. మామూలుగా వారి ప్రాంతాల్లో పండించడమే కాకుండా ఇతర ప్రాంతాలలో ఎట్లా వుంది, ఈ సమయంలో మార్కెట్ ఎట్లా వుంది, ఇతర దేశాల్లో ఎట్లా వుండవచ్చు అందుకు అనుసరించవలసిన పద్దతులు చేపట్టాలని సీ – సా. కె వి. పాయింటు ద్వారా రైతాంగనికి తెలియపరచాలి అని చాలా పెద్ద కార్యక్రమాన్ని తీసుకున్నాము. గ్రామాల్లో చదువు రానటువంటివారికి చిన్న రైతులదగ్గరికి వెళ్లి చెప్పవలసిన అవసరం వుంది. ఆ విధంగా ఎడ్యుకేట్ చేయడం

జరుగుతోంది . ఆ విధంగా చేసి ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా మన రాష్ట్రంలో రైతాంగంయొక్క శ్రేయస్సును కాపాడడంలో ఎప్పుడు కూడా ఈ ప్రభుత్వం వెనుకాడదని మీకు మనవిచేస్తున్నాను . ఎగ్రికల్చరు యూనివర్సిటి గురించి ఒక మాట చెప్పలి . ఆచార్య ఎన్జి . రంగా యూనివర్సిటి, బెస్టు యూనివర్సిటిగా అవార్డు తీసుకున్న విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ముఖ్యమంత్రిగారు అందిస్తున్న సహాయసహకారాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం వుంది . గౌరవసభ్యులకు ఎప్పుడు అయినాసరె, వ్యవసాయరంగానికి సంబంధించిన ఏ విషయంలో అయినా చెప్పవచ్చు . ఒకాయన, జాయింటు డైరెక్టరు, ఎగ్రికల్చరు డిపార్టుమెంటులో చాలా పొరపాటు చేశాడని, కరప్టు అని చెపుతున్నారు . తప్పనిసరిగా పరిశీలించడం జరుగుతుంది . అతను తప్పుచేస్తే చర్య తీసుకుంటాము . స్పష్టంగా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు . మంచివ్యక్తులను ఫోకల్ పాయింటులో వేయండి? అటు వంటి క్యారెక్టరు లేని వారిని ఫోకల్ పాయింటులో వేయకూడదన్నారు .రైతులు వారు శ్రమపడి, ఖర్చు పెట్టే ప్రతి రూపాయి సద్వినియోగం అయ్యేటట్లుగా ప్రభుత్వం కృషిచేస్తుందిని మనవిచేస్తున్నాను . గౌరవసభ్యులు కొంతమంది కట్మోషన్స్ ఇచ్చారు . అవన్ని కూడా నేను చెప్పిన దాంట్లో వచ్చాయి . ఆజాద్ ఫౌండేషన్ గురించి చెప్పారు . అది మాపరిధిలో లేదు . అన్ని విషయాలు కవర్ అయ్యాయి కాబట్టి, కట్మోషన్స్ను విత్డ్రా చేస్తూ, ఈ డిమాండ్సును ఆమోధించవలసిందిగా కోరుతున్నాను .

SRI P.ASHOK GAJAPATHI RAJU: Through you, I want to make one submission. The parliamentary courtesies demand the presence of those Members who have raised problems. They must be present in the House to hear the reply of the Minister. These are the norms adopted in parliamentary democracy.

(అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- శ్రీ పి . అశోకగజపతిరాజుగారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను . మాకు కూడా లాప్టాప్ ఇస్తే మేము కూడా ఆడుకుంటూ కూర్చుంటాము .

శ్రీ చిక్కాల రామచంద్రరావు – శ్రీ జి .చిన్నారెడ్డి, శ్రీ నర్సింహయ్య, శ్రీ సత్యనారాయణ గౌడ్, శ్రీ పెద రత్తయ్య, శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ రెడ్యానాయక్గారు అందరూ కలిసి అడిగారు . సమాధానం మాత్రము చెపుతాను . శ్రీ జి .చిన్నారెడ్డిగారు , రాష్ట్రంలో సహకార సంఘాలద్వారా రైతులకు కావలసిన రుణాలు ఇవ్వడం లేదని చెప్పారు . ఆంధ్రరాష్ట్రంలో రైతుల అవసరాలను తీర్చడానికి , మన రాష్ట్రంలో వున్న 27 కమ్మర్షియల్ బ్యాంకులు, సహకార బ్యాంకులు కలిపి 10 వేల కోట్లు రుణాలు ఇస్తుంటె, అందులో 4 వేల 189 కోట్లు సహకార సంఘాలు ఇస్తున్నాయని తెలియచేస్తున్నాను . రైతులకు 15 శాతం ఇస్తున్నాము . ఎల్టి . లోన్ అయితే, దేశం మొత్తం లో 2వ స్థానంలో వున్నాం . ఎస్టి లోన్స్ విషయంలో 4వ స్థానంలో వున్నాం . నర్సింహయ్యగారు బోగస్ సభ్యుల గురించి చెప్పారు . బోగస్ సభ్యులను నిరాదరించాలని చెప్పారు . చంద్రబాబునాయుడుగారు దీని విషయంలో చంద్రబాబునాయుడుగారు కమిటి వేశారు . బోగస్ సభ్యులను నిర్ణయించడానికి చర్యలు తీసుకున్నాము . కట్మోషన్స్ విత్డ్రా చేసుకుని సహకార శాఖ యొక్క డిమాండును పాసు చేయాలనికొరుచున్నాను .

శ్రీ బి . వీరారెడ్డి :- గౌరవసభ్యులు మాట్లాడుతూ, మార్కెటింగు సంఘాలద్వారా విత్తనాలను, పురుగుమందులను అందించాలని సలహా ఇచ్చారు . రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటిలో మేలైన విత్తనాలు, అమ్ముతున్నాము . లాభాపేక్ష లేకుండా, అమ్ముతున్నందువల్ల రైతులకు చౌకగా దొరుకుతున్నాయి . కాని 33 కోట్ల విలువైన విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను అమ్మారు . ఈ ఏడాది 21 .71 కోట్లు ఇందుకోసం కేటాయించడం జరిగింది . అదనంగా 50 కోట్లు విలువైన ఎరువులు, పురుగుమందులను అమ్మాలనే లక్ష్యంగా పెట్టుకున్నాము . కాబట్టి, ఈ డిమాండును ఆమోధించవలసిందిగా కోరుచున్నాను .

శ్రీ సిహెచ్ . అయ్యన్న పాత్రుడు ; అధ్యక్షా, మన రాష్ట్రంలో 23 శాతం అడవులు వున్నాయి . దీనిని 33 శాతం వరకు పెంచాల్సినవ అవసరం వుంది . అందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్న సంగతి తెలుసు . వనసంరక్షణ సమితుల ద్వారా 16 లక్షల హెక్టార్లలో టేకప్‌చేయడం జరిగింది . నీరు – మీరు కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను పెంచడానికి కాంటూర్స్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిరిదే . ముఖ్యమంత్రిగారు 3వేల సీడ్లింగ్సు తయారు చేసి ఫారెస్టు ఏరియాలో పెంచడం జరిగింది . శ్రీ నర్సింహయ్యగారు మాట్లాడుతూ, మొక్కలను రెండుకాళ్ల మేకలు మేస్తున్నాయని అన్నారు . రెండుకాళ్ల మేకలు కాదు నాలుగుకాళ్ల మేకలు అని మనవిచేస్తున్నాను . ప్రభుత్వం ద్వారా 1999 – 2000 సంవత్సరంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రభుత్వం అటువంటి వారిని పట్టుకోవడం జరిగింది . 3500 కేసులు పెట్టాము . ఈ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయడం జరిగింది . సభ్యులు అనేక సలహాలు ఇస్తారు అనుకున్నాను . ఇద్దరు మాత్రమే సలహా ఇచ్చారు . నిన్న ముఖ్యమంత్రిగారు ఈ సబ్జెక్టు మీద డిస్కషన్ జరిగినప్పుడు చెప్పారు . చాలామంది పాల్గొన్నారు . ఈ డిపార్టుమెంటు చాలా బాగాపనిచేస్తున్నది అన్నారు . చాలా సంతోషం . ఈ డిమాండును ఏకగ్రీవంగా పాసు చేయాలని మనవచేస్తున్నాను .

డా. ఎన్ . జనార్దన్‌రెడ్డి :- అధ్యక్షా, మా డిపార్టుమెంటు కు తక్కువ సమస్యలు ఉన్నట్లు వున్నాయి . Now news is good news. Bad news is past.
రా.9.30

నాకు బాధ్యత వుంది . గౌరవనీయులైన చిన్నారెడ్డిగారు , ధర్మారావుగారు, నర్సింహయ్యగారు, బైరెడ్డి రాజశేఖరర్డెగారు, వేణుగపాలరెడ్డిగారు, నారాయణస్వామిగారు, సత్యనారాయణ గౌడుగారు, పెదరత్తయ్యగారు, వరదరాజులురెడ్డ.గారు, కిష్టారెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు మాట్లాడినా – ఒకరు ఇద్దరు సభ్యులు మాత్రమే నాయొక్క డిపార్టుమెంటు గురించి మాట్లాడారు . ఇంకా కొన్ని సమస్యలు ఉన్నట్లు ఉన్నాయి . ఆ సమస్యలను ఈ డిపార్టుమెంటు గురించి కూడా అవగాహన చేసుకోవలసిన బాధ్యత వుంది . అందుకోసం ఎక్కువ సమయాన్ని కేటాయించవలసిందిగా స్పీకరుగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- చాలు అధ్యక్షా , మిగతా వారి కంటె ఎక్కువ టైమ్ తీసుకుంటున్నరు .

డా. ఎన్ . జనార్దనరెడ్డి :- అధ్యక్షా, 1800 కోట్లకు సంబంధించిన డిమాండును పాసుచేసుకుంటున్నను . దేశంలో ఎక్కడా లేని విధంగా పంపిణీ వ్యవస్థ మన రాష్ట్రంలో వుంది . దాని గురించి పూర్తిగా అవగాహన చేసుకోవడం అవసరం వుంది . ఈ డిపార్టుమెంటు, ఆహారధాన్యాల సేకరణ, ప్రజాపంపిణీ వ్యవస్థ, నిత్యావసరసరుకుల పంపిణీ వివిధ నియంత్రణలను అమలు చేస్తున్నాము . 1986 వినియోగదారుల పరిరక్షణా చట్టాన్ని అమలు చేయవలసిన అసరం వుంది . దీపం లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నాము . ఆహార ధాన్యాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది . ఎక్కడ అయితే లెవి ఆర్డర్‌ను నిర్ణయించుకున్నప్పుడు 38. 27 లక్షల మెట్రిక్

టన్నులు గా అనుకుంటె, ఈనాడు 55 లక్షల టన్నులు ఇచ్చాము . ఇంకా ఇవ్వడానికి ఆహారధాన్యాలు సమృద్ధిగా వున్నాయి . గత 5 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాల ద్వారా ఇంత ధాన్యాన్ని మనం పండించుకోగలిగాము . ఈ ప్రజాపంపిణీ వ్యవస్థ దేశంలోనే అత్యుత్తమంగా మన రాష్ట్రంలో నడుస్తున్నది . అతిశయోక్తి కాదు . 40501 రేషన్ షాపులు ఈనాడు నిత్యావసర వస్తువులను అందిస్తున్నాయి . ఇది అంతా ప్రజలకు తెలియచేసే ప్రయత్నం చేస్తున్నాను . కొద్దిగా ఒపిక పడితే 10 నిముషాల్లో ముగిస్తాను . ఏ రాష్ట్రప్రభుత్వం కూడా ఈనడు రైతుమీద , పేద ప్రజల కోసం పట్టెడు అన్నం పెట్టాలనే కార్యక్రమం మీద వెయ్యి ఆరు కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నదని సవినయరిగా మనవిచేస్తున్నాను . దేశంలో వుండే అన్ని రాష్ట్రాలకంటె కూడా మెరుగ్గా పనిచేస్తున్నది .

(అంతరాయం )

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి :- మీరు హౌసును ఎడ్జరన్ చేయండి – రేపు పెట్టుకోండి ....

డా. ఎన్ . జనార్దనరెడ్డి :- అధ్యక్షా, ఈనాడు 23 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నాము . దాదాపు ఒక కోటి 13 లక్షలు కుటుంభాలకు సరఫరా చేస్తున్నాము . ఈ రాష్ట్రం యొక్క పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని, మినిమం కాలరీస్ అంధించాలనే ఉద్దేశ్యంతో కోటీ 13 లక్షల కుటుంభాలకు ఇస్తే కేంద్రం కేవలం 5 కోట్ల 25 లక్షలు మాత్రమే దేశంలో ఇవ్వడం జరిగిందని మీకు మనవిచేస్తున్నాను . మొట్టమొదటిసారిగా మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దీపం పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది . 10 లక్షలు రూరల్ ఏరియాలో, 5 లక్షలు అర్బన్ ఏరియాలో ఇవ్వడానికి నిర్ణయం తీసుకుని మొత్తం 15 లక్షల కనెక్షన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది . దేశంలో ఎక్కడా లేనివిధంగా ధరలు అదుపులో వున్నాయి . ఆంధ్ర రాష్ట్రంలో అతితక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు దొరుకుతున్నాయి . వరదలు వస్తే, ఆ ప్రాంతాలకు అధికారులు వెళ్లి, బియ్యం అంధించడం జరిగింది . ప్రజలకు అందుబాటులో వుండి, సహాయసహకారాలు చేపట్టడం జరిగింది . ఈనాడు .....

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- మంత్రిగారికి ఈ మధ్య మైకు దొరికినట్లు లేదు . మేము దొరికినట్లున్నాము......

డా. ఎన్ . జనార్దన్రెడ్డి :- నేను ఎక్కడికి వెళ్లినా జనం వెంటనే వుంటారు .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- మంత్రిగారు చాలా ఉత్సాహంగా వున్నారు . దయచేసి అడ్జరన్చేయండి? రేపటిరోజు కంటిన్యూ చేస్తాము .

శ్రీ ఎన్ .ఇంద్రసేనరెడ్డి :- రేపు పెట్టుకుందాము . వదిలిపెట్టండి ......

డా. ఎన్ . జనార్దనరెడ్డి :- నర్సింహయ్యగారు కూపన్స్ గురించి చెప్పారు . వైట్ కార్డు అందరి దగ్గర వుంటాయి . వాటిలో కొన్ని బోగస్ కార్డులు వన్నాయి అవి దుర్వినియోగం అవుతున్నాయని కూపన్లు ఇవ్వడం జరిగింది . దయచేసి గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి . కూపన్ల ద్వారా దుర్వినియోగం అరికట్టాలని వుంది . కాని మరేమి కాదు .

రా.9.40

అదే విధంగా ఇంకో విషయం కూడా చెప్పారు. వరల్డ్ బ్యాంక్ చెప్పారు కాబట్టి కూపన్స్ ఇచ్చారు అన్నారు. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. మేము ఈనాడు ఏ కార్యక్రమం తీసుకున్నా వారికి వరల్డ్ బ్యాంక్ ఒక్కటే కనిపిస్తున్నది. వరల్డ్ బ్యాంక్ అంటేనే వారు ఉలికి ఉలికి పడుతున్నారు. ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఈ నాడు మనం అందరమూ కూడా అభివృద్ధి చెందాలంటే మనం తెచ్చుకున్న నిధులు సక్రమంగా వినియోగించుకుని ముందుకు పోవాలి. ప్రతి దానికి విమర్శలు చేస్తూ ముందుకు పోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. బైరెడ్డి రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ ఎఫ్‌సి ఐ వారు రైస్ రు.916 లకు కొని రు.1135 లకు ఇచ్చారు అన్నారు. అది వాస్తవం. ఎఫ్‌సిఐ ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తే వారు ఓవర్ హెడ్ ఛార్జెస్ ఉండి మన మీద అదనపు భారం పడుతున్నది. ఇది వాస్తవం. దీని విషయంలో ప్రభుత్వం కూడా ఏ విధంగా ఈ భారం తగ్గించాలి అని ఆలోచిస్తున్నది.

నారాయణ స్వామి గారు మాట్లాడుతూ ఎఫ్‌సి ఐ వారు కొంత కొనుగోలు చేయమని అడుగుతున్నారు కాబట్టి ఖచ్చితంగా ఇంకో 5 లక్షలు కొనుగోలు చేయాలని తెలియజేశాము. వీటి విషయంలో శ్రద్ధ తీసుకుని చేస్తాము. దాని విషయంలో కేంద్రప్రభుత్వంతో మాట్లాడతామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, మేము అందరమూ కలసి శోభనాద్రీశ్వర రావు గారిని సక్సెస్‌ఫుల్‌గా కూర్చోబెట్టాము. మీరేమిటి సార్? మీరు పట్టుకున్నారు మమ్ములను మళ్లీ. మేము రిక్వెస్టు చేస్తున్నాము. వారిని కూరోచమని. వారికి ఏమిటి ప్రాబ్లమ్? అశోకగజపతి రాజు గారికి మంచిగా ఆడుకోవడానికి ఉంది. మాకు ఏమీ లేదు. రేపు ప్రొద్దున మళ్లీ 8.30 గంటలకు రావాలి. ఇక వదిలి పెట్టండి జనార్థన రెడ్డి గారు. మా సైడ్ నుంచి మేము కొన్ని నారమ్స్ పెట్టుకున్నప్పుడు మీ సైడ్ నుంచి మీరు కో ఆపరేట్ చేయాలి కదా?

డా. ఎన్. జనార్థన రెడ్డి:- రు.1100 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఎందుకు ఖర్చు పెడుతున్నామో తెలుపవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉండకూడదా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: - ఇంత రాత్రి అయింది. లేడీ రిపోర్టర్సు ఉన్నారు. ఇళ్లకు పోవడానికి కన్వేయన్స్ ఇంత రాత్రి ఎలా? వారు ఎలా పోతారు?

డా. ఎన్. జనార్థన రడ్డి:- నేను వైండప్ చేస్తాను. బోగస్ కార్డుల విషయంలో ఎవరైతే ఇన్ ఎలిజిబుల్ వారి దగ్గర తీసుకుని ఎలిజిబుల్ వారికి ఇవ్వవలసి ఉంది. ఆ విషయాన్ని కూడా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- హౌస్ అడ్జర్న్ చేయండి సర్. లేడీ రిపోర్టర్లు ఇళ్లకు వెళ్లడం ఇబ్బంది కదా?

డా. ఎన్. జనార్థన రెడ్డి:- మీరు దయచేసి ఓపికతొ వినండి. ఇంతకు ముందు అర్థ రాత్రి దాటిన తరువాత కూడా మనం కూర్చుని మాట్లాడుకున్న సందర్భాలు ఉన్నాయి. నేను ముగిస్తాను. కూర్చొండి. అధ్యక్షా, ఫైనల్‌గా ఈనాడు సివిల్ సప్లయ్స్, లీగల్ మెట్రాలజీ, కన్స్యూమర్ అఫైర్స్ డిపార్టుమెంట్ ఈ రాష్ట్రంలో పటిష్టంగా పని చేస్తున్నాయి. కొంత మంది సభ్యులు కట్‌మోషన్స్ ఇచ్చారు. దయచేసి వాటిని విత్‌డ్రా చేసుకుని ఈ డిమాండ్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. క్రిష్టప్ప:- అధ్యక్షా,

(అంతరాయం)

ఎలిగేషన్స్ చేసే అధికారం మీకే కాని, చెప్పే అధికారం మాకు లేదా? పాడి పరిశ్రమ మీద, పశు సంవర్ధక శాఖ మీద సభ్యులు చెప్పిన విషయాలపైన మాత్రమే నేను ఆన్సర్ చేస్తాను. ఎక్కువ చెప్పదలచుకోలేదు. మొట్టమొదటగా ధర్మారావు గారు మాట్లడుతూ రాష్ట్రంలో పాడి పరిశ్రమ శాఖ బాగా పని చేస్తున్నది అని చెప్పారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఆయన చేసిన సూచన చేస్తూ గుజరాత్ రాష్ట్రంలో మన రాష్ట్రంలో ఉన్న పాడి పరిశ్రమ అభివృద్ధి గురించి చెప్పారు. మన రాష్ట్రంలో కూడా ఆనంద్ లో ఉన్న ప్యాటర్న్ మాదిరి 3 అంచల సహకార పద్ధతి పాటిస్తామని తెలియ జేస్తున్నాను. అదే విధంగా 4 శాతం అమ్మకం పన్ను తీసి వేయాలని కోరారు. ఇది దేశం మొత్తం మీద సింగిల్ విండో టాక్స్ భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పన్ను విధానం అని కాబట్టి గౌరవ సభ్యులు దానిని గురించి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా పౌల్ట్రీ ఫారమ్స్ ఏషియా లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. అలాటి దానిని అధమ స్థానంలోకి తొక్కివేసింది ఈ ప్రభుత్వం అని ఎలిగేషన్ చేశారు. మొదటి స్థానంలోకి తీసుకు వచ్చింది ఈ ప్రభుత్వం కనుక తొక్కి వేసే దానికి ఏ విధంగా ప్రయత్నం చేస్తుంది? ఆలోచన చేయమని చెబుతున్నాను. పౌల్ట్రీ కి రాయితీలు కల్పించాలని కోరారు. పౌల్ట్రీని ముందుకు తీసుకుపోవడానికి కావలసిన ప్రయత్నం మేము చేస్తాము అన్న విషయం గౌర వ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా నర్సింహయ్య గారు మాట్లాడుతూ బొచ్చుకుక్కలకు వ్యాధులు వస్తే మందులు ఇస్తున్నారు కానీ పశువులకు ఇవ్వడం లేదని అన్నారు. సభ్యులు బొచ్చుకుక్కలకు ఇచ్చే మందులే చూశారు కానీ పశువులకు ఇచ్చిన మందులు చూసిన పరిస్థితి లేదు. ఈ దేశంలో ఈ రాష్ట్రంలో పశువులకు కావలసిన మందులను ఇవ్వడం జరుగుతోంది. జన్మ భూమిలో దాదాపు రు.32 కోట్లు ఖర్చు పెట్టి పశువులకు, లైవ్ స్టాక్ అన్నిటికీ మందులు ఇవ్వడం జరుగుతోంది అన్న విషయం గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే సీజనల్‌గా వచ్చే వ్యాధులకు మందులు ఇవ్వలేదు అంటున్నారు. మీ అందరికీ తెలుసు. ఎక్కడ వ్యాధులు వచ్చినా మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్పందించి ప్రత్యేకంగా నిధులను కేటాయించడం జరుగుతోంది. మహబూబ్ నగర్ జిల్లాలో బ్లూటంగ్ వ్యాధి వస్తే అప్పటికి అప్పుడు కోటి రూపాయలు ఇచ్చి వ్యాధి నయం చేయించడం జరిగింది. అదే విధంగా వేణు గోపాల రెడ్డి గారు అనంతపురం జిల్లాలో మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయమని చెప్పారు. గతంలో 5 మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ శాంక్షన్ చేస్తే వాటిని నిలుపుదల చేశారని అన్నారు. అది వాస్తం కాదు. ఈ రోజు మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ చేయమని చెప్పి కోరారు కానీ డిఆర్‌డిఏ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ నుంచి ఉపయోగించుకోమన్నారు. ఆరోజు మంత్రిగా ఉన్న వారు ఆ ఫండ్స్ వినియోగించుకునే పరిస్థితిలో లేరు అని అది కూడా కాంగ్రెస్ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ఎలిగేషన్స్ చేసినప్పుడు సమాధానం చెప్పాలి కదా? కనేకల్లులో మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయమని చెప్పారు. తప్పకుండా అక్కడ మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను. సభ్యులు అందరూ లేకపోయినా ప్రజలకు చెప్పాలి. డైరీ నష్టాలలో ఉంది అని చెప్పారు. గత సంవత్సరం నుంచీ ఇప్పటి వరకు లాభాలలో నడుస్తున్న విషయం కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా -----

శ్రీ నోముల నర్సింహయ్య:- సభను రేపటికి వాయిదా వేయండి. రేపు మాట్లాడుకుందాము.

శ్రీ ఎన్. క్రిష్టప్ప :- అయిపోయింది. సత్యనారాయణ గౌడ్ గారు మాట్లాడుతూ సమగ్ర గొర్రెల పెంపకం పథకం గురించి చెప్పారు. ఈ సంవత్సరం నుంచీ మూడు సంవత్సరాల వరకు ఈ స్కీముని రు.86 కోట్లతో ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది అని తెలియజేస్తున్నాను. అదే విధంగా రెడ్యానాయక్ గారు మాట్లాడుతూ పాల సీతల కేంద్రాలు ఏర్పాటు చేయమన్నారు. వారి ఏరియాలో ఇప్పటికే రెండు పాల సీతల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా అవసరమైన చోట్ల ఈ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. కొంత మంది గౌరవ సభ్యులు కోత తీర్మానాలు ఇచ్చారు. వాటిని ఉపసంహరించుకోవాలని కోరుతూ, ప్రవేశ పెట్టిన బడ్జెటును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహా రావు:- అధ్యక్షా, ఫిషరీస్ డిపార్టుమెంటుకు సంబంధించి చాలా చిన్న డిమాండ్. మొత్తం కలిసి రు.24,32,69000 లు. అలాగే మా శాఖ మీద గౌరవ సభ్యులందరికీ మంచి అభిప్రాయం ఉంది. ఎవరూ కట్‌మోషన్స్ ఇవ్వలేదు. నా తరఫున అందరికీ కూడా నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. కొంత మంది సభ్యులు కొన్ని సూచనలు చేశారు. కొన్ని విషయాలు తీసుకు రావడం జరిగింది. గ్రూపు ఇన్సూరెన్సు స్కీములో ఎక్కువ మంది తుఫాను దెబ్బ తింటున్న వారికి అలాగే నష్టపోయిన వారికి రు. 50 వేలకు పెంచడం జరిగింది. అలాగే రిలీఫ్ కమ్ సేవింగ్‌లో రెండు వేల మంది కన్నా ఎక్కువ మందికి ఇవ్వాలని చెప్పారు. ఆ విషయం పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అందరికీ తెలియజేస్తున్నాను. అదే విధంగా మొన్న కురిసిన వర్షాలకు 8 వేల గృహాల వరకు నష్టపోయారని చెప్పార.

రా. 9-50

దానిలో ప్రభుత్వం ఈ సంవత్సరం 4,460 గృహాలను మంజూరు చేసింది. అందులోకొన్ని చోట్లకు వీకర్ సెక్షన్ క్రింద గృహాలను ఇచ్చే దానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా భోగస్ సభ్యుల గురించ సభ దృష్టికి తీసుకువచ్చారు. మేము కూడా ప్రాథమిక జిల్లా, రాష్ట్రస్థాయిలలో సదస్సులు పెట్టి దానిని కంట్రోల్ చేసే పరిస్థితికి తీసుకువస్తున్నాము.

భావనపాడు ఫిషింగ్ హార్బర్ మీద క్వశ్చన్ కూడా వచ్చింది. అది పోస్ట్‌పోన్ అయింది. దాని గురించి చెప్పవలసిన అవసరం వున్నది. ఫిషింగ్ హా ర్బర్ డ్రెడిజంగ్ తీసినా కూడా ఇసుక వచ్చి మేట వేయడం వలన దాని మీద మొన్న ముఖ్యమంత్రిగారు ఢిల్లీ నుంచి ఒక సెంట్రల్ వాటర్ వర్క్స్ కమిటీ ఒకటి, అదే విధంగా పూనా నుంచి నిపుణుల కమిటీని పిలిపించి గత నెలమూడవ తారీఖున సర్వే చేయడం జరిగింది. దాని రిపోర్టు ఇచ్చిన తరువాత ఏలా చేయవలసింది కూడా తెలియజేస్తాము. అదే విధంగా తుఫాను వచ్చి మత్యకారులు దెబ్బతిన్నారనే విషయం కుడా వున్నది. ఇవాళ అక్కడ షోర్ స్టేషన్స్ నుంచి బోటులలో వెళ్లే వారికి వైర్‌లెస్ సెట్స్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా 80 కిలోమీటర్లకు ఒక స్టేషన్ చొప్పున కోస్తా తీరం అంతా కూడా 12 స్టేషన్స్‌ను నిర్మాణం చేయడం జరిగింది. నాలుగు పని చేస్తున్నాయి. ఎనిమిది త్వరలోనే పని చేయబోతున్నాయి. అలాగే ఫోర్టుల వాళ్లకు కూడా గ్రూప్ వైర్‌లెస్ సెట్స్ సగం రేటుకు సబ్సిడీతో ఇవ్వడం జరిగింది. అ విధంగా తుఫానుల నుంచి ఎలా తట్టుకోవాలనే విషయం మీద ఫిషింగ్ డిపార్ట్‌మెంట్ మత్యకారులకు ట్రయినింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఇంకా మిగిలిన సభ్యులు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని అవన్నీ కూడా చేయగలరని ఆశిస్తూ ఈ డిమాండ్‌ను ఆమోంచవలసినదిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The question is:

(Pause)

The motion was negatived and the Cut Motions were lost.

CHAIRMAN: The question is:

"That The Government be granted a sum not exceeding Rs. 400,43,94,000/- under Demand No. XXXI - Agriculture,

The Government be granted a sum not exceeding Rs. 237,82,72,000/- under Demand No. XXXIV - Forests,

The Government be granted a sum not exceeding Rs. 1098,84,26,000/- under Demand No. XLVIII - Civil Supplies Administration,

The Government be granted a sum not exceeding Rs. 112,03,02,000/- under Demand No. XXXV - Co-operation,

The Government be granted a sum not exceeding Rs. 166,58,68,000/- under Demand No. XXXII - Animal Husbandry and Dairy Development and

The Government be granted a sum not exceeding Rs. 24,32,69,000/- under Demand No. XXXIII - Fisheries

(Pause)

The motion was adopted and the Demands were granted.

The House is adjourned to meet again at 8.30 a.m. on Sunday, the 10th September, 2000.

(The House then adjourned at 9.55 p.m. to meet againt at 8.30 a.m. on Sunday, the 10th September, 2000.)